శ్రీమతే రామానుజాయనమః

శ్రీమతే రామానుజాయనమః,

పరమకారుణికులగు

పిన్బళ్ళకియ పెరుమాళ్ జియ్యంగారు

సంపాదించిన,

వార్తామాల

ఇత్యాది

కావ్యరత్న, వేదాంతరత్న, వేదాంతతీర్థ, వేదాంతవాచస్పతిత్యాది

బిరుదాలంకృతులును, శ్రీభాష్య, శ్రీవచనభూషణ,

ఆచార్యహృదయాది గ్రంథములను ఆంధ్రీకరించిన వారగు

శ్రీమాన్

కందాడై శేషాచార్యులు

వారిచే ఆంధ్రీకరింపబడి

గ్రంథాంతరములలోనుండు వార్తలతోజేర్చి

స్వకీయ

వేదాంత ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడినది.

MADRAS

1926.

All Rights Reserved.

శ్రీమతే రామానుజాయనమః.



వార్తామాలా

ఉపోద్ఘాతము.

ముఖ్యముగా తెలియవలసినవి స్వరూపమును, పురుషార్థమును ఉపాయమును. శ్రీ వైష్ణవులును సంసారులును వీటిని తప్పక తెలిసికొనియుండవలయును. ఇది శ్రీవైష్ణవులకు స్వజ్ఞాన, ప్రాపకజ్ఞాన, ప్రాప్యజ్ఞానముల మూలముగా గలుగును. సంసారులకు అజ్ఞాన, అన్యథాజ్ఞాన, విపరీతజ్ఞానముల మూలముగా గలుగును. వీరిలో సంసారులు తమదేహమే యాత్మయనెడి తలంపే స్వరూపమనియు, వేఱొక్కదేహమును బొందియనుభవించుటయే పురుషార్థమనియు, తమ శరీరముతో నొనగూర్చినట్టి ప్రయత్నమే యుపాయమనియును నిశ్చయించుకొనియుందురు. ఇది వీరియొక్క నిష్ఠ. శ్రీవైష్ణవులు భగవచ్ఛేషత్వమే స్వరూపమనియు, భగవత్కైంకర్యమే పురుషార్థమనియు, ఈ పురుషార్థము గలుగుటకు భగవంతుని చరణారవింద యుగళమే యుపాయమనియును నిశ్చయించుకొనియుందురు. ఇది

వీరియొక్క నిష్ఠ. స్వస్వరూపము అనన్యార్హము అనఁగా సర్వేశ్వరునిచే మాత్రమే యనుభవింపఁగగినదిగా నుంఁట, పరస్వరూపము మిథునము అనఁగా పెరుమాళ్లును పిరాట్టి యును వీరి యుభయుల చేరిక. విరోధి స్వరూపము అహంకారము. ఉపాయస్వరూపము సర్వేశ్వరుని కృప. ఫలస్వరూపము అతఁడు ప్రేమించినట్టి యంతరంగకైంకర్యమును, వారి యుభయులచేరిక విషయమునఁగల్గిన జ్ఞానానందమును, దివ్యమంగళవిగ్రహమును, ప్రీతియును, సత్తయును, భోగమున నన్వయించుటయును అని యిట్లు (అర్థపంచక స్వరూపమును) ఆచార్యులు పిళ్ళవారు సాయింపుదురు.

ఇవ వార్త.

నంబిళ్ళగారి కాలక్షేపము ముగింపఁగా, గోష్ఠి లేచిపోవు సమయమున పిన్బళకియ పెరుమాళ్ జియ్యరుగారు దండము సమర్పించి ,,ఈయాత్మకు స్వరూప, ఉపాయ, ఉపేయము లెవ్వి?'' అని విన్నవింపఁగా, అంతట నంబిళ్ళగారు ,,ఇచ్చ స్వరూపము, కృప యుపాయము, భోగ్యత యుపేయము'' అని సాయించిరి. అంతట జియ్యరుగారు ,,అట్లుకాదు దాసుఁడు తలంచియుండునది'' అని విన్నవింపఁగా, ,,మీకుగాను కొన్ని యంతరంగములకు అభిప్రాయము లున్నవా? మీరు తలంచియుండునది యేమిటి?'' అని పిళ్ళగారడిగిరి. అంతట జియ్యరుగారు ,,దేవరవారు సాయించిన ప్రకారము తలంచి యుండు శ్రీవైష్ణవులకు దాసుఁడుగానుండుట దాసునిస్వరూపము, వారి యభిమానము దాసుని కుపాయము, వారిని సంతోషపెట్టుటయే దాసునికి ఉపేయము'' అని తలంచియున్నా నని

విన్నపము చేసిరి. ఆది విని నంబిళ్ళగారు చాల సంతో షించిరి.

3 వ వార్త.

జీవునికి మూఁడు స్వభావములు గలవు. ఈశ్వరునికి మూఁడు స్వభావములు గలవు. అచేతన వస్తువులకు మూఁడు స్వభావములు గలవు. జీవునికిఁగల మూఁడుస్వభావము లెవ్వియనఁగా—అనన్యార్హ శేషత్వము, అనన్యశరణత్వము, అనన్య భోగ్యత్వ మనునవి. ఈశ్వరునికిఁ గల మూఁడుస్వభావము లెవ్వియనఁగా—సర్వశేషిత్వము, సర్వరక్షకత్వము, పరమ భోగ్యత్వ మనునవి. అచేతన వస్తువులకుఁగల మూఁడు స్వభావము లెవ్వియనఁగా—తనతో సంబంధించియుండునట్టి యా జీవుని కహంకార మమకారములఁ గలుగఁ జేయుటయు, తనను తాను రక్షించుకొను విషయమునఁ బ్రయత్నింపఁ జేయుటయు, విషయాంతరములయెడలఁ బ్రీతిఁ గలుగఁ జేయుట యనునవి. అహంకార మమకారములు పోయినతోడనే జీవుండు అనన్యార్హుండగును. జీవుండు అనన్యార్హుండయినతోడనే సర్వేశ్వరుండు సర్వశేషియగును. జీవుండు తనను తాను రక్షించుకొను విషయమునఁ బ్రయత్నము వదలుకొనినచో, నీతఁడు అనన్య శరణుండగును. ఈతండు అనన్య శరణుండయినతోడనే సర్వేశ్వరుండు సర్వరక్షకుండగును. విషయాంతరములయెడలఁ బ్రీతి పోయినచో, జీవుండు అనన్య భోగ్యుఁడగును. ఈతఁడు అనన్య భోగ్యుఁడయినచో, సర్వేశ్వరుండు పరమ భోగ్యుండగును.

శివవాక్యము

ప్రకృతియొక్క స్వరూపము జడముగానుండుట; స్వభావమునుబట్టి యది గుణముగానుండును. పురుషుని స్వరూపము శేషత్వము. స్వభావము స్వరూపము కనుకూలమైన వృత్తి. ఈశ్వరునియొక్క స్వరూపము శ్రియఃపతిత్వము; స్వభావము రక్షకత్వము. ఆత్మయొక్క స్వరూపము జ్ఞాతయై, జ్ఞానమై, జ్ఞేయముగానుండును. వీటిలో స్వరూపము జ్ఞాతగానుండుట. స్వభావము జ్ఞానము. పరమాత్మతో జీవాత్మకుగలవి జ్ఞేయములు. అందు "నేను" అనునది స్వరూపము. "ఇది" అనునది కాదు. తెలిసికొనునది తననుగాన, తాను జ్ఞేయముగాను నుండును. తెలిసికొనువాడు తాను గనుక తాను జ్ఞాతగాను నుండును. తెలిసికొనుటయును తానే యయినందున తాను జ్ఞానముగానుండును. మరియు తెలిసికొనువాడు తానగుటం జేసి తాను జ్ఞాతయై ఇది నాయొక్క స్వభావమని తన స్వభావమును తెలిసికొనునప్పుడు స్వభావమే "ఇది" యనెడి పరికరమగుటంజేసి స్వభావమనునది జ్ఞానముగాను జ్ఞేయముగాను నుండును.

శివవాక్యము

అచేతనముయొక్క స్వరూపము శేషభూతమైనదై జడముగానుండుట. స్వభావము ఎల్లప్పుడును మార్పునొందునదిగానుండుట. ఆత్మయొక్క స్వరూపము జ్ఞాతయైనదై శేషభూతుడుగానుండుట. స్వభావము కైంకర్యమునందే ప్రీతిగలిగియుండుట. ఈశ్వరునియొక్క స్వరూపము జ్ఞాతయై శేషిగానుండుట. స్వభావము సర్వరక్షకత్వము. తత్వము జడమనియు

అజడమనియును రెండువిధములు.జడము నిర్గుణమనియు సగుణ మనియును రెండువిధములు.సగుణము త్రిగుణమనియు ఏకగుణ మనియును రెండువిధములు. అందులో త్రిగుణము ప్రకృతియ నియు ప్రాకృతమనియును రెండువిధములు.అజడము ప్రత్యక్కు నియు, పరాక్కు-నియును రెండువిధములు. ప్రత్యక్కు- ఆత్మయ నియు ఈశ్వరుండనియును రెండువిధములు. పరాక్కు జ్ఞానమ నియు జ్ఞేయమనియును రెండువిధములు.

ప్రకృతివార్త.

సత్వరజస్తమస్సులనంబడు మూడు గుణములలో నొక్కొక్కటి మూడువిధములు గలిగినుండును.తమస్సు— తామస తామసము, తామస రాజసము, తామస సాత్వికము. రజస్సు—రాజస తామసము, రాజస రాజసము, రాజస సాత్వికము. సత్వము—సాత్విక తామసము, సాత్విక రాజసము, సాత్విక సాత్వికము. వీటిలో తామస తామసము నిద్రను గలుగఁజేయును. తామస రాజసము దుఃఖమును గలుగఁజేయును. తామస సాత్వికము పరహింసయందుఁ బ్రవర్తింపఁజేయును—రాజస తామసము విషయాంతరములలోఁ బ్రవేశింపఁజేయును. రాజస రాజసము కామ్యకర్మముల విషయమునఁ బ్రవర్తింపఁజేయును. రాజస సాత్వికము భగవంతుని స్తుతించుటయందుఁ బ్రవర్తింపఁజేయును.—సాత్విక తామసము భగవన్మంత్రములయందుఁ బ్రవర్తింపఁజేయును. సాత్విక రాజము ప్రకృత్యాత్మ వివేకమునఁ బ్రవర్తింపఁజేయును. సాత్విక సాత్వికము భగవత్సాక్షాత్కారమునఁ బ్రవర్తింపఁజేయును.

ప్రథమ వార్తా చక్రము

తత్త్వత్రయమునకు స్వరూపమనియు, స్వరూపమును నిరూపించు ధర్మములనియు, నిరూపింపఁబడినట్టి స్వరూపముయొక్క గుణములనియు, వ్యాపారమనియును నాల్గు విధములు కలవు. వీటిలో, ఈశ్వరస్వరూపము సత్యమును, జ్ఞానమును, అనన్తమును, ఆనందమును, అమలమునునై యుండును. స్వరూపమును నిరూపించు ధర్మములు—సత్యత్వము, జ్ఞానత్వము, అనన్తత్వము, ఆనన్దత్వము అమలత్వమునవి. నిరూపింపఁబడినట్టి స్వరూపముయొక్క గుణములు—జ్ఞానశక్త్యాది సమస్త కల్యాణగుణములును, గుణవన్తమగు వస్తువుకు విశేషణమై గుణంబులను ప్రకాశింపఁజేయునట్టి దివ్య మంగళ విగ్రహములును. ఇట్లు నిరూపింపఁబడినట్టి వస్తువు దంపతి స్వరూపముగానుండును. ఈ దంపతులకు ఈయుభయ విభూతులలోనుండు చేతనాచేతనాచేతనంబులన్నియును శరీరముగ శేషియైయుండును. వ్యాపారమనఁగా తన కానందము గలుగుటకుఁ దగినట్టివియగు జగత్తుయొక్క సృష్టి స్థితి సంహారములును, మోక్ష ప్రదత్వమును. ఇట్లు అన్నివిధములను సమానమైన యాధిక్యముగల దంపతులను పరస్పరము అతిశేయమును గలుగఁజేసికొను వారలనుగా జెప్పుటకు హేతువు శ్రీయఃపతిత్వమును, విష్ణుపత్న్యత్వమును. పరమేశ్వరునికిఁ గల యధిక వ్యాపారము అధికారసంపత్తియు, పురుషకారత్వమును. పరమేశ్వరునికిఁ గల యధిక వ్యాపారము దండధరత్వమును, ఉపాయత్వమును.

చేతనుని స్వరూపము—సత్యమై, జ్ఞానమై, ఆనందమై, అమలమై, అణువై యుండును. స్వరూపమును నిరూపించునట్టి ధర్మము సత్యత్వమును, జ్ఞానత్వమును, ఆనందత్వమును, అమలత్వమును అణుత్వమనునవి. నిరూపింపఁబడినట్టి స్వరూపముయొక్క గుణములు—శరీరమువలెనే శేషముగానుండుటయు, అనంత జ్ఞానాదిగుణములును. వ్యాపారము—అనుభవమువలనఁ గలిగిన ప్రీతిమూలముగఁ జేయునట్టి కైంకర్యము.

అచేతనముయొక్క స్వరూపము మూఁడు విధములు గలదిగానుండును. అవి యేవి యనఁగా అప్రాకృతము, ప్రాకృతము, కాలమునునవి. వీటిలో అప్రాకృతముయొక్క స్వరూపము జ్ఞానము, స్వరూప నిరూపకధర్మము జ్ఞానత్వము. నిరూపింపఁబడిన స్వరూపముయొక్క ధర్మము శరీరమువలెనే శేషభూతముగానుండుట. వ్యాపారము ఇచ్ఛానుగుణముగ మార్పునొందుట. ప్రాకృతముయొక్క స్వరూపము జడము. స్వరూప నిరూపకధర్మము జడత్వము, నిరూపింపఁబడిన స్వరూపముయొక్క గుణము శరీరమువలె శేషభూతముగా నుండుటయు, గుణత్రయమును గల్గియుండుటయు, ఎల్లప్పుడును మార్పునొందుటయును. వ్యాపారము బద్ధుండగు జీవాత్మకు స్వస్వరూప పరస్వరూపములను తెలియకుండఁ జేయుట. కాలముయొక్క స్వరూపము విభువై జడముగానుండుట. స్వరూప నిరూపకధర్మములు విభుత్వ జడత్వములు. నిరూపింపఁబడిన స్వరూపముయొక్క గుణములు శరీరమువలెనే శేషముగానుండుటయు, కలా కాష్ఠాదిరూపముగ పరిణమించుటయు. వ్యాపారము సృష్ట్యాదుల యవస్థాపణముగానుండుట.

పీఠికలు

ప్రథమ వాక్యపీఠిక

ఆత్మయొక్క ధర్మిధర్మములు స్వరూపమనియు, స్వరూప నిరూపకధర్మమనియు, నిరూపితస్వరూపముయొక్క విశేషణమనియు, వ్యాపారమనియు, లక్షణమనియు ద్రవ్యత్వమనియు నివిభేదములుగానుండును. వీటిలో స్వరూపమనునది సత్యమై, జ్ఞానమై, ఆనందమై, అమలమై యుండును. స్వరూప నిరూపక ధర్మము సత్యత్వము, జ్ఞానత్వము, ఆనందత్వము, అమలత్వము అనునవి. నిరూపిత స్వరూప విశేషణము తనకై తానే ప్రకాశింపుట అనగా తనను తానే తెలిసికొనియుండుట. తెలిసికొను కర్తయును తానేయై, తెలియఁబడునట్టి జ్ఞానమున్నూ తానేయై, తెలియఁబడునట్టి వస్తువును తానేయై యుండుటయిట్లు తనను తానే తెలిసికొనునట్టి జ్ఞానము "నేను" అనునది. అట్లుకాక "ఇది" అనునది యయినట్లయిన, అప్పుడు వేఱొక్క విషయమున జ్ఞానము గలుగును. అప్పుడు జ్ఞేయవస్తువుగా దానిని తెలిసికొనజాలదు. అందువలన జ్ఞేయమైనట్టి జ్ఞానము లేకపోవలసివచ్చును. జ్ఞేయమైన (తెలియఁబడు) జ్ఞానములేక పోవుటంజేసి జ్ఞాతృత్వమును లేకపోవలసివచ్చును. ఇవి లేనందున జ్ఞానాశ్రయత్వము లేకపోవును. జ్ఞానమున కాశ్రయమైనది కాకపోవుటచే జ్ఞానహాని గలుగును. కావున తనను తాను తెలిసికొనునదియగు జ్ఞానము "నేను" అను దానికి విషయమైనదియని అనగా దానిచే తెలిసికొనఁబడునదియని సిద్ధమగుచున్నది.

ధర్మముయొక్క స్వరూపము సత్యమై, జ్ఞానమై, అనంతమై, ఆనందమై, అమలమైయుండును. స్వరూప నిరూపకధర్మము

సత్యత్వము, జ్ఞానత్వము, అనన్తత్వము, సందత్వమనునవి. నిరూపిత స్వరూప విశేషణము. ఇతరులకై స్వయంప్రకాశమగుటయు, ఇతరులకు విషయములఁ బ్రకాశింపఁజేయునది యగుటయును. ఇందువలన నిది తననున్న తనకంటె నితరములగు వాటినిన్ని తెలిసికొనునని కాదని సిద్ధమగుచున్నది. నిరూపిత స్వరూప విశేషణము క్రియా విశేషణములు. వ్యాపించుము ఆత్మకు తెంపులేని యానందముఁ గలుగఁజేయుట. లక్షణము విభుత్వము. ద్రవ్యత్వము క్రియాగుణంబుల కాశ్రయముగా నుండుట.

కావున స్వరూపము తనకు తాను ప్రకాశించునదిగా నుండును. స్వభావము ఇతరులకుగాను స్వయంప్రకాశమైనదిగాను, ఇతరులకు గాను విషయములఁ బ్రకాశింపఁజేయునదిగాను నుండుట యగును.

అప్రాకృతమగు అచిత్తు ఇతరులకుగాను స్వయంప్రకాశమైయుండును. ప్రాకృతమగు అచిత్తుయొక్క వికారములగు ఘటపటాదులు వేఱొక్కదానివలనఁ బ్రకాశించునవి. అనఁగా నొక్కనికి వేఱొక్కదాని మూలముగఁ దెలియవలసినవిగా నుండును.

స్వభావమునుబట్టి స్వరూపమునకుఁగల భేద మెట్టియనఁగా-తనకై యుండుటయు, విషయములఁ బ్రకాశింపఁజేయునది కాకపోవుటయు, తనకుగా తానే యగుటయును. స్వరూపమునుబట్టి స్వభావమునకుఁగల భేదము—ఇతరులకు విషయములఁ బ్రకాశింపఁజేయుటయు, ఘటాదులబట్టి దీనికిఁ గల భేదము—తనకై తాను గానుండుట. స్వరూపమునుబట్టి ఘ

టాది పదార్థములకుఁ గల భేదము—వేఱొక్కదానివలనఁ బ్రకాశించునవి యగుటయు, విషయములఁ బ్రకాశింపఁజేయు నట్టివి కాకపోవుటయును. స్వరూపానుభవ సమయమున స్వరూపమున కాధిక్యము గలదు. తనకంటెను వేఱగు దానిను భవించు సమయమున స్వభావమున కాధిక్యము గలదు. ధర్మి ధర్మముల చేరికయందు స్వరూపము విశేషణముగా నుండును. స్వరూప నిరూపకమగు ధర్మమునకు శేషమైయుండుట నిరూపిత స్వరూప విశేషణముగానుండును. శేషత్వవలనఁగలుగునట్టి లాభము ఈచేతనునిది కాకుండ, సర్వేశ్వరునిదిగా నుండుట. నిరూపిత స్వరూపవిశేషణము కైంకర్యమునసే ప్రీతి గలవాఁడైయుండుట. వ్యాపారము వాని సంతోషముఁగని తాను సంతోషించుట. లక్షణము అనన్యార్హత్వము. అనఁగా వానిచే ప్రకాశింపఁబడునదియయియుండుట. ద్రవ్యత్వము—కైంకర్యరూపమగు గుణము కాశ్రమైయుండుట. జ్ఞానత్వమును, స్వయంప్రకాశత్వమును ధర్మి ధర్మములకు రెంటికిన్ని సమానములు. ధర్మముకు విషయిత్వ మొక్కటి యధికము. ధర్మికి ప్రత్యక్షత్వ మొక్కటి యధికము. జ్ఞానత్వమనఁగా నెద్దియైన నొక్కదానిని ప్రకాశింపఁజేయుట అది యనఁగా తన వాటిని గాని, వేఱొక్కదాని వాటినిగానివ్యవహారాహ్యములయివాటినిగాఁజేయుట. తాను తెలియవచ్చుటకుగాను వేఱొక్కజ్ఞానము నపేక్షింపక తనకు తానే తెలియవచ్చుట యనునది స్వయంప్రకాశము. ధర్మముకు విషయిత్వమనఁగా తనను తప్ప వేఱొక్కదానిఁ దెలుపుట. ధర్మికు ప్రత్యక్షమనఁగా తనకు తాను ప్రకాశించుట. అదియనఁగా తానుమాత్రము తెలియు

వచ్చుట. అదియనఁగా తన ప్రకాశమునకు తానే ఫలితానుండుట. ఏదైన నొకవస్తువుకు ఫలియనెడి సామాన్యాకారమును తన యాకారమునకు ఫలియని విశేషింపఁజేసినట్లయిన, ప్రత్యక్షమగును. ధర్మమునకు ఇట్టి విశేషము లేనట్టి సామాన్యత్వమును దీనిని బట్టి యుండునట్టి చేతనత్వమున్నులేవు. ఈ ధర్మ ధర్మ్మలు రెంటను స్వయంప్రకాశమనేదైనను, నిత్యత్వాది ధర్మ విశేషములతోఁ గూడియుండునవి యగుటంజేసి, వేఱొక్క-జ్ఞానముచేఁ దెలియఁ బడినట్టివి యగును. ధర్మభూతజ్ఞానము వేఱొక్కజ్ఞానముచేఁ దెలియఁబడునప్పుడు, అది ప్రసరిందుటలో నను భేదమునుబట్టి అది వేఱొక్కజ్ఞానముగఁబిలువఁబడుచున్నది.

సంసారమునఁ బడియుండుటకు స్వరూప యోగ్యత పరతంత్రచేతనత్వము. సహకారి కారణము అనాదియగు ఆ జ్ఞాతిలంఘన రూపమగు అపరాధము. ప్రధానకారణము సర్వేశ్వరునియొక్క నిరంకుశ స్వాతంత్ర్యము. పరమ ప్రాప్యమగు కైంకర్యమునకు గానగు స్వరూపయోగ్యత శేషత్వముతోఁగూడిన చేతనత్వము. సహకారికారణము భక్తి ప్రపత్తులనఁబడు అనుకూలవృత్తులు. ప్రధాన కారణము సర్వేశ్వరునియొక్క సహజమైన కారుణ్యము.

ప్ర వా ర్త.

ఈ చేతనుఁ డొక్కడానిని తలంపవలయునన్న సర్వేశ్వరుని మనస్సున ఆరువిధములగు తలంపులు గల్గినప్పుడే యీతండు తలంపఁగలఁడు. అవి యేవియనఁగా—కర్తృత్వము, కారయితృత్వము, ఉదాసీనత్వము, అనుమంతృత్వము, సహ

కారిత్వము, ఫలప్రదత్వము, అనునవి. కర్తృత్వమనఁగా—తాను ముందుగ తలంచుట. కారయితృత్వమనఁగా—ఆతలంపును ఈచేతనునికిఁగలుగఁజేయుట. ఉదాసీనత్వమనఁగా—ఆతలంపును గలుగఁజేయునప్పుడు ఈతని కర్మానుగుణముగ గలుగఁజేయుట. అనుమంతృత్వమనఁగా—ఈతండుతలంచునట్టి తలంపును తొలగించుటకు సమర్థుండయినను, తొలగింపకుండుట. సహాకారిత్వమనఁగా—ఈచేతనుండు సర్వేశ్వరుని సహాయముండినతేతప్ప ఒక్కదానియందును ప్రవర్తించుటకు గాని దానినుండి నివర్తించుటకు గాని సమర్థుండు కాకుండుట. ఫలప్రదత్వమనఁగా—ఇవి యన్నియును ఈతం డొనర్చినట్టి కర్మములయొక్క ఫలముగానుండుట.

౨వ వార్త.

ఈ తిరుమలయయ్యము, జీయరువారు సాయించినది యేమనఁగా—అహంకారమనునది యొక ఛండాలుఁడు. మమతయను దది వానిభార్య. రాగద్వేషాదులనునవి వీరి బిడ్డలు. ఈయవాంకారము నొక్కదానిని చంపితివిమేని, యివియన్నియును నశించును. ఆది యెట్లనఁగా, పతివ్రత యగుటచే భార్య కూడనే ప్రాణములను విడనాడును. పాలించువారు లేకపోవుటంజేసి, బిడ్డలు గొంతెడితమంతనే మరణించుదురు.

౩వ వార్త.

అహంకారమనునది యొక సర్పము. మమతయనునది దాని శరీరము. రాగద్వేషములు దాని దంతములు. ఈ దంతములను నశింపఁజేసినచో, నది నశించి పోవును.

సంసారులగు చేతనులు అవిద్యతోఁ గూడియుందురు. అవిద్య యనఁగా అహంకార మమకారములు. దీని మూలముగ రాగద్వేషములు గలుగును. వీటి మూలముగ నాల్గు విధములగు శరీరములు గల్గును. శరీరము మూలముగ అయిదు విషయములయెడల రుచి గల్గును.

ఆ విషయముల ననుభవించుటకై చారితప్పి ప్రవర్తించుదురు. అది యెట్లన, అబద్ధమాడుట, దొంగిలించుట, ఇతరులను పీడించుట, నీచ సేవచేయుట. ఇట్లు నడచుకొనునట్టి వానికి సర్వేశ్వరుని కృపాకటాక్షమువలన ఈతఁడు తలంపకయే, ఒక సుకృతము గలుగును. ఆ సుకృతము మూలముగ ఈతని కంటెనున్న వీని యనర్థమునకు కష్టపడువాఁడగు సర్వేశ్వరుండు చల్లగా కటాక్షించును. కావున నిందుమూలముగ వానిని ద్వేషింపకుండును. అందుమూలముగ వానికి సంతోషము కలుగును. వాని సంతోషమువలన నీతనికి సత్వగుణము వృద్ధిపొందును. అందువలన తనకు మంచి కలుగవలయునని తలంచును. అందువలన సాత్వికులగువారితో సహవాసముచేయును. అందువలన సదాచార్యుని యాశ్రయించును. అతండు ఈతనికి ఉజ్జీవన హేతువులగు నర్థముల నుపదేశించును.

అవి యేవి యనఁగా—కంటికిఁ గానఁబడునట్టి శరీరముకంటెను వేఱుగ నేను అనువాడు కలడనియు, అట్టి నేను అనువాఁడు స్వతంత్రుఁడుకాడు పరతంత్రుండనియు, పరతంత్రుండనఁగా దేవతాంతరములకు పరతంత్రుండు కాడు, సర్వేశ్వరునికి పరతంత్రుండనియు, తుదకు శ్రీ వైష్ణవులకు పర

తంత్రుడుగా నుండుటయనియు, ఇందులకు ఫలము సర్వేశ్వరునికి కైంకర్య మొనర్చుటయనియు, అందులకు విరోధి అహంకార మమకారములును, శరీర సంబంధమునని యు, వాటిని బోగొట్టుట కుపాయము వాని శ్రీపాదములే యనియు, వీటి నన్నింటిని తెలుపునట్టి ప్రమాణము రహస్యత్రయమనియు నివి.

అటుపిమ్మట ఈయర్థముల నుపదేశించినట్టి యాచార్యుని యెడల కృతజ్ఞుడై సాత్వికులతో సహవాసముజేయును. అటు పిమ్మట ఆచార్యకైంకర్యమునే వృత్తినిగా నవలంబించును. ఆచార్య కైంకర్యమనగా అనిష్టమును బోగొట్టుటయు, ఇష్టము నొనర్చుటయును. ఈరెంటిలో అనిష్టమును బోగొట్టుటయే ప్రధానము. అది యెట్లనగా—ఇష్టముజేయనిచో, నుపేక్షించియుండిన చాలును. అనిష్టమును బోగొట్టనియెడల నేరుగ నిగ్రహించి వదిలిపెట్టును. ఆచార్యుడు చెయివదలి నట్లయిన, ఈశ్వరుండును చేయివదలును. అటుపిమ్మట యీతనికి సహాయభూతులు పూర్వమొనర్చిన కర్మములును యమభటులును. ఈరెంటిని శాస్త్రమువలనను ఆచార్యుని బలంపువలననును తెలిసికొనవచ్చును. ఇది ఫలముకు సాధనమై, కైంకర్యమై, స్వరూపమున్నైయుండును. వీటిని సాధనముగా బలంపగూడదు. ఆచార్యునికి సంతోషకరముగ భగవత్కైంకర్యమును భాగవతకైంకర్యమునున్ను చేయుచుండవలయును. ఇవ్విధమున నడచుకొనునట్టి యధికారికి ప్రాప్యసిద్ధి గలుగును. స్వస్వరూపమునకు అంతిమావస్థ భాగవతశేషత్వము. పరస్వరూపమునకు అంతిమావస్థ అర్చావతారము. విరోధిస్వరూపమునకు అంతిమావస్థ అ

హంకార మమకారములు. ఉపాయస్వరూపమునకు అంతిమావస్థ భగవంతుని కృప. ఉపేయస్వరూపమునకు అంతిమావస్థ భగవన్ముఖోల్లాసము. ఇట్లు శ్రీ నంబిళ్ళైగారు సాయించుచుండిరి.

౧౩ వ వార్త.

ఉభయ విభూతియును సర్వేశ్వరునికి శేషభూతమైయుండును. ఇందులోనుండువారు బద్ధులును, నిత్యులును ముక్తులును. బద్ధులు రెండువిధములు ముముక్షువులనియు, సంసారులనియును. వీరిలో అహంకార మమకారములు లేనివారును, అహంకార మమకారములకు వశ్యులమై యున్నామనువారును, అహంకార మమకారములతోఁ జేరియుండువారును కలరు. అహంకార మమకారములు లేనివారై యుండువారు నిత్యులును ముక్తులును. వాటికి వశ్యులమై యున్నామనుకొనువారు ముముక్షువులు. వాటితోఁ జేరియుండువారు సంసారులు. వీరిలో అహంకార మమకారములు లేనట్టివారిని సర్వేశ్వరుఁడు ఎక్కువ యభిమానించును. వశ్యులమై యున్నామని యనుకొనువారిని దయతోఁ జూచును. వాటితోఁ గూడియుండువారిని తన లీలలోనుచుకొనును. ఇట్లు శ్రీ మొదలియాండాను గారు సాయించుచుండిరి.

౧౪ వ వార్త.

ఒకానొక దినమున ఆచ్చాఁపిళ్ళైగారు శ్రీ వైష్ణవులు గోష్ఠిగాఁజేరియుండి రక్షకమైనట్టి యొకయర్థమును సాయింపవలయునని విన్నవింపఁగా నంతట యిట్లుసాయించిరి— మనము సర్వేశ్వరుని లీలకు విషయమా? వాని కృపకు విషయము

మా? అని విన్నవింపఁగా, అహంకార మమకారములతోఁ జేరియుండు వారమయినట్లయిన, వాని లీలకు విషయభూతుల మగుదుము. కాలవశమున వాటికి కట్టుపడినామని తలంచి యున్నట్లయిన, వానికృపకు విషయమగుదుమని సాయించిరి.

౧౫ వ వార్త.

స్వస్వరూపము జ్ఞానమే ప్రధానముగాఁగలది. ఉపాయము ప్రయత్నమే ప్రధానముగాఁ గలది. ప్రాప్యము అపేక్షయే ప్రధానముగాఁగలది. విరోధి వైరాగ్యమే ప్రధానముగాఁ గలది అని ముదలియాండాన్ సాయించుదురు.

౧౬ వ వార్త.

సర్వేశ్వరుండు భోక్త (అనుభవించువాఁడు). జీవుండు భోగ్యము (అనుభవింపఁబడు వస్తువు). వ్యామోహము, ఉపాయము. వాని కభిముఖుడగుట ఉపేయము. వానికి విరుద్ధముగా నడచుకొనుట అన్యథా విరోధి. అన్యథా విరోధి యనునది యయిదు విధములు:—దేహము నాత్మను గాఁదలంచుటయు, దేవతాంతరములను వరదేవతను గాఁదలంచుటయు, నీచకృత్యములను ఉపాయముగాఁ దలంచుటయు, వాటిమూలముగ విషయాంతరములను భోగ్యములయిన వాటినిగాఁ దలంచుటయు, చేతనులనందఱిని విరోధులనుగాఁ దలంచుటయును.

స్వరూపవిరోధియనియు, ఉపాయవిరోధియనియు, ఉపేయవిరోధియనియును మూఁడు. దేహాత్మాభిమానమును, అన్యశేషత్వమును, స్వస్వాతంత్ర్యమనునవి స్వరూప విరోధులు. రక్షకాంతరము, సాధనాంతరము, సిద్ధోపాయమగు సర్వేశ్వరునియెడల విశ్వాసము లేకపోవుటయనునవి ఉపాయ విరో

భుం లనఁబడుచున్నవి. ఐశ్వర్యకైవల్యములును, స్వానుభవము కుఁగాను భగవత్కైంకర్య మొనర్చుటయును ఉపేయవిరో ధులనఁబడుచున్నవి, స్వరూప యాథాత్మ్యజ్ఞానము గలుగక పోవుటవలన అంతరింద్రియ నిగ్రహము గలుగుటలేదు. విరోధియగు వాటివిషయమును యాథాత్మ్య జ్ఞానము గలుగక పోవుటంజేసి భయము కలుగుట లేదు. ఉపాయయాథాత్మ్యజ్ఞానము గలుగకపోవుటంజేసి దృఢనిశ్చయము గలుగుట లేదు. భగవదనుభవ విషయమును యాథాత్మ్యజ్ఞానము కలుగక పోవుటంజేసి యందు విషయమున త్వర గలుగుట లేదు.

ఉపోద్ఘాత వార్త.

ఎంగళాళ్వాను అను వారి సన్నిధికి అమ్మంగి యప్పాళ్ అను వారువచ్చి దండము సమర్పించి దాసునికి సిద్ధాంతముం డునట్టిస్థితిని దెలుపుండనివిన్నవింపఁగా, ఎంగళాళ్వానును ఇత రుల సిద్ధాంతములను నిరసించుటకా? లేక స్వసిద్ధాంతమును స్థాపించుటకా? సిద్ధాంత ముండునట్టి స్థితిని గుఱించి యడిగి నారని యడిగిరి. అంతట ఇతరు లసిద్ధాంతములను నిరసించుట కును స్వసిద్ధాంతమును స్థాపించుటకును దేవరవారు వేంచే సి యున్నారు గదా! దాసునికి సిద్ధాంతముండుస్థితిని మా త్రము తెలుపుడని యమ్మంగియమ్మాళడిగిరి. అంతట ఎం గళాళ్వాన్ అమ్మంగియమ్మాళుకు సారభూతములగు నాల్గు అర్థముల నుపదేశించిరి.

అదియెట్లనిన, శ్రీ రామానుజులవారి శ్రీపాదములే శర ణమని నమ్మియుండు తనచే రక్షకములుగాను, ఉజ్జీవనహేతు

వ్రులుగాను, భోగ్యములుగానును అనుసంధించుకొనుచును, ఇ
తరుల కుపదేశించుకొని పోవుచును ఉండవలసిన యర్థములు
ఒక్కొక్కటి రెండువిధములుగల నాలుగు కలవు. అవి యేవి
యనఁగా—స్వరూపజ్ఞానమనియు స్వరూపయాథాత్మ్యజ్ఞాన
మనియు, విరోధిజ్ఞానమనియు, విరోధి యాథాత్మ్యజ్ఞానమని
యు, ఫలజ్ఞానమనియు ఫలయాథాత్మ్యజ్ఞానమనియు, ఉపా
యజ్ఞానమనియు ఉపాయయాథాత్మ్యజ్ఞానమనియు నివి.

వీటిలో స్వరూపజ్ఞానమనఁగా—జ్ఞానానందము లాత్మకు
ఒయిటనుండు పొరవంటివి యనియు, భగవద నన్యార్హశేష
త్వమే స్వరూపమనియుననిశ్చయించుకొనుట.

స్వరూపయాథాత్మ్యజ్ఞానమనఁగా—శేషత్వముబయటి
వారివంటిదనియు, భాగవతశేషత్వమే యాత్మయొక్క స్వ
రూపమనియును నిశ్చయించు కొనియుండుట.

విరోధిజ్ఞానమనఁగా—పరమభాగవతులతో విశ్లేషమును
సహించియుండుట.

విరోధియాథాత్మ్యజ్ఞానమనఁగా—కష్టపడి యొకభాగవత
తతో సంబంధమును సంపాదించుకొని, తరువాత వానియందు
దోషములను నిరూపించుట.

ఫలజ్ఞానమనఁగా—ఒక భాగవతుని నియమసమును మం
చిదా చెడ్డదాయని విమర్శింపక విషయప్రవణునికి విషయాను భ
వసమయమున విషయపారుష్యము భోగ్యమయినట్లు కా
భోగ్యమని తలంచుకొని యుండుట.

ఫలయాథాత్మ్యజ్ఞానమనఁగా— ఆర్తత్రపత్తినిచేసి సర్వే
శ్వరుని పొందుటకుఁ దగియున్నను, భక్తిశరణ్యులు సయితము

అనాదరించునట్టి యా ర్తితో గూడియుండునట్టి శ్రీ వైష్ణవు లఁ జూచినట్లయిన, వారిని రక్షించుటకుఁ దగినట్లు యిచట నే యుండుట కొప్పుకొనఁదగి యుండుట.

ఉపాయజ్ఞానమనఁగా—సంబంధజ్ఞానము. సంబంధజ్ఞాన మనునది సంబంధజ్ఞానమనియు, సంబంధయాథాత్మ్యజ్ఞాన మనియు, సంబంధస్వరూపజ్ఞానమనియు, సంబంధస్వరూప యాథాత్మ్యజ్ఞాన మనియును నాల్గువిధములు గలది. వీటిలో సంబంధజ్ఞానమనఁగా—సర్వేశ్వరుండు నిరుపాధిక శేషియ నియు, తాను నిరుపాధిక శేషభూతుండనియును విశదముగా నెఱింగి యుండుట,

సంబంధయాథాత్మ్యజ్ఞానమనఁగా—సర్వేశ్వరుండు స్వ భావసిద్ధముగ శరీరియనియు, తాను స్వభావసిద్ధముగ శరీర భూతుండనియును యెఱింగియుండుట.

సంబంధస్వరూపజ్ఞాన మనఁగా—వానియొక్క స్వభావ సిద్ధమగు ధర్మిత్వమును, తనయొక్క స్వభావసిద్ధమగు ధర్మ త్వమునున్ను యెఱింగియుండుట.

సంబంధస్వరూపయాథాత్మ్యజ్ఞానమనఁగా—ధర్మిధర్మము ల యైక్యము నెఱింగియుండుట. అనఁగా విశిష్టస్వరూపమున నత్తం డొక్కఁడేయుండి తాను లేనివాఁడుగానుండుట:

ఉపాయయాథాత్మ్యజ్ఞానమనఁగానట్టినిష్ఠ. అదియనఁగా—శేషత్వము విషయమున తనను కర్తనుగా నెన్నకుండుట యు, జ్ఞాతృత్వవిషయమున తననుకర్తనుగానెన్నకుండుటయు, కర్తృత్వ విషయమునతనను కర్తనుగా నెన్నకుండుటయు,

భోక్తృత్వవిషయమున తనను కర్తనుగా నెన్నకుండుటయును. శేషత్వము విషయమున తనను కర్తనుగా నెన్నుటయనఁగా— రాజయొక్క యాశ్రయమును వదలి జనులను వీడించునట్టి మంత్రులవలెనే భగవత్సన్నిధిని వదలి సదాచారమును చెడ గొట్టుట. అనఁగా శబ్దాదివిషయ స్పర్శము విషయమున భయమును, భగవద్భాగవత కైంకర్యము లభింపనందున మనస్సున కష్టమును కలుగకుండుట. అది లేకపోవుట యనఁగా ప్రమాదవశమునఁ గలిగిన శబ్దాదివిషయస్పర్శనువలన భయమును అట్లే ప్రమాదికముగ కైంకర్యము లభింపనందున అరియును గలుగుట.

జ్ఞాతృత్వము విషయమున కర్తృత్వమనఁగా, మనము జ్ఞాతయగుటంజేసి కదా మనల నంగీకరించినాడనుకొని జ్ఞానమునుబట్టి గర్వించుట. అది లేకపోవుట యనఁగా, దేహాత్మాభిమానులకంటెనున్న తక్కువయిన వాఁడనయి, అచేతన వస్తువుతో సమానుండనయి మొదటినుండియు అనతల్పమైయుండు సన్న ఇనుమును బంగారునుగా జేయునట్లు నాహృదయములోఁ బ్రవేశించి ఆత్మజ్ఞానమునుగలుగఁ జేసి, యంగీకరించినాడేయని కృతజ్ఞుండుగా నుండుట.

కర్తృత్వము విషయమున కర్తృత్వమనఁగా— మనము నిషిద్ధములగువాటినివిడిచి శాస్త్రనియమితములయిన వాటిని యనుష్ఠించుటంజేసి కదా మనలను అంగీకరించినాడనుకొని తన ప్రవృత్తినివృత్తులనుబట్టి గర్వించుట. అది లేకపోవుటయనఁగా—మనముచేసినది యేమిన్న లేదు. మరబొమ్మను

త్రిప్పువారివలెనే తానే నిషిద్ధములనుండితొలగించి శాస్త్రనియమములయినవాటిలోఁ బ్రవేశింపఁజేసినా డనుకొనుట.

భోక్తృత్వవిషయమున కర్తృత్వమనఁగా—మనము వానికి కైంకర్యముఁ జేయుచున్నామని తలంచియుండుట. అది త్రోవపోవుట యనఁగా తనచేతితో తనవెంట్రుకలను చిక్కుతీసికొనినట్లయిన అందులకై పరస్పరము ఉపకారస్మృతి లేకుండునట్లు, అవయవభూతమగునట్టి యీయాత్మ అవయవియగు సర్వేశ్వరునికి కైంకర్యము చేయుచున్నాడని తలంచుట. ఈ విషయము లన్నియును ఆచార్యాంగీకారమును బొందినట్టి ముముక్షువుచే అవశ్యముగ తెలిసికొనఁ బడినవి.

ఏడవ వార్త.

పరస్వరూపమనఁగా నెట్టిది? దానియాథాత్మ్యమనఁగా నెట్టిది? స్వస్వరూపమనఁగా నెట్టిది? దాని యాథాత్మ్యమనఁగా నెట్టిది? స్వరూపానుగుణమగు ఫలస్వరూపమనఁగా నెట్టిది? ఫలస్వరూప యాథాత్మ్యమనఁగా నెట్టిది? దానివిరోధిస్వరూపమనఁగా నెట్టిది? విరోధిస్వరూప యాథాత్మ్యమనఁగా నెట్టిది? దానిని తొలగించునట్టిదియు ఫలమును లభింపఁజేయునట్టిదియునగు ఉపాయస్వరూప మెట్టిది? ఉపాయస్వరూప యాథాత్మ్యమనఁగా నెట్టిది? యని యడిగితివేని తెలుపఁబడును.

పరస్వరూపము— చేతనాచేతనాత్మకమగు ఉభయవిభూతులకును నియామకుండుగానుండుట యనెడి నియన్తృత్వము. పరస్వరూప యాథాత్మ్యము—"అతునమతు విధివశై" అని సాయించినట్లు అర్చావతార పర్యంతమును ఆశ్రితపారతంత్ర్యము.

ఇంక, పరస్వరూపముతో సంబంధించినదిగానుండు స్వస్వరూపమెట్టిది యనఁగా — ప్రకృతికంటెను వేరయినదిగానుండుటయు, జ్ఞానానందస్వరూపముగా నుండుటయు, నిత్యమైనదగుటయు, ఒక్కవిధమైన రూపముగలదియగుటయు, జ్ఞానమే గుణముగాఁగలదియగుటయు, స్వయంప్రకాశమైనదిగానుండుటయు, సర్వేశ్వరునికి శేషభూతమైనదిగా నుండుటయు, వేఱొక్కనికి శేషభూతము కాఁదగనిదిగానుండుటయు, తనను స్వయముగ రక్షించుకొనజాలనంత పరతంత్రముగా నుండుటయును.

దీనియొక్క యాథాత్మ్యమనఁగా — ''అరుళ్ పెరువారడియార్ తమ్మడియనేర్క్'' అనియు, ''అడికళడియేనినైయుమడియవర్కళ్ తమే అడియార్'' అనియు, ''మెయ్ మ్మైయెమికవుణర్న్దు''అనియును నాయించియున్నట్లు, ఆట్టి శేషత్వము తదీయ (భాగవతుల)పర్యంతముండుట.

ఇంక స్వరూపానురూపమగు ఫలస్వరూపమనునది భగవత్స్వరూపమును, దివ్యమంగళవిగ్రహమును, కల్యాణగుణములనున్న అనుభవించుటచేఁ గలిగినట్టి యానందము మూలముగ చేయునట్టికైంకర్యము. దానియొక్క యాథాత్మ్య మెట్టిదియనఁగా ''ప్రహర్షయిష్యామి'' (ఎప్పుడు నాతోఁ మెప్పొందునా?) అని నాయించినట్లు ఈకైంకర్యమును అంగీకరించువాఁడును శేషియగు సర్వేశ్వరుని మనస్సునందుఁగలుగు సంతోషము.

దాని విరోధిస్వరూపమనునది — దేహము విషయమున నాత్మయనెడి తలంపును, దేహముతో సంబంధించిన పదార్థములయెడల నాదియనెడి తలంపున్ను, దేహముకంటెను వేరయినదగు ఆత్మనిషయమున, స్వతంత్రమయినది యని

తలంచుటయును. దీనియొక్క యాథాత్మ్యమనునది—స్వరూపానురూపమగు కైంకర్యవిషయముననుండు అహంకారమమకారములు.

అట్టి విరోధి తొలగిపోవుటకును, పురుషార్థము సిద్ధించుటకున్న ఉపాయమెట్టియనగా—సిద్ధస్వరూపుండును, సౌలభ్యాది గుణవిశిష్టుండునగు సర్వేశ్వరుని శ్రీపాదములు. దీనియొక్క యాథాత్మ్యమనునది. — తాను కటాక్షించుటకుగాను ఈతనియందు ఒక్క గుణమునైనను అపేక్షింపనంత సహకారినైరపేక్ష్యము.

ప్రథమ వార్త.

శ్రీ నంబిళ్ళైగారు ఇట్లు సాయించియున్నారు:—సర్వేశ్వరుని గుణానుభవమునకువిరోధి శబ్దాదివిషయములయెడలగలప్రీతి. ప్రాప్య (కైంకర్య) విరోధి నాది యనెడి మమత. సాధనవిరోధి అజ్ఞానమమూలముగతాను కర్తయనితలంచుట. ఈపైని గనబడుచున్న మూడువిరోధులకును కారణము అహంకారము. కైంకర్యముకు విరోధి స్వాతంత్ర్యము. భగవద్గుణముల విషయమునగ్రీతికి విరోధి శబ్దాదివిషయములు, సర్వేశ్వరుని యాశ్రయించుటకు విరోధి దేవతాంతరము. శరణాగతికి (సర్వేశ్వరుని శరణుజొచ్చుటకు) విరోధి వేరొక్కయుపాయము నవలంబించుట. స్వరూపమకు విరోధి భాగవతాపచారము. పురుషార్థముకు విరోధి విషయప్రావణ్యము.

ద్వితీయ వార్త.

తిరుక్కోట్టియూరైనంబిగారు శ్రీరామానుజులవారికిట్లు సాయించిరి:—ప్రపన్నుండు పరిత్యజింపవలసినవి ఆఱు. అవి

యేవియనఁగా — ఆశ్రయణవిరోధి, శ్రవణవిరోధి, అనుభవ విరోధి, స్వరూపవిరోధి, పరత్వవిరోధి, ప్రాప్తివిరోధి, యనునవి. వీటిలో ఆశ్రయణవిరోధియనునది అహంకార మమకారములును, ఫలాపేక్షయును, పురుషకారమును వదలుటయును, మోక్షవిషయమున సంశయమును. శ్రవణవిరోధియనునది — దేవతాంతరకథల నెక్కువప్రీతితో వినుట. అనుభవవిరోధియనునది — భోగద్రవ్యముఁగొని లోపలికిపోయి స్నానద్రవ్యముఁ జేతనుంచుకొని బయిటికివచ్చుటయను విషయానుభవేచ్ఛ. స్వరూపవిరోధియనునది — పరతంత్రుండని యొప్పుకొనక స్వతంత్రుండనని చేయియూడించుట. పరత్వవిరోధియనునది — మొదట జీవులుగానుండియున్న బ్రహ్మరుద్రాదులను సర్వేశ్వరులనుగా భ్రమించుట. ప్రాప్తివిరోధియనునది — కేవలులతోఁ జేరక,

భగవద్వార్త.

భగవంతుని యాశ్రయించుటకు ప్రతిబంధకము శరీరము. ఆచార్యుని యాశ్రయించుటకు ప్రతిబంధకము పుత్రమిత్రాదులు. శ్రీవైష్ణవుల నాశ్రయించుటకు ప్రతిబంధకము శ్రీవైష్ణవులు కానివారితో సహవాసము. ఉపాయమును గ్రహించుటకు ప్రతిబంధకము డబ్బాశ. కైంకర్యమునఁ బ్రీతిగలుగుటకు ప్రతిబంధకము శబ్దాదివిషయములయెడల ప్రీతి. వీటిలో నొక్కొక్కటి కొక్కొక్కటి కారణమగునని తిరునగరిపిళ్ళ యను వాఁడు సాయించెడువారు.

స్వరూపవిరోధులనునవి స్వరక్షణము, స్వస్వాతంత్ర్యము, అన్యశేషత్వము, దేహాత్మాభిమానము, మమతయనునవి. స

శ్వేశ్వరుండే రక్షకుండుగాన, తనను తాను రక్షించుకొనుట సంభవింపదు. వాఁడు శేషిగాన తాను స్వతంత్రుండగుట సంభవింపదు. వాఁడు తక్కిన గొప్పవారికంటెనున్న గొప్పవాఁడు గాన వేఱొక్కనికి శేషభూతుఁడగుటయును సంభవింపదు. జీవుఁడు జ్ఞానానందములగల వాఁడగుటంజేసి, దేహమే యాత్మ యగుటసంభవము కాదు. ఈ విభూతియంతయును సర్వేశ్వరునది యైనందున, సీతనికి దీనిలో దేనినైనను నాదియని తలంచుకొనుట సంభవము కాదు.

ఉపాయవిరోధి యనునది— సాధనాంతరము, స్వయోగ్యత, ద్రవ్యము, అధికారి విశేషణము, అభిమతము. శరీరమువలెనే శేషమగుటంజేసి, సాధనాంతరముల నవలంభించుటకు వీలులేదు. తాను బద్ధుండగుటంజేసి తనకొక యోగ్యత యుండుటకు సంభవము లేదు, అచేతన వస్తువగుటచే ఇష్టానిష్టములఁ దెలిసికొనుటకు యోగ్యత లేనందున ద్రవ్యము సాధనము కాఁజాలదు. అధికారికిఁగల యోగ్యతయనునది చైతన్యముండుటవలనఁ గలిగినది గాన, నది సాధనమగుటకు వీలులేదు. సిద్ధసాధనమగు సర్వేశ్వరుండు వేఱొక్కదాని సహాయము నపేక్షించువాఁడుకానందున తనయొక్క యిష్టమును సాధనమగుటకు వీలులేదు.

ప్రాప్తి విరోధియనునది—దేహము విషయమున భోగ్యమైనదియనెడి తలంపును, దేహమునుబట్టి వచ్చువాటి యెడల పురుషార్థమనెడి తలంపును, స్వర్గైశ్వర్యమువిషయమున పురుషార్థమనెడి తలంపును, బ్రహ్మలోకమును బొందుట పురుషార్థమను తలంపును, దేహము స్వభావసిద్ధముగ దుర్గం

ధము కలిగియుటంజేసి యది పురుషార్థము కాఁజాలదు. జే హమునుబట్టి వచ్చునవి తనకుగానయినవి కావుగాన, పురుషా ర్థము కాఁజాలవు. ''క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి'' (పుణ్యా ము నశింపగానే మరల భూలోకమునకు వస్తారు) అని శాస్త్ర ముననే జెప్పియున్నందున స్వర్గైశ్వర్యము పురుషార్థముకాజా లదు. తృప్తిపాసలవలన నీలోకమునకువచ్చి కుక్క-మాంసముఁ దిని పోవుటని శాస్త్రమునఁ జెప్పియుండుటచే బ్రహ్మలోక ప్రాప్తియును ఒక సుఖము కాఁజాలదు. కైవల్యము విధవాలం కారముపలెనే తనను తాను అనుభవించుటమాత్రమే యయినం దునను, అల్పమైనది యైనందుననున్ను పురుషార్థము కాఁజా లదు. స్వరూపమునకు అనుకూలమయినట్టి పురుషార్థమన్నచో, అల్పమున్నుకాదు. అసిరమున్నుకాదు. అభోగ్యమున్నుకాదు అప్రాప్యమున్నుకాదు కదా!

శరీరావయవాలు.

శరీరము జడముగానుండును. ఆత్మయన్నచో, జ్ఞానమ యముగా నుండును. శరీరము దుఃఖాత్మకముగా నుండును ఆత్మయన్నచో ఆనందమయముగా నుండును. శరీరము మల యుక్తమైనదిగా నుండును. ఆత్మయన్నచో నిర్మలమైనదిగానుం డును. శరీరము నశించునదిగానుండును. ఆత్మయన్నచో, నిత్య మైనదిగానుండును. శరీరము మార్పునొందునదిగా నుండును. ఆత్మయెప్పటికిని యొక్కటియేరూపము గలదైయుండును. శరీర ము నిభువుగానుండును. ఆత్మ అణువుగానుండును. శరీరము చీక టిగానుండును ఆత్మ ప్రకాశముగానుండును. శరీరము నిద్రగా నుండును. ఆత్మమెళుకువగానుండును. శరీరము కోపమువచ్చి

నుండును ఆత్మ శాంతివలెనుండు శరీరము అశుద్ధముగానుం డును. అత్మశుద్ధమైనదిగా నుండును.

సర్వేశ్వరుండు రక్షకుండుగాను, కేషి గాను కారణము గాను, శరీరిగాను, ధారకుండుగాను, వ్యాపకుండుగాను, నియ న్తగాను, స్వతంత్రుండుగాను, శరణ్యుండుగాను, నేవ్యుండుగా ను నుండును. వెయ్యేల నాయకుండై యుండును.

౭౩ వ వార్త.

కొందఱు అవయవములను ఆత్మయందురు. మరికొం దఱు ఇంద్రియములను ఆత్మయందురు. కొందఱు మనస్సే యాత్మయందురు. మఱికొందఱు ప్రాణము నాత్మయందురు. కొందఱు ఇవియన్నియును ప్రత్యేకముగా నాత్మయందురు. ఇవి యన్నియునుచేరి యాత్మయని మరికొందఱు చెప్పదురు. మరికొందఱు ప్రకృతిని యాత్మయందురు. మరికొందఱు ఆత్మ క్షణికమందురు.మరికొందఱు జ్ఞానమాత్మయందురు. మరికొం దఱు ఆత్మ విభువందురు. కొందఱు ఆత్మ యనిత్యమందురు. కొందరు ఆత్మ యొక్కటియే యందురు. మరికొందరు ఆత్మ స్వతంత్రమైనది యందురు.

కొందఱు ఆత్మ పరతంత్రమైనదియని యొప్పుకొనినను, కర్మముకు పరతంత్రమందురు, కొందరు మాతాపిత్రులకు పర తంత్రమందురు. మరికొందఱు పితృదేవతలకు పరతంత్రమం దురు కొందఱు భార్యలకు పరతంత్రమందురు. కొందఱు అగ్నికి పరతంత్రమందురు. కొందఱు ఇంద్రునికి పరతంత్రమం దురు. కొందఱు చతుర్ముఖబ్రహ్మకు పరతంత్రమందురు. కొందఱు రుద్రునికి పరతంత్రమందురు కొందఱు ఒంటివాడగు

సర్వేశ్వరునికి పరతంత్రమందును. ఇట్లు అనేకవిధములుగ పరస్పరము విరుద్ధాభిప్రాయములుగల వారయి యున్నారు.

వీరు తలంచినవి విరుద్ధాభిప్రాయములగుటకుఁ గారణమేదియనఁగా—కాలున్న చెయ్యిన్ని పోయినప్పటికిన్ని, ఉన్నట్టిదిగాఁ దెలియవచ్చుచున్నందున హస్తపాదాద్యవయవములు ఆత్మకాఁజాలవు. కండ్లున్న చెవులున్ను పోయినను ఉన్నట్టిదిగాఁదెలియవచ్చుటంజేసి యింద్రియము లాత్మకాఁజాలవు. మనస్సు జడమైనందున ఆత్మకాఁజాలదు. ప్రాణము వాయువుగాన,నదియాత్మకాఁజాలదు.ఒకయింద్రియమునకు ఒచ్చినకష్టము మూలముగ ఇతరేంద్రియములు కష్టముగలవిగాను తెలియవచ్చుచున్నందున, ఇంద్రియములలో నాకొక్కటిప్రత్యేకముగా నాత్మకాఁజాలదు. వీటియొక్క సముదాయమాత్మకాజాలదు. ఏలయనఁగా— నాకాలు, నాచెయ్యి, నాశరీరము నాకు అనుకూలముగా నున్నది యని చెప్పుచున్నారు, తల్లితండ్రులు బిడ్డ చనిపోయినప్పుడు కంటికిఁగానవచ్చునట్టి శరీరమున నొక్కటియును పోకుండియున్నను, ''అయ్యా! ఎచ్చటికి పోయినావు!అమ్మా!యెచ్చటికిపోయినావు!''అనుచుముండంత ఆదరించిన శరీరమును ఒకయరగంటసేపు తలవాకిటనైనను పడియుండనీయకదానికిశవమనిపేరుపెట్టి దానిఁజూచినదోషముకుగాను నెయ్యినినిప్పును గొనిపోయి స్నానము చేయుటంజేసియు,అజ్ఞులును శవశరీరము నాత్మనుగాఁ దలంపకుండుటంజేసియునుశరీరమాత్మ కాజాలదు. ఈతండున్నప్పుడు ప్రసరించు నదిగాఁ దెలియ వచ్చుచున్నందున,ఆత్మ జ్ఞానము కాజాలదు. ముందు చేసియున్నట్టి పనిని యిప్పుడుచెప్పుచున్నందున ఆత్మ ఋణికము

కాజాలదు. "నేనుదీనిఁ జేయుచున్నాను" అని చెప్పుచున్నందున జ్ఞానము ఆత్మకాజాలదు. ఆత్మ శరీరములోనుండి బయలుదేరిపోవు నప్పుడు ప్రక్కననుండువారికిఁ దెలియరానందున ఆత్మవిభువు(పెద్ద) కాఁజాలదు. గడచిన జన్మమున నొన్ని ధర్మంబుల నాచరించి యున్నాము గాన, ఈజన్మమున సుఖముగానున్నారము. ఈజన్మమునను గొన్ని సుకృతంబులనొనర్చితిమేని, రాబోవుజన్మమునను సుఖముగానుండుగలమనుకొనివాటినొనర్చుచున్నందుననును ఈశరీరమును వదలినపిమ్మట స్వర్గాదుల ననుభవించుటకుగాను జ్యోతిష్టోమాది సాధనానుష్ఠానము నవలంబించుటంజేసియును, ఆత్మయనిత్యమైనది కాఁజాలదు. ఒక్కఁడు దుఃఖింపఁగా, వేఱొక్కఁడుకష్టపెట్టఁగా, మరియొక్కఁడుకష్టపడుటంజూచియుండుటంజేసియందరిలోనుండునట్టియాత్మ యొక్కటియే కాఁజాలదు. పుట్టిననాఁడేచనిపోవునట్టిబిడ్డయొక్కయాత్మయును, నూఱుసంవత్సరములుండి చనిపోవునట్టివానియొక్కయాత్మయును ఈరెండును ఒక్కతీరుగనే మనకు కానరానందుననును, ఆత్మమార్పును పొందునట్టివస్తువు కాజాలదు. తనకు అనిష్టమైనట్టి దుఃఖమును తొలంగించుకొనజాలనందుననును, ఇష్టమైనట్టి సుఖమును కలుగఁజేసికొనజాలనందుననును, తాను చేయుదు ననుకొనిన కార్యమును తప్పకుండ చేయజాలనందుననున్న ఆత్మ స్వతంత్రమైనది కాఁజాలదు.

ఆత్మ కర్మముకు పరతంత్రమైనది కాఁజాలదు. ఏలయనఁగా కర్మము అచేతనము. ఆత్మ తల్లితండ్రులకు పరతంత్రుండు కాఁజాలడు. ఏలయనఁగా వారు ఈతని యాపత్తును నివారింప సమర్థులు కారు. పితృదేవతలకు పరతంత్రుడు కాఁడు

వారు రక్షకులు కారు కదా, అందువలననే ఔర్యులకును పరతం త్రుడు కాజాలడు. అచేతనమైనందునను, తనను ఇతరులు రక్షిం పవలసియున్నందునను, తనయాశ్రయమును నశింపఁ జేయునది యైనందునను అగ్నికి ఆత్మ పరతంత్రుండు కాజాలడు. శపితుండై నందున తనరాజ్యము నితరులకొప్పగించి దుఃఖించు వాడైనందు న ఇంద్రునికి పరతంత్రుండు కాజాలడు. మధుకైటభుల చేతిలో వేదములఁ గోల్పోయి నందుననుఁ, రుద్రునిచే కొట్టబడినందుననుఁ చతుర్ముఖబ్రహ్మకు పరతంత్రుండు కాజాలడు. తాను అభి మానించిన బాణాసురుని విడనాడి దూరముగాపోయి నందు నను చతుర్ముఖబ్రహ్మముయొక్క శిరస్సు తన చేతినంటుకొనఁ గా సర్వేశ్వరునియొద్దకు పోయి యాపత్తునుండి రక్షింపవ లయుఁగని వేడుకున్నందుననుఁ, రుద్రునికి పరతంత్రుండు కాఁజా లడుఁ. "తిరుమాలేనాను మునకుఁ బహ్మ వడియేఁ" (శ్రీయఃపతే నీకుదానుండను) అనిసాయించి యున్నందున ఒంటివాఁడగు సర్వేశ్వరునకి పరతంత్రుండు కాఁజాలడు. కావున నీయా త్మకు స్థిరమైన శేషత్వము "నిన్ తిరువెట్టి ప్రుత్తుమ్ కణ్ణా నాన్ ప్రీతుమ్ ఉన్నడి యార్క్కడిమై" (నీవు సాయించినట్టి తిరుమంత్రము నెఱింగియుండు నేను యిష్టపడినదియును నీదాసులకు కైంకర్యము) అని సాయించియున్నట్లు భాగవత శేషత్వమే యాత్మస్వరూపము కాఁగలదు.

ఇక వాక్యార్థము.

తత్వములు మూఁడు. వాటిలో ఆత్మతత్వములు మూ డు. వాటిలో బద్ధాత్మలు మిగ్గురు. వారిలో శేషత్వజ్ఞానము కల వారు మిగ్గురు. వారిలో భగవచ్ఛేషత్వజ్ఞానము కలవారు మిగ్గు

రు. ఆత్మ ప్రాప్తికాములు (కేవలులు) ముగ్గురు. వారిలోప్రప న్నులగు అధికారులు ముగ్గురు.

ఏగి వ వార్త.

(అద్వైతి) రక్షకత్వమును ఒప్పుకొనలేదు, శేషత్వ మును ఒప్పుకొనలేదు. పరత్వమును ఒప్పుకొనలేదు. శరీరము ను ఒప్పుకొనలేదు. కృపను ఒప్పుకొనలేదు. దాసులను ఒప్పు కొనలేదు. విభూతిని ఒప్పుకొనలేదు. బంధమును ఒప్పుకొన లేదు. కైంకర్యమును ఒప్పుకొనలేదు. తనను శరీరిని (బ్ర హ్మను) కాదలంచి అనర్థమును బొందును. తనను శరీరము నుగా (శేషభూతునిగా) దలంచి ఉజ్జీవించును. ఇంతియేయని పిళ్లైసాయించుదురు.

ఏఁ వ వార్త.

పౌరుషమును పెంపొందుకొనుట పారతంత్ర్యమును నశిం పఁజేయుట. వ్యాపారమును పెంపొందుకొనుట అధ్యవసాయమును నశింపఁజేయుట. విషయాంతరములతో సంబంధమును గలు గఁజేసికొనుట కైంకర్యమును నశింపఁ జేసికొనుటయని ఆ చ్చాపిళ్ళ సాయించుదురు.

ఏం వ వార్త.

జ్ఞానము జ్ఞానమును ఉపయోగవరచుకొనుట యెట్టిం టివేని, ఈతనికి ఇంద్రియద్వారా ఉపయోగపడును. అతనికి శరీరద్వారా ఉపయోగపడును. జ్ఞానము జ్ఞానమునకు శేషభూ తమగుట యెట్లంటివేని, దేనియొక్క స్వరూపము, స్థితి, ప్రవృ త్తి, నివృత్తి అనునది దేని యధీనములోనుండునో, అది దానికి

శేషియగుటకు బాధకము లేదు. ఇటువంటిజ్ఞానమును అవిద్య మూసివేయుట యెట్లంటివేని, జ్ఞానాశ్రయమగుటంజేసి, రాయి చలింపక, నీళ్లుచలిచును ఇంతియే కదా! జ్ఞానమనునది యెన్న డును చలింపక యుండునైతే యొకప్పుడు అప్రాప్తమగు దాని విషయమున చలింపవచ్చును. వేఱొకప్పుడు ప్రాప్తమైనదాని విషయమున చలింపవచ్చును, స్థూలశరీరమునందు సూక్ష్మశరీ రముండుట యెట్లంటివేని, జ్ఞానేంద్రియములలో వ్యాపించియుం డును, స్థూలశరీరము విడిచిపోవునప్పుడు "వాయుర్గంధానివ" అన్నట్లు వాయువు పరిమళము గలదగునట్లు ఇంద్రియ ములు సారవంతములగును. అరుచి విశ్వాసరాహిత్యము మూలముగా బ్రవేశింపమను. స్థూలశరీరము విడిచినతోడనే సూక్ష్మశరీరమేల విసువదంటివేని, ప్రాకృతదేశమున అప్రాకృత శరీరము లేకుండుటంజేసి. ఇది యే దేశమున విడిపోవునో, అది యప్రాకృత దేశమగును. ఇంతియే ఈ సూక్ష్మశరీరమీజీవు నికిలోకాంతరమునకుం బోవుటకు సాధనభూతమైనది. ఈతండు పోవునట్టి మార్గముననుండు దేవతలు ఈతనిని సత్కరించి స్వరూపమును లభించుటకుపయుక్తమైనది. ఈ సూక్ష్మశరీరము విడిపోయినట్లయిన, పన్నెండుకోట్ల ఆదిత్యుల ప్రకాశము నంతయు నొకతావునచేర్చినట్లు తేజస్సుపొరలి బయటికి వచ్చినట్లయిన, దేవతుల లోకములయందుండువారు యెదు రుగవచ్చి సన్మానించి తమస్వరూపమును కాపాడుకొనుటకు వీలులేదు. అంతఃపురమునకుపోవుసమయమున (ఘోషాస్త్రీలు) బురకావేసికొనిపోవుట స్వరూపమును కదా! అట్టిసమయమున దేవ తలు, "ఇడర్ కెడవెమ్మోపోవ్దళియాయ్" (మాచుఃఖముపోవునట్లు

నీవేపచ్చికటాక్షింపుమా)అనియు, ‘నీణకర్నీశెరినైత్తరుళాయ్’ (లంకాపట్టమున సమృద్ధిగ అగ్నినుంచుమా)అనియును చెప్పి కర్మము అతిశయించినట్లయిన, యెదిరించునట్టి అసత్ప్రాయులయినందున, ఇటునంటి నీమలు కానరాకుండునట్లు పోయి వైకుంఠద్వారముకుఁజేరి బురకాతీసివేయును ఇంతియె. అనఁగా విరజానదిలోఁ బ్రవేశించుదురు. తెగను తీసినట్లయిన, ఆ తేజస్సు జ్ఞానస్వరూపులగు నిత్యసూరుల ముఖమునఁబడును. ఇంతియే. ‘‘శతంమాలా హస్తాః’’ అని శ్రీవైకుంఠనాథుని అలంకరించుచున్నట్టి యప్సరసలు ఈ జీవుని యలంకరించుటకై నియోగింపఁబడి నట్లయిన, ఈతని తేజస్సు వారిముఖమునఁ బడగలదు. స్వరూపము జ్ఞానస్వరూపముగా నుండుటయనునది జ్ఞానస్వరూపుండగు సర్వేశ్వరుని ప్రీతికై గలిగినది యగుటంజేసికదా! అనఁగా నతని జ్ఞానానందమున నీతని సత్తయున్నందుననన్నట. వానిని సంతోషింపఁ జేయుటకై పుట్టిన వాఁడయినందున గదా యీతండు యాతనికై యెక్కువ యాతురత గల వాఁడగుచున్నాడు.

ఆవ వార్త.

నవవిధ సంబంధములు — రక్ష్యరక్షక సంబంధము, పితాపుత్ర సంబంధము, శేషశేషి సంబంధము, భర్తృభార్యా సంబంధము, జ్ఞాతృజ్ఞేయ సంబంధము, స్వస్వామి సంబంధము, శరీర శరీరిభావ సంబంధము, ఆధారాధేయ సంబంధము, భోక్తృభోగ్య సంబంధము అనునవి.

ఇవ వార్త.

ప్రణవమునందు (ఓమ్=అ-ఉ-మ్) (ఆయ అన్న లుప్త

చతుర్థిచేత శేషత్వముఁ దెలిపి, అకారముచేత శేషత్వప్రతి సంబంధిని (శేషత్వము యెవ్వనికోవానిని) తెలిపి, మకారము చేత శేషత్వము కాశ్రయమయిన దానిని (ఆత్మను) తెలిపి, అవధారణచేత (ఉ అను దానిచేత) అట్టి శేషత్వము యొక్క యనన్యార్హత్వమును చెప్పుటచే (ప్రణవమునందు) స్వరూపము చెప్పఁబడినది.

అకారముచేత రక్షకుని తెలిపి, మకారముచేత రక్షింప వలసిన వస్తువును (ఆత్మను) తెలిపి, చతుర్థిచేత రక్ష్యరక్షక భావమునకుఁ గావలసిన సంబంధమును తెలిపి అవధారణముచేత రక్ష్యరక్షకముల యొక్క లక్ష్యలక్షణములఁ దెలుపుటచే ప్రణవమున ఉపాయము తెలుపఁబడినది.

అకారముచేత ప్రాప్యనస్తువుఁ దెలిపి, మకారముచేత ప్రాప్తను (పొందువాఁడగు జీవుని) తెలిపి, చతుర్థిచేత ప్రాప్తి ఫలమగు కైంకర్యముఁ దెలిపి, అవధారణముచేత కైంకర్యముయొక్క విధముఁ దెలుపుటంజేసి ప్రణవమున ప్రాప్యము చెప్పఁబడినది.

(తిరుమంత్రము నందుండు) ప్రణవముచే ఆత్మస్వరూపము తెలుపఁబడినది. నారాయణ పదముచే పరమాత్మస్వరూపము తెలుపఁబడినది. ''ఆయ'' అను చతుర్థిచే పురుషార్థస్వరూపము చెప్పఁబడినది. (నమ:అను తావునందుండు) ''మ:'' అనుదానిచే విరోధిస్వరూపము తెలుపఁబడినది. నమ: అను దానిచే ఉపాయస్వరూపము చెప్పఁబడినది. కావున ప్రణవము చే సకలవేదాంత ప్రతిపాద్యమగు అర్థపంచకము చెప్పఁబడినది.

౨౦ వ వార్త.

ఆశ్రయియగు (ఒకదాని నాశ్రయించి యుండునది యగు) శేషత్వమును ముందుగ "ఆయ" అనుతావున (లుప్త చతుర్థిచే) పేర్కొని ఆశ్రయమగు జ్ఞానానంద లక్షణవస్తువును (ఆత్మను) తరువాత పేర్కొనుటకుఁ గారణ మెద్దియంటివేని, ఆత్మకు జ్ఞానానందములు కంటెను నున్న ప్రధానమైన స్వరూపము శేషత్వమని సూచింపుటకును దాస్యరసమునఁ బ్రీతిగలుగకుండ, ఆత్మానుభవ మాత్రమున (కైవల్యమున) ప్రవేశింపఁ జేయునది యగు ఒక విఘ్న ముండుటంజేసి, దానిని పరిహరించుటకును, నిప్పలోఁబడి కాలిపోవువాఁడు జూచినట్లయిన, వారెవ్వరా? యని విచారింపకయే జ్వలించునట్టి నిప్పు ఆర్పుటకుగాను ప్రయత్నించునట్లు, దహింపశక్యముకాని ఆత్మను చాలా కాలముగ దహించునట్టి స్వాతంత్ర్యమును బోగొట్టుటయే యద్దేశమైనందునను, పుష్పముకు శ్లాఘ్యత - పరిమళమునుబట్టి కలుగునట్లు, స్వరూపమునకున్న ఉపాదేయత్వము ఈ శేషత్వస్వభావమునుబట్టి యుండునదియగుటంజేసియును, ఈ విశేషములనుబట్టి మొట్టమొదట శేషత్వము పేర్కొనఁబడినది.

౩౦ వ వార్త.

తిరుమంత్ర మనునది ఈయాత్మకు సర్వేశ్వరుండు కట్టిన మంగళసూత్రమని పిళ్ళైతిరునరయూరరయరు వారు సాయించుచుందురు.

౩౧ వ వార్త.

సంసారవర్ధకమగు మంగళసూత్రము పదునాఱు పోగు

లు గలదిగను రెండు పురులు గలదిగానుండును. కైంకర్యము ను వృద్ధిపరచునట్టి మంగళసూత్రము యెనిమిది దారములు గలదిగాను ముప్పరిగాను నుండును. వాటిలో స్వరూపజ్ఞాన మునుబట్టి యుండునది యొక పురి. తనను తాను రక్షించుకొ ను విషయమున అశక్తినిబట్టియుండునది యొక పురి. స్వరూప జ్ఞానమునుబట్టియును, స్వరక్షణవిషయమున నశక్తినిబట్టియు నుండునదియు సర్వేశ్వరుని విషయమున ప్రీతిని బట్టియుండు నదియై యట్టిప్రీతిని ప్రకాశింపఁ జేయునది మరియొక పురి.

33 వ వార్త.

శేషత్వజ్ఞానము లేనివారికి ప్రణవముతో సంబంధము లే దు. దేహమే యాత్మయనెడి యభిమానము గలవారికి నమ స్సుతో సంబంధము లేదు. కైంకర్యరుచి లేనివారికి నారా యణపదముతో సంబంధము లేదు.

శేషత్వజ్ఞానమున్నట్లు శ్రీ లక్ష్మణస్వామివారు ఆచరించి చూపించినారు. అదియెట్టనిన, (అరణ్యమునకుఁ బోవునప్పు డు) శ్రీరామచంద్రుండు శ్రీ లక్ష్మణస్వామిని నిలువుమనఁగా, నంతట శ్రీ లక్ష్మణస్వామి సీతాపిరాట్టి పురుషకారపూర్వక ముగ పెరుమాళ్ళ స్వాతంత్ర్యమునుతొలగించి పెరుమాళ్ళకును పిరాట్టికిని కైంకర్యము నొనర్చిన వారైరి.

చిత్రకూటమున పిరాట్టి లేకుండ పదిమాసములు సహిం చి కాచుకొనియుండిన పెరుమాళ్లు, లక్ష్మణస్వామిని వదలి యుండునప్పుడు, పగులు భోజనము చేయకయుండి, ''నేను నీవు లేకుండ యుండజాలను చూచితివా!'' అనుచు కూడవచ్చి నట్టి లక్ష్మణస్వామితో ''నేను లేకుండ నీ వుండజాలవు'' అని

చెప్పి వారిని తనతోకూడ తోడ్కొనిపోయిన వారయిరి.

తనరక్షణము విషయమున తన కెట్టియు సంబంధము లేకుండుట యను అత్యంతపారతంత్ర్యమును శ్రీ భరతులవారు ఆచరించి చూపించినారు. అదియెట్లనిన, "నాకొడుకు యువరాజుకావలయును" అనిన కైకేయి యను కాలరాత్రియొక్క పాపపుప్రశ్నమును మడిచిపెట్టి, "నమంథరాయానచమాతురస్యా దోషోనరాజ్ఞో నచరాఘవస్య। మత్పాపమేవాత్రనిమిత్తమాసీద్వనప్రవేశే రఘునందనస్య" (శ్రీరామచంద్రుండు అరణ్యమునకుఁ బోవ్రట మంథరయొక్క దోషము కాదు. నాతల్లియొక్క దోషము కాదు. నాతండ్రియొక్క దోషము కాదు. శ్రీరామచంద్రుని దోషము కాదు. అది నాపాపము" అనియు, "విలలాపసభామధ్యే జగర్హేచ పురోహితం" (సభలో యేడ్చుచు పురోహితుని నిందించెను) అనియు, "రాజ్యంచాహంచరామస్య ధర్మంవక్తుమిహార్హసి" (నేనున్ను రాజ్యమున్ను రాముని సొత్తు ఈవిషయమున ధర్మముచెప్పగలవు) అనియును చెప్పియున్నట్లు జడలుతాల్చుకొని, నారవస్త్రములను ధరించి, వంటినిండదుమ్ముపడి, కాళ్లు తడపడగా నడిచి స్వరూపహానిని గలుగఁ జేయునదై స్వాతంత్ర్యభూయిష్టమగు దేశమునువిడిచి, నాకు అన్నట్టి కైకేయిగర్భమున జన్మించుట యనునది వెనుకకు లాగఁగా, శ్రీరామచంద్రుని కృపనుండుకులాగఁగా ఒకయడుగు వేసేయంతలో పదియడుగులు వేయుచు, శ్రీరామచంద్రుండు వేంచేసియున్నట్టి చిత్రకూటమునకుఁబోయి, వారి శ్రీపాదములను లభించి తరువాత దోషము సంభవించునేమో యని రాజధానికిఁ బోక, బయటనుండు నందిగ్రామమున శ్రీరామచంద్రుని రా

క కెదురుచూచుచు పదునాలుగు సంవత్సరములు కాచి యున్నారు కదా?

సర్వేశ్వరుని ప్రేమించువిధమును శత్రుఘ్నుల వారు ఆచరించి చూపించినారు. అదియెట్లనిన, శ్రీరామచంద్రుని తప్ప వేఱొక్కవిషయము నెఱుంగని భరతునితప్ప వేఱొక్క విషయము నెఱుంగనందున, భగవంతుని కెక్కు నప్రియమగు భాగవతుల విషయమున కైంకర్య మొనర్చియున్నారు.

ఈపై మూడు విషయములను శ్రీ సీతాపిరాట్టి యాచరించి చూపించినది. అదియెట్లనిన, కైకేయివరమును పొందినదను మిషవలన, శ్రీరామచంద్రుండు అరణ్యమునకువేంచేయు నప్పుడు వారిని విడిచియుండక కూడపోవునట్లుచేసిన ప్రీతివలనను, శ్రీ రామచంద్రుని వడలి యొంటరిగా నున్నప్పుడు, ఒంటరి తనము పోవునట్లు ఇంచుకైనను స్వరక్షణము విషయమున శక్తిలేనిదైయున్నందునను, సహాయార్థమై వచ్చిన శ్రీ యాంజనేవారితోకకు సిప్పంటుకొనఁగా, "చల్లగా నగుమా?" అని దానినార్చి యందుమూలముగ సర్వేశ్వరుని ప్రేమించినందునను, ఆమె యాచరించి చూపించినది.

ఈ యర్థమును పరమాచార్యులగు శ్రీ నమ్మాళ్వారుల వారును ఆచరించి చూపించినారు. అది యెక్కడ యంటివేని, "కణ్ణళ్ శిఱన్దు" అనియు, "కరుమాణిక్కమై" అనియు, "నెడుమార్కడిమై" అనియు నీమూఁడు తిరువాయ్ మొళ్ళులయందును చూపించినారు.

శిరవ వార్త.

సర్వేశ్వరునికి శేషభూతుండననియు, వేఱొక్కనికి శేష

భూతుండనుకాననియు, అట్టి విలక్షణులకుఁగల లక్షణములు కల వాడననియు, అహంకారరహితుండననియు, భగవత్సంబంధము గలవాఁడననియు, కింకరస్వభావము గలవాఁడననియు, నివ్విధముగ తనస్వరూపము ననుసంధించుకొనునది.

౩౫ వ వార్త.

ప్రమాణమును, ప్రమేయమును ప్రమాతనున్నను అనుసంధించుకొనుట యెట్లనఁగా—ఆత్మయొక్క స్వరూపము అనన్యార్హశేషత్వము. దానిఁ దెలుపునది (తిరుమంత్రమునందలి) ప్రణవము (ఓమ్) అనునది. ఇట్టి యనన్యార్హశేషత్వమునకు విషయము జతగాఁజేరి యుండునవియగు సర్వేశ్వరుని శ్రీపాదములు. ఆత్మయొక్క స్వరూపము అనన్య శరణత్వము, దీనిఁ దెలుపునది "నమః" అనునది. ఇట్టి యనన్యశరణత్వమునకు విషయము సర్వేశ్వరునియొక్క అభయహస్తము.

ఆత్మయొక్కస్వరూపము అనన్యభోగత్వము. దీనిఁ దెలుపునది "నారాయణాయ" అను పదము. ఇట్టి యనన్యభోగమునకు విషయము సర్వేశ్వరుని చిరునవ్వు. దీని తాత్పర్యమేమనగా, అహంకారమును తీసివేయుటయు, చైతన్యమును విషయాంతరముల నుండి తొలఁగించుటయును సాధనాంతరమును తొలగించుటయును. అనఁగా హేతువును తీసివేయుట, వ్యాపారాంతరమును తీసివేయుట, విషయాంతరమును తీసివేయుట.

౩౬ వ వార్త

తిరుమంత్రము స్వరూపమును దెలుపునదియని తిరుక్కుఱుక్కైప్పిరాన్‌పిళ్ళై అనువాఁడు అనుసంధించుకొనుము. తిరు

మంత్రము ప్రాప్యమును తెలుపునదియని పిళ్ళై తిరునరయూర రయర్ వారు అనుసంధించుకొందురు. తిరుమంత్రము ఈయాత్మయొక్క యనన్యార్హత్వమును తెలుపునదియని నంజీయరు వారు అనుసంధించు కొందురు. తిరుమంత్రము ఈ యాత్మ యొక్క పారతంత్ర్యమును తెలుపునదియని యెంబారు అనుసంధించుకొందురు. తిరుమంత్రము మూడు పదములచేతను జ్ఞాన భక్తివైరాగ్యములను తెలుపునదియని దలియూరు అనుసంధించుకొందురు. తిరుమంత్రము మూడుపదములచేతను అభిజన, విద్యా, వృత్తంబులను తెలుపునదియని శ్రీయాళవందారులు అనుసంధించుకొందురు. తిరుమంత్రము అర్థపంచకమును తెలుపునదియని నంబిళ్ళైగారు అనుసంధించుకొందురు. పాణిగ్రహణమును యెట్లనీట్లతీయుటను సంశ్లేషమునున్న తెలుపునదియని పిళ్ళైయురంగావిల్లి దాసులు అనుసంధించుకొందురు. స్వరూపజ్ఞానమును, స్వరక్షణము విషయమున అశక్తిని, సర్వేశ్వరుని విషయమగు ప్రీతినిన్ని తెలుపునదియని శ్రీ ముదలియాండాను అనుసంధించుకొందురు.

32 వ వార్త.

ఆత్మ ప్రకృతికంటెను వేఱయినదగుటను, అట్లు వేఱయినదగు ఆత్మయొక్క శేషత్వమును, శేషత్వముయొక్క యనన్యార్హత్వమును, శేషభూతుండగు ఆత్మయొక్క అహంకార మమకార నివృత్తినిన్ని, అట్లు యహంకారాది రహితమగు స్వరూపముయొక్క పారతంత్ర్యమునున్న, పారతంత్ర్యముకు తుట్టతుది దశయగు భాగవతశేషత్వమును, పరతంత్రునికి స్వరూపానురూపమగు ఉపాయమును, ఉపాయఫలమగు కైంక

కర్యమును, శ్రైంకర్యముకు విషయమైనట్టి సర్వేశ్వరునిన్ని తిరు మంత్రము తెలుపుచున్నది.

తిరుపవార్త.

సంజీయరను వేదాంతులకు భట్టరువారు యేకాంతమున సాయించిన పరమరహస్య మెట్టియనగా— మంత్రార్థజ్ఞాన ము కలిగినను, ఈ లోకమునసే యుండువాడగుటంజేసి, స్వ రూపముతో ననుకూలింపని దోషంబులువచ్చి పైబడినట్లయిన, తిరుమంత్రమునందలి పదముల యర్థముల ననుసంధించుకొను టచే వాటిం దొలగించుకొనునది. అది యెట్లనిన,

అనేక విరోధులకు మూలభూతంబగు స్వాతంత్ర్యము పై బడినట్లయిన, ''మనము భగవంతునికి పరతంత్రులము కామా? మనకు స్వాతంత్ర్యము తగినదా?'' అని యిట్లు అకారముయొ క్కయర్థము ననుసంధించుకొని దానిని తొలగించు కొనునది.

సేవింపకూడని వారి సేవచేయుట పైబడినట్లయిన, ''మన మితరులకు శేషభూతులమా? భగవంతునికి అనన్యార్హ శేష భూతులము కామా?'' అని యిట్లు ఉకారముయొక్క యర్థ ము ననుసంధించుకొనుటచే దానిని తొలగించుకొనునది.

శరీరముయొక్క కార్శ్యస్థూలాదులు తలంపునకు వచ్చేనే ని, ''మనము జ్ఞానానందస్వరూపులము కామా? నిత్యులము కామా?'' అని యిట్లు మకారముయొక్క యర్థము ననుసంధిం చుకొనుటచే దానిం దొలగించుకొనునది.

మనమున్న ఒక పురుషార్థమును సంపాదించుకొనవద్దా యనుకొని సాధనానుష్ఠానముం జేయుటకై తలంపు కలిగినట్ట యిన, ''జీవుండు తనను రక్షించుకొనుటకున్న ప్రాప్తిలేనట్టి

భగవత్పరతంత్రుండు కాఁడా?" అని యిట్లు నమఃయను శబ్ద ముయొక్క యర్థము ననుసంధించుకొనుటచేఁ దానిఁ దొలంగించుకొనునది.

తనకు ఉపకారకుండై వేంచేసియుండు యర్చావతారమున కొన్ని కొరతలున్నట్లు తనకుఁ గానవచ్చి నట్లయిన, చేతనుల దుఃఖంబులఁగనియీశ్వరుండెక్కువదుఃఖపడునట్లు, సర్వేశ్వరుని కష్టంబులకుగాను యీతండును దుఃఖంపనియెడల, నారాయణపదముతో నీతనికిఁ గల సంబంధము పోవునని తలంచి, పర వ్యూహవిభవాదులయందుండుకొరతల నన్నింటినితీర్చునట్టిది కాదా!ఒక్కకొరతయునులేనిది కాదా! అర్చావతారము. అనుభవింపఁబడు నవియన్నియును "నార"శబ్దాంతర్గతములుకావా? అని యిట్లు "నారాయణ" శబ్దార్థము ననుసంధించు కొనుటచే తొలంగించుకొనునది.

స్వరూపముతో ననుకూలింపని ఇతరవ్యాపారంబు లెవ్వియైనను పైబడినట్లయిన, "స్వరూపానుకూలంబగు వృత్తి కైంకర్యము కాదా!"అనియిట్లు చతుర్థియొక్క యర్థము ననుసంధించు కొనుటచే వాటిని తొలగించుకొనునది.

ఈపైని చెప్పినప్రకారము తొలగించుకొనక పోయినట్లయిన, ఇతరులకు ఉపదేశించుట వలనఁగాని, తన కా విషయమునఁ గల జ్ఞానమువలనఁగాని, ప్రయోజన మెద్ది? యని యోచించు కొనునది.

తనకార్యమును తానే నిర్వహించుకొనగలననెడి తలంపు గలిగినట్లయిన, అకారార్థము ననుసంధించుకొని యట్టి తలంపును పోగొట్టుకొనునది. ఇతరులను రక్షకులనుగాఁ దలంచు

కొనునట్లయిన, ఉకారార్థము ననుసంధించుకొనుటచే నట్టితలం పును పోగొట్టుకొనునది. సాధనానుష్ఠానముతో తనకు సంబంధ మున్నందున తాను శ్రీవైష్ణవ సమానుండను బుద్ధి గలిగినట్ల యిన, "నమః" శబ్దార్థము ననుసంధించుకొనుటచే దానిం బో గొట్టుకొనునది. సర్వేశ్వరుని విభూతియగువారితో తనకు రాగద్వేషాదులుగలిగినట్లయిన, "నార" శబ్దముయొక్క యర్థము ననుసంధించుకొనుటచే దానిం బోగొట్టుకొనునది.

ఔపాధిక బంధువులవిషయమున తన బంధువులనెడి తలంపు గలిగినట్లయిన, "అయన" శబ్దార్థము ననుసంధించుకొనుట చే దానిని పోగొట్టుకొనునది. పుత్ర, పశు, అన్నాదుల విషయ మునను, స్వర్గైశ్వర్యవిషయమునను, తుదకు కైవల్య విషయము ననున్న పురుషార్థమనెడి తలంపు గలిగినట్లయిన, "అయ" అను చతుర్థియొక్క యర్థము ననుసంధించుకొనుటచే దానిని తొలగించుకొనునది.

3వ వార్త,

"స్త్రీశూద్రాదులకు తిరుమంత్రమును ఉచ్చరించుట కధికారములేదు, అర్థము దెలసికొనుటకు అధికారము కలదు" అని నంబిళ్ళగారు సాయింపగా, తిరుక్కురుకూర్దాసులు అతృప్తికలవారు కాగా, "వీరికి పురుషార్థసిద్ధికిం గావలసినదియగు అర్థజ్ఞానమున కధికారమున్నట్లయిన, ఉపయోగములేనట్టి మంత్రోచ్చారణమునం దధికారములేదన్నంత మాత్రమున తక్కువేమి? అని చెప్పినవారైరి.

తిరుమంత్రము రక్షకత్వ ప్రతిసంబంధి పూర్వకమగు రక్ష్యత్వమును (అకారముచే) తెలిపి, అన్యశేషత్వనివృత్తిపూర్వక

మగు అనన్యార్హ శేషత్వమును (ఉకారముచే) తెలిపి, అచేత న నైఘృణ్యపూర్వకమగు చేతనైఘృణ్యమును (మకార ముచే) తెలిపి, అహంకార మమకారనివృత్తి పూర్వకమగు స్వరూపపారతంత్ర్యమును (నమః శబ్దముచే) తెలిపి, ఔపాధిక నివృత్తిపూర్వకమగు నిరుపాధిక బంధుత్వమును (నారాయణ పదముచే) తెలిపి, అపురుషార్థ నివృత్తి పూర్వకమగు పురుషా ర్థస్వరూపమును (చతుర్థిచే) తెలిపి ముగించుచున్నది.

* విశేషణప్రధానము ఆశ్రయణము. విశేష్యప్రధానము ఉపాయము. ఉభయప్రధానము ఉపేయము.

రక్షకుండై శేషియైయుండువాడనని తెలిసికొనుట ఈశ్వర స్వరూపము. రక్ష్యవస్తువై, శేషభూతమై యుండువాడనని తెలిసికొనుట యాత్మస్వరూపము, రక్షకత్వస్వామిత్వము లు యేర్పడియున్నట్లు శ్రియఃపతిత్వమున్ను యేర్పడియున్నది. తానుతప్ప తక్కిన పదార్థములన్నియును భగవదభిమానము నాధారముగా గొని యున్నవి. ఇట్లు ఒప్పుకొనియేయున్నను బ్రహ్మేంద్రాదులు తాము స్వతంత్రులమని యభిమాన పడుదురు.

రంగవార్త.

తల్లివడిలో పండుకొని నిద్రించునట్టి బిడ్డ స్వప్నమున పులిచేజిక్కి కేకలువేయుటవంటిది తనస్థితి నెఱింగియుం

---

* గుణములనుబట్టి యాశ్రయించుదురు. సర్వశక్తిమత్త్వాదివస్తుస్వ రూపమునుబట్టి ఉపాయముగా గొనుదురు. ఈపైరెంటినిబట్టి కైంకర్య మొనర్చుదురు.

(౫౩ వ వార్తను చూడుడు)

ఉనట్టి దశ. కండ్లు తెరచి తల్లివంకచూచి నిర్భరముగా నుండు టవంటిది సర్వేశ్వరుని నెఱింగియుండునట్టి స్థితి. స్వరూపజ్ఞాన ముకలవారు ఉపాయదశయందు సర్వేశ్వరుని మూలముగ సర్వేశ్వరునే పొందుటకై కోరుదురుకాని ఇతరఫలములను పొందుటకై కోరరు.

స్వాతంత్ర్యము మనస్సుకు తట్టినట్లయిన, అకారార్థము కు తగినవాడు కాడు. ఒకనిని వ్యాపారమునుబట్టికాని, జన్మ మునుబట్టికాని, తక్కువవానినిగాఁ దలంచినట్లయిన, మకారా ర్థముకు తగినట్టివాడు కాడు. తాను తనకురక్షకుండని తలఁచి నట్లయిన, నమశ్శబ్దార్థముకుఁ దగినట్టివాడుకాడు. తనపనినిచేసి కొనుటకు తాను సమర్థుండని తలంచినట్లయిన, నారాయణ శబ్దార్థముకు తగినవాడుకాడు. చేసినట్టి కైంకర్యమును తన సంతోషమకు గాని, ఇతరుల సంతోషముకు గాని చేసినట్ల యిన, చతుర్థియొక్క యర్థముకు తగినవాఁడుకాడు. ఈయర్థ మును ఒకయధికారి తెలిసికొని (చెడుదారినుండి) మరలినట్ల యిన, తిరుమంత్రార్థము చేఁ జిక్కినదగును. అట్లు చేయకపో యినట్లయిన, తిరుమంత్రముతో వానికి సంబంధముండుట సం దిగ్ధాంశము. ఇంతియే యని భట్టరువారు సాయించుదురు.

ప్రణవ వార్త

తాను స్వతంత్రుండననెడి తలంపువచ్చినట్లయిన, ప్రణవ మునందుండు అకారముయొక్క యర్థము ననుసంధించుకొను నది. దేవతాంతరములవిషయమున శేషియనెడితలంపు వచ్చి నట్లయిన, ఉకారముయొక్క యర్థము ననుసంధించుకొనునది.

నేనే దేవుండనని నెడితలంపు గలిగినట్లయిన, మకారమయొక్క యర్థము ననుసంధించుకొనునది. తనను రక్షించుకొనువాఁడు తానేయని నెడితలంపుగలిగినట్లయిన, "నమః" అనుశబ్దమయొక్క యర్థము ననుసంధించుకొనునది. సర్వేశ్వరుని విభూతులగు వాటివిషయమున ద్వేషబుద్ధి గలిగినట్లయిన, నారశబ్దమయొక్క యర్థము ననుసంధించుకొనునది. శబ్దాదివిషయములయెడల భోగ్యములనెడి తలంపుగలిగినట్లయిన, ఆయ అనుచతుర్థియొక్క యర్థము ననుసంధించుకొనునది.

౪౭ వవార్త.

ప్రమాణము మూడుపదములు గలది. ప్రమేయము మూఁడు పర్వములు గలది. అధికారిమూఁడు ఆకారములుగలవాఁడు. ప్రమాణము మూఁడుపదములు గలదియనఁగా—మొదటిపదము(ఓమ్). రెండవపదము(నమః). మూఁడవపదము(నారాయణాయ). ప్రమేయము మూఁడుపర్వములుగలదియనఁగా దక్షిణకు చేరియుండు శ్రీపాదములును, అభయహస్తమును, యెట్టని తిరుముఖమండలమును. అధికారి ఆకారత్రయము గలవాఁడుగానుండుటయనఁగా—అనన్యార్హశేషభూతుండుగాను, అనన్యశరణుండుగాను, అనన్యభోగుండుగానునుండుట. మొదటిపదము అనన్యార్హశేషత్వమును దెలుపునది. దక్షిణగాఁజేరియుండు శ్రీపాదములు అనన్యార్హశేషత్వమునకు విషయభూతములు. మధ్యమపదము అనన్యశరణత్వమును దెలుపును. జోడించుకొనియుండు శ్రీహస్తములు అనన్యశరణత్వమునకు విషయముగానుండును. మూడవపదము అనన్యభోగ్యత్వమును దెలుపునది.

యెట్టని తిరుముఖమండలము అనన్యభోగత్వమునకు విషయము. ఇట్లు ఆచ్చాపిళ్ళై సాయించుమరు.

౪౩ వ వార్త.

వాత్సల్యాది గుణవిశిష్టమైన వస్తువు ఆశ్రయింపఁ దగినది. జ్ఞానశక్త్యాది గుణవిశిష్టమైనవస్తువు ఉపాయము. సమస్తకల్యాణగుణాత్మకమైన వస్తువు భోగ్యము. ఆశ్రయింపవలసినది మిథునము (పెరుమాళ్లు పిరాట్టి). శేషత్వమునకు విషయము మిథునము. కైంకర్యమునకు విషయమైనదియును మిథునము. ''నాళునమ్మతిరువుడైయడికళ్ తమ్ నలజ్గళిల్ వణ్ణ'' (ప్రతిదినము శ్రీయఃపతిని యాశ్రయించి దండము సమర్పింపుము) అనియు, ''తిరుమూలేనానుమునక్కు పళవడియేన్'' (శ్రీయఃపతే నీకు నేను దాసుండను) అనియు, ''అడిమైశెయ్వార్ తిరుమాలుక్కు'' (శ్రీయఃపతికి కైంకర్యమొనర్చువారు) అనియు నివి ప్రమాణములు.

౪౪ వ వార్త.

సర్వరక్షకత్వము, సర్వస్మాత్పరత్వము, శ్రీయఃపతిత్వము, సర్వశేషిత్వము, సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము, సమస్తకల్యాణగుణాత్మకత్వ మనునవి ప్రణవమునందుండు అకారముయొక్క అర్థములు. అన్యశేషత్వనివృత్తియు, అనన్యార్హశేషత్వంబును ఉకారముయొక్క యర్థములు. జ్ఞానానందలక్షణత్వము, జ్ఞానగుణకత్వము, ఏకరూపత్వము, స్వయంప్రకాశత్వము అనునవి మకారముయొక్క అర్థములు. స్వస్వాతంత్ర్యనివృత్తియును, స్వరూపానురూపమగు ఉపాయమును, ఉపాయమునకు చరమావధియగు అత్యంతపారతంత్ర్యమును, పారతం

త్వ్యమునకు చరమావధియగు భాగవతశేషత్వమును ,,నమః''అ నుదాని యర్థంబులు. చేతనాచేతనముల నిత్యత్వమును, సమూ హత్వమును, అసంఖ్యాతత్వమును ఇవి,,అయన'' శబ్దార్థములు నిత్యకైంకర్యము ,,ఆయ'' అను చతుర్థియొక్క యర్థము.

౪౫ వ వార్త.

స్వరూపము స్వరూపాంతరమును సహింపదు. సాధనము సాధనాంతరమును సహింపదు. ప్రయోజనము ప్రయోజనాం తరమును సహింపదు.

౪౬ వ వార్త.

భట్టరువారును కొందరుశ్రీవైష్ణవులును తిరువీధిలో వేంచే సియుండఁగా కొందరుపిల్లవాండ్రు ఆటలాడుకొనుచు వచ్చిరి. వారినిచూచి భట్టరువారు ,,పిల్లలారా! తిరుమంత్రమున పుట్టినవారివలెనే మీకింత యతిశయమేమని యడిగిరి.

౪౭ వ వార్త.

తిరుక్కురుకైప్పిరాన్ పిళ్లాన్ అనువారు యిట్లు సాయం చిరి—ప్రణవమునందలి మధ్యమాక్షరము (ఉకారము) యొ క్క యర్థమును తెలిసికొని యుండియుండియు, గొప్పవారియిం టివద్దకాచుకొని పడియుందురు. మధ్యమపదము(నమఃశబ్దము) యొక్క యర్థమునెఱింగి యున్నను, స్వరక్షణమునకై ప్రయ త్నించుదురు. తృతీయ (నారాయణాయ)అను పదముయొక్క యర్థమునెఱింగియున్నను తామేభోక్తలనునితలంచియుందురు.

౪౮ వ వార్త.

ఒకానొకదినమున ఒకశ్రీవైష్ణవులు ఆచ్చాపిళ్లగారిని పారతంత్ర్య మనఁగానెట్టిది? అని యడిగిరి. అందులకువారు

స్వశక్తి నివృత్తిపూర్వకముగ సర్వశక్తియగు సర్వేశ్వరుని యండలోనుండి ఉపాయవిషయమున సాధనమనెడితలంపులేని వాడై ఉపేయ విషయమున త్వరగలవాడై యుండుట సాధ తంత్ర్యమని బదులుచెప్పిరి.

౯ వ వార్త.

- బంగారము శుద్ధముచేయగా చేయగా తూకమున తరిగి తరిగి ప్రకాశమధికమగుచందంబున, ఈ యాత్మయున్న జ్ఞాన సంకోచము పోయి జ్ఞానపికాసము కలిగినట్లయిన, పిరాట్టలతో సమానుండగు ననిచెప్పవచ్చునని తిరుకోట్టియూర్‌నంబిగారు సాయించుదురు.

౧౦ వ వార్త.

మురికిపట్టిన మాణిక్యము సానమోద రుద్దగా రుద్దగా భగభగాయమానముగ ప్రకాశించుటయే స్వరూప మగునట్లు, అజ్ఞుండగు ఈ చేతనుని విజ్ఞానమునుగప్పివేయునదిపోయినట్లయిన, దాసుండగుటయే స్వరూపముగా నుండునని శ్రీముదలి యాండానువారు నాలుంచుదురు.

౧౧ వ వార్త.

ఆహంకారమనెడి మైమురికిని తొడిచి వేసితిమేని యీ యాత్మకు నిత్యముగానుండునట్టి పేరు దాసుండన నదియేయని వడక్కు తిరువీధి పిళ్ళగారు సాయించుదురు.

౧౨ వ వార్త.

ఉత్పత్తిని, ఉత్పన్నమైనవస్తువును, దానికిగల యోగ్యతను, అదవేఱొక్కదానికి శేషికాకపోవుటను, వస్తువుకలవాడు దాని కాధారమగుటను, వస్తువుకును వస్తువుకలవానికిగల

సంబంధమును తెలుపునది తిరుమంత్రము.

కర్మమును, కర్మమునందు త్యాజ్యాంశమును, కృష్ణునిన్ని కృష్ణునియుద్దేశమును, గతినిన్ని, ఆశ్రయించునట్టివిధమునున్ను పరమాత్మను ఆశ్రయించునట్టి చేతనునిన్ని, పాపమునున్ను పాపములు తొలగువిధమునున్ను తెలుపునది చరమశ్లోకము.

పిరాట్టినిన్ని, పెరుమాళ్లనున్ను, వీరిద్దరు ఎల్లప్పుడున్ను చేరియుండుటను, పెరుమాళ్లయొక్క వస్తుపగుజీవుని, కృపచేయునట్టి శ్రీపాదములను, శ్రీపాదములను శరణుజొచ్చుటను, వాటినిలభించినట్టి వారియనుభవమును, కృపావంతునిహృదయమును, అనుభవవిషయమునందు ప్రీతినిన్ని, అనుభవమున స్వార్థత్వరాహిత్యమును తెలుపునది ద్వయము.

తిరుమంత్రముచేత కైంకర్యమును అనుసంధించుకొనునది. చరమశ్లోకముచేత వటీస్థలమునందు పిరాట్టితోడ జేరియుండుటనునుసంధించుకొనునది. ద్వయముచేత శ్రీపాదములనునుసంధించుకొనునది,

౫3వ వార్త

అర్థపంచకము రహస్యత్రయమునందు జెప్పియుండుటయెల్లనిదివేని, తిరుమంత్రమునందుండు నారాయణపదమువలన పరమాత్మస్వరూపము చెప్పబడినది. ప్రణవమువలన ఆత్మస్వరూపము చెప్పబడినది. చతుర్థివలన పురుషార్థస్వరూపము చెప్పబడినది. "నమః" శబ్దముచే ఉపాయస్వరూపము చెప్పబడినది. "నమః" అను దానియందుండు "మః" అను దానిచే విరోధిస్వరూపము చెప్పబడినది.

చరమశ్లోకమునందుండు ''మామ్'' ''అహం'' అనుపద ములవలన పరమాత్మస్వరూపము చెప్పఁబడినది. ''వ్రజ''అను మధ్యమపురుషక్రియాపదమువలనను, ''త్వా'' ''మా శుచః'' అను పదములచేతనున్ను స్వస్వరూపము చెప్పఁబడినది.

''సర్వపాపేభ్యోమోక్షయిష్యామి'' అను పదములచేత అనిష్టనివృత్తిపూర్వకముగ పురుషార్థము చెప్పఁబడినది. ''సర్వపాపేభ్యః'' అనుదానిచే విరోధిస్వరూపము చెప్పఁబడినది. ''ఏకం''అనుపదముచే ఉపాయస్వరూపముచెప్పఁబడినది.

ద్వయమందుండు ''శ్రీమన్నారాయణ'' అను పదముచేత పరస్వరూపము చెప్పఁబడినది. ''ప్రపద్యే'' అను ఉత్తమపురుషక్రియాపదముచేత ఆత్మస్వరూపము చెప్పఁబడినది. ''అయ'' అను చతుర్థిచేతను, ''నమః'' అనుదానిచేతనున్ను పురుషార్థస్వరూపము చెప్పఁబడినది. ''నమః'' అను శబ్దమునుండు ''మః'' అను దానిచే విరోధిస్వరూపము చెప్పఁబడినది. ''శరణ'' శబ్దముచేత ఉపాయస్వరూపము చెప్పఁబడినది.

తిరుమంత్రమున ముఖ్యముగా స్వరూపము తెలుపఁబడును. చరమశ్లోకమున ముఖ్యముగా స్వరూపానురూపమగు ఉపాయము విధింపఁబడును. ద్వయమున ముఖ్యముగా స్వరూపోపాయంబులవిషయమున రుచికలవాఁడు వాటి ననుసంధించుకొనవలసినవిధము తెలుపఁబడును.

శాస్త్రమునఁగల రుచివలన గ్రహింపఁబడునది తిరుమంత్రము. శరణ్యుండగు సర్వేశ్వరుని విషయమునఁగల రుచివలన గ్రహింపఁబడునది చరమశ్లోకము. ఆచార్యుని విషయమునఁగల ప్రీతివలన గ్రహింపఁబడువది ద్వయము.

ఆత్మయొక్క యాథాత్మ్యమును ముఖ్యముగాఁ బ్రతిపాదించునది తిరుమంత్రము. ఉపాయముయొక్క యాథాత్మ్యమును ముఖ్యముగాఁ బ్రతిపాదించునది చరమశ్లోకము. ఉపేయముయొక్క యాథాత్మ్యమును ముఖ్యముగాఁ బ్రతిపాదించునది ద్వయము.

ప్రాప్యవస్తువును ప్రధానముగాఁ దెలుపునది తిరుమంత్రము. ప్రాపకమును ప్రధానముగాఁ దెలుపునది చరమశ్లోకము. పురుషకారమును ప్రధానముగాఁ దెలుపునది ద్వయము.

శిర వార్త.

ఆచార్యుని యాశ్రయించినవానికి ఆచార్యుండు కృపతోఁ జేయించిన తిరుమంత్రముయొక్క యర్థమును ప్రతిపదమునను అనుసంధించుకొనునట్టి విధము తెలుపఁబడుచున్నది.

సర్వేశ్వరునికి శేషభూతుండననియు, ఇతరులకు శేషభూతుండను కాననియు, విలక్షణస్వరూపుండననియు, భాగవత పరతంత్రుండననియు, భాగవతసంబంధము కలవాఁడననియు, కింకరుండననియు నిట్లు తనస్వరూపమునను సంధించుకొనునది. ఇందువలన చెప్పఁబడినది యేమనఁగా—రక్షకత్వముతోఁ జేరియుండునట్టి రక్ష్యత్వమును జెప్పి, అన్యశేషత్వ నివృత్తిపూర్వకమగు అనన్యార్హ శేషత్వమును చెప్పి, అచేతన వైలక్షణ్యపూర్వకమగు చేతనవైలక్షణ్యముఁ దెలిపి, స్వాతంత్ర్యనివృత్తిపూర్వకముగ పారతంత్ర్యముయొక్క యంతిమదశను దెలిపి, సోపాధిక బంధుత్వ నివృత్తిపూర్వకముగ నిరుపాధికబంధుత్వముఁ దెలిపి, అపురుషార్థనివృత్తిపూర్వకముగ పురుషార్థముండుస్థితిని తెలిపి ముగించుచున్నది.

౫౫ వ వార్త.

నిరుపాధిక దేవత పరమాత్మ. నిరుపాధిక హవిస్సు జీవాత్మలు. ఇట్లండ జీవాత్మ చేయవలసినది యేమున్నది?

నిరుపాధిక మంత్రము ప్రణవము. నిరుపాధిక యాగము ఆత్మయాగము. ఒక దేవత నుద్దేశించి యొక వస్తువు నొసంగుట కదా: యాగమనఁబడుచున్నది?

౫౬ వ వార్త.

శ్రీరునగరిపిళ్లగారు ఇట్లు సాయించుచుఁరు—తిరుమంత్రమునందుండు మొదటిపదము సర్వేశ్వరుని సర్వరక్షకత్వమును, సర్వశేషిత్వమును, జగత్కారణత్వమును, శ్రీయఃపతిత్వమునున్ను తెలుపునది. అదియెట్లనిన, ''ఆళ్ కిన్ట్రానాళ్ శ్రీయ్'' (నిర్వాహకుండును శంఖచక్రధరుండును) అనియు ''నల్ కిత్తాక్ కాత్తళిక్కుమ్ పొళిలేళుమ్'' (ఏడులోకములను తానే ప్రేమించి, కాపాడి ఇష్టముల నొసంగువాడు) అనియు, ''పొళిలేళుమ్ కావల్ పూణ్డపుకళొనాయ్'' (ఏడులోకములను రక్షించువాఁడనెడి కీర్తిగలవాఁడనై) అనియు, ''మూవులకుమ్ కావలోన్'' (మూడులోకములను రక్షించువాడు) అనియును చెప్పియున్నందున సర్వరక్షకత్వము తెలుపఁబడినది.

''నెడియోయ్ క్కళ్లతు అడియతోవులకు'' (సర్వాధికుండగునీకుతప్పవేఱొక్కనికి జగత్తుదాస్యమునొందునా!) అనియు ''ఉలకుమ్మూన్ఱుడన్ వణంగ'' (మూడులోకములును నమ్రీభూతములుకాఁగా) అనియు ''మూవులకుమ్ తొళుదేత్తుమ్ శీరడియాన్'' (మూడులోకంబులును దండము సమర్పించి స్తుతించునట్టి మహిమకలవాఁడు) అనియు, ''యావరుమ్ వన్దడివణ

జ్ఞ అరంగనగర్తుయట్టవన్'! (అందఱనువచ్చి దండము సమర్పించునట్లు శ్రీరంగక్షేత్రమున వేంచేసియుండువాఁడు)అనియు ఈమొదలగుతావుల సర్వశేషిత్వము చెప్పఁబడినది.

ఁఁనావిక్కమలముతఱ్ఱిరుంగే'' (నాభికమలముకు మెఱఁటిగడ్డగానుండువాడు) అనియు, ఁఁతానుమ్ శివనుమ్ పిరమను మాకి పణ్ణైత్తనిముతల్'' (తాను, శివుఁడు,బ్రహ్మము సృజించిన జగత్తుకు మూలకారణము)అనియు, ఁఁతేవరులకోడుయిర్ పడైత్తాన్'' (దేవతలను జగత్తునుప్రాణములను గలుగఁజేసినవాడు) అనియు, ఁఁనన్నైమ్పునల్ పణ్ణినాన్మ్మకనైప్పణ్ణి''(హితకరమగు జలమునుసృజించి దానిలోచతుర్ముఖబ్రహ్మను సృజించి) అనియు నీమొదలగు వాటిచే జగత్కారణత్వము తెలుపఁబడినది.

ఁఁతిరునారణన్'' (శ్రీమన్నారాయణుండు) అనియు ఁఁతిరుమగళ్ శేర్వార్ధన్'' (లక్ష్మిని వక్షస్థలమున నుంచుకొనినవాడు) అనియు ఁఁతిరుమాల్'' (లక్ష్మీపతి) అనియు నీమొదలగువాటిచే శ్రీయఃపతిత్వము చెప్పఁబడినది.

చతుర్థివలన ఁఁపొరుళల్లాతవెన్నైపొరుళాక్కిఅడిమైక్కొళ్ళాయ్'' (ఒకవస్తువునుగా నెన్నఁదగనట్టి నన్ను ఒకవస్తువుగాఁజేసి నావలన కైంకర్యముఁగొనినావు) అనియు, ఁఁఇన్నైన్నైపొరుళాక్కి'' (ఈరోజుననే నన్ను ఒకవస్తువునుగాఁజేసి) అనియు, ఁఁనాట్టినాయెన్నైయునక్కుమ్ తొండాక''(నీదాసులలోనగ్రేసరునిగా సృజించినావు) అనియు, ఁఁఅడియేఁపిఱ్ఱైక్కే'' (దాసుండుగానయితిని) అనిఁయు ఈ మొదలగు తావులఁ దెలుపఁబడినట్టి శేషత్వము చెప్పఁబడినది.

రెండవపదముచేత ఆత్మయొక్క యితరశేషత్వనివృత్తిపూర్వకమగు అనన్యార్హశేషత్వమును, సర్వేశ్వరునియొక్క యనన్యార్హశేషిత్వమున్ను చెప్పఁబడినవి. అదియెట్లనిన, ‘‘మత్ప్రసూతిమపశ్యన్తే అతలాల్లిన్న డైన్తేన్’’ (వేఱొక్కరిని ఆశ్రయించియుండలేదు. గత్యంతరములేక నిన్నే ఆశ్రయించినాడను) అనియు, ‘‘తాళ్ళ్చమత్ పైజుమ్తవిరిన్దు నిన్ తాళిణైక్కీళ్ వాళ్ఁ్చ్.’ (వేఱొక్కరక్షకునిఁగానక నీయొక్క శ్రీపాదములనునమ్మి సుఖముగానున్నాను) అనియు ‘‘మత్ పోక్ దైవమెణ్ణేన్ ఉనైన్ని యెన్మనత్తువైత్తు’’ (నిన్ను వామనమ్మునలో నుంచుకొనినట్టి నేను వేఱొక్క దైవమును తలంపను) అనియు నీతావుల అన్యశేషత్వనివృత్తిపూర్వకముగ అనన్యార్హశేషత్వము చెప్పఁబడిది.

ఆత్మయొక్క జ్ఞానానందరూపత్వమును, ప్రకృతి (శరీరము) కంటె వేఱయినతగుటను, నిత్యత్వమును తృతీయపదముచేఁ దెలుపఁబడుచున్నవి.

అదియెట్లనిన, ‘‘ఎన్ మతిక్కు విణ్ణిల్లాం ఉణ్ణోవిలై’’ (నా భక్తికి పరమపదమంతయును సరికాదు) అనియు ‘‘ఒణ్ణామయాళ్ కేళ్వ నొరువనై యే నోక్కుముణర్వు’’ (శియఃపతి నొక్కనినే ధ్యానించునట్టి మనస్సు) అనియు ‘‘యాతానుమో రాక్కైయిల్ పుక్కు’’ (యే జైన నొకశరీరములో ప్రవేశించి) అనియు ‘‘నిన్రవొరైయుణర్ న్దేనుక్కు’’ (కంటికెదురుగా నుండుదానిఁజూచి) అనియు నీతావుల ఆత్మ శరీరముకంటెను వేఱయినదని తెలువఁబడినది. ఇందువలన మొదటి పదము(ఓమ్) యొక్క యర్థము చెప్పఁబడినది.

మధ్యమ (నమ:) పదమువలన ఆత్మకుండవలసిన సాధనాంతరనివృత్తియును, శరీరమువలెనే శేషభూతముగా నుండుటయును, భాగవతశేషత్వమును, పరతంత్రునికిఁదగినట్లు సర్వేశ్వరుండే ఉపాయంబను విషయమున్ను చెప్పఁబడినవి.

అదియెట్లనిన, ''నన్దైయ్ త్తుమాఅతియే'' (నీవువచ్చినమార్గము నేనెరుగను)అనియు, ''నోత్తనోమ్బిలేన్నుణ్ణరిలే'' కర్మజ్ఞానముల ననుష్ఠించియుండలేదు)అనియు, ''విసువ్బినిన్నైత్తమార్ట్కే విత్తియిలే మతియొన్ట్రిల్లై'' (నమ్మియున్నాను స్తుతింపతేదు కర్మజ్ఞానంబుల ననుష్ఠించియుండలేదు) అనియు,''ఉన్నైన్నాణుమ్ మార్కమొన్ట్రుమియమాట్టామనిశరిల్ తురిశినాయ మూర్కనేన్'' (నిన్నుజూచునట్టిమార్గము నెఱుంగని మనుష్యులలో కృత్రిమముగల మూఢుండను) అనియును ఈ తావుల సాధనాంతరనివృత్తి చెప్పఁబడినది.

''ఉమ్మ్నుయిర్ వీడుడైయానిడై'' (మీయాత్మలు నాశ్రేయభూతుండయినవానియందు నిడువండి) అనియు ''అడియేను ళ్ళ్ల్ల్'' (దాసుడనైయున్నాను) అనియు,''అవియైయరంగమాతై'' (ప్రాణభూతుఁడును రంగనాథుండును) అనియు, ''ఎన్నుడైవాణాల్'' (నామంచికాలము) అనియు ఈమొదలగు తావుల శరీరమువలె నుండవలసిన శేషత్వము చెప్పఁబడినది.

''పయిలుమ్ తిరువుడైయా రెవరేలుమ్ ఎన్నెయాళుమ్ పరమర్'' (శ్రీవైష్ణవసంపత్తిగలవా రెవరైనను,మమ్ము రక్షించునట్టిస్వాములు) అనియు ''పణియుమవర్ కండీర్ ఎన్నైయాళుడైనాతర్'' (ప్రతిదినమున్ను ఆశ్రయించువారే జన్మమరణము

లకు మధ్యనుండు కాలమంతను మనలను దాసులనుగాఁ జేసి గొనినవాఁడు) అనియు ,,తాళ్తొళ్గువార్ కాణుమ్ఎత్తలై మేలార్'' (భగవద్దాసులు నాతలమీదివారు) అనియు ,,కొండాడుమ్ నెంజుడైయూరనరెంగళ్కులతెయ్వమ్'' (సర్వేశ్వరుని స్తోత్రముచేయనలయునట్టి మనస్సుకలవారు మాకులదేవతలు) అనియు, ఈ మొదలగుతావుల భాగవతశేషత్వము చెప్పఁబడినది.

,,కణక్కిల్ కీర్తివెళ్ళక్కతిర్ ఞానమూర్తియినాయ్'' (అనంతమగు కీర్తిప్రవాహము కాశయుండును జ్ఞానమూర్తియును) అనియు, ,,మఱ్ఱుజ్ఞాతఞానమే పడైయాక'' (మరుపుతగలని జ్ఞానమునే పరికరముగాఁగల) అనియు, ,,తుక్కమిల్ ఞానచ్చుడరొళిమూర్తి''(దుఃఖములేని జ్ఞానప్రకాశస్వరూపుండు) అనియు, ఈ మొదలగుతావుల సర్వజ్ఞత్వము చెప్పఁబడినది.

,,ఆళుంపణియు మడియేనై కొండాక్'' (పనినిగాను పనివానినిగాను దాసుని యంగీకరించినాడు)అనియు, ,,ఆట్కొళ్వల్లాన్'' (దాసులనుగాఁజేసికొనసమర్థుండు) అనియు, ,,మరువితొళుమ్ మనమేత్తనాయ్ వళ్ళికాణ్'' (శ్రద్ధతో దండము సమర్పించునట్టి మనస్సునిచ్చినావు చాలమంచిది)అనియు, ,,అరుళి అడిక్కీళిరుత్తుమ్''(కృపగొని శ్రీపాదములోఁ జేర్చుకొనువాడు) అనియు ఈమొదలగు తావుల సర్వశక్తిత్వము చెప్పఁబడినది.

,,ఎల్లావులకముడైయవొరుమూర్తి'' ,,లోకంబులన్నింటికిని యద్వితీయుండగు నిర్వాహకుండు) అనియు ,,తేవిమారావాన్ తిరుమకళ్ పూతు యేనమర్ ప్రమరరాళ్ శెయ్వార్

మేవియ వులకమ్ మూన్నయ్యాట్చి'' (నీకు పట్టమహిషులు శ్రీదేవియును భూదేవియును. నీవు నియమింపఁగా నీకైంకర్యము చేయువారును, వారితో సమానులైన నిత్యసూరులును అమరియున్న మూడులోకములును నీచేపాలింపఁదగినవి) అనియు, ''పోంగోత క్కుశూన్దప్పుపనియుమ్ విణ్ణులకుమ అంగాతుమ్ శోగామే మూళ్ళెకె న్నవెమ్బెరుమాన్'' (సముద్రము చుట్టుకొనియుండు భూమినిన్ని పరమపదమునున్ను విసుకురాకుండ పాలించునట్టి స్వామి) అనియు, ''అండగెళ్ళల్ శమ్బత్తడంగక్కణ్డేశ నడంగెళిలకతు'' (అంతటను శోభనమైన సంపత్తును సంపూర్ణముగా అనుసంధించి దానిలో నంతర్భవించువాఁడు) అనియు, ఈ మొదలగు తావుల అవాప్త సమస్తకామత్వము చెప్పఁబడినది.

''ఎన్నాళెమ్బెరుమానుక్కడియోమ్'' (సర్వేశ్వరునికి దాసులమనిచెప్పినప్పుడే) అనియు ''ఉన్ నైణ్ణిలతువుమట్ర్రాజ్జవట్టన్నత్తు'' (యెంతయోచించినను ఆయోచనయును వానిదే) అనియు ''నెంజుమ్ తమ్మదే శిరిత్తేఱుక్కు'' (చింతించువారి మనస్సున్ను వానిదే) అనియు ''ఉయిర్కళెల్లాం వులకుముడైయవన్'' (జీవులకునుజగత్తుకున్ను స్వామియైనవాఁడు) అనియు ఈ మొదలగు తావుల నిరుపాధికశేషిత్వము చెప్పఁబడినది. అందువలన సర్వేశ్వరుండే మోక్షోపాయంబని తెలుపఁబడినది.

నారశబ్దమువలన చేతనాచేతనములయొక్క నిత్యములగు సమూహములు తెలుపఁబడినవి. ''నిలైక్కట్టెల్లాం'' (స్థిరముగానున్నట్టివియన్నియును) అను తావున నిట్లు తెలుపఁబడినది.

అయనశబ్దముచేత సర్వేశ్వరునియొక్క సర్వస్వామిత్వమును, సర్వవిధబంధుత్వమును, సర్వాధారత్వమును, సర్వవిధనియంతృత్వమును చెప్పఁబడినవి.

అదియెట్లనిన, ‘‘యనైయుమ్ యవరుమ్ తన్నుళ్లేయాక్కియుమాక్కియుమ్ కాక్కుమ్’’ (అన్నింటినిన్ని అందఱినిన్ని తనలోపలనుంచుకొని రక్షించువాఁడు) అనియు, ‘‘తన్నుళనైత్తులకమ్ నిఱ్కమై నెఱియాల్ తానుమవర్ నుళ్నిఱ్కుమ్ పిరాన్’’ (జగత్తును తనలోనుంచుకొని దానిలోను తానుండువాఁడు) అనియు, ‘‘అడియే నుళ్లానుడనుళ్లాన్ అణ్ణత్తక్కాన్ పుఱత్తుళ్లాన్’’ (దాసునియొక్క హృదయమునందుండువాఁడు శరీరమునందుండువాఁడు అండములోనుండు పదార్థములలోనుండువాఁడు అండబహిర్భూతములయినట్టి పదార్థములలోనుండువాఁడు) అనియు, ‘‘నానున్నైయల్లాలిల్లే కండాయ్ నారణనే నీయెన్నైయల్లాలై’’ (నేను నిన్నువిడిచి యుండలేను. నీవున్ను నన్నువిడిచియుండలేవు) అనియు, ఈమొదలగుతావుల సర్వస్వామిత్వము చెప్పఁబడినది.

‘‘శేలేయ్ కణ్ణియరుమ్ పెరుమ్ శెల్వముమ్ నన్మక్కళుమ్ మేలాత్తాయ్ తందైయుమవర్’’ (మత్స్యములవంటినేత్రములుగలస్త్రీలును, గొప్పయైశ్వర్యమును, పుత్రులునుతల్లితండ్రులును సర్వేశ్వరుండే) అనియు, ‘‘తాయాయ్ తందైయాయ్ మక్కళాయ్ మట్రుమాయ్ ముట్రుమాయ్’’ (తల్లియై తండ్రియై పుత్రులై సర్వమునుతానేయై) అనియు, ‘‘ఎన్బిరానెందైయెన్నుడైయచుత్తమ్ ఎనక్కరశుఎన్నుడైయవాణాళ్’’ (నాయుపకారకుడు, నాతండ్రి,నాచట్టము,నారాజు నావురుషుండు) అని

యు, ((తజ్జమాకియ తన్దైతాయియు తానుమాయ్ అవైయల్లనాయ్" (రక్షకులగు తల్లితండ్రులును తానెయై అంబయును తానేయై) అనియు ఈ మొదలగు తావుల సర్వవిధ బంధుత్వము చెప్పఁబడినది.

" అవికోర్ పర్ మొక్కమ్బనిన్నలాలతెకిట్టిలేస్ " (నాయాత్మకు ఆధారభూతుండయినవానినిగా నిన్నుతప్ప వే ఱొక్కని నెఱుంగను)((ఉన్నైవిట్టు ఎజ్గనే తరిక్కేక్ "(నిన్ను విడిచి నేనెట్లు ధరించియుండగలను) అనియు, ((నాట్టినాక్ తెయ్వమెబ్బుమ్ " (అంతటను తామసదేవతలను స్థాపించినవాడా)అనియు, ((నిఱుత్తినాక్ తెయ్వంగళాక అత్తెయ్వనాయకక్ తానే"(ఆదేవనాయకుండే దేవతాంతరముల నేర్పఱచెను) అనియు, ఈ మొదలగు తావుల సర్వాధారత్వము చెప్పఁబడినది.

" శెయ్యేల్ తీవినైయెన్నరుళ్ శెయ్యుమ్ ఎక్కైయార్ శక్కర కణ్ణపిరాక్" (పాపములను చేయకుము అని సంకల్పించుకొని నాయందు కృపచేయువాఁడును శ్రీ హస్తమునందమరియున్న చక్రముగలవాడు నగు (శ్రీ కృష్ణుండై యవతరించిన స్వామీ) అనియు, ((నీయోనికళైపడైయెన్ను నిన్నై నాన్మకనై పడైత్తవక్ " (నీవు జీవరాశిని సృజించుమని చతుర్ముఖునిసృజించినవాఁడు) అనియు,((శెఱుక్కు-వార్కళ్తీక్కుణజ్గళ్ తీర్త తేవతేవక్" (మదోన్మత్తుల చెడుగుణములను పోగొట్టిన దేవదేవుడు) అనియు, ((అడిక్కీళ్ అమర్న్దు పుకున్దు అడియార్ వాళ్మినెనైనరుళ్ కొడుక్కుమ్" (ఓ భక్తులాలా శ్రీపాదముల క్రింద యమరియుండి ప్రవేశించి యుజ్జీవించు

డని యుపదేశించుచు కృపచేయును) అనియు ఈ మొదలగు తావుల సర్వనియంతృత్వము చెప్పఁబడినది.

ఇఁక చతుర్థచేత ఈచేతనుండు దేశకాలావస్థల కనుగుణముగ కోరనలసినది కైంకర్యము తెలుపఁబడుచున్నది.

అది యెట్లనిన, ‘‘ఉళ్ళవులకళవుమ్ యానుముళవాస నెన్రోలో’’ (ఈ జగమున్నంతవరకు నేను సత్తగలవాడ నగుట యెట్లో) అనియు, ‘‘ఒట్రివిల్ కాలమెల్లాముడనాయ్ మన్ని’’ (ఎడతెగని కాలమంతయు సర్వదేశములయందును అమరి యుండి కైంకర్యము చేయనలయును) అనియు ‘‘పల్లికొళ్లు మిడత్తడి కొట్టిడ’’ (పరుండియున్నప్పుడు అందులకనుకూలమైన కైంకర్యముఁ జేయుచు) అనియు, ‘‘ఉరువాళ్ శక్కఱమ్ శఙ్కుమన్నిఱ్ఱిఙ్గుమోన్మోడు ఒరుపాడుపోల్వాళ్ ఓరడియానుముళన్’’ (సౌందర్యముచేత పూర్ణమయిన సుదర్శనమునున్ను పాంచజన్యమునున్ను ధరించికొని ఈ లోకమునందు మీతోగూడ ఒక పార్శ్వమునందు నిత్యముగా సంచరించువాఁడైన యొక దాసుండు ఉన్నాడు) అనియు, ‘‘శెన్రాల్ కుడైయామ్’’ (వేంచేయునప్పుడు గొడుగుగానగును) అనియు, ‘‘మత్తై నఙ్గళ్ మాణ్బుమ్’’ (తక్కిన కోరికలన్నియును పోయి) అనియు, ‘‘అడిమైకైయ్యవేణ్డుమ్ నామ్’’ (మనము కైంకర్యము చేయవలయును) అనియు, ‘‘కూవిప్పణికొళ్వాన్’’ (కొనిపోయి కైంకర్యము చేయించుకొనువాఁడు) అనియు, ‘‘నల్కియాళేనై నీ కొణ్డరుళే’’ (విశ్వాసముతో నన్ను దాసునిగాఁ గొనుము) అనియు, ఈ మొదలగు తావుల కైంకర్యముకుగా నగు కోరిక తెలుపఁబడినది.

"ఏడైయేశ్వర్యవంత" అను పాశురమును ప్రమాణముగా ననుసంధించుకొనునది, "యానే" ఇత్యాది పాశురమును మధ్యమపదమును తెలుపునట్టిదానినిగా ననుసంధించుకొనునది. "ఎన్బిరానెంబై" ఇత్యాదిపాశురమును తృతీయపదముయొక్క యర్థము దెలుపుదానినిగా ననుసంధించుకొనునది. "ఒప్పిల్ కాలమెల్లామ్" ఇత్యాది పాశురమును చతుర్థియొక్క యర్థము దెలుపునట్టిదానినిగా ననుసంధించుకొనునది. "అకారార్థోవిష్ణుః జగదుదయరక్షా ప్రళయకృత్ మకారార్థోజీవః తదుపకరణం వైష్ణవమిదం ఉకారోఽనన్యార్హనియమయతి సంబంధమనయోఃత్రయీసారస్త్విత్యాత్మప్రణవఇమమర్థంవ్యపదిశత్" అనఁగా అకారము జగదుత్పత్తి స్థితి ప్రళయకారణుండగు నారాయణుని తెలుపునది. మకారము జీవుని తెలుపునది. ఇది యంతయు విష్ణు సంబంధమైనది. ఉకారము ఈ యుభయులకుఁగల అనన్యార్హ సంబంధమును దెలుపునది. కాఁపున వేదవేదాంత సారమును, మూఁడు అక్షరములుగలది యగు ప్రణవము ఈ యర్థమును తెలిపినదాయెను" అని పెట్టరు నాయించియున్నారు కదా!

శివ వార్త.

పిరాట్టి సర్వేశ్వరునితో సమానురాలను వారి వాదమున్న, చేతనులతో సమానురాలను వారి వాదమున్న సరికాదని "శ్రీ" అను శబ్దము తెలుపుచున్నది. ఆశ్రయింపనలసినది ఒక విభునము కాదను వారి వాదము సరికాదని "శ్రీమత్" అనుతావుననుండు "మత్" అనునది తెలుపుచున్నది. సర్వేశ్వరుండు గుణములు లేనివాడను వారి వాదము సరికా

దని ,,నారాయణ'' అను పదము తెలుపుచున్నది. సర్వే శ్వరుండు శరీరములేనివాడను వారి వాదము సరికాదని ,,చరణౌ'' అను పదము తెలుపుచున్నది. ఉపాయాంతర నిష్ఠులు చేయునట్టి వాదము సరికాదని ,,శరణం'' అను పద ము తెలుపుచున్నది. ఉపాయమును స్వీకరించుటయే యుపా యమను వారి వాదము సరియయినది కాదని ,,ప్రపద్యే'' అను పదము తెలుపుచున్నది. ప్రాప్యము ఒక మిథునమను వారి వాదము సరికాదని ,,శ్రీమతే'' అను పదము తెలుపు చున్నది. సర్వేశ్వరుండు త్రిమూర్తులతో సమానుం డనెడి వారి వాదము సరికాదని, ,,నారాయణ'' అను పదము తెలు పుచున్నది. కైంకర్యము పురుషార్థము కాదను వారి వాద ము సరికాదని ,,ఆయ'' అను చతుర్థి తెలుపుచున్నది. కైం కర్యము స్వప్రయోజనమను వారి వాదము సరికాదని ,,న మః'' అను పదము తెలుపుచున్నది.

శివ వాక్యం.

పడర్కొట్టిపిళ్ళైగారు ఇట్లు సాయించుచుండిరి.— ద్వయము యొక్క పూర్వఖండము అనన్య గతిత్వమును తెలుపును. ఉత్తరఖండము అనన్యప్రయోజనత్వమును తెలుపును. పూ ర్వఖండము భగవంతుని కృపను వృద్ధిపరచునది. ఉత్తరఖండ ము భగవంతునియెడల ప్రీతిని వృద్ధిపఱచునది. అనిష్ట నివృత్తియును, ఇష్టప్రాప్తియును ఉభయులకును సమా నములే. పూర్వఖండము ఈ జీవుండు అచిత్తుకంటెను వేఱ యినవాడని తెలుపుచున్నది. ఉత్తరఖండము ఈతండు ఈ శ్వరునికంటెను వేఱయినవాడని తెలుపుచున్నది. ,,నేను

దాసుండును' అనుటచే పూర్వాచార్యులు రహస్యత్రయము తమకు రక్షకమని తలంచి దానిని అనుసంధించుకొనుచునే యున్నను, తమ యాచార్యులకెక్కువ యిష్టమైన దనెడి తలంపుతో ద్వయమును ఎక్కువ యాదరించున్నారు. దీనియొక్క యపూర్వతనున్ను, మహిమనున్ను గౌరవమునున్ను గమనింపక పూర్వాచార్యులు దీనిని నోటికి వచ్చినట్లు అనుసంధింపరు. దీనికధికారులయిన వారుండుటదుర్లభమైనందుననిది యపరూపమైనది. కర్మజ్ఞానభక్తులను బొత్తుగవిడిచిపెట్టియే యనుసంధింపవలసినది యైనందున దీనియందొక మహిమగలదు. రహస్యత్రయము కంటెన్ను విలక్షణమైనందున దీని కొక విధమయిన గౌరవము గలదు,

ద్వయ వార్త.

ద్వయముయొక్క యర్థము ఉపాయాంతరములను సహింపదు. శబ్దము సాధనాంతరములను సహిందు. ప్రపత్తిని ఒక్కతడవచేసినచాలునని కూరత్తాళ్వారులు సాయించుదురు. ఎల్లప్పుడుచేయవలసినది యని ముదలియాండాన్ సాయించుదురు. ఒక్కతడవమాత్రమే చేయవలసినదని భట్టరు సాయించుచురు. భక్తికిన్నిప్రపత్తికిన్నిగల తారతమ్యమెద్దియుంటె. ఉపనయనవేదాధ్యయనాద్యధికారముగలవారు కొందరుమాత్రమే భక్తికి అధికారులు. ప్రపత్తికిఅందఱును అధికారులే. భక్తివలన నొకయుపాయమును సాధింపవలయును. ప్రపత్తిచేసాదింపవలసిన దెద్దియును లేదు. సర్వేశ్వరుండే యుపాయము గాననది సిద్ధమే. భక్తివలన ఫలము కర్మావసానమునఁగలుగును. ప్రపత్తివలన లము ఈ శరీరావసానమునఁ గలుగును. ఆచార్యుని ముం

దుగా నుంచుకొని సర్వేశ్వరుని సన్నిధిని చేసినదియగుటంజేసి ఇట్లు ప్రపత్తిచేసినవానిని వానిమరణకాలమున స్మరించుకొనువాఁడును సర్వేశ్వరుండే. పూర్వఖండముయొక్క యుక్తము ఫలాంతరములను సయిత్రము సిద్ధింపఁజేయునది గాన ,,ఈశ్వరుండు నన్ను ఉపాయముగానాశ్రయించి ప్రయోజనాంతరములఁ గొనిపోడు కదా! అని యిట్లు సర్వేశ్వరుడు మనస్సునమిక్కిలి కలవర పడుచుండును.

నిన్నేయుపాయముగా వరించి నేనుప్రయోజనాంతరముల కాశపడి వాటిఁగొనిపోవువాడఁకాను సుమా! అనుచు, సర్వేశ్వరుండు ,,మాశుచః = దుఃఖింపకుము" అని ఈచేతనుని కన్నీటిని తుడిచివేయునట్లు, ఈ చేతనుంకును ఉత్తరఖండముచే ,, మాశుచఃదుఃఖింపకుము " అనిచెప్పి ఈశ్వరుని కన్నీటిని చుచున్నాడు.

ప్రకృతి (పరబ్రహ్మమునకు) విశేషణభూతమైనది. వికృతి అనుభవము(అనుభవించునది). దీని వికృతి వ్యాపారాత్మకము. ప్రకృతిలో నుండుటయు, వికృతిలో నుండుటయును ఆత్మకు కష్టము గలుగఁజేయునవి.

౬౦ వ వార్త.

వరుణుని విషయమున శ్రీరామచంద్రుండొనర్చిన ప్రపత్తి ఫలింపకుండుటకుఁ గారణమేమనఁగా — శ్రీరామచంద్రుండు శరణాగతియొక్క గౌరవము నెఱిఁగియున్నట్టి శరణాగతుండు కాఁడు. అతండు వరుణుని శరణుజొచ్చినప్పుడు, తూర్పు ముఖముగా కూర్చుండుట మొదలగు నియమముల నవలంబించియున్నట్లు కానబడుచున్నది. కావున శరణాగతులయిన

వారికందఱికిన్ని నియమములు కొన్నిశలవాఁడమిఁ అని వేల్ వెట్టి నారాయణపిళ్ళగారు నంబిళ్ళగారి నడిగిరి. అంతట నంబిళ్ళగారు ఇట్లు బదులుచెప్పిరి. శరణాగతికి నియమములుండుటనుబట్టి వారట్లుచేసియుండలేదు. అయితే ఇక్ష్వాకునంశస్థులు దేనినిచేసినను నియముతోతప్ప చేయరుగాన, నట్టి వాసనవలన వీరున్ను అట్లే చేసియున్నారు.

ఓనవార్త.

శ్రీ భరతులవారు పెరుమాళ్లసన్నిధిలోఁజేసిన శరణాగతి యేల ఫలించలేదంటివేని, యది ఫలించినది యని నంబిళ్ళగారు చెప్పుదురు. అదెట్లనిన, భరతుండుభయపడి శ్రీరామచంద్రుని శరణుజొచ్చెను. రాజ్యమనెడి స్వరూపవిరుద్ధమగు స్వాతంత్ర్యము భరతునియందు లేకుండఁజేయుటకై తమవాడుకల నొసంగి వాటికి పరతంత్రుండవైయుండుమనిచెప్పినప్పుడు కదా యట్టిభయము నివర్తించెను. ఇదులకు ప్రమాణమేమనఁగా ''ఆరురోహరథంహృష్టఃశత్రుఘ్నసహితోబలీ''(అంతట సంతోషముతో భరతుండు రథమునెక్కెను)అని శ్రీరామాయణముసఁజెప్పి యున్నది. మరల అయోధ్యకు వేంచేయవలయునని భరతుండుకోరిన కోరికను నెరవేర్పనందులకు హేతువెద్దియంటివేని, చెప్పెదను. ''ఋషయోభ్యాగమన్ సర్వేవధాయాసురక్షసామ్'' (రాక్షసులను అసుఖంబయమ్మన వధింపమని ఋషులుశరణుజొచ్చిరి) అన్నట్లుశరణాగతులయిన మహాత్ములను రక్షించుటకుగాను ఈతనిప్రార్థనను నెరవేర్పక వెళ్లిపోయిరి. అది యెట్టివలెనంటె, విందుకువచ్చినవారిని సంతోషపెట్టుటకుగాను గృహస్థుండయినవాఁడతనికుగానును భార్యకుగానును వండుకొ

నియున్నట్టి యన్నమును వారికొసంగి తాము వస్తుంమునట్లు, భరతుండు తనను విడిచియుండుటకంటెను తాను భరతునివిడిచి యుండుట తన కెక్కువ కష్టముగానున్నను, దండకారణ్యమున వసించునట్టి మహర్షులను సంతోషపెట్టుటకై బయలుదేరివెళ్ళిరి.

౬౫ వ వార్త.

ఇహలోక సుఖమునకై యొనర్చినట్టిప్రపత్తి ఫలింపనట్లు లోకమునఁజూచియున్నాము. పరలోకసుఖమునకైయొనర్చినట్టి ప్రపత్తియును అట్లె యగునా? యని మళ్ళకూట్టత్తు నారాయణపిళ్ళగారు నంబిళ్ళగారి నడిగిరి. అంతట నంబిళ్ళగారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి. మొదటచేసిన ప్రపత్తి యెట్టిదియో దానిని విచారింపక మీరిట్లు అడిగితిరి. అది యెట్లనిన, నిన్ను అనుభవించుటకు ప్రతికూలంబులయిన వాటినన్నింటిని పోగొట్టి నిన్ను సేవించునట్లు చేయుమా? యని మొదట ప్రపత్తిచేసి యటు పిమ్మట అందులకు విరుద్ధముగా ప్రపత్తి చేసినట్టయిన, సర్వేశ్వరుండు ఈచేతనుని హితమును గోరునట్టి వాఁడయినందున నది ఫలించునా? ఇందులకుఁ "వరదయదిహనస్తువాంఛామ్యహం" (నాకోరికను నీ శ్రీపాదములకు విరుద్ధముకానిదానినిగా నొసంగుము) త్యాదిశ్లోకోక్తిని ప్రమాణముగాఁ గొనునదియనిరి.

౬౬ వ వార్త.

నంజీయర్ వారికి పరమపదించు కాలము సమీపించినప్పుడు, కట్టుక్కుడి యిళైయాళ్వారు అనువారు వారియొద్దకు వెళ్లి ద్వయమును అనుసంధించుకొనరాదా యని యడిగిరి. మీరు అనుసంధించుకొనకూడదా? నాకు కావలసినదేమున్నది? తిరిగేవారికక్క లేనిది మంచములో పడియుంటువా

వారికేనా కావలసి యుండును?అని నంబీయరు వారు బదులు చెప్పిరి.

౬౮ వ వార్త.

కాకాసురుని యంగీకరించినప్పుడు 'తత స్తస్యాక్షీ కాకస్య హీనన్తస్మ సదక్షిణం'' (అంతట కాకాసురునికుడికన్నును పొడిచి వేసిరి)అనిచెప్పియున్నందున శరణాగతుండైనను పూర్వపుకర్మం బుల ననుభవించే తీరవలయునా? యని నంబిళ్ళగారి నడిగిరి. అంతటవారిట్లు బదులు చెప్పిరి. ఈతం డొనర్చిన అపరాధంబు నకు తగినట్టి దండనచేయఁబడినది.తనయెడలయొనర్చిన మహా పరాధమువలన నందఱును పీడనాడినట్టి కాకాసురుని వూరికె తుమించి వదలి పెట్టినట్లయిన, తాము అట్లు తుమించి వదలి పెట్టినందులకు గుర్తు ఎద్దియును ఉండజాలదు. కావున తాము తుమించి విడిపెట్టి నందులకొక గుర్తును గావించినారు. ఇంతియే అందులోను బ్రహ్మాస్త్రమునకు శరీరమునందే యవకాశము గలిన దని తోచునట్లు చేసినారు. ఒక్కకంటితో రెండుకళ్లున్నంత పనిచేయునట్టి జాతియైనందునను, ఉండియున్నంత మాత్రము చేతనే తుమింపకూడని జాతియయినందునను,అట్టియపరాధము నొనర్చినట్టి కాకాసురుని కదియొకదండన కాఁజాలనందునను, తుమించినందులకొక గుర్తుండ వలసినందువలనున్ను ఒకకంటిని గ్రుడ్డిచేసినా రింతియె కాని,యది యొక దండనగా నెన్నదగినది కాదని నంబిళ్ళైగారు సాయించుదురు.

౬౯ వ వార్త.

ప్రపన్నుండు ప్రపత్తిని పలుమారుచేయవలయునా?ఒక తూరి చేస్తే చాలదా?యనియడుగఁగా నంబిళ్లగారిట్లు ప్రత్యు

త్తర మిచ్చిరి. ప్రపత్తవ్యుని (ప్రపత్తి చేయబడు సర్వేశ్వరుని) గుఱించి ప్రశ్నించినారా? ప్రపత్తిను (ప్రపత్తి చేయువానిని) గుఱించి ప్రశ్నించినారా? ప్రపత్తవ్యునికి యీతండొక్క నడవచేసినది చాలును ప్రపత్తియయినవాడు ప్రాప్యవస్తువు విషయమగు ఆతురతివలన నది సిద్ధించేవరకు దానినిపదేపదే చేయకమానడు. అది యెటువలెనన, దప్పికగొనినట్టివాడు దాహము కావలయునని యడిగినతోడనే పోసేవాడు యెట్లాగో పోస్తాడు. అయినను, ఈతండుమిక్కిలిదప్పికగొనియున్నందున దాహముగొని వచ్చేవరకును దాహము! దాహము! అనియిట్లు పదేపదే అడుగుచునే యుండును. కావున ప్రపత్తిని పదేపదే యుఁగర్చుట యనునది శాస్త్రవిధి కాదు. అయితే ప్రాప్యవస్తువు విషయమగు ఆశయొక్క యాధిక్యము మూలమగు ప్రీతివలన నది పదేపదే చేయఁబడుననిపాయించిరి.

ఉపవార్త

ప్రపత్తి బుద్ధిపూర్వకముగా నొనర్చినట్టి యపచారమును ప్రాయశ్చిత్తమగునా? యని యెణ్ణాయిరత్తు తిరువాయ్ కూల త్తాళ్వార్ అనువారు నంజీయరుగారి నడిగిరి. అందులకు వారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి. ప్రపత్తియొక్క ప్రభావమునుబట్టి చూస్తే యది బుద్ధిపూర్వకముగానొనర్చినట్టి యపరాధమునకున్ను ప్రాయశ్చిత్తము కావచ్చును. అయితే జ్ఞానముకలిగిన పిమ్మట బుద్ధిపూర్వకముగా నపరాధముల నొనర్ప కూడదు. ప్రామాదికముగా నొనర్చినవాటికి అనుతాపము గలదు గాన, భయపడ వలదని బదులు చెప్పిరి.

౬౭ వవార్త.

ఆశ్రయింపవలసిన వాటిన్నింటిని యాశ్రయించి సర్వేశ్వరునిన్ను యాశ్రయించుట భక్తియనఁబడును. విడువ వలసిన వాటినన్నింటిని విడిచి తనమున్ను విడుచుట ప్రపత్తియనఁబడుచున్నది

౬౮ వవార్త.

ఒకదినమున కణ్ణియనూర్ శిరియాచ్చాన్ అనువారు శ్రీయెంబారు సన్నిధికి వెళ్ళి దండము సమర్పించి దేవరవారు రక్షకముగాఁదలంచి యనుసంధించు కొనుచుండునట్టి దానిని దానునికి తెలుపవలయునని విన్నవించిరి. శ్రీరామానుజుల వారి శ్రీపాదములు తప్ప రక్షకమైనది మరియెద్దియును లేదని ఎంబారు బదులుచెప్పిరి.

౬౯ వవార్త.

పిన్పళగియ పెరుమాళ్ జియ్యరువారు కొందఱు వైష్ణవులను చూపించి వీరికి ద్వయముయొక్క పూర్వోత్తరఖండముల యర్థము విషయములుగఁ వాక్యములను నాయింపవలసినదియని విన్నవింపఁగా, నంబిళ్ళగాను ఇట్లు నాయించిరి. పెరుమాళ్లున్ను పిరాట్టియును మన కోరికలను నెరవేర్చుదురని నిశ్చయముతో నుండునది.మనకోరిక తెప్పియపఁగా—పెరుమాళ్లున్ను పిరాట్టియును ఉభయులును చేరియుండఁగా,మన్ని క్రైంకర్యములను చేయవలయునని కోరుటయును, క్రైంకర్యవిరోధులు లొలగిపోవలయునని కోరుటయునని తలంచియుందురని యూహించిరి. అంతట జియ్యరుగారు శ్రీవైష్ణవులనుజూచి మీరేమి తలంచియున్నారని యడిగిరి. ఇట్టి మహోపకారమునొనర్చిన

వాఁడుసర్వేశ్వరుఁడని తలంచియున్నామనిరి. అంతట జియ్యరు వారిట్లుచెప్పిరి.పురుషకారభూతురాలగు ఈమె, ''అకలకిల్లెన్'' (విడిచియుండజాలను) అన్నట్లుఎప్పటికినివానితోచేరియుండ, పురుషకారమెట్లుకాగలదని యంటివేని చెప్పెదను. ''అల్లి మలర్ కళ్ పోకమయక్కుక్కళ్ కాకియుమ్ నిక్కుమమ్మా'' లక్ష్మీభోగమునఁగల వ్యామోహములో పడియున్నప్పటికిన్ని జగత్తును నిర్వహించువాడని చెప్పుచుండలేదా! ''పార్వణ్ణమడమంగై పత్తర్పిత్తర్ పనిమలర్ మేల్ పాయ్క్కు'' అనఁగా భూదేవివిషయమునభక్తుండుగాని శ్రీదేవివిషయమునఁగల వ్యామోహమున పిచ్చి పట్టియున్నను జగన్నిర్వహణమును చెప్పుచుండలేదా యనిరి.

ఎట్లు ౭౦ వ వార్త. ఎట్లు

గోవర్ధనదాసులు అజ్ఞానులనివంటి వారయినను, అట్టి యోగ్యత వారియందుండక పక్కఁజేరదా యని యడుగఁగా, తీర్థయాత్రాదులు సంతతము ఉండవలయునాయనుచునంబళ్ళ గారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి. అధికారియయిన వానికి అపరాధములకు పుట్టిల్లగుటయు, ఆర్తియు, అకించన్యమును, అనన్యగతిత్వమును, స్వవిషయమగు జ్ఞానమును, స్వరూప ప్రకాశమున్న ఉండితీరవలయును. పూర్వమొనర్చిన యపరాధములను క్షమింపఁజేయుటకు పురుషకారము కావలయును. కాలనియతిని గమనింపకుండుటకు,''శ్రీమత్'' అనుతావునసుండు ''మత్'' అనునది యుండవలయును. పురుషకారము జీవించియుండుటకు సౌశీల్యాదిగుణము లుండవలయును. పురుషకారము సిద్ధించుటకు జ్ఞానశక్త్యాదులుండవలయును. సంసారుల కాశనుగలుగఁజేయుటకును, ముముక్షువులకు శుభాశ్రేయమైయుండుటకును,

ముక్తులకుభోగ్యముగా నుండుటకును విలక్షణమైన శరీరము కడవలయును. ఉపాయము సులభమైనదగుటకు అది వేఱొకరి దానిసహాయమున పేక్షింపనిదిగా నుండవలయును. అది ఫలము నివ్వవలయునన్న, ఈతఁడు దానిని ఉపాయముగా స్వీకరించి యుండవలయును. ఇంతకుముందు పురుషకార భూతురాలయిన యీమె అటుపిమ్మట ప్రాప్యమున్ను కావలయును. ముందు ఉపాయభూతుండయినవాడు అటుపిమ్మట ప్రాప్యమున్ను కావలయును. శేషభూతుండనఁగనెడి జ్ఞానంబుమాత్రమే కాకుండ, వృత్తియగు కైంకర్యమున్ను ఉండియుండవలయును. తాను స్వతంత్రుండు కాడను మాటమాత్రమే కాకుండ, తాను తనకు భోగ్యుండు కాడనియును యెఱింగి యుండవలయును.

౭౧ వ వార్త.

ఒక దినమున వంగిపురమునంబిగారు యతివరచూడామణిదాసులకు ఇట్లు బోధించిరి. అశక్తుండగు ఈజీవుండు సర్వశక్తియగు సర్వేశ్వరుని పొందుటలో తానుగాని యితరులుగాని యందులకు హేతు భూతులు కారు. ఆచార్యుఁడు అనుగ్రహపూర్వకముగ సాయించిన ద్వయార్థము ననుసంధించుకొని కడతేరవలయును. అట్లుకాకున్న, నిత్య సంసారియై నంశింపవలయును. ఇంతకుపై బడినది మరియెద్దియును లేదు.

౭౨ వ వార్త.

ఒక దినమున శ్రీరామానుజులవారు పెరియనంబి సన్నిధికివెళ్లి ప్రపత్తి యనఁగా నెద్ది?యని విన్నవింపఁగా, ఘనమైన పంపు తొడిమనుండి రాలిపడునట్లు యుండునని బదులుచెప్పిరి. ఇంకను సందేహముగానున్నది యని విన్నవింపఁగా, అట్లయిన,

ఈ యర్థమును తిరుకోట్టియూర్ నంబిగారి నడుగగలసినదని చెప్పిరి. వీరును వారి సన్నిధికివెళ్లి విన్నవింపఁగా, ప్రపత్తి ఒక్కతూరినూత్రమే చేయవలసినదని బదులుచెప్పిరి. అంతట యింకను సందేహముగానున్నది యని విన్నవింపఁగా, నంతట వారు ఈ యర్థమునుగుఱించి తిరుమలై యాండానువారి నడగవలసినదియని చెప్పిరి. అంతట వీరు తిరుమలై యాండానువారి సన్నిధికివెళ్ళి విన్నవింపఁగా, నంతటవారు దీనికై యింతసందేహపడనేల? ఒక దీర్ఘమిస్తే చాలునే? యనిరి. ఇంకను సందేహముగానున్నదని వీరు చెప్పఁగా, నంతటవారు ఈ యర్థమును గుఱించి అళ్వార్ తిరువరంగప్పెరుమాళరయరువారి నడుగవలసినదియని యానతిచ్చిరి. అంతట వీరు వారియొద్దకుపోయి విన్నవింపఁగా ప్రపత్తి భగవంతునియొడి భాగతులవరకును చేయవలసినదని సాయించిరి (భకారమునకు దీర్ఘమిస్తే చాలుననుట)

23 వ వార్త.

ఉపాయముగా స్వీకరించుటయే యుపాయమనెడి తలంపున్న, ఫలము సిద్ధించు విషయమున సంశయమున్న మోక్ష విరోధులు. సాపరాధులగు సంసారులు సర్వేశ్వరుని యాశ్రయించునప్పుడు, తమ యపరాధములను తలంచుకొని వెనుదీయక యాశ్రయించుటకు పురుషకారభూతురాలగు పిరాట్టిని ద్వయమందలి "శ్రీ" అను పదము తెలుపుచున్నది. ఇట్లు పురుషకార భూతురాలగు పిరాట్టి సర్వేశ్వరునితో చేరియుండుట యనునది యేదొక దేశమునందా? ఏదొక కాలమునందా? యంటి వేని, ప్రకాశమున్న సూర్యుడును ఒక్కటినివిడిచియొక్కటి వేఱుగానుండక రెండును ఎల్లప్పుడును చేరియుండునట్లు, ఉభయులును

ఒకరితోనొకరు ఎల్లప్పుడును చేరియుండుటను,,మత్'' అనునది తెలుపుచున్నది. ఈమెపురుషకారమునవరసమగునట్లువాసిసై ఈమెయే సాడీలుచెప్పినను,,శెయ్ తారేల్ నన్ను శెయ్ తార్'' (చేస్తేచెయ్యని మంచిదే) అనిసహించిరక్షింపనట్టి వాత్సల్యాది గుణములను,,నారాయణ''అనుపదము తెలుపుచున్నది. ఆశ్రితులను విడనాడనట్లు చేయునట్టి సౌలభ్యమును ,,చరణా'' అను పదము తెలుపుచున్నది. అనిష్టములనుతొలగించుటకును ఇష్టంబులను లభింపఁజేయుటకున్న నిరాటంకమైనట్టి యుపాయమని ,,శరణం'' అనుపదము తెలుపుచున్నది. వాఁడు ఇంత మంచి వాఁడుగానున్నను ఇంత కాలము ఉపేక్షించి వానిని విడిచియుండుట వానినాశయింపకపోవుటచేఁగదా! అకొరతలన్నియును తీరునట్లు ఆశయించుటను ,,ప్రపద్యే'' అనునది తెలుపుచున్నది. ఇది ద్వయమంత్రమొక్క పూర్వఖండమునొక్క యర్థము.

ఉత్తరఖండమునొక్క యర్థమేమనఁగా—దీనియందుండు ,,మత్''అనుదానిచే సర్వేశ్వరునితోనెల్లప్పుడునుకూడియుండు నదిగాఁదెలుపఁబడునట్టి పిరాట్టియును ఈతని కుదేశ్యముగాన, మనమేదైన నొకకైంకర్యమొనర్చినప్పుడు,వానితోఁగూడ యుండఁజేసి, యాకైంకర్యమును పరిపూర్ణంబులుగావించి సర్వేశ్వరుని మనస్సునకు సంతోషముఁ గలుగఁజేయునది యైనందున వానితోఁ జేరియుండునది యని,,శ్రీమతే'' అనుపదము తెలుపుచున్నది. మనలను నిత్యముక్తులనున్న పక్షపాతము లేక అందఱినిన్ను సమానముగా రక్షించునట్టి స్వామిత్వమును ,,నారాయణ''అను పదము తెలుపుచున్నది. ఇట్లు స్వామియైన సర్వేశ్వరుని సన్నిధినిసర్వదేశసర్వకాలసర్వావస్థోచితములగుసర్వ

విష్ణుకైంకర్యములనున్ను చేయవలయునని ప్రార్థించుటను "ఆయ" అను చతుర్థి తెలుపుచున్నది. ఇట్లు కైంకర్యముఁ జేయుటయను నది వానిని సంతోషింపఁ జేయుటకైయే కాని, తన సంతోషము నకై కాదని "నమః" అను పదము తెలుపుచున్నది.

౭౬ వ వార్త.

కొందఱు పిఱాట్టి పెరుమాళ్లకంటెను తక్కువయనిచెప్పు దురు. మరికొందఱు పెరుమాళ్లతోసమానురాలని చెప్పుదురు మరికొందఱుపెరుమాళ్లకంటెను యెక్కువయనిచెప్పుదురు. ఇం దులకు ప్రమాణములు. ఈత్రండు ప్రతిపత్తిచేయవలసినవిధమును (తక్కువని) తెలుపునట్టితావుల ఈమె స్వరూపము చెప్పఁబడు చున్నదనియు, సమానురాలుగాఁ జెప్పఁబడుతావుల ఐక్యము తె లుపఁబడుచున్నదనియు, ఎక్కువయినదిగాఁ జెప్పఁబడు తావుల సౌలభ్యము చెప్పఁబడుచున్నదనియును అనుసంధించుకొనునది.

౭౭ వ వార్త

నంబిళ్లగారు నంజీయరుగారి సన్నిధిని శ్రీభాష్యమును సేవించుచుండఁగా, పరిచారకుండువచ్చి వంటకము సిద్ధమైనది యని విన్నవించెను. అంతట వారు శోక్కత్తేవర్ అను స్వామి తో తిరువారాధనను సమర్పించిరండి యని చెప్పిరి. అంతట శోక్కత్తేపన్ దానునికి తిరువారాధన తెలుసునా? యని విన్న వింపఁగా, నాకు తిరువారాధ క్రమములన్నియును తెలుసును. అయితే ద్వయానుసంధానముతో దీపమును వెలిగించి ఆరగింపు చేయజాలరా? యని సాయించిరి.

౭౮ వ వార్త

సర్వేశ్వరుండు ప్రీతితో వేంచేసియున్నట్టి దివ్యదేశము

లనేకములై యున్నవి కదా! వంటకముఁజేసినది యొక్క తొవ్వ ననే కాన, ఆరగింపుచేయుట యెట్లని వడక్క త్తిరువేధిప్పిళ్ళై గారు సంబిళ్ళగారి సన్నిధిని విన్నవింపఁగా, వ్యయముయొక్క పూర్వోత్తరండఖముల రెంటికి మధ్యనుఁ,సర్వమంగళ విగ్రహా య" అను విశేషణముఁజేర్చి యుచ్చరించి అనఁగా ,"శ్రీమ న్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే సర్వమంగళ విగ్రహాయ శ్రీమతే నారాయణాయ నమః"అని యనుసంధించుకొని యా రగింపుచేయ వలసినదియని సంబిళ్ళగారు సాయించిరి.

౨౨ వ వా ర్త

పెరియపిరాట్టి యీయాత్మకు ప్రియము నొనర్చును. సర్వేశ్వరుండు హితము నొనర్చును. ప్రియహితంబులు రెండు ను చేరియుండుట యెట్లంటివేని, చెప్పెదను. ప్రియము ఆశ్రితు లవిషయమునను,హితము విముఖుల విషయమునను చేయఁబ డును. అదియెట్లనిన, ఆశ్రితుల విషయమున ఈమెకుఁగల ప్రీతివలన వారి గుణదోషములను గమనింపకుండ ఈమె యొక్క యిష్టప్రకారము వారిని సర్వేశ్వరుండు స్వీకరించును. ఇందువలన ఈమెయొక్క ప్రీతికి హేతుభూతంబగు వాత్సల్య ము జీవించును. విముఖులయిన వారివిషయమున హితంబొనర్చు నప్పుడు వీరియొక్కప్రకృతియొక్కదోషమువలన నన్ను విడిచి యుండిరనుకొని బిడ్డలకు లేచిన గడను కోసివేయునట్టి వారి పలెనే, ఈతండు సహనముతో హితంబొనర్చును. ఇందు వలన ఈతనిచే హితముఁజేయించునది యగు స్వాతంత్ర్యము జీవించును. కావున ఆశ్రితుల విషయమున ప్రియమొనర్చు

టయు, విముఖుల విషయమున హితముఁజేయుటయును వీరిద్ద
ఱి హృదయంబుల కనుగుణముగా నుండగలవు.

౭౮ వ వార్త

ప్రాయశ్చిత్తైలక్షణ్యమును, ఉపాయాన్తరవైలక్షణ్యమును, ఉపేయ వైలక్షణ్యమును, అధికారి వైలక్షణ్యమును, ప్రాప్యాన్తర వైలక్షణ్యమును, దేవతాంతర వైలక్షణ్యమును, భోగాంతర వైలక్షణ్యమును, స్వభోగవైలక్షణ్యమును (నమశ్శబ్దార్థములు).

౭౯ వ వార్త

ఒక దినమున భట్టరు ఒకరికి హితమును బోధించునప్పుడు పిరాట్టిని పురస్కరించుకొని సర్వేశ్వరుని యాశ్రయించుట వలని ప్రయోజనమెద్దియని సంజీయరడిగిరి. అందులకు భట్టరు వారిట్లు బదులుచెప్పిరి. ఈమె నన్నిధివలన సాపరాధియగు కాకాసురుండు తన ప్రాణంబులను కాపాడుకొనెను. అంత యపరాధము నొనర్చియుండక పోయినను, రావణుండు ఈమె సాన్నిధ్యములేనందున ప్రాణంబులను కోల్పోయెను. శ్రీలక్ష్మణస్వామి పిరాట్టివురుషకారపూర్వకముగ పెరుమాళ్ళను ఆశ్రయించి "ఇంటివద్దయుండండి" అను సంకల్పమును పోగొట్టి పెరుమాళ్ళతోఁగూడ అరణ్యమునకుఁబోఁగలిగినారు. ఇంకను శ్రీవిభీషణులవారు శ్రీగుహప్పెరుమాళ్లు మొదలగువారును పిరాట్టినిపురుషకారముగాఁగొనియే పెరుమాళ్ళను ఆశ్రయించియున్నారు.

౮౦ వ వార్త

"శ్రీమత్", అను పదముచే వక్ష్యమాణమున పిరాట్టితోఁ జేరి యుండుటను అనుసంధించుచున్నారు. "శ్రీమత్ — నారా

యణ చరణౌ—శరణం—ప్రపద్యే" అను పదములచే వాని శ్రీపాదంబుల ననుసంధించుకొను చున్నారు.

"శ్రీమతే నారాయణాయ" అను పదములచేత సమీప మునసున్నట్టి పిరాట్టితోఁగూడయున్నట్టి మాలను, కిరీటమును, యెట్టని తిరుముఖమండలమునున్ను అనుసంధించు కొనుచున్నారు. "ఆయ-నమః" అను పదములచేత కైంకర్యమును అనుసంధించుకొనుచున్నారు.

౨౧ వ వార్త

వస్తువుకలవాఁడు వస్తువునుబట్టి యుండును. వస్తువు వినియోగమును బట్టియుండును. వినియోగము భోగమును బట్టి యుండును. భోగము ఇష్టమును బట్టియుండును. ఇష్టము అనుగుణ్యమునుబట్టి యుండును. అనుగుణ్యమనఁగా సర్వేశ్వరునికి అనుకూలముగా నుండుట.

౨౨ వ వార్త

భట్టరువారు నంజీయరకు ద్వయముయొక్క యర్థమును సాయించి, దీనియొక్క యుత్తర ఖండార్థమును అనుసంధించు కొనునప్పుడు పరమపదమునకు పోయినట్లుండునని. ఈలోకమున ఈయర్థమును అనుసంధించుకొనువాఁడు జీవన్ముక్తుండనిరి.

౨౩ వ వార్త

(1) వ్యాఘ్రసింహములవంటిది యుపాయస్వరూపము. (2) యజమానుఁడు భృత్యుఁడు వంటిది యుపేయస్వరూపంబని తెలుకొన్నట్టియుత్తరులనుసాయించుదురు. సర్వేశ్వరునివిషయమున

---

(1) మనము పాపులమైనందున ఉపాయమును సర్వేశ్వరుండు భయంకరముగానుండును. (2) కైంకర్యమో, అట్టిదికాక సిద్ధముగానుండును.

ప్రీతి యుపాయమనియు, నాకది సుఖవికాసముగలుగజేయుట ఉపేయంబనియును ఎంచాను వాయించుకుంటిని.

రాజన వార్త

ఒక దినమున తిరుకోట్టియూర్ సంబిగాను పెరియము తలియారిని సేవించి ఉపాయాంశమున ఉపయుక్తంబైనది యెద్ది యనియడిగిరి.* ఇంతకాలము స్వస్వరూపమునునిరూపించియుండియు, ఉపాయ నిరూపణమునే చేయతలంచి నారే!అని ముదలియారు విచారపడిరి. అంతట నంబిళ్ళగారు ఉపాయమక్కఅలేవాఁయని విన్నవింపఁగా, సుందరియగు స్త్రీ సౌందర్యమును వృద్ధిపఁగచఁగా పరిచఁరా సుందరుఁడును, ఐశ్వర్యవంతుండునగు పురుషుండు తనయందు లగ్నమైన మనస్సుగలవాఁడగునట్లు, అజ్ఞానియగు ఈ జీవుండును (అజ్ఞాన రూపము) మురికిని కడిగి వేయఁగావేయఁగా, సర్వేశ్వరుని హృదయము ఈతని విషయమున నెక్కువ ప్రీతిగలది యగునని నాయించిరి.

---

* తాను ఉపాయమనెడి జ్ఞానము సర్వేశ్వరుని కున్నదిగాన, యట్టి సర్వేశ్వరునికి తానుశేషభూతుండనియు, పరతంత్రుండనియును తెలుసుకొని యున్నట్టి యీచెలినునికి సర్వేశ్వరుని తాను ఉపాయముగా ననుసంధింపవలసిన యవసరములేదు. తా నేకదా యుపాయమను కొని సర్వేశ్వరుండు నిర్హేతుకముగ తనంతనే యాతనిని రక్షించును గాని, యీతండు తనను ఉపాయముగా ననుసంధించు కొనినాడే యని రక్షించుచుండలేదు. అయితే యీచేతనుండు తన స్వరూపమును సాధ్యమైనంత వరకు బాగుగా పెట్టుకుంటే చాలును. ఇంతే తెలిసియుండియును వీరు మరలఉపాయాంశమును గురించి ప్రశ్నించుటెందాకనో యని పెద్దలు ముదలియారును ప్రశ్న సరిచేసిరి.

౫౫ వ వార్త

దేవకి పిరాట్టి యమ్మగారిట్లు సాయించిరి. స్వరూపజ్ఞుండు (అర్థపంచకజ్ఞానముగలవాఁడు) తనస్వరూపమునుపరిశీలించినట్లయిన తదనురూపమగు భగవదనుభవమును దేవతాంతరాద్యనుభవములతో సమానమైనట్టి దానినిగాఁజేయుట అనుపయుక్తము. శాస్త్రార్థంబులను వినినవానికి ఉపాయాంతరత్యాగము వస్తుతఃకూడదు. (ఉపాయత్వబుద్ధియును, ఫలాపేక్షయును మాత్రమే త్యజింపవలసినవి)

౫౬ వ వార్త

పొన్నాచ్చియారమ్మగారు కూరములోనుండు అండాళమ్మగారి కిట్లు సాయించిరి. స్వరూపజ్ఞుఁడు స్వస్వరూపనిరూపణమునుచేసిన వెంటనే స్వరూపానురూపములగు ఉపాయోపేయాదులు సిద్ధము లయిపోవును సుమీ యని సాయించిరి. (తానుసాధింపవలసినది యెద్దియునులేనట్లు తెలియును)

౫౭ వ వార్త

ప్రపన్నుండగుట యనఁగా—మనకు అనిష్టనివృత్తినిన్ని ఇష్టప్రాప్తినిన్ని సర్వేశ్వరుడు కృపచేయునని ద్వయాను సంధానముతో నొక్కతడవ విశ్వసించియుండు వాఁడగుట. ప్రపత్తినిష్ఠయనఁగా—ప్రపత్తియొక్క స్వరూపమును, దాని ప్రభావమున్ను మనస్సున నాటియుండుట. ప్రపత్తి స్వరూపము మనస్సున నాటియుండుట యనఁగా—ప్రపత్తిచేసినవాని కృతకృత్యమైనట్టి ప్రపత్తిని ఉపాయముగాఁ దలంపక పోవుటయు, ప్రవృత్తి నివృత్తులు తన యధీనములని తలంప కుండుటయును. ప్రపత్తియొక్క ప్రభావము మనస్సున నాటుట యనఁగా—

ప్రవర్తించేసియున్న వాని శరీరమును ప్రాకృతమైనదానినిగాఁదలం
పకుండుట. ప్రకృత్యాదిని విపేకములనాఁజూచినట్లయిన, అత
నిని వానిప్రభావమునుబట్టి యూహించక, ప్రకృతినిబట్టి చూచి
నట్లయిన, ఈక్రమమునుపూర్వమువలెనే ప్రాకృతముండగునని నంబి
నట్లగారు సాయించుచుండిరి.

వరవార్త

భట్టుగు నాశ్రయించిన సోమయాజియగు శ్రీవైష్ణవులలో
క్కరు తిరువారాధనక్రమమును సాయింపమని యడిగిరి.
అంతట వారు శ్రీరామానుజులవారి తిరువారాధన క్రమమును
సాయించిరి. వారును దానిఁగొంత చాలాకాలముగ తిరువా
రాధనను చేయుచు పోవుచు, ఒకటి రెండురోజులు భట్టువారు
తిరువారాధనను సమర్పించుచుండఁగా నేపించిరి. అప్పుడు తమ
కు సాయించియుండిన వాటిలో నొక్కటిని వారుచూచియుండ
లేదు. వారు తిరువారాధన సమర్పించినది యెట్లనఁగా.—
తాము స్నానముచేసి, వస్త్రములను ధరించుకొని, బొట్టు పెట్టు
కొని, ఆరగింపటకు విస్తరిలో ప్రసాదము నించగానే తెచ్చా
ర్వారుని గొనిరండనిచెప్పి, తమకు విస్తరిలో నర్పించిన ప్రసా
దమునున్ను తీర్థమునున్ను ఆరగింపుచేసి, తామారగించిరి. దీని
నంతయును చూచినట్టి యా శ్రీవైష్ణవుఁడు నాకు సాయించిన
క్రమమొక్కటి, మీరు ఆచరించునట్టి క్రమమొక్కటి అదియెల
యని యాతురతతో నడుగఁగా, సకల వేదాంతశాస్త్ర
ముల నెఱింగియున్నట్టి మీకు అంతకు తప్ప చెప్పతగిన
ది వేఱొక్కటి లేదు. నా స్థితిని పరిశీలించి నట్లయిన, ఇంతకు

తప్ప చేయవలసినది వేఱొక్కటి గానఁబడదు. అని సాయించిరి.

౮౫ వ వార్త

కుకుకూగు నంబిగారు తమ యంతిమసశయము విన్ను సాయించిరి. మూఁడు జన్మములుగ సర్వేశ్వరుని విషయమున అపరాధ మొనర్చిన శిశుపాలుండు సర్వేశ్వరుని బొందినాఁడు. అనాదికాలముగ అపరాధంబులు నొనర్చుచు వచ్చినట్టి నేను సర్వేశ్వరుని బొందకుండుట యొగుండునా? యని కన్నీరు పెట్టుకొనిన వెంటనే పరమ పదమును బొందిరి.

౮౬ వ వార్త

నంబిళ్ళగారు అప్పిళ్ళపిళ్ళగారికి ఇట్లు సాయించిరి. శ్రీ వైష్ణవుండు శరీర సంబంధములకు ఐశ్వర్యాములకై సర్వేశ్వరుని ప్రార్థించినట్లయిన, మూఁడు దోషములు సంభవించును. అవి యేవి యనఁగా—అందరానిఫలములు కాశపడుట యు, తన స్వరూపముతో ననుకూలింపని వాటికై యత్నించుట యు, సర్వేశ్వరుని మనస్సున వ్యాకులమును గలుగఁజేయుట యును. వీటిలో నందరాని ఫలంబుల కాశపడుట యనఁగా—లభింపని దానికై యాశపడుట. సర్వఫలంబుల నొసంగువాఁడగు సర్వేశ్వరునికిన్ని చేతకాని దొక్కటి యుండునా? యంటివేని, కలదు. అధికారమున కనుగుణముగఁ బ్రవర్తింపఁజేయవలె నొక్కొయున్నట్లు "యస్యానుగ్రహ మిచ్ఛామి తస్యవి త్తంహరామ్యహం" (ఎవ్వని యనుగ్రహింప కోరుచున్నానో వాని ద్రవ్యమును అపహరించుచున్నాను) ఇత్యాది ప్రమాణములు కలవు. ఈ తావున అధికారియొట్టినాఁడనఁగా—సదాచార్యుని వరించినట్టి సదాచా

సంపన్నుండైనట్టివాడు. ఈతని కది లభింపకపోవుటకు హేతువు ఈతండు సదాచార్యుని వరించునప్పుడు చేసిన ప్రపత్తికి విరుద్ధమైనది యగుట. తన స్వరూపముతో ననుకూలింపని దానిని ప్రయత్నించుట యనగా—రాజు కొముకయినవాడు కిరాతుని పుత్రుండు తినునట్టి యాహారమున కాశపడునట్లును, అవాక్కృతానుభవము గలుగుటకు దగినట్టి యధికారంబులను లభించినట్టి యీచేతనుండు తనను ప్రాకృతానుభవములతో సంబంధింపజేసి కొనుట. సర్వేశ్వరుని మనస్సుకు వ్యాకులమును గలుగజేయుట యనగా—చాలా కాలముగ సంసారమునకష్టపడుచుండునట్టియీచేతనుని ఈరోజునలభింపగలిగితిమే యని కృతకృత్యుండైనట్టి సర్వేశ్వరుని హృదయముకు కష్టమును గలుగజేయుట. దృష్టాంతము: — భర్త అనురాగపరవశుండైయుండగా, భార్య వేఱొక్క పురుషునియందిచ్ఛ యున్నదన్నచో, భర్త స్వయముగ అతనిని వెదకికొని రాడు సరియే కదా, తన పాతివ్రత్యమున్ను చెడిపోవును. మీది మిక్కిలి భర్తయొక్క మనస్సున్ను వ్యాకుల పడగలదు. అని సాయించినారు.

ఏనవార్త

శిరియాండాను అనువారు తమయొక్క యంతిమ దశయందిట్లు సాయించిరి:—శ్రీవేంకటాచలపతి తన స్వరూపమును మరిచి, నాస్వరూపమును పరిశీలించి చూచి నట్లయిన, పూర్వముండిన నరకమునకాక, నాకుగానుప్రత్యేకముగా వేఱొక్క నరకమును సృజింపవలయును. అట్లుచేయక, నాస్వరూపమును మరిచి, తన స్వరూపమును పరిశీలించి చూచుకొని నట్లు

యిన, పూర్వమున్న ట్టి శ్రీవైకుంఠము చాలక, నాకుగాను ప్రత్యే కముగా వేఱొక్క శ్రీవైకుంఠమును సృజింపనలయును.

౯౫ వ వార్త.

పట్టనిపెరుమాళ్ అనువారిని శ్రీరామానుజులవారు నాల్గు మూడురోజులకు అప్పుడప్పుడు పిలిపించినప్పుడు, "పెరు మాళ్లే" అని పలుకరింపగా, వీరును "జీయరే" అని పలుకరిం చుదురు. అంతమాత్రమున వీరున్ను "నన్నోస్మి" అని చెప్పు దురు. వీరు మూడు నాలుగురోజులు ఒకతావున ధ్యానము ములోనుండియుండగా, ఒకనాటి రాత్రి దొంగలు దొంగిలించు కొని పోవునప్పుడు, వీరిని చూచి "ఇచ్చట యెవ్వరో ఒక్క రున్నారు" అని వారిలో నొక్కండు చెప్పెను. అంతట వేఱొ క్కండు "అది యింతకుముందే యుండియున్నది. ఈ మొద్దు ఇతరులకు చెప్పినచో కదా, హారు మనము దొంగిలించినామని మనల నడుగుదురు" అని చెప్పెను. ఈమాటను శ్రీరామానుజ లవారు విని యితరులకు చెప్పిరి.

౯౩ వ వార్త.

కంటికింపుగానరానిదానిని (భగవత్స్వరూపమును) కంటికిం పుగానవచ్చునట్టిదానినిగా ననుసంధించుకొనువాడై, కంటికింపుగాన వచ్చునట్టిదానిని (శబ్దాదిభోగమును) కంటికింపుగానరానట్టి దానినిగా భావించుకొనుటయె ముముక్షువగుటయని భట్టరు సాయం చుదురు.

౯౪ వ వార్త.

తిరుక్కోట్టియూర్ నంబిగారు పరమపదించునప్పుడు, "మీ

మనస్సులో నేమున్నది?" యని స్వాములడుగగా, "శ్రీరామ చంద్రుని యంతరంగమునకు ఒకటి బాధనుగలుగఁజేసిదనిరి.

౬౫ వ వార.

పెరియనంబిగారు ఆపత్తులోనున్నప్పుడు వారి తుమార్తె యగు అత్తుళాయమ్మ "ఇక్కడి నుండి శ్రీరంగమునకు పోదామా?" అనియడిగెను అచ్చటికి పోయి శరీరమును విడిచితినేని, లోకములో నుండు శ్రీవైష్ణవులు పరమపదంచునన్నను "నంబిగారుసయినెము శ్రీరంగమకుఁబోవలసి వచ్చెను"అని భయపడుదురేమో! యని నాయించిరి

౬౬ వ వార్త

ఆట్టొణ్ణిల్ల కియ్యకు వారిట్లు సాయించుదురు:—స్వస్వాతంత్ర్యమునకు మూలభూతమగు సంసారము విషయమున వైరాగ్యమును, స్వస్వారతంత్ర్యమకు మూలభూతమగు ఉచిత కైంకర్యము విషయమున ప్రీతియను, తనయొక్క జ్ఞానానుష్ఠానముల విషయమునప్రావణ్యబుద్ధియును,ఇందులకు మూలభూతులగు మమత్వవ్రతో సహవాసముచేయవలెనను తలంపున్న, దీనికి ఫలితమగు సత్సాముక్తిలభియందు ఉద్దేశ్యమనెడితలంపున్న ఇవి ప్రపన్ననిష్ఠ. స్వరూపము ఒక మిథునమని పెరుమాళ్లు పిరాట్టి యని తలంచియుండుటయు,స్వరూపానురూపమగు పరుపార్థము అట్టి మిథునము విషయమున నొనర్చునట్టి కైంకర్యమని తలంచి యుండుటయు, స్వరూపవిరోధి స్వాతంత్ర్యమనుకొనుటయును ఇది పరిపూర్ణ కాంతినిష్ఠ.

౬౭ వ వార్త.

విషయాంతరములలోఁ బ్రవేశించినట్లయిన, శాస్త్రము

బాధించును. సాధనాంతరములలోఁ బ్రవేశించి నట్లయిన, పార తంత్ర్యము బాధించును. సిద్ధోపాయస్వీకారములోఁబ్రవేశించి నట్లయిన అనఁగా ఫలాంతరములకై భగవంతుని ఉపాయముగాఁగొనినట్లయిన శేషత్వము బాధించును.

ద్వ వా ర.

వేపచెట్టుముదరగా ముదరగా చేదుయెక్కువగునట్లు, యీ యాత్మయును నానాటికి విషయాంతములయందెక్కువ రుచి గలదియగుచున్నది. దీనికిభగవత్ప్రాప్తిగలుగునా? యనియొకదిన మున పిళ్ళైతిరునరయూరరయరును, నంబితిరువళుది వళనాడు దాసులును భట్టరుని యడుగఁగా, వారిట్లు బదులు చెప్పిరి. శరీరావసానకాలమునందైనను, ఈ శరీరము విషయమున నైరాగ్యమును గలుగఁ జేయుటచేతనున్న, శిష్యులాకారులకు తన దివ్య మంగళ విగ్రహ సౌందర్యసేవను గలుగఁ జేసినట్లు, ఈతనికిని తనదివ్యమంగళ విగ్రహ సౌందర్యమును జూపించుట చేతనున్న అది కలుగ వచ్చును. ఇందులకు ప్రమాణము:— "నశ్యంతి భాగవతా యమవిషయం గచ్ఛన్తి" (భగవద్భక్తులు యముని వశమున పడరు) అని చెప్పియున్నది.

ద్వ న వా ర్థ.

సంసార భీతియు, ప్రాప్యరుచియు, అకించన్యమును, అనన్యగతిత్వమును, స్వదోషజ్ఞాపనమును, స్వరూప ప్రకాశమును, స్వరూపజ్ఞానమును ఇవియేకదా యధికారియయిన వాని స్వరూపము. స్వరూపజ్ఞుండైన వాడు తనస్వరూపమునుపరిశీలించుట యనఁగా సర్వేశ్వరుని విషయమున నొనర్చునట్టి నిత్యకైంకర్యములను స్వప్రయోజనార్థము తలంపకుండుట.

౧౦౬ వ వా ర్త.

ఉపాసకుండు సర్వేశ్వరుని సంతోషింపఁ జేయ వలయు నని తలంచి యుండును. సర్వేశ్వరుండు ప్రపన్నులను సంతోషింపఁ జేయ వలయునని తలంచి యుండును.

౧౦౭ వ వా ర్త.

అవిద్యలోఁ బడి యున్నట్టి యీ జీవునికి భోగ్యమై నన్, అట్టి యవిద్యాపోవులచేఁ గలుగునట్టి భగవదనుభవముఁ గోరునట్టి వానికి, ఉపాదేయము కాదు. అట్లు అనుపాదేయం బగు భోగమును గలుగఁ జేయుటకుఁ గారణ భూతమగు కర్మ ముకుఁగారణములు రెండు. వాటిలోఁ గొన్ని చిరకాలమునకు అవి ద్యాను నివర్తింపఁ జేయునవిగా నుండఁగలవు. తక్కిన వన్ని యును అవిద్యను వృద్ధి పొందించునవిగా నుండ గలవు.

౧౦౮ వ వా ర్త.

ఎంబారులు ఇట్లు నాయించుచున్నను. తన స్వరూపమును పరిశీలించుటకంటెనున్న స్వాతంత్ర్యముగ తనదోషములను పరిశీలించుటయే తన సామర్థ్యము. స్వరూపజ్ఞుండు యిచ్ఛామున స్వరూపమును పరిశీలించి నట్లయిన, స్వతస్సర్వజ్ఞుండయినట్టి సర్వేశ్వరునికిన్ని ఈతనియందు విశేషకటాక్షము గలుగును. పురుషుండు నాయకీభావనచే పరతంత్రుడనుకొని పురుషార్థమును నిరూపించుట కంటెను, పురుషుండననుకొనియె యట్లుచేయుట పురుషార్థము. స్వరూపజ్ఞునికి అవిద్య పోవుటచే లభించునట్టి శ్రీ వైకుంఠమునకంటెనున్న అవిద్యాసంబంధమువిషయమున భక్తియె అవశ్యముగ కావలసినది.

స్వరూపవైశేష్యదశయనంగా—సర్వేశ్వరుని ఉపాయముగాస్వీకరించినదానిని నుగటి కుంచినవాడగుట. స్వరూపజ్ఞానికి వేఱొక్క స్థూల దేహము గాకుండ, అమానవ శరీరమును గ్రహించుటలో ప్రీతియును, అట్టి దేహవిషయమునఁ బ్రీతియును (పారతంత్ర్యవిరోధు లగుటలో) సమానములు.

స్వస్వరూపవిషయముల జ్ఞానపూర్వనిష్ఠయనంగా—దేవతాంతరాశ్రయములసేవించుటయందుఁబ్రవర్తింపకపోవుటయే కాక, వాటి విషయమున ఆర్తియును లేనివాఁడగుట.

స్వరూపపురుషార్థాత్మజ్ఞానమనగా, పరమాత్మస్వరూపమును విశదముగా స్మరించుకొనుట, దాని విషయమునతప్ప తక్కిన విషయములయందు వైముఖ్యమొనగ్చుటయందు ప్రీతిలేని వాఁడగుట. తనకుఁగల జ్ఞానము స్వరూపము. పరమాత్మకుఁగల జ్ఞానము ఉపాయము. ఫలాంతరముల ననుభవించు విషయమున నిచ్చలేని వాఁడే భగవదనుభవరూపమును ననుభవించు విషయమున నిచ్ఛగలవాఁడు సర్వోత్కృష్టుండై, అందఱికంటెను పిలకణుఁడై, ఉపాయాంతరమునను విడిచి సిద్ధోపాయమును స్వీకరించిన వాఁడు. ఈతఁడు తక్కిన వారితో సమానుండనని యు, వారికంటెను నిలకణుండ ననియును తలంచుకొనునది.

ఈపైవార్తవలన అయిదు అర్థములు ప్రతిపాదింపఁబడినవి. అవి యేవి యనఁగా—విషయాంతర వైరాగ్యమును, శాస్త్రవిహితవిషయములయందుఁ బ్రవృత్తియును, ఉపాయాంతర త్యాగమును, సిద్ధోపాయ స్వీకారమును, హితపరుండగు సర్వేశ్వరుని తెలసికొనవలసిన విధమును.

౧౦౩ వ వార్త.

నంజీయరు పరమ పదింను నప్పుడు ఇట్లు సాయించిరి: — తనకుఁగల వ్యాధి కుపుగుటకు గాను ప్రపత్తిచేయుట తనయొక్క (పారతంత్ర్య) స్వరూపమునకు హానికరము. ఇతరులకుఁగల వ్యాధి కుపుగుటకు గాను తాను ప్రపత్తిచేయుట సర్వేశ్వరుని యొక్క పరమకృపా విషయమగు సర్వజ్ఞత్వమున కుపాపించుట.

౧౦౪ వ వార్త.

ఒక దినమున ఆనందాళ్వా అనువాడు నంజీయరుని చూచి "జీయరే! ఇది యేమిటి? సుకుమారులయినట్టి మీరు చీదరగా నున్నప్పుడు స్నానము చేయుము, ఆగలిగా నున్నప్పుడన్నము తినుచు భట్టరుకు సేవసేయుచున్నట్లయిన, సన్యసించి రాలేదని మిమ్ములను పరమ పదమునుండి నెట్టివేసే వారెవ్వరయిన కలరా? ఇంక యెందులకై మీరు మంత్రాంతరములనుబోత్తుగావిడిచి తిరుమంత్రమునఁ బుట్టిద్వయమునపెరిగిద్వయైకనిష్ఠులయినారని యాదరించి, అటుపిమ్మట యిట్లుసాయించిరి. దృష్టమును(ఈలోకమునఁగలుగునట్టి వాటిని) భట్టరుఅధీనము చేసినాము. అదృష్టమునున్ను(పరలోకమునఁగలుగునైకుంఠప్రాప్తికిన్ని) భట్టరే సమర్థులనెడి తలంపు కర్థము. అది యజ్ఞానదశయందుమనర్థమునకుఁ గారణమగునని తలంచి దృష్టమును పెరుమాళ్ల యధీనమున నుంచి, అదృష్టమును గలుగఁజేయుటకు భట్టరే సమర్థులని తలంచుము. దృష్టా దృష్టములకు రెంటికిన్ని ఆచార్యుండే సమర్థుండని యనుకొనినట్లయిన, బాధకమేమని యడుగఁగా, దృష్ట విషయమున కర్మాధీనము

గానెద్దియైన ఆపత్తులలిగి నట్లయిన, అంమ్మ ! నీ యాచార్యునిపై నింద మోపితిమేని ఆచార్యనిమనస్సును నొప్పించినవారమగుదుము. అట్టి సమయమున సర్వేశ్వరునిగొని యాచార్యుని సమాధాన పఱచుకొన జాలము. పెరుమాళ్లమనస్సునొప్పించితిమేని, ఆచార్యుని గొని సమాధాన పఱుచుకొన గలము.

౧౦౫ వ వార్త.

ఒకదినమున శ్రీరామానుజులవారు తమను ఆశ్రయించిన శ్రీవైష్ణవుని కుమారుండొక్కండు అద్వైతులతో సంబంధించి యుండగాఁ జూచి, మనల నాశ్రయించిన వాఁడు తప్పుదారిని పోయి అనర్థపడ కూడదని తలంచి, పెరుమాళ్ల సన్నిధికిఁగొనిపోయి, అతనిమను ఆతనివున కనపడగాఁజూచి ఈతనికి ప్రమాణములఁగొని బోధింపఁబడుఁ గావలసిన జ్ఞానము లేదు. నేను వేదాంత శాస్త్రములు నుండి తెలుసు కొనినది యేమనఁగా ఈయాత్మను ఉజ్జీవింపఁజేయు నట్టి యర్థము ద్వయము తప్ప వేఱొండు లేదు అనిచెప్పి, పెరుమాళ్ల సన్నిధి యందుండు శఠగోపమునుచేతులలోనుంచుకొని ప్రమాణము చేసిరి. ఆరోజు మొదలు కొని యతండును ద్వయనిష్ఠుఁడాయెను.

౧౦౬ వ వార్త.

ఒకదినమున భట్టును ద్వయముయొక్క యర్థమును మనస్సున నుంచుకొని, వేఱొక శబ్దముచే ఆ యర్థమును అన్వయించుకొన కూడదా? యని శ్రీరామానుజుల వారి సన్నిధిని విన్నవించిరి. కానచ్చును తప్పులేదు. అయినను, ఈశబ్దసరణివలన స్పష్టముగా దెలియ వచ్చునట్టి యర్థము వేఱొక శబ్దసరణి వలన నంత స్పష్టముగా దెలియ రాదనిరి.

మన పూర్వాచార్యులు తిరుమంత్రము యొక్కయును, ద్వయముయొక్కయును అర్థములనుఇతరులకు తెలియరాకుండ రహస్యముగా ననుసంధించుకొందురుగా. ద్వయము యొక్క శబ్ద మునుసయితము యితరులకువినరాకుండ యనుసంధించుకొందురు. తిరుమంత్రము ఆచార్య వాక్యమనియు, ద్వయము శిష్య వాక్యమనియును తలంచుకొనునది. ద్వయము యొక్క పూర్వ ఖండము యొక్క యర్థము ననుసంధించుకొనినట్లయిన రక్షణము కై శరణుజొచ్చినట్టి యొక గర్హ్యపాచకునైనను త్రోసివేయుటకు ప్రాప్తిలేదు. ఉత్తరఖండము యొక్క యర్థము ననుసంధించు కొనినట్లయిన, తలగోకొనును నంతమాత్రమైనను స్వరక్షణ ముకై ప్రయత్నించుటకు వీలులేదు. అప్పటికిన్ని, నర్వేశ్వరుడు రక్షింపనిచో, సాహసకృత్యములనాచరింపవలసినదే.

ఉపోద్ఘాత వార్త.

భగవంతుని శ్రీపాదముల యందు శరణాగతి నొనర్చి నట్టి వాడును, జ్ఞానులలో నగ్రేసరుడును, విలక్షణాధికారి యునునగు ప్రపన్నునికి ఉపాయానుష్ఠానమునందు ప్రవర్తించుట స్వరూప విరుద్ధము. ఉపేయమును (కైంకర్యమును) విడనాడుట భగవద్విషయమున నీతని కుండవలసినట్టి ప్రీతికి విరుద్ధము.

ఉపాయానుష్ఠానమునందు ప్రవర్తించుట స్వరూప విరుద్ధమనియు, ఉపేయమును విడనాడుట భగవద్విషయమున నుండవలసిన ప్రీతికి విరుద్ధమనియును, ఈరెండు అర్థముల విషయమునను దృష్టాంత భూతులెవరంటివేని, అశోకవనము

ననుండు నప్పుడు తనను తాను రక్షించుకొనుటకు సమకురా లయినను, తన యొక్క స్వరూపమగు పారతంత్ర్యము ననుసం ధించు కొనినట్టి సీతాపిరాట్టియు, శ్రీరామచంద్రుండు "నిలువు ము" అనిచెప్పినను, తాను వారిని విడిచియుండ జాలనని చెప్పి, వారి మాటనతిక్రమించి అరణ్యమునకు కూడపోయి అచట సర్వవిధ కైంకర్యముల నొసర్చినట్టి శ్రీలక్ష్మణ స్వామియును.

సంసారసంబంధము విడిపోయి పరమపదమునకు బోయి చేరువరకును ద్వయమునందుండు రెండు ఖండములయొక్క యును అర్థములఁ గొని ప్రపన్నుండు కాలక్షేపముఁ జేయుచుఁది. సర్వేశ్వరుండు పెరియ పిరాట్టి చెప్పినట్లు చేయునట్టి స్వభావ ముగల వాఁడగుటంజేసి, యట్టి పెరియ పిరాట్టిని పురుషకార ముగాఁగొని యాశ్రయించునట్టి మనయొక్క గుణ దోషము లఁ జూడనివాఁడై ఆశ్రితుల కెక్కువ సులభుండగు నారాయ ణుని యొక్క శ్రీపాదంబులను రెంటినిన్ని, నాకు యెక్కువయ నిష్టమై అనాది కాలముగ ఈరోజు వరకును విడువక వచ్చునట్టి సంసారమును బొత్తుగ పోగొట్టి నాకు యెక్కువ ప్రియంబై, నిరతిశయానందమును గలుగఁజేయునదియై, అనం తమై, స్వనరా వృత్తిరహితంబైనట్టి మోక్షమునులభింపఁ జేయు టకునిరాటంకమగు సాధనమునుగా, ఆశ్రయించి యున్నాను. పెరియపిరాట్టితోఁ గూడ సర్వస్వామి యగు నారాయణుని యొక్క శ్రీపాద సన్నిధిని సర్వదేశ సర్వకాల సర్వావస్థోచి తంబులగు సమస్త కైంకర్యంబులనున్న చేయ లభింప వల యును, అందులకు విరోధులగు అహంకార మమకారంబులు తొలగి పోవలయును.

ద్వయము యొక్క యర్థమే మనఁగా — సాపరాధి యగు ఈచేతనుండు సర్వజ్ఞుఁడగునీశ్వరుని యాశ్రయించు నప్పుడు ఈతని యపరాధములు వాని మనస్సుకు రాకుండు నట్లు, సౌందర్యము చేతను, గుణములచేతను వానిని మోహిం పఁజేసి ఈతనిని వాని శ్రీపాదములయందుఁ జేర్చుటకు యెట్టి లోపమున్న లేనట్టి పురుషకారమగు పిరాట్టి యొక్క స్వరూ పమును ''శ్రీ'' అను పదముచేఁ దెలిపి, ఈమెవాని నెన్నఁ డును విడిచి యుండుటకు ప్రసక్తి లేకపోవుట యనెడి మహా సంపత్తగు నిత్యయోగమును ''మత్'' అనుదానిచేఁ దెలిపి, ఈమెయొక్క పురుష కారమున్న అనవసరమగునట్లు వానికి తన యాశ్రితుల విషయమునఁ గల వాత్సల్యాది గుణములను ''నారాయణ''అనుపదముచేఁ దెలిపి, ఈతఁడు తనదోషంబులఁ దలంచు కొని వెనుదీకుండ వెబడి స్వీకరించునట్టి శ్రీపాదం బుల చేరిక యందుండు సౌందర్యమును ''చరణౌ'' అను పద ముచేఁ దెలిపి, ఆ శ్రీపాదంబులే యీతని యనిష్టనివృత్తికిని ఇష్ట ప్రాప్తికిని సాధనభూతంబులను విషయమును ''శరణం'' అను పదముచేఁ దెలిపి, ఈ చేతనుండు చిర కాలముగా నొన ర్చినట్టి ప్రతికూలంబులను వదలుకొని యీరోజున ఇష్టపడి యాశ్రయించుటను ''ప్రపద్యే''అను వర్తమానకాలిక క్రియా పదముచేఁ దెలుపుచున్నఁడు. ఇది పూర్వఖండార్థము.

ఉత్తరఖండార్థ మేమనఁగా, ఉపేయ విషయమునను పిరాట్టి పురుషకారభూతురాలునై, స్వామియునై వానితో నిత్యముగా నుండుటను ''శ్రీమతే'' అను పదముచేఁదెలిపి, వాని యొక్క సర్వ స్వామిత్వమును ''నారాయణ''అను పదముచేఁ

దెలిపి, వీరు ఉభయులును చేరియుండునప్పుడు ప్రపన్నుండగు యీ జీవుండు స్వరూపానురూపంబులగు కైంకర్యంబులను ప్రార్థించుటను "ఆయ" అని చతుర్థిచే దెలిపి, వాటిని లభించునట్టి విధమును అధ్యాహార్యమగు స్వశబ్దముచే దెలిపి, కైంకర్యమొనర్చుటచే వానికిగలుగునట్టిసంతోషమును జూచి నంతోషించుటయే తప్ప, తన సంతోషమునకు గాను నెద్ది యును కాదని "నమః" అను పదముచే దెలిపి, మంగించు చున్నది.

ద్వయార్థవార్తలు

ఉపాయమునందు మనస్సు లెస్సగా నెలకొని యున్న వారు.—సీతా పిరాట్టియు, ద్రౌపదియు, తిరుక్కణ మంగై యాండానును. ఉపేయమున మనస్సు లెస్సగా నెల కొని యున్నట్టివారు: — శ్రీలక్ష్మణస్వామి వారును, పెరియ వుడ యారును, చిన్నయంతీయును, పిళ్ళైతిరునరయూరరయరున్నూ.

సీతాపిరాట్టి:—"శీతోభవ" అని యగ్నిని చల్లగా జేసినట్టి తనయొక్క శక్తివలన నశోకవనమున తానుం వొం టరిగానుండుటను తలంగించుకొన సమర్థురాలగు ఈమె అగ్ని చేయుట పెరుమాళ్ళయొక్క స్వరూపమునకు దూషణమగునని తలంచి ఒక గర్భిపాచన్నైనను కడలించుకొని యుండి యున్నది.

ద్రౌపది:—మానహీనుల గోష్ఠిలో మానవంతురాలగు ఈమె సర్వేశ్వరునిం గొని తన మానమును కాపాడు కొనినది.

* తిరుక్కణ్ణమంగై యాండాను తన యుచ్ఛిష్టాన్ని వడలు కొని ప్రాణకుండగు సర్వేశ్వరుని సన్నిధి తలవాకిట కాచుకొని పడియుండేరి.

కావున ఉపాయనిష్ఠలో ఈపైమగ్గుటిన్ని మించిన వారు లేరు.

శ్రీరామచంద్రుడు అరణ్యమునకు వేంచేయు నప్పుడు శ్రీ లక్ష్మణస్వామి వెంబడింపగా, "యింటినిద్ద యుండుము' అని చెప్పిరి. అంతట లక్ష్మణస్వామి "కురుష్వమామనుచరం" (నన్ను దాసునిగా గొనుమని) అనియు, "అహం సర్వంకరిష్యామి" (నేను అన్ని కైంకర్యముల నొనర్చెదను) అనియు, "క్రియతామితి మాంవద" (ఈయీ కైంకర్యమునుచేయుమని నాకు ఆజ్ఞాపింపుము) అనియును ప్రార్థించుటచేసెను "లక్ష్మణేన గతాజ్ఞతిః" అనిచెప్పఁ దగినట్లు వారివెంట పోవుటకు లభించుట చేతను "సహాపి కైంకర్య విధయః" (స్వయూప ప్రాప్తములగు కైంకర్యముల నొనర్చు వారు) అని చెప్పఁదగినట్టివారు వీరే.

---

* ఒకదినమున ఒక్కండు దాను పెంచుచున్నట్టి కుక్కను కేతో క్కండు కొట్టివాడని విని యాండాళ్ళకై వానిని చంపెదననుచు వానిని వెంబడించి పరుగిడు చుండఁగా, తిరుక్కణ్ణమంగై యాండానుగారు చూచి "అయ్యో ఒకమనుష్య మాత్రుని యీ కుక్క నమ్మికొని యున్నం దున నీనియెడల యీతని కింత యభిమాన మున్నదేని సర్వేశ్వరునే నమ్మి యున్నట్లయిన, వానికి మనయెడల నెంత యభిమాన ముండ గలదను కొనివెంటనే దారాపుత్ర గృహక్షేత్రాదుల నన్నింటిని వదులుకొని సహా వాసులలో నుండు దివ్యశేషుని వేంచేసియుండు పెరియాళ్వా రోవిల తలవాకిటి కుక్కలాగున పడుచుండి ప్రాణములను విడిచినిగాని వెడ్డలి వెప్పరుగు.

(1)పెరియవుడయారును, (2)పిళ్ళై తిరునరయూరరయరును ప్రాప్త విషయమును(భగవంతుని)విడిచియుండనలసినస్థితి తటస్థించినప్పుడు తమతమ శరీరములనున్న లక్ష్యపెట్టక పోయిరి.

చింతయ స్తి ప్రాప్త విషయమును (భగవంతుని) సేవించిన మాత్రమునే విరోధియగు తన శరీరమును విడనాడెను.

కావున ఉపేయానుభవముయిషయమున వీరికి మించిన వారు లేరు.

౧౧౦ వ వార్త

భగవంతునికి శేషభూతుడైయున్నను,చిరకాలముగ భగవత్సంబంధమును పోగొట్టుకొనినట్టి వానిని గూసవచ్చి భగవంతుని శ్రీపాదంబుల నాశ్రయింపఁ జేయుటకు పిరాట్టి సమర్థురాలని అచ్చి అనువారు ఆచార్య అనువాటికి సాయించిరి.

౧౧౧ వ వార్త

అన్నింటిని వదలుకొని-భగవంతుని యాశ్రయించి నిర్భయుండుగా నుండుట యధికారి కృత్యము (ఈజీవుడు చేయవలసినది). విడువలసిన వాటి నన్నింటిని విడిపించి, తనను

---

(1) పెరియ వుడయారనఁగా జటాయు పక్షి. ఈపక్షి రావణుడు సీతను గొనిపోవునప్పుడు, పిరాట్టికి గాను రావణునితో యుద్ధముచేసి వాని చేతి ప్రాణాంతములను దెబ్బలు తిని శ్రీరామచంద్రునితో ఈసమాచారమును చెప్పి ప్రాణములను విడిచెను.

(2) ఒకప్పుడు మతాంతరులు తిరువారాధన పురమందుండు దేవాలయములో నిప్పంటించఁగా నది మండిపోవునప్పుడు భగవంతుని శరీరమునకేమి యాపత్తు వచ్చునోయని భయపడుచు పిళ్ళై తిరునరయూరరయరు దారాపుత్రాదులలోఁగూడ భగవత్సన్నిధియే యుండి యచటనే భస్మమైపోయిరి.

ఆశ్రయించడేసి పాపంబులను బోగొట్టుట ఉపాయ కృత్యము (ఉపాయమగు సర్వేశ్వరుంచు చేయవలసినది).

ప్రథమ వార్త ప్రకారం

ఉపాయ విషయమున కృష్ణమైన నిశ్చయమనఁగా—మూఁడు విధములగు శంకలును కలుగకుండ, నిశ్చయముతోనుండుట. మూఁడు విధములయిన శంకలనఁగా—మనమిన్ని పాపములఁ జేసి యున్నామే సర్వేశ్వరుండు మనలను రక్షించునా? యనెడి స్వకృత దోషదర్శనమును, సర్వేశ్వరుండు స్వతంత్రుఁడే వాఁడు మనచే పొంద శక్యుఁడా? యనెడి యుద్దేశ్యము దుర్లభత్వయును, సర్వేశ్వరుండు మనలను కడతేర్చునట్టి యుపాయము కాఁగలఁడా? యనెడి యుపాయ న్యూనత్వమునువి. ఈ మూఁడు శంకలును నివర్తింప విధమెట్టిదియనఁగా—సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము, పరమ కారుణికత్వము, పరమోదార్యత్వము, ఆశ్రితవత్సలత్వము, అశరణ్యశరణ్యత్వము, యోగ్యతను విచారింపకయే యందరికిని రక్షకుండగుట, నిరుపాధిక సర్వస్వామిత్వము, శ్రియఃపతిత్వము, నారాయణత్వము అను ఈ పదిగుణములను అనుసంధించు కొనినట్లయిన, ఈ మూఁడు శంకలును నివర్తింపగలవు. అదియెట్లనిన, ఆశ్రిత వాత్సల్యమునుసంధించు కొనఁగా, స్వకృత దోష దర్శనము వలనఁగలుగుసట్టి శంక నివర్తించును. సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము పరమకారుణికత్వము, పరమోదార్యత్వమను యీనాల్గుగుణముల ననుసంధించు కొనఁగా, ఉద్దేశ్య దుర్లభత్వమువలనఁగలుగు శంక నివర్తించును. అశరణ్య శరణ్యత్వము, యోగ్యతనాలోచింపక శరణ్యుండగుట యీరెండు గుణములను అనుసం

ధించుకొనఁగా ఉపాయన్యూనతవలనఁగలుగు సంశయము నివర్తించును. ఈపై మూఁడు గుణములును మూఁడు దోషములనున్ను నివర్తింపఁజేయుటలో సమానములు. అది యెట్లనిన, శ్రీయఃపతిత్వమును అనుసంధించుకొంటిమేని, మన పాపములఁగని భయపడ నక్కరలేదు. నిరుపాధిక సర్వస్వామిత్వమును అనుసంధించుకొంటిమేని, వాఁడు దుర్లభుండని తలంచి భయపడ నక్కరలేదు. నారాయణత్వమును (ఆత్మలకాశ్రయభూతుండగుటను) అనుసంధించుకొంటిమేని, ఉపాయన్యూనతనుబట్టి భయపడ నక్కరలేదు.

ఈ పైగుణములు చరమశ్లోకమున "మామ్=నన్ను" అను పదమున అనుసంధించుకొనవలసినవి. అదెట్లనిన, నన్ను అసఁగానీకంటెనునీకార్యమును తెలిసికొనినట్టివాఁడనై, నీకంటెను నీకార్యమును చేయుటలో సమర్థుండనై, నీకంటెను నీకార్యమునకు సమీపముననుండువాఁడనై, నీ పనిచేయు విషయమున నెక్కువగాఁ జేయువాఁడనై, నీదోషములను చూడనివాఁడనై, నీదోషములను భోగ్యముగాఁ గొనువాఁడనై, నీకు ఆధారము లేనప్పుడు ఆధారముగా నుండువాఁడనై, నీయొక్కభయమునుగుర్తించియుండువాఁడనై, నీకంటెను నీకార్యముఁజేయుటలో నెక్కువ యూనశ్చకుండనై, నీకున్ను నాకున్ను ధారకురాలగు పిరాట్టికిగాను నీకార్యముఁ జేయువాఁడనై, నీటిలో నిప్పువేసినట్లయిన చరమమనుసట్లు, ఈ పిరాట్టియే నీపై సాడీలు చెప్పినను, నిన్ను విడనాడనట్టి సంబంధము గల నన్ను అని యను సంధించు కొనుము.

౧౧౬ వ వార్త.

అన్నింటిని వదలుకొని, భగవంతుని యుపాయముగా గొనుట స్వీకారమగును. అట్లు భగవంతుని యుపాయముగా స్వీకరించియుండుట యధికారము. వాత్సల్యాది గుణములు కలది యుపాయము. సర్వేశ్వరుండు పిరాట్టితో నుండునప్పుడు కైంకర్య మొనర్చుట ఉపేయము.

౧౧౭ వ వార్త

అర్జునుండు ప్రశ్నవేయగా, సర్వజ్ఞుడును, సర్వశక్తుండు నయినవాడు పూర్వమునలెనే బదులు చెప్పననుటకు గారణమేమని నంబి గోవర్ధనదాసులు కూరత్తాళ్వారులు నడుగగా, వారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి. ద్రౌపది తల ముడివేసికొనిన తరువాత పూర్వమువలెనే వానికినోటిలోనుండి మాటవచ్చునా? యని వాని యభిప్రాయము.

౧౧౮ వ వార్త

పిళ్ళై యురంగా విల్లిదాసు లిట్లు సాయించుచుండ—నారాయణునికి నైరపేక్ష్యము స్వరూపము. తన కోరికలను నెరవేర్చుకొనుటకై నావద్ద "నమః" అని చెప్పనివానికి "వాన వర్ నాట్టమ్ నీకణ్డుకొళ్" (పరమ పదమును నాయితము నీవే సంపాదించుకొనుము) అనుట సర్వేశ్వరునియందొక యౌదార్యము. నార మనఁబడు వస్తువుకు (ఆత్మకు) నైరంతర్యము (నిరంతరముండుట) స్వరూపము. "నారాయణనే నమక్కే పరై తరువాన్" (నారాయణుండు మనకోరికలను నెరవేర్పగలడు) అనుకొని ఫలము లభించు విషయమున నిశ్చింతులై ప్రతిబంధక

ములగు పాపముల విషయమున ఆతీగలవారై యుండుదురు.

౧౧౬ వ వార్త

శ్రీ రామానుజులవారిట్లు సాయించిరి. స్వస్వరూప నైజ ద్యదశేయనఁగా—వరస్వరూప విషయమున స్వీకరింపవలసిన వాటినిగుఱించియు త్యజింపవలసినవాటిని గుఱించియును జాగరూకతగలవాడుగా నుండుట. ఇతర సంగమములను త్యజించి అటు పిమ్మట భగవంతుని యాశ్రయించునది యని కూరత్తాళ్వారులు సాయించుదురు. సర్వేశ్వరుని యాశ్రయించి అటు పిమ్మట ఇతర సంగమములను వదలుకొనునదియని ముతలియాండాను సాయించుదురు. అజ్ఞానముపోయి జ్ఞానము కలవాడగుటయని అండాన్ సాయించుదురు.

౧౧౭ వ వార్త

యెంబాగు ఇట్లుసాయించుదురు. ఉపాయమును స్వీకరించినట్టి వాఁడగుట యనఁగా, తాను భగవంతుని యుపాయముగా స్వీకరించుట మోక్షహేతువనెడి తలంపును వదలి, సర్వేశ్వరునిచే స్వీకరింపఁబడినట్టి వాఁడగుట. అడెట్లనిన, స్వప్రయోజనమునకై ప్రయత్నించుటనున్న, తానొకచాని విషయమున (స్వతంత్రముగ) ప్రవర్తించుటనున్న విడిచి, భగవదర్థము ప్రవర్తించుటయును, తనకుగాను భగవంతుండే ప్రవర్తింపవలయునను తలంపుతో నుండుట. నీకు గాననుకొని వెనుదీయక నాకుగాను నేను ప్రవర్తింపఁ జేయుచున్నానను లోని లోపలప్రవేశింపుము" అని సర్వేశ్వరుని వాక్యము.

౧౧౮ వ వార్త

నడాతూరమ్మాళ్ పిళ్ళై యెంగళాళ్వాన్ సన్నిధియందు

చరమశ్లోకార్థమును వినుచుండఁగా పిళ్ళగారు "సర్వధర్మాన్ పరిత్యజ్య = అన్ని ధర్మములను పరిత్యజించి" అని సాయింపఁగా, అంతట అమ్మాళ్ ఇది సర్వేశ్వరుని యొక విధమైన స్వాతంత్ర్యముగానున్నదేమి? అని యడిగిరి. అంతట పిళ్ళగారు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చిరి. అధికారియయినవానిని విడువమని చెప్పియుంటే కదా మీరట్లు చెప్పవచ్చును. అధికారి స్వరూపమునకు అనుకూలములుకానివాటిని గదా విడువమనిచెప్పినారు. కావున సర్వేశ్వరుఁడు తన స్వాతంత్ర్యమువలన నట్లు చెప్పియుండలేదు. అయితే అధికారిస్వరూపంబునకు హానికరంబులగుటవలన వాటిని విడువ మని చెప్పియున్నాడని సాయించిరి.

౧౧౯ వ వార్త

ఒక దినమున ఒక శ్రీవైష్ణవులు అన్నింటిని విడుచుట ఉపాయమా? సర్వేశ్వరుని యాశ్రయించుటయుపాయమా? యని యడుగఁగా, విడుచుటయును ఉపాయము కాదు. ఆశ్రయించుటయును ఉపాయముకాదు, వాటిని ఈచేతనునిచే విడిపింపఁజేసి తనను ఆశ్రయించునట్లు చేసినవాఁడగు సర్వేశ్వరుండే యుపాయమని అచ్చాపిళ్ళగారు సాయించిరి.

౧౨౦ వ వార్త.

ఒక దినమున ఒక శ్రీవైష్ణవులు * స్వరూపానురూపమైనది

---

* స్వరూపమనఁగా శేషత్వము, ప్రాప్యమనఁగా కైంకర్యము, బద్ధావస్థలోనున్నప్పుడు ఈచేతనుని శేషత్వము అనేక విధములుగానుండును నాయకీ భావరూపమగు శేషత్వము, సామాన్యముగ చేతనా చేతన పదార్థములకుఁగల శరీరరూపమగు శేషత్వము వంటి శేషత్వము ఇత్యాది. కావున ముముక్షువుగా నున్నప్పుడు స్వరూపానురూపమగు ప్రాప్యమ

ప్రాప్యమా? ప్రాప్యానురూపమైనది స్వరూపమా? అని ఆ చ్చాఁపిళ్లగారి నడుగఁగా, ముముక్షువుగా నుండునప్పుడు, స్వరూపానురూపమైనది ప్రాప్యము. ముక్తదశయందు ప్రాప్యానురూపమైనది స్వరూపము అని ప్రత్యుత్తరమిచ్చిరని తిరునగరి పిళ్లగారు సాయించుచుండిరి.

౧౨౧ వవార్త.

ఒక శ్రీవైష్ణవులు సంసారము యొక్క దోషమును, మంత్రముల యొక్క ప్రాశస్త్యమునున్న-కస్పట్టి నంబిళ్లగారి సన్నిధిని విన్నవింపఁగా, కాఁబట్టియేకదా సర్వేశ్వరుండు తానే యుపాయముగా నుండ వలసి వచ్చినదని సాయించిరి.

౧౨౨ వవార్త.

ఒక దినమున భట్టగు శ్రీరంగనాథుడు: వవ్వళించి యున్న విధమును గన్పెట్టితిరా? యని అప్పిళ్ళ పిళ్ళగారి నడుగుచు ఇట్లు సాయించిరి. వైష్ణవుండు కర్మంబుల యాధిక్యమును జూచిభయపడఁగా, తలక్రింద పెట్టుకొనినశ్రీహస్తము నందుండు వేళ్లు నిన్నురక్షించుటకుగాను కిరీటమునుముట్టుకొనినిమూపించుచున్నవి. శ్రీపాదంబులవైపుకు నేరుగా జాచుకొనియున్నట్టి

ఁగా. ఈతనికిఁగల శేషత్వమెవ్విధమైనదో, ఆవ్విధమైనట్టి కైంకర్యమునసే యీతండు ఉపయోగపడును. ముక్తావస్థయందు ప్రాప్యానురూపముగా స్వరూపముండు ననఁగా, ఎవ్విధమైన కైంకర్యమున ఈతండు రుచికఁవాఁడనో, అట్టి స్వరూపమును ఈతండు ధరించు కొనును, (ఫ్రీ ఫ్రాల్ కుడైయాన్) ఇత్యాది తాపులఁ జెప్పియున్నట్లు సర్వేశ్వరుండు నడుచు చున్నప్పుడు వానికిగొడుగుగాను, పాదుకలుగాను, కూర్చున్నప్పుడు ఆసనముగాను నిట్లు ఆయా కైంకర్యములకు తగినట్టి స్వరూపములను తనశేషవు మొదలను వాయ ధరించు కొనినట్లు వినియున్నాము కదా,

శ్రీహస్తము చంటిబిడ్డనోటిలో తల్లిచన్ను పెట్టునట్లు శ్రీపాదంబు లే ప్రవేశించుటకు స్థానంబని చూపించు చున్నవని సాయించిరి.

౧౨౩ వ వార్త.

సర్వేశ్వరుండు ఉపాయంబగుటలో విషయమును మాత్ర మపేక్షించునేకాని, మరి యెట్టివ్యాపారమును అపేక్షిం పడని ఆచ్చాక పిళ్ళైగారు సాయించుదురు.

౧౨౪ వ వార్త.

విక్రమచోళుని వీధిగుండ శ్రీరంగనాథుండు వేంచేయు నప్పుడు పిళ్లయి రంగావిల్లిదాసులు ప్రతిదినమునను ఆయుధ మునుతిప్పకుండ చేతిలోనుంచుకొని సేవచేయుదురు. ఒక దిన మున అరుళాళప్పెరుమాళెంబెరు మానారనువారు, పిళ్లగారూ! మీయొక్క యాయుధము ఏనాటికి యుపయోగ పడగలదని యడుగగా, మీ యంజలి ఉపయోగపడునట్టి రోజున ఇదియును ఉపయోగపడునని సాయించిరి.

౧౨౫ వ వార్త.

ప్రపన్నుడైన యధికారికి కార్యమొక్కటి గానున్నను, మూడు అవస్థలు చేరియే ఆకార్యము నెరవేఱ వలయును. అవి యేవి యనగా ఆశ్రయణాధి కారమును, ఫలాధి కారమును, భోగాధి కారమును. వీటియొక్కస్వరూపము అకించన్యమును, అనన్యగతిత్వమును, అధ్యవసాయమును. పరభక్తి,పరజ్ఞాన, పరమభక్తులు. వీటికి విషయము. శీలాది గుణంబులు కలవాడును, జ్ఞానశక్త్యాది గుణములు కలవాడును, ఆనందాది గుణ ములు కలవాడునునగు శ్రీయఃపతి యీజీవుడు తన యాకించ

న్యమును అనన్య గతిత్వమునున్ను పురస్కరించు కొని అనఁ గా నాకేమిలేదు గత్యంతరముఁబ్రేని వాఁడననుచు ఆక్రోశింపఁగోరగా, అతండును తన శీలాది గుణములను పురస్కరించు కొని, ఆక్రోశింపఁ దగినట్టి వాఁడగును. ఈతఁడు తనయధ్యవసాయమును పురస్కరించుకొని ఫలమును కోరగా అతఁడు తన యానందాది గుణములను పురస్కరించుకొని భోక్త కాఁగలడు.

౧౨౬ వ వా ర్త

తనను ఉజ్జీవింపఁ జేయుటకై భగవంతుని ప్రయత్నము నకు ఈ జీవుని స్వప్రయత్నము విరోధి. అట్లు శాస్త్రేద్రియును ప్రయత్నింపకయుండుయే ప్రపత్తియనఁ బడుచున్నది. అయితే భగవత్ప్రాప్తికి భక్తియును ఉపాయకాదు. ప్రపత్తియునుఉపాయముకాదు. అట్లు ప్రపత్తి చేయఁబడునట్టి సర్వేశ్వరుండే ఉపాయము అని శ్రీమాళి యాండ్లా సాయించుదురు.

౧౨౭ వ వా ర్త.

శిరి యాచ్చాననువారు మనస్సునై కల్యము పొందుట కవకాశమున్నను, జ్ఞానముతో నుండురు. అట్టి యవకాశములే నందున నేను జ్ఞానముతోనున్నానని నంజీయరుసాయించుదురు.

౧౨౮ వ వా ర్త.

ఒకదివమున అముతనారను వాఁడు శిరియాచ్చానును చూచి ఁమీరు యింత యనుష్ఠానపరులేగా దాసుల యందెద్ది యునులేదే? యని యడుగఁగా, నంతట శిరియాచ్చాను వారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి. నాయనుష్ఠానంబున కొక ఫలము గలిగినప్పుడు కదా? మీ యనుష్ఠానమునకు ఫలము గలుగలేదని

మీరు చెప్పవచ్చును. నూలుబట్ట ఉతకక చెడును. పట్టుబట్ట వుతికితే చెడునని చెప్పకారే? మీరెటుంగరా? యనిరి.

వూర్వాచార్యులలో కొందఱిని "మీరింతయనుష్ఠాన వంతులే? మాకేమిన్నిలేదే? యంటే, మాకు అనుష్ఠానముండి యు ఒక్కటే, మీకు లేకయును ఒక్కటే. "ఏతద్వ్రతంమమ" (శరణాగతులను రక్షించుటమే నాదీక్ష) అన్నట్టి సర్వేశ్వరుని యిష్టమును బట్టికదా? యంతయును జరుగునని సాయించుదురు.

౧౨౯ వ వార్త.

ప్రపన్నుండు బుద్ధిపూర్వకముగా నపచారంబులు నొనర్చుటకవకాశము లేదు. ఒకవేళ ప్రమాదవశమున అపచారపడినట్లయిన, జ్ఞానమును బట్టియును, అనుతాపమును బట్టియున్నచూస్తే యది అబుద్ధిపూర్వకము కాగలదు. అట్టి సమయమున నతండు అనుతాపపడనట్లయిన, వానికి జ్ఞానమే కలుగలేదనుకొనుమని నంజీయరుగారు సాయించుచుండు.

౧౩౦ వ వార్త

ఒక దినమున నంబిళ్లగారు, ఉపాయాంతరములకు ప్రమాణములు మెండు. అనుష్ఠానములున్ను మెండు. సిద్ధోపాయంబున కన్నచో, ప్రమాణంబులు బహుస్వల్పము. అనుష్ఠానంబులును స్వల్పమే. ఇందులకు హేతువేమని నంజీయరు వారినడుగగా, వారిట్లు బదులు చెప్పిరి. నేను తలిచి యున్నట్టి దానికంటెను సైగా మీకు కావలసినదేమి? ఇద్దఱుచేరి యొక నదిలోదిగి పోవుచున్నప్పుడు, ముందుపోవువాడు వెనుక వచ్చు వాని చెయ్యిపట్టుకొని పోవు విషయమున నొక ప్రమాణము

కావలయునా? కావలెనంచె ప్రమాణములకు కొదువలేదు. ఇంకను ప్రమాణములను చూచుటకిష్టము. లేదు ఉన్నంతలో నంసారులుగానున్న వారిలో నలుగురిలోసిద్ధరు ఉత్తమాధికారులైనట్లయిన, అట్లుండుట స్వరూపానుగుణమైనది యన్నమాటే తప్ప, వారికొక యాధిక్యమున్ను వీరికొక న్యూనతయును కలదా? "స్వర్గకామో యజేత" (స్వర్గముఁ గోరువాఁడు యజ్ఞముచేయవలసినది) అను శాస్త్రము యజ్ఞమును స్వర్గఫలానుభవమునకు సాధనమునుగాఁ జెప్పుచున్నను, ఒక వ్యూరిలోనొక్కఁడే యజ్ఞమొనర్చినాడని చెప్పుచున్నారు. ఇట్లుండ, సిద్ధోపాయంబునకామీకు అధికారులు తక్కువగాఁగానఁ బడుచున్నారని పాయింపఁగా, నంబిళ్ళగారు కృతార్థులయిరి.

ఏకాంగవ వార్త, మొదలు

ఒక దినమున భట్టుపారుసేతుయాత్రకు వేంచేయుచుండఁగా పారిరిక్కొడియనువనమున ప్రొద్దుగూకి ఒకవేటకాని గుడిసెలో ప్రవేశించిరి. అంతట ఆవేటకాడు తాను కూర్చొనిన ఆసనము నిచ్చి, ఒక మంచమునున్ను వేయఁగా, దానిపైవేంచేసియుండి ఈతండు ఏమనపైభవము నెఱింగియుండిగాని, ఖ్యాతికిగాని, మనమీఁతకుముందుచేసిన యుపకారమునుబట్టిగాని, చేసినవాఁడుకాడు. తనయింటికివచ్చినామనియభిమానమునుబట్టియే కదా ఈతండు ఇంతచేయవలసివచ్చినది. పిదప యిట్లుచేయఁగా, భగవంతుండు తన యభిమానములో నున్నవాని విషయమున తాను ఎంత చేయఁదలంచునో కదా! యని యనుసంధించుకొనుచు, ఈతావున విశేషం బ్రొద్దయిన కలదా! యని యావేటకాని నడుగఁగా, అంతటవాఁడు, "అయ్యా! ఈలోఁపున

వేటాడపోతిని. అచ్చట ఒక లేడిపిల్లను పట్టుకొంటిని. అంతట దాని తల్లి నావెంటనేదాగుచువచ్చి అవకాశముచిక్కినతోడనే ముందుగ ఎచ్చినిలిచి దండము పెట్టుచుండెను. నాకు దానిని జూచి జాలిపుట్టి దానిపిల్లను వదలివేసితిని"అనిచెప్పెను. ఇదిసామాన్యముగ చేతనునికిమాత్రమే యుండగలదు. ఏమాంపేకంశరణంవ్రజ"(నన్ను శరణు జొచ్చుము) అని యీలేడికి యుపదేశించిన వారు లేరు. ఏఅరిప్రాణాన్ పరిత్యజ్య రక్షితవ్యః కృతాత్మనా"(తనప్రాణములను విడిచియైనను శత్రువు నైనను శరణాగతుని రక్షింప వలసినది.) అని యీవేటకానికి ఉపదేశించిన వారు లేరు. తలవని తలంపుగ శరణాగతి ఫలించినది. ఇదియొక ప్రమాణ ప్రసిద్ధిగానున్నదే! యని భట్టరువారు సాయించిరి.

ఇంకొక వార్త

పూర్వం అనురాజయొక్క పరిపాలన సమయమున శ్రీరామానుజులవారు తెల్లబట్టలనుధరించుకొని సైదేశమునకుఁ బోవుచుండఁగా, అచ్చటకి శ్రీరంగనాథుని ప్రసాదముఁగొని అమ్మఁగయమ్మాళ్ వీనిని సేవించుటకైరాఁగా, శ్రీరామానుజులవారు వారికొక తడవ ద్వ్యయమును సాయించిరి. ప్రక్కనున్న వారు ఇదేమిటి ఈలాగున కృపచేసినారి? అనియడుగఁగా, ఇంతదూరము పెరుమాళ్ల ప్రసాదముఁ గొనివచ్చినట్టి వీరికి ద్వ్యయముతప్ప వేఱొక్కటి ప్రత్యుపకారము కాఁగలదా? యని సాయించిరి.

ఇంకొక వార్త.

ఇతరోపాయంబులనుబట్టి చూస్తె ప్రపత్తికి వది విధ

ములుగ తారతమ్యము గద్దు. అదియెట్లనిన,ఇతరోపాయములు ఉపనయనాద్యధికారము గలవారిచేతనే యనుష్ఠింపఁ దగినవి. శాస్త్రవిధికి వరతంత్రుండై యనుష్ఠింప వలసినవి, సంప్రాప్తించిన కర్మమంత్రయును ముగించిన పిమ్మట ఫలమునిచ్చునట్టివి. వాటిననుష్ఠించినవాఁడు మరణకాలమున భగవంతుని స్మరించు కొనవలయును. అవి స్వయముగ అచేతనములు. పురుషునిచే సాధింప వలసినవి. వాటికి ఫలము కూడయుండవలయును, ఫలమును గలుగఁ చేయుటలో సర్వేశ్వరుని యపేక్షించునవి. ప్రాప్యముకు సమానములు కావు.

ప్రపత్తి యన్నచో,అందఱికిన్ని దానిననుష్ఠించు విషయమున అధికారము కలదు.అచార్యులకుఁగల ప్రీతివలన గ్రహింపఁబడినది. దేహావసానమున ఫలము నిచ్చునది. దీని ననుష్ఠించువానికి మరణకాలమునభగవంతుని స్మరించు కొనవలయునన్నెడి నియమలేదు.ఇది పరమ చేతనము.సిద్ధోపాయము.వేఱొక్కదాని సహాయము నపేక్షింపనిది.ఒక్కటి. స్వరూపప్రాప్తమైనది. ప్రాప్యముకు సదృశమైనది.

౧౩వ వార్త

కర్మము కైంకర్యముగా నుండును. జ్ఞానము స్వరూపముగా నుండును.భక్తి భోగముగానుండును. ఉపాయ విషయమగు అనుష్ఠానము(ప్రపత్తి) ఒక్కతడవ మాత్రము చేయవలసినది. దీని విషయమగు అధ్యవసాయము శరీరమున్నంతవఱకును ఉండ వలసినది. ఉపేయ (కైంకర్య) విషయమగు ప్రీతి అన్నాళ్ళున్నంత వఱకును ఉండ వలసినది. ఒక్కొక్కతావున చెప్పనివియును, అవశ్యముగ తెలియ వలసినవి యగు

యరంబులను విశదముగా దెలుపునట్టిదై నందున రహస్య త్రయమున్ను (తిరుమంత్ర, ద్వయ, చరమశ్లోకార్థములు) అవశ్యముగ తెలియ వలసినది.

వీటిలో నెది దేనిని వివరించునంటే విభక్తిలోనుండు అకారమును అనగా "ఆయ" అనుదానిలోనుండుదానిని ఉకారమున్ను మకారమున్ను వివరించును. ఈరెండు అక్షరములను మంత్రశేషమున (నమః, నారాయణాయ) అను తావున నుండు రెండు పదములును వివరించును. ఆరెండు పదములను ద్వయమందుండు రెండువాక్యములును వివరించును. ఆరెండువాక్యములను చరమశ్లోకము నందుండు పూర్వోత్తరార్ధములు రెండును వివరించును.

అందులో అకారార్థమును తక్కిన రెండు అక్షరములలో మొదటిదగు ఉకారము వివరించును. చతుర్థీవిభక్తిని మకారము వివరించును. ఈరెంటిలోను మొదటి యక్షరమును (అకారమును) మొదటి పదము (నమః అనునది) వివరించును రెండవ అక్షరమును (మకారమును) రెండవ పదము (నారాయణాయ అనునది) వివరించును. వీటిలో మొదటి పదమును (నమః అనుదానిని) ద్వయమందలి మొదటి వాక్యము వివరించును. రెండవ పదమును (నారాయణాయ అనుదానిని) రెండవ వాక్యము వివరించును. దానిలో మొదటి వాక్యమును చరమశ్లోకము నందలి పూర్వార్ధము వివరించును. రెండవ వాక్యమును ఉత్తరార్ధము వివరించును.

శేషత్వమకు విషయమగు శేషిని (పదమాత్మను) తెలుపునట్టిది కదా! అకారమునలోకానికి ఈయాత్మ శేష

భూతుండు కాడనుచు అన్యశేషత్వమును నివర్తింపఁజేయునట్టి దికదా ఉకారము.! ఇట్లుండ, అకారము యొక్క యర్థమును ఉకారమెట్లు వివరించునంటివేని, తెలిపెదను.అకారవాచ్యుండ ను సర్వేశ్వరునికిఁ గల శేషిత్వము తక్కిన వారికిన్ని కలదా! అతనికి మాత్రమే యుండునట్టిదా? యని సందేహము కలు గఁగా, శేషిత్వమనునది తక్కిన వారియందుండునది కాదని తెలుపుటంజేసి, ఉకారము అకారార్థమును వివరించునది యగుచున్నది.అదెట్లనిన, ఉకారముచేఁ దెలుపఁబడునట్టి యీ చేతనుని యనన్యార్హ శేషత్వము సిద్ధించుట యనునది దానికి విషయమగు శేషిత్వము ఒక్కఁడావున నున్నచోఁ గదా! అట్లు కాక, శేషియగువా రనేకు లున్నట్లయిన, అనన్యార్హ శేషత్వ ము సిద్ధింపదు. శేషియగువారు వేఱే కొందఱు ఉన్నట్లయిన, అన్యశేషత్వము సిద్ధించునే కాని,అనన్యార్హ శేషత్వము సిద్ధిం పదె! కావున అకా వాచ్యుండగు సర్వేశ్వరునికి సముఁడును వానికంటెను అధికుఁడును లేడని చెప్పఁబడినది.

"ఆయ" అను చతుర్థినంతము (లుప్త) చతుర్థిచేఁ దెలు పఁబడు కైంకర్యమున కాశ్రయభూతుండగు ఆత్మను తెలుపు చు మకారము ఆ చతుర్థియొక్క యర్థమును వివరించును. అది యెట్టిన, ఆశ్రయ మొక్కటి లేకుండ, ధర్మము సిద్ధింపదు. అనఁగా తానున్న ఉన్నదిట్టిగాఁ దెలియరాదు.

భగవద్వ్యతిరిక్తులను అనఁగా, తననున్న ఇతరులను న్ను భగవంతుని కంటెనున్న వేఱయిన వారినిగాఁ దెలిపి, వారికి యీ ఆత్మశేష భూతమైనది కాదని ఉకారము తెలుపునున్నది. ఈతావున దేవతాంతరములను నిషేధించిన

మాత్రమున ''అన్య'' శబ్దము యొక్క యర్థ మంతర్భూతమై యినదికానందున, వాటిలోనంతర్భూతుండగుతననున్న నిషేధించి అనంగా తయాత్మ సర్వేశ్వరునికి తప్ప, తనకు గాని, యితరులకు గాని శేషభూతము కాదనుచు, అనన్యార్హతను పూర్తిచేయుటంజేసి,యంతమూలముగ ''నమః'' అనునది ఉకారముయొక్క యర్థమును వివరించునది. ఏలయనఁగా ''అహామపి నమః'' (నేనున్ను నాకు శేషభూతుండను కాను) అన్నట్లు తనను రక్షించుకొనుట తనవల్లకానంత యెక్కువ పారతంత్ర్యము ''నమః'' శబ్దముచేతఁ గదా తెలువఁబడుచున్నది. కావున ''నమః'' అనునది ఉకారము యొక్క యర్థమును వివరించునది కాఁగలదు.

శేషత్వమునకు ఆశ్రయభూతుండును, మకారవాచ్యుండునగు ఆత్మకుఁ గల శేషత్వము ప్రకాశించుట యనునది ''అకించిత్కరస్య శేషత్వానుపపత్తిః'' (కొంచమైనను కైంకర్యము చేయని వానికి శేషత్వముండ జాలదు) అన్నట్లు, యథాశక్తి కైంకర్యముఁ జేయుటచేతనే కాన నట్టి కైంకర్యమును ప్రకాశింపఁ జేయుసదియై యంను మూలముగ ''నారాయణాయ'' అనుపదము మకారార్థమును వివరించునది యగుచున్నది.

అత్యంత పారతంత్ర్యమునఁబట్టి యుండునట్టి ఉపాయ నిశేషముయొక్క స్వరూపం బెద్ది? దీనిలోఁ బ్రవేశించుటకు ఏకాంతమగు రేవువంటి బాగా యెద్ది?ఆ యుపాయ విషయమై చేయ వలసినది యెద్ది? ఈ యంశములను తెలుపుటంజేసి ద్వ

యము యొక్క పూర్వవాక్యము ''నమః'' అనుదానియొక్క యర్థమును వివరించు చున్నది.

కైంకర్యముకు విషయ భూతమైనది ఒక మిథునము (పెరుమాళ్లు పిరాట్టి) అని తెలుపుచు కైంకర్యము నందుండ కూడని దోషాంశమును నివర్తింపఁ జేయుటచే ఉత్తర వాక్యము నారాయణ పదమును వివరించునది.

అట్టి యుపాయమును స్వీకరించుటయనునది సాధనాంతరముల నన్నింటిని బొత్తుగ వదలు కొనియే చేయవలసినది గాన, అవిషయమును తెలుపుటచే చరమశ్లోకముయొక్క పూర్వార్ధము ద్వయముయొక్క పూర్వవాక్యమును వివరించుచున్నది.

ఉత్తర వాక్యముచేఁ దెలుపఁ బడునట్టి ప్రాప్యసిద్ధి విరోధులు నివర్తించుటచే గలుగుననుము చరమశ్లోకము యొక్క యుత్తరార్ధము ద్వయముయొక్క యుత్తరార్ధమును వివరించునది యగుచున్నది.

సర్వాధికారము గానును, అధికృతాధికారము గానును, ఆచార్య రుచి పరిగృహీతము గాను నుండునట్టి ద్వయ మందలి రెండు వాక్యములలో పూర్వవాక్యము ప్రాపకము గానును, ఉత్తర వాక్యము ప్రాప్యముగాను నున్నను. పూర్వవాక్యము మూఁడు పదములు గలదియై మూఁడు అర్థములను తెలుపునదిగా నుండును. వీటిలో ''శ్రీమత్'' అను పదము పురుషకారము. ''శరణం ప్రపద్యే'' అనునది యధికారకృత్యము. మధ్యనుండు ''నారాయణచరణౌ'' అనునది యుపాయము. ఉపాయ మయినది (ఆశ్రయింపఁబడునప్పుడు) పురుష కారమును

న్ను అపేక్షించునదిగా నుండును. ఫలము నొసంగు విషయమున నన్ననో, వేఱొక్కదాని సహాయమును అపేక్షింపనిదై యుండును.

ఉత్తర వాక్యమున్న మూడు పదములు గలది. వీటిలో ''ఆయ'' అనునది కైంకర్యము దెలుపును. దానికి ముందుండు పదము అనఁగా ''నారాయణ'' అనునది కైంకర్యమును స్వీకరించునట్టి సర్వేశ్వరుని దెలుపును. దానికి పైనుండు పదము ''నమః'' అనునది కైంకర్యమున నుండబోవునట్టి కళంకమును దెలుపును,

ఇతిహాస వార్త.

మన పూర్వాచార్యులు తిరుమంత్రార్థమునున్ను చరమశ్లోకార్థమునున్ను ద్వయమునందే యనుసంధించుకొందురు. అది యెట్లనంచే, ఇది యుపాయోపేయంబులను రెండింటిని దెలుపుటంజేసి దీనికిద్వయమని పేరువచ్చెను. తిరుమంత్రమున ఉపేయమును ప్రధానముగాఁగొని తెలుపఁబడునట్టి యర్థమును, చరమశ్లోకమున ఉపాయమును ప్రధానముగాఁగొని తెలుపఁబడునట్టి యర్థమునున్ను ద్వయమునందుండు పూర్వవాక్యమును, ఉత్తర వాక్యమున్ను దెలుపుచున్నవి.

అదియెట్లనిన, అకారమున స్వరూపముతో సంబంధినదిగాను తెలుపఁబడునట్టి లక్ష్మీసంబంధమునున్ను, నారాయణ అను తావున పిరాట్టి యంతర్గతమగుటంజేసి అందు మూలముగ వచ్చునట్టి లక్ష్మీసంబంధమునున్ను ద్వయముయొక్క యుత్తరవాక్యమునందుండు ''శ్రీమతే'' అను పదము దెలుపుచున్నది.

అకారముచేఁ దెలుపఁబడు సర్వరక్షకత్వమునున్ను, అట్టి యకారార్థమును వివరించునది యగు నారాయణ శబ్దము యొక్క యర్థమునున్ను ఉత్తర వాక్యమున నుండు ''నారాయణ'' అను పదము తెలుచున్నది.

అకారమునందుండు లుప్తచతుర్థియొక్క-యర్థమును, మకారముచేఁ దెలువఁబడు జీవస్వరూపమునున్ను అవధారణచే (ఉ అనుదానిచే) తెలుపఁబడునట్టి యన్యశేషత్వనివృత్తినిన్ను ఈ యకారార్థమును వివరించు నట్టి ''నమః'' అనుదానిచేఁ దెలుపఁబడు నట్టి అత్యంత పారతంత్ర్యమునున్ను, అట్టి పారతంత్ర్య ప్రవృత్తిని (కైంకర్యమును) ప్రాప్తించునట్టి చతుర్థియొక్క యర్థమునున్ను ఉత్తర వాక్యముననుండు చతుర్థీవిభక్తి తెలుపుచున్నది.

తిరుమంత్రము నందుండు ''నమః'' అను శబ్దముచేఁ దెలువఁబడునట్టి అహంకార మమకార నివృత్తి ఉత్తరవాక్యమున నుండు ''నమః'' అనుశబ్దము తెలుపుచున్నది. కావున తిరుమంత్రముయొక్క యర్థమంతయు ద్వయము యొక్క ఉత్తరవాక్యముతో సంబంధించి యున్నది.

ఇఁక చరమశ్లోకముయొక్క యర్థము ద్వయమందుండు పూర్వవాక్యముతో సంబంధించిన విషయము తెలుపఁబడుచున్నది.

''మాం'' అను పదమునను ''అహం'' అను పదమునను స్వరూపముతోఁ జేరియుండునదిగాఁ దెలుపఁబడునట్టి లక్ష్మీ సంబంధమును ద్వయమునందుండు ''శ్రీమతే'' అను పదము తెలుపుచున్నది. ''మాం'' అను పదముచేఁ

దెలుపఁబడునట్టి సౌలభ్యమునున్న, ''అహం'' అను పదముచేఁ దెలుపఁబడునట్టి స్వామిత్వమునున్న, దీనియందుండు ''నారాయణ'' పదము తెలుపు చున్నది. ''మాం'' అను పదముచేఁ దెలుపఁబడునట్టి సేనాధూళినిన్ని, శంఖమునున్న, శరణాకోలనున్న, చేతిలోఁబట్టుకొనినట్టి కత్తెమునున్న, జూచినకాన్లనున్న గలిగియుండువట్లు వెంచేసియున్నట్టి దివ్యమంగళ నిగ్రహమును ద్వయమందుండు ''చరణౌ'' అను పదము తెలుపు చున్నది. ''ఏకం'' అను శబ్దముచేఁ దెలుపఁబడునట్టి యవధారణార్థమును, శరణ శబ్దార్థమును, ''సర్వపాపేభ్యో మోక్షయిష్యామి'' అను తావునఁ దెలుపఁబడునట్టి విరోధి నివృత్తినిన్ని ద్వయమందుండు ''శరణ'' శబ్దము తెలుపుచున్నది. ''వ్రజ'' అను దాని యర్థమునున్న ''సర్వధర్మాన్ పరిత్యజ్య'' అను దాని యర్థమునున్న ''త్వా'' అను తావునఁ దెలుపఁబడునట్టి యధికారినిన్ని ''ప్రపద్యే'' అను క్రియాపదము తెలుపుచున్నది. చరమశ్లోకమునఁ దెలుపఁబడినట్టి ధర్మత్యాగము ద్వయమునందు తెలుపఁ బడుచున్నదా? యంటివేని, తెలుపఁ బడుచున్నది. ఉపాయ స్వీకారమనునది యుపాయాంతరము లను విడిచిన పిమ్మటనే తప్ప, వేఱొక్క విధమున నిలువనందున, ఉపాయస్వీకారముఁ జెప్పినట్టి తావున ఉపాయాంతర త్యాగము తనంతనేచెప్పఁబడి నట్లుండుగనది. కావున చరమశ్లోకార్థము ద్వయముయొక్క పూర్వార్థములో నిమిడియున్నది. కావున తిరుమంత్రముయొక్క యర్థమునున్న చరమశ్లోకముయొక్క యర్థమునున్న ద్వయమునందే యను సంధించుకొను నట్టి విధము తెలుపఁ బడినది.

చరమశ్లోకము ద్వయముయొక్క పూర్వఖండమును వివరించుచున్నది. తిరుమంత్రము ఉత్తరఖండమును వివరించుచున్నది. అది యెట్లనిన, "మామ్" "అహమ్" అను తావుల తెలుపఁ బడినట్టి లక్ష్మీ సంబంధమును పూర్వఖండమున నుండు "శ్రీమత్" అను పదము తెలుపుచున్నది. "మామ్" "అహమ్" అను తావులఁ దెలుపఁ బడునట్టి సౌశీల్య సర్వజ్ఞత్వాదులను ద్వయముయొక్క పూర్వఖండముననుండు "నారాయణ" అను పదము తెలుపుచున్నది. "మామ్" అను పదముచేఁ దెలుపఁ బడునట్టి దివ్యమంగళ విగ్రహమునున్ను "ఏకమ్" అను పదమునందు అర్థసంభ్రమును బట్టి తెలియ వచ్చునట్టి అవధారణనున్ను "చరణౌ" అనుపదము యొక్క యర్థమునున్ను "ప్రపద్యే" అను పదము తెలుపు చున్నది. చరమశ్లోకము నందుండు "శరణ" శబ్దము యొక్క యర్థమున్, ద్వయమందుండు "శరణ" శబ్దము తెలుపు చున్నది. "సర్వధర్మాన్ పరిత్యజ్య" "వ్రజ" "త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ" అనుపదములచేఁ దెలుపఁ బడునట్టి యర్థములను "ప్రపద్యే" అను పదము తెలుపు చున్నది.

అకారముచే స్వరూపముతో సంబంధించినదిగాఁ దెలుపఁ బడునట్టి లక్ష్మీ సంబంధమునున్ను, "నారాయణ" పదముచేఁ దెలుపఁబడునట్టి లక్ష్మీ సంబంధమునున్ను ఉత్తరఖండము నందుండు "శ్రీమతే" అనుపదము తెలుపు చున్నది. తిరుమంత్రమునందుండు అకారముయొక్క యర్థమునున్ను "నారాయణ" శబ్దముయొక్క యర్థమునున్ను ఈ తావునందు "నారాయణ" శబ్దము తెలుపు చున్నది. అకారమున

నుండు (లుప్త) చతుర్థియొక్క యర్థమునున్న ''నారాయణా య'' అను తావున నుండు ''ఆయ'' అను చతుర్థియొక్క యర్థమునున్న, ప్రణవమునందుండు మకారముయొక్క యర్థమునున్న ద్వయముయొక్క యుత్తర ఖండమున ''నా రాయణాయ'' అను తావున నుండు ''ఆయ'' అను చతుర్థి తెలుపు చున్నది. ప్రణవమునందుండు ''ఉ''కారము యొక్క యర్థమును, ''నమః'' అనుదాని యర్థమునున్న ఉత్తర ఖం డమునందుండు ''నమః'' అను పదము తెలుపు చున్నది.

శ్రీ గరిక వార్త.

మత్స్యము యొక్క యాకారమంతయును జలమయ మైయుండు నట్లు, శ్రీమానగు సర్వేశ్వరుని యొక్క స్వభావ మంతయును శ్రీమయమై యుండునని పెరియ ముదలియారు సాయించుచుండు.

ఆచార్యుండు ప్రమాత యనియు, అర్చావతారము ప్రమేయ మనియు, ద్వయము ప్రమాణ మనియును ఉయ్య కొండార్ సాయించుచుండు.

సంసారమనెడి పాము కరిచి విషమెక్కినవానికి ద్వయా నుసంధానము ఔషధమని మణక్కాల్ నంబిగారు సాయిం చుచుండు.

ద్వయానుసంధానము దరిద్రునికి ధననిధి దొరికి నట్లని పెరియ ముతలియారు గారు సాయించుచుండు.

ఆకలి గొన్న వానికి అమృత పానమువంటిది ద్వయా నుసంధానమని తిరుమలై నంబిగారు సాయించుచుండు.

చంటి బిడ్డకు చనుపాల వంటిది ద్వయానుసంధానం బని తిరుకోట్టియూర్ నంబిగారు సాయించుదురు

పతివ్రతకు మంగళసూత్రము వంటిది ద్వయానుసంధానంబని పెరియనంబిగారు సాయించుదురు.

రాజవంశమునకు కీరీటమువలెనున్న మూలవలెనున్న ప్రపన్నునికి ద్వయోచ్చారణంబని శ్రీభాష్యకారుల వారు సాయించుదురు.

సంసారమునందుండువానికి ఈ యుపాయము లంకను విడనాడి వచ్చినవాని (శ్రీవిభీషణులవారి) శిరస్సున కిరీటము నుంచినట్లని యెంబెరు సాయించుదురు.

రాజకుమారునికి కర్పూరము వలెనే ప్రపన్నునికి ప్రపత్తిని విడిచినట్లయిన, నాలుక యెండిపోవునని నంబిళ్ళగారు సాయించుదురు.

ఒక నిమ్నపండుమ గౌరవార్థము తెచ్చియిచ్చి రాజ్యమును సంపాదించుకొనునట్టి వారివలెనే ప్రపత్తిని చేసినట్టి వారని తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్ అనువారు సాయించుదురు.

గురువరంపరాను సంధానము లేనట్టి ప్రపత్తి సాధనాంతరములతో సమానంబని ముదలియాండాను గారు సాయించుదురు.

గుడ్డివానికి చింతామణి చిక్కినట్లు, ప్రపత్తి నొనర్చియుండుటయని పిళ్ళయిరంగా విళ్ళిదాసులు సాయించుదురు.

[illegible]

తిరుమంత్రము నందలి ప్రథమపదము శేషశేషిభావ రూపమగు పాణి గ్రహణము దెలుపు చున్నది. మధ్యమ

పదము (విరోధి నివృత్తిరూపమగు) యెఱుగనీళ్లు తీయుటను తెలుపుచున్నది. తృతీయపదము చతుర్థిచే పడెకటింటి భోగ్యతను తెలుపు చున్నది.

ఆ ౧౩౯ వ వార్త. ఆ

(కాపువాడు పొలముచుట్టు కంచెకాలు వేయునట్లు) ఈ జీవుని కృత్యములగు నియమంబులను యేర్పఱచునది తిరుమంత్రమునందుండు మొదటి పదము. (కాపువాడు పైరుచెడిపోకుండుటకై కలుపు తీయునట్లు) ఈచేతనుని స్వరూపమును చెరుపునట్టి దోషంబులను తొలగించునది మధ్యను పదము. (పైరు పెఱిగి సొంతగానికి ఫలము నిచ్చునట్లు) ఈజీవుండును జ్ఞానపరిపాకమును పొంది స్వామియగు సర్వేశ్వరునికి భోగార్హమగుటను మూఁడవ పదము తెలుపు చున్నది.

ఆ ౧౪౦ వ వార్త. ఆ

తిరుమంత్రముయొక్క తాత్పర్యార్థ మెద్ది? వాక్యార్థ మెద్ది? ప్రధానార్థమెద్ది? అనుసంధాన మెద్ది యని యడిగితివేని, తెలిపెదను.సకల వేద శాస్త్రములచే నంగీకరింపఁబడినది యగుటయే తాత్పర్యార్థము. వాక్యార్థము ప్రాప్య స్వరూపమును నిరూపించుట.ప్రధానార్థము అస్మత్స్వరూపమును నిరూపించుట.అను సంధానము సంబంధము ననుసంధించుకొనుట.

ద్వయమునకు తాత్పర్యార్థమెద్ది? వాక్యార్థమెద్ది? ప్రధానార్థమెద్ది? అను సంధానమెద్ది? యంటివేని తెలిపెదను.తాత్పర్యార్థముఆచార్యునిచేప్రీతితోనంగీకరింపఁబడినదగుట. వాక్యార్థము ప్రాప్య ప్రాపకముల స్వరూపములను నిరూపించుట. ప్రధానార్థము పెరుమాళ్లు పిరాట్టి వీరిద్దరి చేరికయందు కైం

కర్యమును ప్రధానముగాఁ దెలుపుట. అనుసంధానము స్వదోషాను సంధానము.

చరమశ్లోకమునకు తాత్పర్యార్థమేది? వాక్యార్థమేది? ప్రధానారమేది? అను సంధానమేది యంటివేని, తాత్పర్యార్థము శరణ్యుండగు సర్వేశ్వరుండు స్వయముగ ఇష్టపడియుండుట. వాక్యార్థము ప్రాపకస్వరూపమును నిరూపించుట. ప్రధానార్థము సర్వేశ్వరుని స్వరూపమును నిరూపించుట. అనుసంధానము సర్వేశ్వరుని సౌలభ్యమును అనుసంధించుకొనుట.

౧౪౦ వ వార్త.

ప్రపత్తివాక్యము (ద్వయము) ఆశ్రయించుటను తెలిపి, ఆశ్రయించునట్టి వానిని తెలిపి, ఆశ్రయింప వలసినవాఁడగు సర్వేశ్వరుని స్వరూపముఁ దెలిపి, పిరాట్టియును పెరుమాళ్లును వెవ్వేరుగనుండక యెల్లప్పుడు ఒక్కరితోనొక్కరు చేరియుండుటను తెలిపి, వారిలో సర్వేశ్వరినికిఁ గల యతిశయముఁ దెలిపి, సూర్యునికిని కాంతికిని ఉన్నట్టి దానివలెనుండు శేషశేషిత్వమును తెలిపి, వారెప్పుడును పరిపూర్ణులైయుండుటను తెలిపి, ఇంచువలన లక్ష్మి విశిష్టుండగు సర్వేశ్వరుండే ప్రపత్తి చేయవలసిన వాఁడని తెలిపి, చేతనాచేతనంబుల స్వరూపములఁ దెలిపి, ఈరెండును సర్వేశ్వరునికి శరీరములగుటచే శేషభూతములని తెలిపి, దేహములు వెవ్వేరయినట్లు, ఆత్మలును పరస్పరము వెవ్వేరయినవియని తెలిపి, జ్ఞానస్వరూపములగు విషయమున ఆత్మలన్నియును సమానములని తెలిపి, కావున స్వభావైక్యమును సమర్థించి, స్వరూపైక్యమును నిషేధించి, పరవ్యూహాది పంచావస్థలలో సమీపమున నుండునట్టి

దియగు అచ్చానతారమున ప్రపత్తిచేయ వలసినదియని తెలిపి. ఆత్మ పరమాత్మను బొందుటను తెలిపి, గుణగుణిలకుఁగల భేదమువంటిది ఆత్మ పరమాత్మలకుఁ గల భేదంబని తెలిపి, పరమాత్మ కల్యాణగుణంబులకు ముఖ్యాశ్రయమని తెలిపి, వానికి హేయగుణములు ప్రేరుంఘటను తెలిపి, వాఁడు తత్త్వ ములలో ఇరువదియారవ తత్త్వమని తెలిపి, పురుష కారమున్న అన వసరమగునట్లు చేయునట్టి వాత్సల్యాది గుణంబులఁ దెలిపి, నిత్యత్వమును దెలిపి, అప్రాకృత శరీరము గలవాఁడ గుటను తెలిపి, పరిపూర్ణుని తెలిపి, సన్నిధిని తెలిపి, దివ్యమంగళ విగ్రహసౌందర్యముఁ దెలిపి, అన్నింటిలో నంతరాత్మగానుండు టను తెలిపి, సౌలభ్యమును తెలిపి, ప్రపత్తి చేయువానిని తెలిపి, ప్రపత్తి చేయవలసిన వాఁడను నేనని తెలిపి, ఉపాయ త్వము తనయందే యుండునదియని తెలిపి, "ప్రపత్తి యిందు లకని తెలిపి, వీరినిగుఱించియని తెలిపి, ఈతనికని తెలిపి, ఈతావు నని తెలిపి" ప్రాప్యమును దెలిపి, ప్రాపకమును తెలిపి, "ప్రపద్యే" అనుక్రియాపదము గత్యర్థము (పొందుటను) తెలుపుచు, తద్ద్వా రా నిశ్చితబుద్ధిని తెలుపునని తెలిపి, మానసికమగు ప్రపత్తి ముఖ్యమైనదియని తెలిపి, శరీరాది విశేషములతోఁ గూడియు న్నట్టి సర్వేశ్వరుని శరణు బొచ్చుట యుపాయమని తెలిపి, దివ్యమంగళవిగ్రహముతోను, పిరాట్టితోనును గూడియుండునట్టి సర్వేశ్వరుండు ఉపాయంబని తెలిపి, సర్వేశ్వరుని దివ్యమంగళ విగ్రహాది విశేషణములన్నియును ప్రాప్యకోటిలోఁ జేరునని తెలిపి, సర్వేశ్వరునికి శేషవిషయముగాంచును తనదివ్యమంగళ విగ్రహాది విశేషణములను ప్రేమించువారి విషయమున నెక్కు-

వ ప్రీతియని తెలిపి, అట్టివిశేషణవిశిష్టుండైనట్టి వానికేయీజీ
వుండు శేషభూతుండని తెలిపి, ఇట్టి వానికే నేను సర్వదేశ
సర్వకాల సర్వావస్థోచితంబులగు సర్వవిధ కైంకర్యముల నొన
ర్చెదనని తలంచియుండుటయే యీ జీవుండు పొందునట్టి ఫలం
బనితెలిపి, ప్రప త్తి విషయమున ఉపాయంబనెడి తంపు గౌణము
గాని, ముఖ్యము కాదని తెలిపి, సర్వేశ్వరుండే పరమోపా
యంబని తెలిపి, ప్రప త్తి యుపాయమే కాని, అది యుపాయ
మగుటలో సర్వేశ్వరుని సహాకారమును అపేక్షించునది యని
తెలిపి, ఉపాయ మగుటలో వేఱొక్క దాని సహాయమును
అపేక్షింపనివాఁడు సర్వేశ్వరుండే యనితెలిపి, కావునసే సర్వే
శ్వరుండు ఉపాయంబగుటలో నెట్టి కొరతయు నుండ జాలదని
తెలిపి, ఒక్కని యండే యుపాత్వ, ఉపేయత్వ, కారణత్వ
ములు ఘటించుననుచు, దయాసౌంత్యాది గుణములతో
నుండునప్పుడు ఉపాయత్వముఁ దెలిపి, పరమపదమున నుండు
నప్పుడు ఉపేయత్వముఁ దెలిపి, ఉభయ విభూతులు వానికే
యైయుండ, ఒక్కవిభూతినుండి వేఱొక్కవిభూతికిఁ బోవుట
మోక్షంబని యేలచెప్పఁదగు నంటివేని, భార్యాభ ర్తలు వంట
శాలనుండుటతోను పడకటింటిలోనుండుటతోను పోల్చిచెప్పి,
తానేపాపకమగు పథ్యమున ఉపాయంబులను పడలుకొనియే
భగవంతుని పొంద వలయునని యేల చెప్పవలయునంటివేని,
భోజన శాలాయందు భోజనముచేయునప్పుడు ముందున్న వేష మే
భోగ్యమనియు, పడకటింటిలో భోగముల ననుభవించునప్పుడు
ముందున్న వేషమును విడిచిపెట్టి, యనుభవింప వలయునని
యును చెప్పి, రత్నమును స్వీకరించునప్పుడు ఖుషిచేతిలో

నుండి తీసికొని పెట్టెలో దాచిపెట్టి వలచునని తెలిపి, మూడు తెగల ప్రజల్నీకును దేహావసానమున పరమపురు షార్థమగు మోక్షము గలుగుననియును తెలిపి, తక్కినయిద్దరికిని కొంచము ఆలస్యముగా మోక్షము సిద్ధించునని యును తెలిపి, రాజు పెట్టెలోనుండు ఆభరణము లు తనవయినప్పుడు, తీసిధరించు కొనునింతియేయని తెలిపి, సర్వేశ్వరుండు యథేచ్ఛగా ప్రవర్తించువాడని తెలిపి, అట్లుకాకున్న, వానికి ఈశ్వరత్వము సిద్ధింపదని తెలిపి, జీవునికి యెట్టియోగ్యతయునులేకపోవుటయే వాని కటాక్షము గలుగుటకుకారణంబని తెలిపి, ఈతనికి విశ్వాసముండుటయనుటి. దయాళువగు సర్వేశ్వరునికి కృపగలుగునట్లు వానిని స్తుతించుటయందు స్థిరముగానుండుటయని తెలిపి. కర్మానుభవము సర్వేశ్వరుండువిధించిన శిక్షయనితెలిపి. కుమారుడు శిక్షను బొందినవెంటనే తండ్రికిదయవచ్చునట్లు, "ధాతుఃప్రసాదాత్" అనుతావునఁ జెప్పియున్నట్టి భగవదనుగ్రహాపమగు ఫలమును తెలుపుచు ముగించుచున్నది.

గరగ నవార్త.

మన పూర్వాచార్యులు విశదముగా ననుసధించుకొను నది ద్వయము. దీనికి ద్వయమనిపేరు యేలవచ్చినదంటివేని, ఉపాయోపేయంబులను తెలుపునట్టివియగు రెండు వాక్యములుకలది యైనందున దీనికి ద్వయమని పేరువచ్చెను. పూర్వవాక్యము ఉపాయమును తెలుపునది. ఉత్తరవాక్యము ఉపేయమును తెలుపునది. పూర్వవాక్యము మూడుపదములు గలది. ఉత్తరవాక్యము మూడు పదములు గలది. "శ్రీమాన్నారాయణ, చరణౌ, ప్రపద్యే" అనునవి మొదటి వాక్యమున

నుండు మూడుపదములు. ''శ్రీమతే, నారాయణాయ, నమః'' అనునవి రెండవ వాక్యమున నుండు మూడు పదములు.

ఇందులో ''శ్రీ:'' అనుతిరునామము ''శ్రీఙ్ సేవాయామ్= ఆశ్రయించుట'' అను ధాతువునుండి యుత్పన్నమై నందున ''శ్రీయతే = ఆశ్రయించునది'' ''శ్రీయతే = ఆశ్రయింపఁబడు నది'' అను రెండు విధములగు వ్యుత్పత్తులను బట్టి ఆశ్రయించు నదియనియు, ఆశ్రయింపఁబడు నదియనియును దీనియర్థము. అయితే ఆశ్రయించునదియనఁగా, ఎవ్వరి నాశ్రయించునది యనియు, ఆశ్రయింపఁబడు నదియనఁగా, నెవ్వరిచే నాశ్రయిం పఁబడునది యనియును శంక గలుగక మానదు. అవియును ఆమె స్వరూపముతో ననురూపములయినవి గానే యుండ గలవు.

అదియెట్లనని, సర్వభూతములకును ఈశ్వరియైనందున బద్ధ, ముక్త, నిత్యులనఁబడు మూడు విధములగు చేతనులచేత నున్ను సేవింపఁబడును. అమె విష్ణుపత్నియైనందున తాను ఆయ ననుసేవించునట్లు. కావున తానుతప్ప తక్కిన యాత్మల న్నింటి యొక్కయును స్వరూపస్థితిత్యాగములు తనయొక్క కటా క్షమునకు అధీనములై యుండగలవు. తనయొక్క స్వరూపస్థితిత్యా గములన్ననో, సర్వేశ్వరునియొక్క కటాక్షమునకు అధీనములై యుండగలవు. కావున తానుతప్ప తక్కినవారి కందఱికిని తాను స్వామినియై సర్వేశ్వరునికి పరతంత్రురాలై యుండుటయే యీమెయొక్క స్వరూపమని తెలుపు చున్నది. ఇది శబ్ద వ్యుత్పత్తిని బట్టి మాత్రమే నిరూపింపఁబడు చుండలేదు. ప్రమా ణములనుబట్టి చూచినను, అట్లే సిద్ధ మగుచున్నది. ఇట్లు రెండు

విధములగు వ్యుత్పత్తుల చేతనున్న యుభయుల యెడలను గల సంబంధము తెలుపఁబడుచున్నది. ఇది పురుష కారముతో సంబంధించి యుండును. పురుషకారముఁ జేయుటకు ఈశ్వరుతో సంబంధమున్న అది సేరవేరుటకు అతనితో సంబంధము నున్న తెలుపుచు ఉపాయముగా వరించునట్టి యీచేతనుని చూపించి, యీతని నంగీకరించికృపచేయుమని సర్వేశ్వరునితో చెప్పఁగా, నతండుఅంగీకరించి కృపచేయుట యేల! యని యడుగును. అంతట పిరాట్టి యీతండు అభిముఖుండై వచ్చినాడేయనును. అయిననను, అపరాధములఁ జేసియున్నాడే! యని అతండడుగును. ఇంక అదేమిటి! యని యామెయడిగితే, అదేమి యనఁగా నర్థమేమని వాఁడడుగును. అర్థమునా అనుగుతాఁకు! చెప్పెదను. వినండి యనియామె యిట్లుచెప్పును. ఆదిశేషువువలెనే మిమ్ములను ననుభవించుటకై జన్మించి మీకు విముఖుండై, శబ్దాదివిషయముల యెడల యెక్కువ ప్రీతిగలవాఁడై, తనకర్మవశమున సంప్రాప్తించినట్టి జనన మరణాదులలోపడి, అనాది కాలముగ కష్టపడుచుండఁగా, ఇంతకాలము సిద్ధింపని యాభిముఖ్యము ఈరోజున మీభాగ్యవశమున తలవని తలంపుగ సిద్ధించినట్లయిన, అపరాధంబులను మీకృపకు విషయముగాఁగొని మీయొక్క శీలాది గుణంబులనే ఈతండు మిమ్ములనాశ్రయించుటలోనుపయోగపడునట్టి వాటినిగాఁ జేయుమనియతని యోగ్యతను దెలుపుచున్నది. ఉపాయమును వరించుటయనఁగా సర్వేశ్వరునికిఁగల యోగ్యతయే కదా! ఈమెపురుషకారమగునట్లు అనుష్ఠానము గలదా? యంటివేని, "శృణోతీతిశ్రీః" అనియు, "శ్రావయతీతి శ్రీః" అనియీ రెండు వ్యుత్పత్తులనుబట్టి చూస్తె

ఆమె స్వరూపమున అనుష్ఠానమున్నట్లు తెలియనచ్చును. అది యెట్లనిన, ఆశృణోతి'' అనఁగా వినుననుట. వినేది యేమంటే, ఆశ్రయించవచ్చినట్టి యీయధికారి తన యొక్కయపరాధం బులనున్ను సర్వేశ్వరుని స్వాతంత్ర్యమునున్ను అనుసంధించు కొని, వాని సన్నిధికిఁ బోఁపుటకు నాకెట్టి యోగ్యతయునులేదే? అనుకొని వెనుదీసినట్లయిన, నీవేల వెనుదీయుచున్నావు? నీవుఅభి మఖుండగుటయే కదా కావలసినది? అపరాధఁబులనుతమింపఁ జేసే భారము నాది గాన నీవు భయపడవద్దని చెప్పుట. ''త్రాతా వయతి'' అనఁగా వినిపించుననుట. అదెట్లనిన, ఈతనియొక్కయ పరాధంబులను లెక్కపెట్టి మీరిట్లు యీతనిని గొంతు పట్టి నెట్టి వేసితిరేని, వీనికి వేఱొక్క గతి కలదా? మీకున్ను ఈత నికిన్నిగల సంబంధమును పరిశీలిస్తే ''ఉరివేల్ నమక్కిఱ్ఱోళి క్క వొళ్రియాతు'' (నీతోమాకుఁగల సంబంధము తొలిగిం పనలయునన్నను తొలగదు) అన్నట్లు, బలవంతముగ పోగొట్టు కొనవలయునన్నను పోనిదికాదా? సాత్రగు ఈతనిని స్వాధీన పఱచుకొనుట స్వామియగు మీయొక్క పని కాదా? యని సర్వేశ్వరునికి జోఫించుట.

ఎఱుమ వాక్యము.

విషయము అస్మ. విషయి సర్వేశ్వరుఁడు. విషయ ముసు (అస్మను) పరిశుద్ధమెనట్టి దాసినిగాఁ జేయువాఁడు ఆచార్యుఁడు. ఈ యాస్మయొక్క భగవదను భవమును వృద్ధి పరచునది పిరాట్టి. అందులకు సహాయభూతులు శ్రీవైష్ణవులు.

ఎఱుమ వాక్యము.

అధికారి కృత్యమనియు, ఆచార్య కృత్యమనియు, పురు

మకార కృత్యమనియు, ఉపాయ కృత్యమనియు, నాలుగు. అధికారికృత్యమనఁగా--ఆచార్యశుశ్రూషయును, కృతజ్ఞతయును, ఉపాయ విషయమున నిశ్చితబుద్ధియును. ఆచార్యకృత్యమనఁగా— తెలియఁ వాటిని తెలుపుటయు భగవద్విషయమున యచిని గలుగఁ జేయుటయు. పురుషకారకృత్యమనఁగా—అవరాధములను తీయింపఁ జేయుటయు, కైంకర్యమును వృద్ధిపఱచుటయును, ఉపాయ కృత్యమనఁగా— విరోధులను (పాపములను) నివర్తింవఁ జేయుటయు, ప్రాప్యమును సిద్ధింపఁ జేయుటయును.

ఏఱవ వార్త.

సర్వేశ్వరుండు ఈ జగత్తును సృజించుటవలని ప్రయోజనము జీవులకు మోక్షము నందఁజేయుట. అవతారముల వలని ప్రయోజనము మోక్షము నిచ్చుట. మోక్షమునిచ్చుటయనునది జ్ఞానమున్నచోఁగాన, ఆచార్యుని ద్వారా జ్ఞానము నొసంగును. ఆచార్యుండు జీవేశ్వరులకు ఉభయులకును ఉపకారకుండు. అది యెట్లనిన, చేతనునికి శేషియయిన వానిని పొందుటలో నుపకరించిన వాఁడు. శేషికి యీచేతనుని లభించుటలో నుపకరించిన వాఁడు. ఇట్టి యాచార్యునికి ప్రత్యుపకార మొనర్చుటయనునది విభూతి చతుష్టయమును ఈశ్వరద్వయమును ఉన్నట్లయిననని యెఱుంగునది. ఆచార్యుండనగా అర్థకామంబుల విషయమున ఆశనుపోగొట్టి భగవద్భాగవతుల విషయమున ఎక్కువ ప్రీతిని గలుగఁ జేయునట్టి వాఁడు.

పదియవ వార్త.

శాస్త్రప్రకారము చెప్పమంచి, చెప్పినట్టి శాస్త్ర

ఫంక్షలుముముఖ్యులయినవానికి పావనములుగానుభోగ్యములు గాను నుండునని అచ్చాక్ పిళ్లగారు సాయించుమరు.

౧౫౬ వవార్త.

అచ్చాక్ పిళ్లగారి పినతల్లి పెద్దకుమారునిన్ని అచ్చాక్ పిళ్లనున్ను కనిపెట్టకొని యుండుకాలమున, ఒకరోజున, ఈమె దుఃఖపడుచుండఁగా, జూచి అచ్చాక్ పిళ్లగారు నీవేల దుఃఖిం చెదవనియడగఁగాఆమె అనాదికాలముగ వచ్చునట్టిపాపవా సనమూలముగ సర్వేశ్వరుండు నన్ను ఇంకను ఈజన్మమరణాది రూపమగు సంసారములో పడవేసి యుంచునేమో?యని భయ పడుచున్నాననెను. అంతటఅచ్చాక్ పిళ్లగారుఁఇదియెవ్వరిలోప మనితలంచియున్నావు? నీకుగాను సృజింప వలయునా? అవత రింపవలయునా?ఁపిఱప్పిల్ పల్‌పిఱవిఁప్పెరుమ్మా" జన్మింపని వాఁడైనను అనేక జన్మములనెత్తువాఁడు) అనియు, ఁపొరుళెన్ను ఇవ్వులకమ్ పడైత్తాన్" (తన సొత్తునుగాను ఈలోకమును సృజించినాఁడు) అనియు ఁనంభవామి యుగేయుగే" (ప్రతియు గమునను అవతరించుచున్నాను)అనియును చెప్పియున్నట్లు ఒక నినిపట్టు కొనుటకై యూరంతఁడును ముట్టడివేయువానిఫలమేనే, సర్వేశ్వరుండు ఈజగత్తుకంతకును స్వామియైనది మనకుస్వామి యగుటకు కాదా? అని సాయించిరి.

౧౫౭ వవార్త.

జ్ఞానము నిచ్చువాఁడు ఆచార్యుండు. జ్ఞానమును వృద్ధి పొందించువారు శ్రీవైష్ణవులు. జ్ఞానముకు విషయభూతుండైవ వాఁడు సర్వేశ్వరుండు.జ్ఞానముకు ఫలము భగవత్కైంకర్యము. అట్టి ఫలమునఁగలభోగ్యత భాగవత కైంకర్యము.

శిష్యుండు ఆచార్యుని యనుగ్రహమును కోపముచేతగాను, కోపమును అనుగ్రహమును గానును తెలంచుకొనుటయును.

౧౪౬ వ వార్త.

ఆచార్యుని విషయమున కృతజ్ఞతయు, విశ్వాసమును, ప్రీతియును, వారిని విడిచియుండు విషయమున భయమును, వారితోకూడ యుండవలయునను కోరికయును, మంగళాశాసనమును, వారిదేహసంరక్షణ విషయమున యోచనయును, వారిని సేవించుటయం దిచ్ఛయును, వీటి నన్నింటి గలవాఁడు ఆచార్యజ్ఞానము కలవాఁడగును.

౧౪౭ వ వార్త.

ద్రవ్యాపేక్షగలవానికి బంధువు లేమి, గురువు లేఁడు. శబ్దాదివిషయానుభవమున నిచ్చగలవానికి లజ్జ యుండదు, భయముండదు. ఆకలిగొన్న వానికి భక్ష్యాభక్ష్య వివేకముండదు, ఆహారనియతియుండదు. జ్ఞానికి నిద్రయుండదు, సుఖముండదు.

౧౪౮ వ వార్త.

ఒకదినమున ఒకశ్రీవైష్ణవులు తిరుక్కచ్చినంబిగారి శ్రీపాదసన్నిధిని ఆశ్రయించి, దాసుని యంగీకరింప వలయునని వేడుకొనెను. అంతట నంబిగారు ఈ విషయమును పెరుమాళ్లసన్నిధిని విన్నవింపఁగా, మమ్ములను గుఱించి వారికి తెలుపుమని పెరుమాళ్లు ఆనతిచ్చిరి. అంతటనంబిగారు ఆశ్రీవైష్ణవునికి ప్రపత్తినిగుఱించి నాయించిరి. అంతట ఆశ్రీవైష్ణవులుకృతార్థులై తగినకాలమైనను నంబిగారిని విడిచియుండక సదా వారి సేవసేయుచుండిరి. అంతట వీరి ప్రకృతిబంధువులు ఈసంగతినివిని సహింపజాలక, నంబిగారివద్దకుండి వీరిని తోడ్కొనిపోయి ప్రాయశ్చి

త్తము చేయువలయునని రి. అంతట వీరు అట్లయితే అనంత సరస్సుకుపోయి స్నానముచేసి వచ్చెదననివారితో జెప్పి బయలుదేరి నంబిగారి సన్నిధికివచ్చి, దండము సమర్పించి, నిలుబడగా, మీరేల పోవలె? వారేల తప్పుపట్టవలెనని నంబిగారనిరి. ఇంతేనా నాగతియనుచు ముఖము పట్టజాలక అతిముఖులై యా శ్రీవైష్ణవులు పదరమ పడించిరి.

౧౫౧ నవార్త.

ఒకదినమున అనందాళ్వానుగారు ఎచ్చానను స్వామికి యిట్లు సాయించిరి. ఈ యాళ్వార్ యెడికన్యకను అచార్యుండను తండ్రి సర్వేశ్వరుండను వరునికి గురుపరంపరారూపమగు పురుషకారమును పురస్కరించుకొని, ద్వయరూపమగు మంత్రమును జెప్పి కన్యాదాన మొనర్చెను.

౧౫౨ పవార్త.

ఒకదినమున ఒక శ్రీవైష్ణవులు అచ్చాఁపిళ్లగారి సన్నిధియందు అహంకార మమకారములతోఁ గూడియుండునట్టి చానునికి కడతేరు మార్గమున్నదా? అని యడుగఁగా, వారిట్లు సాయించిరి.

మనము వస్త్రమొడలను భోజనపదార్థములను గొనినచ్చి, వాటినిపొట్టతోఁగూడఁ బిలవచేసి యుంచుకొందుము. వాటిని భుజింపవలసినయవసరము వచ్చినప్పుడు వాటిని పిలిచి పొట్టను తిసివేసి, లోపలనుండు గింజల ననుభవించునట్లు, ఆచార్యనియామకుఁడై శరణాగతుఁడైనట్టి యొకయధికారికి అహంకారాదులున్నను, సర్వేశ్వరుఁడు వానిని విడనాడక అంగీకరించియుండి, తీర్థప్రసాదియవర్ తమ్మొకరిని తీర్పుణి కొనినట్లు"

(దాసులను దిద్దుపాటుచేసి వారినికైంకర్యమునఁ గొనువాఁడు) అన్నట్లు సర్వేశ్వరుండుస్వయముగ ఈతని: యహంకార రూప మగు మాలిన్యమును కడిగివేసి, భోగ్యమైనట్టి యాత్మవస్తువును భోక్తయగు సర్వేశ్వరుండు తానే స్వయముగ యనుభవించు నని తలచియుండుమని--సాయించిరి.

౧౫౩ వ వార్త.

ఆచార్యుండయినవాఁడు అవాంకారమును విడిచి, తప్పు దారినిపోయి కష్టపడక, అకారార్థమును, అంతర్యామియునగు సర్వేశ్వరునికి శేషభూతుండై అర్చావతారమును ఆశ్రయించి అనందించువాఁడుగా నుండునది. అట్లుండనివాఁడు, ఒకనికిజ్యేష్ట పుత్రుఁడై లోకసుగ్రవుగానుండి, లోకముకంతకుజ్యేష్టపుత్రుండగును. (ఒకనికిశేషభూతుండు అదరికిని శేషభూతుండగును)

౧౫౪ వ వార్త.

నారాయణుని యాశ్రయించి శ్రీవైకుంఠమున వసించుటకు ప్రాప్తియున్నను, నరులను ఆశ్రయించి నరకమున వసించుచున్నారు. పరిపూర్ణుండగు సర్వేశ్వరుని యాశ్రయించి యతిశయమును బొందుటకు ప్రాప్తియున్నను, దరిద్రులనాశ్రయించి దీనులైయున్నారు. శ్రీవైష్ణవులనాశ్రయించి గౌరవమును పొందుటకు ప్రాప్తియున్నను, కొందఱు సామాన్యుల నాశ్రయించి గౌరవమునుపోగొట్టుకొనుచున్నారు. ఆచార్యునియాశ్రయించి అమృతపానముఁ జేయుటకు ప్రాప్తియున్నను, అజ్ఞులనాశ్రయించి అనర్థపడుచున్నారు. మంత్రోపదేశమును బొంది నిర్దోషులైయుండుటకు ప్రాప్తియున్నను, మమకారమువలన నశించిపోవుచున్నారు. దిద్దుపాటు చేయునట్టి యాచార్యుని సన్ని

ధిని సేవచేయుట గాని, బాగుగదిద్దుపాటియున్నట్టి శిష్యుని సన్నిధిని సేవచేయుటకాని, ఇవి రెండుతప్ప, ఈ చేతనుండు దిద్దుపాటగుటకు వేఱొక్క మార్గములేదని వడుగునంబిగారు సాయించుదురు.

౧౫౫ వవార్త.

తాను వైష్ణవుండై అందువలన తనకు తన యాచార్యుని వలన కొరతగలిగిన దనుకొనునట్టి శిష్యుండుండడు. ఏలయనగా, ఉభయులును ఇష్టపడి తలంచియుండునది యొక్కటియే కదా! అది యెట్లనిన, నాయొక్క యజ్ఞానమునున్న, అశక్తినిన్ని, అనుష్ఠానమునున్న గమనింపక, నన్ను అంగీకరించి సర్వేశ్వరునికిశేషభూతునిగాజేసినవాడుకాదా!యని శిష్యుండు తలంచియుండును. ఆచార్యుండును నాయొక్క యజ్ఞానమునున్న, అశక్తినిన్ని, అనుష్ఠానమునున్న గమనింపక, విషయాసక్తకలవాడు కొయ్యబొమ్మను చూచినను (స్త్రీయనుకొని) ఆలింగనము చేసికొనునట్లు, నాయెడల యెక్కువ పరతంత్రుండై యుండువాడుకదా! భగవద్విషయమున ఈతని కిట్టి యాదరణ కలదే!యని తలంచి యుండును.

౧౫౬ వవార్త.

ఆచార్యుండు సాయించిన శ్రీసూక్తి ఆప్తోపదేశంబని తలంచి యుండువారికి అంతఃకరణము అధీనములోనుండును. అంతఃకరణము అధీనములోనున్నతోడనేయంతరాత్మయగు సర్వేశ్వరుండు ప్రసన్నుండగును. అంతరాత్మయగు సర్వేశ్వరుండు ప్రసన్నుడైనతోడనే యీతని మనస్సులో నొకవిధమైన ప్రకాశమున్న సుఖమున్న గలుగగలవు. ఇవి కలిగిన

తోడనే ఈతనిలోపలనుండుదోషములును దుఃఖములును—నివర్తించును. ఇవిపోయినతోడనేయనంతమగుఆనందముకలుగును.

౫౫౭ వవార్త.

శత్రువులకు భయపడవలదు. ఏలయన, స్వామియును, శ్రీయఃపతియునగు సర్వేశ్వరునికి వారున్ను శరీరభూతులు కదా!

౫౫౮ వవార్త.

ఆచార్యుండు మూఁడువిధములచేత ఉద్దేశ్యుండు. అవియేవియనఁగా— జ్ఞానమునిచ్చిన వాఁడనియు, అనుష్ఠానమును గలుగఁజేసిన వాఁడనియు, ఉపాయమునిచ్చినవాడనియును. శ్రీవైష్ణవులు మూఁడు విధములచేత ఉద్దేశ్యులు. అవియేవనఁగా— ముందుగ ఉపాయవమును స్వీకరించిన వారనియు, కైంకర్యవిషయమున అతిశయించి యున్నట్టి వారనియు, మనమున్నంతవరకునుమనకు సహాయభూతులనియును. పిరాట్టి మూఁడువిధముల చేత ఉద్దేశ్యురాలు. అవియేవియనఁగా—పురుషకార భూతురాలనియు, కైంకర్యప్రాప్తి యనియు, ఎల్లప్పుడును ఆశ్రయింపఁదగినది యనియును. సర్వేశ్వరుండు మూఁడు విధముల చేత ఉద్దేశ్యుండు. అవియేవనఁగా— రుచిని పుట్టించు వాఁడనియు, మోక్షమునిచ్చువాఁడనియు, ఉపాయభూతుఁడనియును.

౫౫౯ వవార్త.

స్వభావాన్యథాజ్ఞానము (ఆత్మపరమాత్మలస్వభావములను యథార్థముగ తెలుసుకొనక వేఱొక్కవిధముగ తెలిసికొనుట) అనియు, స్వరూపాన్యథాజ్ఞానము (ఆత్మపరమాత్మల స్వరూపములను వేఱొక్క విధముగాఁ దెలిసికొనుట) అనియు ఇవి విపరీత జ్ఞానములనఁ బడుచున్నవి. ఈ జీవుండు ఆత్మసమర్పణ

ముచేయుటనంటిది కదా సర్వేశ్వరుండు ఈతనికి జ్ఞానము నిచ్చుట యనునది.

౧౬౦ వవార్త.

ఈశ్వరుండిను కర్తకుండు చేతనుండను నారును శేషత్వమను పాలములో నాటి, భాగవతాపచార విపరీత జ్ఞాన ములనఁబడు పురుగు పట్టకుండకాపాడి, కైంకర్యాను వర్తమనెడి కాలువగుండా ఆచార్యకృపయనెడి నీటిని పారుదలచేసి, అహం కారమమకార రూపమగు కలుపు పెరుగకుండ భగవద్విషయ మనెడి దోకుడుపారతో దోకివేసి విపరీతములయినవాటిసంగీ కరించుట యనెడి పశువులును, శబ్దాది విషయరూపమగు పెద్దగాలిన్ని ప్రవేశింపకుండ, ప్రపన్నత్వ రూపమగు కంచె గాలునువేసి శ్రీవైష్ణవులనెడి వన్నమును కురిపింపుటచే, చిగిర్చి ఆకులువేసి పూతబట్టిన చెట్లయొక్క ప్రకాశమానములగు మొగ్గలతోకట్టిన మాల కదా! పరమైకాంతియయిన వాఁడు.

౧౬౧ వవార్త.

సర్వేశ్వరుండను ఆకలిగొన్నవాడు ఆచార్యునిచే రా ల్పబడిన చేతనులనఁబడు చిన్నచిన్నవక్షను ఏరి, వేదాంతమనెడి తోటిలో ఉపదేశమను రోకటితో శ్రవణమనఁబడు పోట్లను వేసి, శరీరమనెడి పొట్టును తీసివేసి, మననమనెడి మెరికలను దంపి నిదిధ్యాసనమనఁబడు చాటతో వివేకరూపముగ చెరిగి, అహం కార మమకార రూపమగు మాలిన్యమును తీసివేసి, అన్య శేషత్వస్వస్వామ్యాంత్యరూపమగు నూకను తీసివేసి, రుచివాసనా రూపమగు తవుడు పోయేటట్లు బియ్యమును చంపి, అధ్యవసాయమనెడి పెడల్పాటి చట్టిలో ప్రపత్తి రూపమగు ఉదకము నుంచి,

సాధనాంతర రూపమగు తవుడు పోవ నల్లుకడిగి, ప్రయోజనాంతర రూపములను రాల్లను గాలించివేసి, పరభక్తిరూపమగు బాన లో పరజ్ఞానమనఁబడు వెపరుపెట్టి అనుభవరూపమగు పొయ్యి లో విశ్లేషరూపమగు నిప్పునుంచి, పుణ్యపాపరూపములను కట్టె లనుపెట్టి, ప్రాప్యత్వరయనఁబడు గాలినివ్వుటచే, భగవద్విరహరూపమగు ఉడుకు పట్టి, పరమభక్తిరూపమగు పొంగురాఁగా, సూక్ష్మ శరీరమను మసితోఁగూడ సుషుమ్ననాడీయను ద్వారముగుండ బయటికి తెచ్చి, ఆక్షిరాదిరూపమగు సోపాన మార్గముగుండా శ్రీవైకుంఠరూపమగు ఉన్నతస్థానముకుఁ గొనిపోయి, ఆప్రాకృత శక్తిమనఁబడు సిబ్బితో "అహమస్మి" అనఁబడు ప్రసాదమును వర్షించుకొని, "అహమన్నాదః" అన్నట్లు అరగించును. ఇట్లు మొదలి యుడాను గాను సాయించుదురు.

౬౯ వ వార్త.

అజ్ఞానమును పొందువానినిన్ని, అజ్ఞానమును గలుగఁజేయువానినిన్ని, అజ్ఞానములోఁబడి యుండువానినిన్ని జ్ఞానముగలవానిన్ని, జ్ఞానమును గలుగఁజేయు వానినిన్ని. జ్ఞానముతోనుండువానినిన్ని యివ్విషయమున నెఱుంగునది. జీవుండు అజ్ఞానము పొందువాఁడు. అజ్ఞానమును గలుగఁజేయునది అచిత్తు. అజ్ఞానములో పడి యుండువాఁడు సంసారి. జ్ఞానమును బొందువాఁడు జీవుండు. జ్ఞానమును గలుగఁజేయువాఁడు ఆచార్యుండు. ఎల్లకాలము జ్ఞానముతోనుండువాఁడు సర్వేశ్వరుండు. కావున అజ్ఞానమును బొందునట్టి తననున్ను, అజ్ఞానమును గలుగఁజేయు నదియగు అచేతనమునున్ను, జ్ఞానమును గలుగఁ

జేయునట్టి యాచార్యునిన్ని, జ్ఞానవంతుఁడు గానే యుండునట్టి సర్వేశ్వరునిన్ని బాగుగా గుర్తెఱింగి యుండవలయును.

౧౬౩ వ వార్త

సంజీయరుగారు పరమపదించునప్పుడు తెర్కా ళ్వారు భట్టరనువారు వారి సన్నిధికివెళ్లి, మీకోరికయేమని యడుగఁగా, అంతటజియ్యరుగారు పెరుమాళ్లు తనకున్న దంతయును ఇచ్చివేస్తే అనుభవింప నలయునని యున్నదని విన్నవించిరి. అంతట భట్టరువారు ఈవిషయమును తిరుమాలై తన్దపెరుమాళనువారితోఁ జెప్పఁగా, వారు పెరుమాళ్లసన్నిధిని విన్నవించిరి.అంతట పెరుమాళ్లు బయటికివచ్చి తమవస్త్రమునువిప్పియిచ్చి జీయరువారిచే ననుభవింపఁజేయఁగా, నంతట జీయరుగారు ఆనుభవించి, నంబిళ్ల మొదలుగాఁగల స్వాముల వంకచూచి ,పెరుమాళ్లు నాకు ఈ రోజున తనకున్న దంతయును దానమొసఁగినారు. నేనున్న నాకున్న దంతయును దానమొసంగవలయునని నిశ్చయించుకొని యున్నాను. ఎవరికికావలసినవాటిని వారు కొనిపోవ్రుఁడు గాక" అని సాయించిరి.అంతట నంబిళ్లగారు దాసునికి హితకరంబైనట్టి యొకవార్తను సాయింపవలసినదని విన్నవింపఁగా, పెండ్లికాలమున పాలకులను పెంచువారివలెనే ఇప్పుడు మీకు హితకరమగు ఒకవార్తను వినవలయునని యున్నదా? యనుచు ఇట్లు సాయించిరి.

*ఆత్మనినియోగము సర్వేశ్వరునిది యని తలంచియుండక

ఆత్మయొక్క స్వానుభవముకై సర్వేశ్వరుని గ్రహింపక సర్వేశ్వరుని అనుభవముకై యీయాత్మ్రను యెఱుంగునది. ఇతనికేవాక ఎన్నైకొళ్లవేణుం" అని నమ్మాళ్వారులు సాయించి యున్నారు గదా.

సర్వేశ్వరుని వినియోగము ఆత్మయని తలంచియుండుమనిరి. వీరి యభిప్రాయంబెద్దియో కన్పెట్టజాలక, స్వాములు మాట్లాడక నిలువబడి యుండిరి. అంతట జియ్యరుగారు మీ యభిప్రాయమెద్ది యని స్వాముల నడుగగా, నంతట స్వాములు ఒక శ్రీవైష్ణవులు పరమపదమునకువేంచేసిరేని, ఇక్కడుండుశ్రీవైష్ణవుల మనంబెట్లుండ వలయునని యడిగిరి. అంతట జియ్యరుగారిట్లు బదులు చెప్పిరి—అది యధికారానుగుణముగా నుండగలదు. దృప్తుండైనట్లయిన ఆర్తుండుగా నుండును. ఆర్తుండయినట్లయిన, దృప్తుండుగా నుండును అని సాయించిరి. నంబిళ్లగారు ఈపై విషయమును అనుభవమునఁ దిట్టుగ నన్పెట్టిరి. అది యెట్లనిన.

అమ్మంగియమ్మాళ్ అనువాగు పరమపదించు సమయమున, నంబిళ్లగారు వారిగృహంబునకు వేంచేయఁగా, ఆసమయమున అమ్మాళ్‌గారి భార్యా సంతోషముతో నుండటఁగని, సన్నిధినుండు స్వాములు ఆమె యట్లుండుటకుఁగారణంబెద్ది? యనియడుగఁగా, నంతట నంబిళ్ళగారు, అమ్మంగియమ్మాళ్ తమభార్యవిషమున ఇంతకుముందెద్దియైన ప్రతికూలమైనదానిని చేసియుండి యున్నచో, కదా! ఆయన పొందబోవు ఫలముకు ఈమె అయిష్టపడ వలయును" అని సాయించిరి.

అనంతరము ఒకదినమున తమ శిష్యులగు శ్రీవైష్ణవులలో నొక్కరు పరమపదించినప్పుడు, ఆ శ్రీవైష్ణవుని పిల్లలు నంబిళ్ళగారి శ్రీపాదములపైబడి యేడ్వగా, ఇందులకుఁ గారణంబెద్ది? యని స్వాములడిగిరి. అంతట నంబిళ్ళగారు ఈజీవుండు పొందపోవుదేశమున (శ్రీవైకుంఠమున) నుండువారు ఆనందపడుటఁ

జూచి నట్లయిన, విడిచిపెట్టు దేశమువారిదుఃఖ మెట్లుండునని సాయించిరి.

౧౬౮ వ వార్త.

ఒకదినమున భట్టరు సన్నిధియందు సేవచేయుచుండు ఒక శ్రీవైష్ణవునితో ప్రసాదపుతళువమును తీసికొనిరండని చెప్పఁగా అంతటవారు ప్రసాదపుతళువమువద్దరూపాయిలమూటనుజూచి దానిఁగొనిపోవుదమా? వద్దాయని యాలోచించుచుయేమియును లోచక అచటనే యుండగా, యింకనురాలేదేయని భట్టరువారు వీరు నిలువబడియుండు తావుకువెళ్లి వీలుకన్పట్టి యిద్దఱును (ద్రవ్యమందాశయును, ఏమియపచారమొనర్చునోయను భయమును) మిమ్ములనుబోధింపలేదే? యనిరి.

౧౬౯ వ వార్త.

ఒకదినమున అచ్చాన్ పిళ్లగారి సన్నిధియందు సేవచేయునట్టి యిద్దఱు శ్రీవైష్ణవులు పరస్పరము కలహించి వారిలోనొక్కరుఅవమానపడితి మనుకొని అలిగి యుపవాసముండఁగాఁజూచి, అవమానపడిన వాఁడును మీరే ఉపవాసమున్న వానును మీరే యయితిరని పిళ్ళగారు సాయించిరి.

౧౭౦ వ వార్త.

ఒక దినమున ఇద్దరు శ్రీవైష్ణవులు పరస్పరము కలహించుకొని యుండ, వీరికుభయులకును మైత్రిని గలుగఁజేయ వలయునని తలంపుతో ఒక శ్రీవైష్ణవులు అచాన్ పిళ్లగారి సన్నిధిని విన్నపించిరి. అంతట పిళ్ళగారు, లోకములో ఇద్దరు ఈశ్వరులున్నారా? అనిరి. అయినను, వీరికుభయులకును యేలాగునైననుమైత్రినిగలుగఁజేయ వలయునని. ఆశ్రీవైష్ణవులు మిక్కిలి

వేడుకొనఁగా, నాశరీరమునే నియమించు కొనజాలని నేనుయిత రుల శరీరమును నియమింపఁగలనా? యనిరి, అయిననుమార్ల్లు సాయింప వచ్చునా? అని యాశ్రీవైష్ణవు లడుగఁగా, భగవంతునికి వెరచి మనస్సును స్వాధీన పరచుకొనజాలకయున్నాము. లోకమునకు వెరచి వాక్కును స్వాధీనపఱచు కొనజాలకయున్నాము. ఇట్టి మనము వీరి యుభయులకును మైత్రినెట్లుగలుగఁజేయఁగలమనిరి. ఈ మాటను వినినంతలో ఆశ్రీవైష్ణవులిద్దరును భయపడి పూర్వమువలెనే పరస్పరము మైత్రిని బొందిరి.

-ఏ ౧౬౭ వ వార్త. ఏ-

ఒకదినమున పిళ్ళైయురంగావిల్లి దాసులు ముదలియాండానుగారి సన్నిధికి వెళ్లి దండమునసమర్పించి శిష్యుండు ఉండవలసిన విధంబెద్దియని విన్నవించిరి. అంతట ఆండానుగారు ఇట్లు సాయించిరి. శిష్యుండు ఆచార్యుని విషయమున భార్యవలెనున్ను, శరీరమువలెనున్ను, ధర్మమువలెనున్ను ఉండఁగలడు. అదియెట్లనఁగా, శిష్యుండు ఆచార్యుండు చెప్పినదానిని చేయవలయును. తలంచిన దానిని చేయవలయును. ఆచార్యుని తలంపే యాతండను కొనునట్లు ప్రవర్తింప వలయును,

-ఏ ౧౬౮ వ వార్త. ఏ-

అటుపిమ్మట పిళ్ళై యురంగావిల్లి దాసులు శ్రీకూరత్తాళ్వారుల సన్నిధికి వెళ్లి దండము సమర్పించి ఆచార్యుండు ఉండవలసిన విధంబెద్దియని విన్నవించిరి. అంతటకూరత్తాళ్వారులిట్లు సాయించిరి. ఆచార్యుండు శిష్యుని విషయమున భర్తవలెను, శరీరి(ఆత్మ) వలెన్ను, ధర్మివలెనున్ను ప్రవర్తించునది. అదియేమనఁగా—నియమించుటయు, వృద్ధిలోకిఁ గొనివచ్చుట

యును. అనఁగా అచేతనప దార్థముఁగొని యిష్టము వచ్చినట్లు ఉపయోగపరచుకొను చందంబున, ఉపయోగ పరచుకొనుట యు, హితమును బోధించుటయునని సాయించిరి.

౧౬౯ వ వార్త.

ఆచార్యుండనఁగా—శిష్యుని హితముఁ గోరువాఁడు. శిష్యుండనఁగా — అన్ని విధములచేతను తనను ఆచార్యుని కైంకర్యమున ఉపయోగపరచునట్టివాఁడు.

౧౭౦ వ వార్త.

శ్రీ రామానుజులవారు సన్యాసముఁ దీసికొనునప్పుడు శరీరసంబంధమును విడిచిపెట్ట వలసివచ్చునే!యని యొక్కరు అడుగఁగా, నన్ను ఆశ్రయించి యుండునట్టి స్వాములనుతప్ప తక్కిన వాటి నన్నింటిని విడిచిపెట్టినామని చెప్పిరి. అట్లు చేయవచ్చునా!యని సన్నిధిలోనున్న వారడుగఁగా, త్రిదండమునువిడనాడితే కదా స్వాములనువిడనాడుదునని సాయించిరి.

౧౭౧ వ వార్త.

ఒక దినమున కోళరి యాళ్వానను వారు భట్టరు సన్నిధికి వెళ్లిదాసునికి హితముఁ దెలియఁజేయుమని విన్నవించిరి. అంతట భట్టరువారు పెరుమాళ్లవైపుచూచి వీనివైపున్ను చూచి (పెరుమాళ్ళను ఆశ్రయింపుమని కనుసంజ్ఞచేసి) యూరకుండఁగా, అతనికి విశ్వాసము గలుగకుండుటఁగని "వృథైవ భవతోయాతా భూయసీ జన్మసన్తతిఃతస్యామన్యతమం జన్మ సంచిన్త్య శరణంవ్రజ" (వృథాగా అనేకజన్మములను గడపినావు. వాటిలోనెద్దియైన ఒక జన్మమును తలంచుకొని శరణాగతిని చేయుము) అను శ్లోకమును సాయించిరి.

౧౭౨ వ వార్త.

సుకృతదుష్కృతములు రెంటిలో ప్రధానంబులు క్రమముగ ఆత్మసమర్పణమును, ఆత్మాపహారమును. వీటికంటెను మించిన సుకృత దుష్కృతములు క్రమముగ ఆత్మాపహారమును పోగొట్టి ఆత్మసమర్పణమును చేయించిన ఆచార్యుని విషయమున కృతజ్ఞతయును, కృతఘ్నతయును.

౧౭౩ వ వార్త.

తిరుక్కోట్టియూర్ నంబిగారు ఉత్సవ సమయమున శ్రీరంగమునకు వేంచేసినప్పుడు, తిరుమాలైయాండాన్ అను వారినివెంటబెట్టుకొని శ్రీరామానుజులవారి మఠంబునకువేంచేయఁగా, శ్రీరామానుజులవారును దండము సమర్పించి, స్వాగతమొసంగిరి. అంతట నంబిగారు శ్రీతిరుమాలైయాండానువారి సన్నిధిని తిరువాయ్ మొళియొక్క యర్థమునఁ దెలిసికొనుమని శ్రీరామానుజులవారితోఁజెప్పి, వారిని తిరుమాలైయాండాను వారికి యొప్పగించి తాము స్వగ్రామమున కేతెంచిరి.

అంతట తిరుక్కోట్టియూర్ నంబిగారు మరల శ్రీరంగమునకువేంచేసినప్పుడు తిరుమాలైయాండానువారియొద్దకువచ్చి తిరువాయ్ మొళికర్థమును సాయింపక యేల నిలిపి వేస్తిరని యడుగఁగా, దానుండు శ్రీ యాళవందారులు సాయింపఁగా వినినట్టి యర్థము కాక, శ్రీరామానుజులు విశ్వామిత్రసృష్టివలె వేఱొక్క యర్థమును కల్పించి చెప్పుచున్నందున, నిలిపివేస్తినని బదులుచ్చిరి.

అయితేవీరు చెప్పిన యర్థమెద్దియని నంబిగారడుగఁగా "అజీయాక్కాలత్తళ్ళై" అనుపాశురము ఉపకార స్మృతిని

తెలువునట్టిది యని చెప్పినారనిరి. ఆయర్థమునుగ్గు శ్రీయా
ళవందారులు సాయింపఁగా నేను వినియుంటినని నంబిగాను
బదులుచెప్పిరి. అంతట నంబిగారు, శాంటీపునివద్ద శ్రీకృష్ణుండు
అధ్యయన మొనర్చినట్లు సుమీ! మీవద్ద రామానుజులు సిరు
వాయ్ మొళియర్థమునువినుట, ఆళవందారుల మనస్సునఁనున్న
ట్టి యర్థముతప్ప వేఱొక్క యర్థము వీరికెన్నటికినిస్పృహిం
పనేస్పృహింపదని యెఱుంగుము, మీరిప్పుడు వారికి తెలియని
దానిని తెలుపుచున్నామని యనుకొనకుము అనిచెప్పినవార
యిరి. కావున ఆచార్యుని ఆత్మగుణములును, దేహగుణములు
ను భేదముఁలేకుండ అన్నియును శిష్యునికి ఉపాదేయంబులని
యెఱుంగునది.

౧౨౪ వ వార్త.

ఒకదినమున పిన్బళకియ పెరుమాళ్ జియ్యరువారికి శరీర
ములో స్వస్థత లేనందున వారు పరుండియుండి, తమకంతరంగు
లగు శ్రీవైష్ణవులను పిలిపించి నేనుఇప్పుడు పరమపదమునకుఁ
బోకుండ, ఆలస్యమును సహించియుండి ఇంకను కొంతకాల
మిచ్చటనే యుండునట్లు, "ఏఱాపోలెత్తల" అనియు "ఆళ్వీ
రెమ్మిచ్చెజ్గు" అను తిరువాయ్మొళిపాశురములను భగవత్సన్ని
ధిని విన్నవించుడని చెప్పిరి. వారున్ను అట్లే యొనర్పఁగా,
జియ్యరువారి శరీరము పూర్వమువలెనే స్వస్థపడెను.

కొంతమంది శ్రీవైష్ణవులు ఈసంగతిని విని వారియాచార్య
లగు నంబిళ్ళగారి యొద్దకేఁగించి, దండము సమర్పించి జ్ఞాన
వృద్ధులును, వయోవృద్ధులునగు జీయ్యరు వార్తను చేసినారని

విన్నవించి, ఈలాగున చేయుట వీరి స్వరూపమునకుఁ దగునా? యని యడిగిరి.

అంతట నంబిళ్ళగారు జీయ్యరువారి యభిప్రాయము తమకుఁ దెలియదనియు, సర్వశాస్త్రములఁ దెలిసివానరు పిళ్ళైయెంగళాళ్వారు. కావున, వారినడుగవలసినది యనిచెప్పిరి. అంతట వారు ఎంగళాళ్వారినడుగఁగా, వారు ఇంకను శ్రీరంగనాథునిసేవింపవలయునను తలంపువలనఁ గావచ్చునని చెప్పఁగా, నంతట వీరు ఈసంగతిని నంబిళ్ళగారితో విన్నించిరి. అంతట నంబిళ్ళగారు ఇదిబాగున్నది. కాని తిరునారాయణపురపు అరయరు గారినడుగ వలసినదియనిచెప్పఁగా నంతటవారు అరయరుగారితో యీసంగతిని విన్నవించిరి. ఆరంభించిన కైంకర్యములు కొనసాగనందున కాబోలు వారిట్లు ప్రార్థింపమని చెప్పినారనిరి. అంతట శ్రీవైష్ణవు లీసంగతిని నంబిళ్ళగారి సన్నిధిని మనవిచేయఁగా, వారును కానిమ్ము, ఈ విషయమును అమ్మంగిఅమ్మాళు నడుగుమనిరి. నంబిళ్ళగారి గోష్ఠిలోనున్న వారైవారుసాయింపఁగా భగవద్విషయమునుసేవించువారికిన్ని పరమపదము రుచించునాయని అమ్మంగియమ్మాళు చెప్పఁగా, నంతట వారీ విషయమును మరల నంబిళ్ళగారితో విన్నవించిరి. అంతట వారు పెరియముదలి యూరినడుగుమనఁగా, వారును శ్రీరంగనాథుని ఎట్టని తిరుముఖమండలమును, కస్తూరితిలకమును, పరమపదమున సేవింపక పోతినేని, వేఱొకమార్గమున విడనాడి మరల యిచ్చటికి రానా? యని కదా భట్టరు సాయించుదురు. అట్లే వీరును పెరుమాళ్లయొక్క తిరుముఖ

మండలమును కస్తూరి తిలకమునున్న విడిచిపోవుట కిష్టపడని వారు కావచ్చును అని తెలిపిరి.

నంబిళ్లగారు వీరుచెప్పిన దంతయును విని, జియ్యంగువంక చూచి, చిరునవ్వుతో భవియన్నియును మీ అభిప్రాయముతో నేకీభవించునా? యనియడుగగా, వీటిలోనొక్కటియును కాదని బదులుచెప్పిరి. అయితే మీయభిప్రాయ మెద్దియో తెలుపుండనియడుగగా, జియ్యరుగారు స్వామీ! దేవరవారు సర్వజ్ఞులగుటంజేసి తమకు తెలియనిది లేదు. అయినను, దాసునిమూలముగా దానిఁ దెలియపఱచ వలయునని దేవరవారు తలచినట్లయిన, విన్నవించెదను. "దేవరవారు తిరుమంజనశాలలో వేంచేసియుండి జలకమాడి పవిత్రమగు వస్త్రమును అవనరముకుగూడ కట్టుకట్టుకొని, పచారుచేయునప్పుడు కొంచెముగా చెమటపట్టిన తిరుమఖమండలముయొక్క సేవను, అప్పుడు చామరముచేయు కైంకర్యమునున్నవదలి పరమపదమునకుఁ బోవుటకు దానుని కిష్టము లేకపోయెను" అని విన్నవించిరి. ఈవిషయమును విని నంబిళ్లగారును, స్వాములందఱును ఈ విభూతిలో ఈశతీరముతోనుండ, యిట్టియైశ్వర్య మెన్నరికి కలుగఁగలదని మిక్కిలి యానందించినవారయిరి.

గడిగె వార్త.

నంజీయరు గారు భట్టరువారి సన్నిధిని ఆశ్రయించిన పిమ్మట, ఒకనాడు తమచేతిలోనుండి బంగారపు వస్తువు నొక దానిని తీసి భట్టరువారి శ్రీపాదసన్నిధి నుంచి, దండము సమర్పించిరి. భట్టరువారు దానిని చేతిలోనుంచుకొని వీరిముఖము వంక చూచిఁ, "నేనిచ్చిన ద్రవ్యమునందాశగల వీరు ఉపదేశిం

చిన జ్ఞానము మనలను సంసారమునుండి కడతేర్చునట్టిది యగునాయని మీరు మనస్సున తలంచున్నారా? ఏమి? అని యడిగి వారితో నిట్లు సాయించిరి.

పాముకరిచి చనిపోయిన రాజకుమారునికి అగ్నిసంస్కారము జేయునప్పుడు మంత్రౌషధములను గుర్తెఱింగిన వాడొక్కండునచ్చి, నీ కొడుకును బ్రతికించెదను నీరాజ్యమును నాకిమ్మని యడిగినను, యిచ్చివేయు నంతటి పుత్రవాత్సల్యము గల రాజుతో ఆపిల్లవానిని బ్రతికించినందులకు ఒకపిడిచెడు అన్నముపెడితే చాలుననుచు ప్రకృతి వశమునుండు వారందఱును భుజించునట్టి యన్నము విషయమున ఈతని కీచ్ఛయున్నందున ఈతనిమంత్రౌషధములకుగల విషనివారణశక్తికెద్దియైన లోపము గలిగినదా! లేదే! అట్లే అందఱును అపేక్షించునట్టి అర్థకామముల విషయమున మాకున్న అపేక్షయున్నను, మేము ఉపదేశించునట్టి జ్ఞానమునకు సంసారబంధమును కోసివేసి పురుషార్థము నొసంగునట్టి శక్తికెట్టి లోపముండదని తలంచుమని సాయించిరి.

కావున ఆచార్యునికి గాని, వేఱొక శ్రీవైష్ణవునికి గాని ఇతర సంసారులకు వలెనే దేహయాత్రకుగాను అర్థకామముల యెడల ప్రీతియున్నట్లయిన, వీరినిసిన్న ప్రకృతివశ్యులగు సంసారులతోఁ బాటు తలంపకూడదు. అది యెట్లనిన ''కామోపభోగపరమా మేతావదితి నిశ్చితాం'' అన్నట్లు సంసారులు అర్థకామములే పురుషార్థమని తలంచి యుందురు. జ్ఞానులన్నవో, శరీరావసానమువరకును ''సదృశంచేష్టతే స్వస్యాః ప్రకృతేః జ్ఞానవానపి'' (జ్ఞానవంతుండైనను ప్రకృతి కనుగుణము

గా ప్రవర్తించును) అన్నట్లు ప్రకృతికనుగుణముగ వర్తించుమని.

౧౨౬ వ వార్త.

ఒకదినమున భట్టరువారి జ్యేష్ఠకుమార్తె నంజీయరు మఠమునకుపోయి ఏదో యొకమందాకున్నదా? యని యడుగగా, అప్పుడు ముంగిటిలోఁజూచి కానఁబడనందున లేవని చెప్పి, పంపి, అటుపిమ్మట, వెతకి చూచినప్పుడు, వాటినొకకుండలోఁ జూచి వెంటనే తమ వడిలోపెట్టుకొని వేంచేయఁగా, వీటినెవ్వరిచేతి కైనా యిచ్చి పంపకూడదా? మీరే స్వయముగ తీసుకొని రావలయునా? అని భట్టరుగారడుగగా, అప్పుడు లేవని చెప్పి పంపిన మహాపాపి కిట్టివేళొక్కనిని పంపుటకును యోగ్యత కలదా? యని నంజీయరు సాయించిరి.

ఆచార్యుని పుత్రపౌత్రాదులు సయితము ఆచార్యుని వలెనే యాదరింపవలసిన వానిని యిందువలన యేర్పడు చున్నది.

౧౨౭ వ వార్త.

భట్టరువారు కుటుంబసహితముగ కూరకులోత్తమునందు నివసించునప్పుడు (వారిబిడ్డలు కొన్ని పుష్పములఁ గొనిపోవుటచే కాబోలు) తిరువనందన వనమున ఏదో యొక పుష్పమునష్టము గలిగినదని దానిని పాలించునట్టి యేకాంగులే యనుమానింపఁగా మాట్లాడినారను సంగతిని నంజీయరుగారు విని, అయేకాంగులను పిలిపించి "నేను పెరుమాళ్ల తలలోని కంపు పోవలననియా తిరువనందన వనమును ఏర్పాటుచేసితిని? భట్టరువారి కుటుంబము ఇష్టము వచ్చినట్లు ఉపయోగపఱచుకొన వలయునని కదా! తిరువనందనవనమను వ్యాజమున దీనిని యేర్పాటు చేసితిని" అని సాయించిరి.

౧౭౮ వ వార్త.

తూవి యింపుళ్లు అనువారు అవతరించినారని నంబిళ్ల గారి సన్నిధని కొందఱు విన్నవింపఁగా, అప్పుడు సన్నిధిని సేవించుచున్నట్టి తిరుప్పేరాచ్చానను వారి వైపు చూచి ''నా కొక అన్నగారు అవతరించినారు'' అని సాయించిరి.

౧౭౯ వ వార్త.

నంబి తిరువళుతినాడు చాసులు అనువారు పరమపదించునప్పుడు, వారిని సేవించుటకై వచ్చిన శ్రీవైష్ణవులయెడ్వగా, ''చచ్చిపోయ్యేవాఁడను నేను యెట్లాగో చచ్చి పోతున్నాను శ్రీపరాశరభట్టవారు కాలక్షేపము సాయింపఁగా, వినుచుండు నట్టి భాగ్యముగలమీరేలయేడ్చెదరు'' అనిసాయించినారని నంబిళ్లగారు సాయించుదురు.

౧౮౦ వ వార్త.

కాంచీపురమునందు ఒక భాగవతుల కుటుంబమున జన్మించినఒకమూగవాఁడు అయిదారు సంవత్సరములు మూగవాఁడుగా నుండి, ఆటుపిమ్మట, రెండు మూఁడు సంవత్సరములు యెవ్వరికిని కనపడకుండ పోయి, తరువాత వాఁడు అందఱివలెనే మాటలాడుచు వాఁగా, ఈ వింతను చూచుటకై అందఱును గుమిగూడి ''మూగవాఁడా! ఇంతకాలమెక్కడికి పోయినావు'' అనియడుగఁగా, అతండు నేను శ్రీరంగమునకి పోయివచ్చినానని చెప్పెను. అచ్చటి విశేషంబెట్టి? యనియడుగఁగా, సేనైముతలియారు శ్రీరామానుజులుగా నవతరించినారు అనిచెప్పెను. అటుపిమ్మట వాఁడు ఎన్నఁడును కనపడనేలేదని సేనాపతి జియ్యరుగారు సాయించుదురు.

యాదవ వార్త.

శ్రీకానూనుజులవారు యాదవప్రకాశుల వద్ద చదువు కొనుచున్నప్పుడు, ఆ దేశపురాజు యొక్క పురోహితుడు బ్రహ్మరాక్షసి పట్టుకొనగా, ఈ సమాచారమును యాదవ ప్రకాశులకు తెలియపఱచిరి. అంతట అతండు "యాదవప్రకాశుడు వెళ్లిపొమ్మన్నాడు" అని చెప్పుండని సమాచారముపంపగా "అచ్చటినుండిఅతనినే వెళ్లిపొమ్మన్నాను" అనిచెప్పుండనిబ్రహ్మరాక్షసి బదులుచెప్పెను. అంతట యాదవప్రకాశులు మక్కిలి కోపగించుకొని, శిష్యులనుకూడ పిలుచుకొనిపోయి, మహామంత్రమును జపించుచు ఆ బ్రహ్మరక్షస్సుముందఱ నిలువగా, బ్రహ్మరక్షస్సు ముడుచుకొని యున్నట్టి కాళ్ళను జాచి "రారా! అరే! యాదవప్రకాశా! నీవు జపించుచునట్టి మంత్రమును నే నెఱుంగనా? యనుచు ఆమంత్రమునున్ను చెప్పి, ఈమంత్రములకా నేను పోదును! నీవు నీజన్మమునున్ను ఎఱుంగవు. నాజన్మమును న్ను ఎఱుంగవు అని చెప్పగా, యాదవప్రకాశుండు నీవు సర్వజ్ఞుండుగా గానవచ్చుచున్నావు. నీజన్మమెట్టిదో, నాజన్మమెట్టిదో తెలుమా! యని యడుగగా, నంతట బ్రహ్మరక్షస్సు యిట్లనియె.

నీయొక్క జన్మంబెట్టియనగా— మధురాంతకమున చెరువువద్దన ఒకపుట్టలో ఒక ఉడుముగానుంటివి. తిరుపతియాత్రకుగాను అనేకులు ఒకజట్టుగాచేరి పోవునప్పుడు కొందరు శ్రీవైష్ణవులుఆచెరువులోస్నానముచేసి, అచటనేపంటచేసికొనిభుజింపగా, విస్తళ్లక్రిందపడిన ప్రసాదమునున్ను తీర్థమునున్ను లభించితిని. అందువలన నీవు విద్వాంసుడుగా జన్మించినావు. ఇక

నాజన్మమో, నేను బ్రాహ్మణుండను. యజ్ఞము నొనర్చితిని. మంత్రలోప క్రియాలోపముల మూలముగ బ్రహ్మరక్కసుగా జన్మించితి ననెను,

అంతట యాదవ ప్రకాశులు నీవెట్లు పోయెదవని యడుగగా, నీ విద్యార్థులలోనొక్కరు అనంతగరుడ విష్వక్సేనాది నిత్యసూరులలో నొక్కరని శ్రీరామానుజుల వారిని జూపించి, వారికి దండము సమర్పించి, వీరుపొమ్మంటేపోయెదనగా, ఇళయాళ్వారే, మీరు పొమ్మని చెప్పండని యాదవప్రకాశు లడిగెను. అంతట శ్రీరామానుజులవారు "నీవుపోయినట్లు గుర్తేమని యడుగగా, ఈ గోడను పడగొట్టి పోయెదననిచెప్పి, యాగోడనుపడగొట్టి, వెళ్లిపోయెను. అంతట యాదవప్రకాశులు "మీరు సర్వజ్ఞులుగా నున్నారే" యనుచు శ్రీరామానుజులవారిని మెచ్చుకొని మఠంబునకేతెంచిరి.

ఇతి గురు వార్త.

ఆనందాళ్వా శిష్యులగు కొండఱు శ్రీవైష్ణవులు పట్టణములలోనుండి తిరుమల యాత్రకుగాను పోవుచు, మార్గమధ్యమున, వళర్తా మంగలముడయా అనువాని అరుగు మీద విశ్రమించిరి. అంతట ఆయింటివాడు మీరెక్కడికి పొయ్యేదరనియడగగా, శ్రీవేంకటాచలపతిని సేవించుటకై తిరుమలకు పోవుచున్నామనిరి. అంతట వాడు నేనున్ను వచ్చెదనని వారితోగూడ ప్రయాణమై పోయెను.

వీరు రెండు మూడు మజిలీలుచేసి నప్పుడు ఈతనిని తమతో రాకుండ తమకుశామె యుండుటంజేసి యతండు సన్ను శ్రీవైష్ణవునిగా జేయుండని వారిని మిగుల ప్రార్థించినను

వారేమిన్ని చదులుచెప్పక, తిరుపతికిపోయి శ్రీయానందశ్వా
ను సన్నిధిని దండము సమర్పించి సేవించుచుండ, అంతట
ఆనందాశ్వానువీరొచ్చినపనిని విచారించి, వీరితోముచ్చటించి,
కొండపైకి పోజాలరా యని యడుగగా, ఈ సందర్భమున
ఈతండు నన్ను స్వామిసన్నిధిని యాశ్రయించునట్లు చేయమని
ప్రార్థించెను. ఈమాటను శ్రీఆనందాశ్వానుగారు విని వాడేమి
చెప్పుచున్నాడని వారినడుగగా, దేవరవారి నాశ్రయింపగోరు
చున్నాడని విన్నవించిరి.

అంతట వారు వానిని పిలిచి నావద్ద హితముఁ దెలిసి
కొనవలయువనెడి తలంపు కద్దా!యనియడిగిరి. స్వామీ! దేవర
వారు నన్ను కడతేర్ప వలయునని యతండు ప్రార్థింపగా, నా
వద్ద హితముఁ దెలిసి కొంటివేని, నీయైశ్వర్యము నిన్నువిడిచి
పోవునని సాయించిరి. అదిపోతే మంచిదేయని యతండువిన్న
వించెను. అట్టయినచో, నేనుపొందునట్టిలోకమునుపొందగలవని
చెప్పి హితోపదేశంబుల నొసంగినతోడనే వచ్చినెన్ను పాలు
పట్టగా నిట్టగా తలవంచునట్లు, శరణాగతియనునది యీతని
మనస్సున నాటగానాటగా, ఈతండు తనపంటిమీద నున్నట్టి
బంగారపుఆభరణములన్నింటిని ఆచార్యదక్షిణగా నొసంగి,
స్వగ్రామమునకు వచ్చినతోడనే, ఈతండు శ్రీవైష్ణవుండయి
నాడని యాప్రాంతాలలో నుండు అనేకమంది శ్రీవైష్ణవులు దర్శనా
ర్థము రాగా, వారిని సేవించి వారిని సన్మానించటకై వారి
కేంగావలసిన వాటి నొసంగునప్పుడు, ఈతనితల్లితండ్రులు ఈత
నిని పిలిచి ఐశ్వర్యులవగానే యున్నట్టి బ్రాహ్మణులు వేంచేసి
నొసంగు సన్మానమునే సంతోషించి పోవుచున్నారు నీవు

యొనర్చినట్టి ధర్మముకు అట్టిపేట్టుట మావల్లకాదు. నిన్ను నమ్మినవారి యున్నట్టి మాకున్న యేమైన యిచ్చెదవా యని యడిగిరి.

అట్లేయెనర్చెదనని తనకుగల ద్రవ్యములో కలాకొంచ మిచ్చి, వీరికిన్నియిచ్చి, తానున్నధనదేహయాత్రకుగాను కొంచ ముంచుకొని, ఆళ్వారులప్రబంధంబుల నన్నింటినిచదివిస్వరూప జ్ఞానముకలిగి పైసంవత్సరము తిరుపతికిరాగా, ఆనందాళ్వాను మీయైశ్వర్యమంతయును మిమ్ములను విడిచిపోవునని నేను మొట్టమొదటనే చెప్పియుంటినే యని సాయించిరి.

అంతట యీతండు "స్వామీ! అప్పుడు దేవరవారు నావద్ద హితముగా దెలిసికొంటివేని నేను పొందిన దేశమును పొందగలవని సాయించి యుంటిరి. దానినే ధనముగాదలంచి ముడివేసికొని యున్నాను. ఇప్పుడుండే యైశ్వర్యము నిన్ను విడిచిపోవునని సాయించియుంటిరి. అది ప్రత్యక్షముగానే జరిగి యున్నందున, దేవరవారి కైంకర్య మనుకొంటినని విన్నవింపగా, ఇక నీవు మా సన్నిధియందే యుండమని యానంద ళ్వానుగారు సాయించిరి.

౧౧౩ వ వార్త

ఒకదినమున పెమాళ్లు శ్రీకూరత్తాళ్వానుకు ప్రత్యక్ష మై మీకు కావలసిన దంతయును నేను ఇవ్వతలంచుకొని యున్నాను. కావున మీకోరికేమిః అని యడిగిరి. అంతట కూరత్తాళ్వారులు యింతకుముందే నాకంతయు సొసంగియు న్నారే! యని విన్నవింపగా, అది కాదు. ఇప్పుడు ఎద్దియైన కోర వలసినదని యడిగిరి. అంతటకూరత్తాళ్వారులుదానుతో సంబం

ధములగల వారందఱును పరమపదము పొందవలయునని విన్న
వింపఁగా, అట్లేయొసంగి నామనిరి. శ్రీరామానుజులవారు ఈ
సంగతిని వినినతోడనే కాషాయ వస్త్రమును పైకియెగరవేసి
నృత్యమాడఁగా, నిదియేమని పన్నిధిని యున్నవారడుగఁగా,
మనకు శ్రీకూరత్తాళ్వారులతో సంబంధ మున్నందునమనము
పరమ పదమును పొందగలమని సాయించిరి.

౧౫౩వ వార్త.

ఒక దినమున శ్రీరామానుజులవారు అభయప్రదాన
మును (శ్రీరాములవారు శ్రీవిభీషణాదులకు అభయము నిచ్చిన
విషయమును) గూఱించి యుపన్యసింపుచుండఁగా, పిళ్ళైయు
రంగావిల్లి దాసులు గోష్ఠిలోనుండి బయిటికివచ్చి శ్రీవిభీషణుల
వారు స్వాభిమానమును విడిచి, శ్రీరామచంద్రుని "సర్వలోక
శరణ్యాయ రాఘవాయ" అన్నట్లు శరణుజొచ్చఁగా పెరు
మాళ్లనేన రాళ్లు కర్రలు తీసికొని వీరిపైవండెత్తి పోయినది.
ఇట్లుండ, మనమేమి చేయఁగలము! అని భయపడఁగా, పోకచెట్లకు
నీరుఉన్నట్లయిన, కొబ్బరిచెట్టుకుతక్కువేమి! నాకుపెరియనంబి
ఉన్నారు మీకు నేను ఉన్నానని శ్రీరామానుజులవారనిరి.

౧౫౪వ వార్త.

శ్రీరామానుజుల వారును శ్రీయాళవందారుల వారును
వీరి యుభయులలో నెక్కువ యెవరని కొందఱు స్వాములు
కూరత్తాళ్వారుల నడుగఁగాఁబోక రాత్రియంతయును విచారించి
పెరుమాళ్లు పిరాట్టి వీరియుభయులలో నెవ్వరెక్కువ! శరణా
గతుని విడనాడనని పెరుమాళ్లు చెప్పియున్నాడు. "నకశ్చిన్నా

పరాభ్యతి" (తప్పుచేయుని వాడెవ్వడును లేడు) అనిపిరాట్టిచెప్పి యున్నది ఇదియే వీరియుభయులకుఁగలతారతమ్యమనిచెప్పిరి.

౧౮౫ వ వార్త

ఒక దినమున శ్రీరామానుజుల వారును తక్కిన స్వాములును వేంచేయుచుండఁగా, పెరియనంబిగారు వచ్చి దండము సమర్పించిరి. శ్రీరామానుజులవారు ప్రత్యభివాదము నాచరించుచు పోఁగా, ప్రక్కనున్న స్వాములు ఇది యేమిటి? యని యడిగిరి. వారి యిష్టము ననుసరించుచు పోవుటయే కదా! మన స్వరూపంబని శ్రీరామానుజులవారు బదులు చెప్పిరి.

౧౮౬ వ వార్త

అనంతరము, ఆ స్వాములు పెరియనంబిగారి సన్నిధికి వెళ్లి యడుగఁగా, శ్రీరామానుజులవారు స్వాముల గోష్టితోఁ గూడ వేంచేయుచుండఁగాచూస్తే శ్రీయాళవందారులును స్వాములును వేంచేయుచున్నట్లు తోచినందున, దండము సమర్పించితినని చెప్పిరి. అంతట స్వాములు మీరుచెప్పినది యంనులకుఁగారణముకాదని విన్నవింపఁగా, ఆళవందారులకు పిమ్మట అట్టియోగ్యత శ్రీరామానుజుల వారికే గలదు. వేఱొక్కఁటికి లేదు. ఒక్కరికి దండమి సమర్పింప యోగ్యతయున్నందున అందును బట్టి వేఱొక్కఁటికి దండము సమర్పించుట యని సాయించిరి.

౧౮౭ వ వార్త.

శ్రీరామానుజులవారు తెల్లవస్త్రములను ధరించుకొని, పైదేశమునకు పోయినప్పుడు, వీరి యుపన్యాసములను విని యందఱును ఆశ్చర్యపడఁగా, నంతట వీరు నా పరమాచార్యులు పాయించినదానిని విని చెప్పినాను ఇంతియే. వారిని కంటెతోఁ

జాతియుంటినట్లయిన, పరమపదమునకు సోపానములను కట్టి యుందునని సాయించిరి.

ఇరవ వార్త

సర్వేశ్వరుండే నమ్మాళ్వారులుగా నవతరించినాడని శ్రీ యాళవందారులు సాయించుచుందురు. నిత్యసంసారులలో నొక్కరిని ఉభయవిభూతి విలక్షణునిగా సర్వేశ్వరుం డొనర్చినాడని యెంబెరుమాన్లు సాయించుచుందురు.

ఇరువ ఏవార్త.

తిరుమాలై యాండాన్ అను వారి సన్నిధియందు శ్రీ రామానుజులవారు తిరువాయ్మొళి యర్థమును సేవించుచుండు సమయమున, శ్రీ యాళవందారు లివ్విధముగ ఈపాశురార్థమును సాయించినారనుచు వారు నిర్వహించిన తావులను తప్ప, తక్కిన తావుల నంతటను శ్రీరామానుజులవారు దీని కివ్విధమున అర్థము కాకూడదా? దీని కివ్విధమున అర్థము కాకూడదా? అని యడిగినప్పుడెల్ల ఇవ్విధమున శ్రీయాళవందారులు సాయించి యుండలేదని వారు బదులుచెప్పుచు, ఇవ్విధమున కాలక్షేపమును జరుపుచువచ్చిరి. ఇట్లు జరుగుచుండగా, "అతియాక్కాలత్తుళ్ళే" (తి.వా.౩-3-3) అను పాశురమునకు "ఱుద్ధి తెలియని కాలమునందే సంబంధజ్ఞానమునుగలుగఁజేసి, అట్లు కలిగిన జ్ఞానమును నశింపఁజేయునట్టి శరీర సంబంధమును ఇంకను ఉంచినావే?" యని దుఃఖముతో శ్రీ నమ్మాళ్వారులు యిట్లు సాయించినారని తిరుమాలైయాండానుగారు ఈ పై పాశురమునకు అర్థమును సాయింపఁగా, నంతట శ్రీరామానుజులవారు దీనికిముందు పాశురముల

యుండును దీనికి వైపాతురములయందును అభ్యారులు ఆనందముతోనుండగా, మధ్యను అకస్మాత్తుగాదుఃఖపడుచున్నారనుట యంత పొసగదు. దీని యర్థము యిట్లుండ గలదు. "అజ్ఞానహేతువగు గొప్పసంసారములోబడియున్నట్టి దానుని జ్ఞానము గలుగునట్టి తరుణము రాకముందే, కైంకర్యమున ప్రీతిగలవానినిగా జేసినావు" అనుచు ఇచటనున్నుడుపకార స్మృతినే సూచించినారని శ్రీ రామానుజులవారు విన్నవింపగా, ఇదివిశ్వామిత్రసృష్టివలెనున్నది. శ్రీ యాళవందారులయొక్క యర్థమును సూచింపగా, నేనెన్నడును వినియుండలేదనిచెప్పి తిరుమాలై యాండానువాసు ఆరోజుమొదలుకొనితిరువాయ్ మొళియొక్క యర్థమును సూచించుటను మానివేసిరి.

గోష్ఠీపూర్ణ వార్త.

శ్రీ రామానుజులవారు తెల్ల వస్త్రములను ధరించుకొని పై దేశమునకు వేంచేసినప్పుడు, తిరుమల నల్లాన్ అనువారి శిష్యులగు కొందఱు కిరాతులు పొలమునాగుచేయుచుండగా శ్రీరామానుజులవారిని వెతకుటకై వచ్చినశ్రీవైష్ణవులొక్కరు అచలనుండు పర్వతమునకు క్రిందుపైపుగ విశ్రమించి యుండెను. కిరాతులు వారి తిరుమణికాష్ఠమును చూడగానే మీరు యెక్కడనుండి వస్తున్నారని యడుగగా, శ్రీరంగమునుండి వస్తున్నానని యా శ్రీ వైష్ణవుండు బదులు చెప్పెను. అంతట ఆ కిరాతులు శ్రీరామానుజులవారు సుఖముగా వేంచేసి యున్నారా? శ్రీ రంగనాథుండు సుఖముగా వేంచేసియున్నాడా? అని యడిగిరి. అంతట ఆ శ్రీవైష్ణవుడు శ్రీ రామానుజులవారిని వీరేమి యెఱుగుదురు? శ్రీరంగనాథుని వీరేమి

యెఱుగుదురు? అని తనలో తానను కొని, శ్రీరామానుజుల వారు తెల్లవస్త్రములను ధరించుకొని యే దేశమునకో వేంచేసినారు. ఎక్కడ వేంచేసి యున్నారో తెలియదని బదులు చెప్పెను. ఈ మాట విని వారు మిక్కిలి భేదపడి ఆయుడిసములు భోజనముచేయుటకును మనస్సురాక, ఉపవాసముండిరి.

ఆయవనాటిరాత్రి శ్రీరామానుజులవారు జోరున వర్షముకురియుచుండగా, చలికి తాళజాలక, ఈ కిరాతులుండు కొండ వద్ద దీపము వెలుతురును జూచి అచటికి నన్ను గొనిపోండని స్వాములతో జెప్పగా, స్వాములును శ్రీరామానుజులవారిని అచటికి గొనిపోయి, దారికానక, ఆ గుడిసెలలో నుండువారిని దారి యేపైపని యడిగిరి. అంతట వారు "వీరు బ్రాహ్మణులుగా నున్నారు. చాలకష్టముతో వచ్చి పిలుచుచున్నారు" అనుకొని పడుగిడినచ్చి కంచెకాలును తీసివేసి, యీ దారిని రండని వారిం గొనిపోయి, కట్టుకొనుటకు పొడివస్త్రములిచ్చి వారింతకుముందు ధరించియున్నట్టి తడివస్త్రములను నిప్పుశెగన ఆరపెట్టి, యెక్కడనుండి వేంచేయుచున్నారని యడిగిరి. శ్రీరంగమునుండి వచ్చుచున్నామని వారు చెప్పగా, శ్రీరామానుజులవారు యేమి చేయుచున్నారని వారడిగిరి. మీకు శ్రీరామానుజులవారెట్లు తెలుసునని వీరడుగగా, మేము నల్లాన్ అను వారి శిష్యులము. మా ఆచార్యులవారు మాకు హితమును బోధించినప్పుడెల్ల శ్రీ రామానుజులవారి శ్రీ పాదములనే నమ్మియుండమని నాయించియున్నారు. అప్పటినుండి శ్రీ రామానుజులవారి శ్రీ పాదంబులే యుత్తాకంబాలని నమ్మియున్నామనిరి.

వీరే శ్రీరామానుజులవారని స్వాములు ఉడయవరుని చూపింపఁగా, వారున్న శ్రీ రామానుజులవారికి దండము సమర్పించి, దుఃఖపడుచు నిలువఁబడఁగా, అంతట శ్రీ రామానుజులవారు నల్లాన్ అనుకాలమేఘము ఇక్కడనున్నవర్షించినదా! అని మిక్కిలి సంతోషించిరి.

అంతట కిరాతులు సజ్జకంకులనున్న తేనెనున్నగొనివచ్చి భక్తితో వారికి సమర్పించి సజ్జబియ్యమును తేనెతో కలిపి యారగింపుడని విన్నవింపఁగా, వారు వాటిని యారగించి ఆరాత్రి యచట నిద్రించిరి. మరునాడు పొల్లువారగానే ఆకిరాతులలో నొక్కరిని జతజేసి, సన్నిధి స్వాములలోనొక్కరిని శ్రీరంగమునకు పంపిరి.

అంతట శ్రీరామానుజులవారితోఁగూడ నలుబదియైదు మందికిరాతులు వెంబడించిపోయి వారికొండపైగా దగ్గిరమార్గమున ఒక వేటకాని యింటికిఁ గొనిపోయిరి.

ఆవేటకాఁడు సగులంత వేటాడి ప్రొద్దుగూకగానే భోజనార్థము ఇంటికి వచ్చినతోడనే వీరిని జూచి బ్రాహ్మణులు భుజింపక యుండఁగా, మనము భుజించుట యుచితము కాదని తలంచి, సమీపగ్రామముననుండు ఒక పెద్దమనుష్యుని యింటి వద్ద కావలసి నన్ని సామగ్రులను సిద్ధముచేయించి, వీరిఁ గొనిపోయి శీఘ్రముగ ఆరగించుడని చెప్పి వెళ్లిపోయెను.

వారు అచట భుంజుటకు వెనుదీయుచుండఁగా, ఆయింటి యిల్లాలువచ్చి "మీరు భుజింపరా!" అని యడిగెను, మేము భుజింపమని చెప్పిరి. మీకేల సందేహపడెదరు. నేను నున్ను శ్రీ రామానుజులవారి శ్రీపాదములను ఆశ్రయించిన

దానినే యని చెప్పగా, నీవెట్లు శ్రీ రామానుజులవారి నాశ్రయించితివని వారడిగిరి. అంతట ఆమె తనవృత్తాంత మును ఇట్లు తెలిపెను.

ఒకప్పుడు యీదేశమున వర్షములు లేకపోయెను. అప్పుడు శ్రీరంగమునకువచ్చి నేనున్ను నాభర్తయును, అచట ఒకయింటి మిద్దెమీద కాపుర ముంటిమి. అక్కాలమున శ్రీ రామానుజులవారు యేడు ఇండ్లలో మాత్రము మధూకరమును గొనిపోవు చుందురు. వీరు తిరువీధిలో వేంచేయునప్పుడు, అకళంగ నాట్టాళ్వాళ్ మొదలగు గొప్పగొప్ప స్వాములు వీరిని సేవించుచుందురు. వీరు మధూకరముగొనిపోవుటకై మేము కాపురమున్న యింటికి రాగా, నేనున్ను మిద్దెమీదినుండి క్రిందికి వచ్చి ముంగిటిలో దారికడ్డముగా నిలువబడగా జూచి శ్రీరామానుజులవారు ఏబిడ్డా! ఇదేమిటి! అని యడిగిరి. స్వామీ! మహారాజులును గొప్పగొప్ప స్వాములును మీ పాదములపై బడుచుండ, మీకేల మధూకర మెత్తుకొనియెదరని నేను అడిగితిని. వారికి నేను భగవద్విషయములలో కొన్ని వార్తలు చెప్పియుంటిననిరి. ఆ వార్తలను నాకున్ను సాయింపవలయునని విన్నవింపగా, సాయించిరి.

తిరువాత కొంతకాలమునకు మాదేశములో వర్షములుకురిసి మేము మీ దేశమునకు పోవునప్పుడు, వారు ఇంతకుముందు సాయించిన దానిని మరచి పోతినని విన్నవింపగా, నా మనస్సున నాటియుండులాగున వారుమరలఉపదేశించిపోవుమండగా, దాసురాలికి ఆత్మరక్షగాను యిద్దిసొనను కృపచేయవలయునని ప్రార్థించితిని. అప్పుడు తొమక్కాసియున్నట్టి పాదు

కల నొసంగియున్నారు. ఆ రోజుననే మేమున్న బయలుదేరి మాదేశమునకుఁ బోతిమి. మరల వారిసేవను లభించియుండ లేదనెను.

అంతట తమలో తాము కొంచము సేపు యోచించుకొని వంటకమును సిద్ధముచేయుమని చెప్పి, ఈమె చేయునదియం తయును పొంచియుండి చూచుటకై యొక శ్రీ వైష్ణవుని నియమించిరి.

ఈమె పరిశుద్ధముగా వంటచేసి, మునుపు ధరించుకొని యున్నట్టి వస్త్రమును విప్పివేసి,పరిశుద్ధమైన వస్త్రమును ధరించుకొని, లోపలికి పోయి, " ఎంబెరుమానార్ తిరువడికళే శరణం " అని యనుసంధించుకొని, శ్రీ రామానుజులవారి పాదుకలఁ గొని వచ్చి వేంచేపుచేసి, దీపారాధనచేసి, యారగింపుచేసి, బయటికివచ్చి స్వాములకు దండము సమర్పించి, కాళ్లు కడుక్కొని వేంచేయవలసినదని విన్నవింపఁగా, ఇంతకు ముందు పొంచియుండుమని నియమించిన శ్రీ వైష్ణవుని పిలిచి ఈమె ఇంతవరకు యేమిచేయుచున్నదని యడుగఁగా, నంతట ఆస్వామి యిట్లు చెప్పిరి.

ఈమె వంటచేసి ముందున్న వస్త్రమును విప్పివేసి పరిశుద్ధమగు వస్త్రమును ధరించి, చేసినవంటకమును లోపలికిఁ గొనిపోయి, తలుపువేసికొని,ధ్యానము చేయుచుండెను. ఏదో నల్లగా పొడుగుగా నున్నది.అది పెరుమాళ్ళ విగ్రహముకాదని యాస్వామి చెప్పెను.

అంతట ఆమెను పిలిచి నీవులోపల యేమిచేయు చుంటి వనియడుగఁగా, మునుపు, నా కొసంగిన పాదుకలనువేంచేపు

చేసి దీపారాధనచేసి యారగింపుచేసినపిమ్మటనే ప్రతిదినము నేను భోజనముచేయుదును. అట్లే యీరోజుననున్ను యొనర్చి నానని చెప్పెను. అంతట వాటిఁగొనివచ్చి చూపింపుమనఁగా, ఆమె వాటిఁగొనివచ్చిచూపించెను. వాటిఁజూడగా నవియును సరిగానే యుండెను. అయితే అమ్మాయీ! శ్రీరామానుజుల వారొసంగినట్టి యుపదేశమున్ను సరిపోయిననేతప్ప, స్వాములు ఆరగించరు. కావుననది యెద్దియో రహస్యముగా నా చెవులో చెప్పుమని యడుగఁగా, ఆమె యట్లొనర్చెను. అదియును సరిగానే యుండుటఁజూచి, వీరిలో రామానుజులవారున్నారా! చూపుమనెను. ఆమెయును దీపముఁగొనివచ్చి పరిశీలించి చూచి వీరేశ్రీరామానుజుల వారుగా నున్నారు. తెల్లవస్త్రములను ధరించి యున్నందున గుర్తింపజాలక యున్నాననెను. అంతట శ్రీరామానుజులవారునేనే అనిచెప్పఁగా, వారి శ్రీపాదములను పట్టుకొని మిగులచింతించినదాయెను. అంతట రామానుజులవారు ఆమె కన్నీటినితొడిచి స్వాములను జూచి "విదురాన్నాని బుభుజేశుచీనిగుణవన్నిచ" (పవిశుద్ధములును, రుచికరములనునగు పదార్థములను విమలుని యింట భుజించుచున్నాను)అని శ్రీకృష్ణుండు చెప్పినట్లు, ఈమె యొసంగునట్టి భోజనము పావనమునుభోగ్యమునైనది. ఇఁకమీరు భోజనముచేయవచ్చునని సాయింపఁగా, స్వాములందుఱును భోజనముచేసి నిద్రించిరి.

అంతట ఆ యిల్లాలు తళిక ప్రసాదమునుచేర్చి, పాలు పోసి, మిద్దెపై పరుండియున్నట్టి భర్తను లేపి, భోజనముపెట్టి, తాను మాత్రము భుజింపకయుండెను. అంతట ఏలభుజింపవని భర్త యడుగఁగా. శ్రీరంగమునుండి శ్రీరామానుజుల వారును

సన్నిధి స్వామిలును మనయింటికివేంచేసి భోజనము చేయ మనిచెప్పి నిద్రబోవు చున్నారన్నతోడనే, నన్నేమి చెయ్య మంటానని భర్తయడిగెను. అంతట అమెమీరు ఎంబెసమా నారులను ఆశ్రయింపరా? అని యడుగగా, నీతండు రాత్రి యంతయును వాదించి యొప్పుకొనగా, ఈమెయును భోజ నముచేసి, నిద్రించి తెల్లవారగానే శ్రీరామానుజులవారికి దండము సమర్పించి, ఈ రోజున యిచ్చటనే వేంచేసియుండి ఈతనినిన్ను తమ దాసునిగా నంగీకరింప వలసినదియని విన్న వింపగా, వారును అట్లే యొనర్చి ఆగ్రామమున నాలుగయిదు దినములు వేంచేసియుండి, త్రిదండ కాషాయాదులను సంపా దించుకొని, తమ తిరువారాధనమగు శ్రీవరదరాజప్పెరుమాళ్ళ సన్నిధిలోనుంచి దండము సమర్పించి పూర్వములేనే వాటిని శ్రీరామానుజులవారు ధరించుకొనిరి.

౯౬౧ వ వార్త.

సర్వేశ్వరునిఅపేక్షించుటయనగామాటమాత్రము. శ్రీవైష్ణ వులను అపేక్షించుటయనగా, చేతులుపట్టుకొని బ్రతిమాలు నుటవంటిది. ఆచార్యునియపేక్షించుటయనగాకాళ్లుపట్టుకొని బ్రతిమాలుకొనుట వంటిది. "గురుప్రమాణికృతచిత్తవృత్తయః శ్రుతిప్రమాణప్రతిపన్నవృత్తయః అమానినో డమ్బవివర్జితా నరాః తరన్తి సంసారసముద్రమశ్రమం" (ఆచార్యుడు ఉప దేశించినట్లు నడచుకొనువారును, శ్రుతులకనుగుణముగ నడుచుకొ నువారును, డంభాభిమానశూన్యులగు మనుష్యులు సులభ ముగ సంసారసముద్రమును దాటగలరు.)

౧౯౨ వ వార్త.

అన్యశేషత్వమును వదలుకొనుటయు, స్వస్వాతంత్ర్యమును వదలుకొనుటయును అధికారికృత్యము. జ్ఞానమునిచ్చుటయును, జ్ఞానమును వృద్ధి పరచుటయును ఆచార్యుని కృత్యము. పురుషకారముఁ జేయుటయు, కైంకర్యమును వృద్ధి పఱచుటయును పిరాట్టి కృత్యము. విరోధులను తొలగించుటయును, మోక్షము నిచ్చుటయును సర్వేశ్వరుని కృత్యము.

౧౯౩ వ వార్త.

స్వస్వాతంత్ర్యరూపమగు అగ్నిని తొలగించుకొనుట అధికారి కృత్యము. అవిద్యను తొలగించుటయు, దేవతాంతరశేషత్వమును తొలగించుటయును ఆచార్యకృత్యము. చేతనుండు తన పాపములఁ దలంచుకొని సర్వేశ్వరుని యాశ్రయించుటలో లజ్జపడకుండఁ జేయుట పురుషకారకృత్యము. విషయాంతరముల యెడల రుచిని తొలగించుట సర్వేశ్వరుని కృత్యము.

౧౯౪ వ వార్త.

దుఃఖముల పాలు చేయునది ప్రకృతి. దుఃఖముల ననుభవించు వాఁడు జీవుఁడు. దుఃఖితులఁజూచి సహించి యుండ జాలనిదిపిరాట్టి. దుఃఖంబులను పోగొట్టువాఁడు సర్వేశ్వరుఁడు.

౧౯౫ వ వార్త.

ఒక దినమున నంబుజీయగారు పెరుమాళ్లు చంద్రపుష్కరిణి వడ్డున శయనించి యుండుట కభిప్రాయంబెట్టియని భట్టరువారిసన్నిధిని విన్నవింపఁగా, భట్టరు వారిట్లు సాయించిరి "ఓనారాయణా! ఓమణివణ్ణఁడా!" అని గజేంద్రుడు ప్రార్థించిన పిమ్మటనే కదా! సరస్సు వడ్డున వచ్చి వేంచేసినది, ఇచ్చట

శయనించి యున్నది యెంచులకనగా, నేను ప్రార్థించుటకు ముందుగా నన్నుకడతేర్చుటకుగానునేనుచిక్కుపడినపుష్కరణి యందుముందుగానే వచ్చిశయనించి యున్నారు. ఈయర్థమును మీకు వినిపించినది మీరడిగినందు వలన కాదు సుమీ! మీ మూలముగా పెరుమాళ్లు నాయభిప్రాయమును బయలుపఱచిరి.

శ్రీ రంగ వార్త.

బాల్యస్నేహితుండగు ఒకబ్రాహ్మణునికి సంతానములేక యుండి, అటుపిమ్మట ఒకమొగపిల్లవాడు కలిగినసంగతి శ్రీరంగమున కూరత్తాళ్వారులకు తెలిసెను. వేంటనే వారు శ్రీరంగనాథుని సన్నిధికివెళ్లి ఆపిల్లవానికి హితము నుపదేశింపఁగోరి వచ్చి పోయేవారినందఱిని ఆపిల్లవాఁడేమి చేయుచున్నాడని విచారించుచు వచ్చిరి. ఒక దినమున ఆయనభార్య అండాళమ్మగారు జరిగిపోయినదాని కింతయేల! యని యడుగఁగా నేను వానికొక హితమైన దానిని ఉపదేశించినాననిరి. ఆపిల్లవాఁడెక్కడ! మీరెక్కడ! ఇట్లుగూడ చెప్పుట కలదా! అని యడుగఁగా, ఒకడు సంకెళ్లువేయఁబడియుండఁగా సంకెళ్లను విడిపించునప్పుడు, సంకెళ్లు వేయఁబడిన వానితోఁజెప్పి విడిపించుదురా? సంకెళ్లు వేయించిన రాజుతోఁ జెప్పి విడిపించుదురా? అని యడిగిరి. ఆపిల్లవాఁడు ఉపనీతుండు కాఁగానే, శ్రీరంగమునకు వచ్చి శ్రీకూరత్తాళ్వారుల సన్నిధిని యుండెను.

పోకల రాజ్యమునందు శ్రీసాళగ్రామమునకు శ్రీరామానుజులవారు వేంచేసినప్పుడు ఆవూరిలోనున్న వారందఱును వీర శైవులయినందున, వీరిని ఆదరింపక పోయిరి. అంతట శ్రీరామానుజులవారు ముదలియాండానును పిలిచి ఈవూరిలో నంద

ఱును నీళ్లు తెచ్చుకొను రేవునందు కాళ్లుకడుకొ్కొని రమ్మని చెప్పఁగా, వారున్న అచ్లె యొనర్చిరి. మరుదినము ఆ ప్రాంతివారందఱును శ్రీరామానుజులవారి శ్రీపాదములఁ బాశ్రయించిరి. అటు పిమ్మటనే ఆ ప్రాంతికి శ్రీసాళగ్రామమని పేరువచ్చెను.

౧౯౭ వ వార్త.

ఒక దినమున కొందఱు స్వాములు మిళకాళ్వానను వారిఁజూచి, మీరు ప్రక్క ప్రాంతికి పలుమాఱు పోవుచున్నా రెందులకని యడిగిరి. నేను ఆ ప్రాంతికివెళ్లితినేని, భగవద్విషయ ములకు అనుకూలంబులగు కొన్ని వార్తలను అచ్చట నుండు వారికి చెప్పుచుందును. అందుపలన అచ్చటనుండువారు ఈ ప్రాంతివారికి విరోధులుకాకుందురనియు, వారివద్ద నుండి కొన్ని పదార్థములఁ గొనివచ్చి భాగవత కైంకర్యమున నుపయోగ పఱతిచితినేని, వారికొకమంచి కలుగుననియును అచటికి పోవుచుంటి ననిరి. అట్లయిన, వారి పదార్థములు మన కనుకూలించునా? యని యడుగఁగా, నేను అందఱినిన్ని శ్రీమన్నారాయణునితో సంబంధించినవారినిగాఁజూచుదునేతప్ప, ఒక్కరినిన్ని ప్రకృతి సంబంధముగలవారినిగాఁ జూడను. కావున ఒక్కవస్తువైనను నారాయణునితోతప్పవేఱొక్క దానితో సంబంధించినదిగాను నాకు గానఁబడుచుండలేదని సాయించిరి.

౧౯౮ వ వార్త.

ఒక దినమున నడాధూరమ్మాళను వారును అప్పిళ్లానను వారును వీరుఱుభయులును సహపంక్తినిపాటుచేయుచుండఁగా, పెనుఁగూరుపిళ్ల యనువారు సేవించి, దేవరవారి యనుష్ఠాన మును స్వయముగాఁ జూచియుండక, దేవరవారు సాయించిన

దాసినే నమ్మి యుంటిమేని అసత్ప్రవచనము అని విన్నవింపగా, నదాచార్య ప్రసాదము ఉద్దేశ్యమని చెప్పిన దానిలో నంత యును అంతర్భవించి యుండలేదా? అని అనుగ్రహించిరి.

౨౯ వ వార్త.

శ్రీ తిరుకోట్టియూర్ నంబిగారి అన్నగారు పరమ పదించు సమయమున నా గతియేమని తిరుకోట్టియూర్‌నంబి గారినడుగగా, విరజానదికి ఈవల మిమ్ములను నెవ్వరయినను ఎచ్చటినుండి వస్తున్నారని యడిగితే, తిరుకోట్టియూరి నంబి గారి వద్దనుండి వస్తున్నానని చెప్పవలసినది. విరజానదికి ఆవల మిమ్ములను నెవ్వరయినను, మీరు ఎవ్వరు? అని యడిగితే నేను తిరుకోట్టియూర్ నంబిగారి యన్నగారినని చెప్పుమని సా యించిరి.

౩౦ వ వార్త.

భాగవతులుకాని వారిని త్యజించుటయు, భాగవతుల యిన వారిని ఆశ్రయించుటయు, భగవవంతునిచే నంగీకరింప బడుటయు, సాచార్యునిచే నంగీకరింప బడుటయు, స్వయ ముగ తనకున్న జ్ఞానముండి యుండుటయును ఇవియన్నియును ఉండియున్నట్లయినచో, ఈ యాత్మ కడితేరగలదు.

౩౧ వ వార్త.

శ్రీరామానుజుల వారు తిరుకోట్టియూర్ నంబిగారి సన్నిధికి పదునెనిమిది పర్యాయములు పోగా, ఇంకను వినుటకై వస్తున్నాము అని నంబిగారడిగిరి. ఒకతడవ వినిన దానిని రెండు తడవలు వినువరకును వచ్చెదనని శ్రీరామానుజులవారు బదులు చెప్పిరి.

౨౦౨ వ వార్త.

ఒక దినమున నంబిళ్లగారు శ్రీవైష్ణవుండైన వాడు పెరి యముతలియారుకు ముందు నమ్మాళ్వారుల వరకును ఉండి యుండిన ఆచార్యుల నండతీని యేటింగి యుండవలసిన యవ సరము లేదా! యని నంజీయరుగారి నడిగిరి. వాడు అనేకులుగా నున్నారుగాన, వారి నండతీనిన్ని తెలుసుకొని యుండుట దుర్లభము. అంతమాత్రమున ఈతని జ్ఞానముకుగాని, ఫలముకు గాని లోపము గలుగదు. అది యెటువలెనని న, వంశపరంపరలో పితృ, పితామహ, ప్రపితామహులకు వైవారిని మనమెఱుంగక పోయినను, అంతమాత్రమున బ్రాహ్మణ్యమున కెద్దియైనను లోపము కద్దా! యని నంజీయరుగారు సాయించిరి.

౨౦౩ వ వార్త.

ఒకదినమున తిరువాయ్ మొళియందొక తావున అర్థవిష యమున ప్రస్తావము వచ్చినప్పుడు నంజీయరుగారు సాయించిన విధమున కాకుండ, యిప్పిధమున అర్థము కాకూడదా! యని పెరియకోయిల్ వల్లలారు అనువారు అడుగగా, నంజీయరు గారు నేనుచెప్పిన యర్థము బాగుగా నున్నదని తిరుక్కలిక్ట్ర నాసులుచెప్పుదురనిరి. మీ శిష్యులు బాగున్నదని చెప్పినదానిని ప్రమాణముగా నాస్పించుచున్నారే! అది యెట్లని వారడగిరి. అందులకు బాధకమెట్టియును లేదు సుమా! ఒక్కండు దిద్దు బాటగుటలో సదాచార్య సన్నిధినిన్ని, సచ్ఛిష్యసన్నిధికిన్ని భేదము లేదని సాయించిరి.

౨౦౪ వ వార్త.

భట్టరువారు సేతుయాత్రకు వేంచేయునప్పుడు పగలం

తయును దారినడచిన శ్రమవలన ఒకపాదరింటి వద్ద నంజీయరుగారి తొడపైని తలఁబెట్టుకొని నిద్రపోఁగా, ఆరాత్రియంతయును నంజీయరుగారు తొడను కూర్చుండను. తొడను కదల్పకుండనున్న వేంచేసి యుండిరని నంబిళ్లగారు సాయించుదురు.

ఇంగిత వార్త.

శ్రీ రామానుజుల వారు తిరుకోట్టియూర్ నంబిగారి సన్నిధిని శ్రీయఃపతివందారు స్తోత్రమును చాలాకాలముగ కాలక్షేపముచేసి ముగింపఁగా, నంతట నంబిగారు మీకు జ్ఞానమును సంపాదించుకొను విషయమై యెద్దియును చెయ్యవలసినది లేదు. పెరియనంబిగారు సంతోషపడుచున్నట్లు, ఇఁక కోయిల్ తిరువారాధనను చేయుచుండరాదా? యనిచెప్పి, ఆ సందర్భమునఁనే చరమశ్లోకముయొక్క యర్థమునున్ను సాయించి, వారికి సెలవియ్యఁగా, వారును సెలవు పుచ్చుకొని యావూరిలో నుండు కోనేటి వడ్డుకు రాఁగానే, వారు వచ్చుట కాలస్యమైన దనుకొని వారినిసేవింపవలయుననుతలంపుతో ముదలియాండాను అచటికి వచ్చి వారితోఁ గలుసుకొనిరి. అంతట శ్రీరామానుజులవారు "అయ్యో! కొంచము ముందుగా రాకపోతిరే? ఇప్పుడే నాకు చరమశ్లోకార్థమును సాయించి ప్రసన్నముగా వేంచేసియున్నారు. వెళ్లి దండమునసమర్పించిరమ్మ" అనిసాయింపఁగా, నంతట ముదలియాండాను తిరుకోట్టియూరి నంబిగారి సన్నిధికి వెళ్లి, దండము సమర్పించి నిలువబడఁగా, వారు శ్రీరామానుజులవారిచే నంగీకరింపఁబడిన వానిలెనే గానవచ్చుచున్నావనుచు అనుగ్రహించి, చరమశ్లోకారమును సాయించి, నీవు పరివా

రింప వఁలసినవి మూఁడు, వాటిఁజెప్పెదను వినుమనిరి. వాటిని సాయింప వలసినదని యడుగఁగా, విశ్వాసుడననియు, గొప్ప వంశమునఁబుట్టిన వాఁడననియు, శ్రీరామానుజులవారి మేన ల్లుండననియు ఇవియన్నియును ఉద్దేశ్యంబులని తలంచియుండక, శ్రీరామానుజులవారి శ్రీపాదములతోఁగల సంబంధమే యుత్తారకంబని తలంచియుండు మని సాయించిరి. అత్యంత నీచుండనగు నన్నున్ను తమతోఁ బాటుగ ఒక కోనతోఁజేర్చు చున్నారే! యని కన్నీరుకార్చుచు సెలవు పుచ్చుకొని శ్రీరామానుజులవారి యొద్దకువెళ్లిరని నంబిళ్లగారు నాయించుమగు.

తోఁ టాంక వవార్త. ఫ్ట్రా

ఒకదినమున శ్రీరామానుజులవారు తిరుప్పావునందు ''ఉన్దుమతకళిత్ తిఱ'' అనుపాశురమును అనుసంధించు కొనుచు, తిరుకోట్టియూర్ నంబిగారి గడపదగ్గిరకు వెళ్లినప్పుడు ''శీరార్ వళైయొలిప్ప వన్దు తిఱవాయ్ = సౌందర్యమున నతిశయించి యుండు కంకణములు, చేతిగొలుసులు వంకీలు మొదలగు అభరణములు శబ్దించునట్లు నడుచుచువచ్చి తలుపుతీయుమా'' అనుతావును అనుసంధించుకొనుచు రాఁగా, అప్పుడేనంబిగారి కుమార్తె తలుపుతీసికొని బయటికి వచ్చెను. వెంటనే శ్రీరామానుజులవారు ఆమెకు దండము సమర్పించి నిలువబడఁగా, ఆమె వారిని చూడగానే భయపడి యింటిలోకి పరిగిడిపోయెను. అంతట నంబిగారు అదేమి! యనియడుగఁగా, శ్రీరామానుజులవారు నాకు దండముపెట్టినారనెను. అంతమాత్రముకే భయపడ వలయునా! అని చెప్పి, నంబిగారు శ్రీరామానుజులవారు లోపలికిరాఁగానే, ఏమి యిప్పుడు ''ఉన్దుమకళిత్ తిఱ''

అను పాశురమును అను సంధించుకొనుచున్నారా!" అని యడిగినారని నంబిళ్ళగారు సాయించుచుండిరి.

౨౦౭ వ వార్త.

నంబి తిరునారాయణనాము దాసులు ఒకపర్యాయము కణ్ణినుణ్ శిరుత్తాంబుయొక్క యర్థమును సాయించి "మధురకవిళొన్నాళాల్ నమ్బువారిపతివైకుణ్ఠమ్ కాణ్మినే" = శ్రీమధురకవి యాళ్వారులు కృపతోసాయించిన పాశురములను తమకు రక్షకంబని నమ్మియుండు వారలకు వసింపదగినట్టి దేశము పరమపదము) అనిచెప్పి ముగించిరి. అప్పుడు సన్నిధిలో నున్నట్టి శ్రీవైష్ణవులు "లీలావిభూతిలోనొక్కడు దీనిని శ్రద్ధతో నను సంధించునేని, ఆ ప్రదేశము నిత్యవిభూతి యగునట్లైచట నైన కద్దాయని యడుగగా, అట్లు కావచ్చుననుచు వారిట్లు బదులుచెప్పిరి. శ్రీకూరత్తాళ్వారులు తమకుకుమారుడు(భట్టరు) కలిగినపిమ్మట ప్రతిబంధకము లన్నియును పోయి నిత్యవిభూతి లీలావిభూతులు రెండును ఒక్కటియైనవని సాయించినట్లు నంబిళ్ళగారు సాయించుచుండిరని చెప్పిరి.

౨౦౮ వ వార్త.

శ్రీయాళవందారుల సన్నిధిని సేవసేయుచుండు వారలగు ఇద్దఱు శ్రీవైష్ణవులు ఒకరినొకరు విడిచియుండుటకు భయపడువారై ప్రవర్తించుచుండిరి. ఒకదినమున ఇద్దఱును కావేరికి వెళ్ళి ఒక్కరు ముందుగా రాగా, కువరిపట్టు లొక్కదానిని విడిచి వేఱొక్కటియుండజాలనట్లు, మనముచ్చు అట్లున్నప్పుడు కదా ఆత్మజ్ఞానము కలుగని శ్రీయాళవందారులు సాయించిరి.

తిరువనంతపురవార్త.

శ్రీయాళవందారులు యాత్రార్థము తిరువనంతపురమునకు వేంచేయునప్పుడు, తెయ్యవవారి యాండాను అనువారిని మఠములోనుంచి, తిరువనంతపురమునకు వేంచేసి శ్రీపద్మనాభస్వామిని సేవించి, అచ్చట వేంచేసి యున్నప్పుడు, తమకైంకర్యావలప్రక అనువారు భోగమూర్తిని నుపదేశించులకై యొకరోజు గడువుపెట్టి మనకిచ్చిన శ్రీముఖమును గొని రండని సన్నిధిస్వాములతో నంపగా, వారు దానిగొనివచ్చి వారిచేతికిచ్చిరి. వారుదానిని జూచి ఉపాసనమును దివసమునుఅది యారోజో" యనుటచే నొక పుష్పకవిమానము నైనను సంపాదించుకొని యుండక పోతమే యనుకొని మిక్కిలి చింతపడిన వారై అచటినుండి బయలుదేరిపోబోవుచుండిరి. ఇంతలో తెయ్యవవారియాండానువారికి శ్రీయాళవందారులను విడిచి యుండజాలమిచే శరీరము కృశింపసాగెను. అనేకులు వైద్యులు వచ్చి పరీక్షించి వీరికేదోయొక విషయమున కోరికయుండి అది లభింపనందున వీరు నానాటికి చిక్కిపోవుచున్నారని చెప్పిరి. మీకు దేనియందు కోరికయున్నదని యడుగగా, నాకు శ్రీయాళవందారులుతప్ప వేరొక్క విషయమున మనస్సు పోవునా? యనిరి. అంతట వీరిని శ్రీయాళవందారులున్న చోటికి గొనిపోండని వైద్యులు చెప్పగా, వీరిని మెల్లనవారిలో నెక్కించుకొని పోయిరి. రోజురోజుకు శరీరము స్వల్పమగుచు కొంచము కొంచము బాగుగా, ఏడవనాటి వారగుచు, శ్రీయాళవందారులను తిరువనంతపురమును సేవించి మరలి వచ్చుటకు సిద్ధమగుసమయమున, తెయ్యవవారి యాండానుగారు దండము

సమర్పింపఁగా, లేవనేరనిస్థితిలోనుండుటఁగనియిట్లుసాయించిరి.

పెరుమాళ్లు (శ్రీరామచంద్రుడు) స్వతంత్రులును, శూరులు నయినందున కదా! శ్రీభరతుఁడు వారు ఉండమన్నచోటనుండిరి. నేను స్వతంత్రుండనున్ను శూరుండనున్ను కాకపోవుటంజేసియే కదా! మీరు నేను ఉండమన్నచోటనుండక వచ్చివేసినారు. ఇట్లు శ్రీయాళవందారులు చెప్పఁగా, విని తెయ్వనారి యాండానుగారు మనమిచ్చటికివచ్చుటచే స్వరూపమునకు (పారతంత్ర్యమునకు) హానిఁ గలుగఁజేసికొంటిమే యనుకొని, ఎక్కువ దైన్యమునుబొంది పడియుండఁగా, నన్ను స్వతంత్రునిగాను, శూరునిగానునుచేసి ఒకతావున పడియుండ గోరెదరా? యని శ్రీ యాళవందారు లడిగిరి. అయ్యో! ఉంచినతావున నుండక వచ్చుట స్వరూపహానియైనట్లు, యిటియును స్వరూపహానిగా నైనదా? యనుకొని, వెంటనే లేచి నిలువబడఁగా, ఇట్లుండుటయును ఒకవిధమైనట్టి యధికారి స్వరూపమనుకొని శ్రీయాళవందారులు సంతోషించి, చాల చిక్కి పోయినారే? యనుచు ఓదార్చి ఇదిగో తిరువనంతపురపు గోపురము కాన వచ్చుచున్నది, శ్రీ పద్మనాభస్వామిని సేవించిరండని చెప్పఁగా, నాయొక్క తిరువనంతపురము నాకు ఎదురుగానే వచ్చినదనుచు శ్రీయాళవందారుల శ్రీపాదంబులఁజూపించుచు, సేవచేయుచు వారితోఁగూడ శ్రీరంగమునకు వేంచేసిరి.

౨౧ వ వార్త.

ఎంబారులు తిరుమల నంబిగారి గృహంబున సర్వవిధ కైంకర్యంబుల నొనర్చుచుండుటఁగని శ్రీరామానుజుల వారు మిక్కిలి సంతోషించినవారై యచటికి వేంచేసిరి. ఎంబారులు

నంబిగారికి పక్కవేసి, ముందుగ తాను దానిపై పరుండిమాచు చుండగ, శ్రీరామానుజుల వారు ఒక దినమున ఈ సంగతిని గన్పెట్టి యేంబారులకు ఈ నడవడికమంచిదికాదనుకొన్నా, యీ విషయమును నంబిగారి కెఱింగించిరి. నంబిగారు ఎంబారులను పిలిచి "గోవింద! నీవు నాకుగాను వేసిన పక్క మీరు పండుకొను చున్నావని వినియున్నాము. ఇట్లు చేయుఁదగునా? దీనికి ఫలమేమి?" అని యడుగఁగా, నందులకు ఫలము నరకంబని యేంబారులు బదులు చెప్పిరి. తెలిసి యుండియు, అట్లు నర్చేద వేమని యడుగఁగా, దేవరవారు శయనించినప్పుడు యేమిన్ని ఒత్తుకొనక, గ్రుచ్చుకొనక, కుట్టకుండ మీరు సుఖముగా నిద్రించితిరేని, దాసునికి నరకమే చాలునని విన్నవించిరి. ఈ సంగతిని శ్రీరామానుజులవారు విని, యిది యొకవిధమైన భక్తి యనుకొని మిక్కిలియానందించిరి.

తిరువాయ్మొళి వార్త.

పెరియ నంబిగారి కుమార్తె అత్తుళాయమ్మగారు అత్తగారింట యుండు నప్పుడు, ఒకదినమున నడికి జలకమాడ పోవుటకుతోడురమ్మని అత్తగారినడుగఁగా, ఆమె నీపుట్టింటివారు అరణమిచ్చిన దాసిని గొని పొమ్మని బెదిరించి చెప్పెను. ఆమె నంబిగారి యొద్దకువచ్చి అత్తగారిట్లుచెప్పినదని విన్నవించెను. నాకేమిన్ని తెలియదు మీరాజియ్యరుని అడుగుమని నంబిగారు చెప్పిరి. అంతట ఆమె శ్రీరామానుజులవారియొద్దకు వెళ్లి విన్నవింపఁగా, సన్నిధినుండు మొదలియాండానును పిలిచి "అమ్మా! ఇదిగో నీకు పుట్టింటి వారు అరణమిచ్చిన దాసి, వీరిని గొని పో" అనిచెప్పిరి. ముదలి యాండానును ఈమెను నదికిఁ గొని

పోయి, జలకమాడినపిమ్మట ఈమె యత్తగారింటివద్ద యూడిగ
మునుజేయుట కారంభించిరి.

ఈమె యత్తగారింటివారు "అండాన్నే! ఇచియేమి
పని?" అని యడుగగా, "నన్నుయిచ్చటికి పంపించిన శ్రీరా
మానుజుల వారును మా యమ్మాయిగారును చెప్పిన దానిని
చేయ వలయునేయనిరి. అంతట వారు నంబిగారియొద్దకు వెళ్లి,
"నంబి! ముదలి యాండానును పంపించి మాకు స్వరూపనాశ
మును గలుగ జేయుచున్నావు." అనియడుగగా, మేమెటుం
గుదుమా! రామానుజుల వారినడుగండి" యనిరి. అంతట
వారు శ్రీరామానుజులవారి యొద్దకు వెళ్లి విన్నవింపగా,
వారు అత్తుక్కాయమ్మకు ఆండానుని స్థిరముగా నరణమిచ్చి
నాము. వారుఅక్కడుండుట మీకు ఇష్టములేకున్న, ఇక్కడుండే
పనిచేస్తారనిచెప్పి ఆండానుని పిలుపించుకొనిరి.

తిరుమల వార్త.

తెల్లిలోక్య అను ఒక స్త్రీ ఆచ్చియనువారి శ్రీపాదముల
నాశ్రయించి యుండెను. ఆవూరికి ఆనందాళ్వాను గారు వేం
చేయగా, వారివద్ద ఆఱు మాసములు సేవచేయుచుండి, వారు
ఆవూరినుండి వెళ్ళిపోగానే మరల ఆచ్చిగారి సన్నిధికివెళ్లెను.
ఇన్నాళ్లగా రాలేదేమని వారడగగా, ఇంతకాలము ఆనంద
ళ్వాను గారి సన్నిధి సేవచేయు చుంటినని చెప్పెను. నేను
చెప్పిన దానికంటెనున్నవారుఎక్కువేమైన చెప్పినారా!యని
యడుగగా, అవును, వారు ఎక్కువ చెప్పినారు. అదేమంటె,
మిమ్ములను పదునాఱు వర్షము లాశ్రయింపగా, మీరు భగ
వంతుని శ్రీపాదంబులే రక్షకమని తెలిపినారు. వారో, ఆఱు

మాసము.లలో మీ శ్రీ వాదంబులే రక్షక మని తెలిసినా రనెను.

౨౦౩ వ వార్త.

ఒక దినమున అప్పన్ అనువాడు భట్టరువారి సన్నిధికి వచ్చి కూరత్తాళ్వారులు పరమపదించునప్పుడు సన్నిధిలో లేకపోతిని, కావున నాకు హితమును ఉపదేశింపవలయు నని విన్నవింపగా, ఊరు, యిల్లు,వాకిలి వీటినన్నింటినివదలిపోవుటకై యొకయడుసు పెట్టినప్పుడె,మీకు తెలియవలసిన హితబంతయును తెలిసినదాయెను. ఇంకను చెప్పవలయునా ? యని భట్టరుహారు సాయించిరి,

౨౦౪ వ వార్త.

ఒకదినమున ముతలియాండానుగారు శిష్యునియనువర్తనము వలన ప్రసన్నుండైనట్టి యాచార్యునివలన మోక్షము గలుగునని చెప్పగా, కూరత్తాళ్వారుగారు కృపామాత్రమువలన ప్రసన్నుడైనట్టి యాచార్యునివలన మోక్షము గలుగునని చెప్పిరి.

"కుత్ సమిన్ని కుణమ్ పెఱుక్కి కురుక్కళుక్కనుకూలరాయ్" (దోషములను పోగొట్టుకొని ఆత్మగుణములను వృద్ధిపఱుచుకొని గురువులకు అనుకూలులై) అని పెరియాళ్వారులు సాయించి యున్నందున, శిష్యుని యనువర్తనమువలన ప్రసన్నుండైనట్టి యాచార్యునివలననే మోక్షముగలుగునని ముతలియాండాను వాదింపగా, అట్లు కాదు, "ఏయనన్నాక్కిలుమ్ పాంగలరాక్కిలుమ్ శెయల్వనాక్కి త్తిరుత్తి ప్పణి కొళ్వాస్కుయిల్ నిన్ఱాళ్ పొల్లాత్తిల్శూళ్ కురుకూరుసంబి" (ప్రయోజనము లేక

పోయినను, అనుకూలులుకాకపోయినను, నడవడిక, ప్రవర్తనచి
త్తైకాగ్రత్యమున నన్నాయింపజేయుట్టివారును, కోకిలలచేశబ్దింప
చున్నట్టి తోపులతోఁ గూడియున్న తిరునగరికి స్వామియైన
నమ్మాళ్వారులు) అని శ్రీ మధురకవి యాళ్వారులు నాయించి
యున్నందున, వారు పోయినదారిని పోవునట్టి వారమగు మన
కందఱికిన్ని స్వయముగ అనువర్తించుట (స్వప్రయత్నము)
కూడనిది యగుటంజేసి, కృపామాత్రమున ప్రసన్నుండగు ఆచా
ర్యునివలననే మోక్షము కలుగవలయునని శ్రీకూరత్తాళ్వారులు
సమాధానము చెప్పిరి. మొలియాండానున్ను అట్లేకావచ్చు
ననుచు మిక్కిలి సంతోషపడిరి.

౨౫ వ వార్త.

సర్వేశ్వరుండు మోక్షము నిచ్చువాడని తలంచియుండు
నప్పుడు ఆచార్యుని రక్షకునిగాఁదలంచియుండును. ఆచార్యుడే
మోక్షము నిచ్చువాడని తలంచియుండునప్పుడు అట్టి యా
చార్యుని వైభవముఁ దెలిపినవానిని రక్షకునిగాఁ దలంచి
యుండును.

౨౬ వ వార్త.

ఒక దినమున నంబిళ్లగారు పిళ్ళలోకియ పెరియజీయ్యరుగారి మఠమునకు వేంచేసిరి. అప్పుడు జీయ్యరుగారు మోక్షము గలుగవలయునంటె నమ్మాళ్వారుల స్థితియంతటికిన్ని కలుగవలసి యున్నది. స్వల్పమైన పాపముల నాధారముగాఁగొని యున్నట్టి మేము యేమి చేయువలయునని విన్నవింపఁగా, ఈలోకమున నున్నప్పుడు అట్టి స్థితి గలుగకపోయినను, సదాచార్యుని కటాక్షమువలన స్థూలశరీర విమోచనమునకును

కైంకర్య ప్రాప్తికిన్ని మధ్యకాలమున నట్టి యవస్థను కలుగఁ జేసి పర్వేశ్వరుండే అన్నింటిని నెరవేర్పగలడని నంబిళ్ళగారు సాయించిరని నడువిల్ తిరువీధి పిళ్ళై భట్టరువారు సాయించుదురు.

౨౧౭ వ వార్త.

శిష్యుఁ డాచార్యుని విషయమున ద్రవ్యమూలముగ విశ్వాసము గలిగి యుండునప్పుడు, వారొసంగునట్టి యుపదేశంబులకు తానిచ్చునట్టి ద్రవ్యమును హేతువుగాఁ దలంపకూడదు. తనశరీరమును పోషించుకొనునట్లుగానైనను ఆచార్యునికి ద్రవ్యమూలముగ ప్రీతిని గలుగఁజేయుట వ్యర్థపంబని తలంప వలయునని నంబిళ్ళగారు సాయించుదురు.

౨౧౮ వ వార్త

ఒక దినమున భట్టరువారి పల్లకిని మోయుటకై నంజీయరుగారు భుజమియ్యఁబోఁగా, మీ యాశ్రమమునకు ఇది తగదని భట్టరుగారు చెప్పిరి. దేవరవారి కైంకర్యమునకు ఎక్కువ అనుకూలముగా నుండునను తలంపుతో సన్యాసాశ్రమమును స్వీకరించినాడఁ. ఇది యందులకు విరుద్ధమగునేని, మామూలుగా పూర్వమువలెనే తెల్లవస్త్రములనే ధరించెదనని నంజీయరు గారనిరి.

౨౧౯ వ వార్త.

శ్రీవైష్ణవుఁడయిన వాఁడు మనోవాక్కాయములనఁ బడు త్రికరణములబుల చేతనున్న చేయఁదలసినది యెద్దియంటివేని, అది ఆచార్య కైంకర్యమును, భగవత్కైంకర్యమును, భాగవత కైంకర్యమును. ఈ మూఁడును ఒకటితోనొకటి పరస్పరము సమానములేనా? యంటివేని, స్వరూపమును బాగుగాపరి

శీలించి యున్నవాఁడు ఆచార్య కైంకర్యమే భగవ త్కైంకర్య మును భాగవత కైంకర్యమునని తలంచి యుండును. ప్రభావ ము నెఱింగియున్న వాఁడు భగవ త్కైంకర్యమే ప్రధానంబని తలంచి యుండును. ఈరెంటితోనును సంబంధము లేనివాఁడు మూఁకను సమూనము లేయని తలంచి యుండును.

౨౨౦ వ వార్త.

ఆచార్యులందఱి యభిప్రాయమునున్ను, ఆళ్వారులం దఱి హృదయమునున్ను, వేదములన్నింటియొక్క తాత్పర్యము నున్ను, అన్ని శాస్త్రముల యుద్దేశమునున్ను పరిశీలించి చూచి తివేని, ఆచార్య కైంకర్యమే పరమ ప్రయోజనముగాఁ దెలి యవచ్చునని నంజీయరుగారు నంబిళ్ళగారికి నాయించి నారని వడక్కుత్తిరువీధి పిళ్ళగారు సాయించుచుఁరు.

౨౨౧ వ వార్త.

ఆచార్య కైంకర్యమనునది తనకు ఆకలి యెత్తగా భుజించుట వంటిది. భాగవత కైంకర్యమనునది తల్లికి అన్నము పెట్టుటవంటిది. భగవత్కైంకర్యమనునది అందఱితోఁబాటు అన్న మునినుటవంటిదియు, వార్ధక్యమున రుచిలేకున్నను బలముకై. అన్నమునినుట వంటిదియనివఱుగునంబిగారు సాయించుచుండిరి.

౨౨౨ వ వార్త.

ఒక దినమున ఒక మఠమునందు ఆచ్చాఁ పిళ్ళగారి దేవిగారు శిష్యులగు నంబిళ్ళగారితో "పోట్లాడి ఱోలి చీపురుకట్టఁ పోయి పడియుండు" అని తిట్టెను. ఆమఠములోనే నంబిళ్ళగారును వృద్ధిగానుండు మఠమునకు ఒకచీపురు కట్టయున్న కావలసియే యుండును. అయితే ఈచీపురుకట్ట వాకిలి వూడ్చి వీధియరుగు

యుండవలెనా? అని విన్నవించిరి.

ఏడవ వార్త.

భగవత్ప్రసాదము భగవంతుని యెడల ప్రీతిని గలుగఁ జేయును. భగవంతునియెడలఁగలప్రీతి ఆచార్యనియంగీకారమును గలుగఁ జేయును. ఆచార్యాంగీకారము ఉపాయ స్వీకార జ్ఞానమును గలుగఁ జేయును. స్వీకార జ్ఞానము భగవత్ప్రాప్తిని గలుగఁ జేయును. భగవత్ప్రాప్తి భగవత్కైంకర్యమును గలుగఁజేయును. భగవత్కైంకర్యము భాగవత కైంకర్యమును గలుగఁజేయును.

ఎనిమిదవ వార్త.

శ్రీరామానుజులవారు పరమపదించు సమయము ఆయన శిష్యుల కిట్లు సాయించిరి—

ప్రపన్నుండై నప్పటికి, వాని దేహయాత్ర కర్మాధీనమగుటంజేసి, అందులకై యీతండు కష్టపడనక్కఱలేదు. కష్టపడినట్లయిన, నాస్థికుండగును. ఆత్మయాత్ర యన్ననో, భగవదధీనమగుటంజేసి, దానితో ఈతనికి సంబంధమున్న దనుకొనినట్లయిన, ఈతండొనర్చినట్టి యాత్మసమర్పణము అసత్యమగును. కావున, దేహయాత్రతోను, ఆత్మయాత్రతోను, ఈ రెంటితోనున్న ఈతనికి సంబంధము లేదు. అట్లయితే ఇంద్రియంబులఁ గొనియిష్టము వచ్చినట్లు సంచరించెద మనెదవా? అది స్వరూపము కాదు. ఇంక ఉపాయాంతరములతో సంబంధము లేనట్లయిన, బ్రతికి యున్ననాళ్లు, ప్రాప్యమగు కైంకర్యము నొనర్చుచుండునది.

ఈలోకమున నుండు నప్పుడు చేయవలసిన కైంకర్యములు ఆఱు.

శ్రీ భాష్యముతో తాను కాలక్షేపము చేయుచు, ఇతరులకు కాలక్షేపము చేయించునది. అందులకు శక్తిలేనియెడల ఆచార్యుల ప్రబంధములఁ జదువుచు, ఇతరులచే వాటిఁ జదివించుచుండు నది. అందులకుశక్తిలేనియెడల,దివ్యదేశములయందు బియ్యము మొదలగువాటిని బాగుచేసి యిచ్చునది. చందనమును అరగ తీసియిచ్చునది. అందులకున్న శక్తిలేనియెడల,తిరునారాయణ పురమునం దొక యిల్లుకట్టుకొని కాపురముండునది. అందులకున్న శక్తిలేనియెడల, ద్వయమునొక్క యర్థమును అనుసంధించుకొనునది. అందులకున్న శక్తిలేని యెడల, నావాఁడని యభిమానించి యుండు ఒక శ్రీవైష్ణవుని సన్నిధిని సేవ చేయునది.

ఇవ్విధమున నడుచుకొనునట్టి యధికారికి ముందాలో చనతో వర్తింపవలసినవారు ముగ్గురు కలరు. వారెవ్వరనఁగా, అనుకూలులును, ప్రతికూలులును, అనుభయులును. వీరిలో అనుకూలులు శ్రీవైష్ణవులు. ప్రతికూలులు భగవంతుని ద్వేషించువారు. అనుభయులు సంసారులు. వీరిలో అనుకూలులగు శ్రీవైష్ణవులఁ గనినట్లయిన, చందన, కుసుమ, తాంబూలాదుల వలెను వెన్నెలలో చందనము పూసికొనుట వలెనున్న,తనకెక్కువయిష్టమైనట్టివారి విషయమున వలెనున్న, ఆదరణతో ప్రవర్తించునది. భగవంతుని ద్వేషించువారిఁ గనినట్లయిన, పర్వాగ్నులను చూచిన చందంబున భయముతో ప్రవర్తించు

నది అనుభయులగు సంసారులఁ గని నట్లయిన, కాష్టలో ష్ఠానులఁగనినట్లు, ఉపేక్షించి ప్రవర్తించునది.

ఇవ్విధమున ప్రవర్తింపకుండ చేయునది అర్థకామముల విషయమునఁగల ప్రీతి. అర్థకామముల మూలముగ శ్రీవైష్ణవుల కవమాన మొనర్చినట్లయిన, రాజపుత్రుని కవమానముఁ గలుగఁజేయుటచే రాజయొక్క మనస్సుకు కష్టము గలుగునట్లు, అందు మూలముగ సర్వేశ్వరుని మనస్సుకు కష్టమును గలుగఁజేసిన వారమగుదుము. ప్రతికూలులగు భగవద్ద్వేషులను అర్థకామముల మూలముగ అదరించినట్లయిన, రాజు సార్వభౌముండై యుండఁగా, రాజమహిషీ భృత్యుల వద్ద బిచ్చమెత్తుకొను నట్లయిన, రాజుకు అవమానము గలుగునట్లు, సర్వేశ్వరునికి అవమానము గలుగుటచే వాని మనస్సుకు కష్టము గలుగును. అనుభయులగు సంసారులను అర్థకామముల మూలముగ ఆదరించినట్లయిన, రత్నముకున్న రాయికిన్నగల తారతమ్యము తెలియని వారివలెనే, మనకున్న వారికిఁగల తారతమ్యము నెఱుంగని వారమగుటచే, ఈతనికిఁగల జ్ఞానము ఉపయోగపడక పోయెనే యనుకొని, సర్వేశ్వరుండు ఈతని విషయమున నంత శ్రద్ధపుచ్చుకొనఁడు.

అతిథి వార్త.

ముదలి యాండాను గారు ఇట్లు సాయించుదురు—

ప్రపన్నుండు బ్రతికియున్నంత పరకును కాలక్షేపము చేయునట్టి విధంబెట్టియనఁగా,— దేహమున ఆత్మయనెడి తంపును విడనాడుటయు, దేహమునుబట్టియుండు పదార్థముల విషయమున తనవి యనెడి తలంపును వదలుకొనుటయు, దేహము

కంటెను వేఱయినదగు ఆత్మయే తానను కొని యుండుటయు, తననురక్షించుకొను విషయమునను తనకుఅవకాశమీయనిదగు పరతంత్ర్యమే స్వరూపంబనితలంచి యుండుటయు, పారతంత్ర్యమునకు అంతమెద్దియంటె, అది భాగవత శేషత్వపర్యంతముండ వలయునని తలంచి యుండుటయు, ఉద్దేశ్యములగు శ్రీవైష్ణవుల విషయమునను, మహోపకారి కుండగు ఆచార్యుని విషయమునను, అన్నివిధములను రక్షకుండగు సర్వేశ్వరుని విషయమునను మనోవాక్కాయములతో సాధ్యమయినంత వరకు అనుకూలముగా ప్రవర్తించుటయు, ప్రామాదికముగా నైనను, ప్రతికూలములయిన వాటిని ఆచరింపక యుండుటయు, ఆచార్యునికి యెక్కువ యిష్టమైనదియగు ద్వయార్థము మనస్సులో నాటునట్లు, అనుసంధించు కొనుటయు, పలుమారు దివ్యదేశయాత్రలు జేయుటయు, ఆళ్వారుల ప్రబంధంబులతో ప్రొద్దుపుచ్చ కొనుటయు, న్యాయ మార్గమున సంపాదించిన ద్రవ్యముతో ఉదరపోషణ మాత్రమున తృప్తిపొందుటయు, దేహాత్మాభిమానమును వదలుకొనినవాడై సంసారమునుండి భయపడుచుండుటయు, పరమాత్మ విషయమున భక్తియు, ప్రయోజనాంతరములయెడల ప్రీతిలేకుండ, కైంకర్యమునం బ్రీతికలవాడై యుండుటయు, సాధనాంతరములను వదలుకొని సిద్ధోపాయమును స్వీకరించి యుండుటయును, ఇవి యన్నియును ఆచార్యకటాక్షమువలననను, సర్వేశ్వరుని కటాక్షమువలననుసిద్ధించుననెడి నిశ్చయముతో నుండుటయు, ఆచార్యుని సన్నిధి లభింపక పోయినట్లయిన, దప్పికగొనిన వాడు దప్పిక దొరకకయల్లాడునట్లల్లాడుచుండుటయు. భగవత్సన్నిధిలభింపకపోయి నట్లయిన,

మార్గసహ్యమున ఆకలిగొనినవాఁడు ఎప్పుడు ఊరికి పోయిచేరుదునా యనుకొనునట్లుండుటయును,

ఇట్టి యధికారికి శ్రీనిష్ఠుల పాదతీర్థము చంటిబిడ్డకు చనుపాలవంటిది. పెరుమాళ్ల తీర్థము ఆవుపాలవంటిదియు నెయ్యివంటిదియును. ఆళ్వారుల ప్రబంధములు అమృతపానము వంటివి. సామాన్యములను శాస్త్రవిషయములనువినుట ఇష్టమైనట్టి భోజనము వంటిది. వివిధఫలంబుల నొసంగునవియగు నానావిధభగవన్మంత్రజపాదులు ఉపాసనాబలమువలన సంప్రాప్తించినవయినట్లయిన, అది సంసారానువర్తనము వంటిది. ద్వయానుసంధానము శ్రీవైకుంఠవాసమువంటిది యనిచెప్పవచ్చునీతియే కదా! వేఱుచెప్పనక్కఱలేదు.

* ౩౩ వ వార్త.

ఆచార్యుని యెప్పుడు ఆశ్రయించునో, అప్పుడే జన్మించినవానినిగాను తనను తెలిసికొనునది. ఆరోజు మొదలుకొని యావజ్జీవమును ముందు వార్తయందు చెప్పిన విధమున నతుచుకొనినట్లయిన తనస్వరూపమునకును పరస్వరూపమునకును తగియుండును. అట్లు కాకున్న, సర్వేశ్వరుండు తనినిపురుషకార బలమువలన విడనాడక, విధియనుకొని రక్షించుచుండుటయే.

---

* ఇంతవఱకు వార్త మొదలుకొని ౩౩ వ వార్త వఱకును ఇంతకు ముందు చెప్పిన ౧౫ వ వార్త మొదలు ౧౮౨ వ వార్త వఱకు నుండు వార్తలనే మరల యుదహరించి యున్నందువలన, వాటిని మరల ముద్రించుట పిష్టపేషణమనుచు తలంచి ముద్రించి యుండలేదు.

ప్రతిజ్ఞా పరిపాలనము.

ఒక దినమున కట్టలవాసు నంజీయకుకు ఇట్లు సెలవిచ్చిరి :— సరుకులెత్తిన పడవకు తుపాను వలనఁగాని, సముద్రమునందుండు పర్వతముల యొక్క శిఖరములతాకుడుచేఁగాని, పెద్ద సముద్రము ఉప్పొంగికాని, గొప్పగొప్ప మత్స్యములు తోకల నాడించుటచేకాని తప్పించుకొనుట కలవికాని కష్టము సంభవించువట్లు, సర్వేశ్వరుని సన్నిధి యందొనర్చిన ప్రతిజ్ఞకిన్ని భాగవతుల విషయమున తెలిసికాని, తెలియకకాని, యొనర్చినట్టి యపచారంబుల మూలముగ గొన్నియాపదలు, యీతండు నశించిపోవు వరకును ఉండునట్టివిగాను, సంభవింపఁగలవు. అట్టియాపద యెట్టిదైన సంభవించునాయను భయము ఈతనికి కలుగకుండుటనుగాను నేను చెప్పఁబోవునట్టి పదియర్థములనువీని మనస్సునపెట్టుకొని యనుష్ఠించుచున్నట్లయిన, నిశ్చింతగా రొమ్ము మీఁదచెయ్యివేసుకొని నిద్రపోవచ్చును. అవి యేవి యనఁగా:—

ఆచార్యుండు ఎప్పటికిన్ని తలంచుకొనుచుండునట్లు తన శరీరమును గాని, ద్రవ్యమును గాని, ప్రాణములను గాని కోల్పోయియైనను, ఒక్క కైంకర్యమును దృఢసంకల్పముతోఁ జేయునది.

భగవంతుని విషయమునను, అందఱుకు కొని యాడునట్లును, భగవంతుని మనస్సుకు సంతోషకరముగానును తన మనస్సుకు తృప్తికరముగా ఒక కైంకర్యము నొనర్చునది.

అట్లే భాగవతుల విషయము నను, అనేక శ్రీవైష్ణవుల గోష్ఠియందును, ఈతఁడు గుణవంతుండు భగవద్భాగవతుల

విషయమున ఈతండొనర్చినది బహుబాగుగా నున్నది" యని మెచ్చుకొనునట్లు ప్రవర్తించునది.

సర్వసాక్షియై హృదయములో వసించునట్టి సర్వేశ్వరుండు పరిహసింపకుండునట్లు అసహ్యములగు అల్పాస్థిర ఫలముల విషమునఁగల ప్రీతివలన ఒంటరిగానున్నప్పుడైనను దేవతాంతరములను ఉపాసింప కుండుటయు, దేవతాంతరోపాసకులతోఁ గూడ పోవుటయు, వారితో సహవాసముఁ జేయుటయున, వారున్న తావున నుండుటయును, వారితో సంభాషించుటయును, వీటిని ప్రామాదికముగా నైనను చేయకుండుటయు,

మాంసపు వాసనకు ఆశపడినట్టి పందికొక్కు కిష్టముఁబడి యనర్థపడునట్లు, అనర్థ సంబంధమును గలుగఁ జేయునట్టి భోజన, ఆసన, శయనాదుల సంబంధము వలన జ్ఞానహీని కలిగి,అందువలన విపరీత జ్ఞానము కలిగి, శ్రీవైష్ణవగోష్ఠిలోనుండి బహిష్కృతుండగును. తలకొట్టి వెయునంత గొప్పయాపత్తు తటస్థించినను, తన ధర్మమును విడవకుండ, దృఢమైన నిశ్చయము గలవాఁడే యుండవలయును. ఈ విషయమున దృష్టాంత భూతులు * పెరియ నంబియును, కూరత్తాళ్వారులును కదా!

---

* ఒకసమయమున క్రిమికంఠుండనురాజు "శివ త్వరతరంనాస్తి" అని ఒకకాగితముపై వ్రాసి దానిపైని శ్రీరామానుజులవారి యొప్పదలకై వారిని పిలిపింపఁగా, వారికి తెలియకుండ, వాటికిగాను కూరత్తాళ్వారులు కాషాయ వస్త్రములను ధరించుకొని వానే రామానుజుండనని వెళ్లిరి. వారిని వెంబడించి పెరియనంబి వెళ్లెను. అంతట క్రిమికంఠుండు వీరినియెంత నిర్బంధించినను వీరుత్తమ వైష్ణవ ధర్మమును విడనాడక పట్టుదలతోనుండి. "శివాత్వరతరంనాస్తి" అనుదానికి ఒప్పుకొన నందున, కూరత్తాళ్వారుని కండ్లు గుడ్లను పీకిపెట్టమనెను. వారట్లొనర్చిరి. పెరియంబిని చెరిసాలలోనుంచెను. వారిను చెరసాలలో నుండి కష్టపడిరి.

సామాన్య శాస్త్రపు విషయముల యందంత మనస్సును పోనీయక, ఎప్పుడును విశేష శాస్త్రమునందే దృష్టినుంచి, అను ష్ఠానమునందును అప్రమత్తుండి, ఏకాగ్రచిత్తముగలవాడై సంశయ రహితుండై యుండునట. ఇందులకు * ఆది భరతుండును (1) తిరుక్కణ్ణ మంగైయాండానును నిదర్శన భూతులు.

---

* తిరుక్కణ్ణపుంగై యాండాను గూర్చి చరిత్రము ఇంతేకముందు వార్తలయందుఁ దెలిపియున్నాము. అచటఁ జూచుకొనునది.

(1) ఆది భరతుండు ప్రియవ్రతుని వంశము వాఁడను ద్రుపభుని కుమారుండు. ఈతండు కొంతకాలము న్యాయమార్గమున రాజ్యము చేసి, యటు పిమ్మట సుమతియను తనకుమారునికి రాజ్యమునిచ్చి, తపంబొనర్పఁటకై సాలగ్రామక్షేత్రంబున కరిగెను. ఈతండు రాజ్యముచేసి నందుననే ఈదేశమునకు భారత వర్షమని పేరువచ్చెను.

సాలగ్రామ క్షేత్రమున తపస్సు చేయుచుండఁగా, నొకదినమున మహానదికిఁ బోయి స్నానమొనర్చి మాధ్యాహ్నిక కర్మములు నాచరించునప్పుడు, ఒకలేడి గర్భిణిగానుండి యచటికి జలముఁ ద్రాగుటకై రాఁగా, అప్పుడొక సింహము గర్జనముచేసెను. దానినివిని ఆలేడి భయపడి ఆనదిని దాటిపోవుచుండఁగా, వేగమువలన గర్భముపిచ్చిన్నమై లేడిపిల్ల నదిలోపడి పోయెను. ఆలేడియును కొంతదూరము పోయి పోజాలకనదిలో కొట్టుకొని పోయెను. దీనినంతయును చూచుచున్నటి భరతుండు ఆతల్లిచావు లేడిపిల్లను గొనివచ్చి తనయాశ్రమమువఁగుంచుకొని దానిని పోషించుచు దాని యెడల యెక్కువ ప్రీతిగలవాఁడై యుండెను. ఈతండు మరణించు సమయమున ఆలేడిపిల్ల యెదురుగా నిలువ బడియుండఁగా, దానినే స్మరించుకొనుచు ప్రాణములను విడనాడెను.

ఆటు పిమ్మట యతండు మోక్షమును పొందక, అంతిమస్మృతి బలమువలన లేడిగా జన్మించెను. అట్టిలేడిజన్మమునందును తనకు పూర్వజన్మ

మనకు నాధ్యమైన పనికాదేయంటివేని, గుజ్జిమునెక్కుట కభ్యసించిన వాఁడు సులభముగా నెక్కునట్లు మృదుమన స్కుల కుండవలసినట్టి యధ్యవసాయ మిదియే. దీనిని మన స్సునందుంచు కొనుట యంత దుష్కరముకాదు, ఒక స్త్రీ అభ్యాసవశమున ఏనుగనెత్తినదను సామెత కద్దుకదా!

జ్ఞానమునందున తనకు ఈలాటి జన్మము వచ్చినందులకు పరితపించుచు కొంతకాలమునకు ఆలేడిశరీరము పోగా శ్రోత్రియుండైన బ్రాహ్మణుండుగా జన్మించెను. ఆట్టి సమయమునందున్న యోగాభ్యాస బలమువలన తనకు పూర్వజన్మజ్ఞానమున్నందున, జ్ఞానాధికుండై ఐహికాముష్మికసుఖములయెడల వైరాగ్యము కలవాఁడై, యజ్ఞాది కర్మముల విషయమునందున్న వైరాగ్యము కలవాఁడై, వేదములనున్న చదువక, తనజ్ఞానమును ప్రకాశింపఁజేయక జడునివలెనే తిరుగుచున్నందున ఈతనికి జడభరతుండనుపేరు గలిగెను. ఈతనిసహోదరులును బంధువులును ఈతని తోడ్యము పుచ్చుకొనవందున, ఈతండు పిచ్చివానివలెనే తిరుగుచుండెను.

అంతట ఒకవాఁడు సౌవీరరాజుయొక్క భటులు కాళికాదేవికి నరబలియిమ్మని కొనితెచువచ్చి వీరిని పట్టుకొనిపోయి కాళికాగేహమొద్ద బలియివ్వఁబోఁగా, ఆదేవి వీరి వధింపఁ దలంగి యున్నందున ఆరాజభటుని చంపి, వానిరక్తమును పానముచేసి, భరతుని యాపరించి విడిచిపెట్టఁగా, భరతుండును పూర్వమువలెనే పిచ్చివానివలెనే తిరుగుచుండెను.

ఇట్లుండఁ, ఒకవాఁడు సౌవీరరాజు తత్పార్శ్వము వెలసి కొనుటకై కపిల మహర్షియొద్దకు పల్లకిపైనెక్కిపోవుచు మార్గసభ్యమున ఈ భరతుని చూచి యీతఁడు పల్లకి మోయుటకు బాగుగానున్నాడని తలంచి పల్లకిని మోయమనఁగా, అంతట యీతండు యేలాగునైనను తనపాపము లోగొట్టు కొనుటకై పల్లకి మోయుట కారంభించి మెల్లగా నడచుచుండఁగా సౌవీరరాజు వీరిని శీఘ్రముగా నడువమని నిర్బంధించెను. అప్పుడు వీరి

శ్రీరంగము తిరుపతి, కంచి మొదలగు ప్రసిద్ధములగు క్షేత్ర ములయందు నిత్యవాసము చేసికాని, అచ్చట నేయుండియున్నట్టి అభియుక్తులగు శ్రీవైష్ణవులు పలుమాఱు తలుచుకొనునట్లు, అప్రుండై ద్రవ్యసహాయముచేసి కాని, కైంకర్యముచేసి కాని, వారిని యాశ్రయించి యుండునది.

పుత్ర, మిత్ర, కళత్ర, క్షేత్ర, ద్రవ్య, దేహాదుల విషయమున ఎక్కువ ప్రీతిగలవాఁడై యుండక, ఆచార్యుండు ఆత్మ హితంబొనర్చినందుల కొక యతిశయము తెలియ వచ్చునట్లు, వాటితో సంబంధము లేకుండ ప్రవర్తించునది.

భగవద్భాగవత కైంకర్య విషయమున నెక్కువ శ్రద్ధ గలవాఁడై సంసారం బనిత్యంబని యను సంధించుకొని, దాని తో సంబంధము లేకుండ చేసికొనునది.

నిత్యుండును, ప్రియుండును, సర్వవిధబంధువునైన సర్వే శ్వరుని సర్వకాల సర్వావస్థలయందును అను సంధించు కొనునది.

ఈ పది యర్థములును ప్రపన్ననిచే అవశ్యముగ అను సంధింపఁదగినవి.

శ్రీ తిరన వార్త.

కందాడై ముతలియాండానుగారు ఇట్లు సాయించు

కిన్న సోదరరాజుకనుజరిగిన సంభాషణమువలన సోదరరాజు ఈతండు జ్ఞానాధికుండని యెఱింగి పల్లకినుండి దిగి, పాదములపైబడి తనకు జ్ఞానోపదేశము చేయుమని ప్రార్థింపఁగా, అంతట భరతుండు వానికి శరీరాత్మ వివేకము మొదలు గొని రహస్యార్థములనన్నింటిని ఉపదేశించెను. దీనినంతయును విష్ణుపురాణమున రెండవ అంశమునఁ జూచుకొనునది.

దురు— శ్రీవైష్ణవుండు సంసారములో నుండు నట్టిస్థితిని సీతా పిరాట్టి రావణుని గృహము నందుండుటచే చూపించినది. అది యెట్లనిన. పిరాట్టి లక్ష్మణ స్వామితో మాట్లాడిన*మాట ఈ మెను పెరుమాళ్లనువిడిచి,దూరముగా నుండునట్లు చేసిన చందమున, ఈతండొనర్చినట్టి భాగవతాపచారము ఈతనిని పెరుమాళ్లనుండి దూరముగా నుండునట్లు చేసినది.పిరాట్టికిరావణస్పర్శము ఎట్లో, ఈతనికి దేహసంబంధమున్ను అట్టిదే. నర్జన భర్త్సనాదులనొనర్చినరాక్షసస్త్రీసహవాసము పిరాట్టికెట్టిదో, ఈతనికి కళత్రపుత్రసహవాసమున్ను అట్టిదే. పిరాట్టికి మారీచ దర్శనమెట్టిదో, ఈతనికి విషయ ప్రావణ్యమట్టిది. పిరాట్టికి రావణదర్శన మెట్టిదో, ఈతనికి ఇంద్రియంబులట్టివి. పిరాట్టికి ఆంజనేయులవారి దర్శన మెట్టిదో, ఈతనికి ఆచార్యుని దర్శనమును అట్టిదే. పిరాట్టికి శ్రీ యాంజనేయుల వారొనర్చిన రామకీర్తనము వంటివి యీతనికి ఆళ్వారుల ప్రబంధములు. పిరాట్టికి ఆంజనేయులవారు శ్రీరాముండిచ్చిన యంగుళీకను గుఱించి చెప్పుట యెట్లో, ఈతనికి ఆచార్యుండు సాయించిన గురుపరంపరయును అట్టిదే. పిరాట్టికి ఆంజనేయుడు యిచ్చిన యుంగరమెట్టిదో, యీతనికి ఆచార్యుండు ఉపదేశించిన తిరుమంత్రమట్టిది.పిరాట్టికి శ్రీవిభీషణులవారి యాడవారు సహాయమగుట యెట్లో, అట్లే యీతనికి శ్రీవైష్ణవులు సహాయపడుట యును.పిరాట్టికి విరోధులగు రావణాదులనువధించి పెరుమాళ్లు ఆమెను గొని పోవుట యెట్లో, అట్లే యీతనికి విరోధియగు

*రాముండు మాయామృగముకై పోయియుండగా సీతాదేవి శ్రీ లక్ష్మణస్వామివారితో మాట్లాడిన దుర్భాషలు.

ప్రకృతి సంబంధమును బోగొట్టి సర్వేశ్వరుండు ఈతనిని పరమపదముకుఁ గొనిపోవుటయును. ఈపది వారలను అనుష్ఠాన పర్యంతము గలిగియున్నట్టి శ్రీవైష్ణవుండు బ్రతికి యున్నంత వరకును సుఖముగా నుండి అటుపిమ్మట భగవంతుని పొందగలడు.

౨వ వార్త.

భగవంతుఁడిచ్చూడ వలయునని యాశపడుట సాక్షాత్కార మనఁబడును. అను భవింప వలయునని యాశపడుట అనుభవ మనఁబడును. కైంకర్యముకై యాశపడుట యనునది భగవదనుభవమువలనఁగలిగిన ప్రీతిమూలకముగా నొనర్చునట్టి కైంకర్య మనఁ బడుచున్నది. విరజానది కావల (శ్రీవైకుంఠమున)నున్న వారికి ఇవి యన్నియును ఏకకాలమున ఘటింప గలవు,

౩వ వార్త.

ముముక్షువయిన వానికి మూఁడు త్యాజ్యములు,మూఁడు ఉపాదేయములు. అవియేవియనఁగా—పౌరుషసంబంధము, కామ సంబంధము, అర్థసంబంధమును ఈ మూడును త్యాజ్యములు.ఆచార్యశరీరసంబంధము, ఆచార్య కైంకర్యసంబంధము, ఆచార్యుండు సాయించినట్టి యుపదేశములతో సంబంధమున్ను ఇవి మూఁడును ఉపాదేయములు,

౪వ వార్త.

స్వస్వరూప(పారతంత్ర్య) విరోధి—సంబంధ విమోచనత్వము,స్వస్వరూప దర్శనత్వము.స్వస్వరూపానుభవత్వము, స్వస్వరూప వికాసవృత్తిత్వము, స్వస్వరూపా వికాసానుభవత్వము,ఉభయ వికాస వృత్తిత్వమునునవి.

౨౩౯ వ వార్త.

జ్ఞానదశ, ప్రాపకదశ ప్రాప్తిదశ, ప్రాప్యదశ అనునాలుగు దశలు. వీటిలో జ్ఞానదశయందు అజ్ఞానమును పురస్కరించుకొని ప్రవర్తించునది. ప్రాపకదశయందు అకించిన్యమును పురస్కరించుకొని ప్రవర్తించునది. ప్రాప్తిదశయందు ఆర్తినిపురస్కరించుకొని ప్రవర్తించునది. ప్రాప్యదశయందు త్వరను పురస్కరించుకొని ప్రవర్తించునది.

౨౪౦ వ వార్త.

భగవదనుభవమునకు విచ్ఛేదము గలుగకుండుటకు సహాయమగుటకుగాను కాబోలు దేశవిశేషము (శ్రీవైకుంఠము) కావలసి యున్నది.

౨౪౧ వ వార్త.

తాను అను భవించుట యనగా— సర్వేశ్వరుండు అను భవించుట. దృష్టాంతము—తనకిష్టురాలగు నాయకియందుండునట్టి దోషములను భోగ్యముగాగొనునట్టి కాముకుండు నాయకియొద్దకునచ్చి సుఖమునను భవించును. అందుమూలముగ నాయకియును తానున్నచోటనే యట్టిసుఖము ననుభవించును.

౨౪౨ వ వార్త.

భగవంతుని శ్రీశ్రేయించి యుండువారు రెండు తెగలవారు. ముముక్షువులనియు, బుభుక్షువులనియును. ముముక్షువులును, రెండు తెగలవారు భగవంతుని పొంద గోరువారును, కైవల్యమును గోరువారును.

భగవంతుని పొందగోరు వారు రెండు తెగలవారు— ఉపాసకులనియు, ప్రపన్నులనియు. ప్రపన్నులు రెండు తెగలవారు.

ఆర్తులనియు, దృప్తులనియును. ఆర్తులు రెండు తెగలవారు సంసార మున ఎక్కువపరితాపమును బొందువారును, భగవత్ప్రీతినియను భవించిననే తప్ప ప్రాణములను ధరించి యుండజాలనివారును.

ఏకవాక్య వార్త.

వైష్ణవుండగుట యనఁగా వ్యతిరిక్త విషయములను విడిచి పెట్టి, సర్వేశ్వరుని యాశ్రయించుట. ఏకాంతియగుటయఁగా తననువిడిచి అనఁగా స్వరక్షణమునకై స్వప్రయత్నమును విడిచి, సర్వేశ్వరుని యాశ్రయించుట. పరమైకాంతియగుట యనఁగా సర్వేశ్వరునివిడిచి అనఁగా వానిని స్వప్రయోజనార్థము ఉపాయముగానాశ్రయింపక, సర్వేశ్వరుని యాశ్రయించుట అనఁగా, వానిని వానికిగానే యాశ్రయించుట.

త్రిరర్థ వాక్య వార్త.

తనశరీర పోషణకు మాత్రము ఆహారమును సంపాదించువారు కొందరు. బంధువులకు గానును ఆహారమును సంపాదించు వారు కొందరు. భార్యా పుత్రాదులకు గానును ఆహారము సంపాదించువారు కొందరు. తనశరీర రక్షణకుగానున్నట్టి సేవకులు మొదలగు వారికిన్ని ఆహారమును సంపాదించువారు కొందరు. ఆత్మకు భోగ్యమగు పరమాత్మను బొందుటకై ప్రయత్నించువారు కొందరు. శేషియగు సర్వేశ్వరునికిని శేషభూతమైనట్టి కైంకర్యమొనర్చువారుకొందరు. పురుషకార భూతురాలగు పిరాట్టికి కైంకర్య మొనర్చువారు కొందరు. ఉభయులకున్ని కైంకర్య మొనర్చువారు కొందరు. ఉభయులకున్ని కైంకర్య మొనర్చుటచే వారిముఖ వికాసముఁగని యానందింప కోరువారు కొందరు. ఇట్లు అమ్మంగి యమ్మాళ్ళు సాయించుచుండు.

ఎఱగిన వార్త.

ప్రథమాధికారి యధ్యవసాయము (శరీరసంబంధమున లన) చలనముతో గూడియుండును. చరమాధికారికి (భయమూలకమగు) చలనము అధ్యవసాయముతో గూడియుండును.

ఎఱగిన వార్త.

ఒక దినమున భట్టుపువారు నంజీయరుకు ఇట్లు సాయించిరి—ఉపాయాంశమును నిరూపించునట్టివారుముగ్గురు. అదెట్లనిన, కర్మజ్ఞాన నిష్ఠులనియు, సిద్ధోపాయ స్వీకార నిష్ఠులనియు, సిద్ధోపాయాంతర్గత నిష్ఠులనియును. వీరిలో సిద్ధోపాయ స్వీకార నిష్ఠుండు కర్మజ్ఞానాదినిష్ఠుని యంతఁ బ్రేమింపడు సిద్ధోపాయాంతర్గతనిష్ఠుండు విద్ధోపాయ స్వీకారనిష్ఠుని యంతఁ బ్రేమింపడు కర్మజ్ఞానాది నిష్ఠుండు కర్మపరిపాలము కెక్కడభంగము వచ్చునోయని భయపడుచు ప్రవర్తించును. సిద్ధోపాయ స్వీకార నిష్ఠగలవాఁడు సిద్ధసాధన పరిపాలన కెక్కడ భంగము వచ్చునోయని భయముతో ప్రవర్తించును. సిద్ధోపాయాంతర్గత నిష్ఠుండు సిద్ధసాధనమును నిశ్చయించుకొనుచు పోవును.

ఎఱఁగిన వార్త.

ఒక దినమున భట్టుపువారు తిరుచ్చంగణిత్తుఱై నంబికి ఇట్లు సాయించిరి. ముముక్షువగు చేతనునికిఁగల జ్ఞానము మూఁడు విధములు:—ఉపాసనారూపజ్ఞానమనియు, ప్రపత్తిరూపజ్ఞానమనియు, స్వరూప యాథాత్మ్య జ్ఞానమనియును. ఉపాసనారూపమగు జ్ఞానము గలవాఁడు తానుఉపాసించునట్టి సర్వేశ్వరుని విషయమున తానొనర్చు నైంకర్యమువలనఁ గలుగునట్టి యానందమును తనదిగానును, సర్వేశ్వరునిది గానును

భావించియుండును. ప్రపత్తి యనగా జ్ఞానము గలవాడు తానుప్రపత్తిచేసినట్టి సర్వేశ్వరునివిషయమున తానొనర్చినట్టి కైంకర్యము వలన గలుగునట్టి యానందము సర్వేశ్వరునిదే యని భావించి యుండును. స్వరూప యాథాత్మ్య జ్ఞానము గలవాడు స్వతంత్రసర్వేశ్వరుని విషయమగు కైంకర్యము స్వయముగ తానొనర్చినది యని భావించి యుండును వీటికి దృష్టాంతములు:— పతివ్రతయైనట్టి స్త్రీ మంగళ సూత్రము పెరిగిపోయినట్లయిన, భర్త కోపించుకొనునను తలంపుతోకాక, తనకు అనర్థము కలుగుననెడి తలంపుతో మరల దానిని కట్టుకొనుచున్నది.

ప్రథమ వార్త.

భాగవతులు సర్వేశ్వరునికి అన్నసమానులనియు, ప్రాణ సమానులనియు, దృష్టిసమానులనియు, బాహుసమానులనియు, ఆభరణ సమానులనియు, ఆయుధ సమానులనియు, పాదసమానులనియు, పాదరేఖా సమానులనియు, పాదరక్షా సమానులనియు, ఛాయా సమానుల నియును నంబిళ్ళగాసాయించుదురు.

తృతీయ వార్త.

సర్వేశ్వరుని ఆశ్రయించువాడు ఆఱుతెగలవారు. వారెవ్వరనగా, ఉత్తముండనియు, ఉత్తమ ప్రాయుండనియు, మధ్యముండనియు, మధ్యమ ప్రాయుడనియు, అధముండనియు, అధమ ప్రాయుండనియును. ఉత్తముండనగా, ఉత్కృష్టుండగు సర్వేశ్వరుండే తనకు అన్నివిధముల చేతను అధార భూతుండని నమ్మియుండు వాడు. ఉత్తమ ప్రాయుండనగా— ఉత్కృష్టుడగు సర్వేశ్వరుని తనదేహయాత్రకుగానగు వాటికై

ప్రార్థించువాఁడు. మధ్యముండనఁగా సర్వేశ్వరుని ఐశ్వర్య ముకుఁగాను గొప్ప తపస్సుచేయువాఁడు. మధ్యమ ప్రాయుండ నఁగా, సర్వేశ్వరుఁ డాశ్రయించిన, తనకు తగినట్టి సుఖమిది యని తెలియని వాఁడు. అధముండనఁగా, సర్వేశ్వరుని యాశ్ర యించియు, శబ్దాది విషయములను ప్రేమించి యుండువాఁడు. అధమ ప్రాయుండనఁగా, సర్వేశ్వరుని ఆశ్రయించి యుం డియు, దేవతాంతరములనున్న ఆశ్రయించి యుండువాఁడు.

ఏడవ వార్త.

శబ్దనిష్ఠులనియు, అర్థనిష్ఠులనియు, అభిమాన నిష్ఠులని యును, ప్రపత్తినిష్ఠులు మూఁడుతెగలవారని కందాడై యాండా నుగారు సాయించుదురు.

ఎనిమిదవ వార్త.

అజ్ఞానదశ కుంభకర్ణుని వంటిది యనియు, దేవతాంతర సంకీర్తనముఁ జేయునట్టి దశ రావణుని వంటిదనియు, భక్తిదశ శూర్పణఖ వంటిదనియు, ప్రపత్తిదశ శ్రీవిభీషణులవారి వంటి దనియును నంబిళ్ళగారు సాయించుచుందు.

తొమ్మిదవ వార్త.

సర్వయోగ సన్యాసి యనియు, సర్వోపాయశూన్యుం డనియు, భుజించియు ఉపవాసియనియు, సర్వసంగపరిత్యాగియ నియును నలుగురు. వారెవ్వరనఁగా, తిరుమళిశై యాళ్వారులు సర్వయోగసన్యాసి, నమ్మాళ్వారులు సర్వోపాయశూన్యులు. తిరుమంగైయాళ్వారులు భుజించియును ఉపవాసి అనఁగా భగ వంతుని యనుభవించుచు అన్నమును నసివాఁడు. శ్రీరామానుజులవారు సర్వసంగపరిత్యాగి.

ఏడవ వార్త.

ద్రవ్యమునం దాశగలవాఁడు సంసారి. జ్ఞానమునందాశ గలవాఁడు శ్రీవైష్ణవుఁడు. కైంకర్యమునం దాశగలవారు నిత్యులును, ముక్తులును. దాస్యమునందాశగలవాఁడు సర్వేశ్వరుండు.

ఎనిమిదవ వార్త.

బద్ధుండు తననుశరీరమునుగాఁ దలంచియుండును. విషయాసక్తికలవాఁడు తనను కాముకునిగాఁ దలంచియుండును, కేవలుండు తనను స్వతంత్రునిగాఁ దలంచియుండును. శాస్త్రము జదివినవాఁడు తనను సర్వజ్ఞునిగాఁ దలంచియుండును. కర్మానుష్ఠానపరుండు తనను భోక్తనుగాఁ దలంచియుండును. జ్ఞాని తనను విరక్తునిగాఁదలంచి యుండును. భక్తినిష్ఠుండు తనను మోక్షసాధకునిగాఁ దలంచియుండును. ప్రపన్నుండు తనను అచిత్తువలె పరతంత్రునిగాఁ దలంచియుండును.

తొమ్మిదవ వార్త.

బద్ధులకు ఆనోన్నదకములు ధారకవస్తువులు. నెయ్యి పాలు మొదలగు నవి పోషకవస్తువులు. పుష్పచందనాదులు భోగ్యవస్తువులు, ముముక్షుపురుషున్నకో, జ్ఞానము ధారకవస్తువు. ఆచార్యవైభవము పోషకవస్తువు. భగవద్గుణానుసంధానము భోగ్యవస్తువు. నిత్యులకును ముక్తులకును పెరుమాళ్ళను పిరాట్టిని ఉభయులనున్న సేవించుట ధారకవస్తువు. కైంకర్యము పోషకవస్తువు. భగవన్మనోహ్లాదము భోగ్యవస్తువు.

పదియవ వార్త.

ఒక ఆచార్యునిసన్నిధిని యిద్దఱు ఆశ్రయించి నప్పుడు, ఒక్కండు జ్ఞానాధికుండుకాఁగా, వేఱొక్కండు ఆచార్యసంబం—

ధము మాత్రమే కలవాఁడగుచున్నాడు. అదియేల? అంటె, పాపము క్షీణింపనందుననని యెఱుంగునది. పాపము క్షీణించినట్లయిన, ఆశ్రయించుట సంభవమాయంటివేని, పాపము మూఁడు విధము లగుటంజేసి, సంభవము. అది యెటువలెనన్న; ఒక స్త్రీకి మూఁడుప్రతిబంధకములున్నట్లు. అవియేవియనఁగా, పెండ్లి కానిపాపము, భర్తతో సంబంధములేని పాపమును, బిడ్డలుకలుగని పాపమును. ఇవి క్రమముగపోవునట్లు,యధికారికిన్ని ఆత్మసమర్పణవిరోధిక్రియమును, సాధనవిరోధిక్రియమును, ప్రాప్యవిరోధిక్రియమును ఈమూఁమును క్రమక్రమముగ కలుగవలయును.

౨౫౭ వ వార్త.

వైష్ణవుండనియు, ఏకాన్తియనియు, పరమైకాంతియనియును ముగ్గురు. వైష్ణవుండనఁగా, దేవతాంతరములను వదలుకొని భగవంతునియెడల శేషత్వజ్ఞానము కలవాఁడు. ఏకాన్తియనఁగా, సాధనాంతరములను విడనాడి సిద్ధసాధనమును(సర్వేశ్వరుని ఉపాయముగా) స్వీకరించినవాఁడు. పరమైకాంతియనఁగా ప్రయోజనాంతరములను వదలుకొని పరమప్రాప్యమగు భగవత్కైంకర్యమునఁ బ్రీతిగలవాఁడు.

౨౫౮ వ వార్త.

వైష్ణవుండు పాపంబనితలంచి యకృత్యమును చేయడు. ఏకాంతి స్వరూపహానియని తలంచి యకృత్యమును చేయడు. పరమైకాంతి అకృత్యమునందు ప్రీతిలేకపోవుటంజేసి దానిఁ జేయఁడు. "అనన్యభక్తాహ్యజ" అని సాయించియున్నారు కదా.

౨౫౯ వ వార్త.

వైష్ణవుండు అధికారికుండవలసిన యోగ్యతను సంపాది

చుకొనుటకుగాను శాస్త్రనియమితములగు కర్మంబుల నాచరించును. ఏకాన్తి నాటిని లోకసంగ్రహార్థ మాచరింపవలసినవియు నెడి తలంపుతో నాచరించును. పరమైకాంతి వాటియెడల తనకుగల కృపవలన ననుష్ఠించును.

౩౬ వ వార్త.

వైష్ణవుండు కైంకర్యమును మోక్షసాధమనెడి తలంపుతో జేయును. ఏకాంతి కైంకర్యమును కాలక్షేపముకై యొనర్చును. పరమైకాంతి కైంకర్యమును భగవద్విషయమునఁగల ప్రీతివలనఁ జేయును.

౩౭ వ వార్త.

శాంతునికి సత్త్వగుణము వృద్ధిపొందుటకుగానగు హేతువు సత్త్వసమ్మన్నులగువారి శరీర విషయమునఁగాని, ఆహార విషయమునఁగాని నెపము పెట్టకుండయుండునట్టి మంచిజ్ఞాన నిష్ఠను గలిగియుండుట. స్వరూపజ్ఞునికి స్వవర్ణానుకూలుండగు మిత్రుని సేవించుటయే అన్నివిధములచేతను ఆవశ్యకము. తన రక్షణకుగాను సర్వేశ్వరునియిచ్ఛకు అనుకూలంబైనట్టి స్వశేషత్వమే స్వరూపానుకూలంబగు ఉపాయము. సత్త్వగుణనిష్ఠునికి పిరాట్టితోఁగూడ భగవంతుని యనుభవించుటకుగానగు సాధనము సాత్వికులకు ఉండునట్టిదియు పిరాట్టిపెరుమాళ్లు వీరియుభయులతోఁగల సంబంధమును గుఱించిన జ్ఞానము.

౩౮, ౩౯ వ వార్తలు.

శాంతుండనఁగా నాలుగువిధములగు అహంకారములును లేనివాఁడు. అనియేవియనఁగా, దేహము విషయమున అహంకారమును, స్వరూపవిషయమున అహంకారమును,

ఉపాయ విషయమున అహంకారమును, ఉపేయ విషయమున అహంకారమును. దేహము విషయమున అహంకారమనగా—దేహమునే తననుగాఁదలంచుకొనుటయు, దేహమును బట్టియుండు పదార్థముల విషయమున తనవియనెడితలంపున్ను, వేఱొక్క దేహమును అనుభవించుటయే పురుషార్థంబనెడితలంపున్ను. ఇది పోవుటయనఁగా—దేహము విషయమున ఆత్మయనెడి తలంపుపోవుటయు, దేహమును బట్టియుండు పదార్థముల విషయమున తనవియనెడి తలంపుపోవుటయు, దేహాంతరమును అనుభవించుట పురుషార్థంబనెడి తలంపుపోవుటయును.

స్వరూపవిషయముగు అహంకారమనగా— దేహము నాధారముగాఁగొని స్వరూపమును అలక్ష్యముచేయుట కాని, స్వరూపము నాధారముగాఁగొని దేహమును అలక్ష్యముచేయుటకాని. ఇది పోవుటయనఁగా,—వాని స్వరూపమే స్వరూపమగుటంజేసి, పరస్వరూపములో స్వస్వరూపము అంతర్గతమగుట. ఉపాయవిషయమున అహంకారమనఁగా.—స్వగతస్వీకారము మోక్షోపాయమునుగాఁ దలంచుట. ఇది పోవుటయనఁగా—స్వగతస్వీకారము విషయమున ఉపాయంబనెడి తలంపునువదలి పరగత స్వీకారమునకు విషయభూతుండగుట. ఉపేయము విషయమున అహంకారంబనఁగా:—మనము కదా అతనికి కైంకర్యము చేయుచున్నామని తలంచియుండుట. అదిపోవుటయనఁగా—తనచేతితో తన తలవెంట్రుకలను దీసికొనినట్లయిన, పరస్పరము ఉపకారబుద్ధి లేకుండునట్లు, అవయవభూతుండగు ఈ యాత్మ అవయవియగు సర్వేశ్వరునికి కైంకర్యము చేయుచున్నదని తలంచియుండుట.

ఒకటవ వార్త.

బద్ధుండు అవిద్యకు అధీనుండు. ముక్తుడు జడివినవాడు పుణ్యపాపముల యధీనములోనుండువాడు. కేవలుండు స్వరూపాధీనుండు. ముముక్షువు భగవంతునికి అధీనుండు. ప్రపన్నుండు ఆచార్యాధీనుండు. ప్రపత్తినిష్ఠుండు భాగవతాధీనుండు.

రెండవ వార్త.

. "కళైవాయ్ తున్బమ్ కళైయాతొళియాయ్ కళైకణ్ మత్తిలేన్" (రక్షించినను సరే రక్షించకపోయినను సరే నాకు నీతంచెను వేఱు రక్షకుడు లేడు) అనియు "వఙ్గత్తిక్ కూమ్బిరు మూప్పవైపోల్వేన్" (సముద్రమధ్యనుండు పడవకొయ్యమీది పక్షివలె నున్నాను) అనియు, "అరుళ్నిన్నైయే యుళ్ళుళివియ తువే పోన్దిరున్దేన్" (కృపనే తలంచుచుండి యేచ్చచున్నట్టి చంటిబిడ్డవలె నున్నాను) అనియు "అరుళై పురిన్దిరున్దేన్" (నీయొక్కకృపనే కోరియున్నాను) అనియు "కైత్తలై యిరున్దువాళుమ్" (మీసన్నిధియందు స్థిరముగానుండి వాసము చేయుదుము) అనియు "పడియాయ్ కిడన్దు" (సోపానముగానుండి) అనియు "అన్వేరుళల్లన వడుళుమల్ల (వానికృపతప్ప వేరొక్కటి ఉజ్జీవన హేతువుకాదు) అనియు "నల్లానరుళల్లాల్ నామనీర్ వైయకత్తువ్వల్లారరుళుమ్పరుతు" (శియఃపతియొక్క దయతప్ప భూమియంమన్నట్టి లక్కినవారి దయ నిష్ప్రయోజనము) అనియు "తునియేనిని నిన్నరుళల్ల తెనక్కు" (రక్షకుడుగానున్నట్టి దేవరవారి కృపతప్ప వేఱొక్కదానిని తలంపను) అనియు "ఉన్నాలల్లాల్ యానరాలు మొన్ఱుంగుత్తై వేండ్డే" (నిన్నుతప్ప యెవ్వరిచేత యేకొరతను పూర్తిచెయ్యు

మని యాచింపను) అనియు ,,శేషమ్ శంగోనరుళే'' (రక్షణను జ్ఞానమును కృపచేయుము) అనియు ,,అవక్ శెయ్యుమ శేషమ్'' (వాడొనర్చునట్టి రక్షణము) అనియు ,,అవక్ శెయ్‌వన శెయ్‌తుకొళ'' (వాము చేయువలసినవాటిని చెయ్యుని) అనియును చెప్పియున్నట్లు ప్రవర్తించునట్టివాడు ప్రపన్నుండనబడును.

౩౬౬ వ వార్త.

,,అడియేఱ్ఱుక్ వానులకన్నెళిన్ద యెన్నైయ్‌తువతు'' (దేవతాంతరముల యెడల మనస్సును పోనీయక దేవగవారి యందే మనస్సు నుంచినట్టి దాసునికి నిత్యమగు మోక్షము నిమ్ము) అనియు, ,,అడియారోడుకళ్ కుళాంజళైయిడర్ కూడునతెన్నకొలో'' (నిత్యసూరులగోష్ఠిలోఁ జేరుట యెన్నటికో) అనియు ,,కూవి కొళ్ళుమ్ కాలమిన్నమ్ కురుకాయో'' (నన్నుకొనిపోయి కైంకర్యములో నుపయోగపఱచుకొనునట్టి కాలమింకను సమీపింపలేదా?) అనియు ,,మూకై మన్ద్రమ్ కాణ్బతర్కుక్ మనమేక మెణ్ణమ్'' పరమాకాశమునందున్న వైకుంఠమును జూచుటకు నామనస్సు రేయంబగళ్లు యెడతెగకుండ ఒక్కతీతిగా ధ్యానించుచున్నది) అనియు ,,శెన్నాశెన్నాళ్'' (యావజ్జీవము నీ శ్రీపాదములనే యాశ్రయించునట్లు కటాక్షింపుము) అనియు ,,ముకప్పే కూవికూవి పణికొళ్ళాయ్'' (సన్నిధికిఁగొనిపోయి కైంకర్యముఁ గొనుము) అనియు ,,ఉనక్కుట్పట్టు మడియేనిన్న ముళ్ళోనో'' (నీకు దాసుండనైన పిమ్మట యింకను కష్టపడునా?) అనియు ,,నిక్ ష్మాతాళ్ శేర్న్దు నిత్య కైంకర్యముకొళ్ళవెణ్డుమ్'' (నీ

(నీ భాగ్యమనెడి శ్రీపాదములకు చేసుట యొన్నటికో) అనియు ,,మజ్జన్మాన్ని'' (దేహేంద్రియాదులు నశింపుచున్నట్లు సమ్మతింపుము) అనియును హనుమంతుడు చెప్పుచున్నట్లు ప్రవర్తించుచు ముముక్షుత్వ మవలంబించుచున్నది.

—ప్రథమాంకము సమాప్తము.—

అవివేకమును నిష్ప్రయోజకుడనే తప్పించుకొని బయటికిపోవుటకు వీలులేక మృత్యువు చిక్కుపడిన ప్రకారమువలెనే, తాపత్రయమూలకమగు సంసారమున భీతులైనట్టి ముముక్షువులకు ఆచార్యుండు ముందుగ ప్రపత్త్యనుష్ఠానము నుపదేశించును.

శ్రీవిభీషణులవారు రావణునితో ,,ప్రదీయతాం దాశరథాయమైథిలీ'' అని సీతాదేవిని శ్రీరామచంద్రునికి ఒప్పగింపుమని హితోపదేశముఁ జేసినట్లు, ఆచార్యుండును ముముక్షువగు ఈతనికి ఈయాత్మను సర్వేశ్వరునికి సమర్పింపుమని యుపదేశించును.

పెరుమాళ్ళ శ్రీపాదముల నాశ్రయింపుమని శ్రీవిభీషణులవారి యుపదేశములు ,,కథం ను రామో భవితాభయంనరః'' (నునుష్యమాత్రుండు రక్షకుండెట్లు కాగలడు) ఇత్యాది ప్రవాహాదివాక్యదోషదూషితమగు రావణుని మనస్సు కెక్కినట్లు, ఆచార్యుండుపదేశించునట్టి యుపదేశములును ప్రకృతివాసనా దూషితమగు ఈముముక్షువు మొక్క మనస్సు కెక్కవు.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్లను శరణుజొచ్చుటకు వచ్చినప్పుడు ,,వధ్యతామేషతీవ్రేణ దండేన సచివైస్సహా'' (మంత్రులతోఁగూడ ఈతనిని వధింపుము) అని సుగ్రీవుండు చెప్పిన

మాటలనుని సంతోషించినట్లు, ముముక్షువుతో జ్ఞానాధికులైన వారెవ్వరైనను ఏసమయమున బూర్తి విషయము సంతోషించి యుండునది.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్ళను శరణుజొచ్చినప్పుడు, "పరిత్యక్తా మయాలంకా మిత్రాణిచ ధనానిచ" అన్నట్లు తన వున్న వన్నింటినిడనాడినట్లు, ముముక్షువునకు చేతనుండునుభగవద్విషయమొక్క ప్రకారమునుత్రోచివేయుట విడనాడునది.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్ళను శరణుజొచ్చినప్పుడు, "ఖస్థ ఏవ వ్యాహరత" (ఆకాశమునందుండెను) అన్నట్లు, నిరాధారుండై నిలుపబడినట్లు, ముముక్షువున్ను సర్వేశ్వరుని శ్రీపాదములం బొందువిషయమున ఉపాయాంతర శూన్యుండై యుండునది.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్ళను శరణుజొచ్చినప్పుడు "త్యక్తాపి పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః" అన్నట్లు ఉపాదేయములుకాని వాటిని విడనాడిపోయినట్లు, ముముక్షువున్ను సర్వేశ్వరుని శ్రీపాదములను బొందుటకు సంబంధములగు వికోచములను విడనాడునది.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్ళను శరణుజొచ్చినప్పుడు "ఆజగామ ముహూర్తేన యత్ర రాఘవస్య లక్ష్మణః" అన్నట్లు పెరుమాళ్లు వేంచేసియున్నట్టి తావుకే తీసుకోబోయిన విధమున, ఈ ముముక్షువున్ను పెరుమాళ్లు వేంచేసియున్నట్టి దివ్యదేశమునే తనకు రక్షకస్థానముగా నాశ్రయించునది.

శ్రీవిభీషణులవారు పెరుమాళ్లను శరణుజొచ్చినట్టికాయెచ్చినప్పుడు "నివేదయత మాంక్షిప్రం" (నేను శరణుజొచ్చుటకై

వచ్చియున్నానని శ్రీరామచంద్రుని సన్నిధిని విన్నవింపుడు) అనియు ''ఆనయైనం హరిశ్రేష్ఠం'' (ఓసుగ్రీవుడా ఈతనిని గొనిరమ్ము) అనియు ఈతావుల విభీషణులవారొక్కరే విన్నవించినను, ఫలమన్నచో, వీరితోబాటు కూడవచ్చినవారికిని లభించినట్లు, ముముక్షువులకుగాను సర్వేశ్వరునిసన్నిధి ఆచార్యుండొనర్చినట్టి ప్రపత్తియే చాలును.

విభీషణులవారు పెరుమాళ్ళను శరణుజొచ్చినప్పుడు, ''తతస్తు సుగ్రీవ వచోనిశమ్య తద్ధర్మ్యేశ్వరేణాభి హితం నరేశ్వరః | విభీషణేనాశు జగామ సంగమం పతత్తిరాజేన యథాపురందరః'' (శ్రీరామచంద్రుండు సుగ్రీవుని మూలముగ విభీషణులవారు శరణుజొచ్చుటకువచ్చిన సంగతిని విని ఇంద్రుండుగరుత్మంతునివలెనే వారిని కలుసుకొనెను) అన్నట్లు పెరుమాళ్లు సుగ్రీవుని పురుషకారముద్వారా విభీషణులవారిని అంగీకరించినట్లు, ఈ ముముక్షువునిన్ని ఆచార్యుని పురుషకారముద్వారా అంగీకరించును.

ఇట్లు అంగీకరింపబడినట్టి ప్రపన్నుండు సంసారములోనుండునట్టి స్థితిని పిరాట్టి రావణుని గృహమునందుండు అశోకవనమునునుండి చూపించినది. ఆదెట్లనిన, పిరాట్టికి రావణసంబంధ మెట్లో, ఈతనికి దేహసంబంధమున్న అట్లదే. పిరాట్టికి ఏకాక్షి ఏకకర్ణి మొదలగు రాక్షసస్త్రీలు యెట్లో, ఈతనికి అహంకార మమకారములును అట్లే. పిరాట్టికి తనను పెరుమాళ్ళవద్దనుండి కొనిపోదలచిన మారీచుండు ఎట్లో, ఈతనికి విషయప్రావణ్య మట్టిది. తర్జన భర్జనాదుల నొనర్చిన రాక్షసస్త్రీ సంబంధము పిరాట్టికెట్టిదో, ఈతనికి కళత్రపుత్ర

సంబంధమున్న అట్టిదే. పిరాట్టికి ఆంజనేయులవారి దర్శన మెట్టిదో, ఈతనికి ఆచార్యుని దర్శనమును అట్టిదే. పిరాట్టికి శ్రీయాంజనేయుల వారొసర్చిన రామగుణ కీర్తనమెట్టిదో, ఈతనికి ఆచార్యుండు సాయించిన గురుపరంపరయును అట్టిదే. పిరాట్టికి ఆంజనేయుండుయిచ్చిన యుంగరమెట్టిదో, ఈతనికి ఆచార్యుండు ఉపదేశించిన తిరుమంత్రమట్టిది. పిరాట్టి రామచంద్రుని యుంగరమును జూచి దానిమూలముగ సుందరమగు వ్రేలిని, దానిమూలముగ భాహువులను, వాటిమూలముగ దివ్య మంగళవిగ్రహమునున్న అను సంధించుకొని, ప్రాణములను ధరించియున్నట్లు, శ్రీవైష్ణవుండును ఆచార్యుండు కృపచేసిన తిరుమంత్రము యొక్క యర్థమును అనుసంధించుకొని ధరించియుండును. పిరాట్టి లక్ష్మణస్వామితో పరుషముగ మాట్లాడినమాట ఈమెను పెరుమాళ్లనుపడిచి, దూరముగా నుండునట్లు చేసిన చందమున, ఈతండొనర్చినట్టి భాగవతాపచారము ఈతనిని "శ్రీపామి" "నశింపుమా" అను భగవన్నిగ్రహమునకు విషయముగాజేసి, పెరుమాళ్లనుండి దూరముగా నుండునట్లు చేసినది. పిరాట్టికి విరోధులగు రావణాదులను వధించి పెరుమాళ్లు ఆమెను గొని పోవుట యెట్లో, అట్లే యీతనికి విరోధియగు ప్రకృతి సంబంధమును బోగొట్టి సర్వేశ్వరుండు ఈతనిని పరమపదమునకు గొనిపోయి నిత్యముక్తులతో బాటు నిత్యకైంకర్యమున నుపయోగపఱచుకొనును. ఈపది వార్తలను అనుష్ఠానపర్యంతము గలిగియున్నట్టి శ్రీవైష్ణవుండుండునట్టి తావే పరమపదము.

౩౬౮ వ వార్త

సర్వేశ్వరుని విషయమున అపరాధమొనర్చినట్లయిన, జన్మాంతరమునందైనను కడతేరనచ్చును. శ్రీవైష్ణవుల విషయమున అపచారమొనర్చినట్లయిన, జన్మాంతరమునందును కడతేరుటకు మార్గము లేదు.

౩౬౯ వ వార్త.

ఆచార్యుని విషయమున అపచారంబొనర్చిన నాలూరాను అనువాడును కడతేరినాడు. భగవంతుని విషయమున అపచారంబొనర్చినట్టి శిశుపాలుడును కడతేరినాడు. భాగవతుల విషయమున అపచారమొనర్చినట్టివారిలో కడతేరినవారు వీరని యింతకుముందెన్నడును వినియుండలేదని కూరత్తాళ్వారులభార్య ఆండాళమ్మగారు సాయించుదురు.

౩౭౦ వ వార్త.

ఒకచినముని నంబిళ్లగారు నంజీయరువారి సన్నిధిని సర్వేశ్వరుండు అవతారముల నెత్తిన దెందులకని యడుగగా, సర్వేశ్వరుండు అవతారములఁగొని యొనర్చినట్టి యమానవ కృత్యంబులన్నియును భాగవతాపచారమును సహింపజాలనందుననని నంజీయరుగారు సాయించిరి.

౩౭౧ వ వార్త.

"నకశ్చిన్నాపరాధ్యతి" (అపరాధ పడనివాడెవ్వడును లేడు) అన్నందున సీతాపిరాట్టి తనవిషయమున నొనర్చినట్టి యపచారమును సంహించి యుండును. "మిత్రభావేన సంప్రాప్తం" (మిత్రుండుగా వచ్చినవానిని) అన్నందున పెరుమాళ్లు తన విషయమున నొనర్చినట్టి యపచారమును సహించును.

భాగవతులవిషయమున నొనర్చినట్టి యపచారము వీరికే ప్రాణములు పోవునట్టుండును.

ఈచేతనుపిరాట్టి ఒక్కచేతినిన్ను ఉపదేశమొసంగినట్టి యాచార్యుండు ఒక్కచేతనున్ను పట్టుకొని శ్రీవైకుంఠముకుఁగొనిపోయినను, ప్రపన్నులవిషయమున నొనర్చినట్టి యపచారము ప్రతిబంధకముకాఁగలదు సన్నిధియందు తిరువాయ్ మొళిని విన్నపముచేయునట్టి వారివిషయమున అపచారమొనర్చినట్టి శ్రీవైష్ణవునిగుఱించిన కథను ఇందుకు దృష్టాంతముగాఁ గొనునది యని దేవకి పిరాట్టియమ్మగారు సాయించుదురు.

౨౨౨ వ వార్త.

వేదంబులనన్నింటిని పరిశీలించినను, శాస్త్రంబులనన్నింటిని పరిశీలించినను, ఆళ్వారుల ప్రబంధంబులనన్నింటిని పరిశీలించినను, ఆచార్యుల పాశురంబులనన్నింటిని పరిశీలించినను, శ్రీవైష్ణవునికి స్థిరమైన ఆచార్యాభిమానము తప్ప, మోక్షోపాయము వేఱొక్కటి లేదనియు, స్థిరమైన భాగవతాపచారము తప్ప మోక్షవిరోధి వేఱొక్కటి లేదనియును తెలియవచ్చుచున్నది.

౨౨౩ వ వార్త.

శ్రీరామానుజులవారు తమ యంతిమదశయం దిట్లు సాయించిరి.

ఒకదినమున శ్రీరామానుజులవారు తమ మనస్సులో నెక్కువయూర్తితో ఆలోచించి శ్రీరంగనాథునికి దండము సమర్పించి యిట్లు విన్నవించిరి,

అంతట శ్రీరంగనాథులు సైరాగ్యము కలిగినదని నాం గముగ ప్రపత్తిచేసినాడో! ఇప్పుడేమిటికని యడుగగా, కాలము మించిపోయినదేమని రామానుజులవారసిరి. కాల ముకు ఉత్తరవాదులము మేము కదా! కొంచము కాలము వరకుమిమ్ములను ఇక్కడనేయుంచిలోకమును నిర్వహింపచేయ తలంచినాము. అయితే మీరు చాల ఆతురపడుచున్నారు. ఇంకమీకు కావలసినదేమని యడుగగా, వెంటనే మీపాద ములతో జేర్చుకొనుటకు విన్నవించిరి.

అంతట శ్రీరంగనాథుడు ఈరోజు మొదలుకొని నాల్గవ రోజున అక్కడ యొనర్చెదమని చెప్పగా, అప్పుడు నాతో సం బంధముగల వారినిన్ని, వారితో సంబంధముగల వారినిన్ని అందరినిన్ని నేను పొందునట్టి లోకమునుబొందునట్లు చేయుం డని ప్రార్థించి, మఠమునకు వేంచేసి, వెంటనే స్వాములనంద రిని పిలిపించి యింతకు ముందెన్నడును సాయించియుండని యర్థంబులనన్నింటిని శ్రీరామానుజులవారు సాయించిరి.

దీనినంతయును చూచి స్వాములు అనుమానపడి, ఇది యేమని విన్నవింపగా, వారిని కిట్టపెట్టుకొడదని తలంచి ఈరోజు మొదలుకొని నాల్గవరోజున శ్రీరంగనాథుని పాద ములం జేరుదునని సాయించిరి,

ఈసంగతిని విని పిమ్మట వీరిలోవిడిచి ప్రాణములను ధరించి యుండజాల మని కొందరు స్వాములు ఆత్మహత్య నొనర్చుటకు ఉద్యుక్తులై యున్నసంగతిని గన్పెట్టి, ఆత్మహత్య గముఁజేయు వారున్నట్లయిన, శ్రీయఃపతియందాసల శ్రీపాదసా క్షిగ వారికి మాతోసంబంధములేదని శ్రీరామానుజులవారు

నొక్కి చెప్పగా, వీనున్ను ఈసంగతి వినినతోడనే మిక్కిలి దుఃఖించిన వారై, ఇక మేము చేయతగిన దేమి? క్రమముతప్పి కాని భగవదపరాధము లేకుండకాపాడవలయునే! యనిరి.

అంతట శ్రీరామానుజులు వారి నిట్లు సాయించిరి. వేదముల నన్నింటిని పరిశీలించి చూచినను, శాస్త్రముల నన్నింటిని పరిశీలించి చూచినను, ఆళ్వారుల దివ్య ప్రబంధముల నన్నింటిని పరిశీలించి చూచినను, ఆచార్యుల శ్రీసూక్తుల వన్నింటిని పరిశీలించి చూచినను, అధికారియున వానికి ద్వయము తప్పవేఱొక్క మంత్రము లేదనియు, మిథునము (పెరుమాళ్లు పిరాట్టి) తప్ప, వేఱొక్క వస్తువు లేదనియు, అట్టి మిథునము విషయమున కైంకర్య మొనర్చుట తప్ప, పురుషార్థము లేదనియు, ఆచార్యాభిమానము తప్ప, మోక్షోపాయము లేదనియు, భాగవతాపచారము తప్ప, మోక్షవిరోధి లేదనియును యేర్పడుచున్నది,

భాగవతాపచారము అనేక విధములు. వాటిలో ప్రధానములగు అపచారములు పన్నెండు. అవియేవి యనగా— జన్మనిరూపణమనియు, శరీర నిరూపణమనియు, పాకనిరూపణమనియు, అశ్రేయనిరూపణమనియు, అవయవ నిరూపణమనియు, ఆలస్యనిరూపణమనియు, వాసనిరూపణమనియు, బంధునిరూపణమనియు, ప్రకాశ నిరూపణమనియు, ప్రకార నిరూపణమనియు, వర్తననిరూపణమనియు, దోషనిరూపణమనియును.

జన్మ నిరూపణమనగా— "అరాద్రంవా భగవద్భక్తం నిషాదం శ్వపచంతథా వీక్షతే జాతిసామాన్యాత్సయాతి

నరకంనరః। నశూద్రాభగవద్భక్తా విప్రాభాగవతాస్మృతాః సర్వవర్ణేషుతే శూద్రాయే హ్యభక్తాజనార్దనే। యఃపశ్యతిశుభాచారంవైష్ణవంవీత కల్మషం। సవైయస్మిక కులేజాతంప్రణమేద్దండవద్భువి కిమప్యతాభిజాయంతే యోగినఃసర్వదోషిషు। ప్రత్యక్షతాస్మ నాధానాంవైషాంచింత్యంకులాదికం" (భగవద్భక్తుండైనట్టి శూద్రుని కాని కిరాతునికాని, చండాలునిగాని, వానిజాతినిబట్టి చూడకూడదు. అట్లు చూచువాడు నరకమును బొందును. భగవద్భక్తులయిన వారు శూద్రులుగానెన్నఁదగరు.విప్రులుగాను, భాగవతులుగాను నెన్నఁదగినవారు.—అన్ని వర్ణములయందును భగవద్భక్తులుకాని వారు శూద్రులుగా నెన్నఁదగినట్టి వారు. మంచినడవడిక గలిగి విష్ణుభక్తుండైనవాఁడు ఏకులమున జన్మించినట్టివాఁడైనను, వానిఁజూచిన వెంటనే దండము సమర్పించునది. అన్నికుల ముల యందును మహాత్ములు జన్మింప గలరు. భగవత్సాక్షాత్కారము గలవారగు అట్టి మహాత్ములను వారికులమును బట్టి చూడకూడదు) అని యీ మొదలగు పురాణ వాక్యములయందుఁ జెప్పియున్నందున వైష్ణవులయిన వారిని వారిజన్మనుబట్టి వంకపెట్టుట అపచార మనిపించు కొనుచున్నది.

శరీర నిరూపణమనఁగా—పురుష శరీరమనియు, స్త్రీ శరీరమనియు, ఆదిశేషువుని పాముశరీరమనియు,గరుత్మంతుని జటాయువును పక్షిశరీరమనియు, గంజేంద్రుని, ఆంజనేయుని, సుగ్రీవునిన్ని మృగములనియు, ప్రహ్లాదుని, శ్రీవిభీషణుని బలిచక్రవర్తి మొదలగు భగవద్భక్తులను రాక్షసులనియు, దేవతిర్యఙ్మానుష్యస్థావరములనఁ బదునాల్గు విధములగు శరీరములలో

భగవద్భక్తులు యేశరీరమును పరిగ్రహించి యున్నను, ఇట్టి శరీరముగల వారని వారిశరీరమును వంకపెట్టుట అపచారము.

పాక నిరూపణమనఁగా— షడ్భావ వికారములలోఁ జేరిన బాల్యయౌవన వార్ధక్యాది వయస్సులను నిరూపించుట.

ఆశ్రమ నిరూపణమనఁగా— బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమములలోనుండు శ్రీవైష్ణవులను ఈయా శ్రమము వారనియిట్లు వారి యా శ్రమముపై వంకపెట్టుట.

అవయవ నిరూపణమనఁగా— శరీరమునఁగాని, కరచరణాద్యవయవములయందు కాని, శ్రీవైష్ణవుల కెద్దియైన నొక దోషమున్నను, వారి జ్ఞానమే సర్వావయవ - పరిపూర్తియని తలంప కుండుట యపచారము.

*ఆలస్య నిరూపణమనఁగా— ప్రపన్నుండైన వాఁడు తనయొక్క శరీరము నంతగమనింపక యపరిశుభ్రముగా నున్నచో, అసహ్యపడక, అట్టిశరీరమునే భోగ్యమైనట్టి దానినిగాఁ దలపకుండుట అపచారము. తిరువాయ్ మొళిని విన్నవించునట్టి అరయరులకథను ఇందులకు దృష్టాంతముగాఁ గొనునది.

---

*శ్రీరంగమున వేంచేసియుండు శ్రీరంగనాథుని సేవించుటకై యిద్దఱు శ్రీవైష్ణవులు వచ్చిరి. వారి శరీరమునం దేదోయొక వ్యాధియుండఁగాఁ జూచి యాపన్నిధి అరయరు స్వాములు వారిని యచటి నుండి తరిమివేసిరి. వెంటనే యాయరయరు స్వాముల శరీరమునకొక విధమైన బొల్లి వ్యాధివచ్చి, వారు ఆవ్యాధిని నివర్తింపఁ జేసి కొనుటకై యరణ్యమున తపస్సు చేయుచుండఁగా, నచ్చటికి కణ్వమహర్షి వేంచేసి యేల యిచ్చటికి వచ్చినారని వారినడుగఁగా, వారు తమవృత్తాంతమును చెప్పిరి. అంతటమీరు తీర్థయాత్రలంజేసి దివ్యదేశములను సేవించుటచే మీ వ్యాధి నివర్తించునని చెప్పి వెళ్లిపోయెను. అంతట వీరు అన్నదేశములను తిరిగి అన్నియాత్ర

*వాస నిరూపణమనఁగా—శ్రీరంగము తిరుపతి కంచి ఈదివ్య దేశములు నుండి వేంచేసిన శ్రీవైష్ణవులను ఎంతయాదరించుదుమో, అట్లు ఒకసామాన్యపు పల్లెటూరి నుండి వేంచేసిన శ్రీవైష్ణవులను వారు వేంచేసి యుండిన ప్రదేశమే దివ్యదేశమని భావించి యుండక పోవుట యపచారము.

లఁజేసినను వీరిరోగము నివర్తింప నంచున ఒకచెట్టు క్రిందకూర్చొని యుండఁగా, ద్వారకావాసియగు శ్రీకృష్ణుండు ఒక వృద్ధుండగు శ్రీవైష్ణవుండుగా వీరికి సేవసాయించి వీరికాజబ్బుయేల వచ్చినదని యడుగఁగా, వారు తమ వృత్తాంతమును విన్నవించిరి. అంతట ఆ శ్రీవైష్ణవుండు దక్షిణ దేశమునందుండు హరిద్రానదిలో స్నానముచేసి యిచ్చట వేంచేసియుండు మన్నారు స్వామిని సేవించితిరేని, మీవ్యాధి కుదురునని చెప్పఁగా, వారు ఆశ్రీవైష్ణవుండు చెప్పిన ప్రకారము ఆదివ్యదేశమునకుఁ బోయి, అచ్చట హరిద్రానదిలో స్నానముచేసి,శరీరము స్వస్థపడినవారై, పెరుమాళ్లను సేవింపఁగా, పెరుమాళ్లు మా హరిద్రానదిలో స్నానము చేసినందున మీశరీరము స్వస్థపడినది కదా! యింక మేము చేయవలసినది యేమున్నదని యడిగిరి. దేవరవారే కదా వృద్ధశ్రీవైష్ణవుఁడుగా సేవసాయించి మమ్ములను యిచటికి రమ్మని చెప్పి మావ్యాధిని నివర్తింపఁ జేసినది. కావున,ఇఁక, దేవరవారి క్షేంకర్యములో మమ్ములను నుంచుకొనుమనివారు ప్రార్థింపఁగా, పెరుమాళ్లున్న వారికి తీర్థప్రసాదములను,శఠగోపమునున్న కృపచేసి,వారిని తను క్షేంకర్యములోనుంచుకొని, అప్పటినుండి వీరికి శుక్లహరిద్రార్ణములను తిరునామములనున్న కృపచేసిరి,

*విశ్వామిత్రమహర్షి సన్నిధిని సమస్త విద్యలను అధ్యయనముచేసిన శాలవుండను బ్రాహ్మణుండు గురుదక్షిణను ఇవ్వనియెడల తనకు ఈవిద్య నిలువదని నిశ్చయించుకొని విశ్వామిత్రులవారి సన్నిధికివచ్చి "తమకు నేను సమర్పింపఁదగిన గురుదక్షిణ ఏదోఆజ్ఞాపియ్యవలెను" అనియడుగఁగా ఆయన నీవు మాకు ఏదక్షిణయును ఇవ్వ నక్కరలేదు. ని శిక్షావిధిని భక్తికిని

బంధునిరూపణమనఁగా — తనయొక్క ప్రకృతి బంధువులలో ఒక్కరు శ్రీవైష్ణవులుగా నున్నట్లయిన, వారిని తనకు స్వాములనుగాఁ దలంపకుండుట అపచారము.

మిక్కిలి సంతోషించినాము. ఇఁకను నీయిష్టానుసారముగా నీయింటికి వెళ్లుము" అని చెప్పినను, ఈగాలవుండు అట్లుచేయక దక్షిణను పుచ్చుకొమ్మని నిర్బంధించుటచే ఁఁకిఞ్చిదాగతి సంరంభో విశ్వామిత్రో ఽబ్రవీదిదమ్। ఏకతఃశ్యామకర్ణానాం శతాన్యష్టౌ తురంగమాం। చంద్రకుంభాణాం గచ్ఛగాలవ మాచిరమ్" అన్నట్లు ఆ మహర్షికి కోపమువచ్చి గాలవునివైపు చూచి ఁఁదేహమంతయు చంద్రమండలమువలెనే తెల్లనై ఒక్క చెవియు త్రోక తెల్లనైయుండు ఎనిమిదివందల గుఱ్ఱములను శీఘ్రముగాఁ దెచ్చియిమ్ము", అని పలికెను. ఇదానిని విని గాలవుండు మిక్కిలి వ్యాకులపడి ఏమిచేయుటకు తోఁపక ఏమిచేయవలెను అని పలువిధములుగా నాలోచించి సర్వాభీష్టప్రదుండగు సర్వేశ్వరుని యుపాసించుటకు ఉద్యోగించుచుండఁగా, వుగ్వాను ఈతనికి స్నేహితుండయియున్న శ్రీగరుత్మంతుండు వెదుకుచువచ్చి నిలువఁబడఁగా, ఆయనను గాలవుండు స్తుతించి ఇందులకుఁ ఉపాయమేమని యడిగెను. అప్పుడు శ్రీగరుత్మంతుండు ఁఁనిన్ను ఈభూమినంతయును త్రిప్పెదను ఇద్దరమును వెళుదమురా" అని ఈతనిని తీసికొని సంచారముఁ జేయునప్పుడు శ్రీమకిలుఁగా నిచట విశ్రమించి పోయెదమను కొని పశ్చిమసముద్రతీరమునందు బుషభమనెడి పర్వతమునకై నివసించుచున్న జ్ఞానాధికురాలగు కాండిలీయను భాగవతోత్తమురాలిని సేవించి నమస్కరింపఁగా, ఆమె మర్యాదరముతో వీరిని సత్కరించెను. అవంతరము విశ్రమించి శయనించి యుండునప్పుడు ఁఁఇట్టి విలక్షణురాలయిన ఈమె ఒక విలక్షణ దేశమునందు నివసింపకపోయెనేఁ?" అని శ్రీగరుత్మంతుఁడు విచారించి ఁఁఈమెను ఒక దివ్యదేశమునకుఁ గొనిపోయి అచ్చట ఉంచివేసెదను" అని యాలోచింపుచు శయనింపఁగా, ఆయన ఆమె నివసించుదేశమును హీనముగాఁదలంచిన అపచారముచేత రెక్కలుడిగి

ప్రకాశనిరూపణమనగా—ఆచార్యులను, పీఠాధిపతులను, పూజ్యులయినట్టి వారినిన్ని, ప్రసిద్ధముగ ఆచార్యకైంకర్యమునున్ను దాస్యమునున్ను చేయువారినిన్ని, ఉపాయశూన్యులై యాశ్రయించి యుండువారినిన్ని వీరినండజీనినిన్ని సమానముగా రక్షకులని తలంపకుండుట యపచారము.

ప్రకార నిరూపణమనగా— తిరునందన వనమును పాలించునట్టి ప్రపన్నులనున్ను మండపములను కట్టించియిచ్చునట్టి ప్రపన్నులనున్ను, గంధము తీయుట మాలలనుకట్టుట, దీప మ్ములుబెట్టుట యీమొదలగు కైంకర్యములనొనర్చునట్టిప్రపన్నులను, ఇంకను ఇవ్విధములగు తక్కిన కైంకర్యములు జేయునట్టి ప్రపన్నులనున్ను, పైకిచూచుటకు యేమిన్ని చేయకయే యూరకయుండునట్టి ప్రపన్నులనున్ను సమానముగ ఉద్దేశ్యులని తలంపకుండుట యపచారము.

వర్తన నిరూపణమనగా—శ్రీవైష్ణవులు దేహయాత్రకుగాను సంసారులవద్ద వ్యవహారముజేసికాని, వ్యవసాయ

నిశ్చేష్టుండై యుండగా, దీనిని కూడపోయిన బ్రాహ్మణుండు చూచి, "ఇకిన్ని లే మనసాధ్యాతిమశుభం పతతాంవర నవ్యాయం భ తస్సలోపే వ్యభిచారో భవిష్యతి" "మీనస్సులో దేనినైనచెడుపును తలంచి యుంటిరా? దేవరవారికి కొంచమైనను ప్రమాదము గలుగుట కవకాశములేదేకి అని యడుగగా. నంతట గరుత్మంతుడు "జరిగినది నుమీ" అని తాము ఆ భాగవతోత్తములాలి విషయమున తలంచినదానిని వారితోజెప్పగా, అనంతరము దీనిని హుమింపజేసికొనుటకై యామెను ఆశ్రయించి, ఆమె యనుగ్రహముచేత ఆయపచారము శాంతింపగా, గరుత్మంతుండు పూర్వమువలెనే రెక్కలను లభించెను.

ముచేసి కాని, ఆయుధము జేతపట్టుకొని సేవచేసికొని యేవిధ
మున సుఖముగా జీవించుచున్నను, ఇవ్విధముగా నున్నారని
హీనముగాదలంచుట యపచారము. ఇందులకు కవరై వ్యవ
హారి కథను దృష్టాంతముగా గొనుచున్నది.

దోషనిరూపణమనగా— శ్రీవైష్ణవుల శరీరముకు
అనుకూలమైనట్టి నడవడికను ''సాకథా భారతీపుణ్యా ద్రౌపదీ
చ పతివ్రతా। తద్విధా పాండవాధన్యా। ప్రసన్నే పురుషో
త్తమే'' (సర్వేశ్వరుండు సంతోషించినందున భారతము పు
ణ్యకథయయినది. ద్రౌపది పతివ్రతయైనది, పాండవులు ధన్యు
లయినారు) అన్నట్లు త్రికరణశుద్ధిగ విశేషజ్ఞులయి, అయితే
అనుష్ఠానము గలవారు కారనియు నిట్లు శ్రీవైష్ణవులను తప్పు
పట్టుట యపచారము,

తాను శ్రీవైష్ణవుల దోషములను చూడగూడదు. కం
టితోజూచి, మనస్సుతోతలంచి, వాక్కుతో జెప్పినట్లయిన,
కనకమృగంబును గొనిరమ్మని శ్రీరామచంద్రుని పంపినప్పుడు
సీతాపిరాట్టికి సంభవించిన యపచారము సంభవించును. అది
యెట్లనిన, పేయిమన్మధులవలెనే సుందరమైనవై, పంచోపని
షన్మయమై (హ క వు హ 3 వు హ క వు) అని దివ్యమం
గళ విగ్రహము ననుభవించునట్టి యీమె శబ్దాదివిషయ పా
వణ్యమువలన బంగారమువలె ప్రకాశించుచున్నట్టి యొక
మృగముకై యాశపడి శ్రీరామచంద్రునిపంపి పరమభాగవతు
లగు శీలప్ప స్వామి వారితో కఠినోక్తులను మాట్లాడినప్పుడే
రాక్షసులచేతిలోజిక్కుని చెరలోనుండవలసివచ్చినది. కావున
వాచకమైనట్టి యపచారమునకు ప్రాయశ్చిత్తము లేదు, ''నతి

మామి కదాచన" (నాభక్తులను ద్వేషించువారి నెన్నటికిని క్షమింపను) అనియు, "మద్భక్తం శ్వపచం వాపి నిన్దాం కుర్వన్తియే నరాః! పఞ్చకోటి శతేనాపి నక్షమామ్యు వసున్ధరే" (చండాలుండైనను, నాభక్తుండైనట్టివానిని నిందించునట్టివానిని కోట్లకొలది సంవత్సరములపైని యయినను క్షమింపను) అనియును భగవంతుండు స్వయముగ చెప్పియున్నాడు కదా! ఇవియే పన్నెండు అపచారములు.

వీటిలో నొక్కొక్కటి అనేకవిధములుగా విస్తరిల్లును. ఈ యపరాధములను స్వయముగ చేయుటయు, తనకు ఉద్దేశ్యుండగు ఆచార్యుం డొనర్చినట్లయిన, "నియమాతిక్రమం రహసి బోధయేత్" అన్నట్లు ఏకాంతముగా నున్నప్పుడు బోధించి వాటిని మానివేయింపక పోవుటయు, పరతంత్రులయినవారు అట్టి యపచారముల నొనర్చినప్పుడు, వారినికొట్టి తిట్టి మానివేయింపక పోవుటయు, శ్రీవైష్ణవులు పరస్పరము అపరాధంబుల నొనర్చుకొనునప్పుడు వారిపాదములను పట్టుకొనియైనను, సాధ్యమైనంతవరకు నియమించి మాన్పించివేయక పోవుటయును, వారు అట్లు అపచారముల నొనర్చుటను మానివేయనప్పుడు, అందులకై తాను భగవత్సన్నిధిని శరణాగతి చేయకపోవుటయు, శ్రీవైష్ణవులు రహస్యముగా నొనర్చినట్టి యపచారములను బయలుపఱచుటయును, అపరాధములకు గాను క్షమాపణము కోరినట్టి వారినిన్ని భాగవతాపచారమొనర్చినట్టి వారినిగాఁదలంచి యుండుటయును ఇవియన్నియును భాగవతాపచారము సంభవించుటకు కారణభూతములు.

అవశ్యముగ అనుష్ఠింప వలసినవియగు పన్నెండింటిని తెలిసికొని యుండవలయును. అవియేవియనఁగా— ఆహార నియమమును, విహార నియమమును, అన్నసీయమును, భోజన నియమమును, జ్ఞాననియమమును, స్వరూపనీయమును, ఉపాయ నియమమును, ఉపేయ నియమమును, వాస నియమమును, పాకనియమమును, ఆచార నియమమును, సంసర్గ నియమమును.

ఆహార నియమమనఁగా— భాగవతుల అన్నము భుజించుట.

విహార నియమమనఁగా—భగవత్సన్నిధులయందును, భగవంతునికిగాను, యేర్పఱిచిన పూలతోటలయందును, తమ యాచార్యుండు వేంచేయునట్టి తావులను, ఇంకను విలక్షణములగు ప్రదేశముల యందును సంచరింపకుండ తక్కిన తావుల యందు సంచరించుట.

అన్న నియమమనఁగా— ప్రతిపక్ష్యులను దీనుఁడై యాచింపక, బియ్యము గంధము, సన్నిధి కైంకర్యము మొదలగు వాటికిఁగావలసిన ద్రవ్యములుగాను అనుకూలులను సంబంధించి యాచింపక, తన పొలములో తనశేఁకరముతో కష్టపడి సంపాదించిన ద్రవ్యమును కాని, అనుకూలులయినవారు ప్రీతితో నొసఁగినట్టి ద్రవ్యమును కాని, అక్రమోపాత్త చేయుటచే సంపాదించినట్టి ద్రవ్యమును కాని స్వీకరించుట.

భోజన నియమమనఁగా— ఈ పైసిచెప్పిన విధమున సంపాదించినట్టి ద్రవ్యమును భగవద్భాగవత సన్నిధియందు సమ

ర్పించి ప్రసాదమును లభించునప్పుడు, అది వారిప్రసాదమును స్వీకరించుటయనియు, తున్నివృత్తి మాత్రమనియు, దేహధారణ మాత్రమనియును, పురుషార్థమనియును తలంచియుండుట.

స్నానసియమమనఁగా— పాపనిమోచనార్థమని కాని, ప్రయోజనాంతరమునకు కాని, పుంసును కడుగుకొనుచున్నామని కాని, అధికారిసంపత్తుకు అనుకూలంబని కాని, శరీరమాలిన్యము పోవుటకుగాను కాని కాకుండ, భర్తయొక్క భోగమునకుగాను పతివ్రతయైనట్టిస్త్రీ స్నానముచేయునట్లు, భగవద్భాగవత సమారాధనముకుగాను స్నానముచేయుట.

స్వరూపసియమమనఁగా— భాగవత శేషభూతుండుగానుండుట.

ఉపాయనియమ మనఁగా—ఉపాయాంతరముల నవలంబింపనివాఁడై యుండుట.

ఉపేయనియమ మనఁగా— ప్రయోజనాంతరములు లేనివాఁడై యుండుట.

వాసనియమమనఁగా—అనన్యప్రయోజనులగు మహాభాగవతుల గృహముయొక్క తలవాకిటిని కాచుకొని వర్తించుట.

భోగనియమమనఁగా— అట్టివారి సేవయే యన్నిభోగంబులని తలంచి యుండుట.

ఆచారనియమమనఁగా— అర్థకామాభిమానముల మూలముగ శ్రీవైష్ణవుల మనంబును, ఆచార్యుని మనంబునున్ను నొప్పింపక నడుచుకొనుట.

సంసర్గనియమనంగా—సాత్వికుల యొప్పుదలగల దేశమున నివసించుట.

ఈపై నియమములనన్నింటిని గమనించుచు ప్రవర్తించునట్లయిన, పైనికన బఱచిన యపరాధం బొక్కటియును గలుగుట కవకాశ ముండనేరదని తెలిపినవారయిరి.

౨౭వ వార్త.

మనమనుష్యులు శ్రీవైష్ణవులం జూచినట్లయిన, తమవలెనే సంసారులనుగాం దలంచియుండుట యనెడి దోషము లేకుండ ప్రవర్తించు కొనుట మంచిది. ఏలయనంగా—(తిరువుడైమన్నర్=శ్రీమంతులగురాజులు) అనియు, (శెల్వుమామణికళ్=సమృద్ధములై శ్లాఘ్యములైన మణులు) అనియు, (నిలత్తేవర్ = భూజీవతలు) అనియు, (వెళ్ళియూర్ = జ్ఞానవంతులు) అనియు, (పెరుమక్కళ్ = అసాధారణులైన ప్రాప్యులు) అనియు, (పెరున్దవత్తర్= గొప్పభక్తులు) అనియు, (ఉఱువుడై యాళుడైయూర్ = సర్వేశ్వరుని ధ్యానించు వారు) అనియు, (శిరుమామనిశర్ = చిన్నవారయిన మనుష్యులు) అనియు, (ఎమ్బిరాట్టి శిన్నఞ్జీవరివర్ = సర్వేశ్వరుని చిహ్నములయిన వారు) అనియును మనకులపతులగు ఆళ్వారులందఱును శ్రీవైష్ణవులను ఈపైని గనంబఱచిన తిరునామములతోం బేరొక్కనుటంజేసి, వారిని తనవంటి మనుష్యసామాన్యులనుగాం దలంచుట యపచారము.

౨౮వ వార్త.

శరీరమును కష్టపెట్టి (నిదిధ్యాసనము మూలముగ) ఆత్మను సాక్షాత్కరించుట యెట్లో, నారమనఁబడు జగత్తువిష

యమున నైరాగ్యమును గలుగఁ జేసికొని నారాయణుని సా
క్షాత్కరించుటయును అట్టిదే.

౩౮౭ వ వార్త.

భూమి బ్రద్దలయినట్లయిన దానిని కుట్టుట యసంభవమగు
నట్లును, కొండ బ్రద్దలయి నట్లయిన, దానిని నిలువ పెట్టుట
యసంభవ మగునట్లును, సముద్రము పొరలిపోయి నట్లయిన,
దానిని అణచిపెట్టుట యసంభవమగు నట్లును, శ్రీవైష్ణవులను
చిన్నచూపుచూటచే గలుగునట్టి అపచారమును తొలగించు
టయును అసంభవము.

౩౮౮ వ వార్త.

పొరుగూరినుండి శ్రీరంగనాథుని సేవించుటకై యొచ్చి
నట్టి యిద్దరు స్వాములు పరస్పరము ప్రీతివలన ఒక్కరినొక్కరు
విడినాడక యుండిరి. ఇట్లుండ, ఒక సమయమున రాగ ద్వేష
ముల మూలముగ వారిలో నొక్కరు అచ్చాం బిళ్లగారి సన్నిధికి వచ్చి, వేఱొక్కరి దోషములను విన్నవింపఁగా, సన్నిధి
నుండు స్వాములలో నొక్కరు అన్యాయి యీలాగున విన్న
వింప వచ్చునా? యని అచ్చాపిళ్లగారి నడుగఁగా, వారిట్లు
చెప్ప వచ్చును సుమీ! అనుచు అచ్చాపిళ్లగారు ఇట్లుసాయిం
చిరి. దండించునట్టి యముండు సయితము "పరిహార" అనఁగా
తన దూతలతో శ్రీవైష్ణవుల చెంతకు పోవద్దని చెప్పియున్నాడు.
సీతాపిరాట్టి "నకశ్చిన్నాపరాధ్యతి" (అపచార పడనివాఁడె
వ్వడున్నాడు) అని చెప్పినది. పెరుమాళ్లు "శెయ్ తాల్ నన్ను
శెయ్ తారో" (నాదాసులు అపచారములనొనర్చినారంటివేని
అది నాకిష్టమే) అని చెప్పియున్నాడు. ఆళ్వారులును "అవన్ట

నరెవ్విన్నైయ గాకిలమ్" (భగవద్భక్తులు యెట్టి నడనడికకల వారయినను మాకు ఉపాదేయులు) అని సాయించి యున్నారు. ఇట్లుండ, వారితప్పులను గన్పెట్టినట్టి వారు వీరుతప్ప మరియెవ్వరున్నారు? అని సాయించిరి.

౨౯ వ వార్త.

ఒక దినమున అప్పిళ్లగారు సోమాశి యాండానుని జూచి, "ఆండానే! దేవరవారు జ్ఞానవృద్ధులై, నయోవృద్ధులై, స్వభావమునందును అందఱిని మించినవారై, భాష్యభగవద్విషయములకు రెంటికిని నిర్వాహకులై, అన్నివిధముల చేతను గొప్పవారైయున్నారు. భాగవతాపచారమునిమిత్తమై నేనున్న వస్త్రముకొంగున ఒకముడివేసికొనుట మంచిదని సాయించిరి.

౩౦ వ వార్త.

మన విషయమున అపచార పడనలసినది యేమున్నదను కొని, తనవిషయమున నొనర్చిన యపచారమును సర్వేశ్వరుండు సహించును. భాగవతాపచారమును, ఈతండుచాపల్యము మూలముగ జేసియున్నట్లయిన, ఈతండేమి చేయగలడనుకొని దానినిన్ని క్షమించును. అసహ్యాపచారము నెన్నటికినియెవ్విధమునను క్షమింపడు. సదాచార్యుండు తనపై బెట్టుకొని నట్లయిన, దానినిన్ని క్షమించును. దృష్టాంతము— "మయిద్వేషాను బంధోభూత్ సంస్థితా ఉత్థితేతవ మత్పితుఃత్వత్కృతంపాపం దేవత్వత్తః ప్రణశ్యతి" (ఓస్వామీ! మాతండ్రి నీయెడల యొనర్చినట్టి యపచారము నీకృపవలన నశించుగాక) అని వేడుకొనగా సర్వేశ్వరుండు క్షమించినాడు కదా!

ఏబదియవవార్త.

ఒకనికి భాగవత శేషత్వము స్వరూపము. భాగవతుల యనుగ్రహము ఉపాయము. భాగవత కైంకర్యము ఉపేయము. భాగవతాపచారము విరోధి. ఏదొకదాని నిమిత్తమున భాగవతులయెడల అనురాగమును, నిర్నిమిత్తముగా వారియెడలద్వేషమును ఇవి యొకనికి స్థిరముగానుండు దోషములనబడును.

ఏబదిఒకటవవార్త.

పిశాచావరన్దగుమ్ పెరుమాళ్లు గాసులు పెట్టు సాయించుచుండు. సర్వేశ్వరుండు నొచ్చుకొనును, మరచిపోవును, సహించును, దండించును, ఎట్లన. ప్రయోజనాంతరపరులను చూచిన తోడనే నాయొక్క రక్షకత్వమును అపహరించుకొనిపోవుచున్నారే! యని మనస్సున నొచ్చుకొనును. తనవిషయమున నొనర్చినయపచారములను మరిచిపోవును. తనయాజ్ఞాతిక్రమించుటను సహించును. భాగవతాపచారమున్నచో దండించును.

ఏబదిరెండవవార్త.

ఒక దినమున నడాతూరమ్మాళ్ అనువాగు ఒక శ్రీవైష్ణవుని చెయ్యిబట్టుకొని పోవుచుండగా, నడువిలి తిరువీధియందు ఒకచండాలకులమున జన్మించిన శ్రీవైష్ణవులు దగ్గరకు రాగా, చేయిచ్చి కూడపోవుచుండ శ్రీవైష్ణవులు వారిని జూచి నిబట్టి ''దూరముగా పోరా'' అని చెప్పగా, ఈ మాటను కూరత్తాళ్వారులు విని, వెంటనే మూర్ఛిల్లిరి. వారు తెప్పరిల్లుకొని లేవగానే దగ్గరనుండు స్వాములు ఇదియేమని యడుగగా, తిరుక్కులమున తిరువవతరించి రెండునదులకును మధ్యను (శ్రీరంగమున) నివసించునట్టి భాగ్యముగల మహానుభావుడా!

మాలవాడు! చిరకాలముగ ఆత్మాపహారము నొనర్చుచు తిరుగు చుండునట్టి నేనుకాదా మాలవాడనని సాయించిరి.

ఆహార వార్త.

శ్రీవైష్ణవులకి స్వరూపానుకూలములగు ఆహారములు మూడు, స్వరూపానుకూలములుకాని ఆహారములు మూడు అనుకూలములుకాని ఆహారములనఁగా అనుకూలులయినట్టి వారిని కష్టపెట్టి జీవించుటయు, ప్రతికూలుల దయను అపేక్షించియుండి జీవించుటయు, సాధనాంతర మనెడి తలంపుతో కైంకర్య మొనర్చి జీవించుటయును.

అనుకూలులను కష్టపెట్టి జీవించుట యనఁగా సర్వేశ్వరుని ప్రాణస్థానమున దెబ్బకొట్టి జీవించుట. "ఆయిర్‌కొళ్ళుం దాయ్" (గొల్లపిల్లవాడుగాఁ బుట్టినవాఁడు) అనియు, "పత్తరావిదైయే" (భక్తులు ప్రాణముగాఁ గలవాఁడు) అనియు, "జ్ఞానియేత్వాత్మైవమేమతం" (జ్ఞానియయిన వానిని నాయాత్మనుగాఁ దలంచుదును) "నాహమాత్మానమాశాసే మద్భక్తైస్సాధుభిర్వినా" (నాకు భక్తులగు సత్పురుషులు లేకుండ నన్ను ఉన్నట్టి వానినిగాఁ దలంపను) అనియు "మమ ప్రాణాహి పాండవాః" (పాండవులు నాకు ప్రాణభూతులు) అనియును సర్వేశ్వరుండే స్వయముగ చెప్పియున్నాడు కదా!

ఈ యర్థమును వడుగు నంబిగారు ఇట్లు సాయించుచున్నారు. భగవదపచారమనఁగా, భగవంతుని శరీరము విషయమున నొక చెడుపును తలంచియుండుట. భాగవతాపచారమనఁగా వానికంటె మీఱ కర్రతో గొట్టుటవంటిది. "యేప్రపన్నా మహాత్మానస్తేమే నయనసమ్మతః" (మహాత్ములయిన వారు

నాకు నేత్రము వంటివారు) అని భగవంతుండు న్యాయముగ చెప్పియున్నాడు.

ఈ యర్థమును గుఱించి వానమామలై యాండాను గారు ఇట్లు నాయించుదురు:— సాత్వికులను కష్టపెట్టుట యనఁగా,— పెరుమాళ్లకున్న పిరాట్టికిన్ని భోగ్యమైనట్టి కౌస్తుభమును గొరివితో గోకుట వంటిది.

ఒక దినమున వకుళాభరణ సోమయాజిగారు తెమ్మవవారి యాండానను వారిని సర్వేశ్వరుండు ఈలోకమునకు వచ్చి యవతరించుటకు హేతువేమని యడుగఁగా, భాగవతాపచారమును సహింప జాలనందుననని బదులు చెప్పిరి. కావున శ్రీవైష్ణవులను కష్టపెడితిమేని, సర్వేశ్వరుని మనస్సు మిక్కిలి నొచ్చుకొనును.

ప్రతికూలుల దయను అపేక్షించి యుండుట యనఁగా— రాజమహిషియైనది రాజసన్నిధియందు ఒక నీచుని యాశ్రయించి యుండుట వంటిది.

తిరుగవవార్త.

త్రిభువన దేవుండు భట్టరువారి యాభిజాత్యముఁగని, మీరు మావద్దకొక రోజు రావలసినది యని కోరగా, శయనించి యున్నట్టి వాఁడు, (రంగనాథుండు) తనకృపనువెను దీయునట్లయిన, నీనాకిట కాచు కొనియుండుటతప్ప మాకు వేఱే గతి యున్నదా! యని భట్టరువారు బదులు చెప్పిరి.

ప్రన్నుండైన వాఁడు కట్టుకొను బట్టకుగాను ప్రతికూలులన పేక్షించుట యనునది భర్తయొక్క పోషణలో నున్నట్టి పతివ్రత పైఖర్చులకు గాను వేఱొక్క పురుషుని స్వీకరిం

చుట వంటిది. యని ఈయుద్ధమును కందాడై యాండానుగా రు యరుగారికి చాటించిరి.

సాధనబుద్ధితో కైంకర్య మొనర్చుట యనఁగా— కూలిలేకుండగనే మొకట పనిచేసి పిమ్మట కూలియడుగుట వంటిది. ఈయర్థము విషయమై కందాడై యాండానుగారు గోపాల జీయరుకుయిట్లు చాటించిరి. కైంకర్యము నొనర్చి యందులకై ప్రతిఫలమును కోరుట యనఁగా— లోకమున నందఱికిని తెలియునట్లు ఒకని పెండ్లాడి, రాత్రిభర్తతోఁగూడ యుండి, తెల్లవారగానే యందులకు కూలి యివ్వమని రొండి పట్టుకొని లాగుటవంటిది. అదియేమి? కైంకర్యము జేయు వాఁడు జీవనము చేయుటదా? యంటివేని, చెప్పెదను.

ఒకడు ఒకపారతో పనిచేయు చున్నట్లయిన, ఆపార అరిగి పోయినచో, పనిచేయువాడు ఇనుముఁగొనివచ్చి దానిని బాగు చేయించు కొనునే కాని, పారయే స్వయముగ ఇనుముఁ గొనివచ్చి తనను బాగుచేయించుకొనునట్లు చూచియుండ లేదు. అట్లే యీతనిచే పనిచేయించు కొనునట్టివాని తలపై కదా యీతని జీవనమును గుఱించిన భారముండుననిరి.

ఆర్ష వార్త.

అనుకూలాన్నమనఁగా—అనుకూలులు ఆదరణతో ఇచ్చు నదియు, శిష్యుండు వినయముతో ఇచ్చునదియు, మధుకరవృత్తి లేకొని జీవించుటయును. ఈ యర్థమును ప్రపన్నులిట్లు సాయించుదురు, భోగ్యమనెడి తలంపుతో కైంకర్యము నొనర్చి జీవించుటయు, అనుకూలులు ఆదరణతో నిచ్చునదియునువానికి గౌరవము. శిష్యుండిచ్చుట యనునది కోవెలయధికారులు

ఉద్గాణములోనుండి యిన్నాఁగా స్వీకరింపఁట నంటిని. ముష్టి యెత్తుకొనుటయును వాఁడు యేర్పాటుచేసిన వాట్లలోనుండి గొనియెఁగాఁట. ముష్టి దొరకకపో లేదుఃఖము కలుగదా? యంటి వేని, దొరికినను ఒకముష్టి, దొరకకపోయినను ఒకముష్టిగే కాన, ఆదుఃఖము అప్పుడు ఉచ్చరించుచుండునట్టి భగవన్నా మమువలన శమించునని నంబిళ్లగారు సాయించుదురు.

౨౫౨ వ వార్త.

భోజన విరోధియనఁగా— ఒకవైష్ణవుండు ఆదరణతో అన్నము పెట్టునప్పుడు, భుజించువాఁడు అది బాగున్నది, యిది బాగుగాలేదని వంకపెట్టుటయు, భోజనము పెట్టువాఁడు ఇది వీనికి తగదా! అను తలంపుతో నుండుటయును.

భోజ్యవిరోధి యనఁగా—అన్నము పెట్టి యింత తిన్నాడు, అంత తిన్నాడని లెక్కచూచుచు పెట్టిన యన్నము.

స్వరూపాను రూపమగు భోజనమనఁగా— ప్రతిష్టకు గాని, గౌరవముకు గాని, నేను యన్నమును పెట్టుచున్నానను అహంకారముతో పెట్టిన భోజనమును విడిచిపెట్టి ,,నెయ్యమ రిన్నడిశిల్'' (నెయ్యితోనిండియున్న భోగ్యమగు ప్రసాదము) అనియు, ,,నల్లతోర్శోరు'' (దివ్యమైన యన్నము) అనియు, ,,ఉణ్ణుమ్శోరు'' (భగవంతునికి భోగ్యమైనయన్నము) అని చెప్పియున్నట్టి భోజనమును భుజించుట.

౨౫౩ వ వార్త.

శ్రీ రామానుజులవారు శ్రీరంగమునుండి తిరుపతికి వేం చేయునప్పుడు మార్గమధ్యమున ఉత్తరనల్లూరను గ్రామమున బసచేసిరి. ఆవూరిలో వానమామల దాసులను గొల్లవైష్ణవుం

డొక్కడు పాలను కాచుకొనివచ్చి శ్రీరామానుజుల వారికి సమర్పింపఁగా, వారు వాటిని ప్రీతితో ఆరగించిరి. తిరుపతి నుండి తిరిగి వచ్చునప్పుడును వారు ఆ వూరిలో బసచేయఁగా, ఆగొల్లవైష్ణవుండు మునుపటివలెనే పాలనుగొనివచ్చి సమర్పించెను. రామానుజులవారు ఈపాలు బాగుగానున్నవి యని చెప్పగా, ఆగొల్ల వైష్ణవుండు క్రిందటితడవ ప్రీతితో నారగించినారని యిప్పుడున్ను మంచిపాలను గొనివచ్చినానని చెప్పెను. దానిని విని (యది యహంకారముతో సమర్పించినదగుటంజేసి) శ్రీ రామానుజులవారు ఒకరోజు ఉపవాసముండిరి.

ఏడవ వార్త.

ఒక శ్రీవైష్ణవుండు వేఱొక్క శ్రీవైష్ణవునికి భోజనము పెట్టునప్పుడు, ఇంత కాలముగా నిది లభింపక పోయనేయని దుఃఖమును, ఇకను ఆరగించమని ప్రార్థనయును, కృపతో వేంచేసినారని యుత్సాహమును, ఏమియుపచారము ఘటస్థించునోయను భయమును పదార్థములు దొరకలేదను దుఃఖమును, నేటికి యీశ్వైంకర్య్యలభించినది కదా!యను సంతోషమును గలిగి యుండవలయును.

ఎనిమిదవ వార్త.

ఒక దినమున పిళ్ళైనగరి పిళ్ళైయను వారు శ్రీవైష్ణవులకు తదీయారాధన చేయుచున్నారను సంగతిని భట్టరువారు విని, వారియుద్దేశము నెఱుంగవలయుననుతలంపుతో వారియింటికి పోయిరి. సాపాటుసమయము కాఁగానే, పిళ్ళగారు స్వాములందరును లోపలికి వేంచేయవలసినదని విన్నవించిరి. అప్పుడు

భట్టరువారు పిళ్ళగారినిపిలిచి మీరు ఏయుద్దేశముతో ఈ తదీయారాధనము జరిపించుచున్నారని యడుగగా, రాబోవు స్వాములకు వంటచేయుటకై ముందొచ్చియున్నట్టి స్వాములు అన్నపుతప్పెలను ఖాళీచేయుసరను యుద్దేశముతో జరిపించుచున్నానని పిళ్ళగారు విన్నవించిరి. అంతట భట్టరువారు స్వాములవైపు చూచి ఇట్టిశ్రమంపులేనట్టి ఆహారమును భుజించుట యుజ్జీవన హేతువని నాయించిరి.

౨౯ వ వార్త.

శ్రీకృష్ణుండు విదురునియింట భుజించినది ప్రతిఫలమున పేక్షింపకుండ పెట్టినయన్నమనికదా! ఇట్టితనంపులేనట్టి యన్నముకదా అది! ఆయన్నము "ఉణ్ణుమేశోరు" అన్నట్లు, భగవంతునికి భోగ్యమైనది.

౩౦ వ వార్త.

బ్రాహ్మణార్థపు భోజనమును, పెండ్లింటి భోజనమును, పూటకూండ్లయింటి భోజనమును, తన గౌరవమునకై పెట్టిన భోజనమును, ఏదోయొక ప్రయోజనము నుద్దేశించి పెట్టిన భోజనమును, ఎంగిలియన్నమును భుజించుటయును ఇవియాఱు నుత్యాజ్యములు. ఇవికాక, తక్కిన యన్నముకదా శ్రీవైష్ణవుండు భుజింపదగినది యని తీర్థంగుడి జియ్యరు సాయింమదురు.

౩౧ వ వార్త.

విషయ ప్రావణ్యమునుబట్టి చూచితిమేని గణికా సంగముకంటెను విధవాసంగము ఎక్కువ పాపము. విధవాసంగముకంటెను బ్రాహ్మణస్త్రీసంగము ఎక్కువపాపము. బ్రాహ్మణ

---

* పంక్తిలో నొక్కరు లేచిపోగా, భుజించునది యెంగిలి యన్నము.

స్త్రీసంగముకంటెను మాతృసంగము ఎక్కువపాపము. మాతృ సంగము కంటెనున్ను నైష్ఠిక స్త్రీసంగము ఎక్కువ పాపమని యేఱుంగునది.

ఆరవ వార్త.

శరీరము జనులవత్తిడి సహింపదు. స్వరూపము ఏకాంతమును సహింపదు. భగవద్విషయానుభవమునకు వెలుగును గోష్ఠియును అనుకూలముగా నుండును. (స్త్రీభోగాది) క్షుద్ర విషయానుభవమునకు చీకటియును, ఏకాంతమును అనుకూలముగా నుండును.

ఏడవ పార్త.

అవిలక్షణ విషయ స్పర్శమనియు, విలక్షణ విషయ స్పర్శమనియును విషయస్పర్శము రెండు విధములు. అవిలక్షణ విషయ (వేశ్యాది) స్పర్శము దేవస్థానమునందు పురీషోత్సర్జనమువలెనే ప్రాయశ్చిత్తమువలన పోగలదు. (బ్రాహ్మణ్యాది) విలక్షణవిషయ స్పర్శము పెంపుమాల్న పూలతోటలో పురీషోత్సర్జనము చేయుటవలని పాపమునలెనే యీయాత్మ యున్నంతవరకును నరకవాసము గలుగఁజేయునది యగును.

ఎనిమిదవ వార్త.

భగవంతుని యనుభవించునట్టి వానికి విషయానుభవముతో సంబంధము లేదు. ఈ విషయమును ఆళ్వారులు అనేక తావుల సాయించియున్నారు. అదియెట్లనిన, సర్వేశ్వరుని కృప యనెడి వలలోచిక్కుపడండి. అట్లు కాకున్న, స్త్రీలయొక్క క్రీగంటి చూపులనెడి వలలో చిక్కుపడండి.

సుధురమైనట్టి యమృతమును దేవతల కొసంగిన సుం దరములైన సర్వేశ్వరుని బాహువులతో నాలింగనము జేసి కొనబడండి. అట్లుకాకున్న, చందనమును పూసికొని మృదు వైన స్తనములు గల స్త్రీలయొక్క సుందరములైన బాహువుల తో నాలింగనము చేసికొన బడండి.

నిత్యపూర్ణులకు నిర్వ్యాహకుండగు శ్రీరంగనాథుని రక్ష కునిగా నమ్మియుండండి. అట్లుకాకున్న, ఆయీ సుందరులగు స్త్రీలే రక్షకమని నమ్మియుండండి.

అప్పటికప్పుడు నవీనమై తృప్తిపొందనీయని య మృతంబని చెప్పబడినట్టి సర్వేశ్వరుని గుణామృతమును పానము చేయుము. అట్లుకాకున్న, యౌవ్వనవంతులగు స్త్రీల యొక్క యధరోష్ఠామృతమును పానముచేయండి.

నాల్గువేదముల సారమగు సర్వేశ్వరుని ప్రేమించండి. అట్లు కాకున్న, స్త్రీలయొక్క స్తనములను ప్రేమించండి.

ఈ పనినైనా చెయ్యండి, ఆపనినైనా చెయ్యండి అని అనేకవిధములుగ అనేక తావులను నాయించి యున్నారు.

తిరువార్త.

ఒక దినమున అక్కడచ్చడి యారను వారు నంబిళ్ళ గారి సన్నిధికివచ్చి మధ్యాహ్నకాలమునందు ఆకలిచేత బా ధపడుచున్నానని యొకస్వామి నాయొద్దకు వచ్చినట్లయిన, వారి యాకలితీర్చి వారిని సంతోషపెట్టునట్లు, ప్రకృతి వ్యసనము బాధ పెట్టుచున్నదనుచు ఒక శ్రీవైష్ణవులు వచ్చినట్లయిన, అప

కృతి వ్యసనమును అందులకుఁ గావలసిన స్త్రీభోగాదివిషయ ముఁగొనియే శమింపఁ జేయ కుండదా? యని విన్నవించిరి.

అట్లుకాదు. తల్లి చాలాకాలముగ కష్టపడి కనినట్టి పిల్ల వాడు పిచ్చపట్టి మీవద్దకువచ్చి, పురివేసికొనుటకు త్రాడు యివ్వమని యడిగినను, గొంతు నఱుకుకొనుటకు కత్తి యివ్వ మని యడిగినను, వాటిని మీరు ఇత్తురా? ఇవ్వరు కదా! వాని శరీరము నశించుపోవునను భయముచలనఁ గదా మీరు యివ్వరు. అట్లే యదియునుఁగాక శ్రీవైష్ణవునిస్వరూపమును నశిం పజేయునని యెఱుంగునది యని నంబిళ్ళగారు సాయించిరి.

ప్రకీర్ణక వార్త.

శ్రీవైష్ణవునికి శబ్దాది విషయముల యెడల ప్రీతియను నది పది విధములుగా విరోధించును. అవి యేవి యనఁగా— తనకు అనర్థమును గలుగఁ జేయును. పరులకు అనర్థమును గలు గఁజేయును. భగవంతునికి తనయెడల కోపమును గలుగఁజే యును. భాగవంతులకు తనయెడల కోపమునుగలుగఁ జేయును, ఆచార్యునికి తనయెడల కోపమును గలుగఁ జేయును. విరోధు లను బలపఱచును. స్వరూపముతో విరోధించును. ఉపాయము తో విరోధించును, ఉపేయముతో విరోధించును. పరమపద ప్రాప్తిలేకుండ చేయును. దేవతాంతరముల నారాధించువాఁడు కాలాంతరమునఁనైనను భాగవతుండు కావచ్చును. శబ్దాది విష యముల యెడల ప్రీతిగలవానికి నరకమునెప్ప ఫలము లేదు. కావున శ్రీవైష్ణవుఁడు విషయాసక్తికల వాఁడగుట యనఁగా తనను మొదటికే నశింపఁ జేసికొనుట యని ఆచార్యపిళ్ళగారు సాయించుదురు.

ఆర్ద్ర వార్త.

ముముక్షువుకు విషయ ప్రావణ్యమును, దేవతాంతర భజనమును సహనములు. తాంబూలమును చందనమును గొనిపోయి కామదేవునికి పూజచేయుటకును జిల్లేడుపుష్పాలను తుమ్మిపుష్పాలను గొనిపోయి రుద్రుని పూజించుటకును భేదము లేదు. అయితే దేవతాంతరమే ఉజ్జీవించుటకు మూలభూతమైనది. సామాన్యముగ మనుష్య మన్మథునికి పరవశులైయుందురు. అయితే దేవతాంతరపరునికి జన్మాంతరము నందైనను వైష్ణవుండగుటకు యోగ్యతకలదు. శబ్దాదివిషయముల యెడల ప్రీతిగలవానికి నరకము తప్ప వేఱొక్క ఫలములేదు. కావున నిది దేవతాంతరములను పూజించుటకంటెనున్న క్రూరమైనది. శౌచమును చేసికొనక స్నానము చేసివచ్చుట వంటిది సుమా! విషయాంతముల యెడల యాసక్తికలవాఁడు భగవంతుని యెడల ప్రీతిగలవాఁడుగా నుండుటయనునది. రాజకుమారుడు కిరీటముతో నమ్రుడగునట్లు సుమా! శ్రీవైష్ణవుండు విషయ ప్రవణుండుగా నుండుట. శరీరమునఁ బ్రీతికలవానికి సుఖము కావలసియున్నది. అది వూరికె దొరకదుకాన, ద్రవ్యము కావలసియున్నది. వైష్ణవునికి శరీరసుఖమున్న అక్కఱలేదు. ద్రవ్యమున్న అక్కఱలేదు గంధమేకావలసియున్నది. గంధమనఁగానే మంటివేని, "సర్వగంధః సర్వరసః" అన్నట్లు సుందరుండగు శ్రీరంగనాథుండే గంధము. తిరునగరిలో వేంచేసియున్నట్టి పెరుమాళ్లి గంధము. శ్రీవేంకటేశ్వరుఁడే గంధము.

విషయాసక్తికల వానికి భగవంతునితో సంబంధము లేదు. విషయముల యెడల ప్రీతిగలిగిన తోడనే భాగవతాప

చారము సంభవించును. భాగవతాపచారము సంబభవించిన తోడనే ఆచార్యాభిమానము పోవును. ఆచార్యాభిమానము పోయినందున మహాపరాధమైనట్టి నడవడికయును, క్రూరమైన నరకమును ఫలమగును. విషయ ప్రావణ్యము పోయినతోడనే భాగవతాపచారము పోవును. భాగవతాపచారము పోయిన తోడనే ఆచార్యాభిమానము కలుగును. ఆచార్యాభిమానము కలిగిన తోడనే అర్చిరాది మార్గమున పోయి, పరమపదమును పొందుట సంఘటిల్లును.

300 వ వార్త.

ముముక్షువుకు దేవతాంతరముల యెడల ప్రీతియును, ద్రవ్యము యెడల ప్రీతియును, శబ్దాదివిషయముల యెడల ప్రీతియును మోక్షము గలుగుటకు ప్రతిబంధకములు. వీటిలో రెండు మాత్రమున్న వాడు కాలాంతరమునందైనను కడతేరవచ్చును. వీటిలో నొక్కటిమాత్రము (విషయప్రావణ్యము) ఎప్పటికిని ప్రతిబంధకముగానే యుండగలదు.

301 వ వార్త.

ఒక దినమున తిరువళ్ళూరాళ్ అను ఒక స్త్రీ చోళదివాకరులనువారి యొద్దకు సద్విషయములను వినుటకై పోయెను. వారును సంసారులు చెప్పునట్టి మాటలనే చెప్పగా, ఊరివారి యుపద్రవమునకు భయపడి లోపలికివచ్చినవానిని ఊరిలో పెట్టుటవలెనున్నదని విన్నవింపగా, ఇందువలన మేము నిన్ను పరీక్షించినాము ఇంతియే యనిచెప్పి, సద్విషయముల నుపదేశించిరి. మెరుపునుచూచి భయపడువారిని పిడుగులుపడుతా

వుననుండుట యెట్లు, అట్లే సంసారమునకు భయపడి భగవద్విషయమున ప్రీతిగలవారిని ప్రకృతిశ్యులనుగాఁ జేయుట.

302 వ వార్త.

వేషమును జూచి విషయముల యెడల ప్రీతిగలవానికి భగవద్విషముతో సంబంధము లేదు. భగవద్విషయముతో సంబంధముగల వానికి శబ్దాది విషయములతో సంబంధముండ నేరదని తిరుక్కురుకైప్పిరాన్ జీయ్యరుగారు సాయించుచుండురు.

303 వ వార్త.

ఒక దినమున పెరియముతలియారు అమ్మంగిని చూచి నీయొక్క బాల్యమును గమనించక, భగవద్విషయముఁ దెలిసియున్నాము. విభూతి యేమికానున్నదో, తెలియదు. శరీరమును తలఁచుకొని కష్టపడకుండ, ఆత్మను అనుసంధించుకొని సుఖముగా నుండుమని సాయించిరి.

304 వ వార్త.

శ్రీవైష్ణవునికి విషయ ప్రావణ్యము తన స్వరూపమును బట్టిచూచినను, కూడదు. తనసత్తను బట్టి చూచినను, కూడదు. భగవత్సంబంధమును బట్టి చూచినను, కూడదు. శరీరమును బట్టిచూచినను (దుఃఖాస్పదమైనందున) కూడదని శ్రీమాశి యాండానుగారు సాయించుచుండురు.

305 వ వార్త.

స్వామీ! అంతరాత్మగాను లోపలనుండి సత్తను కాపాడితిరి, రెక్కలులేని పక్షివలెనే అచేతనప్రాయముగా వడియున్నప్పుడు, దేహేంద్రియముల నొసఁగి కాపాడితిరి. దేహేంద్రియాదులఁగొని చెడ్డదారిని పోకుండ ఆచార్యునిచే నంగీకరిం

పఁజేసితిరి, నామమహిమలను నొసఁగితిరి. విషయాంతర ప్రావణ్యమును, పరులను నిందించుటయును యాత్రగాఁగల వాక్కు చేత ద్వయమును ఉచ్చరింపఁ జేసితిరి. దేవరవారు కలుగఁ జేసినట్టి యతిశయమనునది జన్మపరంపరఁగా ద్వయాను సంధానముఁ జేసినను, లభించునా? అని చెప్పదగినట్లు కదా! యున్నది. ఈ యతిశయము నంతయును క్రిందికిఅణిచివేసి ప్రకృతియతిశయించుచున్నది. అయినను, దేవరవారి కిష్టమైతే, శరీరోత్పత్తికి కారణభూతమగు కర్మమునుబోగొట్టి, అధికారిసంపత్తును గలుగఁ జేసి, కృపచేయుడు అని యివ్విధమున అచ్చాళ్ళగారు అనుసంధించు కొందురు.

౨ంక వవార్త.

ఓ స్వామీ! అంత రాత్మగానుండి సత్తను కాపాడితిరి. అద్వేషము మొదలుగాఁగల యాత్మగుణములను గలుగఁ జేసితిరి. అచార్యుని సన్నిధికిఁగొని పోయి చేర్చితిరి. సంసార సంబంధమును తెగకోసివేస్తిరి. సర్వాపరాధములను క్షమించితిరి. అర్చిరాది మార్గమును, పరమ పదమును, భగవద్గుణానుభవమునన్ను కృపచేసి యాత్మయున్నంత వరకునుండునట్టి ౨ంకర్యముఁ గొను చున్నారు. నాకుస్వామివైనట్టి సర్వేశ్వరుఁడా! దేవరవారు చేసినదానిని యేమని చెప్పుదునని నంబిళ్ళగారు అనుసంధించు కొందురు.

౩ంవ వార్త.

స్వామీ! అనన్య ప్రయోజనుండ ననుకొనసందున, దేవరవారికి ముఖవిలాసముఁ గలుగఁ జేయుటకు పాత్రుండనుకాను. ఆర్తప్రపన్నుండను కానందున, దేవరవారి దయకు పాత్రుండ

ను కాను. ప్రామాదికముగా (పాపముల నొనర్చినట్టి) వాఁడను కానందున, దేవరవారి క్షమకు పాత్రుండను కాను. అయినను ఉపకారకుండనను కొని సంతోషించినారు. అనన్య ప్రయోజనుండనను కొని దయతోఁజూచినారు. విడనాడుటకు వీలులేదనుకొని క్షమించినారు అని యిట్లు ఆచ్చాక్ పిళ్ళగారు అనుసంధించు కొందురు.

రెండవ పార్శ్వ.

శ్రీవైష్ణవులు ఒక శ్రీవైష్ణవుని శ్లాఘించి కొనియాడునప్పుడు ఇదియంతయును మాయాచార్యుని యొక్క వైభవంబనియు, దేవరవారు సాయించునట్టి దానిని నేను ఆక్షేపింపగలనా? యనియు, దేవరవారు సాయించి నందున అట్టి గుణములు ఇంకనీదు కలుగఁగల వనియును తలంచుకొని యుండునది.

రెండవ వార్త.

ఒక యధికారియైన వాఁడు తనను సంసారులు పరిభవించునప్పుడు అనుసంధించు కొనవలసినది నాల్గువిధములుగా నుండును. అవి యేవియనఁగా— సర్వేశ్వరుండు స్వామియును, నేను దాసుండను కాన, దాసునికి వచ్చినట్టి పరిభవమును స్వామియే కదా భరించునట్టి వాఁడనుకొని వానివైబెట్టి శాంతుఁడుగా నుండునది.

ఈతండొనర్చినట్టి పరిభవము దేహమునకు తగులునచా? ఆత్మకు తగులునచా? యని వివేచించి, ఆత్మ జ్ఞానానందమయుండగుటంజేసి, యీ పరిభవమునకు అతండు పాత్రుడుకాడు ఇంక దేహమునకదా యీపరిభవమునకు విషయము. ఈ దేహ

మన్ననో, అన్ని దోషంబులకును పుట్టిల్లయినందున దీని యందుండు దోషంబుల నన్నింటిని యీతండు పేర్కొనఁజాలడని యంత గమనింపక యుండునది.

మనము ఈ దేహమునందుఁగల ప్రీతినలన నిది యు పాదేయంబని తలంచి యుంటిమి. ఈ రోజున ఈతండు పరిభవించిన దానిమూలముగ, ఇది హేయంబని జ్ఞాపకముకుఁ దెచ్చుకొనిన వారమయితి మనుకొని, యందులకుఁగాను వానిని ఉపకారకునిగాఁ దలంచి యుండునది.

తనను పరిభవించినందులకు గాను సర్వేశ్వరుండు వానికేమి యనర్థముఁ గలుగఁ జేయునో యనుకొని, యట్టియనర్థమెద్దియును వానికిఁ గలుగఁ జేయకుండుటకు గాను, సర్వేశ్వరుని సన్నిధిని ప్రార్థించునది.

౩౧౦ వ వార్త.

తనను యెవ్వరయినను పరిభవించి నట్లయిన, శ్రీవైష్ణవులు అనుసంధించుకొనవలసిన విధంబెద్ది యనఁగా— వీరు మనలను బయటికి ముఖస్తుతి చేయకుండ అభిమానించి నందున, మనలను శిక్షించుటకై చెప్పియున్నారు. కావున వీరికి దాసభూతమైనట్టి స్వరూపము ఉజ్జీవించినదనుకొని కృతార్థుండగునది.

౩౧౧ వ వార్త.

శ్రీవైష్ణవులు తనను స్తోత్రము జేసినట్లయిన, మనకుండు కున్నట్టి గుణంబులఁజెప్పినారని సంతోషపడకూడదు. లేనిపోని గుణములను కల్పించి చెప్పినారని కోపించుకొన కూడదు. నిగ్రహముకు పాత్రులమైనట్టి మనలను నిర్హేతుకముగ అనుగ్రహిం

చినంచుకు సంతోషపడి వీరు చేర్కొనినట్టి గుణములు మనకు ఇంతకుముంచు లేకపోయినప్పటికిన్ని, వీరియను గ్రహము వల న నీకనిపించు కలుగగలవని నమ్మియుండునది.

సంసారియైనట్టి వాడు తనను స్తోత్రము చేసినట్లయిన, దానుని విషయమను స్తోత్రమునకు సంతోషించునట్టి వాడు స్వామి కదా! యనుకొని తనకు దానియందెట్టియును సంబంధ ము లేనివాడై శాంతుండుగా నుండునది. ఈతండొనర్చినట్టి స్తోత్రము దేహముతో సంబంధించినది యని తోచినప్పుడు దేహమునందీ గుణములు లేవు కాన, అతనికు అజ్ఞాన సంస్కా రము మూలముగ భ్రమించి నాడు. ఇంతియే ఈగుణములు ఆత్మ తో సంబంధించునవియును కావని తలంచి యుండునది.

ఏక ఆంతి వ వార్త.

ఒక దినమున ఎంబారులు భట్టరునాదినిజూచి యిట్లనసాగిం చిరి. మీరు ఒకప్పుడును మీకు శరీరముతోడగల సంబంధము కు భయపడరు. ఇట్లుండుట యనునది రక్షకుండు సర్వేశ్వరుం డున్నాడని యిట్లు వానిపై భారము నుంచియా? అథవా మన లను మనము రక్షించు కొనగలమని తలంచుకొని యుండి యా? అని యనుగడగా, దానునికి ఈ రెండును కలవా? లోక మున అందఱును శరీర సంబంధమును బట్టియే కదా ప్రవర్తించు చుమరని భట్టరువారు విన్నవించిరి. అంతట యెంబారులు యీ మాటనునిని కృతార్థులై, మీరుయేల యిట్లు చెప్పు చున్నారు? కూరత్తాళ్వారుల గర్భమున జనించినంచున వారిసన్నిధిని యం తరంగార్థములను దెలిసికొని యుండునట్టి భాగ్యము కలవా రయితిరి. శ్రీరామానుజులవారివలన వేదాంతార్థములను లభించి

యుంటిరి వారిమూలముగ మాతోసంబంధము గలవారయితిరి. ఇట్లుండియు, మీరు వాస్తవముఁ దెలుపక మమ్ములను భ్రమ పెట్ట వచ్చునా? ఇట్టిపరిస్థితులఁ గలిగియున్నట్టి వారగు మీకుఁ గల నిశ్చయమెద్దియో తెలుపఁబలసినదని నిర్బంధించి యడిగిరి. అంతట భట్టరువారు ఇట్లు విన్నవించిరి. నాకంత రాత్మయగు సర్వేశ్వరునియొక్క సొత్తు గాను ఈయాత్మ యుండుటయే కదా యీ యాత్మకు నానితోఁగల సంబంధమనునది. అట్లు కాక, ఈ యాత్మతానే స్వతంత్రుండనను కొని యున్నట్లయిన, సర్వేశ్వరునితో ఈ యాత్మకుఁ గావలసిన దేమున్నది? కావున వాస్తవముకు సర్వేశ్వరునితో ఈ యాత్మకుఁగల (రక్ష్య రక్షకభావ) సంబంధమును తలంచుకొనుటచేఁ గలిగినట్టి యా నందముతోను కదా యుందునని విన్నవించిరి. ఎంబారులును ఇందులో దోషము లేదు. మీరు చెప్పినది చాలా బాగుగానున్నది. అయినను. సర్వేశ్వరునితోఁగల సంబధము ననుసంధించుకొనుటచేఁ గలిగిన ఆనందములో నుండుటకంటెను, శరీర విషయమున నైరాగ్యమే ముఖ్యముగా కావలసినది. కావున మీరు శరీర సంబధము వలన భయపడియే ప్రవర్తించుచున్నారనిరి. అంతట భట్టరువారును క్లేశమూలమగు శరీర సంబంధమును తలంచుకొని దుఃఖపడిరి. ఎంబారులును మనము తలంచినది పలించినదే యని సంతోషపడిరి.

౩౧౩ వ వార్త.

అజ్ఞానునికిఁగల గుణమును, జ్ఞానవంతుని గుణరాహిత్యమునున్ను సమ్మటకు వీలులేదు. అజ్ఞానులు ఏదోయొకమూలిక సంబంధమువలన ఇనుము బంగారముగు ననినమ్ముదురే కాని,

అట్లైన, భగవత్కటాక్షము గలిగినట్లయిన, సంసార సంబధము వెంటనే విడిపోవుననినమ్మరు. యేదొకనిమిత్తమున రక్షకులను వారివాకిట కాచుకొని పడియుండువాడు, నిర్హేతుకముగ రక్షకుండగు సర్వేశ్వరుని సన్నిధిని కాచుకొని యుండరే.

౩౧౪ వ వార్త.

చేతనునికి పారతంత్ర్యమును, అధ్యవసాయమును, శేషత్వనృత్తియును, అవశ్యముగా నుండవలసినవి. చేతనుండు పౌరుషమును ఆరోపించుకొని పారతంత్ర్యమును చెడుపుకొను చున్నాడు. కార్యాంతరములను పైబెట్టుకొని యధ్యయనమును చెడుపుకొను చున్నాడు. విషయాంతరముల నవలంబించి కైంకర్యమును పోగొట్టుకొనుచున్నాడు.

౩౧౫ వ వార్త.

ఆత్మ స్వరూపము విశదముగాఁ దెలిసేవరకును జీవాత్మాభిమానము పోదు. భగవదితునికి పరతంత్రుండననెడి జ్ఞానము గలిగేవరకు తాను స్వతంత్రుండననెడి యభిమానము పోదు. తనకు భోగ్యమయినది భగవద్గుణానుభవమనెడి జ్ఞానము కలిగేవరకు, శబ్దాది విషయముల యెడల ప్రీతి పోదు.

౩౧౬ వ వార్త.

సర్వేశ్వరునిదృష్టి తన సొత్తగు ఆత్మ విషయమున నుండును. ఆత్మయొక్క దృష్టి శేషియగు సర్వేశ్వరుండు యిష్టము వచ్చినట్లు తనను వినియోగపఱచుకొను విషయమున నుండును. అట్లు వినియోగపడుటయనునది వానియెడలఁగల ప్రీతిని బట్టి యుండును. అట్టి ప్రీతియనునది సర్వేశ్వరుండు తనకు రక్షకుండగుటను బట్టి యుండును. ఈచేతనుండు సర్వేశ్వరుని రక్షక

త్వాది స్వరూపమునందే దృష్టికల వాడయినట్లయిన, ఈతనికి స్వస్వరూపము విషయమున దృష్టియుండక పోవును. స్వస్వరూపమునందే దృష్టియున్నట్లయిన, సర్వేశ్వరునికి తనను అనుభవించుటనలన గలిగిన ముఖవికాసము జూచి సంతోషించుట యనెడి తన జీవనము విషయమున దృష్టి లేకపోవును.

ప్రేమ సంబంధవార్త.

శ్రీ రామానుజులవారు తిరుక్కణ్ణపురమునకు వేంచేయ తలంచి, శలవు పుచ్చుకొనుటకై యమ్మంగియమ్మాళ్ వారిసన్నిధికివచ్చి విన్నవింపగా, అమ్మాళుగారు రామానుజుల వారికి ఇట్లు నాయించిరి:— అగ్నిజ్వాలలో పడకుండ ప్రవర్తించండి. క్రూరమైన విషమును తినకుండయుండండి. అశుచి సంపర్కము తగలకుండ యుండండి. స్త్రీలతో గలిసిమెలిసి యుండకండి. ఆస్తికులతోగలిసిమెలిసి యుండండి యని నాయించిరి.

ఈపైవిషయములను శ్రీరామానుజులవారే స్వయముగ వివరించి యున్నారు. అదియెట్లనిన, అగ్నిజ్వాలయనగా— విరోధులు. విరోధులు సర్పాగ్నులవంటి వారు కదా! వారెవ్వరనగా— వేదబాహ్యులగు కుదృష్టులు. క్రూరమైన విషమనగా— వీరికి విరోధులుగాను గాకరాకుండ, లోపల చెడుతలంపు గలవారు. వీరు నిమ్నపండకిమ్వారము వంటివారు. వారెవ్వరనగా:— వీరికిమాత్రము శ్రీవైష్ణవ నామరూపములను ధరించి యుండినవారై, లోపల ప్రవేశించిన పిమ్మట, అందులకు విరుద్ధముగా ప్రవర్తించుటి వారు. అశుచి యన్నను విరోధులే. విరోధులు కాష్టలోష్టాదుల వంటివారు కదా! వారెవ్వరనగా— శరీరమునందే ప్రీతికలవారును సంసారులు. స్త్రీలనగ

గా—అనుకూలులు, అనుకూలులు కన్యకలవంటి వారు కదా! వారెవ్వరనఁగా—త్యాజ్యోపాదేయములను విశదముగాఁ దెలిసియుండని వారు. అస్తికులనఁగా—అనుభవము కలవారు. అనుభవము కలవారు కామినుల వంటివారు. వారెవ్వరనఁగా— పూర్ణాధికారులు.

మొదట వార్త.

పడినవానికి (జీవునికి) పడినందుననను, దానిమూలకమగు కష్టమువలనను భయము పైకిలేచుటతో సంబంధములేదు. దేవతీయువానికే (సర్వేశ్వరునికే) దానితో సంబంధముండును. కుశంకలు చేయువారును, పుస్తకములను దొంగిలించువారును, పొంచుండివినువారును, ఇచ్ఛకాలకైన కన్నీరు పెట్టుకొనువారును, పైకిబాగున్నది బాగున్నది యని చెప్పువారును ఉపాదేయులు కారు.

రెండవ వార్త.

విరోధులకు అనుకూలులయినవారితోఁ గలిసి మెలిసియుండక; ఆత్మబంధువులతోఁ గలిసిమెలిసి యుండుము. భగవంతుండు పాపములను భోగ్యముగాఁగొని రక్షించువాఁడని యిట్టు భగవంతుని వైభవముఁ దెలుపునట్టి వారి చెంతఁజేరక, శేషత్వాది రూపమగు ఆత్మస్వరూపముయొక్క వైభవముఁ దెలుపునట్టివారిచెంతఁజేరుమురని అచ్చాకపిళ్ళగారు సాయించుచున్నారు.

భగవంతుని ఆశ్రయించుటకు రమ్మనిపిలుచుటకును, ఏదైన నొకకైంకర్యముకు రమ్మనిపిలుచుటకును, భగవంతుని స్తోత్రము చేయుటకురండని పిలుచుటకును యోగ్యులుకానివారై దేహప్రాఖ్యమునకైపాటుపడువారశ్రీవైష్ణవగోష్ఠిలోఁ జేరుటకర్హులుకారు

3-౧౦ వ వార్త.

సంసారులతో సంబంధమును వదలుకొని శ్రీమన్నారాయణుని నమ్మియున్నట్టి వాడు సంసారులతో మాటలాడ కూడదు. అయితే యెవరితో మాట్లాడ వలయునంటివేని, నారాయణునితో మాట్లాడునది. నారాయణుని ధ్యానించునట్టి తన మనస్సుతో మాట్లాడునది. తనవలేనే నారాయణుని యెడల భక్తికలవారితో మాట్లాడునది. నారాయణుని భక్తులము కావలయునని కోరువారితో మాట్లాడునది.

3-౧౧ వ వార్త.

ముముక్షువై ప్రపన్నుండయినవానికి అయిదు విషయములు త్యాజ్యములును, మూడు విషయములు ఉపాదేయములునై యుండును. అదెటు వలెనన్న, పతివ్రతయైనట్టి స్త్రీకి అయిదు విషయములు త్యాజ్యములై మూడువిషయములు ఉపాదేయంబులగునట్లు. ఆమెకు త్యాజ్యులెవ్వరనగా కన్యకలును, వేశ్యలును, వేశ్యలనుంచుకొనినట్టి వారును, భర్తనువదిలి వేఱొక్కని తగులుకొని పోయినట్టిస్త్రీలును, ఇంట్లో నేయుండి రహస్యముగా రంకుతనము చేయునట్టి స్త్రీలును. ఆమెకు ఉపాదేయులెవ్వరనగా—తల్లితండ్రులును, తనభర్తకుఅవశ్యకులగు బంధువులును, తనవలెనే పతివ్రతలును. ముముక్షువగు ప్రపన్నునికి త్యాజ్యులెవ్వరనగా—సంసారులును, దేవతాంతరములును, దేవతాంతర పరులును, ఒకమతమునందుండి మతాంతరులై పోయినవారును, బయటికి శ్రీవైష్ణవ నామరూపములను ధరించినవాడై, లోపలప్రవేశించిన పిమ్మట అనన్య ప్రయోజను

లగు భక్తుల నాక్షేపించుచు తిరుగునట్టివారును. ఉపాదేయులయినవారు ఆచార్యులును, శ్రీవైష్ణవులును, సహాధ్యాయులును.

3-3 వ వార్త.

ఒక శ్రీవైష్ణవునితో సహవాసము చేయబోవునప్పుడు వాని గుణదోషములను పరిశీలించుట యనునది వానిగుణము లఁగని వానినిస్తోత్రము చేయుటకు గాని, వాని దోషంబులఁగని నిందించుటకుగాని కాదు. అయితే వానితోఁ జేరవచ్చునా? చేరకూడదా? యని తెలిసికొనుటకై యని అచ్చాపిళ్ళగారు సాయించుదురు.

3-3 వ వార్త.

నంబిళ్ళగారు ఇట్లు సాయించుదురు:— నాస్తికులను త్యజింప వలయును. ఆస్తిక నాస్తికుల విషయమై యుదాసీనుండుగా నుండునది. నాస్తిక ఆస్తికులు అనుగ్రహింప వలసినవారు. ఆస్తికులు అనుభవింప వలసినవారు. నాస్తికులనఁగా బయటికిన్ని లోపలనున్ను నాస్తికులుగా నుండువారు. ఆస్తిక నాస్తికులనఁగా, బయటికి ఆస్తికుల వలెనే నటించుచు, లోపల నాస్తికులుగా నుండువారు. నాస్తిక ఆస్తికులనఁగా బయటికి నాస్తికుల వలెనే నటించుచు, లోపల ఆస్తికులుగా నుండువారు. ఆస్తికులనఁగా బయటికిన్ని లోపలనున్ను ఆస్తికులుగా నుండునట్టి వారు.

[illegible] వ వార్త.

ఒక దినమున ముతలి యాండాను గారు మిళకాధ్వానుతో నిట్లుసాయించిరి. కిన్నపుచోంగలు నలుగురు. వారితో నెన్నఁడును కలిసిమెలిసి ప్రవర్తింప కూడదు. వారెవ్వరనఁ

గా.— ఆత్మాపహారి, విభూత్యపహారి, గుణత్వాపహారి, పరత్వాపహారి యనువారు. ఆత్మాపహారియనఁగా— సర్వేశ్వరుని వక్షస్థలమునందు కౌస్తుభమును దొంగిలించినట్టివాని వంటివాఁడు. వాఁడెవ్వఁడనఁగా— ఈయాత్మ భగవంతుని సొత్తే వానికి పరతంత్రమైయ్యుండి, తానే స్వతంత్రుండను అనుకొనువాఁడు. విభూత్యపహారియనఁగా—ఏకాయనుండు. వాఁడెవ్వఁడనఁగా తల్లియగు లక్ష్మీదేవి లేదని వాదించువాఁడు. గుణత్వాపహారి యనఁగా—మాయావాది. వాఁడెవ్వఁడనఁగా భగవంతునికి గుణములులేవని వాదించునట్టి యజ్ఞాతి. పరత్వాపహారి యనఁగా—రుద్రునికిపరత్వమును తెలుపునట్టి ప్రమాణములఁగొని వాదించువాఁడు. వీరికి అజ్ఞానమును, అన్యథా జ్ఞానమును, విపరీత జ్ఞానమును వృద్ధిపొంది యుండును.

3వ వార్త.

స్వరూప నాశకులతోఁ గలిసి మెలిసి యుండుట యసత్సంగము. స్వరూప వర్థకులతోఁ గలిసి మెలిసి యుండక పోవుటయున్న యసత్సంగము. సత్పురుషులుకాని వారితోఁగలిసి మెలిసి యున్నట్లయిన, అసత్సంగము చేకూరును. సత్పురుషులతోఁ గలిసి మెలిసి యుండుట "సదాపశ్యంతి" అన్నట్లు పరమ పదప్రాప్తిని చేకూర్చును అని ఆచ్చాక పిళ్ళగారు సాయించుచుండిరి.

3వ వార్త.

తీర్థవారిరోజున పెరుమాళ్లు తీర్థమును ప్రసాదించి వేంచేసేటప్పటికి, శ్రీరామానుజులవారున్న స్థానముచేసి సేవించుటకువత్తురు. ఒక దినమున స్థానముచేసి వచ్చునప్పుడు పిళ్లయు రంగా విల్లిదాసులచెయ్యి పట్టుకొని వచ్చుచుండఁగా, కొందఱు

స్వాములు చూచి యిదేమిటి యని విన్నవించిరి. మనము గొప్ప వంశమున బుట్టియు, తక్కువ వారమని తలంచుకొని యున్నామే యనెడి యభిమానము అందలికిన్నికలదు కదా! అట్టి దోషమున్ను లేనివారు కదా! వీరని శ్రీరామానుజుల వారు సాయించిరి.

3-వ వార్త.

ఒక దినమున భట్టరువారు జలకమాడి వచ్చుచుండగా, ఒక శైవుండు ఎదురుగా వచ్చెను. అప్పుడు వానివంటి మీద నుండు భస్మము తమపైబడినట్లు అనుమానము కలిగి, మరల నదికి పోయి, స్నానముచేసి, యింటికివచ్చి, లోపలికి పోకుండ వాకిటనిలువబడి, తల్లియగు ఆండాళమ్మగారిని పిలిచి, భస్మము మీద పడినందులకు ప్రాయశ్చిత్త మెద్దియని యడుగగా, ఆమె చాలాసేపు యోచించి శ్రీపాదతీర్థమూ దీసికొనునది యితియే యని చెప్పగా, నంతట భట్టరువారు అంతమాత్రము చాలునా! ఆత్మకెద్దియైన కష్టము తటస్థించునప్పుడు, శరీరమును కష్టపెట్టియైనను ఆత్మను కాపాడుకొనవలయునే! యని విన్నవింపగా, ఆండాళమ్మగారు సీయిష్టము వచ్చినట్లు చెయ్యుమని చెప్పెను. ఇంతలో ఆళ్వార్ తిరుపరంగప్పెరుమాళరయరువారి సన్నిధిని కైంకర్యమొనర్చుటకై స్వామివారొక్కరు అచ్చటికేదోపనిమీద వచ్చుచుండగా, ఆండాళమ్మగారు వారిని జూచి, ఇదిగో మహానుభావులు తామే వేంచేయుచున్నారు శ్రీపాదతీర్థమూ గొనుమని చెప్పగా, వారు మనకు శ్రీపాదతీర్థమును అనుగ్రహించుదురా? యనిభట్టరువారనిరి. ఆండాళమ్మగారు మీకేల అసంగతి? అంతయును నేనువర్తాటుచేస్తే

సరికదా యనిచెప్పి, వారు అచ్చటికి వేంచేయగానే పాత్రము లో తీర్థముఁ గొనివచ్చి, వారి శ్రీపాదములపైనుంచఁగా,భట్టరు వారు వాటిని స్వీకరించి సంతోషపడిరి.

32 వ వార్త.

భట్టరువారికి తెలిస్తే యొప్పుకొనరని తలంచి,—తల్లిగారగు ఆండాళమ్మగారు వేఱొక్క స్వామిద్వారా వారి శ్రీపాద తీర్థముఁ దెప్పించుకొని స్వీకరించుమురని నంజీయరుగారు సాయించినట్లు నంబిళ్లగారు సాయించుమురు.

33 వ వార్త.

భగవంతునికి శేషభూతముగానుండి యుండుట చేతనా చేతన పదార్థములన్నింటికిని సర్వసాధారణమైనను, చేతనునికి అది విశేషముగా నుండును. భగవంతునికి శేషత్వమునుబట్టి యుపయోగ పడుటయనునది యందఱికిని సర్వసాధారణము. భాగవతులకు శేషభూతుండుగా నుండుటయు, వారికి కైంకర్య మొనర్చుటయును పరమైకాంతి యందే విశేషముగా నుండ గలదు.

34 వ వార్త.

ఒక దినమున అచ్చాన్ పిళ్ళగారు భాగవత వైభవమును గుఱించి సాయించుచుండఁగా,ఒక్కరు వచ్చి భగవంతుని వైభవమును గుఱించి చెప్పసాగిరి.విశేషము భాగవత వైభవమును చెప్పసందర్భమున, సర్వసామాన్యముగ భగవద్వైభవమును చెప్పవలసిన యవసరము లేదని అచ్చాన్ పిళ్ళగారు సాయించిరి.

330 వ వార్త.

నాభక్తులను విడిచియుండి ప్రాణములను ధరించియుండు వారు నాకుశత్రువులని భగవంతుండు చెప్పి యున్నాడు. కావున చెంతఁ జేరనీయరానివి యగు శబ్దాదివిషయముల యెడల ప్రీతి లేకుండుటయును, భాగవతుల విషయమున ప్రీతియున్న శ్రీవైష్ణవ లక్షణములని నంబిళ్ళగారు సాయించుదురు.

331 వ వార్త.

ఒకనికి ఒక కష్టము సంభవించి నప్పుడు, అతండు ఆకష్టము పోవునట్లు అనుగ్రహింప వలయునని యొక శ్రీవైష్ణవుని ప్రార్థింపఁగా, అతనికి ఆకష్టము పోయినట్లు చూచియున్నాము. అది భగవంతుని శక్తివలనఁగలిగినదా? ఆవైష్ణవుని శక్తివలనఁ గలిగినదా? యని పిన్బళకియ పెరుమాళ్ జియ్యరుగారు నంబిళ్ళగారి నడుగఁగా, వారు అది భగవంతుని శక్తివలనఁ గలిగినదియని యానతిచ్చిరి. అట్లయిన, సర్వేశ్వరుని ప్రార్థించినచో, చాలదా? యని యడిగిరి. అది చాలదు. వానికి అనుగ్రహము కలుగుటకు పూర్వము అది కాదని నంబిళ్ళగారు చెప్పిరి. ఒక భక్తుండొనర్చినప్రతిజ్ఞను సర్వేశ్వరుండు పూర్తిచేసియిచ్చినట్లు యెచటనైన కలదా? యని జియ్యరుగా రడుగఁగా, అర్జునునికి జయద్రథునికిఁగల బలము లేకపోయినను, సూర్యుండు అస్తమించేలోగా జయద్రథుని వధింపఁగలనని యర్జునుండు చేసిన ప్రతిజ్ఞను సర్వేశ్వరుండు నెరవేర్చి యున్నాడు కదా! యని నంబిళ్ళగారు సాయించిరి.

332 వ వార్త.

ఒకే దినమున ఒక ప్రపన్నులు జ్వరముతో బాధపడుచుం

డఁగా, పిళ్ళైకారియూర్ దాసులును, చక్రపాణి పిళ్ళగారును విచారించుటకై వచ్చినప్పుడు, అన్నివిధములను ఉత్తమ నంబి ఉపచారము చేయుచు కష్టపడుచున్నారే యని చెప్పిరి. అంతట ఆప్రపన్నులు ప్రస్తుతము నాకొచ్చిన రోగము శమించుగాక యని సంకల్పించి నామనిరి. అంతట మీరే కష్టపడుచు, మీరే సంకల్పించు కొనుట యెట్లు? అది శమించుట యెట్లు? అని వచ్చినవారడుగఁగా, సీతాపిరాట్టి రావణుని గృహమునందు కష్టపడుచున్నట్టి తానే అగ్నినిచల్లగానగుమని సంకల్పించు కొనిన సంకల్పము ఫలించ లేదా! యని బదులుచెప్పిరి.

338 వ పార్శ్వ.

ఒక దినమున ఆనందాళ్వానుగారి శరీరము స్వస్థముగా లేదని తెలిసి, శ్రీవేంకటేశ్వర పెరుమాళ్లు కొందఱు ఏకాంగి శ్రీవైష్ణవులను పిలిచి, ఆనందాళ్వాను శరీరము యేలాగున్నదో, విచారించి రండనిచెప్పి పంపఁగా, పెరుమాళ్లు * కూలియిచ్చి సంధ్యావందనముచేయించు వారివలె నున్నారని ఆనందాళ్వాను వారుచెప్పినట్లు విని, పెరుమాళ్లు స్వయముగానే బయలు దేరివచ్చి, ఆనందాళ్వానువారి యింటికిరాఁగా, ఆనందాళ్వాను గారు వీరిని పలుకరింపక యుండుటంజేసి ''ఇదేమి?'' అని యడిగిరి. యెవరయినా ఒక శ్రీవైష్ణవులు నాగృహమునకు వచ్చినప్పు

* ''అహంస్మరామి మద్భక్తం'' అన్నట్లు భగవంతుండు తనభక్తుల కష్టసుఖములను తానే స్వయముగాపోయి విచారింప వలసియుండ, అంగు లకై ఏకాంగి శ్రీవైష్ణవులను పంపుట కూలి యిచ్చి సంధ్యా వందనము చేయించుట వంటిదియని శ్రీయానందాళ్వానుని యభిప్రాయము.

ము నేను మాట్లాడకుండ యున్నచో, కదా! నేను తప్పుచేసిన వాడ నగుదునని యానందాళ్వాను బదులుచెప్పిరి. అంతట నిమ్మలను ఈ తిరుమలనుండి వెళ్లిపొమ్మన మంట్రి, యేమిచేయగలరని యడుగగా, ఒక దినముముందుగ మీరుతిరుమలకు వచ్చినారు ఇంతియే కదా! మీరున్ను తిరుమలనే యాధారముగా గొని యున్నారు. మేమున్ను తిరుమలనే యాధారముగాగొనియున్నామని ఆనందాళ్వానుగారు బదులు చెప్పిరి.

331 వ వార్త.

సర్వేశ్వరుండు ఒక గొల్లభామచే కట్టివేయబడుట యనునది రాజు అంతఃపురమున పుష్పమాలికలతో కట్టివేయబడినట్లని యెఱుఁగునది.

332 వ వార్త.

స్వస్వరూపము అంతిమదశ భాగవత శేషత్వము.

మూడు తావుల భగవద్విషయము వృద్ధి పొందునని తిరుక్కురు క్రైప్పిరాట్ పిళ్లై అనువారు సాయించుచుండిరి. అవి యేవియనగా, తిరువనందాళ్వానుగారి వడిలోను, శ్రీయాండనేయులవారి వక్షస్థలమునను, సేనముతలియారి చేతిబ్రహ్మము క్రిందనున్న.

పెరుమాళ్లు అమ్మవారులతో గూడ క్రీడావిలాసముతో నుండునప్పుడు, జగన్నిర్వాహమును మరిచిపోవుదురేమోయని తలంచి, దానిని జ్ఞాపకము చేయుటకుగాను సేనముతలియారు వేంచేయగానే ఇదిగో అయ్యవారు వచ్చినారనిచెప్పి అమ్మవారు లోపలికి పోవుదురు.

పరస్వరూపమునకు అంతిమదశ అర్చావతారము. విరోధిస్వరూపమునకు అంతిమదశ అహంకార మమకారములు. ఉపాయస్వరూపమునకు అంతిమదశ భగవత్కృప. ఉపేయ (కైంకర్య) స్వరూపమునకు అంతిమదశ భగవన్ముఖోల్లాసంబని నంబిళ్ళగారు సాయించుదురు.

౩౬౮ వ వార్త.

కైకేయి భగవదపచారముఁ జేసినప్పటికిన్ని తనకొడుకుకు భాగవత స్నేహముండుటంజేసి మోక్షమును బొందినదాయెను. దశరథుండు భగవంతుని ప్రేమించియున్నను, ముక్తుండు కాకపోయెను.

౩౬౯ వ వార్త.

అమ్మణి యాళ్వాన్ అనువారు రెండువందల పర్యాయములువచ్చి భట్టరు సన్నిధిని దండము సమర్పించి, "నెఱు మార్కడిమై" అను తిరువాయ్ మొళికి అర్థము సాయింపమని యడుగఁగా, భట్టరు వారిట్లు సాయించిరి. సర్వేశ్వరుని తెలుసుకొనుట యనఁగా సర్వేశ్వరుని కొంత తెలిసి, కొంత తెలియకయుండుట. భాగవతులను తెలిసికొనుటయనఁగా వానినిపూర్తిగాఁ దెలిసికొనుట అని సాయింపఁగా, ఇంకను అనేక విధములుగా సాయించితిరేని ఒక్కటిన్ని మనస్సున పట్టక మరచిపోదునసుకొని, వారు ఈయర్థమునే ధారకమునుగాఁ గొని వేంచేసిరి.

భాగవత శేషత్వము లేకుండ, కేవల భగవచ్ఛేషత్వము దేహాత్మాభిమానము వలెనే తగినట్టిది కాదని ముదలి యాండాను గారు సాయించుచుఁ.

31వ వార్త.

తిరుమంగయాళ్వారులకు భాగవతుల విషయమునఁ గల ప్రీతి యీవార్తచేఁ దెలుపఁ బడుచున్నది.

ఒక దినమున తిరుమంగయాళ్వారులు "నంబిత్తన్లు మామలచ్చేవడి శెన్నియిల్ శూడియుమ్ తొళుతుమ్ ఎళు చ్చినాడియుమ్" (కల్యాణగుణ పరిపూర్ణుండగు సర్వేశ్వరుని యొక్క పాదపద్మములను శిరస్సున నలంకరించు కొని దండము సమర్పించుచు, లేచి నృత్యము చేయుచుండునట్టి స్వాములు" అను తిరుమొళి పాశురమును పాడుచుండఁగా, సర్వేశ్వరుండు విని, వీరికి మనలను గుఱించి యేదో కొంచము తెలిసియున్నట్లు తోస్తున్నదనుకొని, "ఆళ్వారే! తిరుచ్చేత్తై అనుదివ్య దేశమునకు రండి మీకోరికను నెరవేర్చెదమని చెప్పిరి.

అంతట వీరు తిరుచ్చేరకు వేంచేయఁగా, అప్పుడు పెరుమాళ్ళు వీరిశిరస్సునైని తమ శ్రీపాదములనుంచ పోఁగా, ఇంతలో తిరుమంగయాళ్వారులు వాటిని చేతితో నెట్టివేసి "ఉగ్గపొతునిన్న పొన్నజ్గళిలో వెచ్చ తళ్ళైమేలిరుప్పతు" (నీయొక్క పొందికగాఁ జేయియున్నట్టి స్వర్ణమయములగు శ్రీపాదములా! నాతలపై యుండునవి? "ఉగ్గతాళ్ తొళునార్ కాణ్మిన్ ఎన్న తలైమేలార్" అనఁగా నీ శ్రీపాదములకు దండము సమర్పించునట్టి భాగవతులు కదా నాతలపైనుండు వారు అని విన్నవించిరి.

ఈ మాటను విని సర్వేశ్వరుండు లజ్జపడి మీలోపేము అంతరాత్మగా నుండి యున్నామే? అని యడుగఁగా, "ఎంబెరుమానార్ తాళ్ తొళువారై పొళుతుమే మనత్తై యిరుక్కిన్ఱారే!) నీకు దండము సమర్పించునట్టి భాగవతులు

ఎల్లప్పుడు నామనస్సులో నున్నాడే యని తిరుమంగ యాళ్వారులు బదులుచెప్పిరి.

అర్చావతారముగా నుండుటచే ఆశ్రయించుటకు సులభముగా నున్నామే యని సర్వేశ్వరుండడుగగా, "కడకమల్లైత్తలశయనత్తుప్పైవాళ్ కొండాడుమ్ నెంజుడైయారవరెప్పళ్ళక్కులతెయ్వమ్" (కడక మల్లైయను దివ్యదేశమునందును తలశయనమను దివ్యదేశమునందును వేంచేసియున్నట్టి పెరుమాళ్లకు దండము సమర్పించునట్టి భాగవతులు మాకు కులదేవత యని తిరుమంగయాళ్వారులు బదులుచెప్పిరి.

వారు ఎట్టివారని పెరుమాళ్లు అడుగగా, "పోతోడు పునల్ తూవుమ్ పుణ్ణియకే విణ్ణవరిల్ పోలిక్కిన్ఱారే" (పుష్పములనున్న జలమునున్నుకొనివచ్చి యాశ్రయించునట్టి భాగ్యముగలవారును, నిత్యసూరుల వంటి సమృద్ధిగల వారును) అని వారి స్వరూపమని తిరుమంగయాళ్వారులు విన్నవించిరి.

అంతట పెరుమాళ్లు "కణ్ణాళ్ ఆగ్వళవుమ్నిన్ఱు" అనగా సేవించు నప్పుడు క్షేత్రములకు ఆనందమును గలుగఁ జేయుటకును మనస్సున అనుసంధించు కొనుటకును మేము కావలయునే యని యడుగగా, "వణ్ శేరై యెంబెరుమానడియార్ తమ్మైక్కండేను క్కితుకాణిరే నెంజుమ్ కణ్ణుమ్ శెయ్గైక్కుమాఱు" (భాగవతులను సేవించినందున నానే క్షేత్రములును మనస్సును ఎంత యానందమును పొందియున్నవో చూడండి) అని తిరుమంగయాళ్వారులు బదులుచెప్పిరి.

"సర్వగంధః సర్వరసః" అన్నట్లు మీకు భోగ్యముగా నుండుటకై నేను కావలయునే! యని పెరుమాళ్లు అడుగగా, "ఎమ్బెరుమాన్ తాళైనాళుమ్ శిన్దిప్పార్క్కున్నళుమ్ తేనూఱి యెప్పొళుదుమ్ నిత్తిక్కుమ్" (నీవరవారి శ్రీపాదములను ధ్యానించు చున్నట్టి భాగవతులకు నామనస్సు అప్పటి కప్పుడు తేనెలూరుచు భోగ్యముగా నుండును. ఇది వారికేనా!) అని తిరుమంగ యాళ్వారులు బదులు చెప్పిరి.

అంతట పెరుమాళ్లు మీకు ఉపాయోపేయములుగా నుండుటకు మేము కావలసియున్నదే! యనియడుగగా, ఉపాయమును ముందుగానే స్వీకరించినందునను, ఉపేయమునకు అంతిమ దశయైనందునను, జీవించియున్నంతవరకును సహాయ భూతులయినందునను, "పేరాళ్ పేరోత్తుమ్ పెరియోరై యెరుకాలుమ్ పిరికిలేనే" (మహనీయుండగు సర్వేశ్వరుని తిరునామమునుఅనుసంధించునట్టి భాగవతులను ఒకప్పుడును విడనాడి యుండను) అని ఆళ్వారులు బదులుచెప్పిరి.

అంతట పెరుమాళ్లు మొట్టమొదట మాకుదాసులమని చెప్పియున్నారే! అది యెందులకని యడుగగా, "మన్ నై ల్లాంపేశినిన్ఱిరు వెళ్ళుళున్ ఱుళ్గున్ ఱు నానున్ ఱతు మున్న యార్క్కడిమై" (అన్నింటిలోను నీవు సాయించిన తిరువష్టాక్షరి మంత్రము యొక్క యర్థమును తెలిసికొని మేము ఇష్టపడినది మీదాసులకు కైంకర్య మొనర్చుటయని తిరుమంగ యాళ్వారులు బదులు చెప్పిరి.

పెరుమాళ్లు వీరి యధ్యవసాయము నెఱింగి, సంతోషించి, యింకను వీరిని పరీక్షించుటకుగాను, మొదట నావిషయ

మై కవిత్వము చెప్పుట కారంభించి అటుపిమ్మట నాదాసుల విషయమున నెక్కువ ప్రీతిగల వారయినా రేమని యడుగగా, లోకమున నెవనినైనను పేర్కొనునప్పుడు "వీరిసంబంధి ఈవూరువాడు ఈపేరు వాడు" అనివానితో సంబంధముగల వాటిని సయితము పేర్కొనునట్లు, మిమ్మలను పేర్కొనినాను. ఇంతియే భాగవతులే నాకు ఉద్దేశ్యులని బదులు చెప్పిరి.

అయినప్పటికిన్ని నన్నుప్రత్యేకముగానున్ను పేర్కొని యున్నా రేమని యడుగగా, భర్తయొక్క శరీరమునుప్రేమించునట్టి పతివ్రతయందు దోషమున్నచో కదా, దివ్యమంగళ విగ్రహమును ప్రేమించినట్టి నాయందును దోషముండ కలదను కొని పేర్కొని నామని తెలుపుచు తమకు భాగవత శేషత్వమునఁ గలప్రీతిని తెలియపఱచిరి.

ఈ మాటను విని పెరుమాళ్లు మనము ఈయాళ్వారులచే జయింపఁ బడినాము ఇఁక మనము వీరిని స్వాధీన పఱిచుకొన నలయునన్న వీరిమీఁదికి దండెత్తి పోనలసిలనదే తప్ప వేఱొక్క చూర్ణము లేదనుకొని యంతటితో విరమించిరి.

శ్రీ రంగ వార్త.

సర్వేశ్వరుండు శరీరావసానమునందే మోక్షమిచ్చుటకు కారణమే మనఁగా— పరమపదమునకు పోయి అనుభవించునట్టి యనుభవమును సహింపఁ జేయుటకు గాను, ఉపకార స్మృతిని గలుగఁజేయుటకు గాను, ప్రపత్తిచేసిన రోజునే పరమపదమునకుఁ బోయినట్లయిన, దీనినవలంబించినచో, చనిపోదు మనుకొని సంసారులెవ్వరును దీనిని నవలంబింపరని తలంచి యుండుటం జేసియు, ఈచేరనుండు కొంత కాలమిచ్చు

టనేయుండి యిచ్చట ఉండునట్టి చేతనులను దిద్దుపాటుచేయుటకు గాను, ప్రపన్నునియొక్క శరీరము చరమశరీర మగుటంజేసి, సర్వేశ్వరుని కది యిష్టంబగుటంజేసియు, ఈ లోకమునందు భగవదనుభవము ఈతనికిఁ గలుగుట యపరూపమగుటంజేసియును, ఆశను పెంపొందించుటకు గాను, ఈతని యిష్టమును బట్టియును ఈ హేతువులనుబట్టి భగవంతుండు శరీరావసాన కాలమున మోక్షమును నొసంగును.

౨౮ వ వార్త.

గడచినకాలముకు పశ్చాత్తాప పడుటయు, రాబోవు కాలమును వ్యర్థముగాఁ గడుపకుండుటయును వైష్ణవమని నంబి ళ్లగారు సాయించుదురు.

౨౯ వ వార్త.

ఒక దినమున నంబిళ్ళగారు నంజీయరువారి సన్నిధికి వెళ్ళి ఈచేతనుండు తనకు వైష్ణవత్వము కలదనుకొనుట యెట్టి యవస్థ కలిగినప్పుడని యడుగఁగా, అర్చావతారముకు ప్రాణ మున్నదని మనస్సులో పడినప్పుడును, ఒక శ్రీవైష్ణవుని విషయ మున పుత్రదారాదుల విషయమునన్నంత మాత్రమైనను ప్రీతి గలిగినప్పుడును, ఒక శ్రీవైష్ణవుండు పరుషముగా మాట్లాడి నప్పుడు తన మనస్సున నొచ్చుకొనక, దానిని భోగరూపము గాఁ గొనినప్పుడును, పరదారాపరద్రవ్యముల విషయమునఆశ లేనప్పుడును, ఈతండు ఏకాంతీయని యెఱుంగవచ్చును. తన భార్యవిషయమునను, తనద్రవ్యము విషయమునన్నున్న ఆశలే నప్పుడు పరమైకాంతియని యెఱుంగునదియని సాయించిరి.

౩౮౮ వ వార్త.

ఒక దినమున ఒక్కరు పాండ్యదేశమునందు ఒక శ్రీవైష్ణవుని గుణములను గొనియాడఁగా, బయటికి వేషభాషలను బట్టియుండునట్టి వైష్ణవమా? వాస్తవమై భాగవతుల వరకును శేషభూతముగా నుండునట్టి వైష్ణవమా? యని పొన్నాచ్చా రమ్మగారు అడిగిరి.

౩౮౯ వ వార్త.

ఒక దినమున భట్టరువారు తమసన్నిధి స్వాములలో నొక్కరిని పిలిచి మీరు ఆనందాళ్వాను సన్నిధికివెళ్ళి శ్రీవైష్ణవ లక్షణమెద్దియో, అడిగి తెలిసికొనిరండని పంపిరి. వారును శ్రీ ఆనందాళ్వాను సన్నిధికివెళ్లఁగా, ఆరోజున వారియింట్లో యే దోయొక ప్రయోజనమైనందున, నచ్చటికి చాలామంది శ్రీవైష్ణవులు సాపాటుకు వేంచేసియుండిరి. వీరున్న ఆనందాళ్వాను గారితోకలిసి మాట్లాడుటకు అవకాశము చిక్కనందున శ్రీ వైష్ణవు లందఱును సాపాటుచేసేవరకు కాచుకొని యుండిరి. అప్పుడు ఆనందాళ్వాను వీరినిచూచి "సాపాటుచేయకపోతిరే! చాలాప్రొద్దు పోయినదే! చాలా ఆయాసవడి యున్నట్లున్నారే!" అని యాదరించిరి. అటుపిమ్మట ఆనందాళ్వానును వీరును లోపల సాపాటుచేసిరి. సాపాటుఅయిన తర్వాత, యెక్కడినుండి వేంచేసినారని యానందాళ్వానుగారు అడుగఁగా, భట్టరు వారు తమవద్దకువెళ్ళి శ్రీవైష్ణవలక్షణమెద్దియో అడిగిరమ్మని పంపినారని యీ స్వామి విన్నవించిరి. శ్రీ వైష్ణవుండు

(1) కొంగవలెనుండునది, (2) కోడివలెనుండునది, (3) ఉప్పు నలెనుండునది. (4) మీవలెనుండునది యని భట్టరువారి సన్నిధిని విన్నవించుడని ఆనందాశ్వానుగాను సాయించిరి.

(1) కొంగవలె నుండునదియనగా— కొంగ జలసమృద్ధిగల చోటున వసించునట్లు, శ్రీవైష్ణవుండును జలసమృద్ధిగల చోవున వసించునది. కొంగ తెల్లగ పరిశుభ్రముగా నుండునట్లు, శ్రీవైష్ణవుండును తెల్లగపరిశుభ్రములగు వస్త్రములను ధరించుకొని త్రికరణశుద్ధిగల వాడై యుండునది. కొంగ క్షుద్రమత్స్యములు వచ్చి పడుచున్నను, వాటిని లక్ష్యపెట్టక తనకు క్షున్ని వారణముగా వలసినట్టి మత్స్యములనే భక్షించునట్లు, శ్రీవైష్ణవుండును ప్రకృతి వశ్యులగు పంపారుల నాశ్రయించి జీవింపక, అనుకూలులయినవారు ప్రీతితో నొసంగిన దానిని తనదేహోపోషణముకు కావలసినంత మాత్రము గైకొని జీవించునది,

(2) కోడివలె నుండునదియనగా— కోడి పెంటదిబ్బను కాళ్లతో కెలికి, తనకు ఆహార యోగ్యములగు వస్తువులను వెతకి, వాటిని తానుతిను చు, తనపిల్లలకున్ను పెట్టునట్లు. శ్రీవైష్ణవుండును వేదశాస్త్రముల నన్నింటిని పరిశీలించి సారభూతములగు అర్థములను తానుతెలుసుకొని యనుభవించుచు, తనశిష్యులు పుత్రులు మొదలగు వారికిన్ని బోధించునది. కోడి బ్రాహ్మీ ముహూర్తమున లేచునట్లు, శ్రీవైష్ణవుండును బ్రాహ్మీముహూర్తమునలేచి స్నానసంధ్యా వందనాద్యనుష్ఠానములగ జేసికొనునది.

(3) ఉప్పువలె నుండునది యనగా— ఉప్పు బాహ్యాభ్యంతరముల యందంతటను ఒకేరుచి (ఉప్పదనమును) గలదియైనట్లు, శ్రీవైష్ణవుండును బయటికిన్ని లోపలనున్ను ఒకటే యభిప్రాయముగలవాడై యుండునది.

(4) మీవలెనుండునదియనగా— మీరు యింతకాలము శీపీకపెట్టుకొని కాచుకొని నిరీక్షించుచున్నట్లు. శ్రీవైష్ణవుండును భగవద్భాగవతాచార్య సన్నిధికి వెళ్లినప్పుడు, ఆత్రపడక సావధానముతో కాచుకొని నిరీక్షించియుండి వారి తీర్థప్రసాదములను ప్రీతితో స్వీకరించునది.

౩౪౬ వ వార్త.

పరసమృద్ధ్యసహత్వమును, పరసమృద్ధి సమత్వమును, పరసమృద్ధ్యేక ప్రయోజనత్వమును వైష్ణవత్వ లక్షణము.

౩౪౭ వ వార్త.

శ్రీ వైష్ణవుండనగా— సంసారమునం దిష్టము లేక, పరమపదమునం దాశకలవాఁడు. ఈతండు నడుచుకొనవలసిన విధంబెద్ది యనఁగా— శరీరము విషయమున ప్రీతి లేకుండుటయును, దేహబంధువుల విషయమున ఆశను పెంపొందింపకుండుటయును, కూడయుండి ప్రేమించుచున్నారనియొక్కరితోను సంబంధమును గలుగఁజేసికొనకుండుటయును, లోకులు ఆక్షేపింపకుండ సన్మార్గమున ప్రవర్తించుటయును, దేహయాత్రకుగాను ఒక్కనికి లోబడి నీచకృత్యముల నెన్నటికిని ఎవ్విధమునను చేయకుండుటయును, తనలోనంతరాత్మగానుండునట్టి సర్వేశ్వరుని విషయమున నిరంతరము ప్రీతియుండునట్లు ప్రవర్తించుటయును, శివునిచే తలనఱికబడినట్టి చతుర్ముఖబ్రహ్మమునున్న, తలనఱుకుటచే బ్రహ్మహత్యవలన ఆ తలతనచేతిలోనంటుకొని కష్టపడినట్టి శివునికిన్ని వీరికిఁ క్రిందివారగు సూర్యచంద్రులకున్న శరణాగతి చేయకుండుటయును, వీరిని శరీరముగానుఁ దాసులనుగానున్న గలిగియున్నట్టి సర్వేశ్వరునికి సాధ్యమైనంతవరకు కైంకర్యమొనర్చుటయును, అట్టి సర్వేశ్వరునికి శరణాగతి చేసియున్నట్టి భాగవతులే తనకు సహాయకులనియు, ప్రాణభూతులనియును తలంచియుండుటయును, పరిహాసముకైనను వీరిపై దోషముల నారోపింపకుండుటయును, వీరిపై దోషముల నారోపించి చెప్పునట్టి వాకు తనతోఁ గలుసుకొనినట్లయిన, వారి నోటిపై

నను మాయింపుటయును, అధవా చెవులుమూసికొని దూరముగా పోవుటయును, పెరుమాళ్ళకోవిలయందు తలచిక్కుతీసికొనుటయు, ఉమ్మివేయుటయు, కాళ్లుజాపుకొని కూర్చుండుటయును, వీటిని ప్రామాదికముగానైనను చేయకుండుటయును, ఆపదలలోపడితి మైనట్లయిన, అనర్థపడుదు మనుకొని భయముతో ప్రవర్తించుటయును ఇవ్విధముగ సంసారములోనుండు శ్రీవైష్ణవుడు ప్రవర్తించునది.

3రవ వార్త.

ఒకదినమున ఒక్కడు భట్టరువారి సన్నిధికివచ్చి శ్రీవైష్ణవులు దేవతాంతరముల నేలపూజింపరని యడుగగా, ప్రమాణవిరోధమున్నట్టి తావులయందు కదా సందేహముకల్గును. ఈవిషయమున సందేహమేలేదే! యనిభట్టరువారు సాయించిరి. అదియెట్లనిన, సత్త్వగుణసంపన్నులను రజస్తమోగుణములు గలవారు ఆశ్రయించుచుండే కాని, రజస్తమోగుణములు గలవారిని సత్త్వగుణసంపన్నులు ఆశ్రయించుట యెచ్చటనైన కలదా? అని సాయించిరి. కావునను "తేషామపినమో నమః" అని సాయించియున్నారు.

3రవ వార్త.

ఒకదినమున ఒక్కండు నంబిళ్ళగారిసన్నిధికివచ్చి భగవంతునితప్ప దేవతాంతరములను పూజింపమని చెప్పునట్టి మీరు నిత్యనైమిత్తికాది కర్మల నాచరించునప్పుడు, అగ్నింద్రాదుల నేల పూజించెదరు? వారిని ఆలయములయం దేలపూజింపరు? అని యడుగగా, నంబిళ్ళగారు ఇట్లు బదులుచెప్పిరి. అగ్నిహోత్రాది కర్మల నాచరించునప్పుడు అగ్నిని ఉపాసించియు,

శ్మశానాగ్నిని నివర్తించియును ప్రవర్తించు నట్లొనరించునది. ఇట్లు ఒకతావున నుపాసించుటకును వేఱొకతావున ఉపాసింపకపోవుటకును హేతువేమనఁగా— నిత్యకర్మాదుల నాచరించునప్పుడు, అగ్న్యాదులను భగవంతుని శరీరమునుగాఁగొనియొనర్చునట్టి యుపాసనము భగవదుపాసనమని వేదాంతశాస్త్రము విధించుచున్నది. దేవాలయాదుల యందన్నో, పరాపరతత్త్వముల విషయమున నమ్మకముగలవాఁడై తమోగుణప్రధానులగు పురుషులచేత వేదవిరుద్ధములగు ఆగమములయందుఁ జెప్పియున్నట్టి మంత్రములప్రకారము దేవతాంతరములు స్వతంత్రదేవతలుగాను ఆలయములయందు ప్రతిష్ఠచేయఁబడుచున్నవి. కావున ఈతావుల వాటిని భగవంతునికి శరీరభూతములయినట్టి వాటినిగా నుపాసించుటను శాస్త్రము విధించియుండలేదు. దేవతాంతరములలో రుద్రుని యెంతమాత్రము ఉపాసింపకూడదని చెప్పియున్నది. ఏలయన, అతండు సత్త్వగుణాదులకు విరుద్ధమగుతమోగుణము నెక్కువగాఁగలవాఁడు. నిత్యకర్మానులయందువలెనే ఆలయములయందును భగవంతునికి శరీరమనెడి భావనతో నుపాసించుటకుగాను శాస్త్రవిధిలేనందున నట్లు చేయకూడదు. త్యాజ్యములుగాను చెప్పఁబడినట్టి భగవద్వ్యతిరిక్త విషయములు స్వీకరింపవలసినవియగుటయును, స్వీకరింపవలసినవిగాను చెప్పఁబడినట్టి భగవద్విషయము త్యజింపవలసినదిగాను నెచ్చటనైన యుండునా? యని నాయించియున్నారు. "తీర్థములకళ్ళ శేవడిమేల్ పూర్ణాత్మ" అను పాశురమునఁ జెప్పియున్నట్టి దేవతాంతర భజన

మును అష్టమునందు ఒక అస్త్రమును లభించుటకుగాను భగవన్నియోగమువలన రుద్రునివిషయమునఁ జేయవలసి వచ్చెను.

౩౫౧ వ వార్త.

శ్రీవైష్ణవత్వము * మూఁడువిధములుగా నుండును. ఎట్లనిన, సత్కారయోగ్యులనియు, సహవాస యోగ్యులనియు, సదానుభవయోగ్యులనియును. సత్కారయోగ్యులనఁగా—నామ్మరూప ప్రధానులును, తిరువాయ్ మొళి మూలమాత్రము కంఠాపాఠముగా వచ్చినవారును, అభిమానప్రధానులును. సహవాసయోగ్యులనఁగా—జ్ఞానప్రధానులును, అనుష్ఠానప్రధానులును, అంగీకారప్రధానులును. సదానుభవయోగ్యులనఁగా—ఆర్తిప్రధానులును, అభినివేశ ప్రధానులును, వైరాగ్య ప్రధానులును అని అటక్కూడవిల్లి జీయ్యరుగారు సాయించుదురు.

౩౬౧ వ వార్త.

శ్రీవైష్ణవుండగుట యనఁగా— తత్త్వజ్ఞానమునందు నిష్ఠ గలవాఁడగుట. తత్త్వజ్ఞానము ఆచార్యుని యంగీకారము వలన లభింపవలసినది. ఆచార్యాంగీకార మనునది తత్త్వము నెఱుంగవలయునన్నెడి ప్రీతివలన వారినాశ్రయించినందువలన లభించునది. ఇట్టి శలంపు మనకుఁ గలుగుటకు మొట్టమొదటి కారణము భగవంతుని విషయమున మనకు ద్వేషబుద్ధిలేకుండుట. అట్లు ద్వేషబుద్ధిలేకుండుటకుఁ గారణము భగవత్కృపా లేశము. అది గలుగుటకు హేతువేమనఁగా—సంసారియగు ఈ చేతనునికి అనాదికాలముగ భగవంతుని విషయమున ద్వేషబుద్ధి యుండుటచే వానికి కృపకలుగునట్లు యొక్క పనినిన్ని చేయు

* విలక్షణ మోక్షాధికారి నిర్ణయము, ౧౫౪-వ పేజీని చూడుము.

టకు ఈతనికి యోగ్యత లేనందున భగవంతుఁడే యీతని నిర్హేతుకముగ కటాక్షింపవలయును. అట్లు సర్వేశ్వరుండు నిర్హేతుకముగ కటాక్షించు నట్లయిన, వానికి పక్షపాతమున్న ట్లుకాదా! యంటివేని, తెలిపెదను. మనము యేదైన నొకవస్తు వును పోగొట్టుకొంటిమేని, దానిఁగొనివచ్చి యిచ్చునట్టి వాని విషయమున మనది మనకిచ్చినాడని తలంపక, వాఁడె స్వంత ముగాఁ గొనివచ్చి యిచ్చినాడనుకొనునట్టి కృతజ్ఞతగల వాని మగు చందమున, ఈ చేతనుండును తనయం దెట్టియోగ్యత యును లేకుండియుండ, సర్వేశ్వరుఁడే స్వయముగ తనవిషయ మున కృపతోఁజూచినాడని యిట్లు యీతనికిఁగల తలంపువలన నది నిర్హేతుక మనఁబడుచున్నది. ఇట్లు తలవనితలంపుగ ఈ తనియం దొక యాదృచ్ఛిక సుకృతముండుటకుఁ గారణము సర్వేశ్వరుని సౌహార్దము (మంచితలంపు). ఇట్టి సౌహార్దము సర్వేశ్వరునికి సర్వాత్మల విషయమునను, సర్వకాలములయం దునున్నను, ఎవ్వనికో యొక్కనికి ఎప్పుడో యొకప్పుడు ఇట్టి యాదృచ్ఛిక సుకృతముఁగలుగఁజేయుటకుఁ గారణంబెద్దియంటి వేని, చాలాకాలముగ అనుభవించుచు వచ్చునట్టి పాపము నిశ్శేషముగా నశించిపోయినప్పుడు, ఈ సౌహార్దము ఈతనియొ క్క యాదృచ్ఛిక సుకృతముకుఁ గారణమగును. అది యెటువలె ననిన, పదార్థములెన్ని యో యుండఁగా, జపాపుష్పముయొక్క కాంతి అద్దములో ప్రతిఫలించునట్లు, పాపము క్షీణించినట్టి యధికారి విషయమున సర్వేశ్వరుని సౌహార్దము ఫలింపగలదని యిట్లు నంబిళ్ళిగారు సాయించుదురు.

341 వ వార్త.

ఒక దినమున నంబిళ్ళగారు నంజీయరుగారి సన్నిధికి వెళ్ళి ఒక్కండను తాను వైష్ణవుండయినాననియనుకొనుట ఎంతవరకు జ్ఞానము కలిగినపిమ్మట యని యడుగగా, భగవద్భాగవత విషయములయం దెద్దియైన నొకయతిశయము గానవచ్చినప్పుడు మనస్సున అసూయకలుగపోయినట్లయిన, తాను వైష్ణవుండయినాడనుకొనునది. మనస్సున అసూయ కలిగినట్లయిన, మనకు సర్వేశ్వరునితో సంబంధము లేదనియు, సంబంధజ్ఞానము కలుగలేదనియును తెలిసికొనునది యని నంజీయరుగారు సాయించిరి.

343 వ వార్త.

ఐహిక సుఖములకు నోరు ఊరకపోవుటయును, పారలౌకిక సుఖములకు చేయి జాచకపోవుటయును శ్రీవైష్ణవ లక్షణమని నంబిళ్ళగారు సాయించుదురు.

344 వ వార్త.

ఒక దినమున ఒక శ్రీవైష్ణవులు అచ్చాన్ పిళ్ళగారి సన్నిధికివచ్చి శ్రీవైష్ణవత్వమనగా నెద్ది? ఏ యుపాయము ననుష్ఠింపకుండుటా? విషయాంతరముల యెడల వైరాగ్యమా? సిద్ధోపాయమును (సర్వేశ్వరుని ఉపాయముగా) స్వీకరించుటా? భగవంతుని విషయమున ప్రీతియా? అని యడుగగా, ఏ యుపాయమునున్ను అనుష్ఠింపకుండుట సంపూర్ణులకున్న కద్దు. విషయాంతరములయెడల వైరాగ్యము జైనునికిన్ని కద్దు. సిద్ధోపాయమును స్వీకరించుట కేవలునికిన్ని కద్దు. భగవంతుని విషయమున ప్రీతి యేకాయనునికిన్ని కద్దు. కావున వీటిలో నెద్ది

యును వైష్ణవత్వ మనిపించుకొనదు. అయితే వీటిఁ గలిగి యుండి, వీటితోఁ గూడ భగవదనన్యార్హ శేషత్వజ్ఞానమువలనఁ గలిగినట్టి యొకవిధమైన సహనముండుట అనఁగా ఇతరులు తనను పరిభవించినట్లయిన, వారియందు తప్పపట్టకుండుటయు, దానిచే మనస్సు నొచ్చుకొనకుండుటయు, వారియెడల ఉపకారస్మృతియును, కృపయును వీటిఁగలిగియుండుట వైష్ణవత్వ మని ఆచ్చాఁ పిళ్లగారు సాయించిరి.

→ 3:ిగి వ వార్త. ←

శ్రీవైష్ణవత్వమనఁగా— (1) రూపప్రాన్యముకాదు. (2) చిహ్నప్రాధాన్యముకాదు. (3) ఉక్తిప్రాధాన్యముకాదు. (4) క్రియాప్రాధాన్యము కాదు. (5) సంబంధవిశేషప్రాధా

---

(1) ద్వాదశోర్ధ్వ పుండ్రములను ధరించుకొని, పట్టంచు బట్టలనుపించు పోసికట్టుకొని, పవిత్రములను మెడలోవేసికొని పటాటోపముతో నుండుట మాత్రమే ప్రధానము కాదని భావము.

(2) చక్రాంకణములను ధరించుకొని యుండుట మాత్రమే ప్రధానము కాదని భావము.

(3) భోజనము చేయుటకు సాపాటు చేయుట యనియు, వంటయయినదా యనుటకు తిథ్యాయైనదా యనుటయును ఈమొదలగు వైష్ణపరిభాషతో మాట్లాడుట మాత్రమే ప్రధానము కాదని భావము.

(4) కొందఱు ఏకాదశీశ్రాద్ధము చేయుట, మరికొందఱు చేయకపోవుట, కొందఱు ఒకతూరి ప్రపత్తి చేయుట, మరికొందఱు పలుమారు ప్రపత్తిచేయుట యివ్విధముగ చేయుట మాత్రమే ప్రధానము కాదని భావము.

(5) వీరి తెరువడి సంబంధుల మనియును, వారి తెరువడి సంబంధుల మనియునిట్లు సంబంధము మాత్రము ప్రధానము కాదని భావము.

న్యము కాదు. (b) ధ్యానప్రాధాన్యము కాదు. భగవంతుని విషయమున భక్తియే ప్రధానముగాఁగలది

నలుగురికి తెలియుటకుగాను పైకి వేషభాషలు గలిగి యుండుట వైష్ణవత్వముకాదు. నారాయణుఁడు యెట్లుండునట్లు యుండునట్టి అనఁగా సీతండునాభక్తుండని సర్వేశ్వరుండే యెట్లుండియున్నట్టి వైష్ణవత్వమే వాస్తవమైన వైష్ణవము. వైష్ణవుండు దేశమును నగరమును బాగుగా నెట్లుండునట్లు ఁఓమ్ నమో నారాయణాయ" అని యనుసంధించుకొను వాఁడు. అదియెట్లనిన, దేశము ఈతండు వైష్ణవుండనుకొని విడనాడవలయును. నగరము ఈతండు వైష్ణవుండనుకొని స్వీకరింప వలయును. దేశమనఁగా లోకములోనుండు సంసారులు. నగరమనఁగా శ్రీవైకుంఠమును, దివ్యదేశములును, జ్ఞానాధికులగు శ్రీవైష్ణవులును.

3118 వ వార్త.

బాధించి కష్టపెట్టనిది ముష్టియనియును, ఆస్తిక్యము చెడనిది వైష్ణవత్వమనియును వడక్కుత్తిరువీధి పిళ్ళగారు సాయించుదురు.

3112 వ వార్త.

ఆళ్వారుల ప్రబంధములలో సంబంధముగల వారిని తన ప్రాణముగాఁ దలంచునట్టి వారును, పూర్వాచార్యుల శ్రీసూక్తులలో సంబంధముగలవారిని తనకు ఆధారభూతులనుగాఁ దలంచునట్టివారును శ్రీవైష్ణవు లనఁబడుదురు. ఇట్లు ఈ వై

(b) నలుగురికి తాను మూని యని తెలియుటకు గాను లోఁగ జపము చేయుట మాత్రమే ప్రధానము కాదని భావము.

రెంటితోను సంబంధముగలవారిని తప్ప, తక్కినవారిని శ్రీవైష్ణవులనుగాఁ దెలిసికొనకూడదని తిరునగరి పిళ్ళగారు సాయించుచున్నారు.

5వ వార్త.

శ్రీవైష్ణవులని వీరికిపేరువచ్చుటకుఁ గారణమేమని యొక్కరు అడుగఁగా, శ్రీమానగు సర్వేశ్వరుని పుత్రులయినందునను, శ్రీమానగు సర్వేశ్వరుండు తండ్రియైనందుననను, శ్రీదేవి పురుషకారమైనందుననను, శ్రీమానగు సర్వేశ్వరుని వైభవము నెఱింగియున్నందుననను, వీరు శ్రీమత్ అను పదమునందే జన్మించినట్టివారయినందుననను, వీరికి శ్రీవైష్ణవులని పేరువచ్చినదని పెరియకోయిల్ వళ్ళలారు సాయించిరి.

6వ వార్త.

ప్రతిదినము శ్రీవైష్ణవుండు చేయవలసిన కృత్యమెట్టి యనఁగా— గురుపరంపరను తిరుమంత్రముయొక్క వివరణమగు ద్వయమును సర్వదా అనుసంధించుకొనునది. ద్వయానుసంధానపరులగు శ్రీవైష్ణవులతో సహవాసముచేయునది. అహంకారగ్రస్తులగు సంసారులతో నెన్నఁడును చేరకుండునది. సాత్వికుల సహవాచారములను తప్ప, లోకసమాచారములను చెప్పకూడదు. ఉద్దేశ్యులగు శ్రీవైష్ణవులను అలక్ష్యముగాఁ జూడకూడదు. త్యాజ్యులగు సంసారులను యేదోయొక స్వల్పప్రయోజనముకుగాను అనువర్తింపకూడదు. క్రూరస్వభావము గలవారికి సద్విషయములను బోధింపకూడదు. సత్పురుషులు ఆదరించుటయు, సదాచార్యుండు అనుగ్రహించుటయును; స్వరూప

వర్థకమని తలంచి యుండునది. భగవద్భాగవతుల విషయమున నొనర్చునట్టి కైంకర్యమును స్వప్రయోజనార్థముగాఁ గొనకుండునది. తనను ఇతరులు స్తోత్రముచేసినను నిందించినను, మనస్సున వికారమును పొందకూడదు. తనదోషములయెడల దృష్టినుంచునది. తనను తానే స్తోత్రముచేసికొన కూడదు. తాను స్వతంత్రుండు కాడని తలంచుచు, భగవంతునికి పరతంత్రుండగుటయే కాక, భాగవతులకున్ను పరతంత్రుండనని తలంచుకొని యుండునది. ఈ యర్థముల ననుసంధించుకొనుచు, వీటిలో తనకుండు కున్నట్టివాటికై సర్వేశ్వరునియెడల కృతజ్ఞుండుగానుండునది. లేనివాటికై అనుతాపపడుచు వాటికై సర్వేశ్వరుని ప్రార్థించునది. ఈ యర్థములయందు తాను నిష్ఠగలవాఁడైయున్నప్పుడు, ఇట్టి నిష్ఠలేకుండ శ్రీవైష్ణవవేషమును మాత్రము ధరించినవారిని చిన్నచూపుచూడక, యది. భగవంతుని ప్రభావమునుకొని యాదరించునది. ''నిర్దోషం విద్ధి తం జంతుం ప్రభావాత్పరమాత్మనః'' (అది వారిదోషము కాదు. భగవంతుని ప్రభావమది) అని ప్రమాణము తెలుపుచున్నది. ఈయర్థముల విషయమున నిష భగవంతుని యనుగ్రహముపలనఁ గలుగునదికానిఁ స్వప్రయత్నముపలన, గలుగునదికాదు. అక్రూరుడు మూలాకారుడు మొదలగువారిని భగవంతుండు తన యనుగ్రహముపలన పరమభాగవతులనుగాఁ జేసినాడని ప్రమాణములు తెలుపుచున్నవి. ఈపై విషయములు తాము స్వోపయోగమునకై తెలిసికొని యుండవలసినవియే కాని, యితరులకుబోధించుటకుగాను మాత్రము తెలిసికొని యుండవలసినవి కావు.

౩౬౦ వ వార్త.

ఒక దినమున పెరుమాళ్లు వేంచేయుచుండఁగా, నంజ యగుగారు దండము సమర్పించుటకై తొందరగా వెళ్ళి, ముఖ మున బొట్టులేకుండుటఁగని, భర్తయెదుట మంగళసూత్రము లేకుండ నిలుచబడినట్టి స్త్రీవలె నున్నాడను తిరుమణిపెట్టెను తీసికొనిరండని స్వాములకు నియమించిరి.

౩౬౧ వ వార్త.

స్వరూపజ్ఞానము గలిగినవానికి దేహావసానమువరకును మహాభయమున్ను, మహావిశ్వాసమున్ను ఉండుటకుఁ గారణ మేమనఁగా— తనను చూచుకొనినప్పుడు (సంసార సంబం ధము మనస్సుకు వచ్చినందున) మహాభయము కలుగును. సర్వే శ్వరుని సేవించినప్పుడంత (వాని కల్యాణగుణములను తలంచు కొని నందున) మహావిశ్వాసము కలుగును. వీటికి మహా త్తనఁ గా— తనుఅను సంధించుకొనునప్పుడు సంసారములోనుండు వానినిగాను, సర్వేశ్వరుని యనుసంధించు కొనునప్పుడు, ఇక్కడనేయున్నను, పరమపదమున నున్నట్టివానినిగానును తలంచుకొని యుండుట.

౩౬౨ వ వార్త.

స్వరూపవిషయమున జ్ఞానమును, ఉపాయవిషయమున అధ్యవసాయమును, ఉపేయ (కైంకర్య) విషయమున త్వర యును అధికారి కృత్యంబని నంబిళ్ల గారు సాయించుదురు.

౩౬౩ వ వార్త.

సంభాషణ సంబంధమును, భోజనసంబంధమును, అదృ ష్టసంబంధమును, దృష్టసంబంధమున్నున్ను వీటిని శాగుగాపరి

శీలించి చేయవలయును. తాను దండము సమర్పించునప్పుడు సంతోషములో దండము సమర్పించుటయు, తనకు ఇతరులు దండము సమర్పించు నప్పుడు నమ్రుండై నైచ్యోక్తులంజెప్పుటయు, ఇతరులు సమర్పించిన దండమును, తనన త్తను కోల్పోయి యైనను, అంగీకరించుటయును అధికారికృత్యము.

36వ వార్త.

కొండదేశమున నొకప్పుడు ముగ్గురుచేరి రామాయణమును చదువుచుండిరి. వారిలో మొదటచదివినవానిని పిలిచి దీనిలో నీకు నమ్మకముగల యర్థము ఎద్ది? అని యడుగగా, శ్రీరామచంద్రుండు పితృవాక్య పరిపాలనముఁ జేసినందున మాతృపితృ శిశ్రూషయే ధర్మమని నమ్మినానని చెప్పెను. అయితే నీవు దానిని చేయుచుండుమనెను.

రెండవవానినిపిలిచి యడుగఁగా, సర్వేశ్వరుండు శ్రీరాముండు గానవతరించి శరీరమును ధరించినను, శరీరముఁగొనుట దోషముగాఁ దోచుచున్నది. కావున ఈశరీరము రాకుండ పోవునట్టి మార్గమును విచారింపవలయునని చెప్పెను. అయితే నీవు శరీరవిమోచనమునకై ప్రయత్నింపుమని చెప్పెను.

మూడవవానిని పిలిచి యడుగఁగా, మనయొక్క సంసార నివృత్తికి ఉపాయాంతరముల వలన ప్రయోజనము లేదు. రావణుండైనను వానిని విడిచి ధరించి యుండజాలనని పెద్దమాట్లు చెప్పియున్నందున, వాని కృపయున్నట్లయిన జీవింపవచ్చును. అది లేనియెడల జీవించుటకు మార్గములేదనెను. అట్లయితే నీవు బ్రతికియున్నంతవరకును రామాయణమునే చదువుచుండుమని చెప్పెను.

౬౬౫ వ వార్త.

ఒక దినమున వీరసుందరునికి భయపడి ఎంబారుల శిష్యురాలగు జగన్నాథ బ్రహ్మరాయు లుంచుకొనిన వేశ్య ఎంబారుల మఠమునకు వచ్చియుండెను. ఈమెనుగుఱించి వీర సుందరుడు మాట్లాడినమాటలను విని భయపడి, శ్రీరామానుజులవారు ఆమెను అచ్చటినుండి పంపివేస్తే బాగుండునని యెంబారులతోఁ జెప్పఁగా, భయపడినట్టి యీమెను రక్షించుటయే ధర్మము. భగవంతుడే రక్షించును. భగవంతుండు రక్షకుండన్న మాటను అబాల గోపాల మెఱుంగుదురే. సర్వేశ్వరుండే రక్షకుండని యెఱుంగుటకై కాదా యీచార్యుని సన్నిధియందుసేవ చేయుటయని యెంబారులు విన్నవించిరి.

౬౬౬ వ వార్త.

ఒక దినమున వీరశిఖామణి పల్లవరాయర్ అనువారు భట్టరువారి సన్నిధికివచ్చి రాజకార్యములలో చిక్కుపడియున్నందున, శ్రీవైష్ణవుల నాశ్రయించి సద్విషయములఁ దెలిసికొనుటకు అవకాశము చిక్కకున్నది. కావున ఉజ్జీవనోపయుక్తమగు ఒక సద్విషయమును తెలియచేయండని అడుగఁగా, భట్టరువారు సముద్రతీరమున నుండుమార్గమును అనుసంధించుకొనుమని చెప్పిరి. దానియభిప్రాయము మనస్సుకు రానందున పల్లవరాయుడు చేతులుపిసుకుకొనుచు నిలువఁబడఁగా, భట్టరు వారిట్లు సాయించిరి.

శ్రీరామచంద్రుండు రావణునిపై దండెత్తిపోయినప్పుడు, సముద్రతీరమున తమసేనలతోఁగూడ బసచేసిరి. ఈ తీరమున ఈసేనలన్నియును ఒక యమృత సముద్రమువలె నుండెను

ఆవలియొడ్డున రావణుండు తిని పారవేసిన పీనుగులయొక్క యెముకలు కుప్పలుకుప్పలుగా పడియుండెను. అట్టిసమయమున అపారమైనసేనయంతయును శ్రీరామచంద్రుని కాపాడువిషయమున జాగరూకతో ప్రవర్తించుచు, ప్రకృతి వశ్యులయినందున కొంతసేపుకాగానే యలసి నిద్రవచ్చి మైమరచి నిద్రపోవుచుండెను. అట్టి సమయమున ఈసేనలకు రాక్షసులమూలముగ ఏమి యాపత్తు సంభవించునో యను భయమువలన, శ్రీరామచంద్రుండును లక్ష్మణస్వామివారును బాణముల నెక్కుపెట్టి, చేతిలోబట్టుకొని సేనలచుట్టు తిరుగుచు రాత్రియంతయును వాటికి యేయాపత్తున్న రాకుండ కాపాడిరి. అట్టి సమయమున శ్రీరామచంద్రుని శ్రీహస్తములును వాటిలోనుండు బాణములును మిమ్ములను రక్షించునని నమ్మియుండండి యని భట్టరువారు సాయించిరి.

3౬-౭ వ వార్త.

నిద్రపోవునప్పుడు మనలను రక్షించువాడే మేల్కొనియున్నప్పుడును రక్షించును—ఇదియే సిద్ధాంతముయొక్క రహస్యము.

3౬-౮ వ వార్త.

ఒక దినమున ఒక బ్రాహ్మణుండు దారినిపోవుచు నీకు జీవనమెట్లు జరుగుచున్నదని కడిక్కత్తు శ్రీళ్ళగారి నడుగగా, స్వారక్షణముకుగాను వేసవికాలమున శ్రమపడినతపము వేసి నీళ్లుపారుదల చేసి పాటుపడినట్టి నీకు యిచ్చునట్టి సర్వేశ్వరుండు వానిభారమువేసి వానిసన్నిధిని పడియుండునట్టి నాకుయిచ్చే విషయమై చెప్పవలసినదేమున్నది! అని బదులుచెప్పిరి.

319 వ వార్త.

ఒక దినమున ఒక బ్రాహ్మణుండు పైనుండి క్రిందపడిన ప్పుడు శిరియాచ్చాచ్ పిళ్ళగారు అచ్చటకిరాఁగా, ''ఆచ్చానే పెరుమాళ్లు నన్ను పడత్రోసినాడు చూచినావా?'' అని చెప్పెను. అట్లు చెప్పకూడదు. మనము కర్మవశమున పడినాము. పెరుమాళ్లు మనలను లేవతీసినాడని తలంచియుండుమని యాచ్చాచ్ పిళ్ళగారు సాయించిరి.

320 వ వార్త.

ఒక దినమున తిరువీధియందు భట్టకువారును శ్రీవైష్ణవులును గోష్ఠిగావేంచేసియుండి భగవంతుని గుణములను గురించి సంభాషించుచుండఁగా, ఒక శ్రీవైష్ణవు లచటికివచ్చి ''మనమెట్టి సుకృతముఁజేసికొని యుంటిమి. ఈ రోజున ఈ సంభాషణను వినునట్టి భాగ్యము లభించినదే? యని చెప్పిరి. అంతట శిరియాచ్చానుగారు లేచి నిలువబడి ఇంతకాలము పెరుమాళ్లు (1) రక్షకుఁడుకాడని తెలిసికొనియుంటిమి. ఇప్పుడు సుకృతమనఁబడు దేవుండొక్కండున్నాడని వినుచున్నాము. అయితే పెరుమాళ్లు రక్షకులని తెలిసికొనుటయును స్వరూపముకాదు. రక్ష్యవస్తువనుకొనుటయును స్వరూపము కాదు. అది యెట్లనిన, (2) రక్షకుండనుకొనుట అనన్యార్హ శేషత్వముతో ననుక్రమ

---

(1) తనదేహయాత్ర విషయమున రక్షకుండు కాడనుట. తనదేహయాత్ర మొదలగు ఐహిక సుఖదుఃఖములు కర్మానుగుణముగ జరుగునని యనిభావము.

(2) ప్రయోజనాంతరమునకై కాకుండ, స్వతస్సిద్ధముగానే శేషభూతుండుగా నుండుట కదా అనన్యార్హ శేషత్వమనఁ బడుచున్నది. కావున

లింపదు. రక్ష్యవస్తువని తలంచినట్లయిన, స్వస్వామి సంబంధముతో ననుకూలింపదు.

320 వ వార్త.

పెరుమాళ్లు సాపేక్షుండు. పిరాట్టియు, ఆచార్యుండు, ప్రపన్నులు వీరు సాపేక్షులును, నిరపేక్షులును.

321 వ వార్త.

ఒక దినమున కూరత్తాళ్వారులు సంధ్యావందన కాలముకాఁగానే సంధ్యావందనము చేయుట్కై కొంతమంది స్వాములతోఁగూడ నదికి పోవుచుండఁగా, మార్గమధ్యమున యెవ్వరో ఆళ్వారుల గ్రంథములను సేవించుచుండఁగా, ఇద్దరు స్వాములు వాటిని వినుచు కొంచముసేపు నిలువబడిరి. అప్పుడు తక్కిన స్వాములు అనుష్ఠానకాలము తప్పిపోవుచున్నదే ? పోదాము రండియని పిలువఁగా, సంధ్యావందనముకు లోపము గలిగినట్లయిన, ప్రాయశ్చిత్తము చేసికొనవచ్చును కాని, భగవదనుభవముకు లోపము గలిగినట్లయిన, అది ప్రాయశ్చిత్తముచే పోగొట్టుకొన శక్యమైనది కాదే! యని కూరత్తాళ్వారులు స్థాయించిరి.

322 వ వార్త.

ఒక దినమున ముతలియాండానుగారు తిరువాయ్మొళిని సేవించుచుండఁగా, శ్రీ రామానుజులవారు వేంచేసి యొకపాశు

తనదేహ యాత్రకై సకేశ్వరునికి తాను శేషభూతుండను కొనినట్లయిన, అనన్యార్హ శేషత్వముతో విరోధించును.

(3) అట్లే భగవన్నివేదనాదులవలన తాను భగవంతుని పోషించి రక్షించుచున్నానను కొనుట స్వస్వామి భావసంబంధముతో విరోధించును.

రము కర్థము చెప్పిరి. ఆ యర్థమును విని ముదలియాండాను గారు పరవశులయిరి.

328 వ వార్త.

ఒక దినమున కొందఱు స్వాములు ఎంబారుల సన్నిధికి వచ్చి ఆళ్వారులు సర్వేశ్వరుని విషయమున మడలనంబము సాహసకృత్యముల నొనర్చుటయు, నోములు నోచుటయును, దూతలను పంపుటయును, ఇట్లు సర్వేశ్వరునికి అసహ్యము పుట్టునట్లు చేయుట స్వరూపవిరుద్ధము కాదా? యని యడుగగా ఎంబారులు ఇట్లుసాయించిరి—వారేమి చేయగలరు? జ్ఞానము తలకెక్కినట్లు వానియొక్క సౌందర్యము అట్లు వారిచే చేయించినట్లయిన, అది వాని సౌందర్యముయొక్క తప్పుకాదా? అది యెట్లనిన, వచ్చిన వారందరును దశరథుండు నోరుతెరచుటకు ముందుగానే రామచంద్రునికి పట్టాభిషేకము చేయవలసినదియని చెప్పగా, నాపరిపాలనమునకొరతయేమున్నదని దశరథుం డడిగెను, "బహవోనృపకల్యాణగుణాః పుత్రస్య సన్తితే గుణాస్తుణవతోదేవ దేవకల్పస్య ధీమతః" (దేవతగా నుండునట్టినీపుత్రునికి అనేకములగు కల్యాణగుణములు గలవు) అన్నట్లు యివ్విధమైనట్టి కుమారుని లభించుటయే యొక కొరత కాదా? యని వారు చెప్పినట్లు యెంబారులు సాయించిరి.

329 వ వార్త.

ఒక దినమున అకళంకనాట్టాళ్వాను కాలమునందు ఒక గొల్లవాడు పాలు పొంగించినాడని శోమాశియాండాను

గారు వానిని పట్టుకొని కొట్టఁగా ఈసంగతిని నంబిళ్ళగారువిని మూర్ఛిల్లిరి.

326 వ వార్త.

ఉచ్చరించుటకు వాక్కు ఉండియును, ఆళ్వారుల ప్రబంధములను సేవించియుండని శ్రీవైష్ణవుండు స్తనములులేని స్త్రీనంటి వాఁడని ఆచ్చాన్ పిళ్ళగారు సాయించుదురు.

327 వ వార్త.

సర్వేశ్వరుండు కృష్ణుండుగా నవతరించినట్లు, వేదములును తిరువాయ్ మొళిగా నవతరించినవి.

328 వ వార్త.

ఒక దినమున పెరియనంబిగారును, తిరుక్కోట్టియూర్ నంబిగారును, తిరుమాలై యాండానుగారును చంద్రపుష్కరిణీ తీరమున ఒక పొన్నవృక్షముక్రింద కూర్చొనియుండి తమ యాచార్యులగు శ్రీయాళవందారులు వేంచేసియున్నట్టివిధమును, వారు సాయించినట్టి సద్విషయములనున్ను తలంచుకొని, వాటి ననుభవించుచు, ఆనందపరవశులై వేంచేసియున్నప్పుడు, పెరుమాళ్లు బలిహరణముకుగాను ప్రదక్షిణముగా వేంచేయఁగా, లేచిపోయి దండము సమర్పింపవలసివచ్చుటచే వారి సమాధికి భంగము కలిగెను. అందువలన వారు గోష్ఠిని చెడిపేవారువచ్చి నారు, యిఁకమీదు బలిహరణమున్ను పెరుమాళ్లు వేంచేయుటయున్ను లేనట్టి గోవిలలో నుండగలమని ప్రతిజ్ఞచేసికొనిరి.

329 వ వార్త.

అంతర్యామిని గురించి యుంగక, అర్చావతారమున ప్రీతిగలిగి యుండుట యనునది ఏకాంతమున భర్తనుతిట్టి కొట్టి

నట్టిదై, నలుగురిలో నున్నప్పుడుమాత్రము, భర్తనుకొనియాడు నట్టి పతివ్రతవలెనున్న, వంటయింట్లో చీకటిగానుండగా వాకిటిలో దీపములనుపెట్టి యలంకరించుటవలెనున్న, వంటయింట్లో గడ్డి మొలచుచుండగా, తలవాకిటినిమాత్రము వూడ్చి నీళ్లుచల్లి అలంకరించుటవలెనున్న ఉండును.

కొండవార్త.

శాస్త్రవిరుద్ధములగు దుర్విషయములలోఁ బ్రవేశించుటయు, శాస్త్రవిరుద్ధములుకానట్టి సదాచారములను విడనాడుటయును, శాస్త్రసిద్ధమై స్వరూపానుకూలంబైనట్టి అర్చావతారము విషయమున ప్రీతిలేకపోవుటయును, ఈ మూఁడును స్వరూపయాథాత్మ్య జ్ఞానమునకు అనుకూలమగు నడవడికకు విరుద్ధములు.

కొండవార్త.

శ్రీవైష్ణవుండు వసింపవలసినట్టి కావు ఎద్దియనఁగా,— జ్ఞానసంపాదనముకుగాను ఒక యాచార్యుని సన్నిధియందు వినయముతో వర్తించునది. అందులకు శక్తిలేకున్నట్లయిన, విలక్షణుండగు ఒక శ్రీవైష్ణవుని యింటివద్ద వినయముతో వర్తించునది. అందులకు శక్తిలేకున్నట్లయిన, మానమూదాల్చి ఒక కోవిలలో యథాశక్తి కైంకర్యమొనర్చుచు వసించునది.

కొండవార్త.

ఒక దినమున భట్టరువారు నంబి తిరువళుతినాడు దాసులను, పిళ్లైతిరునరయూరు అరయరునున్ను పిలిచి పెరుమాళ్లు ప్రీతితో జేంచేసియున్నట్టి దివ్యశేషములకు వూరికేయైనను

పోతూ వస్తూవుండుట కాలాంతరమున ఉపయోగపడునని సాయించిరి.

3వ వార్త.

సర్వేశ్వరునికి లేనిదై వానిం జేరటకుగాను గొప్ప మూల్యముగా నుండునది అంజలియే కదా! గరుడముద్రవలన సర్పముకరిచిన విషము పోవునట్లు, "అంజలిః పరమాముద్రా" అన్నట్లు, యీ యంజలిముద్రవలన అనాదికాలముగా నొనర్చి నట్టి యపరాధములు నశించిపోయి, ప్రాప్యము లభించును.

4వ వార్త.

అనందాళ్వానుగారు పోశలరాజ్యమునకు వేంచేయునప్పుడు ప్రసాదమును కట్టుకొనిపోయి, ఒకతావున విప్పిచూడగా, దానినిండా చీమలుపట్టి యుండెను. వాటిజూచి అనందాళ్వానుగారు భయపడి, "ఎమ్బెరుమాన్ పొన్మలై మేలే తేనుమావేనే" (సర్వేశ్వరునియొక్క వెంకటాచలమున నెద్దియైన యొకజంతువుగా బుట్టునట్టిభాగ్యమును చేసికొనకపోతినే" అనిశ్రీకులశేఖరపెరుమాళ్లు సాయించినట్టి వాటిలో నివియును కొన్నియనుకొని స్వాములను పిలిచి, వీటిని యిట్లాగే తీసికొనిపోయి తిరుమలలో విడిచిపెట్టి రమ్మనమని ధ్యానతిచ్చిరి.

5వ వార్త.

అనందాళ్వానుగారు మూడు సంవత్సరములుగా పక్ష వాతముతో బాధపడుచు పడియుండగా, సన్నిధినుండు స్వాములు "వేంకటాచలపతి మీకొనర్చిన మేలేమని" విసుకొకొనిరి. మనకు హితమైనదానినితప్ప వేఱొకదానిని వేంకటాచలపతి చేయడని అనందాళ్వానుగారు బదులుచెప్పిరి.

౩౮౬ వ వా ర్త.

ఒక దినమున అనందాళ్వానుగారు నందనవనములో పెంట పోయుచుండఁగా, వారి పిల్లలో నొక్కఁడువచ్చి మట్టిబుట్టను చేతిలోనుండి తీసికొనపోయెను. అంతట నేను దీనిని విడిచితే జీవింపజాలను. నీవు దీనిని మోస్తే కష్టపడుదువని చెప్పఁగా, కష్టములేదని తిరిగి తీసికొనపోగా, నేను జీవించునట్టి జీవనమును (కైంకర్యమును) తీసికొనెదవా? నీకంత కావలసియుంటే, ఒకతట్టను తీసికొనివచ్చి మట్టిపొయ్యమని సాయించిరి.

౩౮౭ వ వా ర్త.

ఒక దినమున అనందాళ్వానుగారు నందనవనమునకుఁ మండపమునందు పుష్పమాలలను కట్టుచుండఁగా, శ్రీవేంకటాచలపతి వారిని పిలుచుకొనిరమ్మని పఁపిరి. వీరు మాట్లాడకయుండి మాలలను కట్టుకొని, తరువాత కోయిలకు పోగానే ,,మేము పిలిచినప్పుడు యేల రాలేదు?'' అని పెరుమాళ్లు అడిగిరి. అంతట అనందాళ్వాను దేవరవారితో వసియే మున్నది? మొగ్గలు విచ్చిపోవునని రాలేదని చెప్పిరి. అంతట పెరుమాళ్లు ,,మిమ్ములను ఇచ్చటినుండి వెళ్లిపొమ్మనమంటే మీరేమిచేయుదురు?'' అని యడుగఁగా, ,,మీరే కదాయీపర్వతమునకు వచ్చి చేరినారు. కావున మీరే కదా! ఆగంతుకులు? ఈ స్థానము మీ యాజ్ఞితులది కాదా? యని అనందాళ్వానుగారు విన్నవించిరి.

౩౮౮ వ వా ర్త.

అనందాళ్వాను పుష్పమాలికల బుట్టను చేతిలోనుంచుకొని, కోయిలలోపలికిపోయి, గర్భగుడిశిఖరము నిలవబడియున్న

ప్పుడు పెదమాళ్ల శలవుకాఁగా, తాము ఉన్న చోటనే యుండి తెరను కొంచముతీసి చెయిజాచి మాలికనందిచ్చి, చేతిని వెనుకకుఁ దీసికొందురు.

కొఁడవవార్త.

శ్రీ భీష్మాచార్యులవారు జ్ఞానాధికులయి నప్పటికిన్ని, భగవంతుండు ఇష్టపడినట్టివారగు పాండవుల విరోధులపక్షమునందుండి శ్రీకృష్ణుని శరీరమునందు బాణముపడునట్టి కార్యములనొనర్చినవారయిరి. అది యెటువలెనన్న, రాజులకు ఉపాధ్యాయుండు చదువుచెప్పునప్పుడు, వారి నొకప్పుడు అతండు శిక్షించునట్లు, ఇట్టి యధికారులును సర్వేశ్వరుని లీలారసమునకు అనుగుణమగు సంకల్పప్రకారము ప్రవర్తించుచుందురు.

కొండవవార్త.

శ్రీ విభీషణులవారు ఐశ్వర్యార్థియా? అనన్యప్రయోజనుండా? అని యడిగితివేని, మనమందఱము ప్రపన్నులమైయుండియు, బ్రతికియున్నంతవరకును అన్నపానాదుల నపేక్షించియున్నట్లు, శ్రీ విభీషణులవారును అనన్య ప్రయోజనుండయ్యును (ప్రపన్నుండయ్యును) తన రాజ్యాధికారకాలము పూర్తియగువరకును ఐశ్వర్యము ననుభవించుచుండిరని యెఱుంగునది.

కొఁగవవార్త.

ఒక దినమున కందాడై అండానుగారు సరస్వతీ భాండారమున వేంచేసియుండఁగా, భట్టరువారు వారి సన్నిధికివెళ్ళి దండము సమర్పించిరి. అంతట అండానుగారిట్లు సాయించిరి.

సర్వేశ్వరుండు కొందఱిని పొమ్మనమని చెప్పును, మరికొందఱిని కాని రండియని చెప్పును, మరికొందఱిని ఇప్పుడే

రండనిచెప్పును. అదియెట్లనిన, ప్రయోజనాంతరములకై తనను ఆశ్రయించునట్టి వారికి వాటినొసంగి పొమ్మని చెప్పును. కర్మ జ్ఞాననిష్ఠులయినవారిని ప్రారబ్ధకర్మముపూర్తిగానశించినపిమ్మట రమ్మనిచెప్పును. ప్రపన్నులనుఇప్పుడేరండని చెప్పును. ఈలోకమున నొక్కడైనను ప్రపన్నులున్నారని యనుకొనియుంటిమా? ఉంటె పరమపదమున పోయిచూచెదము. అదియెట్లనిన, ప్రాప్యప్రాపకములు రెండును సర్వేశ్వరుండేయని చెప్పితే నమ్మే వాళ్లెలేరు.ఒకవేళ నమ్మినను, కృతజ్ఞులుగా నుండువారులేరు. ఒకవేళ కృతజ్ఞులుగానున్నను, వారికి భగవత్కైంకర్యము రుచించుటలేదు. ఒకవేళ యివి మూడును ఘటించినను, రాగద్వేష వశ్యులగుటంజేసి, భాగవతకైంకర్యముకు ఒప్పుకొనరు. ఒకవేళ అదిన్ని ఘటించినను, ఆచార్యుని దేహమాత్రను అలత్వముగాఁ జూచుదురు.ఒకవేళ యిదిన్ని ఘటించినను, తామే పరిశుద్ధులమని తలంచుకొని యుందురు. కావున భగవద్గుణములను సాయించువారును, వాటిని ప్రీతితో వినువారును ఈలోకమునలేరు.

3౯వ వార్త.

ఒక దినమున తిరుమాలైయాండానుగారు ఇట్లుసాయించిరి. మేము భగవద్విషయము సాయించుతామంచె వినేవాళ్లులేరు. అది యెట్లనిన, ఒక పోకవిత్తనమునువేసి, అదిమొక్కమొలిచిపెద్దదియగునప్పుడు ఎరువుపోసికాపాడి దానిచుట్టు కంచెకాలువేసి, పదునాఱు సంవత్సరములు కాచుకొని యుంటిమేని, చివరకు ఒక పోకచెట్టు కాగలదు.ప్రకృతమునన్నను, అట్లుకామండ, విడిచిపెట్టునది హేయమైన సంసారము. లభిం

చునదియో, విలక్షణమైనట్టి పరమపదము. ఇందులకు పయుక్తముగ ఒక సద్విషయమును సాయించినట్టి యాచార్యుని విషయమున ఒకప్పుడును కృతజ్ఞులుకానట్టి సంసారులకు మేము బోధింపవలసినది యేమున్నది? యని మనస్సున నొచ్చుకొనిరి.

3వ వార్త.

ఒక దినమున కొందఱు స్వాములు నంబిళ్ళగారిసన్నిధికి వచ్చి భగవంతుం డెత్తినట్టి యవతారములయొక్క స్థితియే మని యడుగగా, శరీరము పాలిపోయి నాలుక యెండిపోయి యుండును. అది యెట్లనగా, అధికారులు దొరకనందున శరీరము పాలిపోయియుండును. దొరికియును, ప్రయోజనాంతరపరులు దొరికినందున వెంట్రుకలుపడియున్నట్టి యన్నమువలెనే యసహ్యమై నాలుక యెండిపోయి యుండునని సాయించిరి.

4వ వార్త.

ఒక దినమున శ్రీయాళవందారులు పెరుమాళ్ళను సేవించుటకై గోపురములోనికి పోవుచుండగా, అచట ఒక స్త్రీ ఆర్తప్రపన్నురాలివలెనే కన్నీరుకార్చుచు ప్రదక్షిణము చేయుచుండగాఁ జూచి, లోపలికిపోకుండ బయటనే నిలువబడియుండి, ప్రయోజనాంతర పరురాలు నేవించి వెళ్ళిపోయినదా? అని విచారించిరి.

అప్పుడు అక్కడయుంటువారొక్కరు ఆమెయుండగా, లోపలికి యేల పోగూడదని యడుగగా, పెరుమాళ్ళసన్నిధియందైనను, ప్రయోజనాంతరపరులతో జేరకూడదు. అట్లు చేరినట్లయిన, అధికారి విరోధమే కాకుండ, ఇంకను అనేకవిరోధములు సంప్రాప్తించునని సాయించిరి.

౩౯ వ వార్త.

దేహాత్మలను గుఱించిన వివేకమును, పరమాత్మవిషయమగు వివేకమును, త్రిమూర్తులు సమానులా? కారా? ఈవిషయమును గుఱించిన వివేకమును, ఏది పురుషార్థమో? ఏది పురుషార్థముకాదో? ఈవిషయమునుగుఱించిన వివేకమును, ఏది విరోధియో? ఏది విరోధికాదో వాటినిగుఱించిన వివేకమును, ఏది మోక్షోపాయమో, ఏది మోక్షోపాయముకాదో? ఈవిషయమును గుఱించిన వివేకమును, ఎట్టివాఁడు వైష్ణవుండో, ఎట్టివాఁడు వైష్ణవుండుకాడో, యీవిషయమునుగుఱించిన వివేకమును, ఏది దుష్కరమో? ఏది సులభమో, యీవిషయమును గుఱించిన వివేకమును, ఏది యాచారమో, ఏది యనాచారమో, ఈ విషయమును గుఱించిన వివేకమును, ఎట్టివాఁడు శిష్యుండో, ఎట్టివాఁడు ఆచార్యుండో, ఈ విషయమును గుఱించిన వివేకమును ఇవి యవశ్యముగ తెలిసియుండవలసినవి.

౪౦ వ వార్త.

ముముక్షువై ప్రపన్నుండయినట్టివానిచే దెలిసికొనవలసిన విషయములు నాలుగు. అవి యేవి యనఁగా— ప్రాప్య విషయమును, ప్రాపకవిషయమును, ఆచారవిషయమును, భోజనవిషయమును.

ప్రాప్యవిషయమనఁగా— శరీరసంబంధము విడిపోయి, అర్చిరాదిమార్గమునఁబోయి, పరమపదముఁజేరి, అచ్చట వేంచేసియుండు భగవంతుని సేవించుటవలనఁ గలిగిన ప్రీతిమూలముగా నొనర్చినట్టి కైంకర్యము. దీనివిషయమున అధ్యవసాయమనఁగా— కైంకర్యములెప్పు, తక్కిన ధర్మార్థకామముల

విషయమునను, మోక్షముతప్ప, కైవల్యము మొదలగు తక్కిన పురుషార్థములయెడలనున్న ఆశపడక, ఈ కైంకర్యమే పరమ పురుషార్థమనెడి నిశ్చయముతోనుండుట.

ప్రాపకవిషయమనఁగా— సౌలభ్యాది గుణములుగల వాఁడే దివ్యమంగళ విగ్రహముగల సర్వేశ్వరుండు. ఈ విషయమున అధ్యవసాయమనఁగా— పిరాట్టియొక్క పురుషకార పూర్వకముగ వాఁడే మోక్షోపాయంబని యెఱింగి, ఉపాయాంతరములగు కర్మజ్ఞానభక్తుల నవలంబింపక యుండుట.

ఆచారవిషయమనఁగా—ఇట్టి యుపాయమును స్వీకరించినవాఁడు యావజ్జీవమును త్రికరణపూర్తిగా ననుకూలముగా ప్రవర్తించుట. అది యెట్లనిన, నిత్యకైంకర్యము విషయమునను, అశ్రావకారమునందు ప్రతిగల శ్రీవైష్ణవులవిషయమును నను మనోవాక్కాయములతో నెవ్విధమైనట్టి యపకారమును న్ను చేయకయుండుట. ఇట్లు ప్రవర్తించుట ఖ్యాతికిగానుకాని, తనకొక ప్రయోజనమునకై కాని, గౌరవముకైకాని, అట్లుండుట మోక్షసాధనమని కాని తలంచియుండక, అట్లుండుటయే న్యాయముగ ప్రయోజనమని తలంచియుండునది.

భోజనవిషయమనఁగా— న్యాయమార్గమున సంపాదించిన ద్రవ్యమువలన తున్నివర్తికిగాను మాత్రము భుజించియుండుట. ఈ విషయమున అధ్యవసాయమనఁగా— అనుకూలులను కష్టపెట్టికాని, ప్రతికూలుల నపేక్షించికాని, భగవన్నివేదనముకై యొసంగిన తండులాదిద్రవ్యముతోఁగాని జీవింపక, తాను కష్టపడి సంపాదించిన ద్రవ్యముతో కాని, ఇతరులు అయాచితముగానొసంగినట్టి ద్రవ్యముతో కాని జీవించునది.

౩౯౭ వ వార్త.

నంబిళ్ళగారి సన్నిధిని కాలక్షేపము చేయువారలగు ఇద్దఱు శ్రీవైష్ణవులు ఒక్కరితోనొక్కరు పోట్లాడి కలపడుచు పోఁగా, నిందులకు హేతువేమని నంబిళ్ళగారు అచ్చాక్ పిళ్ళ గారి నడిగిరి. ఇన్నాళ్ళనుండి కాలక్షేపము వినినందువలని ఫలి తమును గాన్పించుటకై వచ్చినారని అచ్చాక్ పిళ్లగారు చెప్పఁ గా, నంతట నంబిళ్ళగారు అయ్యో పాపము! న్యాయాధిపతి యొద్దకు పోకుండ మనయొద్దకు వచ్చినారే! యనిరి.

౩౯౮ వ వార్త.

ఒక దినమున ఒక సర్పము, ఒక కప్పనుపట్టి కొనుచుండఁగా, ఆకప్పయొక్క యార్తధ్వనిని విని కూరత్తాళ్వారులు మూర్ఛిల్లిరని నంబిళ్ళగారు సాయించుదురు. కావున, పరులు కష్టపడుచుండఁగాఁ జూచి, సహింపజాలకుండుటయు, పరులకుఁ గలిగిన సమృద్ధియే తనయొక్కసమృద్ధినిగాఁ దలంచియుండుట యును శ్రీవైష్ణవుని స్వభావంబని యెఱుంగునది.

౩౯౯ వ వార్త.

ఒక దినమున పిళ్ళై తిరువఱుతినాట్టరయ్యరు గారికి అంతిమదశయందు మనస్సుకు కష్టము కలుగఁగా, చుట్టువుండే స్వాములు (దుఃఖవశమున) ఒక్కరిముఖమువంక ఒక్కరుచూ చుచు నిలువబడియుండిరి. ఈ సంగతిని అరయ్యరుగారు తెలిసి కొని స్వాములనుజూచి "సంసారులు పడేకష్టములను చూస్తే మనస్సుకు కష్టముగలుగుచున్నది. వారికిన్ని మనకున్న భేదము బహాకొంచము. ఎట్లనిన, మనము పెట్టేది ఒకదండము, చేసేది ఒక ప్రపత్తి, విడిచిపెట్టునది సంసారము. పొందునది పరమపద

దము. ఇంతమాత్రమెఱుంగక సంసారులు అధఃపతితులగుచు స్నానే యని నామనస్సుకు చాలకష్టముగానున్నది" అని సాయింపఁగా, స్వాములును కృతార్థులయిరి.

శరంవ వార్త.

వీరసుందర బ్రహ్మరాయుని కాలమున భట్టరు తిరుక్కోట్టియూరిలో వేంచేసియుండఁగా, వీరసుందరుడు చనిపోయినాడని పిల్లపిల్ల యాళ్వాననువారు భట్టరువారితల్లిగారగు ఆండాళమ్మగారితో విన్నవింపఁగా, ఆమె మిక్కిలిదుఃఖించెను. మీకుమారుండగు భట్టరుని శ్రీరంగమునవాసమునయితము చేయనీయకుండ వెళ్ళకొట్టినాడే! ఈతండు చనిపోయినాడంచె మీరేల దుఃఖించెదరని యనుఁగఁగా, ఆమె యిట్లు చెప్పెను. భట్టరుతో విరోధముపెట్టుకొని సద్గతిని కోల్పోయినాడు. కొన్నాళ్లు రయిలోకమునందైన నతఁడి సుఖపడునేమో యనుకొంటిని. దానిఁగూడ కోల్పోయినాడేయని దుఃఖపడుచున్నానని.

శరంవ వార్త.

నంబిళ్ళగారికి అపేక్షయుండుటయును, అపేక్ష లేకపోవుటయును ఈరెండు ఉంచునట్టి విధములనుగఁటించి వడక్కుతిరువీధి పిల్లగారు ఇట్లుసాయించుదురు.

అహంకారమును నశింపఁజేయు విషయమునను, అవివేకమును నశింపఁజేయు విషయమునను వీరికి అపేక్షకలదు. ఆత్మజ్ఞానము విషయమునను, ఆత్మలాభము విషయమునను, భగవల్లాభము విషయమునను వీరికి అపేక్షలేదు. ఆత్మజ్ఞానమనఁగా జ్ఞానానందస్వరూపమును సాక్షాత్కరించుట. ఆత్మలాభమనఁగా అందులకు ప్రతిబంధకములయినవాటిని నివర్తిం

సంపాదించుకొనుటమట. భగవల్లాభమనఁగా స్వప్రయత్న సాధ్యమును స్వతంత్రమునునగు భగవదనుభవము.

రం. ౨ వ వార్త.

ఒక దినమున శ్రీరామానుజులవారు ఎంబారులనుపిలిచి "గోవిందా! సర్వేశ్వరుండు సులభుండని వలుమాఱు చెప్పియున్నామే! యనిరి. అంత సులభుండైనట్లయిన, అందఱును దివిజేంచుట కనుకూలమగునే! యని యెంబారులు అడుగఁగా, ఇట్టి వానిని చూడవలయునను కోరిక నీకు ఒక్కనికే కదా! కలదని సాయించిరి.

రం౩ వ వార్త.

ఒక దినమున మణక్కాల్ నంబిగారు "ఎళివరుమ్ ఇరుప్పిన్న నిత్తివరంబిల పలపిఱప్పాయిరువరుమ్" (అనంతములును అనేకములునగు అవతారములఁ దాల్చి, సౌలభ్యమును స్వభావముగాఁగలవాడై ప్రకాశించుచుండెడు)అను పాశురముయొక్క యర్థమును సాయించుచుండఁగా, ఇంతగుణవంతుండైన వానిని చూచుటకు మార్గములేదా! అని శ్రీయాళవందారులు అడిగిరి. నాకు శేషత్వజ్ఞానమే చాలును. మీకు కాలసియుంటే మీరు తిరుక్కాప్పుగారియొద్దకు వెళ్ళండని నంబిగారుచెప్పఁగా, నంతట వీరు అప్పగారియొద్దకు పోయి యడుగఁగా, వారు అంగళకొకదినమును నియమించిరి. అంతట శ్రీయాళవందారులు తిరువనందపురము యాత్రకు వెళ్ళియుండి, అచ్చట యీవిషయము జ్ఞాపకముకాఁగా, ఆదినమే వారునియమించిన దినమైనందున "ఈ రోజునే అప్పగారియొద్దకుపోవుటకు పుష్పకవిమానమైనను లభించియుండక పోతినే!" అని మిక్కిలి విచారపడఁగా,

పెరుమాళ్లు నేవ సాయించి నేనుచేసినదే యిది. మీకు శేషత్వ జ్ఞానమే చాలును" అని చెప్పిరి.

౪౦ వ వార్త.

ఒక దినమున ఒక శ్రీవైష్ణవులు నంబిళ్ళగారి సన్నిధికి వచ్చి హితకరంబగు ఒక వార్తను సాయింపవలయునని వేడుకొనగా, నంబిళ్ళగారు ఇట్లు సాయించిరి. ముముక్షువయినట్టి యధికారి అనుసంధించుకొనవలసినది యేమనగా— స్వరూపము పరతంత్రమనియు, విరోధి ప్రబలమనియు, పురుషార్థము సాధనాంతరసాధ్యము కాదనియు, పరిహరింపవలసినది దేవతాంతరసేవయు, భాగవతాపచారమును అని సాయించిరి.

౪౧ వ వార్త.

(రత్నముల) రేవును చూచి దిగ్గి ముఖమును జూచి చేర్చి, విలువనెఱింగి యమ్మియు ద్దేశమునెఱింగి కైంకర్యమొనర్చుచున.

౪౨ వ వార్త.

జ్ఞానమునకు విషయము ఆచార్యగుణము. అజ్ఞానమునకు విషయము ఆచార్యదోషము. శక్తికి విషయము ఆచార్య కైంకర్యము. అశక్తికి విషయము నిషిద్ధానుష్ఠానము.

౪౩ వ వార్త.

ఒక దినమున నంబిళ్ళగారు తిరువెళ్లైక్రె తెక్కొళ్శోలై దాసుల గృహంబున వేంచేసి, అందుండు ఐశ్వర్యముగని, సంతోషించి యుండగా, దీని విషయమున నుద్దేశంబెద్దియని యతిరాజదాసు లడిగిరి. అందులకు నంబిళ్లగారిట్లు సాయించిరి. సంసారసుఖము మూడు విధములుగా నుండును.ఒక్కండు దీనిని తన కేయని తలంచియుండును. వేఱొక్కండు తనకును సర్వేశ్వ

రునికని తలంచియుండును. మఱియొక్కండు సర్వేశ్వరునికేయని తలంచియుండును. తనకేయనుకొనుట నరకానుభవ తుల్యము. తనకున్ను సర్వేశ్వరునికిన్ని యనుకొనుట స్వర్గానుభవ తుల్యము. సర్వేశ్వరునికే యనుకొనుట పరమపదానుభవ తుల్యమనిరి.

౪౦౦ వ వార్త.

జనులు స్వాభావికమగు శేషత్వమును వదలుకొని ఉపాధినిబట్టియుండు పౌరుషమును ఆరోపించుకొనుచున్నారని ఆచ్చాపిళ్ళగారు సాయించుచుండిరి.

౪౦౧ వ వార్త.

అన్న సాంకర్యము, జ్ఞానసాంకర్యము, కులసాంకర్యము దేశసాంకర్యము, భోగసాంకర్యము ఇవి త్యజింపవలసినవి.

౪౦౨ వ వార్త.

నడువిల్ తిరువీధి పిళ్ళగారు ఇట్లుసాయించుచుండిరి. తన యశక్తివలన సంసారుల దోషంబులను చూడకయుండునది. సాత్వికుల దోషంబులను వారియొక్క శక్తివలన చూడకయుండునది. యీలోకమున విలక్షణమైన జ్ఞానమునకు భిన్నభేదము గలుగకుండుట యనగా, ఔషధబలమువలన అగ్నిని ధరించినట్లు, అవిద్యానివృత్తిగలిగి శ్రీవైకుంఠమునకుఁ బోయిచేరినప్పుడున్న అవిద్యాసంబంధము విషయమున ఆర్తియుండుట జ్ఞానమునకు అత్యంతావశ్యకము.

౪౦౩ వ వార్త.

సిద్ధోపాయమును స్వీకరించినట్టి ప్రపన్నునికి ఆయిదు సంబంధములు అవశ్యముగ విడనాడవలసినవి యని ఆచ్చాపి

పిళ్ళగారు సాయించుచుండు. అవి యేవియనఁగా శైవులతోఁ సంబంధము, మాయావాదులతో సంబంధము, ఏకాయనులతో సంబంధము, ఉపాయాంతరములతో సంబంధము. విషయాంతరములతో సంబంధము అనునవి. ఈయైదును అయిదు అనుసంధానములవలన నివర్తించును. సర్వేశ్వరుని సర్వాధికత్వమును అను సంధించుకొనుటచే శైవులతోఁగల సంబంధము విడిపోవును. వాని కల్యాణగుణంబుల ననుసంధించుకొనుటచే మాయావాదులతోఁ గల సంబంధము విడిపోవును. శ్రియఃపతిత్వము ననుసంధించుకొనుటచే ఏకాయనులతోఁ గల సంబంధము విడిపోవును. ఉపాయపూర్తిని యనుసంధించుకొనుటచే ఉపాయాంతరములతోఁ గల సంబంధము విడిపోవును. దివ్యమంగళవిగ్రహము ననుసంధించుకొనుటచే విషయాంతరములతోఁగల సంబంధము విడిపోవును.

శరణాగతి వార్త.

ముముక్షువై ప్రపన్నుండైనట్టి వానికి అన్ని విధములను రక్షకుండైనట్టి సర్వేశ్వరుని విషయమునను, అనాదికాలముగ సంపాదింపఁబడినట్టి పాపములను పోగొట్టుటకు సమర్థురాలగు పిరాట్టి విషయమునను, మహోపకారకుండగు ఆచార్యనివిషయమునను, ఉద్దేశ్యులగు శ్రీవైష్ణవుల విషయమునను, త్యాజ్యులగు సంసారుల విషయమునను, తమశరీరము విషయమునను, శరీరముతో సంబంధించియుండునట్టి బంధువుల విషయమునను అనుసంధించుకొనవలసిన విధం బెద్దియనఁగా—

దేహాత్మాభిమానమును నివర్తింపఁజేయుటకును, దేహముకంటెను వేఱయినట్టివాఁడగు జీవునియొక్క యనన్యార్హ

శేషత్వముకును, శేషభూతునికి తనను రక్షించుకొనుట వివయ ముల సయితము తనకు యోగ్యతలేనంత పారతంత్ర్యముయొక్క యంతిమదశకును, ఇట్లు పరతంత్రుండైనట్టి వానికి స్వరూపానురూపమగు పురుషార్థము సిద్ధించుటకును, ఇట్టి పురుషార్థముకు బాధకములయినట్టి యహంకార మమకారములు నివర్తించుటకున్ను సర్వేశ్వరుండే యుపాయంబని యిట్లు అన్ని విధములను రక్షకుండగు సర్వేశ్వరుని యనుసంధించుకొనునది.

ఇట్లు రక్షకుండగు సర్వేశ్వరునియొక్క నిరంకుశ స్వాతంత్ర్యమును తగ్గించి, ఈ యధికారియొక్క యపరాధంబులు వానిమనస్సుకు రాకుండచేసి, వానియొక్క సౌశీల్యాదులను ప్రకాశింపఁజేసి రక్షించునట్టిది యని పిరాట్టిని యనుసంధించుకొనునది.

తీసివేయుట కశక్యమగునట్లు ఈ మిథునముతోఁగల సంబంధమును, ఇట్టి సంబంధముకుఁ దగినట్టిదై, స్వరూపానురూపమగు జ్ఞానమును వృద్ధిపఱచునట్టివాఁడని ఆచార్యుని యనుసంధించుకొనునది.

నహవానముఁ జేయుటకుఁ దగినట్టివారనియు, ప్రాప్యములో నంగర్గతులైనట్టి వారనియును శ్రీవైష్ణవులను తలంచుకొనునది.

భగవదనుభవమునకు విరోధులనియు, భాగవత సంబంధముకు విరోధులనియును సంసారులను భావించునది.

భగవంతుని విషయమగు జ్ఞానము గలుగుటకు విరోధియనియును, విపరీతజ్ఞానమును గలుగఁజేయునట్టిది యనియును,

తనవిషయమున భోగ్యతాబుద్ధిని గలుగఁజేయునదియనియును శరీరమును భావించుకొనునది.

భగవద్విషయమగు ప్రీతికి విరోధులనియు, అర్థకామములయెడల ప్రీతిని వృద్ధిపఱచునట్టివారనియును, శరీరసంబంధులను భావించుకొనునది.

న్యాయమార్గమున సంపాదించుకొనినట్టి ద్రవ్యమునలన కున్నివృత్తి మాత్రముతో తృప్తిఁబొందునది.

ఇట్టి యాత్మగుణములు ఆచార్య కటాక్షమువలననును, సర్వేశ్వరుని యంగీకారమువలననును కలుగునవి గాన, ఆచార్యుని విషయమున కృతజ్ఞతయును, సర్వేశ్వరుని విషయమున రక్షకుండనెడి భావనయును, ఎల్లకాలముండవలయును. మనోవాక్కాయములచేత భగవద్భాగవత విషయమున కైంకర్యము జేయవలయును. ఉపకారకుండగు ఆచార్యుండొనర్చినట్టి యుపకారమునకు నదృశంబైనట్టి ప్రత్యుపకారమెద్దియునులేనందున "ఎన్నై త్తీమనమ్ సెయ్దుత్తాయ్ ఉనక్కెన్ శెయ్ కేన్" (నాయిష్టమనస్సును పోగొట్టినావు. నీకేమి ప్రత్యుపకారము చేయగలను?) అని యనుసంధించుకొనునది.

శరణాగతి వార్త.

సర్వేశ్వరుని శ్రీపాదములను శరణుజొచ్చిన ముముక్షువుల కాలక్షేపమునకును, పరమపద ప్రాప్తికిని సాధనమెద్దియనఁగా—అది సర్వేశ్వరుని కృపయనెడి యధ్యవసాయము చెడిపోకుండ యుండుటయు, అనాదికాలముగ సంపాదించుకొనినట్టి పాపంబులు నివర్తించుటకు సాధనము పెరియపిరాట్టియొక్క విశేషకటాక్షంబని తలంచుకొని యుండుటయు, ఈయర్థమును

ఉపదేశించినట్టి యాచార్యుని విషయమున నొనర్పఁదగినట్టి ప్రత్యుపకారమెద్దియును లేనందున, వారి విషయమున కృతజ్ఞత యెల్లకాలము నిర్విఘ్నముగా నుండుటయును, ఈయర్థముతో సంబంధించినట్టి వారగు శ్రీవైష్ణవులతోఁగల శిష్యత్వానుభవమగు సంబంధము నిర్విఘ్నముగా నుండుటయు, దేవతాంతర సంబంధమును దూరముగా విడిచియుండవలసినదానిగాఁ దలంచియుండుటయు, ఉద్దేశ్యులగు శ్రీవైష్ణవుల మనస్సును అర్థాపాములు మూలముగ నొప్పింపక అనువర్తించుటయు, ఈయధికారికి శరీరావసానమువరకును స్వరూపానుసార కృత్యమగు భగవద్భాగవతవిషయమునకైంకర్యము నిర్విఘ్నముగా జరుగుటయు, ఈశ్వరుని, పిరాట్టిని, ఆచార్యుని శ్రీవైష్ణవులను తప్పుతక్కిన విషయములయందు మనస్సు పోనియకుండుటయును

రంగ వార్త

విషయము స్వరూపానురూపమైనదైనప్పటికిన్ని, ప్రీతి సంపూర్ణముగా నున్నప్పటికిన్ని, ఉపాయము ప్రబలమైనదియైనప్పటికిన్ని, స్వశక్తి యధికారమైనప్పటికిన్ని, స్వరూపానురూపమైనట్టి యుపాయములనే తప్ప, వేఱొక్క విధమున మోక్షమును బొందజాలమని "తత్తస్య పథృశంభవేత్" (౨ది యడిదానికి దానికిపరిగానుండినలెను)అనునది తెలుపుచున్నది.

రంగ వార్త

సంసారనివృత్తికిన్ని, పరమపదప్రాప్తికిన్ని హేతువైనది ఆచార్యవిషయాకారమా? శ్రీవైష్ణవాంగీకారమా? భగవద్భాగవత విషయమున నొనర్చునట్టి కైంకర్యమా? ఈహేత

నుని యనుసంధానమా? ఎట్టి? యని యడిగితివేని, ఈనాలుగు న్నుకావు. అనిష్టములు తొలగిపోవుటకును, ఇష్టము లభించుట కును కారణభూతమైనది సర్వేశ్వరుని కృపయే యనెడి యీ వ్యవసాయము నిశ్చలముగానుండుట. ఆచార్యవిషయీకారము అజ్ఞానమునుపోగొట్టి జ్ఞానమును గలుగఁజేయును. శ్రీవైష్ణవాంగీకారము సత్పురుషులు సత్కరించునట్లు చేయును. భగవద్భాగవత విషయమున నొనర్చునట్టి కైంకర్యమును తన యనుసంధానమును, కాలక్షేపము నగును.

రంగవార్త.

రత్నకునియొక్క కృత్యమగు రత్నమును కూలినిపెట్టి చేయించుట యనునది వానియొక్క స్వామిత్వమునకు లోపము. శేషభూతునియొక్క శేషత్వవృత్తిని (కైంకర్యమును) కూలినిపెట్టి చేయించుట యనునది యీతని శేషత్వమునకు లోపము. ఇట్లు దూషణమగుటకు హేతువు, ఈ పైరెండును ఉభయులకును స్వరూపవిరుద్ధంబులగుటంజేసి యని యెఱుంగునది.

రంగవార్త.

ఒక దినమున భట్టరువారు ఒక ప్రపన్నునిపిలిచి మిమ్ము లనండఱును ప్రపన్నులని పిలుచుచున్నారే! ప్రపన్నుని స్వరూపంబెద్దియని యడిగిరి. అర్ధరాత్రియందు ఒంటరిగా దారినడచుచుండ, క్రూరమృగములతో నిండియున్నట్టి అరణ్యమునందు ముందు కాలుపెట్టుటకు వీలులేకుండ, వర్షము కురియుచు, ఉరుములు ఉరుముచు, మెఱుపులు మెఱయుచు యిట్టి యవ

స్థయంచు భగవంతుని ప్రార్థింపకుండుట ప్రపన్నలక్షణమని యా ప్రపన్నుండు చెప్పెను.

శ్రీ రంగ వ వా ర్త.

ఒక దివమున కొందఱు తిరుపతియాత్రకు పోవుచుండగా, అరణ్యమున నొకప్రపన్నుడు తీర్థమాడుటకై యొక కొలన వద్దకు పోయెను. అప్పు డతని నొకపాము కరచెను, అంతట ప్రక్కనున్నవారు పాము ఎక్కడ కరచినదని యడుగగా, అదుగో! ఆచెట్టును కరచినదని బదులుచెప్పెను. అంతట వారు లజ్జపడి వెడలిపోయిరి. ఈసంగతి శ్రీ ఆనందాళ్వాను గారికి తెలిసి, ఆప్రపన్నుడు రాగానే మీకేల విషము దిగిపోవుటకై చికిత్స చేయించుకొనలేదని యడిగిరి. కరచినపాము బలముగలది యైనట్లయిన, విరజానదిలో తీర్థమాడి శ్రీవైకుంఠనాథుని సేవించెదను. కరవబడిన పాము (నా యాయుర్వాయము) బలమైనది యైనట్లయిన, తిరుక్కోనేటిలో జలకమాడి శ్రీవేంకటాచలపతిని సేవించెదనని తలంచియుంటినని యాప్రపన్నుండు విన్నవించెను.

శ్రీ రంగ వ వా ర్త.

ఒకనాడు ఉత్సవదినమున, పెరుమాళ్లున్న పిరాట్టులును ఊరేగింపు అయిన పిమ్మట, పెద్దమండపమున ఏకాంతముగ వేంచేసియున్నప్పుడు తెరవేసియుండగా, భట్టరువారు దండము సమర్పించుటకువచ్చి, తెరనుయెత్తినతోడనే, పెరుమాళ్లకువారిని వెడలిపొమ్మనుటకు మనస్సుపోయి వెడలిపొమ్మనిరి. అంతటవారు పోవుచుండగా, వారినిపిలుమని యానతిచ్చిరి. అంతట అర్చకులు భట్టరువారినిపిలిచిరి. అంతట వీరువచ్చి దండముసమర్పింపగా

మేము వెడలిపోమ్మని చెప్పినప్పుడు మీరేమి తలంచియున్నారని పెరుమాళ్లు అడిగిరి. పెరుమాళ్నియు పిరాట్టులనియును తలంచియున్నానని భట్టరువారు విన్నవించిరి. అంతకుముందు మీరేమి తలంచియున్నారని పెరుమాళ్లు అడుగగా, నాతల్లితండ్రులగు కూరత్తాళ్వారసియును ఆండాళమ్మగారనియును తలంచియున్నానని భట్టరువారు విన్నవించిరి. అంతట మమ్మలను ముందువలెనే తలంచియుండుమని పెరుమాళ్లు చెప్పిరి.

ప్రకరణవార్త.

వైష్ణవత్వమనగా— వైషమ్యము. అది యేమనగా, తారతమ్యము దెలిసికొనుట. గురువులకును సద్గురువులకుగల తారతమ్యమును, దేవతాంతరములకును, పరదేవతకుగల తారతమ్యమును, మంత్రాంతరములకును తిరుమంత్రమునకుగల తారతమ్యమును, దేహమునకును ఆత్మకుగల తారతమ్యమును, ఉపాసకులకును ప్రపన్నులకుగల తారతమ్యమును, సాధనాంతరములకును సిద్ధసాధనమునకుగల తారతమ్యమును, పరత్వమునకును అర్చావతారమునకుగల తారతమ్యమును, సంసారులకును మోక్షప్రదునికిగల తారతమ్యమును, ఆత్మకును ఈశ్వరునికిగల తారతమ్యమును, ప్రయోజనాంతరములకును పరమపురుషార్థము (మోక్షము) కుగల తారతమ్యమునున్ను తెలిసికొని యుండుట. అది యెట్లనిన,

గురువులనగా సంసారప్రవర్తకులై యజ్ఞానమునుగలుగజేయునట్టి వారనియు, సద్గురువన్నచో, సంసారనివర్తకుండై జ్ఞానము నిచ్చువాడనియును యెఱింగి యుండుటయు,

దేవతాంతరములు అజ్ఞులును అశక్తులునుగా నుండుర నియు, పరదేవతయన్ననో, సర్వజ్ఞుండును సర్వశక్తుండుగా నుండుననియును యెఱింగియుండుటయు,

మంత్రాంతరములు ప్రయోజనాంతరములను ప్రవర్తింపఁ జేయునట్టివి యనియు, స్వాతంత్ర్యమును ప్రవర్తింపఁజేయు నట్టివి యనియును, తిరుమంత్రమన్ననో, పరమపురుషార్థమును ప్రవర్తింపఁజేయునది యనియు, పారతంత్ర్యమును ప్రకాశింపఁ జేయునది యనియును యెఱింగి యుండుటయు,

దేహము జడమై, మార్పులను బొందునట్టిదియునై యుండుననియు, ఆత్మయన్ననో, జ్ఞానానందమై ఏకరూపమై యుండుననియును యెఱింగి యుండుటయు,

ఉపాసకునికి అనుకూలములయిన వాటిని సంకల్పించుకొనుటయు, ప్రతికూలంబులయిన వాటిని విడనాడుటయును ఉండవలయుననియు, ప్రపన్నునికన్ననో నేను అపరాధంబులకు పుట్టినిల్లనియు, యేమిన్ని గతిలేనివాడననియును ఇట్లు సంకల్పించికొని యుండుట కావలసినదనియును యెఱింగియుండుటయు,

సాధనాంతరము పురుషప్రయత్నముచే సాధింపవలసినదై, అపాయభూయిష్టమై యుండునదనియు, సిద్ధసాధనము (సర్వేశ్వరుండు) అన్ననో, (పురుషప్రయత్నముచే సాధింపనక్కఱలేకుండ) సిద్ధమై, నిరపాయమై యుండునది యనియును యెఱింగి యుండుటయు,

పరత్వము స్వతంత్రమై దుర్లభంబై యుండునదియనియు, అర్చావతారమన్ననో, సులభమై ఆశ్రితుల యధీనములో నుండునది యనియును యెఱింగియుండుటయు,

సంసారులు అనాచారప్రవర్తకులై దురహంకారప్రదులై యుండువారనియు, శ్రీవైష్ణవులన్ననో, ఆచారప్రవర్తకులై దురహంకారనివర్తకులై యుండువారనియును యెఱింగి యుండుటయు,

ఆత్మ వ్యాప్యమై శేషభూతమై యుండునది యనియు, నశ్వేశ్వరుండన్ననో, వ్యాపకుండై శేషియై యుండువాఁడనియును యెఱింగి యుండుటయు,

ప్రయోజనాంతరము అల్పమై అస్థిరమై యుండుననియు, పరమపురుషార్థమన్ననో, నిత్యమై నిరతిశయముఁగై యుండుననియును యెఱింగియుండుటయును ఇదియే వైషమ్యజ్ఞానమని తెలుసుకొనునది.

శ్రీ రక్షా వార్త.

స్వరూపానుకూలమగు రక్షకత్వమును, స్వరూపానుకూలమగు శేషత్వమును, స్వరూపానుకూలమగు సేవయును, స్వరూపానుకూలమగు సహవాసమును, స్వరూపానుకూలమగు కాలక్షేపమును, స్వరూపానుకూలమగు యునికిపట్టును, స్వరూపానుకూలమగు భోజనమును, స్వరూపానుకూలమగు అధ్యవసాయమును, స్వరూపానుకూలమగు అపేక్షయును ఈ పదియును అవశ్యముగా తెలియవలసినవి.

స్వరూపానుకూలమగు రక్షకత్వమనఁగా— దేశరక్షకుండనియు, దేహరక్షకుండనియు, పదార్థ రక్షకుండనియు, పౌరుష రక్షకుండనియును, ఇట్టితలంపులను వదలి, దేశమును (లీలావిభూతివాసమును) నివర్తింపఁ జేయువాఁడనియు, దేహమును నివర్తింపఁ జేయువాఁడనియు, పాపములను నివ

ర్తింపఁ జేయువాఁడనియును ఇట్టితలంపుతో నాశ్రయించునది. అది యెట్లనిన, ''కొడుఉలకమ్'' (అబ్బా! లోకము ఎంతక్రూరమైనది) అని భయపడినతోడనే, ''కలియుగమొన్టు మిన్టిక్కే తన్నడియా ర్కరుళ్ శెయ్యుమ్'' (కలియుగసంబంధ మెంతమాత్రమువేకుండ తనదాసులకు కృపచేయును) అనియు, ''పొల్లావాక్కై'' (శరీరము అనిత్యమే!) అని భయపడినతోడనే ''శెడియారాక్కై యడియారై చ్చేర్తల్ తీక్కుమ్'' (కర్మములనెడి చెట్లచే పూర్ణమైనట్టి శరీరసంబంధమును దాసులతో చేరకుండ భోగొట్టునట్టి వాఁడాయెను) అనియు, ''ఎనఉఉత్తు నిడవళ్ జ నిన్నడైన్దేన్'' (భోగముల ననుభవింపమని పంచేంద్రియములన్ను నిర్బంధింపఁగా భయపడి నిన్ను శరణుజొచ్చినాడను) అన్నతోడనే ''అడియైత్తు పావుమ్‌పులనైన్దున్ తుజక్కొడా'' (బలిష్ఠములైనట్టి పంచేంద్రియములచే దాసులను దుఃఖింపకుండునట్లు జేయునట్టి వాఁడు) అనియు, ''నమన్టమర్ శెయ్యుమ్ వేతనైకొడుజ్ఞి నడుజ్ఞినేన్'' (యమభటులు పెట్టునట్టి బాధలను తలంచుకొని భయపడి శరీరము శుష్కించియున్నాడను) అన్నతోడనే ''నమన్టమరెన్టమరై వినవప్పె అవారలర్'' (యమభటులు నాభక్తులను బాధింపఁజాలరు) అనియు, ''అడియార్ పడుతుయరాయిన వెల్లామ్ నిలన్దరమ్ శెయ్యుమ్'' (దాసులపాపములన్నింటిని నశింపఁజేయును) అనియును సాయించియున్నారు కదా!

స్వరూపానుకూలమగు శేషత్వమనఁగా ఇతరములకు శేషమనియు, భార్యకు శేషమనియు, పితృదేవతలకు శేషమనియు, దేవతాంతరములకు శేషమనియును ఇట్టి తలంపులను

వదలి సర్వేశ్వరుండే ధారకుండనియు, వ్యాపకుండనియు, శరీరి యనియు, శేషియనియును తలంపుతో నాశ్రయించుట. అది యెట్లనిన, ''ఆవికోర్ పత్తుకొమ్ము నిన్నలాలతికిన్నే'' (నాయాత్మకు ఒకయాధారమగుకొమ్మనుగాను నిన్నుతప్ప వే ఱొక్కనినెఱుంగను) అనియు, ''ఉన్నైవిట్టు ఎఙ్గనే తరిక్కే'' (నిన్నువిడిచి నేనుఎట్లు ధరించియుండగలను) అనియు, ''ఎన్నుడై వాళ్గిణాళ్'' (నాయొక్క యాయుస్సు) అనియు, ''అడియ రోర్కలలామే'' (స్వరూపజ్ఞానముగల అస్మదాదులకు విశ్లే షింపనగునా!) అనియును తలంచి యుండుట.

స్వరూపానురూపమగు సేవయనగా— ఇతరులకు సేవచేయుటయు, దేవతాంతరములకు సేవచేయుటయు, దృష్ట ఫలములకుగాను భగవంతునికి సేవచేయుటయు, మోక్షముకు గాను భగవంతునికి సేవచేయుటయును వీటిని విడిచి, శేషత్వ స్వరూపమునకు ఆవశ్యకమను తలంపుతో భగవంతునికి సేవచే యునది. అది యెట్లనిన, ''శేవియేమనైన్నియల్లాల్'' (నీకుతప్ప యితరులకు సేవచేయను) అనియు, ''ఉన్నైచ్చేవిత్తు'' (నీకు సేవచేసి) అనియు, ''శీతనైయై తొళువార్'' (శియఃపతికి దండము సమర్పించువారు) అనియు, ''విళ్గిక్కుమ్ కణ్ణిలేన్ నిన్కణ్ మత్తల్లాల్'' (నీయొక్క కటాక్షముతప్ప రక్షకాంత రము లేనివాఁడను) అనియును తలంచుకొని యుండునది.

స్వరూపానుకూలమగు సహవాసమనగా— విష యాంతరములకుగాను ఇతరులతోఁ జేరుటను, ద్రవ్యార్జనము కుగాను సహవాసముఁ జేయుటను, పరులను కష్టపెట్టుటకుగాను

సహవాసము చేయుటను, ప్రొద్దుపుచ్చుకొనుటకుగాను సహవాసము చేయుటనున్న సదలుకొని, సంసారవిషయమున వైరాగ్యము గలుగుటకు గాను, భగవంతుని విషయమున ప్రీతి గలుగుటకుగాను, స్వరూపవిషయమగు జ్ఞానము గలుగుటకుగాను, తగినట్టివారితో సహవాసముచేయుట. అది యెట్లనిన, ''పెరియోరై యొడుకాలుమ్పిరికిలేఁ'' (పెద్దలను ఒకప్పుడును విడిచియుండను) అనియు, ''ఉయవెఁ ఉయర్ న్దవరోడల్లాల్'' (శ్రేష్ఠులయినశ్రీవైష్ణవులతోతప్పయితరులతోఁ జేరను) అనియును సాయించియున్న దానికనుగుణముగ సహవాసము చేయుట.

స్వరూపానురూపమగు కాలక్షేపమనఁగా—భగవత్కాల క్షేపమును ఇతరులకంటెను విశేషముగాఁ జెప్పుచున్నామనుచు ప్రొద్దుపుచ్చుకొనక ''ప్రాశిత్తుమ్ పోక్కునేఁపోతు'' (భగవంతుని గుణములను కొనియాడుచు ప్రొద్దుపుచ్చుకొంటిని) అని సాయించినట్లు ప్రొద్దుపుచ్చుకొనుట. అనఁగా స్వరూపమనియు ధారకమనియు, భోగ్యమనియును తలంచి ఆవశ్యకమనిచెప్పుట. అది యెట్లనిన, ''తాళ్కళ్ తలయిల్ వణఙ్ఙి వాళ్కడలై క్కడైమినే'' (శ్రీపాదములను శిరస్సుతో నమస్కరించి కాలమనెడి సముద్రమును గడుపుదు) అనియు, ''గోవిన్ద గుణమ్పాడి ఆవి కాత్తిరుప్పనే'' (గోవిందుని గుణములను స్తుతించుచు ప్రాణములను ధరించియుందును) అనియు, ''తొల్శీరై ఓవాత పూణాకవుణ్'' (శ్రియఃపతియొక్క అనాదియైన కల్యాణగుణములను, అనుకూలమైనమనస్సా భోగ్యముగా ననుభవింపుము) అనియు, ''ఏతుశెయ్ తాల్ మఱక్కేఁ'' (విడిచియున్నను మరిచిపోకయుందును) అనియును తలంచియుండుట.

స్వరూపానుకూలమగు ఉనికిపట్టునఁగా, ద్రవ్యార్జనము నకు ప్రకాంతముగా నుండుననియు, ఇంతవరకున్నట్టి భయము నివర్తించుటకు అనుకూలముగా నుండుననియు, స్వజాతివారిని విడిచియుండజాలమనియు, పుణ్యక్షేత్ర వాసము యోగ్యతను గలుగఁజేసికొనుట కనుకూలంబనియును ఇట్టితలంపులనువిడిచి, దివ్యదేశవిషయమున ప్రీతిగలుగుటకనియు, సర్వేశ్వరుని నిత్యము సేవించుట కనుకూలముగా నుండుననియు, జ్ఞానవర్ధకులగు సాత్వికులతోఁ గలిసి మెలసి యుండవచ్చుననియు, విపరీతములయినవి మనస్సుకు రాకుండుననియును ఇట్టితలంపుతో వసించుట యది యెట్లనిన, "తజ్జ్ఞామామణి కోయిలేవణజ్గ" (రక్షకమై గొప్పమణియై వేంచేసియున్న పెరుమాళ్ళకు దండముసమర్పించి) అనియు, "అతనుట్కణ్ణా"(తిరుకొట్టయైయను దివ్యదేశమున వేంచేసియున్నట్టి శ్రీ కృష్ణా!) అనియు, "కఱ్ఱార్ శేర్ కణ్ణపురమ్" (జ్ఞానులు వసించునట్టి తిరుక్కణ్ణపురము) అనియు, "విళైన్దాలానియము మిరాక్కతర్ మీతుకొళ్ళ కిలార్కళ్" (దాస్యమును సయితము అపహరింపరు ఇంతియే) అనియును తలంచి యుండుట.

స్వరూపానుకూలమగు పరిగ్రహమనఁగా— అనుకూలులను కష్టపెట్టి స్వీకరించుటయు, ప్రతికూలులయెడల యొకయపేక్షయుండి స్వీకరించుటయు, స్వరూపప్రాప్తములయిన భగవత్కైంకర్యాదులను పదార్థములకుగాను స్వీకరించుటయు, బియ్యము చందనమునకు అర్హమైనవాటిని స్వీకరించుటయును వీటిని విడిచి, కష్టపడికాని, అధవా ముష్టియెత్తుకొనికాని,

శిష్యుండు ప్రీతితో నొసంగినదానిని, సాత్వికులయినవారు సంతోషముతో నొసంగినట్టిదానిఁగాని పరిగ్రహించునది. అది యెట్లనిన, ఁఁమెయ్వరుత్తిక్కై శెయ్తుయ్మినో'' (శరీరమును కష్టపెట్టిచేతులతోపనిచేసి జీవించుడు) అనియుఁఁపిచ్చైప్పుక్కాకిలుమ్ ఎమ్బిరాన్ తిరునామమే నచ్చుమిక్'' (బిచ్చమెత్తుకొని జీవించినను శ్రీమన్నారాయణుని పేరునపెలుచునది) అనియు, ఁఁశరీరమర్థం ప్రాణంచ'' (శరీరమును అర్థమును ప్రాణమును ఆచార్యశ్రీకైంకర్యముకై వినియోగపఱచునది) అనియు, ఁఁవరు విళుందైయళి త్తిరుప్పార్'' (శ్రీమయింటికి వేంచేసినట్టి శ్రీవైష్ణవులను ఆదరణతోఁ జూచువారు) అనియును సాయించినట్లుండువారి పదార్థములను స్వీకరించునది.

స్వరూపానురూపమగు భోజనమనఁగా— ఖ్యాతికిగాను కాని, గౌరవముకుగాను కాని, నేను కడా పెట్టుచున్నానను తలంపుతో నొసంగునట్టి భోజనమును కాని త్యజించి, ఁఁనెయ్యమరిన్నడిశిల్'' (నెయ్యితో పూర్ణమై భోగ్యమైన ప్రసాదము) అనియు, ఁఁనల్లతోర్ శోర్'' (ప్రత్యుపకారము నపేక్షింపకపెట్టిన యన్నము) అనియు, ఁఁమాఱ్ఱిల్ శోరు''(ప్రత్యుపకారము నపేక్షింపని యన్నము) అనియు, ఁఁఉణ్ణుమ్ శోఱు'' (భోగ్యమైనట్టి యన్నము) అనియును చెప్పఁబడినట్టి దానిని భుజించుట

స్వరూపానుకూలమైనట్టి యధ్యవసాయ మనఁగా— ఇంతవరకు ఉన్నట్టి రక్షకత్వ స్వీకారత్వమునే కాకుండ,స్వరూపమునకు విరుద్ధములైనట్టివాటిని తొలగించి,పురుషార్థము నొసంగునసెడి విశ్వాసము. అది యెట్లనిన, ఁఁకళైవాయ్తుస్బమ్

కళ్ళేనాతో క్రియాయ్ కళైకణ్ మఱ్ఱళేక్" (నీవు రక్షించినా సరే రక్షింపకపోయినా సరే నిన్నుతప్ప వేఱొక్కనిని రక్షకునిగాను మేము నమ్మియుండలేదు) అనియు, "నీతాన్ తాయ్ పఱై" (మాకోరికలను నెరవేర్చునట్టివాడవు నీవే) అనియు, "ఉన్నాలల్లాల్ యావరాలుమొట్టుమ్ కుఱై వేండ్రిక్" (నితోతప్ప వేఱొక్కటితో మాకు పనిలేదు) అనియు, "నిన్నరుళే పురిన్దిరున్దేక్" (నీకృపనే నమ్మియున్నవాడను) అనియును తలంచియుండునది.

స్వరూపానుకూలమగు అపేక్షయనగా— పుత్రులు, పశువులు, అన్నము మొదలగు పదార్థములను, స్వైశ్వర్యరూపమగు పురుషార్థమును, కైవల్యరూపమగు పురుషార్థమునున్న, భగవదారాధనకై కాకుండ, తనకెక్కువ యిష్టమను తలంపుతోఁ గొనితెచ్చినట్టి పదార్థములనున్ను విడిచిపెట్టి "మాకవైకుణ్ఠమ్ కాణ్బతఱ్కు మనమేకమెణ్ణుమ్" (పరమాకాశమందున్న వైకుంఠమునుచూచుటకు నామనస్సు శేయుంబగల్లు వికరీతిగా ధ్యానించుచుండును) అనియు, "అడియార్కళ్ కుళాం గళైఁ-ఉడకూడువ తెన్నుకొలో" (భాగవతులగోష్ఠిలోఁజేరుట యెన్నటికో) అనియు, "కాణ్బ తెన్నుకొలో" (భగవంతుని సేవించుట యెన్నటికో) అనియు, "వళువిలావడిమై శెయ్యవేణ్ణుమ్" (సర్వదాకైంకర్యము చేయుచుండవలయును) అనియును అపేక్షతోనుండుట యని ఆచ్చాన్ పిళ్ళగారు సాయించుదురు.

శ్రీ రామ వార్త. శ్రీ

తెలివి, దృఢాధ్యవసాయము, ముఖప్రీతి, సమ్మతి, ఇవి

నాలుగును అధికారియయినవాఁడు అవశ్యముగ అనుసంధించు కొనవలసివి. తెలివియనఁగా—తత్త్వత్రయ విషయమగుజ్ఞాన మును, ప్రాప్యప్రాపకముల విషయమగు జ్ఞానమును. దృఢా ధ్యవసాయమనఁగా— ఉపాయాధ్యవసాయమును గుఱించిన జ్ఞానము. ముఖప్రీతియనఁగా— మనస్సులోలేకుండ నోటితో మాత్రము చెప్పుట. అనఁగా సంసారములో నున్నప్పుడు ప్ర కృతి సంబంధమును తలంచుకొనుట. తనగృహమునకు రాజపు రుషుడువచ్చి తన మనుష్యుల మూలముగ శ్రమపెట్టునప్పుడు తన గృహమునందుఁగలప్రీతివలన దానినివిడిచిపోడు. ఈతండు రాజుయొక్క యుద్యోగియైనందున నతని బయటికి పొమ్మ నడు. మనస్సున వీడుపోతే బాగుండునని యున్నప్పటికిని బయటికిమాత్రము ప్రీతితోమాట్లాడునట్లు, ప్రకృతి బంధువు లున్ను సర్వేశ్వరుండుగొనివచ్చి చేర్చినందున వచ్చినవారయి నందున, వీరి విషయమున ''యథావరగతానారీ'' (వేఱొక్క పురుషుని విషయమున మనుస్సుగల స్త్రీవలెనున్ను ''పద్మ పత్రమివాంభసి'' (తామరాకుకు నీళ్లు అంటనట్లును, ''కణ్ణతో డువట్టతల్లాల్'' (బంధువులు మొదలగువారు మనలను చూచి నప్పుడుమాత్రమే ప్రేమించుదురు) అనియును చెప్పియున్నట్లు ప్రవర్తించునదే తప్ప వేఱొక్కమార్గము లేదు. సమ్మతియ నఁగా— ఉద్దేశ్యులయినవాను చెప్పినదానికి సమ్మతిపడుట.

శ్రీ రంగ వార్త.

పెరుమాళ్ళసన్నిధికి వెళ్లినప్పుడు ''నరాపరాధిని అకిం చనుండను'' అని యనుసంధించుకొనునది. ఆచార్యసన్నిధికి వెళ్ళినప్పుడు తనయజ్ఞానమునున్ను ఆర్తినిన్ను అనుసంధించు

కొనునది. శ్రీవైష్ణవుల సన్నిధికి వెళ్లినప్పుడు తనయొక్క శేషత్వమునును వారతంత్ర్యమునును అనుసంధించుకొనునది. సంసారుల మధ్యను తనయొక్క భోగ్యతను, పూర్తినిన్ని అనుసంధించుకొనునది. ఆచార్యులును, ఆళ్వారులును, ఇవ్విధమునే అనుసంధించుకొని యున్నారు. అదియెట్లనిన.

శ్రీయామునాచార్యులవారి అనుసంధానము.	ఆళ్వారుల అనుసంధానము.
అమర్యాదః (మర్యాదలేనివాడను)	కణ్డవాతిరిత్తనే మనస్సుకు వచ్చినట్లు ప్రవర్తించినాను
క్షుద్రః (నీచుండను)	ఆల్పాకారజ్ఞళైశువైత్తకన్మోక్షిన్దనే అల్పసుఖముగల శబ్దాదివిషయములనుభవించి చతొలగిపోతిని
చలమతిః (చంచలుండను)	నిన్నవానిల్లా నెంజినైయుడనే ఉన్నతావుననుండక చంచలమైనట్టిచిత్తమువాడను
అనూయాప్రసవభూః (అనూయాపరుండను)	తిరిత్తిరివ వాళ్ మిక్కిలికతినముగ మాట్లాడుచుండును
కృతఘ్నః (కృతఘ్నుండను)	శెయ్యన్నన్రిక్కుట్రేల్ మిగ ఉపకారస్మృతిలేని వాడను
దురాత్మా (దురభిమానిండను)	శతిరమెన్దతమ్మైత్తా నే శగుత్తిత్తు మంచియుపాయముగలవారమని శమను తాము మెచ్చుకొని

శ్రీయామునాచార్యులవారి అనుసంధానము.	ఆళ్వారుల అనుసంధానము.
స్మరపరవశః (మన్మథపరవశుండను)	మారవార్ పరివెంజివై క్కాళ్ శెయ్యుమ్ పారినార్ (భూలోకమునసుండువారు మన్మథుని దర్శనీయములైన బాణములకవశులయినవారు)
వంచనపరః (వంచకుండను)	శూతనాయ్ కళ్వనాకి (కాదమాసువాడను దొంగను)
నృశంసః (క్రూరుండను)	కొట్టేపల్లులై (అనేకప్రాణులను చంపినవాడను)
పాపిష్ఠః (పాపిని)	ఒప్పిలాత్తీవినైయేన్ (నిరుపమానమగు తీవ్రమైన పాపము గలవాడను)
కథమహమితః (నేను యిట్లుతు)	ఎన్నాత్తెయ్కేన్ (నేను ఏమి చేయగలను)
దుఃఖజలధేరపారాదుత్తీర్ణః (దుఃఖసాగరమునుదాటి)	తున్బక్కడల్ పుక్కువైకున్దనెన్బతోర్ తోణిపేరాతుళల్ కిట్టేన్ సంసారసాగరమున మునింగిశ్రీవైకుంఠనాథుండనెడి ఓడ దొరకక కష్టపడుచున్నాను
తవపరిచరణాంచరణయోః (నినన్నిధిలోకైంకర్యము చేయగలనుగా)	నన్నడిక్కళడియేన్ సేవువతే (శ్రీపాదసన్నిధిని కైంకర్యముచేయుదునా!)

వార్తామాల.

రహస్య వార్త.

సర్వేశ్వరుని విషయమున ఉత్తారకుండనెడి ప్రతిపత్తియును, ఆచార్యుని విషయమున ఉపకారకుండనెడి ప్రతిపత్తియును, శ్రీవైష్ణవుల విషయమున ఉద్దేశ్యులనెడి ప్రతిపత్తియును, ఉపాయవిషయమున అధ్యవసాయముండవలయుననెడిప్రతిపత్తియును, ఉపేయము (కైంకర్యము) విషయమునే త్వరయుండవలయుననెడి ప్రతిపత్తియును, శరీరము విషయమున విరోధియనెడి ప్రతిపత్తియును, శరీరబంధువుల విషయమున భగవంతుని నుండి యెడబాపునట్టి వారనెడి ప్రతిపత్తియును, తక్కిన సంసారులవిషయమున దూరికొట్టుకొంగలనెడి ప్రతిపత్తియును, ఐశ్వర్యము విషయమున అగ్నియనెడి ప్రతిపత్తియును, విషయాంతరముల విషయమున పిడుగులనెడి ప్రతిపత్తియును, ఈపది ప్రతిపత్తులను అధికారియైనట్టివాడు అవశ్యముగ తెలిసికొని యుండవలసినది యని అచ్చాక పిళ్లగారు సాయించిసారు తిరునగరి పిళ్లగారు సాయించుచుండిరి.

ఈపైవాటిలో సర్వేశ్వరుని విషయమున ఉత్తారకుండనెడి ప్రతిపత్తి యనగా— "ఆవికోక్ పర్ తుకొక్కమ్బు" (ఆత్మకు అధారభూతుండైనట్టి వాడు) అనియు, "ఎన్నుడై వాళ్ నాళ్" (నకు సుఖదాయకుడు) అనియు, "ఆవియైయ రజ్జమాలై" (ప్రాణభూతుండగు శ్రీరంగనాథుండు) అనియు, "ఉన్నైవిట్టు యెంగనే తడిక్కేన్" (నిన్నువిడిచి నేను ఎట్లు ధరించి యుండగలను) అనియును తలంచి యుండుట.

ఆచార్యుని విషయమున ఉపకారకుండనెడి ప్రతిపత్తి యనగా— "ఎన్నై త్తిమనమ్ కెడుత్తాయ్ ఉనక్కే

శైయ్ కైక" (నాయొక్క దుష్టతలంపును పోగొట్టినావే! నీకేమి ప్రత్యుపకారము చేయగలను?) అనియు, "మరువిత్తొమ్ము మనమే తండ్రాయ్" (శీఘ్రతో దండము సమర్పించుట కిష్టపడునట్టి మనస్సునిచ్చినావు) అనియు, "తేవుమత్ నాతియేక" (ఆచార్యునితప్ప వేరొక్క రక్షకు నెఱుంగను) అనియు, "నిక్కవేతియర్ వేత్తినుళ్ పొరుళ్ నిఱ్కప్పాడి ఎన్నెఞ్ఞుళ్ నిరుత్తినాక" (వేదములలోని సారభూతములను అర్థములను బోధించి నామనస్సును దిద్దుపాటు చేసినవాడవు) అనియు, "ఒణ్ణమిళ్ శెడకోవనరుశైయే - ఎణ్ణిశెయుమతియ వియమ్బుకేక" (శ్లాఘ్యమగు ద్రావిడ ప్రబంధమును అనతిచ్చినట్టి నమ్మాళ్వారులయొక్క కృపనే అష్టదిక్కుల యందుండు వారలును తెలిసికొని యుజ్జీవించునట్లు చెప్పుచున్నాను) అనియు సాయించినట్లు నిశ్చయించుకొని యుండుట.

శ్రీవైష్ణవుల విషయమున ఉద్దేశ్యములనెడి ప్రతిపత్తియనగా— "శీతనైయే తొళువార్ విణ్ణోరిలుమ్ శీరియరే" (శియఃపతికే దండము సమర్పించునట్టి వారు నిత్యసూరుల కంటెను గొప్పవారు) అనియు, "పోతోడుపునల్ తూవుమ్ పుణ్ణియరే విణ్ణవర్ పోలిక్కిన్ఱార్" (పుష్పములతోగూడ జలమును గొనివచ్చి సర్వేశ్వరుని యారాధించునట్టి భాగ్యముగలవారు నిత్యసూరుల కంటెనున్న అధికులు) అనియు, "ఎణ్ణైయుమ్ కణ్కుళిర కాణ్బ పెఱ్ఱు విరుమ్బిలార్ణ్ణి నాయవట్ నేరొవ్వార్ తామే" (ఎంతైననను సర్వేశ్వరుని నేత్రానందముగ సాక్షాత్కరించినట్టి సూనవులకు

నిశ్చయములు సహాయములు కాకు) అనియు, ''పయిలుమ్ శిరువ్ డైయాన్ యనకేలుమవర్ కండీర్ పయిలుమ్ పిఱప్పిడైతోఱాన్మైయాళుమ్ పరమర్'' (విష్ణుభక్తులయినవారు యేజాతి వాగయినను సరే వారే సుమీ ప్రతి జన్మమునను మమ్ములను పాలించు మహానుభావులు) అని తలంచుకొనుట.

ఉపాయము విషయమున అధ్యవసాయ ప్రతిపత్తియనగా, ''కైవాయ్తున్బమ్ కైయాతొళివాయ్ కైకణ్ మత్తిలేక'' (నీవురక్షించినను సరే, రక్షింపక పోయినను సరే, నీకంకెను వేఱొక్క రక్షకుండులేడు) అనియు, ''ఎన్నాక్ శెయ్ కేయాశే కైకణ్ ఎన్నైయెక్ కెయ్కిన్రాయ్ ఉన్నాలల్లాల్ యావరాలుమొన్ఱుమ్ కుఱైవేండేక'' (నేను ఏమిచేయగలను నన్ను యేమిచేయ తలంచినావు. నీతోతప్ప యితరులతో నెవ్వరితోను నాకుకావలసిన చెడ్డియును లేదు) అనియు, ''నల్లాన రుళల్లాల్'' ''నిన్నరుళే పురిందిరున్దేనిని యెన్నిరుక్కుఱీవే'' (మీయొక్క కృపనేనమ్మియున్నాను మీయభిప్రాయమేమి) అనియును తలంచియుంట.

ఉపేయము విషయమున త్వరయనగా— ''మాకైవైకున్దమ్ కాణ్బ తఱ్కాక మనమేకమెణ్ణి మిరాప్పకలిన్ఱియే'' (పరమాకాశమునందున్న వైకుంఠమును చూచుటకు నామనస్సు రేయుంబగళ్లు ఏకరీతిగా ధ్యానించు చుండును) అనియు ''అడియేఱుక్కు వానులకమ్ తెళిన్దెయెన్నైయ్తువత్తు'' (నిన్నే ధ్యానించుచు నీకు దాసుడనై యున్నట్టి నాకు మోక్షమిచ్చుట యెన్నటికి సంప్రాప్తించునో) అనియు ''అడియార్కళ్కుత్తాంగాళై ఉడన్ కూడవెన్నైక్కొళ్'' (నీదాసుల

గోష్టిలోఁ జేరి యుండుట యెన్నటికో) అనియు, ''వ్యర్థవిలాప డిసై కేయ్యవేణ్డుమనామ్'' (మనము ఎడతెగకుండ నైంకర్య మును చేయవలయును) అనియును తలంచుకొను చుండుట.

శరీరము విషయమున విరోధియనడి ప్రతిపత్తి యనఁగా—''పామ్బొడొరు కూత్తైయిలే పయినిన్ఱాప్పోల్'' (పాము తోఁగూడ ఒకయింట్లో నున్నట్లు) అనియు, ''పొల్లావాక్కై'' (అసహ్యమైన శరీరము) అనియు, ''ఉడమ్బై విడుమ్ పొళుదెన్ఱో'' (శరీరమును నిడనాడుట యెప్పుడో) అనియు, ''మంగవొట్టు'' (శరీరమును నశింపఁ జేయుమా) అనియు, ''మేయ్పొరుళ్'' (మేలైన ప్రాకృతపదార్థములను పోగొట్టి) అనియును తలంచి యుండుట.

శరీరబంధువుల విషయమున సర్వేశ్వరునుండి వేఱుచేయు వారనెడి ప్రతిపత్తియనఁగా— ''తాయేనోయే తందైయేనోయే'' (తల్లితండ్రులను నమ్మియుండి కష్టపడితిని) అనియు, ''పెఱ్ఱారుమ్ శుట్టమెన్ఱిలై వేణ్డినోమ్'' (కన్నతల్లితండ్రులను బంధువులనన్న ఒక్కరినిన్ని ప్రేమించి యుండలేదు) అనియు, ''పిఱన్దోర్ పెఱ్ఱమక్కళ్ పెఱ్ఱరన్ఱై పిన్నుతవాత ఆణ్డోర్'' (కన్నకొడుకులు కూతుళ్లు ఉపయోగము లేదనివిడిచి పెట్టితిని) అనియును తలంచియుండుట.

తక్కిన సంసారుల విషయమున దూరికొట్టుదొంగలని తలంచియుండుట యనఁగా— నీచులనియు, బానిసలని యు, భూమికి భారమయిన వారనియును తలంచి యుండుట.

ఐశ్వర్యము విషయమున అన్నియనెడి ప్రతిపత్తియనఁగా— ''వీఱ్ఱిరుట్కిరంగి'' (నశ్వరమైన వాటికి చుఱ్ఱించి)

అనియు, ,,పెరుమ్ శెల్వమ్ నెఱుప్ప'' (గొప్పసంపత్తు నిప్పువంటిది) అనియు, ,,ఆండార్ నైయ్యమెల్లా మరశొకి మున్నాండవరే మాండారెన్నువందార్'' (భూమినంతయును ఏకఛత్రముగాను ముందుపరిపాలించుచున్నట్టివారు నశించి పోయినారు) అనియును తలంచుకొని యుండుట.

విషయముల యెడల పిముగులనెడి ప్రతిపత్తి యనగా, ,,పులనైన్దుమేయుమ్ పొరి'' (శబ్దాదివిషయముల నైదింటినిగ్రహించుచున్నట్టి పంచేంద్రియములు)అనియు, ,,మెయ్ముయల్వార్తిడన్దోళ్ నుణరిన్బమెయ్దుత్తు ఆళ్వ్దనైక్ అరునరక త్తుళున్దుమ్ పయ్యప్పడైత్తే'' (చందనమును పూసికొన్నట్టి గొప్పస్తనములుగల స్త్రీలయొక్క బాహువులతో నాలింగనము చేసికొనఁబడుటయనుయానందములోమునిగియున్నందున క్రూరమైన నరకములో పడియుండుటనే ఫలమునుగా లభించితిని) అనియు ,,పొరుత్తుక్కొండ్రిన్దాళ్పోర్ కొండాప్పోక్కమేనుకర్వాళ్వుకున్దివరయుత్తుతిన్ఱిడ వంజినిన్ఱడైన్దేన్'' (ఓ శ్రీయఃపతీ!నీవుపడినబాధలను సహించుకొన వలయునంచు సహింప కుండుండునట్లు, పంచేంద్రియములును శబ్దాది భోగముల ననుభవించుటకై నాయెముకలు కొరికి శ్రమపెట్టఁగా, దేవరవారి శ్రీపాదములను శరణుజొచ్చినాడను) అనియు ,,కడియార్ కావైయిరైవర్పుకున్దు కావల్ శెయ్వకార్వలై పిఱిత్తుక్కుడిపోన్దున్నడిక్కిళ్ వన్దుపుకున్దేన్'' (హింసించునట్టి పంచేంద్రియములు చెరపెట్టఁగా,వాటినుండి తప్పించుకొని శ్రీపాదములను శరణు జొచ్చినాడను) అనియు ,,కోవాయైవరైక్ కెయ్కుడియేఱి కుంరైకోరినై తావెన్ఱుకుమ్బిత్తు ప్పోకార్ నానవనై పో

రుక్మిణీ పునితావుట్టాడియాయ్ నెడుమాలే తేవాయ్ నాక
ళైయిర్పుయిల్వానే తిరుమాలే ఇని చ్చెయ్వతొన్టియే" (సంసారబాధను సహింపజాలను. ఇట్టివిరోధిని పోగొట్టునట్టి పరిశుద్ధుడా! ఆశ్రితులకు మిక్కుటముగా ప్రేమించువాడా! శత్రువులకు అగ్నివంటివాడగు ఆదిశేషునిపై పవ్వళించిన వాడా! ఓశ్రీయఃపతీ! ఇంకనేను చేయవలసినదెద్దియో, యెఱుంగను. అయ్యో! పాపము అని నన్ను కృపతోఁ జూడుమా!) అనియును తలంచియుండుట.

ఉత్తారకత్వ ప్రతిపత్తిని "ఉయర్వర ఉయర్నలమ్" ఇత్యాది తిరువాయ్ మొళియందును, ఉపకారకత్వ ప్రతిపత్తిని నాల్గు తడవలు దూతలను పంపిన సందర్భమునను, ఉద్దేశ్య ప్రతిపత్తిని "పయిలుమ్ శుడరొళి" "నెడుమార్కడిమై" ఇత్యాది తిరువాయ్ మొళుల యందును, అధ్యవసాయ ప్రతిపత్తిని "నొన్బినోంబు" "ఆరానముతు" ఇత్యాది తిరువాయ్ మొళులయందును, త్వరాప్రతిపత్తిని "మునియేనాన్మొగనే" ఇత్యాది తిరువాయ్ మొళుల యందును, విరోధిప్రతిపత్తిని "మున్నీర్ వణ్ణా" ఇత్యాది తిరువాయ్ మొళుల యందును, సర్వేశ్వరునుండి యెడబాపువారనెడి ప్రతిపత్తిని "ఉణ్ణిలావి" అను తిరువాళ్ మొళి యందును ప్రథమాచార్యులగు శ్రీనమ్మాళ్వారులు విశేషముగ సాయించి యున్నందున ఈపది విధములగు ప్రతివస్తులును అనశ్యముగ తెలియవలసినవి యని అచ్చాన్ పిళ్ళగారు సాయించినారని తిరునగరి పిళ్ళగారు సాయించుదురు.

త్యాజ్యోపాదేయ వార్త.

అధికారియైనట్టి వానికి త్యాజ్యోపాదేయములు రెండుకలవు. అవియేవియనగా— ప్రకృతిసాకృతములును, భగవద్భావతులును. త్యాజ్యమనగా త్యాజ్యప్రతిపత్తి. ఉపాదేయమనగా ఉపాదేయ ప్రతిపత్తి. ప్రతిపత్తియనగా— లభించియుండని వస్తువులేనట్లయిన యిబ్బందిపడుటయు, లభించియున్నట్టి దారాపుత్రాదుల విషయమున ప్రీతిలేకపోవుటయు, పోయినదానికై దుఃఖపడకుండ యుండుటయు, క్రమముతప్పిన విధమున ద్రవ్యమును సంపాదింపకుండుటయును.

"ఇవైయట్టే నల్ల ఇవైయట్టే తీయ" (ఇవికావా మంచివి ఇవికావాచెడ్డవి) అనియు, "ఉళతెట్టిసుమానార్" (ధనము ఉన్నదని గర్వపడనివారు) అనియు "ఇన్బజ్గళ్ మొయ్ త్తిడిసుమ్ కనియార్" (సుఖము పూర్ణముగా గలిగినను సంతోషింపరు) అనియు, "ఉణ్ణిలెయెన్ను తళిర్తలతనరుకుంజానార్" (ముందుండెను. ఇప్పుడులేదు అని తలంచుకొని శోకించుట కవకాశమీయనివారు) అనియు "తుయరజ్గళ్ మున్దలుమ్ మునియార్" (దుఃఖములునచ్చి పైపైపడినను, ఇట్లు వచ్చినవేయని విసుకొనరు) అనియు, "కూరై శోరివై వేండువతిల్లై" (కూరయును అన్నమును అక్కరలేదు) అనియు ఈమెదలగు తావుల త్యాజ్యప్రతిపత్తి తెలువబడినది.

"ఎజ్గేకాణ్బేన్" (ఎక్కడ సేవించెదను?) అనియు, "కాణుమారరుళాయ్" (సేవించునట్లు కృపచేయుమా?) అనియు, "కాణ్బతెన్నాళుకొలో" (సేవించునట్టి ప్రాప్తి గలుగుట యెన్న

టికో) అనియు ,,కన్నుకొన్ను'' (సేవించి) అనియు ,,కంజేక్ష కమలమలర్పాతమ్ (పద్మముల వంటి శ్రీపాదములను సేవించి తిని) అనియు, ,,తికఫక్కిడన్నమైక్కండే'' (అనుపూపముగాన మరియున్నట్టి శ్రీపాదములను సేవించితిని) అనియు, ,,ఎన్నైయ కణ్కళిప్ప నోక్కినే''(నా నేత్రములకు తృప్తికలుగునట్లు సేవించితిని) అనియు, ,,కూట్టుణ్ణునీజ్ఞినాక'' (నాతోకలిసికొని పిడనాడి పోయెను) అనియు ,,ఎన్నైప్పణి యటియా నీట్టిర్'' (మాకు మీకైంకర్యమును తెలుపక పోతిరి) అనియు, ,,ఉరు క్కాట్టా తే యొళిస్పాయో'' (నీ దివ్యమంగళ విగ్రహమును జూపింపక శ్రమపెట్టెదవా!) అనియు, ,,తామ్‌తమ్మై కొండ కల్‌తల్‌తకవన్ను'' (స్వామీ! తాము తమ దివ్యమంగళ విగ్రహ మును మేము సేవింపకుండ తీసికొనిపోవుట తగదు) అనియు, ,,యామ్ మడలూరుతుమ్'' (మేము మడలనఁబడు సాహసకృ త్యములఁ జేసి యుల్లరిపెట్టెదము) అనియు,,కుతిరియూఱ్ మడ లూరుతుమ్'' (గుఱ్ఱముగా భావించుకొని మడలనఁబడు సాహస కృత్యముల నాచరించి యుల్లరిపెట్టెదము) అనియు,,అటివళ్ందైనై నాళై యుమ్'' (దుఃఖముచే జ్ఞానమును పోగొట్టుకొని యెన్నిది నములుగా నుంటిమి) అనియు,,ఎఙ్గుచ్చెన్నాకిలుమ్‌కణ్ణు''(అక్క డక్కడపోయి సర్వేశ్వరుం డెచ్చటనున్నాడో చూడండి) అని యు ఈమొదలగు తావుల లభింపకోరునది లేనందున గడవక పోవుటయు, (ఈలోకమున) లభించిన భగవదనుభవమునఁ బ్రీతి గలుగుటయు, పోగొట్టుకొనినదాని విషయమున దుఃఖపడకుండు టయు, యేదొకవిధమున భగవంతుని లభింపవే యుననియుండు టయును ద్వివిధముగు ఉపాదేయ ప్రతిపత్తి చెప్పఁబడినది.

శ్లో॥ ర-౭౬ వ వార్త॥

కులస్త్రీ యయినదానికి పాతివ్రత్యహాని యనియు, స్త్రీత్వహానియనియు, బంధుహానియనియును నూరు గలవు ఇవి యామెకు పరిహార్యములయిన చందంబున, అధికారియయినట్టి వానికిన్ని యివి పరిహార్యములు. అధికారియైనట్టివానికి పాతివ్రత్యహానియనఁగా— లౌకిక సుఖములకుగాను ఇతరుల నాశ్రయించుట. స్త్రీత్వహానియనఁగా — లౌకిక సుఖములకై సర్వేశ్వరుని ప్రార్థించుట. బంధుహానియనఁగా—తనకు ఇదలేదు అదిలేదని శ్రీవైష్ణవులయొద్ద మొఱబెట్టుకొనుట.

శ్లో॥ ర-౭౭ వ వార్త॥

రూపము, నామము, ఉక్తి, వృత్తి, బుద్ధి, అనునవి యైదును అధికారియయినట్టివానికి ఉండవలసినవి. వీటిలో బుద్ధియే ప్రధానము. అది లేనట్లయిన తక్కిన నాల్గును, ఉండీయును లేనట్లే. కావుననే ఆళ్వారులు బుద్ధినే ప్రధానముగా వేరొకనియున్నారు. అది యెట్లనిన, ‘‘చిత్తమున్ శైథిల్యమిల్లాతు’’ (మనస్సున్న సంపత్తున్న స్థిరముగా నుండవు) అనియు, ‘‘నెంజమే నీయుం పాంగల్లై యో’’ (ఓమనస్సా! నీవయినా బాగుగా నుండలేదే!) అనియు, ‘‘శిన్దిత్తతియూత్తార్’’ (యోచించి తెలిసికొంటనివారు) అనియు, ‘‘నిట్టవానిల్లానెంజు’’ (ఉన్నచోవున నుండక చంచలమైనట్టి మనస్సు) అనియు, ‘‘మఱన్దేన్ ఇఱన్దేన్’’ (జ్ఞాపకముంచుకొనవలసిన దానిని మరిచిపోయి అచేతన ప్రాయుండ నయితిని) అనియు, ‘‘ఉణరొన్నిల్లా’’ (కొంచమైనను జ్ఞానము లేనివాడను) అనియు, ‘‘మనత్తిలోర్ తూయ్మై

యిల్లె" (ఓకంగనాధా మనస్సునందు పరిశుద్ధి యేర్పియును లేని వాడను) అనియు, "ఉన్నమేగొన్న నీయుణరమాట్లాయ్" (ఓ మనస్సా! నీవు ఒక్కటినిన్ని తెలిసికొనజాలక యున్నావు) అనియు ఈమొదలగు తావుల,మనస్సు స్వాధీనమున లేనట్లయిన, అనర్థము కలుగునని సాయించి యున్నాను

"ఉళ్ళిలుముళ్ళ్డిక్కుమ్" (నిన్నుతలంచిన మాత్రమున నామనస్సు ఉప్పొంగును) అనియు, "ఉయ్త్తు ఆర్వోన్న మొళి కొళ్ విళక్కేత్రి" (విచారించిన జ్ఞానమనెడి ప్రకాశముగల దీపమునుబెట్టి) అనియు, "నినైక్కుంగాల్" (తలంచినట్లయిన) అనియు, "శిన్దైయై శిన్దిరుత్తి" (మనస్సున తలంచుకొనుచు) అనియు, "తొళుమిన్ తూయమనత్తరాయ్" (పరిశుద్ధమైనట్టి మనస్సుకలవారై దండము సమర్పించండి) అనియు, "కూడు మనముడైయీర్" (మాగోష్ఠిలో చేరవలయునని మనస్సుకల వారు) అనియు, "పాడుమనముడై ప్పత్తరళీర్" (భగవంతుని స్తుతించుటకు మనస్సు కలుగునట్టి ప్రీతిగలవారయి నట్టివారు) అనియు, "శిన్దిత్తిరుప్పార్" (ధ్యానించుచుండువారు) అని యుసు చెప్పియున్నందున మనస్సు అనుకూలంబైనట్లయిన, ఉత్తారకంబని తెలిపిన వారయిరి.

ఇట్లు అనుకూలంబైనట్టి మనస్సుకలవారిని నశ్వేశ్వరుం డెన్నండును విడనాడడని తెలుపబడుచున్నది. అది యెట్లనిన; "మాశత్ర్ రాళ్ మనత్తుళాన్" (పరిశుద్ధమైన మనస్సుకలవారి హృదయమున నుండువాడు) అనియు, "నెంజత్తు పేరాతు నిర్కుమ్ పెరుమాన్" (మనస్సును వదలకయుండెడి స్వామిని

మనస్సున ధ్యానింపకుండుట యేమి యాశ్చర్యమో) అనియు, ''శిద్దియ్లై నుళ్ళై తెళుస్దిట్టుమ్బు'' (నాహృదయమునందు శ్లాఘ్యముగా వేంచేసియున్నట్టి పరమభోగ్యుండు) అనియు, ''అన్దామ్ తమ్బు శెయ్ తెన్నానిశేరమ్మాక్'' (సుందరమైన పరమపదవాసులయందుఁ జేయఁదగినట్టి ప్రీతిని నాయందు చూపించి నామనస్సునందుఁ జేరియున్నట్టి స్వామికి) అనియు ''నెంజమే నిణ్ణారావిరున్ద'' (నామనస్సునే గొప్పపట్టముగా గొని వేంచేసియున్నవాఁడు) అనియు, ''వన్దుఁతడియేఁ మనం పుకున్దాయ్''(వచ్చి నీడానుని మనస్సులో ప్రవేశించినావు) అనియు, ''నుందాయెన్మనంపుకున్దాయ్'' (వచ్చి నామనస్సులోఁ బ్రవేశించినావు) అనియు, ''నిఱ్పతు మిరుప్పతు కిడప్పతు మెన్నుఁజుళ్'' (నా మనస్సులో నిలుచుకొనియుండును. కూర్చొనియుండును. పండుకొనియుండును) అనియును సాయించియున్నందున సర్వేశ్వరుండు అనుకూలులగు శ్రీవైష్ణవుల నెన్నటికిని విడనాడియుండడని తెలువఁబడినది.

రహస్య వార్త.

తనను నెఱుంగుటయు, చైతన్యము నెఱుంగుటయు, సారాంతరము నెఱుంగుటయు, వేఱుగా నెఱుంగుటయును, వ్యాపారము నెఱుంగుటయును, విషయాంతరము నెఱుంగుటయును అవశ్యకములని శ్రీవకుళాభరణ దానులు సాయించుచుండిరి.

తన నెఱుంగుటయనఁగా— ''యానుమ్ తానాయొరువన్దాక్'' (నేనే తానుగానయినాడు) ''యానుమ్ నీతానే'' (నేనును నీవేకదా) అనియు, ''యానే నీ'' (నేనేకదా నీవు) అ

నియు, ''తానే యూకి నిట్రాన్గు'' (తానేయై నాలో నింకియుండి) అనియు, ''తానుస్ యానుమెల్లామ్ తన్నై కలన్ట్రోనోస్'' (తానున్న నేనున్న అంతయును తనలోన కలిసిపోయినాము) అనియును తలంచుకొనుచుండుట.

చైతన్యము నెఱుంగుటయనగా— ''శెయ్ గ్రువై యెల్లునాగ్రుప్పోల్'' (పొలములో నాగుపెరుగినగా పొలము కలవాడు తనకిష్టమువచ్చినట్లు చేయనిచ్చినట్లు) అనియు, ''కడ్రై గ్రనై యిఱుంగు'' (దానానుదానుగా నుండి) అనియు, ''పడియాగాయ్ కిడన్గు'' (సోమరిగా పడియుండి) అనియు, ''పూమ్ పట్టాయ్ పుల్కు మన్రైయామ్'' (ధరించుటకు వస్త్ర మగుదురు. అనుభవించుటకు దిండుగానగుదురు) అనియును నా యించినట్లుండుట.

సారాంతరము నెఱింగియుండుట యనగా—''అహమన్న న్''అనియు, ''ఉణ్డ్రైట్టాయిని యొణ్డ్రాగియాయ్'' (నాయాత్మను అనుభవించి యున్నావు ఇంకమీదనున్న శేషమునున్ని నీవే యనుభవింపవలెను) అనియు, ''ఉరువముమూడు యిడముడనే యుండాగ్''(నాశరీరములోను ఆత్మలోనును అంతటను వ్యాపిం చియున్నాడు) అనియు, ''ఎన్నెంజముయిరుమలై యుండు తానే యాకిసిత్తైన్గాన''(నామనస్సులోనుఆత్మలోను అంతటనుసంపూ ర్ణము గావ్యాపించి అంతయును తానేయైయున్నాడు) అనియు, ''తాగ్ ఎన్నైమున్గి ప్పరుకినాగ్'' (తానునాలో నంతటవ్యా పించియున్నాడు) అనియును సాయించినట్లు తలంచియుండుట.

వేఱుగా నెఱుంగుటయనగా— ''నానుమై న్న యట్టి యిలేగ్ కండాయ్ నారణనే నీ ఎన్నైయిట్టియిలై'' (ఓ నారా

యణా! నిన్నువిడిచి నేను ఉండజాలను నన్నువిడిచి నీవు ఉండ జాలవు) అనియు, ''ఇజు ల్వేనమక్కొక్కొక్క వొల్లయాతు'' (మనకుఁగల సంబంధము విడనాడి శక్యముకానిది) అనియును, సాయించినట్లుండుట.

బురదనీళ్ళను గొనివచ్చి వాటిని తేరబెట్టి నట్లయిన, బురద అడుగున ఎలిచిపోయి, తేటనీరు పైనుండునట్లు, అజ్ఞాన మిశ్రమమగు శరీరమునందుండునట్టి యాత్మను ఆచార్యుండను మహోపకారకుండు శిరుమంత్రమునెడి చిల్లగింజగంధముతో తేరబెట్టఁగా, అజ్ఞానము కనబడకుండపోయి, జ్ఞానము ప్రకాశించును. అట్లు పైనుండు జలమును వేఱొక్కపాత్రలోఁ బోసితిమేని బురదంతయును జలముతోఁగలిసి జలము అపరిశుభ్రమగునట్లు, అజ్ఞానమును మరల పైకిపచ్చునేమోయని భయపడి, అట్లు అది రాకుండ కాపాడునట్టి ఆచార్యునిసన్నిధియందు వసించుట స్వరూపమని సాయించినారు.

రక్షకనవార్త.

సర్వేశ్వరునికిఁగల ఆకారత్రయమనఁగా సౌశీల్యమును, సౌలభ్యమును, దివ్యమంగళ విగ్రహసౌందర్యమును.

''ముప్పైయమరర్ ముతల్వన్ వండుఁరావతి మన్నన్ మణివణ్ణన్'' (ప్రాచీనులయిన నిత్యసూరులకు నిర్వాహకుండును సుందరమైన ద్వారకకు రాజును, వజ్రమువంటి కాంతిగల వాఁడును) అనియు, ''మణియై వానవరికణ్ణై తన్నతోరణియై'' (నీలమణివంటి శరీరముగలవాఁడును, నిత్యసూరులకు నిర్వాహకుండును తానే యొక గొప్ప యద్వితీయమైనట్టి యాభరణమైనవాడును) అనియు, ''కణ్ణపిరానై విణ్ణోర్ కరిమాణిక్కత్తవ

ముతె" (నిత్యసూరులకు నిర్వాహకుండును, నీలమణినలె మనోహరమైనట్టి దివ్యశరీరముగలవాడును) అనియు, "ఆణర్ కోనణియరంగ నెన్న మతిచె" (అండాతర్వర్తులగు ఆత్మనర్గము కు నిర్వాహకుండును, భూలోకముకాభరణంబైన శ్రీరంగమున శయనించియుండి నాసుకృతమువలె నుండువానిని) అనియు, "పచ్చైమూవ లైప్పోల్మేని అవరకేత్తే అయర్తక్కొళ్ళున్దే" (ఆకుపచ్చవర్ణముగల కొండవంటి శరీరముగలవాడును నిత్య సూరులకు నిర్వాహకుండును, గోపకుల వంశమున నవతరించిన వాడును) అనియు, "మొట్టు పచ్చైమేనిమిక పచ్చైప్పైతొళ్ కెడన్దమూవులకళ్ళ" (పైబడి ఆకుపచ్చవర్ణము స్పర్ధచేయున ట్లుండువాడును, అందఱిచే నమస్కరింపఁబడువాడును, త్రివిక్ర మావతారమునందు మూఁడులోకములను కొలిచినట్టివాఁడును) అనియును ఈమొదలగు తావుల సాయించియున్నట్లు అనుసం ధించు కొనునది.

౨౩౦ వ వార్త.

చేతనునికి మూడుపర్వములు గలవు. వాటిననుసంధించు కొనుట యెట్లనఁగా— "తీర్థమక్కుం పిఱ మత్తోర్ శర ణిల్లై యెన్నైన్ఱుతీర్థమక్కే తీర్థమన త్తనానాకి" (పావనుఁడైనట్టి సర్వేశ్వరునికి శేషభూతులమైన పిమ్మట వేఱొక్కయుపాయ ము లేదని తలంచి ఆపావనుని యధీనమునగుంచినట్టి మనస్సు కలవారయి) అనియు, "తలైవనక్కైకూప్పి యేత్తవల్లార్" (సమ్ములై యంజలిజోడించుకొని స్తోత్రము చేయువారు) అని యు, "తాళుంతడైక్కైయ్యుమ్ కూప్పిస్పణ్ణియుమవర్" (సా ష్టాంగముగ దండము సమర్పించువారు) అనియు, "కట్టులుమ్

పకలుమ్ కణ్ణుయిలిత్తిరుగాళ్ కణ్ణిర్ కైకళావిప్పాక్కుమ్ శబ్ద శక్తిజగెన్దు కైకూప్పుమ్ తామరైక్కణ్ణనేశళుమ్" (రేయుం బగిల్లు సిద్రాహారములెట్టివో యెఱుంగరు. కన్నీరు కార్చుచు చేతులతో తొడుమకొనుచు శంఖచక్రములు పేరొక్కనుచు దండము సమర్పించుచు, ఓచ్చుండకీకాళా! యని పిలుచుచుండును) అనియు, "నాట్టినాయెన్నై యుసక్కు ముగ్ తొణ్ణాక మాట్టవేన్ద్రత్తైయె కొణ్డ్ వన్దిరుక్కిరేయే" (మొట్టమొదట నీవు నన్ను నీదానునిగా నంగీకరించినందున నాపాపములను పోగొట్టుకొంటిని) అనియు, "పాట్టినాలున్నై యెన్నుజ్జత్తిరుందమై కాటినాయ్" (నీవిషయమగు కవిత్వమును చెప్పించినవాడవై నీవే లోపలనుండి యీకవిత్వము చెప్పించినావని నామనస్సుకు తెలియునట్లు చేసినావు) అనియు, "మెయ్మ్మైయై మిక వుణర్ న్దు అమ్పరిశత్తిన్దుకొణ్డు ఉక్కడైత్తలై యిరుందు" (ఆత్మనను వును యథార్థముగా తెలిసికొని ఈ చేతనునికి కైంకర్యమే పురుషార్థమని తెలిసికొని మీసన్నిధియందు స్థిరముగానుండి) అనియును ఈతావుల సాయించినట్లు అనుసంధించుకొనునది.

రణ వ వార్త.

అనాదియగు కర్మప్రవాహముచే చతుర్విధ శరీరములలోఁ బ్రవేశించి, చతుర్దశ భువనములయందును సంచరించునట్టి చేతనులు తనను పొందుటకై సర్వేశ్వరుండు వాటిలోమూఁడు శరీరములను పోగొట్టి, మనుష్యశరీరములోఁ బ్రవేశింపఁజేసి, కరణత్రయముతోను కాలత్రయముసంబంధమును కర్మత్రయముతో సంబంధముఁ గలుగఁజేసి, అచిత్తీయముకును ఆవలనుండువాఁడు గుణత్రయమువలన మూఁడైన ఆశాత్రయమువలన నల్లా

డుచు, అపరాధత్రయమును నాశించి. ఈషణత్రయమువలన కష్ట పడి, తత్వత్రయము నెఱుంగక, తాపత్రయమువలన తపించుచు పోవునట్టి యీతనిని, దేవతాత్రయముకు శేషియై మహిషీత్రయముకు వల్లభుండై, ఆత్మత్రయమును పాలించువాఁడై, త్రివిధ పరిచ్ఛేద రహితుండై, త్రివిధకారణ వస్తువగు సర్వేశ్వరుండు కటాక్షించి,విరోధత్రయమును తొలగింపఁదలంచి, సుకృతత్రయ మును గలుగఁజేసి అనుకూల్యత్రయముతో సంబంధింపఁజేసి, అనువర్తనత్రయముగల వానినిగాఁజేసి, అధికారత్రయముగల యాచార్యునియొక్క యుపదేశమగు మంత్రత్రయముచే పవి త్రుని గావించి, పదత్రయమును తెలియఁజేసి, జ్ఞానత్రయమున స్థిరముగా నుండునట్లుచేసి, శంకాత్రయమును పోగొట్టి, ఆకార త్రయముతో నన్వయింపఁజేసి, పర్వత్రయముతో పరిపక్వమును బొందునట్లుచేసి, లోకత్రయమును ఉపేక్షించి, పాదత్రయ మును బొందునట్లుజేసి, దోషత్రయము లేనట్టి భోగము ననుభ వింపఁజేయును.

త్రివిధశరీరములనఁగా—దేవతిర్యక్ స్థావరశరీరములు. కరణత్రయమనఁగా— మనోవాక్కాయములు. కాలత్రయ మనఁగా— భూతభవిష్య ద్వర్తమానకాలములు. కర్మత్రయ మనఁగా— (మనస్సుతో) తలంచుటయు, (నోటితో) చెప్పు టయు, (చేతులతో) చేయుటయును. తలంచుటయనఁగా పరస మృద్ధినిజూచి సహింపక పోవుటయు, పరులను చెరచుటకై యోచించుటయు,పరుల దోషముల నెంచుటయును,తన జరుగు బాటును యోచించుకొనుటయును. చెప్పుటయనఁగా—వంశ ము నశించునట్లు దోషములఁజెప్పుటయు,సత్తన శించిపోవునట్లు

సాడీలుచెప్పుటయు, ఇతరుల సమాచారములఁ జెప్పుటయు, అస్యూయము చెప్పలయును. చేయుటయనఁగా— పరులనుహిం సించుటయు, పరద్రవ్యము నపహరించుటయును. అచిత్త్రయ మనఁగా— వ్యక్తము, అవ్యక్తము, కాలము అనునవి. గుణ త్రయమనఁగా— సత్వగుణము, రజోగుణము, తమోగుణ మునునవి. ఆశాత్రయమనఁగా— అహంకారయుక్తమగు ప్రా వణ్యమును, అర్థప్రావణ్యమును, విషయప్రావణ్యమును. అవి యేవి యనఁగా— "వెట్టియేవేడ్డివీథి పొరుచ్కొరంగి వేఱ్కి ణారో కలవియే కరుతి" (తనను గొప్పవానినిగాఁ దలంచుకొను ట, నశ్వరములైనట్టి వాటికి దుఃఖించుట, ముందుండియుండి యిప్పుడు పోయినట్టిద్రవ్యమునుగుఱించి చింతించుట) అనునవి. అపరాధత్రయమనఁగా— భగవదపచారమును, భాగవతా పచారమును, అసహ్యాపచారమును, ఈషణాత్రయమనఁగా— అర్థేషణ, దారేషణ, పుత్రేషణ యనునవి. తత్త్వత్రయమ నఁగా—చిత్తు, అచిత్తు, ఈశ్వరుండు. తాపత్రయమనఁగా— ఆధ్యాత్మికము, ఆధిదైవికము, ఆధిభౌతికమనునవి. దేవతా త్రయ మనఁగా— బ్రహ్మ విష్ణు మహేశ్వరులు. మహిషీ త్రయమనఁగా— శ్రీదేవి, భూదేవి, నీళాదేవులు. ఆత్మ త్రయమనఁగా—నిత్యులు, ముక్తులు, బద్ధులును. త్రివిధపరిచ్ఛే దరహితమనఁగా—కాలమునుబట్టి కాని, దేశమునుబట్టికాని, వస్తువునుబట్టి కాని యింతమాత్రమని చెప్పుట కలవికాకుండుట. త్రివిధకారణ వస్తువనఁగా— నిమిత్తోపాదాన సహకారి కార ణముగా నుండుట. విశేషకటాక్షమనఁగా—సౌహార్దము. విరో ధిత్రయమనఁగా— స్వస్వాతంత్ర్యము, అన్యశేషత్వము, దేహ

త్మాభిమానము అనుపది. సుస్థత్రయమనఁగా—ఆనుషం
గము, ప్రాసంగికము, యాదృచ్ఛికము. సానుకూల్యత్రయమనఁ
గా— అద్వేషము, ఆభిముఖ్యము, సన్నంధాపణము. సమ
రసత్రయమనఁగా— శరీరమును, ధరణిని, ప్రాణమునున్న
సదాచార్యుని కైంకర్యమున వినియోగపఱచుట. అధికారిత్ర
యమనఁగా— ‘‘బహుశ్రుతానాం వృద్ధానాం బ్రాహ్మణానా
ముపాసితా’’ అన్నట్లు ఆచార్యుల గుణముల నర్థముతోగూడ
తెలిసికొని యుపాసనమన్న లయినవారు. సంప్రదాయము
నఁగా— శాస్త్రగురుపరిగృహీతమును (తిరుమంత్రము) శిష్య
గురుపరిగృహీతమును (చరమశ్లోకము) ఆచార్యరుచిపరిగృహీ
తమును (ద్వయము). పదత్రయమనఁగా—అన్యశేషత్వనివృ
త్తియును (ప్రణవము) అన్యోపాయ నివృత్తియును (నమః)
ప్రయోజనాంతరనివృత్తియును (నారాయణాయ). వీటిని గలు
గఁజేయునది. జ్ఞానత్రయమనఁగా— స్వజ్ఞానమును, ప్రాపకజ్ఞా
నమును, ప్రాప్యజ్ఞానమును. శంకాత్రయమనఁగా— విరోధి
భూయస్త్వమును, ప్రాప్యప్రాచుర్యమును, ఉపాయసంకోచము
ను. అకారత్రయమనఁగా—సర్వేశ్వరుని సౌశీల్యమును, సౌల
భ్యమును నిత్యమంగళవిగ్రహ సౌందర్యమును. ‘‘ముక్తైయమ
గర్భాంతర్వ్యక్తానరాతిమనోజ్ఞ మణివర్ణా’’ (ప్రాచీనులగు
నిత్యసూరులకు నిర్వాహకుండును, ద్వారకకు రాజైనవాఁడును
మణివంటి వర్ణముగలవాఁడును) అని సాయించియున్నారు. ప
రార్థత్రయమనఁగా—స్వరూపవిరోధి నివర్తించుటయు, సాధన
విరోధిని వర్తించుటయు, ప్రాప్యవిరోధి నివర్తించుటయును.
లోకత్రయమనఁగా— భూలోక, అంతరిక్షలోక, స్వర్గలోక

ములు. పాడ్రాయనుసంగా—శ్రీవైకుంఠభూతి యనుబదము శ్రీవైకుంఠము. సామ్యత్రయమనగా— రూపసామ్యము, గుణసామ్యము, భోగసామ్యమును. దోషత్రయమనగా— అల్పము. అస్థిరము, అభోగ్యమును, పోగొట్టటయనగా—వీటిలోనెవ్వియును లేకుండచేయుట.

శ్రీ రత్న వార.

సంగమును పోగొట్టి, ఈషణము పోగొట్టి. భాగ్యమును పోగొట్టి, యావనమునుపోగొట్టి, నాస్థిక్యమును పోగొట్టి, మరణమునుపోగొట్టి, నరకమునుపోగొట్టి, అవిద్యనుపోగొట్టి, కర్మమునుపోగొట్టి, వాసననుపోగొట్టి, తాపత్రయమును పోగొట్టి, సూక్ష్మశరీరమునుపోగొట్టి, విరజానది కావలిఒడ్డుకుగొనిపోయి, శ్రీవైకుంఠమును బొందించి, దివ్యరూపమును గలుగజేసి, సమీపప్రాప్తిని గలుగజేసి, సాయుజ్యమును గలుగజేసి, జ్ఞానమును గలుగజేసి, బలమును గలుగజేసి, ఐశ్వర్యమును గలుగజేసి, వీర్యమును గలుగజేసి, శక్తిని గలుగజేసి, తేజస్సును గలుగజేసి, దివ్యమంగళవిగ్రహసేవను గలుగజేసి, కైంకర్యమును లభింపజేయగా, ఈతండొనర్చినట్టి కైంకర్యములచేత సర్వేశ్వరునికిగల సంతోషముగని యీతండు సంతోషపడుటయే శేషత్వమువలని ప్రయోజనమని ఆచ్చాచ్ పిళ్ళగారు సాయించుదురు.

శ్రీ రత్న వార.

శ్రీయఃపతియనెడి కాలమేఘమునుండి సౌహార్దమనెడి యొకదుక్కివర్షముకురిసి, కృపయనెడిభూమియందు జీవమనెడి

యొక మొక్క మొలిచి, ఆచార్యుండనెడి ఈతండుడికి కృపయనెడి సంగమువలన జ్ఞానమనెడి తల్లిపట్టిచేరి జీవాత్మయనెడి కుమార్తె పుట్టగా, రుచియనెడి యాహారమును పెంచుకొనుచుపోయి, అభినివేశమనెడి పరిపాకము గలిగినతోడనే, పరమశేషులగు శ్రీవైష్ణవుల గోష్టినిచేర్చి, సర్వేశ్వరుండనెడి వరునిచేతిలో స్వరూపజ్ఞానమనెడి ధారపోసియివ్వగా, అతండును శేషత్వమనెడి మంత్రవాసస్సును కట్టుకొని, శేషత్వవృత్తియనెడి మంగళసూత్రమునుకట్టి, నామరూపంబులనెడి యాభరణములతో నలంకరించి, చేయి పట్టుకొనిపోయి, అధ్యవసాయమనెడి యాసనమున కూర్చుండపెట్టి ప్రాపకజ్ఞానమనెడి యగ్నిని జ్వలింపజేసి, ఉపాయాంతర త్యాగమనెడి సమిధలనుంచి, సిద్ధోపాయ స్వీకారమనెడి ప్రధానహోమముజేసి, తిరుమంత్రముతో జయాదిహోమముల నొనర్చుచు, శాస్త్రములనెడి క్లేశమును పోగొట్టి సంబంధజ్ఞానమనెడి పూర్వాహుతిచేత ప్రాప్తిప్రతిబంధకములను నిశ్శేషముగా పోగొట్టి, నిర్భరుండుగా నుండుట యనెడి యను సంధానమును గలుగజేసి, పూర్వాచార్యులనెడి బంధువులను ముందుంచుకొని, తల్లితండ్రులు కూడయుండియివ్వగా ఆళ్వారులు మృదుమధురవాక్యములతో పురుషకారము చేయగా, వాత్సల్యాది గుణయుక్తుండైన సర్వేశ్వరుండను భర్తయనెడి గౌరవము లోపము లేకుండ, దగ్గిరనుంచుకొని కాపాడుచు, త్వరయనెడి పరిపాకము కలిగినతోడనే, తాను తనయొక్క ప్రధానమహిషులతోడ గూడ అంతఃపురమునకు గొనిపోయి, అనంతమగు ఆనందముగల బంధువులతోడ (నిత్యముక్తులతో) గూడ చేర్చి మిక్కిలిసంతోషముతో నాదరించి, ప్రీతిప్రవాహమనెడి

పక్కమీదికిఁ గొనిపోయి, విషయవైలక్షణ్యమనెడి భోగోపకరణములతో సకలవిధ కైంకర్యములనెడి యనుభవములో ప్రవేశింపఁబెట్టఁగా, ఈజీవుండు ఆనందమనెడి పెద్దప్రవాహమున మునిఁగి 'నీకు నమస్కారము' అనియు, 'నీవు ఎంతశ్లాఘ్యుడవు' అనియు 'నీచేజయింపఁబడినాము' అనియు 'నీకు మంగళము కలుగు గాక' అనియును చెప్పుచుండుడు.

౪౩౪ వ వార.

భగవద్విషయము "అప్పోప్పుతై క్కప్పోప్పుతెన్నారవము తే" (అప్పటికప్పుడు తృప్తిపొందకుండునట్లు అమృతము ఊఱుచుండునది, అని సాయించినారు. "పొంగైమ్బులనుమ్ పొరియెన్నుమ్ కరుమేన్దిరియమై మూవ్వమిడ్దివ్వాయిరేయ్ పిరుకిరుతి మానాంగార మన్జళ్" (వడ్డించుచున్నట్టి శబ్దాదివిషయములనున్న అయిదు జ్ఞానేంద్రియములను కర్మేంద్రియములను పంచభూతములనున్న ఈ సంసారమునందు ఈ జీవాత్మతోఁ గలిసియున్న ప్రకృతినిన్ని మహత్త్వమునున్న అహంకారమునున్న మనస్సునున్న వీటినన్నింటినిన్ని నశింపఁజేయుమా!) అనిసాయించినట్లు, ఇరువదినాల్గు తత్త్వములతోఁ గూడియుండు శరీరమునందుండు "మూర్వమెన్బతోర్ కోయిలమైత్తు మాతవనెన్నుమ్ తెయ్వత్తై నాట్టి" (హృదయమనెడి కోవిలలో మాధవుండనెడి భగవంతుని ప్రతిష్ఠచేసి) అన్నట్లు హృదయమనెడికోవిలయొక్కమధ్యమండపమున ఇరువదియారవవాఁడగు సర్వేశ్వరుని వేంచేపుచేసి, అనన్యార్హుండై, అనన్యశరణుండై, అనన్యభోగుఁడై, జ్ఞానానందియై, యిరువదియేడవవాఁడగు ఈయాత్మతిరువారాధనము చేయునట్టి సర్వేశ్వరునికిన్ని పరమపదము

నచ్చును. వ్యూహము పరమపదవాసులకే యుపయోగము. అవతారము అవతారకాలమున నున్నట్టివారికే యుపయోగము అర్చావతారమో, దివ్యదేశములయం దెల్లప్పుడును దగ్గఱ సమర్పించుచుండుటకు వీలులేకుండుటచేతను, ఈనరునికి ఎల్లప్పుడును ఆశ్రయించియుండుటకు అనుకూలమైనట్టిది. అంతర్యామిస్వామే కదా! ఈ జీవునికొరకైమే వేంచేసియున్నట్టి తాళ్వు కదా! ఇది! అన్ని తావులకంటెను ఈ తావునే కదా సర్వేశ్వరుండు మిక్కిలి ప్రేమించియుండును.

అది యెట్లనిన, "అన్దామత్తమ్బు శెయ్దెన్నా విశేరమ్మా" (పరమపద వాసులయెడలఁ జూపునట్టి ప్రీతిని నాయొక్కనియందే చూపించుచు నాహృదయమున వేంచేసియున్నట్టి స్వామి) అనియు, "పనిక్కడవిల్ పల్లికోడైప్పుక విట్టోడినార్నేన్ మనక్కడలిల్ వాళ్వవల్లమాయమణాళనమ్బి" (చల్లనిక్షీరాబ్ధియందు పవ్వళించుటను మరచి అతిశ్రద్ధతముగా పరుగిడివచ్చి నామనస్సనెడి సముద్రమునందు నిత్యవాసముజేయువాడై యాశ్చర్యశక్తిగలవాడును, పెరియపిరాట్టికి వల్లభుండును, పరిపూర్ణుండునగు సర్వేశ్వరుఁడు) అనియు, "విల్లార్ శక్తెన్దుత్తుళ్" (భగవంతుఁడు నామనస్సులో నున్నట్టివాఁడు) అనియు, "కణ్ణన్ మనత్తుళ్ళే నిఱ్కుమ్" (సర్వేశ్వరుండు నామనస్సునందుండును) అనియు, "తిరుమాలిరుంజోలై ప్పాఱప్పే యుయ్త్తిట్ట పిరానిన్ట వన్ద ఇరుప్పే నెన్నెన్నెఞ్జునియ్త్తెయప్పుగుమ్" (తిరుమాలిరుంజోలై మలయని తానువసించునట్టి దివ్యదేశమును వేఱొకనిసంతమాత్రమున నామనస్సులోఁ ప్రవేశించి యంతటను నిండియున్నాడు, అనియు, "నిఱ్పతు మిరుప్పతుమ్ కిడప్పతుమ్ ఎన్నెఞ్జుళ్ళే" (నా

మనస్సులో నిలుపుకొనుము కూర్చుండుము పండుకొనును, అని యును సాయించియున్నాను.

ఈ తావున నున్నప్పుడు తాను వొంటరిగానే యున్నాడా? యని యడిగితివేని, ''అరవిందప్పానైయుమ్ తాను మకమ్బడి వన్దుపుకున్ద్రు'' (పిరాట్టితోగూడ చేరియుండినవాడై తాను నాలోపలవచ్చి ప్రవేశించి) అన్నట్లు పిరాట్టులతోను పరిజనముతోనున్న గూడియుండునట్టి సర్వేశ్వరునికి యాయం తకాళోపాసకుండు తిరువారాధనచేయుట యెట్లనగా—

''బ్రాహ్మేముహూర్తే చోత్థాయ'' అన్నట్లు అన్నింటికంటెను ఉత్తమమైనట్టి కాలమగు బ్రాహ్మ్యముహూర్తమున నిద్రలేచి, ''ఆత్మనోహితం'' అన్నట్లు జ్ఞాననది రేవులో తీర్థమూడి ఆరేవులోనే ఒక బిందెడుతీర్థము గొనివచ్చి గురుపరంపర ననుసంధించుకొనుచు కోయిలలోనికివచ్చి, అన్యశేషత్వనివృత్తిపూర్వకముగ అనన్యార్హశేషత్వమును అనుసంధించుకొనుచు దండమునమర్పించి ''ఉయ్ త్తుణర్వెన్నుమ్ ఒళికొళ్ వళక్కెన్ఱి'' (విచారించిన జ్ఞానమనెడి దీపమునుబెట్టి) అన్నట్లు అనన్యశరణత్వాను సంధానరూపమగు దీపారాధననుచేసి, అనన్యభోగ్యత్వాను సంధానముచే ప్రయోజనాంతరమనెడి మురికిని కడిగివేసి, సంబంధజ్ఞానాను సంధానముతో పాదప్రక్షాళనముచేసి, ''అన్బినాల్ ఞాననీర్ కొండాట్టువ నడియెనేనే'' (పిరాట్టినిజూచిన ప్రీతివలనవచ్చి కిష్కింధాపురమున తనశ్రీపాదములను సేవించుటకనుకూలముగ వేంచేసియున్నట్టి వానికి) అని సాయించినట్లు, తిరుమంజనముచేసి, ''నాక పట్టాడియుమ్ తే'' (ఉజ్జ్వలమైనట్టి పీతాంబరమున్ను ఆశ్రీసూ కీయే) అని సాయి

చినట్లు, వాక్కుతో నుచ్చరించుటచే వస్త్రములను ధరింపఁజేసి, ‘‘పూశుఞ్ శాన్దెన్నెజ్జమే’’ (నామనస్సే పూసుకొనునట్టి చందనము) అని సాయించినట్లు, మానసికాను సంధానమువలన చందనము సమర్పించి. ‘‘తేశమాన వణికలను మెయ్ కైకూప్పు చ్చెయ్ కైయే’’ (చేతులజోడించి నమస్కరించుటయే తేజస్సు కలదై అలంకరింపఁబడినట్టి ఆభరణముగానున్నది) అనిసాయించినట్లు పరిశుద్ధమగు అంజలితో ఆభరణముల నలంకరించి, ‘‘వాడాతమలర్’’ (వాడిపోని పుష్పములు) అనియు, ‘‘విణ్ణు వాడామలర్’’ (దివ్యములై వాడిపోని పుష్పములు) అనియు, ‘‘ఇనమల రెట్టునిట్టు’’ (పుష్పాంజలితో దండమును సమర్పించుదురు) అనియును చెప్పియున్నట్టి యానుకూల్యముతో తిరుమాలను సమర్పించి, ‘‘పూవియఱ్ఱుకైయుమ్ విళక్కుమ్ శాన్దముమ్ నీరుమ్ మలిన్దుమేవిత్తొళుమడియార్’’ (పరిమళించుచున్నట్టి ధూపమును, దీపమునుగంధమును తీర్థమునున్నుగొని వచ్చి సమర్పించి ప్రీతితోదండమునమర్పించునట్టిదాసులు) అనెడి యనుసంధానముతో ధూపమును సమర్పించి, ‘‘మూడువిడా తెఱ్ఱమనమ్ పాడుమెన్నా ఆడుమ్ ఎనఞ్చమ్’’ (నామనస్సు వాని నెన్నఁడును విడువక ధ్యానించుచున్నందున పాడుచు ఆడుచుండును) అని సాయించినట్లు భక్తిమూలముగ నృత్తగీతవాద్యములను తృప్తికరముగా నొనర్చి, కర్తృత్వ నివృత్తి పూర్వకమగు అనుసంధానమువలన ‘‘అహమన్నం’’ అన్నట్లు వానికి భోగ్యముగా నగునట్లుచేసి, ‘‘అహమన్నాదః’’ అన్నట్లు తానున్ను భుజించి, ‘‘ఎమ్బెరుమాఱ్ తాళ్ తొళువారెప్పొళుదుమెఱ్ మనత్తే యిరుక్కిన్ఱారే’’ (సర్వేశ్వరునికి దండము సమ

ర్పించునట్టి భాగవతులు సదా నామనస్సులోనే యుండియు న్నారు) అని సాయించినట్లు ఈ విషయను ఉపదేశించుటచే యాచాగ్యండొనర్చినట్టి యుపకారమును స్మరించుకొనుచు తిరువారాధనను ముగించునది. ఇరునది నలుగురిలో (తత్వము లలో) అయిదుగురు (ఇంద్రియములు) ప్రధానులు. ఈ యయి దుగుతితో జేరియుండని వారికిగల యైశ్వర్యమే యిట్టి భగవ దారాధనమని యెఱుంగునది. ఈ యయిదుగుతితో జేరియుం డనట్టి వారికి ఇట్టిజ్ఞానదృష్టి యుండజాలదు.

శ్రీ 3గి వ వార్త.

శ్రీ నమ్మాళ్వారులు మనస్సు కలవరపడి యున్నప్పు డును, మనస్సు తేటగా నున్నప్పుడును, అహంకారము అతిశ యించి యున్నప్పుడును ఎల్లప్పుడును భేదము లేకుండ, మిధునము ను (పెరుమాళ్లు పిరాట్టి) గుతించి తప్ప, నోరతెరిచి చెప్పియుం డరు. అది యెట్లనిన,

మనస్సు కలవరపడి యున్నప్పుడు, "శిన్దైకలఙ్గి తిరుమా లైత్తాళిణైప్ప" మనస్సు కలవరపడి ఓ శ్రీయఃపతీ! అని పిలు చును) అని సాయించియున్నారు.

మనస్సు తేటగా నున్నప్పుడు "తిరుమాల్ నాన్ముగన్ శెయ్యుడైయా నెన్రివర్కళ్ ఎన్చెరుమాత్తనైయ్యై యారరికి ఆవార్" (శ్రీయఃపతి బ్రహ్మ మహేశ్వరులలో సర్వేశ్వరుని మహిమ నెఱింగియున్న వారెవ్వరు) అని సాయించుదురు.

అహంకారము అతిశయించియున్నప్పుడు "తిరుమాల్ తన్నైయొళిన్ఱ పిఱ్కు శ్రీవరమ్ తీవినై" (శ్రీయఃపతిని యాశ్రయించి

యున్నట్టి మాకుపాపము లెట్లు రాగలవు) అని సాయించుదురు.

ఆశ్రయణోన్ముఖు లయినప్పుడు, 'అడిమైశెయ్ వార్ తిరుమూలుక్కే' (శ్రీయఃపతికే క్షేంకర్యమొనర్చినది) అని సాయించుదురు.

౪౩ఉ వ వా ర్త.

సర్వేశ్వరుండు తిరుమంగైయాళ్వారులను వశపఱిచు కొనుటకు ఉపాయంబెద్దియని యోచించి, "వీరు విషయాం తరపరులగుటంజేసి వీరికి శాస్త్రమునుజూపించియొప్పింపజాలము. వీరు విషయాంతరములలోఁ బ్రవేశించునప్పుడు ఇది విలక్షణము అది విలక్షణము కాదనియును యెఱుంగరు. అయితే బాహ్యాభ్యంతరముల యందుండుచాటిని యెఱింగినట్టివారైయున్నారు. ఇంతియే. దీనిని హేతువుగాఁగొని మనలను సేవించునట్లుచేసితిమేని, వీరిని వాటినుండి తొలగింప వచ్చుననుకొని తన యొక్క దివ్యమంగళ విగ్రహసౌందర్యమును జూపింపఁగా, దానియందు ప్రీతిగలవారై ఆర్చావతారముతప్ప అంతకుపైని యెద్దియును తెలియనివారగునట్లు దానియందే ప్రీతిగలవారైయుండిరి.

౪౩౭ వ వా ర్త.

సర్వేశ్వరుండు నమ్మాళ్వారులకు తన స్వరూపమును జూపించి అంగీకరించినవాడాయెను. కావున వారికంతయును పరత్వమునందే కలదు. తిరుమంగై యాళ్వారులకో, అంత యును అర్చావతారమునందు కలదు. అది యెట్లనిన,

వాసు దండమునసమర్పించునది "కణ్ణ విణ్ణారై" అని సర్వేశ్వరుని శ్రీవైకుంఠము. వీరు దండము సమర్పించునది

"కణ్ణపురం తొళుదాళ్" అని తిరుక్కణ్ణపురమునందు వేంచేసియున్నట్టి పెరుమాళ్ళకు. వారుదూతలను పంపునది "వీళుమ్ శిరకాల్ పరిత్తి విణ్ణాడునుళ్ళిక్కిళిత్తు" అని పరపదమున వేంచేసియుండు శ్రీమన్నారాయణునికి. వీరు దూతలను పంపు నది "శెంగాలమడనారాయిన్ శెన్రుతిరుక్కణ్ణపురం' అనితిరుక్కణ్ణ పురమను దివ్యదేశమున వేంచేసియున్నట్టి పెరుమాళ్ళకు. వారు మడలనఁబడు సాహసకృత్యములు నొనర్చుదునని భయపెట్టుట యనుగది "శేణుయర్ వాన త్తిరుక్కుమ తేవపిరాట్ తనై నకు తిరియాయ్ మడులూర్తుమ్' అని నిత్యసూరులకు నిర్వాహ కుండై పరమపదమున వేంచేసి యున్నట్టి పెరుమాళ్లను వీరో "శీరార్ కణ్ణపురమొళియ పూరాతొళైయే' అని తిరుక్కణ్ణ పురమున వేంచేసియున్నట్టి పెరుమాళ్ల విషయమున మడలనఁ బడు సాహసకృత్యముల నాచరించెదనందురు. వారు గాజులను విడిచిపెట్టునది "విణ్ణార్ తొళవేశరికిన్రన శంగమ్" (పరమాకాశ మునం దున్నట్టి పరమపదమునకు దండము సమర్పించి యాశ్రయించినప్పుడే గాజులు విడిపోయినవి) అని. వీరు గాజులువిడిచి పెట్టునది "తిరుక్కణ్ణపుర త్తుత్తైయుమ్ విరైయెమ్ మత్త పెరుమాను క్కిళ్ళైనెఞ్ వరివళై" (తిరుక్కణ్ణపురమున నిత్యవాసము చేయు వాఁడును, గోవర్ధన పర్వతమునెత్తిన స్వామికి నాసుందరమైనట్టి గాజులను సమర్పించితిని) అని. వీరుతలంచునది "మానవైకున్దమ్ కాణ్బతర్కున్ మనమేకమెణ్ణుమ్" శ్లాఘ్యమైనట్టి శ్రీవై కుంఠమును సేవింపవలయునని. వీరు తలంచునది. "కణ్ణపురం తొళుమ్ కార్కడల్ వణ్ణర్ మేలెణ్ణుమ్" అని (తిరుక్కణ్ణ పురమునన్నుండుభక్తులు దండమునమర్పించునట్టి పెరుమాళ్లకు.

వారు ప్రేమించునటి ''అస్మిన్ పేరిన్బ్రతీయరో డిరు స్తమై'' అన్నట్లు అంతములేని సానందముగల నిత్యసూరులతోగూడి యుండునట్టి పరమపదనాథుని. వీరు ప్రేమించునది ''అన్దరజ్గళ్ కాట్టినాయ్ కణ్ణపురత్తుఱై యమ్మానే'' అన్నట్లు తిరుక్కణ్ణపురమునందు వేంచేసియున్నట్టి పెరుమాళ్ళను. వారికి జ్ఞానము నొసంగినవాడు ''ఏన త్తిరువాయిడ్నపిఱాక్'' అన్నట్లు (ప్రళయకాలమునందు మహావరాహావతారంబెత్తి పట్టు విడిపించిన ఉపకారకుండగు స్వామి). వీరికి జ్ఞానమునొసంగినట్టి వాడు ''వయలాలి మణవాళక్'' అన్నట్లు (తోపులతో''గూడియుండు తిరువాలియను దివ్యదేశమునందు వేంచేసియున్నట్టి పెరుమాళ్లు). వారికి శేషి ''ఒరుమూతెయ్వమ్ మణ్ణుడైయ మోయామే'' అన్నట్లు (శ్రీమన్నారాయణుని తెన్న ఒక క్షుద్రదేవతను ఆశ్రయించుదుమా ?) అని చెప్పఁబడినట్టి జగత్కారణ వస్తువు. వీరికి శేషి ''అరఙ్గనగరప్పా మణియేనిని నిన్నరుళ్ల తెనక్కు'' (ఓ రంగనాథా! నీవుతప్ప నాకు వేఱొక్కరక్షకుండు లేడు) అన్నట్లు శ్రీరంగనాథుండు. వారికి ఉపాయము ''అన్నలనుడై యొరునవై నణుకిసమ్మానామే' (అకల్యాణగుణములుగల యద్వితీయుండగు సర్వేశ్వరుని మనము పొందితిమి) అన్నట్టి పరమపదవాసుఁడు. వీరికి యుపాయము ''కురుఙ్గుడిక్కే యెన్నయుమ్ త్తిశైమిక్'' (తిరుక్కురుం గుడియను దివ్యదేశమునకు నన్ను గొనిపోవుదురు గాక) అన్నట్టి తిరుక్కుఱింగుడియందు వేంచేసియున్నట్టి పెరుమాళ్లు.

—ఈ రకము వార్త.—

సర్వేశ్వరుని శ్రీపాదములు శేషియై, ఉపాయమై ఉపే

యమై, బాధకమై సర్వరక్షకములై యుండగలవు. అది యెట్లనిన, ‘‘తుయరజుశుడరడి తొళుతెళ్ళు న్మనవే’’ (ఆశ్రితుల దుఃఖములను పోగొట్టునట్లు ప్రకాశించుచున్న భగవంతుని శ్రీపాదములకు ఓమనస్సా! నమస్కరింపుము!) అనుతావున శేషిత్వము చెప్పబడినది. ‘‘ఆ తెనక్కు నిన్ పాతమే శరణాకత్తు న్దొళిన్దాయ్’’ (నీ శ్రీపాదములనే ఉపాయముగా నొసంగియున్నావు) అనుతావున ఉపాయత్వము తెలుపబడినది ‘‘కోలమామెన్ శెన్నిక్కు ఉన్ కమలన్నమక్కు నైకళే’’ (నీయొక్క పాదపద్మములు నాశిరస్సుకు అలంకారమైయుండును) అనుతావున ఉపేయత్వము తెలుపబడినది. ‘‘అళిత్తాయ్ ఉన్ తిరువడియాల్’’ (నీ శ్రీపాదముతో రాక్షసస్త్రీని తన్నివేసినావు) అనుతావున బాధకత్వము తెలుపబడినది. ‘‘ఊర్న్దశకటముతైత్త పాతత్తన్’’ (దొర్లుచు పైకివచ్చిన శకటాసురుని తన్నినట్టి శ్రీపాదములుగలవాడు) అనుతావున సర్వరక్షకత్వము తెలుపబడినది.

సర్వేశ్వరుని దివ్యమంగళవిగ్రహము ప్రీతిని గలుగజేయునట్టిదియు, ఉపాయమును, ఉపేయమును, శేషియును, బాధకముగాను నుండగలదు. అదియెట్లనిన, ‘‘కారార్ తిరుమేని కణ్డతువే కారణమా’’ (శ్యామవర్ణముగల శరీరమును చూచిన కారణమున) అనిప్రీతిని గలుగజేయునదిగాను తెలుపబడినది.

‘‘వణ్ణమరుళ్ కొణ్డాన్’’ (దివ్యమంగళవిగ్రహమే కృపచేయునట్టిది) అనుతావున ఉపాయత్వము తెలుపబడినది ‘‘కాతల్ కడల్ పుడయ విరవిత్తకారమర్ మేని’’ (ప్రీతిని సంపూర్ణ

ముగా గలుగఁజేసెడి శ్యామవర్ణముగల శరీరము) అనుతా వున ఉపేయత్వము తెలుపఁబడినది. ''ఎమ్మణ్ణల్ పణ్ణమే యన్ని వాయ్ ఉరైయాతు'' (సముద్రమువలెనే నీలవర్ణముగల స్వామిని తప్ప వేరొక్కనిని నావాక్కు చెప్పదు) అనుతావున శేషిత్వము తెలుపఁబడినది ''శిపనొడుపిరమక్ వణ్ణిరుమడన్ది శేర్తిరువాకమ్ ఎన్నావియిరుమ్'' (సుప్రసన్నతోఁగూడ బ్రహ్మశ్రీదేవి వీఁతోఁగూడ సౌశీల్యసమృద్ధిగల దివ్యమంగళ విగ్రహము నా ప్రాణములను బద్ధులుచేయుచున్నది) అనుతావున బాధకత్వము తెలుపఁబడినది.

అధరోష్ఠ్యమున్న, ధారకమై, శేషియై, ప్రాప్యమై, భోగ్యమై, బాధకమై యుండగలదు. అది యెట్లనిన, ''అముత వాయిలూఱియ సీర్తార్ కొణర్న్ద పులరామే పఱుక్కియిలైపై ఎనిక్కరే'' (అమృతమువలెనే భోగ్యమైనట్టి నాయధరమునందు ఊరిన నీరు ఎండిపోకుండునట్లు నాయాయాసమును పోగొట్టుడు) అనుతావున ధారకత్వము తెలుపఁబడినది.

''ఏవళవాయ్ మఱునలుమ్ కాణ్బేమ్తొళి'' (ఓచెలి సర్వేశ్వరుని యధరోష్ఠ్యమును చిరునవ్వును సేవించుదమురా) అనుటచే ప్రాప్యత్వము తెలుపఁబడినది ''కనియిరున్దనైయ శెవ్వాయ్'' (దొండపండువలెనే మనోహరమైయుండునట్టి యధరోష్ఠ్యము) అనుటచే భోగ్యత్వము తెలుపఁబడినది ''ముఱువలెన తావియడుమ్'' (చిరునవ్వు ప్రాణములను బాధించుచున్నది) అనుటచే బాధకత్వము తెలుపఁబడినది.

తిరునేత్రములును రక్షకములై శేషియై, ఉపాయమై, ఉపేయంబై, బాధకంబై యుండగలవు. అది యెట్లనిన, ''ఉయి

తెక్కల్లామ్ తాయాయళిక్కిన్నతణ్ణామరైక్కణ్ణన్" (సమస్త ప్రాణులను కన్నతల్లివలెనే చల్లగ కటాక్షించునట్టి పుండరీకాక్షుండా!) అనుటచే రక్షకత్వము తెలుపఁబడినది. "అవైత్తులగ ముడైయ వగవిన్దలోశ్శై" (సకలలోకములనున్ను కలిగియుండు కమలాక్షుని) అనుటచే శేషిత్వము తెలుపఁబడినది. "అమలజ్జాకవిళ్ళిక్కుమ్" (నాదోషములు పోవునట్లు కటాక్షించును) అనుటచే ఉపాయత్వము తెలుపఁబడినది. "తామరైక్కణ్ణిళుక్కుత్ తుయిర్న్ద" (విషయాంతరములను విడిచి పద్మముల వంటి నేత్రములయందు ప్రీతిగలదియై) అనుటచే ఉపేయత్వము తెలుపఁబడినది. "తామరైక్కణ్కళ్ కొణ్డ్రుర్తియాలో" (పద్మములవంటి నేత్రములతో జూచి బాధించుచున్నావు) అనుటచే బాధకత్వము తెలుపఁబడినది.

ఇరవై వ వార్త.

తిరునామము పావనంబై, ధారకంబై, భోగ్యంబై, బాధకంబై యుండగలదు. అది యెట్లనిన, "తామోదరనై వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క తీయినిరైతూశాకుమ్" (దామోదరుని వాక్కుతో స్తుతించి మనస్సుతో ధ్యానించితిమేని పాపములన్నియును నశించిపోవును) అనుటచే పావనత్వము తెలుపఁబడినది. "కోవిన్ద గుణమ్పాడి అవికాల్ నిరుప్పోమ్" (గోవిందుని గుణములను కీర్తించుటచే ప్రాణములను ధరించియుందును) అనుటచే ధారకత్వము తెలుపఁబడినది. "ఆయర్ తమ్కొళున్దే యెన్నమిచ్చువై" (గొల్లలకును గోవులకును నియామకుండైనట్టివాఁడా! అని యనుభవించునట్టి రసమును వదలి) అనుటచే భోగ్యత తెలుపఁబడినది. "కణ్ణనామమే కుళ్ళుటికొళ్"

స్టీర్' ((శీకృష్ణుని నామమునేచెప్పి చంపితిరి) అనుటచే బాధక త్వము తెలుపఁబడినది.

కిరీటమున్ను పావనమై, శేషియై, రక్షకమై, భోగ్యమై ధారకమై యుండును. అది యెట్లనిన, 'కెడుమిడరాయ వెల్లామ్ కేశవా వెన్న' (కేశవా! అని చెప్పినంతమాత్రమున దోషము లన్నియును నశించును) అనుటచే పావనత్వము తెలుపఁబడి నది. 'తున్నుకుఱ్ఱక్కునిఱ తెన్నుణ్ణియే' (దట్టముగానున్న తల వెంట్రుకలు గల నీలమేఘశ్యాముండగు నా స్వామి) అనుటచే రక్షకత్వము తెలుపఁబడినది. 'మూవులకమ్ తొళుదేత్తుమ్ శీర్' (మూడులోకములును ఆశ్రయించి స్తోత్రము చేయఁదగినట్టి సౌందర్యము గల శ్రీపాదములు గలవాఁడా!) అనుటచే శేషి త్వము తెలుపఁబడినది. 'పూన్దుళాయ్ముడి' (సుందరమైన తులసిమాలచే అలంకరింపఁబడినట్టి కిరీటము గలవాఁడు) అను టచే భోగ్యత్వము తెలుపఁబడినది. 'శుడర్ముడిక్కే యొత్తిమై కొణ్డతుళ్ళమ్' (మూడులోకములను వ్యాపించియున్న తేజస్సు గల కిరీటమునందే నామనస్సు అధీనమైయున్నది) అనుటచే బాధకత్వము తెలుపఁబడినది.

శరం వ వార్త.

పచ్చమామలైపోల్ మేని = మంచి పచ్చల పర్వతము వంటి దివ్యమంగళ విగ్రహము అని చెప్పినది యెందువలన ననఁగా—ఒక్కరు యేర్పాటుచేసినది కానందుననను, అన్నిం టికంటెను గొప్పది యగుటంజేసియును. తానే యన్నింటిని ధరించియుండుటం జేసియును, దీనితో సంబంధించినట్టివారు అంతటనున్న తెలియపచ్చునట్టివాఁడై యుండుటంజేసియును,

ఒక్కరిచేతనున్ను కొనిపోవుట కశక్యమైనది మైనందుననున్ను, దీనితో సంబంధించినట్టి వారికి సర్వభోగములున్ను దీనిలో నుండుటంజేసియును, పోవుటయు, వచ్చుటయును లేకుండుటం జేసియును, సంసారమునుండి భయపడినట్టి వానికి శరణుజొచ్చు నట్టి తావగుటంజేసియు నని యెఱుంగునది.

(కడలేయు మొప్పార్" = సముద్రమును పోలియుండు వాఁడు అని సాయించుటకు హేతువేమనఁగా— అన్నింటిని పోషించుచుండుటంజేసియు, లోతున్ను వైశాల్యమున్ను అం తులేకుండ యుండుటంజేసియు, నిర్జీవపదార్థములను తనలోప లనుంచుకొనకుండుటంజేసియు, స్వశక్తివలన లోపలికిపోవుట కశక్యమగుటంజేసియు, తాను స్వాధీనపఱచుకొని యుపయోగ వఱచుకొనుటకు అశక్యమైనదిగా నుండుటంజేసియు, భక్తు లకు మాటమాత్రమున ఉపయోగపఱచుకొనుటకు శక్యమై యుండుటంజేసియు, నేత్రానందకరమై యుండుటంజేసియు నని యెఱుంగునది.

(కార్మ్ఖిల్ = నీలమేఘశ్యాముండని పేర్కొనుటకు హేతువేమనఁగా— కండ్లతోఁ జూచినమాత్రమున తాపముఁ బోగొట్టుటంజేసియు, అంతటను సమానముగా వర్షించునప్పు డు దానికిగాను తానొక ప్రయోజనము నపేక్షింపకుండుట వలనను, తనవలన నుపకారముఁగొనినట్టి వానినుండి ప్రత్యుప కారము నపేక్షింపకుండుటవలనను, ఎల్లకాలమునుఁపకరించు టకు అవకాశము చిక్కనంతన ఒళ్లు పాలిపోయి యుండుటం జేసియు నని యెఱుంగునది.

ఎణ్ణుమ్ పొన్నుచువాయ్= సువర్ణమయమగు శరీరము గలవాఁడని పాయించినది యెందువలనఁగా—నిత్యనైయుం డుటంజేసియు, అందఱిచేతను గౌరవింపఁబడునట్టిది యగుటంజేసియు, అతిశయముగలది యగుటంజేసియు, ఉన్నదంచె ప్రాణమును ధరించియుండుటంచేసియు, దానిఁగలవాఁడు తలఁచినట్లు చేయుటకు సమర్థుండగుటంజేసియు, అట్టివానికి కోరినవాటి నన్నింటిని యిమ్మనఁబట్టిది యగుటంజేసియు, అలంకారమగుటం జేసియు, [illegible] యుండుట జేసియు, [illegible] దీనిఁగలవానిని అందఱును ఆశ్రయించుటంజేసియు నని యెఱుంగునది.

అన్దిమూన్ఱు మనలోమ్బుమ్=మూఁడుసంధ్యలయందును హోమము చేయఁబడునట్టి యగ్నులెవ్వియనఁగా— కామాగ్ని, కోపాగ్ని, జాఠరాగ్ని.

విణ్ణుళారిలుమ్ శీరియర్ = నిత్యసూరుల కంచెనున్న గొప్పవారనఁగా—గొడ్డలికంచెనున్న చాకు పదునుగలదిగా నుండుననుట.

ఎన్పిళైక్కాళ్ తిరువడియిన్ తకవినుక్కు = నీయెుక్క మనస్సు నొచ్చుకొనునట్లు ఏమితప్పుచేసితిననియడుగుమా! అనఁగా అణువగు ఈ యాత్మయందుండు పాపము విభువగు సర్వేశ్వరుని కృపయెుక్క యెదుట నిల్వనగునా! అని భావము.

ఒక సమయమున నంబిళ్ళగారు బ్రహ్మదేశమునందు వేంచేసియుండఁగా, శ్రీరంగము వెళ్ళలారు వారిని సేవించుటకై

వచ్చి ‘కులందరుం’ అను పాఠురముయొక్క మొదటి పదము యొక్క అర్థమును పాయింపవలయునని విన్నవించిరి. మొరటు తనముతో నుండునట్టి నన్ను నంబూరివంశమునకు శేవభూతుని గాఁ జేసినట్టి కులము నిచ్చుననుట ఆపదముయొక్క యర్థమని విన్నవించిరి.

ఎఱముడివుకాణాతే యెన్నుళ్కలర్దాఁ = నాయొక్క నాశమును చూడక నాలో బ్రవేశించినట్టి వాఁడనఁగా—నా యొక్క [illegible] ప్రవేశించినాడు. ఆరంభించినట్టి యుపాయానుష్ఠానము ముగింపకముం దేనాలోఁ బ్రవేశించినాడు వేయించినపెనలు విత్తనాలకు ఉపయోగపడనట్లు, ఆత్మానుభ ములో (కైవల్యములో) పడి నశింపకుండునట్లు నాలోఁబ్రవేశించి నాఁడు. నా యహంకారమును గమనింపక వంశమునుబట్టయే యంగీకరించినాడు. అపరిచ్ఛేద్యుండగు తనను నేనుఅనుభవించు నట్లు, అణుస్వరూపుండగు నన్ను అనుభవించినాడుఅనియర్థము.

నానావిధనరకంపుకుం పావంనానేశెయ్ తేఁ=నానావిధ ములగు నరకములలోఁబడి యుండుటకు హేతుభూతములగు పాపములను నేనా? చేసినాను? ‘తేన వినా తృణాగ్రమపిచలతి’ (భగవంతుని నియమనములేనట్లయిన, గడ్డిపాచయైనను చలిం పదు) అన్నట్లునీవేచేసి నామీదపెట్టవచ్చునా? అని చెప్పనగు అంతులేని నెపముపెట్టుదురు. ఇంతియేకదా! నేనుచేసినదియేమి? నరికెళ్ళపాము బురదలోపడి యల్లాడునట్లు, వానికి మనోహర మైనట్టి యీయాత్మవస్తువు సంసారములోపడియిట్లు అనర్థపడు చున్నది. నేనేచేసినాను అహంకారము నొక్కటినైననుచేసితిని.

౨౯ వరంగవార్త. ౨౯

[1]ఒక చిన్నగుంటలో నీళ్లు నిలిచినట్లయిన, యేవియో కొన్ని చిన్నచిన్నజంతువులకు మాత్రమే యుపయోగపడును. వీరనారాయణప్రభునందుండు చెరువులో నీళ్లునిలిచినట్లయిన లోకమంతకునుడుపయోగపడునని శ్రీమున్నాధమునుఁడు సాయించుచుండును. వారు ఈయర్థమును [illegible] నిశ్చయించిరి. [illegible] యాశ్చర్యవందారులకు శ్రీరామానుజులవారు ఏకలవ్యులు కారా? యని ఎంబారులు సాయించినారు [4]విత్తనాలకు ఉపయోగపడునట్టి కాయపిండెగా నున్న

---

(1) జ్ఞానమనునది యొకసామాన్యునివద్ద యున్నట్లయిన, ఆదియెవ్వరికో కొందఱికి మాత్రముడుపయోగపడగలదు వ్యాపకులయినట్టిశ్రీరామానుజులవారివంటి వారియొద్దయున్నట్లయిన ఆది యనేకులకుడుపయోగపడునని భావము.

(2) శ్రీరామానుజులవారు ఈసిద్ధాంతమును బొగుపఱిచినచో, నదిచాలపడునని యాళవందారుల యభిప్రాయము.

(3) ద్రోణాచార్యుండు ఏకలవ్యుండను కిరాతునికి అస్త్రవిద్యను నేర్పింపనందునవాఁడు ద్రోణాచార్యుని ప్రతిమను పెట్టుకొని దానిని ఉపాసించి అస్త్రవిద్యను గ్రహించినట్లు, శ్రీరామానుజులవారును శ్రీయాళవందారుల చరమ దేహమును కటాక్షించి యున్నందున దానినిఁడుపాసించుచు, వారికిఁ దెలిసియుండునట్టి యంతరంగార్థంబుల నన్నింటిని గ్రహింపగలరని యభిప్రాయము.

(4) శ్రీరామానుజులవారు సిద్ధాంతప్రవర్తకులు కాఁబోవుదురను విషయము పూర్వమున్నతనమునందే తెలియవచ్చుచున్నదని పెరియనంబిగారియభిప్రాయము

ప్పుడే తెలియునని పెరియనంబి సాయించినారు [1]ఇదియును ఒక తిరువవతారమే యని తిరుమాలై యాండానుగారు సాయించి నారు. [2]మీతోకూడ నుండువారిలో నొక్కరు నిత్యసూరులలో నొక్కరని బ్రహ్మరాక్షసి చెప్పినది. [3]నాయొక్క తిరువనంద పురము నాకు ఎదురుగానే వచ్చినదని తెయ్వవారి యాండా నుగారు విన్నవించిరి. ఊరిలోకి వెళ్ళివచ్చెదనని తిరుకోట్టి

---

(1) తిరుమలై యాండానుగారివద్ద శ్రీరామానుజులవారు తిరువాయ్ మొళి యర్థమును గ్రహించునప్పుడు వారుచెప్పిన యర్థముకుపైగా వేఱొక యర్థమును శ్రీరామానుజులవారు చెప్పగా, నందులకు తిరుమలనంబి గారుకోపగించుకొని తిరువాయ్ మొళి యర్థమును తెలుపుటనుమానివేసిరి. ఈసంగతిని తిరుకోట్టియూరునంబిగారువిని కాంచీపూర్ణవద్ద శ్రీకృష్ణుండు చదువు కొనినట్లు నుమీ మీవద్ద శ్రీరామానుజులవారు తిరువాయ్ మొళి యర్థమును తెలుసుకొనుటయని చెప్పగా,విని యంతట తిరుమల నంబిగారు ఇదియును ఒక యవతారముగానున్నదని శ్రీరామానుజుల వారిని గుఱించి చెప్పినవారయిరి.

(2) రాజు కూతురిని పట్టుకొని నట్టి బ్రహ్మరక్షస్సును యాదవ ప్రకాశుండు పొమ్మనగా, నది నీవు పొమ్మంటె నేను పోను మీశిష్యు లలో నొక్కరు (శ్రీరామానుజులవారు)నిత్యసూరులలో నొక్కరు. వారు పొమ్మనమంటె పోతానని చెప్పెను.

(3) శ్రీయాళవందారులు తిరువనందపురము యాత్రకు వేంచేసినప్పుడు తెయ్వవారి యాండానను వారిని మఠములోనుంచిపోగా, వారు శ్రీయా ళవందారులను విడిచి ధరించి యుండజాలక కృశించిపోయి, వారిని సేవిం చుటకై తిరువనందపురమునకు ప్రయాణమైపోయి శ్రీయాళవందారులు తిరిగివచ్చుచుండగా తిరువనందపురము ఊరిచెటవారిని యెదురొక్కనిరి.అం తట ఆళవందారు ఆండానుగారితో తిరువనందపురము పెరుమాళ్లను సే

యూర్‌నంబి సాయించినారు. [1]పెరుమాళ్లకు శరణమనువిషయము నున్ను తెలిసికొనియుండలేదు. ఆళవందారులు శరణమనియును తెలిసికొనియుండలేదు, కావున మేమువేమిచేయగలమని పెరియ నంబిగారు సాయించుచుండిరి. నాకుండు కున్నట్టి ద్రవ్యమునం తయును పెరుకొనుటకైయా? యీలాగు చేసినారు అని ఆ ళ్వార్ తిరువరంగపెరుమాళరయరుగారు సాయించినారు. [2]అభయహస్తముకంటెనున్ను ఆచానహస్తము మంచిదనిఅమ్మంగి యమ్మాళుగారు సాయించుచుండిరి, బలవంతుండు దేనినైనను చేయగలడని ముదలియాండానుగారు సాయించినారు. మైమరచి చెప్పియున్నారని కూరత్తాళ్వారులు సాయించినారు. ఎవ్విధ మైనదోషమున్ను తీరినదని అరుళాళపెరుమాళెంబెరుమానారుగారు సాయించినారు. ఆదోషము యెవ్వరికిని చెప్పదునని వంగిపురపు నంబిగారు సాయించుచుండిరి. చూచితినేని చేయవల

వించిరమ్మనమని చెప్పగా వాతిగువనందపుర్తము (వా యాచార్యులగు శ్రీయాళవందారులు) వాయెదురుగానే వచ్చినదని విన్నవించిరి.

(1) పెరుమాళ్లవిషయమైన జ్ఞానమున్నలేదు ఆచార్యప్రతిపత్తియును లేదు మాగతియేమని యభిప్రాయము (ఇది కైచ్యాను సంధానము).

(2) శ్రీరామానుజులవారు ఆళ్వారు తిరువరంగపెరుమాళరయరు గారి సన్నిధిని సర్వవిధ కైంకర్యముల నొనర్చి వారిని సంతోషపెట్టగా అంతట వారు "నావద్దనుండు ధనమునంతయును (జ్ఞానము నంతయును) గ్రహించుటకై కాదా మీరిట్లు చేసినారని చెప్పి, వారికి పంచమోపాయ నిష్ఠను గుఱించి సాయించిరి.

(3) సర్వేశ్వరుని అభయహస్తముకంటెను ఆచార్య హస్తుమేలు అభయహస్తమును జూచి మనకేమిభయము లేదని డొరకయుండుము ఆచార్య

సినది యేమి? అని పిళ్ళయురంగావిల్లి దాసులు సాయించుదురు. [1]సాయించినట్టి శ్రీసూక్తి యసత్యమగునా? యని పొన్నాచ్చి యారప్పగారు సాయించుదురు [2]ఆభరణముల పెట్టెవలెనేయుండలేదే? యని పిళ్ళైయురంగావిల్లి దాసులు సాయించుదురు.

[3]నేను వారికి మంచివాడనే అని వచ్చునంబి సాయించుదురు. విషదృష్టిగల పామును చేతిలోఁ బట్టుకొని యాడించుచున్నావే యని అనంతాళ్వాన్‌గారు సాయించుదురు. నేను తొణ్ణనూరు నంబిగారికి సహోదరుడు గాను జన్మింపక పోతినేయని కొల్లికావల దాసులు సాయించుదురు. శత్రువులపై భగవంతుని యుగ్రమే రక్షకంబని తలంచియున్నానని ఆట్‌కొండ విల్లిజియ్యరు గారు సాయించుదురు. నిప్పంటుకొని కాలిపోయిన పిమ్మట, ఆర్చివేయుట యెన్నఁడైన కలదా యని కణ్ణియనూర్ శిరియాచ్చాన్‌గారు సాయించుదురు. [4]నేను చేసినదొంగతనములో నిది యొకదొంగతనమా?

హస్తమును చూచితిమేని వానియిష్ట ప్రకారము కైంకర్యము నొనర్చుశేషత్వస్వరూపమును కాపాడుకొందుము.

(1) పూర్వాచార్యులు సాయించినది యసత్యముకాదనిభావము.

(2) స్వాములు ఒకప్రక్కసుండు ఆభరణములను గైకొనఁగా, రెండవప్రక్కనుండు ఆభరణములనున్న గొనిపోవుటకై పొవ్వాచ్చారమ్మ రెండవప్రక్కకు పొఁదలఁగా, ఆంతలో ఆపె నిద్రమేల్కొనినదనుకొని స్వాములు పారిపోయిరి. ఈవిషయమును పిళ్ళయురంగావిల్లి దాసులు విని ఆవెతల ప్రక్కకు పొమ్మటలో నీస్వాతంత్ర్యమును గనపరిచినావు; ఆచేతన పదార్థమగు వగలపెట్టెవలెనే పరతంత్రముగా నుండవలసియుండెననిరి.

(3) సంసారమును ప్రేమించుట యనునది విషదృష్టిగల పాముతో చెల్లాడటమాడుట వంటిదియని భావము.

(4) పరతంత్రమైనట్టి యాత్మను స్వతంత్రమను కొనుటచే ఆత్మాప

అని తిరుప్పావు పాడినారు సాయించిరి. అండాళు ధరించిపట్టి యాభరణమా! ధరింపఁగా నెత్తిపెట్టిన తిరువాభరణమా! లోపలనున్నది యని దేవరాజపిళ్ళగారు సాయించినారు. [1]త్రివిధ ప్రవృత్తులను నివర్తింపఁ జేయవచ్చునా?. యని తిరువరంగము ఆళ్వాపుగారు సాయించుదురు. [2]మనుష్యులు తిరుగుచుండునట్టి వాకిటిలో పామునుపట్టుకొనివచ్చి విడుచునట్టి వారివలెనే నేను వీరికి హితమును బోధించినాడను. ఇది యెవ్విధమున ఫలింపనున్నదో?అనుకొని శరీరసంబంధమును తలంచుకొని మనస్సునొచ్చుకొనక, భగవంతుఁ డితలంచుకొనుమ ఆత్మనుకాపాడుకొనుమని శ్రీయాళవందారులు అమ్మంగియమ్మాళకు సాయించిరి.

ఎంబారు సాయించిన పదివార్తలు.

ఒకదినమున-భట్టరువారు ఎంబార్లసన్నిధికివెళ్ళి శ్రీవైష్ణవుం డుండవలసిన లక్షణంబెఱిఁగింపుమని విన్నవింపఁగా, వేదశాస్త్రంబుల నన్నింటిని పరిశీలించుటచే నిశ్చయింపఁబడినట్టి యీ పదివార్తలను భట్టరువారికి సాయించిరి. ఈ పదివార్తలయొక్క యును వృత్తాంతము ఇట్లు తెలుపఁబడుచున్నది.

శ్రీరంగనామండనెడి సముద్రములో నమ్మాళ్వారులనెడి

హరముఁ జేయుటకంటెను గొప్పదగు దొంగతనము వెఱొక్కటి కలదా యని భావము.

(1) త్రివిధప్రవృత్తులనఁగా మనోవాక్కాయముల వ్యాపారములు సంసారవశ్యులుగానున్నప్పుడు వాటిని నివర్తింపఁజేయుట యశక్యంబని తాత్పర్యము.

(2) పిన్నవయస్సులోనుండి జ్ఞానము పరిపాకమును పొందకముందే అమ్మంగియమ్మాళుకు భట్టరువారుభగవద్విషయమును ఉపదేశించియుటుమ్మట దానిఁగొని యుత్తమ మేమిచేయుటోయని పశ్చాత్తాపపడి యిట్లు సాయించిరి.

కాలమేఘము ప్రవేశించి కృపయనెడి యమృతజలమును పాన ముచేసి, నాథమునులనెడి మహామేరువునందు వర్షింపగా, నది బూచ్వాచార్యులనెడి కొండకాలువలద్వారా ప్రవహించి శ్రీరామానుజుల వారనెడి చెరువులో మడుగువేసి, మనయాచార్యులనే పిల్లకాలవల గుండా సంసారమనెడి పొలములోనికి పారును. ఇక ఎంతకాలము సంసారసముద్రములోపడి కష్టపడెదవు. ఇప్పుడుకాకున్న వేఱొక్కజన్మమున సర్వేశ్వరుని చేరకూడదా యనుట.

మొదటి వార్త:—"కాణవారాయెన్నెన్ను కణ్ణుమ్ వాయుమ్ తవర్న్దడియేన్" (నేవ సాయింపుమా! యని నిరీక్షించుటచే కండ్లను నాలుకయును శుష్కించి యుంటిని) అనియు, "కంగులుమ్పకలుమ్ కణ్ణుయిలఱియాళ్" (రేయుంబగళ్లునిద్రాహారములెట్టివో యెరుంగదు), "పక్కమ్నోక్కి నిన్రలర్న్దే పావియేన్ కాణ్గిన్ఱిలేన్" (నాలుగుప్రక్కలను చూడండి. భ్రమించితిని. పాపిష్ఠుండనైనట్టి నేను చూడనివాడ నయితిని) అనియు, "ప్రపన్న శ్చాతకోయమృత్" (చాతకపక్షి మేఘములకై నిరీక్షించుచుండునట్లు, ప్రపన్నుండు భగవత్సేవకై నిరీనిరీక్షించుచుండునది) అనియును సాయించినట్లు శ్రీవైష్ణవుండు ప్రవర్తించుసది.

రెండవ వార్త:—అట్టిఫలమున్న సర్వేశ్వరునుండియే కలుగవలసినది యని తలంపవలయును. అది యెట్లనిన, "ఉన్నాలల్లాల్ యానరాలుం కుఱై వేండేన్" (నిన్ను తప్పితే నా కెవ్వరితోను వ్యసనమ్ లేదు) అనియు, "ఉనక్కప్పణిశెయ్ తిరుక్కూత్తమ్ కైయేన్" (నీకు కైంకర్యమొనర్చునట్టి భాగ్యముకలవాడను కావలయును) అనియు, "యానే నీ

యెన్నుడైనయుమ్‌సీయే' (నేనున్న నాకున్నదంతయును నీవే) అనియు, 'ఎనతారుయిర్ అవక్కెయ్యుడే'(నాయొక్కసంపూర్ణప్రాణము వానివశమైనది) అనియు, 'ఇనియు నిరువరుళ్ళాల నిక్కాప్పరితాల్' (ఇకమీదు నీయనుగ్రహము లేనట్లయిన రక్షింపఁబడుట యశక్యము) అనియు, 'శేమమ్ శెంగోనరుళే' (నిరుపాధికస్వామియైన సర్వేశ్వరునియొక్క కృపయే రక్షకము) అనియు, 'శెయ్ తలై యెళునాళ్ పుప్పోల్ అవక్కెన్ వన శెయ్‌తుకొళ్ళ' (పొలములో నాకుపెరగఁగా, పొలముగల వాఁడు తనయిష్టమువచ్చినట్లు వినియోగపఱచుకొనునట్టి నిధమున) అనియును సాయించి యున్నట్లు ప్రవర్తించునది.

మూఁడవ వార్త:—ఇట్టి ఫలమునులభించి సుఖపడవలయునని తలంచునట్టివారు దేవతాంతరములను పూజింప కూడదు. అడియెట్టనిన, 'మరన్దుమ్ పుఱన్దొళాదార్' (మరచియైనను దేవతాంతరములకు దండముపెట్టని మనుష్యులు) అనియు, 'తాళ్చిమన్నైజ్గుమ్ తవిర్న్దునిన్ తాళిణైక్కళ్ వాళ్చి' (ఎవ్వరును రక్షకులుకారని వదలుకొని నీ శ్రీపాదములే రక్షకంబని యాశ్రయించినాడను) అనియు, 'కూరారాళి వెణ్శఙ్గేన్దిక్కొడి యెన్బాల్ వారాయ్' (పదునుగల చక్రమును తెల్లని శంఖమునున్ను ధరించుకొని నాకు సేవసాయింపవలసినది) అనియు, 'కండారిక్కవ్వనవే కాతలనాళ్ శెయ్‌తిడినుమ్ కొండాళై యల్లాలరియాక్కలమకళ్ పోల్' (చూచినవారందఱును అనాదరణ చేయునట్టి చేష్టలను భర్తయైనవాఁడు చేయుచున్నను, అట్లు అపకారము చేయుచున్నట్టి భర్తనుతప్ప వేఱొక్కపురుషుని ముఖము చూచియుండని పతివ్రతవలెనే) అని

సాయించినట్లుండుట. తనభర్తతో తనకు సుఖములేకపోయినను, పరపురుషుని ముఖము చూడనిది కదా పతివ్రత యనఁబడు చున్నది.

నాల్గవ వార్త:— దేవతాంతరముల నాశ్రయించి యుండువారితో సహవాసమును కష్టముతోనైనను విడిచిపెట్టు నది. ‘ఎణ్ణాతే యిరుప్పారై యిత్తైప్పోత్తుతు మెణ్ణోమ్’ (దేవతాంతరములను పూజింపని వారిని రేయుంబగళ్లు ధ్యానించుచుందుము) అనియు, ‘ఎణ్ణాతనూనిడత్తై మెణ్ణాతపోతెల్లామ్ ఇనియవారే’ (తిరుక్కణ్ణపురమున వేంచేసియుండునట్టి పెరుమాళ్ను మనస్సున తలంపకుండునట్టి అనైష్ఠులయినవారిని తలంపకుండుటయే మంచిది) అనియు, ‘శడై తేవర్ తస్దువక్కై పారాతొళివతే’ (రుద్రుని సంతోషపెట్టి పొందునట్టి పలముల వైపు చూడకుము) అనియు, ‘పరన్దామత్తై పత్తువతే’ (పరమపదమును ఆశ్రయించునది) అనియును సాయించినారు. నుగంధముగల చందనమునకు నున్నము విరోధియయినట్లును, స్థాలీసంబంధమువలన జలము వెడియగునట్లును, ‘ప్రాకృతాన్నంత్యజేత్’ (ప్రకృతిసంబంధముగలవారి యన్నమును త్యజింపవలసినది) అనియు, ‘తస్యప్రకృతి లక్షణమ్’ ‘ద్విషదన్నం న భోక్తవ్యం ద్విషన్తం నైవభోజయేత్। పాండవాన్ ద్విషసే రాజన్ మమ ప్రాణాహి పాండవాः. (శత్రువునియింట భుజింపగూడదు. శత్రువునికి తనయింట భోజనముపెట్టకూడదు. ఓ రాజా! నీవు పాండవులను ద్వేషించుచున్నావు. నాకు పాండవులు ప్రాణభూతులు సుమా!) అని సర్వశక్తుండగు సర్వేశ్వరుండే అట్టివారితోఁ జేరనందున మనమున్ను అట్టివారితోఁ జేరకూడదు.

అయిదవ వార్త:— భగవంతుఁడు ప్రీతితో వేంచేసి యున్నట్టి దివ్యదేశములయందు వసించునది. అది యెట్లనిన, ‘నల్లార్కళ్ వాళుమ్ నళిరరంగమ్’’ (భక్తులు సుఖముగావసించునట్టి శ్రీరంగము) అనియు, ‘అట్రపత్తర్ శుట్రి వాళుమన్నణిరంగమ్’ (విషయాంతర పరులున్న సుఖముగా వసింపఁదగినట్టి జలసమృద్ధిగల శ్రీరంగక్షేత్రము) అనియు, ‘వేంగడత్తై పతియాక వాళ్వార్కళ్’ (శ్రీ వేంకటాచలము నాశ్రయించి సుఖముగానుండువారు) అనియు, ‘ఎమ్బెరుమాన్ పొన్మలై మే లేతేనుమావేనే’ (సర్వేశ్వరునియొక్క స్వర్ణపర్వతమగు వేంకటాచలమునందు ఏ జంతువుగానైనను జన్మించియుండక పోతినే?) అనియును సాయించినట్లు ప్రవర్తించునది. ఒక దినమున, పిళ్ళై తిరునఱైయూరరయరుగారు భట్టరువారి సన్నిధికివెళ్ళి హితంబైనట్టి యొక శ్లోకమును సాయింపవలసినదని విన్నవింపఁగా, వారిట్లనిరి—ను దివ్యదేశములలోనికి పోవుచు వచ్చుచుంటి మేని, యది కాలాంతరమున ఉపయోగపడునని సాయించిరి.

ఆరవ వార్త:— అనుకూలంబైనట్టి సంకల్పముగలవాఁడై యుండునది. అది యెట్లనిన, ‘తెరుడియాకిల్ నెంజే వణంగు తిణ్ణమది’ (జ్ఞానము కలదానవైతే శ్రీరామచంద్రుని దృఢముగా నాశ్రయించి వెలిసికొనుము) అనియు, ‘సకృదేవ ప్రపన్నాయ’ (ఒక్కతడవ ప్రపత్తిచేసినచో చాలును) అనియు, ‘సకృత్కృతోంజలిః’ (ఒక్కతడవ దండము సమర్పించినచో చాలును) అనియును సాయించినట్లు భగవంతుని విషయమున ప్రీతియుంటే చాలును.

ఏడవ వా ర్త:—ప్రాతికూల్యములను వర్జించుమ్ అని చిపెట్టునది. అది యెట్లనిన, భగవదపచార, భాగవతాపచార అసహ్యాపచార రూపములగు నానావిధానంతాపచారము లకు కారణమై, త్యాజ్యములగు అర్థకామముల మూలముగ భగవద్భాగవత విషయములయెడల మనస్సు నొచ్చుకొనునట్లు చేయునట్టి యాచరణను వెంటనే విడిచిపెట్టునది.

ఎనిమిదవ వా ర్త:—ఆళ్వారుల మృదువా ర్తలచేత మనస్సును మరల్చునది. అది యెట్లనిన, ‘మిన్నార్ పాయ్ న్దుణ్ణుమ్ శోర్ నై విలక్కు నాయ్ క్కడుమిన్ నీరే’ (మేలుతలంపని మూర్ఖులు పైబడి భుజించెడి అన్నమును వేఱుగా తీసి మీరే దానిని చేసిన మేలును తలంచునట్టి కుక్కకు పెట్టండి) అనియు, ‘పూమిపార్ జళ్ ఉణ్ణుమ్ శోర్ నిలై వాడి ప్పుల్లై త్తిణిమినే’ (పశు ప్రాయులై భూమికిభారమైనట్టి మూర్ఖులగు మీరు మనుష్యులు తినునట్టి అన్నమును విడిచిపెట్టి, పశువులు మేయునట్టిగడ్డిని తిన వలసినది) అనియు, ‘ఎణ్ణక్కుణవిరల్ కళా లిఱైప్పాళుత్తెణ్ణ కిలా తుపో యుణ్ణక్కుణ్ణ తమ్ ఊత్తై వాయ్ క్కుక్కవళమును కిన్నార్ కళ్’ లెక్కపెట్టుటలో నలవాటుపడినట్టి వ్రేళ్ళతో రేయుం బగళ్లును (తిరునామములను లెక్కపెట్టక శరీరపోషణమునకు గాను కావలసినవాటిని తినునట్టి తమయొక్కయ శుద్ధమైన నోటిలో అన్నపుముద్దలను ఒకొక్కటి కూరుకొనుచున్నారు) అనియు, ‘ఉణ్ణానాళ్ పశియావతొన్నిలై ఓవాదే నమోనా రణావెన్రు ఎణ్ణానాళుమ్ ఇరుక్కుశుచ్చమేవ వాణ్మలర్ కొణ్డునపాద నణ్డానాళ్ అనై తత్తుఱుమాకిళ్ అన్నైనక్కువైప్పటి

నినాళ్' (అన్నము తినని రోజున ఆకలియగుటలేదు. నమోనారాయణాయ అని యుచ్చరింపని దినమున్న బుగ్యజుస్సామ వేదములను చెప్పుచు, అప్పుడు వికసించిన పుష్పములతో నీ శ్రీపాదములనుపూజింపని దినమే నేను ఆకలిగొన్నదినము. అట్లు పూజింపకున్నట్టి దినమే నేను ఉపవాసముగానున్నట్టి దినము) అనియు, 'తరి త్తిరుదైనాకవే తారాకణప్పోల్ తిరుత్తుదై త్తవెన్నా కత్తునైన్నె త్తెరిత్తెళుతి వాశిత్తుమ్ కేట్టుమ్ వణఙ్గివళిపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కునేపోతు' (నక్షత్రమండలముయొక్క సంచారమునువిశదముగాఁజెప్పినవాఁడును, శత్రువులకుభయంకరమైనట్టి యాదిశేషువు కంతరాత్మయైనట్టినిన్ను అనుసంధించియు, వ్రాసియు, చదివియు, వినియు, దండము సమర్పించియు, అదియే యాత్రగానుండి తిరువారాధనచేసియు, ప్రొద్దుపుచ్చుకొనుచుప్రాణములను ధరించియుఁటిని) అనియు, 'నకరమరుళ్పురిన్దు నాన్ముఖర్కుప్పూమేల్ నకరమత్తెపయన్దపణ్బ్ పెయరినైయే పున్దియూ జ్చేన్దియాతోతియుగు వెణ్ణుమ్ ఆన్దియాలామ పయనజ్జే' చతుర్ముఖబ్రహ్మకు (నాభికమలమున వాసస్థలమును కృపచేసి యితరుల కుపదేశించుటకై వేదమును ఉపకరించిన మంచిగుణములుగల వానియొక్క తిరునామమును మనస్సుతో ధ్యానింపక జపముచేసిలెక్కపెట్టెడు సంధ్యావందన కర్మచేత ప్రయోజనమేమి) అనియును సాయించినట్లు ప్రవర్తించునది.

తొమ్మిదవ వార్త:—ఆళ్వారులశ్రీసూక్తులఁగొనిమనస్సును దిద్దుపాటుచేయునట్టిజనులతో సహవాసముఁ జేయునది. అదియెట్లనిన, "వాళ్గొట్పట్టు సరుశ్శేల్" (సుఖసాధనమగు దాస్యమునుబొంది దృఢనిశ్చయముగలవారైయున్నట్లయిన) అనియు

"తొండరెల్లిరుమ్ వారీర్" (దాసులందఱును వేంచెయ్యండి) అనియు, "ఎల్లారుమ్ పోన్దారో" (అందఱును వేంచేసినారా) అనియు, "అణియరఙ్గ తిరుము త్తడియార్ తంగళిన్బత్తుకు పెరుమ్ కుళువు కణ్డు" (శ్రీరంగనాథుని సేవించి యానందించునట్టి శ్రీవైష్ణవుల గోష్టిలోఁ జేరి వారిలో నొక్కండనై యానందించు నచెన్నటికో) అనియు, "ఆవనడియార్ ననిమాక్కలవి యిన్బ మేనాళుమ్ వాయ్క్క" (సర్వేశ్వరునికి దాసులైన శ్రీవైష్ణవుల యొక్క మిక్కిలి శ్లాఘ్యమైన సంశ్లేషసుఖమే మనకు ప్రతిదిన మును లభింపవలయును) అనియు, "అవనడియార్' (వానిదాసులు) అనియు, "తిరువుడైమన్నర్" (భగవత్కటాక్షముగల స్వాములు) అనియు, "వేఱాకవే తి యిఱుప్పారై వెల్లుమే మత్ తవరై చ్చాత్తియరుప్పారో తవమ్" (నరసింహుని విలక్షణునిగా స్తోత్రముచేయునట్టి భాగవతులయొక్కయును, అట్టిభాగవతులను స్తోత్రముచేయునట్టి వారియొక్కయును, తపస్సు సఫలమగును) అనియు, "అడియార్కళ్ కుళాంగళైయుడకూడువతెన్నుకోలో" (భగవద్దాసుల గోష్టిలోఁ జేరుటయెన్నటికో) అనియు, "అన్దమిల్ పేరిన్బ త్తడియరోడిరున్దమై" (ఆనంద మతిశయించియుండునట్టి భాగవతుల గోష్టిలోఁ జేరుటను) అనియు "పేరాళ్ పేరోతుమ్ పెరియోరై యెరుకాలుమ్ పిరికిలేనే" (సర్వేశ్వరుని తిరునామమును సంకీర్తనము జేయునట్టి భాగవతులను ఒకప్పుడును విడిచియుండజాలను) అనియును సాయించినట్లు ప్రవర్తించుట. ఇవ్విధమున నుండు ఆళ్వారులను మీకు ఇట్టిభాగవతులతో సంబంధము ఎక్కువగా నుండుటకుఁ గారణంబెద్దియని యడుగఁగా, నేను ఏమిచేయుదును? నాకుముండే

యుపాయమును స్వీకరించినట్టి వారగటంజేసియు, ఉపేయమున (కైంకర్యమున) అతిశయించియున్నట్టి వారగటంజేసియు, ఈలోకమున నున్నంతవరకును సహాయకులగటంజేసియును, వారిని విడిచియుండజాలనని చెప్పిరి.

పదియవవార్త:— ఆచార్యుని సన్నిధిని ముందొనర్చి యున్నట్టి కైంకర్యమును మరిచిపోయి, చేసియుండని కైంకర్యము లభింపనందున ఆతురతగలవాడై యుండునది. అది యెట్లనిన, ఆచార్యుల (శ్రీరామానుజులవారి) అభిప్రాయమును అనుసరించిపోయినట్టి శ్రీ అనంతాళ్వానువలెనున్న, ఎంబారులవలెనున్న ఆచార్యుని యనాదరణముచేసినట్లయిన, అనర్థములు కల్గునసుకొని తనను తక్కువస్థితిలో నుంచుకొని కైంకర్యమొనర్చినట్టి ఎచ్చానువలెనున్న ప్రవర్తించునది.

ఈ పదివార్తలనున్న సాయించినట్టి యాచార్యునివిషయమున కృతజ్ఞుండుగా నుండునది. ఈపదివార్తలును మనస్సున నిలుచునట్లు ఒకతడవ అనుసంధించుకొనునది. ఈ పదివార్తలలో నొక్కదానిని తప్పినట్లయిన, తన యానుకూల్యముకొంతబాగుండి కొంతబాగుండక యుండునని యెఱుంగునది. ఇట్లు అనుసంధించునట్టి వారికి శ్రీ వైకుంఠము అరచేతిలో నున్నదని తలంచునది.

—ఈ మణవాళయరు సాయించిన నాల్గువార్తలు. చిత్ర—

ఈ జ్ఞానములో నుండునప్పుడును జ్ఞానముగలిగి యుండునప్పుడు, జ్ఞానము పరిపాకమును బొందియున్నప్పుడును

లా త్మాభిమానియెయ్యుండుటను తపఃసంభవించినట్టి యనర్థం బులనన్నిటిని సమక్షమున విన్నవింపఁగా, ఆచార్యుండును తన కృపనలన ఈశ్వరుని కన్నీటిని తొడిచివేసి రెండుభాగములను ఒక భాగపత్రమునలనే ఈశ్వరస్వాతంత్ర్యమును, ఆత్మపారతంత్ర్యమునున్ను తెలుపునదియై, ఆత్మపరమాత్ములకుఁగల నిత్యసంబంధమును తెలుపునదియై, ఎనిమిదిధారములు గలదియు, మూఁడు పురులు గలదియునగు ఒక మంగళసూత్రముగానుండు తిరుమంత్రమును ఆచార్యుండు తనకృపవలన నాయించి, స్వరూపజ్ఞానము కలవాఁడవై, స్వరక్షణ విషయమున అశక్తుండనగుచు సర్వేశ్వరుని (ప్రేమింపమని నాయించినట్లయిన, అప్పుడు తాను ఇంతముందు తలంచుకొనియున్నట్టి వాటిని విడనాడి 'పెర్ నాక్ పెర్ తొళ్ళార్' (కనినవారు కనివేసినారు ఇంతియే) అనియు, 'పెర్ నతాయ్ సీ పిఱప్పెర్ నత్తన్నీ' (వాస్తవముకు కన్నతల్లియును తండ్రియును నీవే) అనియు, 'పెర్ నారుమ్ శుర్ నముమెన్నిలై పెఱ్ఱేనాన్' (నేను తల్లితండ్రులను చుట్టాలనున్ను (ప్రేమించియుండలేదు) అనియు, 'తాయే తన్నైయెన్నుమ్ తారమే కళైమక్కళైనుమ్ నోయేపట్టొళిన్ఱేన్' (తల్లితండ్రులనున్ను పుత్రులనున్ను నన్ను కష్టపడితిని) అనియును నాయించినట్లు, తిరుమంత్రమునే తల్లినిగాను, ఆచార్యునే తండ్రినిగానును తలంచి, ఆచార్యుండు ఇష్టపడిపెట్టి నామరూపములును, భోజనాదులును, ప్రవృత్తినివృత్తులును, విధినిషేధములును గలవాఁడై, ఆచార్యుండు వేంచేసియున్నట్టి దేశమే దివ్యదేశమనియు ఆచార్యుండు ఇష్టపడి సహవాసయోగ్యులనుగాఁ దలంచినట్టి

పరమసత్త్వనిష్ఠులగు శ్రీవైష్ణవులే బంధువులనియు, వారు తను కొక వైశ్వర్యమును గాను తలంచియున్నట్టి యాచార్య కైంకర్యమే తనకున్ను విశ్వాస్య మనియును, అట్టికైంకర్యము తనకు పైపైని లభింపవలయుననెడి ప్రార్థనమే తనయొక్క దేహయాత్రయనియును తలంచుకొని, 'కులజ్ఞాయ వీరరజ్ఞేలొన్నిలుమ్ పిఱందిలేక్ నిన్నిలఙ్కుపాతమన్ఱి మర్తోర్ పఱ్ఱిలేక్' (బాహ్మణాది నాల్గువర్ణములలో నొక్కడాని యందును పుట్టకపోతిని నీయొక్క శ్రీపాదములుతప్ప వేరొక్కగతి లేనివాడను) అనియు, 'కఱ్ఱి లేనికలైకళ్ నఱ్ఱొణ్ణైయాక పఱ్ఱినేనడియేన్' (విద్యలను నేర్చియుండలేను దేవరవారే శరణమని నమ్మియున్నాడను) అనియు, 'పోతైల్లామ్ పోతుకొణ్ణు పొన్నడిపుణైయామాట్టేన్ ఏతిలేనఙ్గళ్కెల్లే' (సర్వకాలముల యందును నీశ్రీపాదములను పుష్పములతో పూజించియుండలేదే! నిన్నెన్నండును నమస్కరించి యుండలేదే) అనియు, 'నాట్టారోడియల్వాళ్వన్' (లోకుల తో సంబంధమును వదులుకొని) అనియు, 'నాట్టుమానిడత్తోడెనక్కరిత్తు' (లోకులతో సహావాసము నాకు దుస్సహముగానున్నది) అనియును సాయించినట్లు తనవైలక్షణ్యము విశదమగునట్లు, ఈలోకమున నుండుటను సహింపకపోవుటయు, సహించియుండునట్టి దేశమును (పరమపదమును) ఇంకను పొందలేదనియును ఇవి ఆకారమునండే తెలియవచ్చునట్లు నిర్మలుండై, మోక్షదాతయగు సర్వేశ్వరునిబొంది సుఖించువరకును ఆచార్యుని సన్నిధియందు వినయముతో ప్రవర్తించి, వారికి తనయెడలఁగల ప్రీతిని వృద్ధిపఱచుచు, తానుండుచోటు తెలియకుండ ప్రవర్తించును.

(ర) జ్ఞానఫలమగుభగవత్ప్రాప్తి గలిగినప్పుడు తానుఇంతకు ముందు తెలంచుకొనియున్నట్టి వాటినన్నింటిని త్రోసివేసి, ఆచార్యుండు కట్టినదియు, స్వరూపానురూపమైనదియు నగు మంగళసూత్రముయొక్క (తిరుమంత్రముయొక్క) అర్థమును అనుసంధించుకొనుచున్నప్పటికిన్ని, భగవత్స్వరూపము తెలియకుండునట్లు చేయునదియు, విపరీతజ్ఞానమును గలుగఁజేయునదియునగు శరీరసంబంధమును రుచివాసనలతోఁగూడబోత్తుగవిడిచివేసి, విరజానదిలో స్నానముచేసి వడ్డెక్క, తానుప్రవేశించునట్టి శ్రీవైకుంఠమున నుండువారు అలంకరింపఁగా, ఆ శ్రీవైకుంఠమున పరిచయముగలిగి నిత్యసూరులగోష్ఠిలో ప్రవేశించి తనకుగాను నామరూపములు కాని, భోజనశయనాదులుకాని ప్రవృత్తినివృత్తులుకాని, ఐశ్వర్యము కాని, ప్రార్థనలు కాని, లేనట్టివాఁడై ‘అహమన్న మహమన్న మహమన్నం’ అనుచు, ‘తూట్టునర్ మల్లైకళ్ తూయనవేన్డినిత్తల్’ ‘సదాపశ్యంతి’ అన్నట్లు రెప్ప వాల్పక సేవించుచుండుటకాని, ‘ఛాయావాసత్వమనుగచ్ఛేత్’ అన్నట్లు ఛాయవలెనే పరతంత్రుండై వర్తించి కాని యుండుట యెన్నటికో యని త్వరపడుచుండును.

ఈ యర్థము ఆచార్యునిచే నంగీకరింపఁబడినట్టి యొక్కొక్కముముక్షువును తెలిసికొని యుండవలసినది. అది యెటువలెనని న, ఒక్కండు ఒక కన్యకను ఒక మంత్రసంబంధము మూలముగ పెండ్లిచేసికొనినట్లయిన, ఆమె పూర్వమున్నట్టి స్థితిగతుల నన్నింటిని వదలుకొని, భర్తయొక్క యభిమానములో నణిగి ప్రవర్తించునట్లును, ఉపనయనము కానివాఁడు ఒకమంత్రసంబంధమువలన శిఖాయజ్ఞోపవీతములను ధరించినట్లయిన

ద్విజుండని పిలువఁబడుచున్నట్లును, ఒక్కండు యజ్ఞమునందు దీక్ష
ను అవలంబించినట్లయిన, పూర్వావస్థలోనుండు స్థితిగతులతో
సంబంధము లేనివాఁడై అనబృధస్నానము చేసేవరకును, యజ
మానస్వరూపమునకు తగినట్టియనుష్ఠానము కలవాఁడగునట్లును,
సన్యసించినవాఁడు పూర్వాశ్రమపు స్థితిగతులన్నియును మారి
పోయి సన్న్యాసాశ్రమమునకు ఉచితముగ ప్రవర్తించునట్లును,
జీవన్ముక్తుండైనట్టి ముముక్షువున్ను ముందున్నట్టి స్థితిగ
తులనన్నింటిని బొత్తుగ విడనాడి, భగవత్కైంకర్యమునందే యా
సక్తి కలవాఁడనై యుండుట యెన్నటికో యని తనమనస్సున
ఆతురతగలవాఁడై తననైలక్షణ్యము విశదపడునట్లు ప్రవర్తిం
చుటయే ముముక్షువుయొక్క కృత్యంబని వంజీయరుగారు సా
యించుదురు.

—శ్రీ శ్రీరామానుజులవారు సాయించిన వార్తలు—

శ్రీరామానుజులవారు పరమపదమునకు వేంచేయు కాల
మునందు తమ సన్నిధియందు సేవచేయుచున్న ప్రపన్నుల
యొక్కింజూచి, కృపచేత వారినిం బిలచి సత్కరించి కూర్చుండ
నియోగించి- స్వాములారా! మా వియోగకాలమందు ఆత్మ
త్యాగము చేయ నిశ్చయించి యున్నవారట్లు చేయఁదగదు.
అట్లు తలంచితిరేని, శ్రీయఃపతివందారుల శ్రీపాదములకు దూ
రమవుదురని దివ్యాజ్ఞను జేయగా, ఆ శ్రీసూక్తులను విని వారం
దరును మిగుల శోకాక్రులై, స్వామీ! దేవరవారి దాసులమైన
మాకు ప్రతినిత్యము చేయవలసిన కైంకర్యము లేవియని విన్న

పముచేయఁగా, శ్రీరామానుజులవారు సంతసించి స్వాములారా! నేనుజెప్పెడి యెనబదిరెండువాక్యంబులును, శ్రుతిస్మృతీతిహాస పురాణ ద్రవిడవేదసారము గనుక వాటిని చక్కగావిని యట్లు నడచితిరేని యిహపరములయందు విశేషసౌఖ్యములతో నుండుగని రామానుజులవారిట్లు సాయించిరి.

౧. ఒకరు ప్రపన్నులైనను అతని ఆత్మయాత్ర భగవదధీనముగనుక తనకు దానితోసంబంధములేదు. కలదని తలంచెనా ఆత్మసమర్పణము విరోధించును.

౨. దేహయాత్ర కర్మాధీనము గనుక దానికి వగవంబని లేదు. వగచెనా నాస్తికుండగును. కావున ఉభయాంశముల యందును వగచినవాఁడయినట్లయిన, అది అతనికి స్వరూపహాని యగును. గనుక పరమప్రాప్యమైన కైంకర్యమందే అన్వయించేది.

౩. ఈతనికి చేయవలసిన కైంకర్యములు ఐదు గలవు. అవి యేవనిన, శ్రీభాష్యమును విని ప్రవర్తించుపది. అందుకు శక్తి లేకున్న, ఆళ్వారాదులు సాయించిన నాలాయిరములు సేవించి ప్రవర్తించేది. అందులకు చాలకుండిన, దివ్యదేశములయందు బియ్యము బాగుచేయుట, గంధముతీయుట, మాలలనుకట్టుట కోవిలనమ్మార్జన రంగవల్లి మొదలగు కైంకర్యములుచేసేది. అందులకు శక్తిలేకున్నట్లయిన, ద్వయమును ఎప్పటికప్పుడనుసంధింపుచుండేది. అందులకును శక్తిలేకుండిన, ఒక జ్ఞానాధికులైన శ్రీవైష్ణవులు తన్ను అభిమానించునట్లు వారియభిమానములో నొదిగి ప్రవర్తించేది.

౪. ఇట్లు ఉజ్జీవించేఅధికారి ముందుగా విమర్శించిప్రవర్తింపవలసిన విషయములు మూడు కలవు. అవియేవన్నను, అనుకూలులు ప్రతికూలులు అనుభయులు అనుమార్గము కలరు. అనుకూలులు శ్రీవైష్ణవులు. ప్రతికూలులు భగవద్విరోధులు. అనుభయులు సంసారులు. ఈ మార్గురిలో అనుకూలులయిన శ్రీవైష్ణవులను సేవించునపుడు చందనకుసుమ తాంబూలములను జూచినట్లును, ప్రియమైన మంచిపదార్థములనుగన్నట్లును మిగుల ప్రీతితో ప్రవర్తించి సంతోషించేది. ప్రతికూలులైన భగవద్విరోధులనుం జూచునప్పుడు సర్పశార్దూలాదులను జూచినట్లు భయపడి ప్రవర్తించేది. అనుభయులను జూచునపుడు కొయ్యను మట్టిపెళ్లను చూచునట్లు తృణీకరింపవలయును. ప్రతికూలులైన వారు అనుకూలించి రాయనా, అయ్యో! యని వారిని రక్షించేది.

౫. ఇట్లుప్రవర్తింపక ద్రవ్యము మొనలగు వాటియందాశచేత ప్రతికూలులైనవారిని ఆదరించినను, కొలిచినను, సార్వభౌముండైన రాజుయొక్క మహిషి శూద్రుల యిండ్లయందు జోలెతో భిక్షమెత్తినను రాజుకు అప్రఖ్యాతియైనట్లు సర్వేశ్వరుని మనస్సుమిక్కిలి నొచ్చియుండును.

౬. అర్థకామాదులయం దాశచేత అనుకూలులైన శ్రీవైష్ణవులనుగని సేవింపకపోయినను, ఆదరింపకపోయినను, సార్వభౌముండైన రాజసన్నిధిలో ఆరాజకుమారుని అవమాన పరచినవాడు రాజుచేత శిక్షింపబడునట్లు, అర్థకామాతురుని విషయమున సర్వేశ్వరుని మనస్సు అసృష్టికలదై యుండును.

౭. అనుభయుల నాదరించితే రత్నమునకు పాషాణమునకు భేదమునెఱుంగనట్లు, ఇట్టి జ్ఞానము కార్యకరము కాదని తెలిసికొనవలసినది.

౮. భగవత్కైంకర్యమందును భాగవత కైంకర్యమందును ఆచార్య కైంకర్యమందును సమ్యక్ప్రతిపత్తి చేయవలసినది.

౯. నిరంతరము ఇన్ద్రియకైంకర్యపరులై యుండవలదు.

౧౦. సామాన్యశాస్త్రనిష్ఠులై యుండవలదు.

౧౧. విశేషశాస్త్రనిష్ఠులై యుండవలయును.

౧౨. జ్ఞానాధికులై యుండవలయును.

౧౩. శబ్దాదివిషయప్రావణ్యరహితులై యుండవలసినది.

౧౪. చందన కుసుమ తాంబూలాదులయందు ప్రీతిలేని వారై యుండవలసినది.

౧౫. శబ్దాదివిషయ భోగములను ఐదింటిని సమముగాఁ జూడవలసినది.

౧౬. భగవన్నామ సంకీర్తనలయందుఁ జేయు ఆదరణను భాగవతనామ సంకీర్తనలయందుఁ జేయవలసినది.

౧౭. భగవద్విగ్రహములయందుఁ జేయునట్టి ఆదరణను భాగవత విగ్రహములయందుఁ జేయవలసినది.

౧౮. దివ్యదేశములయందుంచిన ప్రేమమును ఇతరక్షేత్రములయందుంచ తగదు.

౧౯. భాగవత శ్రీపాదస్పర్శకు విధిప్రేరితుండై భగవద్భాగవతాచార్య కైంకర్యములనుభయభక్తి విశ్వాసప్రేమ సంతోషములతోఁ జేయవలసినది.

౨౦. శ్రీవైష్ణవుల జ్ఞానానుష్ఠానములు ఉపాయమని తలంపక ఉపేయమని తలంపవలసినది.

౨౧. శ్రీవైష్ణవులను ఏకవచనముతోఁ బిల్వరాదు.

౨౨. శ్రీవైష్ణవులను సేవించునపుడే పూర్వాంజలి చేయవలసినది.

౨౩. భగవద్భాగవతాచార్య సన్నిధిని కాళ్లుజాచరాదు.

౨౪. భగవద్భాగవతాచార్య గృహములవైపున కాళ్లు చాచుకొని నిద్రింపరాదు.

౨౫. నిదురపోయి మేలుకొనునప్పుడు గురుపరంపరాను సంధానముచేయుచు లేవవలసినది.

౨౬. భగవ త్సన్నిధియందును శ్రీవైష్ణవులు గోష్ఠిగా వేంచేసియుండు నప్పుడును తిరుమంత్రాను సంధానము చేయుచు దండము సమర్పించవలసినది.

౨౭. శ్రీవైష్ణవులు భగవద్భాగవతాచార్యగుణ కీర్తనము చేయుచుండగా వారిని సంతోషపెట్టక మధ్యనులేచిపోవుట మిక్కిలి అపచారము గనుక అట్లు పోతగదు.

౨౮. శ్రీవైష్ణవులు వేంచేసిరేని లేచి వారికెదురుగాఁ బోయి పిలుచుకొని రాకుండుట యపచారము.

౨౯. వారు తిరుగా వేంచేయునప్పుడు వారిని వెంబడించిపోయి పంపకుండుట అపచారము.

౩౦. తాను ఆత్మయాత్రకుగాను విశేషముగ పాటుపడక, తన దేహయాత్రకుగాను విశేషముగ సంసారులయిండ్లకుపోయి వారి వేనుముందు తనపేరువెనక పెట్టుకొని అయ్యా, అమ్మా

అనియాశ్రయించుచు దిరుగుట స్వరూపహానిగనుక అట్టివృత్తి ని మూనవేయునది.

౩౧. భగవద్దివ్యగోపురములను, సన్నిధిమూనమంటప ములను జూచినవెంటనే అంజలిచేయ వలసినది.

౩౨. దేవతాంతరములను జూచి ఆశ్చర్యపడరాదు.

౩౩. భగవద్భాగవతాచార్య మందిరములకు అప్రదక్షిణ ముగా నడువరాదు.

౩౪. వైష్ణవులు సాత్వికపురాణములు చదివి అర్థము చెప్పగా దాన్ని వినరాదు.

౩౫. దేవతాంతర వార్తలు విని సంతోషపడరాదు.

౩౬. శ్రీవైష్ణవులు భగవద్భాగవతాచార్యగుణ కీర్తనము లు చేయుచుండగా వారిని సంతోషింప జేయవలెయునే కాని నడుమను తప్పులు పెట్టుట అపచారము.

౩౭. శ్రీవైష్ణవుల విగ్రహచాయ క్రొక్కరాదు.

౩౮. తననీడ వారిమీద పాకేట్లు నడవరాదు.

౩౯. సంసారులను తాకి శ్రీవైష్ణవులను తాకరాదు,

౪౦. శ్రీవైష్ణవులు రాసుండమని చెప్పితే వారినిఁబూజింపక అనాదరణ చేయుట మిక్కిలి అపచారము.

౪౧. శ్రీవైష్ణవుల జన్మకులమును వృత్తులను విచారించి నమ్ము వరాదు.

౪౨. శ్రీవైష్ణవుల దోషములను మనసా తలంపక వాచా చెప్పక వారి దివ్యగుణములను అపేక్షింపవలయును.

౪౩. సంసారులు చూచుచుండగా భాగవత శ్రీపాదతీర్థము ను చేర్చుకొనరాదు.

౨౪. తత్త్వత్రయ రహస్యత్రయ జ్ఞానము లేనివారి శ్రీపాద తీర్థమును చేర్చుకొనరాదు.

౨౫. జ్ఞానానుష్ఠానములును సదాచార్య సంబంధమునుగల వారి శ్రీపాదతీర్థమును నిత్యము స్వీకరింపవలయును.

౨౬. తాను భాగవతులతో సమానుండనని తలంపరాదు.

౨౭. 'సామ్యంచపరివర్జయేత్' అనిచెప్పియున్నదిగనుక ప్రాకృతస్పర్శ ప్రమాదవశముగా కలిగితే కట్టుగుడ్డలతో అల్లాగే పోయి తీర్థనూడి భాగవత శ్రీపాదతీర్థమును స్వీకరించేది.

౨౮. జ్ఞాన భక్తివైరాగ్యానుష్ఠానములుగల పెద్దలను విమలచరమ దేహులనుకొని విశేష ప్రతిపత్తి చేయవలసినది.

౨౯. భాగవత శ్రీపాదతీర్థమును ఒకరిచేత చేర్పింపక తానే స్వయముగ చేర్చుకొనేది.

౩౦. ప్రాకృతుల యింట్లలోనున్న పెరుమాళ్ళను సేవింపరాదు.

౩౧. జ్ఞానభక్తులుగల పెద్దలను తనకు ఉద్దేశ్యులని తలంపవలయును.

౩౨. ప్రాకృత దేవాలయములయందు తీర్థప్రసాదములను స్వీకరింపరాదు.

౩౩. దివ్యదేశములగు కోవిలలలో అన్యులు చూచుచుండినను శంకింపక తీర్థప్రసాదములను స్వీకరింపవలయున.

౩౪ భగవత్సన్నిధియందు ఉపవాస నియమయుక్తుండనని భగవత్తీర్థ ప్రసాదములను మానరాదు.

౩౫. పావనమయిన భాగవత తళియప్రసాదమును ఉచ్ఛిష్టంబని తలంపరాదు.

౫౬. పంచెపుమాళ్ళ కోవిలను, శ్రీరంగమనరాదు.

౫౭. తిరుమలను వేంకటాచల మనరాదు.

౫౮. పెరుమాళ్ళకోవిలను కంచి అని చెప్పరాదు.

౫౯. పెరియతిరువడిని గరుత్మంతుడనరాదు,

౬౦, శిరియతిరువడిని హనుమంతుండనరాదు.

౬౧. శ్రీగుహప్పెరుమాళ్లను గుహుండనరాదు.

౬౨. శ్రీవైష్ణవుల సన్నిధిని తన మంచిగుణములను చెప్పుకొనారాదు,

౬౩. శ్రీవైష్ణవుల సన్నిధిని మతియొక శ్రీవైష్ణవులను పరిభవింపరాదు.

౬౪. భగవద్భాగవత గుణానుభవములను విడిచి లోకవ్యవహారములను దలంచరాదు.

౬౫. దినమందు ఒకగడియసేపైనా ఆచార్యవైభవమును గొనియాడవలయును.

౬౬. ఆళ్వారుల పాశురములను ఆచార్యవచనానుష్ఠానములను ఎప్పుడును అనుసంధింపుచుండ వలయును.

౬౭. దేహాభిమానులతో సహవాసము చేయరాదు.

౬౮. శ్రీవైష్ణవుల చిహ్నములను ధరించుకొని విషయ ప్రావణ్యము గలిగియుండు వారితో సహవాసము చేయరాదు,

౬౯. క్రూరహృదయులతో సహవాసము చేయరాదు.

౭౦. పలుమారు పగలను నిందించువారితో సంభాషించరాదు.

౭౧. దేవతాంతరములను గుఱించి మాట్లాడరాదు.

౭౨. ఒకవేళ నూట్లాడినను తర్కోపములు పోవుటకు శ్రీవైష్ణవులతో సంభాషింప వలయును.

౭౩, శ్రీవైష్ణవులను పరిభవించువారి నెన్నడను చూడరాదు.

౭౪, ద్వయాధికారులు కానివారితో సహవాసము చేయరాదు.

౭౫. ఉపాయాంతర నిష్ఠలను ఉపేక్షింపవలయును.

౭౬. భగవత్ప్రపత్తినిష్ఠలయందు ప్రేమతో ప్రొద్దుపుచ్చవలయును.

౭౭ తత్త్వత్రయ రహస్యత్రయ నిష్ఠలేనివారితో సహవాసము చేయరాదు.

౭౮, భగవద్భక్తినిష్ఠలతో సంభాషించి ప్రొద్దుపుచ్చవలను,

౭౯, శ్రీవైష్ణవులు తనను పరిభవించినను వారిమీద అపకారస్మృతి మానియుండుటే తనకు స్వరూపమని నిర్భరుడై యుండవలయును,

౮౦, శ్రీవైష్ణవులు గృహకృత్యముల విషయమై వ్యసనపడియిప్పుడే పరమ పదమునకు పోతే మేలని తలంచినప్పటికైనను, దివరవాస్తు వేచేసితే దానుని యేలుకొనువారెవ్వరున్నారని శ్రీవైష్ణవులకు మేలునుడలంచి మంచివార్తలు చెప్పుచు వారి సంకటములను పోగొట్టుటే తనకు స్వరూపము.

౮౧. శ్రీవైష్ణవ విరోధులను నిరసించుటకై సర్వేశ్వరుడు రామకృష్ణనృసింహాది దివ్యావతారముల నవతరించిన యవతారములయందు మానుషప్రతిపత్తియు, అర్చారూపములయందు తామ్రమృణ్మయ శిలా దారు విగ్రహములని ప్రతిపత్తియును జేయరాదు,

శరణాగత వార్త.

ముముక్షువై ప్రపన్నుండయినవాడు తనను చెరలో నుండునట్టి వానినిగాను, పెద్దసముద్రములో దరికానక కష్టపడునట్టి వానినిగాను, అంధునిగాను, పాముకరచినట్టి వానినిగానును అనుసంధించుకొనునది.

అనుసంధించుకొనుట యెట్లనఁగా— దేహమును చెరసాలనుగాను, దేహమునుబట్టియుండు భార్యాపుత్రాదులను తనతోబాటు చెరలోనుండువారినిగాను, అహంకార మమకారములను సంకెళ్ళనుగాను, నాశకరమగు ఆశను త్రాటినిగాను, అవివేకమును చెరసాల ఉడుపులనుగాను, ఇంద్రియములను ఒక్కొక్కరిని వెవ్వేరుగానుంచువారినిగానును, విషయములను అట్లు వెవ్వేరుగానుంచుటనుగాను, మనస్సును పీరిపైయధికారినిగాను, తనను చెరలోపడియుండునట్టివానినిగాను, సర్వేశ్వరుని చెరలో నుండి విడిపించునట్టి వానినిగానును అనుసంధించుకొనునది.

సంసారమును సముద్రమునుగాను, ఆశను పెద్దనీటినిగాను, మనోవికారమును వాయుక్షోభమునుగాను, అనురాగమును పెద్దసుడినిగాను, అహంకార మమకారములను అందులోనుండు మొసళ్లు మొదలగు దుష్టజంతువులనుగానును, ఆధ్యాత్మికాది తాపములను అలలనుగానును, శరీరమునుఓటి యోడనుగానును, దానినిరక్షించుట మొదలగువాటిని దానిపైనుండు భారమునుగానను, తనను పెద్దసముద్రములోపడి అల్లాడునట్టి వానినిగానును, సర్వేశ్వరుని ఉత్తారకునిగానును అనుసంధించుకొనునది.

మనస్సును కంటినిగానును, జ్ఞానమును దృష్టినిగానును

కామమును కాశమను నేత్రరోగమునుగాను, లోభమునుకామి
నినిగాను, ఉపభోగమును పురుషార్థమునుగానును, అకృత్యము
ల నాచరించుటనే మార్గమునుగానును, అజ్ఞానమును కాళ్ళబం
ధమునుగాను నరకమును పాడుగుంటనుగానును, తనను అంధు
నిగానును, సర్వేశ్వరుని ఆధారముగా చేతిలోపట్టుకొని నడుచు
టకుపయుక్తమగు కర్రనుగానును అనుసంధించుకొనునది.

సంసారమును చెట్టుగాను, శరీరమును పుట్టనుగాను,
ఇంద్రియములను దాని రంధ్రములనుగాను, విషయములను పా
ములనుగాను, వాటితోడిజేరటను విషమునుగాను, వాటితో
నేకాంతముగానుండుటను పామునిరచుటనుగానును, అనుభవ
మును వ్యాప్తినిగాను, మోహమును మూర్ఛనుగాను, తనను
పామునిరచినట్టి వానినిగాను, సర్వేశ్వరుని విషమును పోగొట్టు
నట్టి మందునుగానును అనుసంధించుకొనునది.

శ్రీ రరక వ వార్త.

ప్రపన్నుని యనుష్ఠానం బెట్టియనఁగా—ద్వయమును
తప్ప తక్కినవాటినన్నింటిని అనుసంధించుకొనుట సముద్ర
ఘోషమువంటిది యని నంజీయరుగారు సాయించుచుండును.

శ్రీ రరర వ వార్త.

అన్నియును కావలసినదిన్ని ప్రపన్నునికే. ఒక్కటిన్ని
అక్కఅలేనిదిన్ని ప్రపన్నునికే. సర్వేశ్వరుని సన్నిధిక్కి బోవు
టకుమునుపు యివియన్నియును కావలసియుండును. పోయిన
పిమ్మట ఒక్కటియును అవసరము లేదు. కంట్లోపీనుగయుండగా
పెళ్ళిచేయుట యశక్యమైనట్లు, ఈ శరీరములో నుండంగా
భగవత్కైంకర్యము నెరవేరజాలదు. సర్వేశ్వరుని బొందుటకు

విశుద్ధమైనది శరీరమొక్కటియే కాదు. తాను చేయునట్టి పుణ్య కార్యములును విశుద్ధములే. అది యెంతవలెనని, అలంకార ముకుగాను మెడలో ధరింపకొనినట్టి కంఠమొలకు ఆభరణము ఆలింగనము చేసికొనుటకు అటంకమగునట్లనియెఱుంగునది. ముందుగ భూషణములను (సత్కర్మఫలములను) అనుభవింపవలయును. భగవత్సంబంధమునది సంపాదింపకొనవలసినట్టిదికాదు (అనగా నది యెప్పటికిన్ని ఉన్నదే) ఆటంకము నుతొలగించుటయే ముఖ్యము. అనగా భగవత్ప్రాప్తికి అవశ్యముగాకావలసినట్టివి ఇచ్ఛాప్రవృత్తులని తెలిపినవారయిరి.

శ్రీ రంగ వాసి చిత్ర

ఒక దినమున కూరత్తాళ్వారులు శ్రీరామానుజుల వారి సన్నిధికి వెళ్ళి, ప్రపత్తి చేసినిబట్టి యుండునని విన్నవింపగా, శ్రీరామానుజులవారు ఇట్లు అనతిచ్చిరి. ప్రపత్తి కర్మాదులను విడిచియుండదు. ఒకటిలో వేయియుండదు. అయితే వెయ్యిలో ఒకటి యుండును. సముద్రములో గోష్పాదమంత నీరుకద్దు. గోష్పాదములో సముద్ర ముండదు. కావున అన్నియుప్రపత్తిలోఁగలవు అది యెట్లనిన, రాజకుమారుండు కర్పూరపుగడ్డను నోటిలోనుంచుకొని పళ్ళతో కొరుకుచుండునట్లు, ద్వయానుసంధానముఁ జేయుటయే కర్మమనఁబడుచున్నది. అతండు దాని రసమునుమ్మింగునట్లు, విడువకుండఅట్టిద్వయార్థమును అనుసంధించుకొనుటయే జ్ఞానమనఁబడుచున్నది. రాజకుమారుండు ఆ కర్పూరపురసమునలనైనురుచి యుండునట్లు, ఈతండును ద్వయమయొక్కయర్థానుసంధానమువలనఁగలిగినట్టి యానందమువ

లన పరవశుండై యుండుటయే భక్తియనఁబడుచున్నది. దానిని బట్టియున్న ప్రపన్ననియొక్క యనుష్ఠానముండుట యెట్లనఁగా— రాజకుమారుండు కర్పూరపుగడ్డను నోటిలోనుంచుకొని దాని రసమును మ్రింగునట్లు, ప్రపన్ననికి ద్వయార్థమును సంధానములేనియెడల కాలము గడవదు.

౨౨౬ వ వార్త.

ఒక దినమున నంజీయరుగారు భట్టరువారి సన్నిధికి వెళ్ళి ప్రపత్తియనఁగా— జ్ఞానవిశేషమా? క్రియావిశేషమా? యని యడుగఁగా, వారది వస్తువిశేషంబని అనఁగా భగవంతుండే యని సాయించిరి.

౨౨౭ వ వార్త.

తిరుమంత్రము (పసిబిడ్డకు) పోతపాల వంటిది. ద్వయమో, చనుపాలవంటిది యని యెఱుంగునది.

౨౨౮ వ వార్త.

గట్టుకులోపలనుండు కావేరి గాను, గట్టుపొర్లిపోవునట్టి కావేరిగానును, దానిలో బిగుట కనుకూలమగు రేవు గానును మనకు ద్వయముండ గలదు. అది యెట్లనఁగా— పరమపదము గట్టుపొర్లినకావేరివంటిది. రామకృష్ణాద్యవతారరూపమగు నిభవము గట్టుకులోపలనుండు కావేరి వంటిది. దానిలోఁ బ్రవేశించుటకు రేవు వంటివి తిరుమంత్రమును, ద్వయమును.

ఈ తావులనుండు వానిని జూచుట యెచ్చటననఁగా— అనందాళ్వానుగారి వడిలోను, శ్రీయాంజనేయుల వారి వఱిస్థల

ముగంచును, నేనై ముతలియారి జెట్టెముక్రిందునున్న ఉండు నట్టినాఁడు గదా! మనకు ప్రాప్యుండు.

శ్రీ రంగ వార్త.

తిరుమంత్రము భగవదాజ్ఞ మనియు, ఆళ్వారుల ప్రబంధములు సోపానములనియు, భగవచ్ఛేషమోయ్యును, తప్ప దారిన పోవునట్టి యీయాత్మను సర్వేశ్వరునితో జేర్చుటకు ఆధారముగా పిరాట్టి యున్నదనియును అనుసంధించుకొనునది.

శ్రీ రంగ వార్త.

తొండనూరు నంబిగారి యంతిమదశయంను మరు తూర్ నంబిగారు సేవించుటకురాఁగా, ఈయాత్మ సర్వేశ్వరుని యాశ్రయించి కడతేరుట కుపయుక్తమగు ఒక యుపదేశమును సాయింపవలయునని యడిగిరి. అంతట వారిట్లు సాయించిరి, సర్వేశ్వరునికి లేనిదై ఈయాత్మకుమాత్రము కలదై సర్వేశ్వరుని లభించుటకు తగినట్టి మూల్యమైనది యంజలి యొక్కటియే అది యెట్లనిన, దొంగలుపట్టుకొని బాధించునప్పుడు తెలిసినవాఁడొక్కఁడు కనబడి రక్షించునట్లును, గరుడముద్రను వేయుటవలను సర్పముకరచినందున గలిగిన విషము దిగిపోవునట్లును, మనలను రక్షింపఁజేయుటకు పిరాట్టి యొక్కతె కలదని నిశ్చయించుకొని యుండుటయే కావలసినది. ఈ యధికారి యావజ్జీవమును ఇవ్విధమున అనుసంధించుకొనుచుండునది. అది యెట్లనిన, సర్వేశ్వరుండును నిత్యుండు. ఆత్మయును నిత్యుండు. ఇట్లుండ, ఈ పంచేంద్రియములును ఈయాత్మను బాధింపుచున్నవే! అని దుఃఖపడుటయు, చాలాకాలముగ కష్టపెట్టినట్టి శత్రుముల్లోనుండి సర్వేశ్వరుని రక్షకునిగాఁ దలంచుకొనుటట్లుంచి

యున్నాడే? అనుకొనియుండుటయు, ఈ రోజువరకును ఈ శరీరము బాధించుచున్నది. ఇంకను బాధించునేమో? అని భయపడుచుండుటయు, సర్వేశ్వరుని పొందుటకుగాను మనస్సైనను సుకృతముఁ జేసియుంటిమా? కష్టముల కేల భయపడవలెను? ఉపాయోపేయములు రెండున్నవాఁడేదైన పిమ్మట తనస్థితినిఅనుసంధించుకొని తొట్రుపడుటయు, వానిగుణములను-అనుసంధించుకొనుటచే నిర్భరుండగుటయున్న, ఈ రెండువిధములగు ఆకారములనున్న ప్రకృతిసంబంధము పోవువరకును అనుసంధించుకొనునట్టివాఁడు అధికారియగును. ఇట్టి యధికారి ఉపాయానుష్ఠానము విషయమునఁ జేయవలసినది యెద్దియునులేదు. ద్వయముయొక్క పూర్వఖండముయొక్క యర్థమును అనుసంధించుకొనినట్లయిన, ఒక గర్హ్యవాచను తుంచుటకును ప్రాప్తిలేదు. (అంతమాత్రమున్న ఈతండు చేయవలసినది లేదు) ఉత్తరఖండముయొక్కయర్థమును అనుసంధించుకొనినట్లయిన, వేఱొక్కయుపాయము నవలంబించుట కవకాశము లేదు.

జ్ఞానము నొసంగునట్టివాఁడు ఆచార్యుండు. జ్ఞానమును వృద్ధిపఱచునట్టివారు శ్రీవైష్ణవులు. జ్ఞానముచేఁ దెలియనలసినట్టివాఁడు సర్వేశ్వరుండు. జ్ఞానమువలని ఫలము భగవత్కైంకర్యము. అట్టిఫలమునఁగల భోగ్యత భాగవతకైంకర్యము.

శ్రీరామానుజులవారు మునలియాండానుకు సాయించిన పది వార్తలు.

ఒక దినమున శ్రీరామానుజులవారు ప్రశ్నోత్తరంగా విల్లిదాసుల నిమిత్తమున శ్రీముదలియాఁడానుగారికి పది వార్తలను సాయించిరి. అవి యెట్లనిన, ఒక దినమున ముతలి

యాండానుగారు సంతోషముతో నుప్పొంగుచు శ్రీరామానుజులవారి సన్నిధికినచ్చి దండము సమర్పించి మనస్వాములపను మనకున్న ఉండుకున్నట్టి తారతమ్యముం దెలుపమని ప్రార్థించిరి. అంతట శ్రీరామానుజులవారున్ను మేమేయీవిషయమును తెలుపం దలంచియుండ, మీరే యడిగినారే! యనుచు మిక్కిలి సంతోషపడి వేదశాస్త్రములనున్ను ఇతిహాస పురాణముల నున్ను బాగుగ పరిశీలించి మనయాళ్వారులచే తమప్రబంధములయందుం దెలుపబడినట్టిదియు, రహస్యముగా నున్నట్టి యర్థమును పదివార్తలుగా నిట్లు తెలిపినవారయిరి.

మొదటి వార్త :— మనకున్న మనయాచార్యులకుం గల తారతమ్య మెద్దియనఁగా— మనము ఎద్దిచేసినను లోక సంగ్రహార్థము చేయుదుము. వారో, లోకముతో సంబంధమును విడిచి, శ్రీమన్నారాయణుని పూజించుచుందురు.

రెండవ వార్త :— తక్కిన దివ్యదేశములకును, శ్రీరంగము, తిరుపతి, కంచి యీదివ్యదేశములకుంగల తారతమ్యము మనకున్న మనయాచార్యులకున్న కలదు. అది యెట్లనఁగా, తెప్పకొమ్మ్యామీద ఈదువారు రెండుప్రక్కలను పట్టుకొని యుండునట్లు, మనము రెంటినిన్ని (భగవంతునిన్ని కర్మానుష్ఠానమునున్ను) అవలంబించి యుందుము. వారో, సారము నెఱింగినవారై పడవమీద పోవువారు ఉన్నచోటనుండునట్లు, సర్వేశ్వరునిపై భారమునైచి నిశ్చింతగా నుందురు.

మూఁడవ వార్త :— తక్కిన ఆళ్వారులకును పెరియాళ్వారులకుంగల తారతమ్యము మనకున్న మనయాచార్యులకున్న కలదు. అదియెట్లనిన, మనకు ఒకప్పుడు బుద్ధి మందము

గాను పరిమొక్కప్పుడు నిర్మలముగాను నుండును. వారికో బుద్ధి ఎల్లకాలమును నిర్మలముగానుండుటచే వారు భగవంతుని స్తోత్రము చేయుచు మంగళాశాసనము చేయుచుందురు.

నాల్గవ వార్త:— నదులకున్న సముద్రమునకున్నగల తారతమ్యము మనకున్న మన యాచార్యులకున్నగలదు. అది యెట్లనిన, మనము సంసారమనెడి సముద్రములోను అందుండు సుడులలోను, తుపానులలోనున్న పడియుండి యందుమూలక ములగు సుఖదుఃఖములవలన శోకహర్షంబులను బొందుచుందుము. వారన్నచో, అట్టి సుఖదుఃఖములతో రెంటికొనును సంబంధములేనివారై 'తళర్తనతనకుమ్ శారార్' (శోకించుటను దాని సమీపమునున్న బొందరు) అనియు, 'తిరుత్తుయరమ్ తడాయేల్' (నీవు పెట్టునట్టి కష్టమును పోగొట్టియెనను) అను తిరుమొళ్ళలయందు సాయించిన విధమునందురు.

అయిదవ వార్త:— అణువుకున్న మహామేరువు కుగల తారతమ్యము మనకున్న మన యాచార్యులకున్న కలదు. అది యెట్లనిన, మనము సంబంధము, కుడి, గోత్రము, సూత్రము వీటిని గలిగియుందుము. వారో, భగవత్సంబంధ జ్ఞానమును తదనురూపమగు అనుష్ఠానమే కుడి, గోత్ర, సూత్ర ములని తలంచియుందురు.

ఆరవ వార్త:— చెరుకుకున్న, కలకండకున్న గల తారతమ్యము మనకున్న మనయాచార్యులకున్న కలదు. అది యెట్లనిన, మనము వేదశాస్త్రమనెడి చెరకుగడను కొరికి కొరికి పండ్లనొప్పియెత్తి యుందుము. (అనగా వేదమునందుఁ జెప్పియున్నట్టి కర్మంబుల నాచరించుచు కష్టపడి యుందుము)

వాఁడో వేదశాస్త్ర సారంబగు వ్యర్థం బనెడి కలకండను భుజించి యానందించి యుండును.

ఏడవ వార్త :— నిత్యవిభూతి లీలావిభూతులకుఁ గల తారతమ్యము మనకున్ను మన యాచార్యులకున్ను గలదు. అది యెట్లనిన, మనము 'మణ్ణులగైనై పెర్ నాఱ్ఱ్ శెయ్యా' (భూలోకమునందు జన్మింపఁజేసితివేని నేనేమి చేయగలను?) అనియు, 'అరువి తిన్నిడవఱ్ఱి నిన్న డైన్దేన్' (ఈ భూలోకము నా యొక్కజ్ఞానమును నశింపఁజేయుచుండఁగా నిన్ను శరణుజొచ్చితిని) అనియు, 'ఎలనీకాట్టిప్పడుప్పాయో' (నిన్ను విడనాడునట్లు చేయువాటిఁజూపించి నన్ను చెడఁబెదవా?) అనియు, 'తిరుమాలే ఇనిచ్చెయ్వతొన్నత్తిరైయే' (ఓ శ్రీయఃపతీ! ఇఁకచేయవలసిన దెద్దియో తెలియదు) అనియును సాయించియున్నట్లు భయపడి, కలవరముతో నుందుము. వారన్నట్లు 'ఇన్ఱైత్తిరిన్ఱే ఉయ్ ఇవ్వులగిల్ నాళ్' (ఈలోకమునందున్నను దుఃఖములేకుండ యున్నాను) అనియు, 'నావినాల్ నవిన్ఱిన్ఱ మెయ్ తినైన్దే' (వాక్కుతోస్తుతించి యానందించితిని) అనియు, 'నమ్బువార్ పడివైకుఱ్ఱుమ్ కాణ్మిన్' (శ్రీ నమ్మాళ్వారులు సాయించిన పాశురములను రక్షకమని నమ్మియుండిన వారువేంచేసియుండు దేశమే పరమపదము) అనియు, 'శెయ్ తలయెల్లునాల్ పుల్ పోల్ అవర్ శెయ్వన శెయ్తుకొళ్ళ' (పొలమునందు నారు పెరుగఁగా, పొలముకు స్వామియైనవాఁడు తనకుఁదోచినట్లు చేసికొనునట్టివిధమున) అని సాయించినట్లు వేంచేసియుందురు.

ఎనిమిదవ వార్త :— చేయుంబగళ్ళకుఁ గల తారతమ్యము మనకున్ను మనయాచార్యులకున్ను గలదు. అదియెట్లు

నిన, మనము వేదమనెడి యంధకారములోపడి తడమాడు చుందుము. వారో, సర్వేశ్వరుని సహస్రతిరునామంబులం దెలిసికొని యుంటయనెడి జ్ఞానదీపపు వెలుతురున సర్వేశ్వరుండు పంచపాండవుల నిమిత్తము ఉపదేశించినట్టి శ్రీ భగవద్గీతలయందుం జెప్పియున్న ప్రకారము ప్రవర్తించుదురు.

తొమ్మిదవ వార :— రత్నముకున్ను పాషాణముకుం గల తారతమ్యము మనకున్ను మన యాచార్యులకున్ను గలదు అది యెట్లనిన, మనము, 'మన్దిరాహే మన్దిరత్తాల్ మరవాతే న్నుమ్ వాళ్గుదియేల్ వాళలామ్ మడనెజ్జమే' అన్నట్లు ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములయందు సంధ్యావందన మంత్రములను జపించుచుందుము. వారో, 'అన్దియాలామ్ పయనజేక్' అన్నట్లు, తిరుమంత్రమును అనుసంధించుకొనుచుందురు.

పదియవ వార్త :—పతివ్రతకున్ను రంకుబోతుకున్ను గల తారతమ్యము మనకున్ను మన యాచార్యులకున్ను గలదు. అది యెట్లనిన, మనము ఆగ్నేయాదులకు శేషభూతులమని తలంచి యుందుము. వారో, సర్వేశ్వరునికే శేషభూతులమని యును తక్కినవారికెవ్వరికిని శేషభూతులము కామనియును తలంచుకొనియుందురు. ఇదియే వారికిగల యతిశయము. ఇట్టి యాధిక్యమే పెరియ పెరుమాళ్ళయందును, నంబెరుమాళ్ళ యందును, అప్పక్ అను వారియందును, పెరియనంబిగారియం దును జూడవచ్చును. ఇట్టి తారతమ్యమునే మీరున్న మేము న్న ఇంక పెద్దలును అందఱును అనుసంధించు కొనవలసినది యని శ్రీ రామానుజులవారు ముతలియాండానుకు సాయంప గా, అంతట దాసుండు ఇంతకాలము అపచారపడి యున్నాను

ఇంక చేయవలసినది యేమున్నది అని శ్రీముదలియాండాను గారు విన్నవించిరి. శరణాగతుం డైనట్టివానికి ఈపదివార్తలును మనస్సులో బాగుగా నాటినట్లయిన, పరమపదముతప్పక సిద్ధించునని శ్రీరామానుజులవారు శ్రీముదలియాండానుగారికి నాయించిరి.

రసిక వార్త.

ఒక దినమున ముతలియాండానుగారు శ్రీరామానుజుల వారి సన్నిధికివెళ్ళి దండమునమర్పించి ముముక్షువై ప్రపన్నుండయినట్టి యీ చేతనుడు ఈలోకమునన్నంతకాలము ప్రొద్దు పుచ్చుకొనవలసినది యెట్లనివిన్నవింపగా వారిట్లు నాయించిరి.

గురుపరంపరానుసంధానముతో ద్వయమును అనుసంధించుకొనవలసినది.

ద్వయమనునది ఉభయవిభూతి నాయకుండై శ్రియఃపతియగు పరమేశ్వరుండును, అమ్మవారులును, నిత్యసూరులును వేంచేసియున్నట్టి పీఠము వంటిది.

శ్రీరంగనాథునియొక్క పొందికగానున్నట్టి శ్రీపాదంబులను సేవించినతోడనే యది యండతికిన్ని సర్వసాధారణముగ అనుసంధాన యోగ్యముగా నుండును.

శ్రీరంగనాథుని అభయహస్తమును సేవించినప్పుడు అది అనన్యశరణ్యులగు శ్రీవైష్ణవులకు మాత్రమే అనుసంధాన యోగ్యముగా నుండును.

శ్రీరంగనాథుని తిరుముఖమండలమును సేవించినతోడనే అది నిత్యసూరులకు మాత్రమే అనుసంధాన యోగ్యముగానుండును.

ప్రాప్యవస్తువును ముఖ్యముగాఁ దెలుపునట్టిదియగు తిరు మంత్రమును శ్రీరంగనాథుని శ్రీపాదములను సేవించునప్పుడు అనుసంధించుకొనునది.

ప్రాపకమును ముఖ్యముగాఁ దెలుపునట్టిదియగు చర మశ్లోకమును శ్రీరంగనాథుని అభయహస్తమును సేవించున ప్పుడు అనుసంధానము చేసికొనునది.

రెంటినిన్ని తెలుపునట్టిది యగుటంజేసి మిక్కిలిభోగ్యం బైనట్టి ద్వయమును శ్రీరంగనాథుని తిరుముఖమండలమును సే వించునప్పుడు అనుసంధించుకొనునది.

రగిత వార్త.

మత్స్యముయొక్క శరీరమంతయును జలమయముగా నుండునట్లు, శ్రీదేవి సర్వేశ్వరుని రూపాదులకు నిరూపకురా లగుటంజేసి, శ్రీమంతుఁడగు సర్వేశ్వరునియొక్క శరీరమంత యును శ్రీమయముగా నుండగలదు. కావున (శ్రీఞ్ సేవాయామ్) అను ధాతువుయొక్క యర్థమును ప్రకాశింపఁ జేయునదియై పురుషకార స్వరూపమగు 'శ్రీ' అను తిరునామమును పెరు మాళ్ళయొక్క పాదస్థలమును సేవించునప్పుడు అనుసంధించు కొనునది.

'మత్' అను దానిని ఉచ్చరించునప్పుడు పురుషకార ము నిత్యమైనది యని యనుసంధించుకొనునది.

'నారాయణ' అను పదమును ఉచ్చరించునప్పుడు ఆ శ్రయణమును సులభమైనట్టి దానినిగాఁ జేయునట్టి వాత్సల్యా దిగుణములనున్ను ఆశ్రితుల కోరికలను నెరవేర్చుటకు ఆవశ్య

కములగు జ్ఞానశక్త్యాది గుణములున్న కలవాఁడని సర్వేశ్వరుని యనుసంధించుకొనునది.

'చరణౌ' అను పదమును ఉచ్చరించునప్పుడు శ్రీరంగనాథుని శ్రీపాదములను అనుసంధించుకొనునది.

'శరణం' అను పదమును ఉచ్చరించుగప్పుడు శరణ్యుండగు పెరుమాళ్ళయొక్క అభయహస్తమును అనుసంధించుకొనునది.

'ప్రపద్యే' అను పదమును ఉచ్చరించునప్పుడు వానిని బొందకోరువాఁడగు తాను సర్వేశ్వరుని అందులకు గానగు ఉపాయమునుగాను స్వీకరించుటయని యనుసంధించుకొనునది.

'శ్రీమతే నారాయణాయ' అను పదములను ఉచ్చరించునప్పుడు స్వామినియై, సర్వేశ్వరునికి భార్యయై, ప్రాప్యయై, కైంకర్యనర్పకియై భగవంతునికి సంతోషమును గలుగఁజేయునదియై, భగవంతుండు సంతోషపడఁగా జూచి యానందించునట్టిది యగు పిరాట్టితోఁగూడ చేరియుండువాఁడును, శేషత్వవృత్తియగు కైంకర్యమును అంగీకరించునట్టినాఁడగు సర్వేశ్వరుని యొక్క ధారకత్వ, వ్యాపకత్వ, నియంతృత్వ స్వరూపములను వాటినిబట్టి యుండునట్టి వాత్సల్యాది గుణములనున్న, అట్టి స్వరూపగుణంబులను ప్రకాశింపఁ జేయునట్టివియు పంచోపనిషన్మయంబులగు దివ్యమంగళ విగ్రహంబులను, అట్టి విగ్రహముల గుణంబులగు సౌందర్య సౌకుమార్యాదులను, ఆశ్రితులయినట్టి వారియొక్క విరోధులను నశింపఁ జేయునట్టి శౌర్యాదులను, దివ్యమంగళ విగ్రహమునకు అతిశయముఁ గలుగఁజేయునట్టివియగు దివ్యాభరణంబులను, అట్టి దివ్యాభరణములను అనుభ

వించుటలోనగు విఘ్నములను నశింపఁజేయునట్టి దివ్యాయుధం బులను వీటినన్నింటినిన్ని పెరుమాళ్లు శ్రీవైకుంఠ మనఁబడు నట్టి దివ్యనగరమునందుండు దివ్యమండపమునందు, తిక్కిన అమ్మవారులు చామరక్రైంకర్యాదులను చేయుచుండఁగా, తన స్వామిత్వము ప్రకటితమగునట్లు వేంచేసియున్నట్టి స్థితిని మన స్సుకుఁ దెచ్చుకొని యనుసంధించుకొనునది.

'ఆయ' అను దానిని ఉచ్చరించునప్పుడు, సర్వేశ్వరుండు శేషియగుటంజేసియు, తానో శేషభూతుండగుటం జేసియు తాను సమస్తకైంకర్యముల నొనర్చునట్టి భాగ్యము గలవాఁడు కావలయునని యనుసంధించు కొనునది.

'నమః' అను పదమును ఉచ్చరించునప్పుడు 'వ్యక్షరస్తు భవేన్మృత్యుః' (మకారము మృత్యువు) అనియు, 'మమేతి ద్వ్యక్షరోమృత్యుః'(మమ=నాది అనెడి రెండుఅక్షరములును మృత్యువు) అనియు, 'యానే యెన్ననతే యెన్నిరున్దేఁ' (నేను నాదియని తలంచియుంటిని)అనియునుసాయించియున్నట్లు'మః' అను దానియర్థమగు అహంకారమును 'త్ర్యక్షరంపరమంపదం' (నమమ అను మూడు అక్షరములును పరమపదము) అనియు, 'నమమేతిచ శాశ్వతం' (నమమ అనునది శాశ్వతమైనది) అనియు, 'యానేనీయెన్నుడైమైయుమ్నీయే' (నేనున్ను నీవాఁడను నాశరీరమున్ను నీదియే) అని సాయించినట్లు, అహంకారమును నిషేధించునట్టిదియగు నకారముయొక్క బలమువలన నట్టి యహంకారమును నిషేధించి, 'తనక్కేయాక' (సర్వేశ్వరుండు తన యుపయోగమునకై నన్ను గొనుపోవునది) అని శ్రీనమ్మాళ్వారులు సాయించినట్లు, తనకుగానొకప్రయోజనము

లేనివాఁడై సర్వేశ్వరుని యుద్దేశమునే ప్రయోజనమునుగాఁ గొని, యింతకుముందుచెప్పినట్టి సమస్తకైంకర్యముల నొనర్చునట్టి భాగ్యమును గలుగఁజేయుమని పెరుమాళ్లయొక్క తిరుముఖ మండలమును సేవించుచు అనుసంధించుకొనునది యని శ్రీరామానుజులవారు సాయించిరి.

—ఈడ రహస్య వార్త.—

ముముక్షువై ప్రపన్నుండైనట్టివాఁడు తెలుసుకొనవలసినట్టి యర్థములు నాల్గు కలవు. వీటిలో అధ్యవసాయ రూపములయినవియును నాల్గు కలవు. అవియేవి యనఁగా— ప్రాప్యమును, ప్రాప్త్యధ్యవసాయమును, ప్రాపకమును ప్రాపకాధ్యవసాయమును, ఆచారమును ఆచారాధ్యవసాయమును, భోజనమును, భోజనాధ్యవసాయ మనునవి.

వీటిలో ప్రాప్యమనఁగా— అవిద్య, కర్మ, వాసన, రుచి, ప్రకృతి సంబంధములు నివర్తించి అర్చిరాది మార్గముగుండ శ్రీవైకుంఠముకుఁబోయి, అచ్చట గలుగునట్టి సంపూర్ణ భగవదనుభవమువలనఁ గలిగినట్టి ప్రీతివలనఁ జేయునట్టి కైంకర్యము. దీనివిషయమగు అధ్యవసాయమనఁగా— కైంకర్యముతప్ప తక్కిన ధర్మార్థముల విషయమునను, మోక్షముతప్ప తక్కిన కైవల్యాది పురుషార్థముల విషయమునను భోగ్యములనెడి తలంపు లేనివాఁడై యీకైంకర్యమే పరమప్రాప్యంబనెడి నిశ్చయముతో నుండుట.

ప్రాపకమనఁగా— సౌలభ్యాది కల్యాణగుణ విశిష్టుండై, విగ్రహవిశిష్టుండైయున్నట్టి సర్వేశ్వరుండు. ఈ విషయమున అధ్యవసాయమనఁగా— పెరియపిరాట్టియొక్క పురుషకా

రపూర్వకముగ అట్టి సర్వేశ్వరుఁడే మోక్షోపాయంబని తలంచుకొని, యుపాయాంతరము లగు కర్మజ్ఞానాదుల విషయమున మనస్సుపోకుండ, ఈ యుపాయమే వేఱొక్కదాని సహాయము నెంతమాత్రము అపేక్షింపనిదియనినిశ్చయించుకొనియుండుట.

ఆచారమనఁగా— ఇట్లు ఉపాయ స్వీకారముఁ జేసి నట్టివాఁడు యావజ్జీవమును మనోవాక్కాయఁబులతో తన స్వరూపమునకు అనుకూలముగ ప్రవర్తించుట. అది యేమనఁగా—పర, వ్యూహ, విభవాదులకంటెనున్న అర్చావతారము నకుఁ గల సౌలభ్యమునందు మిక్కిలి ప్రీతిగలవాఁడై యుండు శ్రీవైష్ణవులకు అనుకూలములగు వాటిఁ జేయుటయు, ప్రతికూలములయినట్టి వాటిని చేయకుండుటయును. ఈ విషయమున అధ్యవసాయమనఁగా— పైనిచెప్పినట్లు అనుకూలములయినట్టి వాటిని చేయునప్పుడును, ప్రతికూలంబులయినట్టి వాటినిచేయకుండునప్పుడును, ఖ్యాతికిగానుగాగాని, స్వలాభమునకుగానుకాని, గౌరవమునకుగానుకాని దృష్టప్రయోజనమునకుగానుకాని, భగవత్ప్రాప్తికి సాధనమనిగాని, తలంచుకొనిచేయక, అట్లుప్రవర్తించుటయే స్వయముగ ప్రయోజనమని తలంచుకొని యుండుట.

భోజనమనఁగా— న్యాయార్జితంబైనట్టిద్రవ్యముఁగొని, కడుపునిండునట్లు తినవలయునని కొనక, అకలితీరితే చాలునని కొని జీవించునట్టి జీవనము. ఈవిషయమున అధ్యవసాయమనఁగా— అనుకూలులయినట్టివారిని నిర్బంధపెట్టి జీవించుటయు ప్రతికూలులయిన వారి దయను అపేక్షించి జీవించుటయు, బియ్యము, గంధము మొదలగు ధారక భోగ్య పదార్థములకై యాశపడి యొకరిని యాశ్రయించి జీవించుటయును వీటి నెంత

మాత్ర మవలంబింపక, వ్యాయార్జితంబైనట్టి ద్రవ్యముతో జీవనము చేయుట ప్రపన్నుని కృత్యము.

శ్రీ రంగేశ వార్త.

స్వరూపము విషయమున జ్ఞానమును, స్వరక్షణము విషయమున అశక్తియును, ప్రాప్యము విషయమున త్వరయును ప్రాపకము విషయమున అధ్యవసాయమును, విరోధి విషయమున భయమును, ఉద్దేశ్య విషయమున గౌరవమును, ఉపకారము విషయమున కృతజ్ఞతయును, ఉత్తారకుని విషయమున ప్రతిపత్తియును, ఇవి యవశ్యముగ ఉండవలసినవి.

స్వరూప విషయమున జ్ఞానమనఁగా— ‘కణ్ణపురమొన్ఱుడైయానుక్కడియే నొరువర్క్కరియేనో’’ (తిరుక్కణ్ణపురమునందు వేంచేసి యున్నట్టి పెరుమాళ్లకు దాసుండనైనట్టి నేను వేఱొక్కనికి దాసుండనగుదునా?) అని తలంచి యుండుట.

స్వరక్షణ విషయమున అశక్తియనఁగా— ‘ఎన్నాల్ శెయ్‌కేక్ కూరేకళ్‌కిణ్ ఎట్టుమెన్ శెయ్‌కిన్ఱాయ్’ (నేను ఏమి చేయగలను. నాకు రక్షకులు మీకంటెను ఎవ్వరు కలరు నన్ను ఏమిచేయనున్నావు) అని తలంచియుండుట.

ప్రాప్యవిషయమున త్వరయనఁగా ‘మూగవైకుణ్డమ్ కాణ్బతర్కెన్నినమేగమెణ్ణుమ్’ (గొప్పదియగు శ్రీవైకుంఠమును సేవించుటకు నామనస్సు నిరీక్షించుచున్నది) అని తలంచి యుండుట.

ప్రాపకవిషయమున అధ్యవసాయమనఁగా ‘కళవాయ్ తున్బమ్ కళైయాతొళివాయ్ కళకణ్ మఱ్ఱిలేన్’ (నీవు దుఃఖం

చినా సరే రక్షింపకపోయినా సరే నీవ్రతప్ప నాకు వేరే గతు కులు లేరు) అని తలంచుకొని యుండుట.

విరోధివిషయమున భయమనఁగా— ‘పామ్బాడొరు కూర్రె యిలే పయిన్జాప్పోల్’ (పాముతోఁగూడ ఒకతావున నుండుటవంటిది యీశరీరముతో నుండుట) అని తలంచుకొని యుండుట.

ఉద్దేశ్యుల విషయమున గౌరవమనఁగా— ‘అవనడి యార్ శిరుమామనిశరాయెన్నై యాండారింగేతిరియ ఉడు మోపావియేనుక్కు’ (వానిదాసులు చిన్నవారయినను నన్ను పాలించునట్టివారై యీలోకమునందే సంచరింపఁగా, భగవంతుని యాశ్రయించుట పాపియగు నాకుతగునా?) అని తలంచియుండుట.

ఉపకార విషయమున కృతజ్ఞతయనఁగా— ‘ఎన్నై త్తీమనం కెడుత్తాయ్’ (నాయొక్క చెడ్డమనస్సును పోగొట్టినావు’ అనియు, ‘మరుపిత్తొళుమ్ మనమేత్తందాయ్’ (శుద్ధతో దండము సమర్పించునట్టి మనస్సు నిచ్చినావు) అనియు, ‘ఉనక్కెక్కైమ్మాఱ్ కేఁ’ (నీకు నేనేమి చేయగలను) అనియును తలంచుకొని యుండుట.

ఉత్తారకుని విషయమున ప్రతిపత్తియనఁగా— ‘ఆవి కోర్‌పత్తుకొళ్వుమ్బు నిన్నలాలతిక్కేఁ’ (నాకు ఆధారపడుటకు నిన్నుతప్ప వేఱొక్కని నెఱుంగను) అనియును తలంచుకొని యుండుట.

ప్రియపతియగు సర్వేశ్వరునిబట్టి చూస్తే జీవాత్మలకు అత్యంత పారతంత్ర్య శేషత్వములు స్వరూపంబని పదాచా

న్యాప దేశమువలన లభించినట్టిదియు, సకలవేద సంగ్రహమగు శ్రీమదష్టాక్షరీ మంత్రమునందుండు ప్రథమ (ఓమ్) మధ్యమ (నమః) పదములవలనఁ దెలిసికొని, తననుతాను రక్షించుకొను విషయమున శక్తియును, ప్రాప్తియును లేకపోవుటంజేసి మంత్రరత్నంబని ప్రసిద్ధివడసిన ద్వయముయొక్క ఉత్తరవాక్యము వలన ప్రతిపాదింపఁబడినట్టి పురుషార్థము సిద్ధించుటకుగాను అందుండు పూర్వవాక్యమువలన ప్రతిపాదింపఁబడినట్టి సిద్ధోపాయంబగు శ్రీయఃపతియొక్క శ్రీపాదములే మోక్షోపాయముగాను నమ్మియున్నట్టి యధికారికి ప్రపత్తితప్ప అంతకుపైగా కావలసిన దెద్దియును లేదు. కావున అష్టాంగయోగ యుక్తమగు కర్మయోగమును, దానికుపాయంబగు జ్ఞానయోగమును, దానికుపాయంబగు భక్తియోగమును, అన్నింటికిని అంగములుగాను అనుష్ఠింపవలసినవియగు వర్ణాశ్రమ ధర్మములను వీటిని గీతోపనిషదాచార్యుండు (శ్రీకృష్ణుఁడు) త్యాజ్యంబులగుటచే నంతకర్తవ్యములుకావనివిధించినందునఁ'మామేకంశరణంవ్రజ'అనుతావున ఉపాదేయంబగుటచే కర్తవ్యముగాను విధింపఁబడినదై షడంగయుక్తమగు ప్రపత్తియే యధికారముగా నుండగలదు.

రఘిగి వ వార్త.

ప్రపన్నుండయినవానికి పైని గనఁబఱచిన ఉపాయానుష్ఠానమునఁ బ్రవేశించుట స్వరూపవిరోధి. ఉపేయమును (కైంకర్యమును) విడనాడుట ప్రాప్యరుచి విరోధి. ఈరెంటికిన్ని నిదర్శనభూతులు సీతాపిరాట్టియును శ్రీ లక్ష్మణస్వామి వారున్ను. అది యెట్లనిన, సీతాపిరాట్టి తనను తాను రక్షించుకొనునట్టి శక్తికలదైనను, తనయొక్క స్వరూపంబగు పారతంత్ర్యమును

పురస్కరించుకొని అశోకవనమునందు పెరుమాళ్ళకై నిరీక్షించుచుండెను. పెరుమాళ్లు అరణ్యమునకు వేంచేయునప్పుడు శ్రీలక్ష్మణస్వామివారిని యింటివద్ద యుండమని చెప్పినప్పుడు పెరుమాళ్ళనువిడిచి తాను ప్రాణములను ధరించియుండజాల ననిచెప్పి శ్రీలక్ష్మణస్వామివారు పెరుమాళ్ళతోఁగూడ అరణ్యమునకుఁబోయి సర్వవిధ కైంకర్యముల నొనర్చినవారయిరి.

ద్వయముయొక్క పూర్వఖండమును అనుసంధించుకొని నట్లయిన, తనను తాను రక్షించుకొనుటకై క్రిందపడియుండు గడ్డిపాచను పైకెత్తుటమాత్రమైనను స్వప్రయత్నముఁ జేయుట కవకాశము లేదు. ఉత్తరఖండమును అనుసంధించు కొనినట్లయిన, సాహసకృత్యముల నాచరించెదమని భగవంతుని యల్లరిపెట్టుట కవకాశము లేదు. ఈరెండు ఖండముల యర్థమును అనుసంధించుకొనుటచే ముముక్షుత్వాధికారముతో విరోధించునట్టివి యగు కామ్యకర్మములను, సామాన్యశాస్త్రముచే ప్రతిపాదింపఁబడినట్టి ద్వాదశాష్టాది ప్రాయశ్చిత్తాదులను, ఉపచారత్రయమును, ఇవ్విధములగు శాస్త్రీయోపాదానంబులను బొత్తుగ విడిచిపెట్టి అనిష్టనివృత్తి పూర్వకమగు ఇష్టప్రాప్తికిగాను సిద్ధోపాయమును (సర్వేశ్వరుని) స్వీకరించి, అటుపిమ్మట తననుతలంచుకొని నిర్భరుండై, శ్రియఃపతిని తలంచుకొని నిర్భరుండును నిస్సంశయుండునై, కాలము గడచిపోవుచున్నదనియు, కర్మము క్షీణించుచున్నదనియు, పరమప్రాప్యము సమీపించుచున్నదనుకొని, ఇంకమీఁదుపొందబోవునట్టిఫలమునుతలంచుకొని సంతోషించుచుండునట్టివాఁడై ఈ ప్రతిబంధకముతో (శరీరముతో) నుండువరకును భగవంతునివిషయమునను భాగవతుల

విషయమునను మోక్షోపాయంబనెడి తలంపుగలిగి, అహంకార మమకార రహితుండై స్వయముగ ప్రయోజన భూతములగు కైంకర్యంబుల నొనర్చుచు నుండువాఁడు ముక్తపురుషునితో సమానుండు.

రహస్య వార్త.

ప్రపంచము కంతకును హితమును బోధించునట్టి వేద ములయందును, వేదార్థములను నిర్ణయించుటకై ప్రవర్తిం చినట్టివియగు స్మృతీతిహాస పురాణములయందును, శ్రేష్ఠమై నట్టిదిగాను ప్రసిద్ధంబై సర్వేశ్వరునియొక్క సొత్తయి, సర్వా త్మలకున్ను ఆవశ్యకంబైయున్నట్టి యుపాయోపేయంబులను ప్రతిపాదించుటచే ద్వయమని ప్రసిద్ధిపొందినదై యున్నట్టి ద్వ యమందుండు రెండువాక్యములు పదియర్థములను బోధించు చున్నవి.

అవి యేవియనఁగా — శ్రియఃపతిత్వమును, నారాయ ణత్వమును. నారాయణునియొక్క సర్వలోక శరణ్యంబులగు చరణారవిందములను, అవి ప్రాపకమగుటయును, వాటివిషయ మున ఈచేతనుఁ డొనర్చినట్టి ప్రార్థనయును, పిరాట్టికిన్ని పెరుమాళ్ళకున్ను సమస్తములగు ఆత్మలున్ను నిత్యకైంకర్య మొ నర్చుటలోనగు సంబంధమును, కైంకర్యముఁ గొనునట్టి సర్వే శ్వరునియొక్క నిరతిశయ భోగ్యతయును, సర్వస్వామిత్వము ను, నిత్యకైంకర్యమును, కైంకర్య ప్రతిబంధకము లయినట్టి వాటినన్నింటిని నిశ్శేషముగా నిడనాడుట యనునవి.

ఇట్టి విశేషార్థములను దెలుపునదియగు మంత్రశేష ముయొక్క వివరణమై అపారమేయమగు తిరువాయ్మొళి

యండుండు పదిపత్తులయందున్న ఈ పదియర్థములచున్న పూర్వాచార్యులు క్రమముగా జేర్చుకొని యనుసంధించు కొందురు.

దీనిలో మొదటిపత్తునందు ‘మలర్మకళ్ విరుంబుమ్ నమరుమ్ పెరలడికళ్’ (లక్ష్మీదేవిచే ప్రేమింపఁబడువాడును పొందుట కశక్యుండగు స్వామి) అనియు, ‘మలరాళ్ మైన్ద’ (కమలమునందుండు లక్ష్మీదేవికి నాయకుండు) అనియు, ‘తిరు మకళార్ తనికేళ్వన్’ (లక్ష్మీదేవికి భర్తయయినట్టివాడు) అనియు, ‘తిరునిన్ మణాళనెన్నుడై చ్చూళలుళాన్’ (శ్రియఃపతి నాయొక్క యిరుపార్శ్వముల యుండుండువాడు) అనియు, ‘పూమకళార్ తనికేళ్వన్’ (లక్ష్మీదేవికి భర్తయయినవాడు) అనియు, ‘మైన్దనై మలరాళ్ మణాళనై’ (నాయకుండును లక్ష్మీదేవికి నాథుండును) అనియు ఈతావుల శ్రియఃపతిత్వము తెలుపఁబడినది.

రెండవ పత్తునందు ‘ఎమ్బెరుమాన్ నారణనుక్కు’ (నాకు స్వామియైనట్టి నారాయణునికి) అనియు, ‘ఎమ్బిరానై మ్మాన్ నారాయణనావే’ (నాకు ఉపకారకుండును స్వామియు ననగు నారాయణునిచేత) అనియు, ‘నారణన్ ముప్పులేళులకు క్కుమ్ నాతన్’ (నారాయణుండు లోకముల కన్నింటికిని నాథుండు) అనియు ఈతావుల నారాయణత్వము ప్రతిపాదింపఁబడినది.

మూఁడవ పత్తునందు ‘వాణ్ మలరా మడిక్కాళ్’ (అప్పుడు వికసించినట్టి పుష్పములవలెనున్న శ్రీపాదపద్మములు) అనియు, ‘అళగియడియన్’ (సుందరమైన కాంతిగల శ్రీపా

దములు కలవాఁడు) అనియు, ‘అవర్ పాతపంకయమ్’ (వాని పాదపద్మములు) అనియు, ‘అన్ను తేర్ కడవియ పెరుమాళ్ కన్నె కళల్’ (ఆకాలమునందు రథమును నడిపించినవాఁడునైన సర్వేశ్వరునియొక్క ఆభరణముల ధ్వనిగల శ్రీపాదములు) అనియు ‘మూవులకుమ్ తొళు తేత్తుమ్ శీరడియార్’ (మూఁడులోకముల లో నుండువారును దండము సమర్పించి స్తోత్రము చేయఁబడునట్టి శ్రీపాదములు గలవాఁడు) అనియు ఈమొదలగు తావుల నారాయణునియొక్క సర్వలోక శరణ్యమగు చరణారవింద ద్వయము ప్రతిపాదింపఁబడినది.

నాల్గవ పత్తునందు ‘ఇలంగైనగర్ అమ్మెరియుయ్ త్తవర్’ (లంకాపట్టణమునందు బాణవర్షమును కురిపించినట్టి వానియొక్క) అనియు, ‘వల్వినై తీర్క్కుమ్కణనై’ (తీవ్రమైన పాపమును పోగొట్టునట్టి శ్రీకృష్ణుని) అనియు, ‘తొల్వినైతీర’ (ముందున్న ట్టిపాపంబులు పోవునట్లు) అనియు, ‘వెయ్యనోయ్కళ్ నుళు నియఙ్ఞాలత్తువీయ’ (విశాలమైనట్టి భూమియందుండు క్లేశములన్నియును నశించునట్లు) అనియు, ‘మేవినిన్ను తొళువార్ వినై పోకమేవుమ్’ (స్థిరముగానుండి దండము సమర్పించునట్టి వారిపాపములు పోవునట్లు) అనియు, ‘పిఱన్దుమ్ శెత్తుమ్ పెఱై నైతీర్ న్దు ప్రీన్దేక్’ (జన్మించుచు మరణించుచు నుండి అల్లాట పెట్టునట్టి అజ్ఞానమును పోగొట్టుకొంటిని) అనియు, ‘నోయేమూప్పిఱప్పిఱవిణియే యెన్ఱినైయొళియ’ (మనోవ్యాధి వార్ధక్యము జన్మము మరణము శరీరవ్యాధి యనెడి వీటిని నశింపఁజేసి, దాసుని పిలుచుకొనిపొమ్ము) అనియు, ‘వేఱ్ఱైక్కాయెల్లామ్విడుత్తు కూట్టరియ తిరువడిక్కళ్ కూట్టునై’ (సంసార సంబంధాదులను

విడిపించి పొందుట కశక్యంబులగు నీ శ్రీపాదములయందుఁ జేర్చుకొంటివి) అనియు, 'ఇంతేయుయ్యపుకుమార్' (ఉజ్జీవించుటకు అనుకూలమైనట్టి యుపాయము అదియే) అనియు, 'ఉయ్యపుపాయమే మఱొకటైనా తేరి' (ఉజ్జీవనోపాయము వేఱొక్కటి లేదని నిశ్చయించి) అనియును ఈమొదలగు తావులయందు అనిష్టనివృత్తికిని ఇష్టప్రాప్తికిన్ని హేతుభూతంబగు ప్రాపకత్వము ప్రతిపాదింపఁబడినది.

అయిదవ పత్తునందు 'తనియేనుక్కరుళాయ్' (ఒంటరివాఁడనుగా నున్నట్టి నన్ను దయతోఁ జూచుమా) అనియు, 'ఆదియెనక్కు నిక్కపాతమే శరణాకత్తం దొక్కినాయ్' (నాకు నీ శ్రీపాదములనే రక్షకముగానిచ్చినావు) అనియు, 'ఉన్నాలల్లాల్ యావరాలుమొట్టుమ్ కుఱైవేలడే' (నీతోతప్ప వేఱొక్కరితో నాకేమిన్ని కావలసినది లేదు) అనియు, 'అవళ్ళేయుయిరుండా కళ్ళళ్కళ్వేవయే శరణాకక్కొండు' (ఆపూతనైయొక్క ప్రాణమును నశింపఁజేసినవాఁడగు శ్రీకృష్ణునియొక్క ప్రసిద్ధములైన శ్రీపాదములనే యుపాయముగా నిశ్చయించుకొనిన) అనియు, 'నామంగళాయిరముముడైయ నంబెరుమానడి మేల్శేమంగొళ్ నేర్కురుకూర్శడగోపన్' (సహస్రనామములుగల సర్వేశ్వరు శ్రీపాదములనే రక్షకమునుగా నమ్మియున్నట్టి శ్రీనమ్మాళ్వారులు) అనియు, 'నాకైమిశైనంబిరాన్ శరణ్ శేషశయ్యై పవ్వళించియున్నట్టి సర్వేశ్వరునియొక్క శ్రీపాదములే మనకు రక్షకము) అనియు, 'నాడొరుమేకశిండైయనాయ్' (ప్రతిదినమును భగవంతుని యనుసం

ధించుకొనువాడై) అనియు ఈమొదలగుతావుల భగవంతుని విషయమున ప్రార్థనారూపమగు శరణాగతి ప్రతిపాదింపఁబడినది.

అరవ పత్తునందు 'తిరుమాకళిరుమ్ తామ్మేమల్లిరుందు' (మహాలక్ష్మియును తామును సమృద్ధితోనుందురు) అనియు, 'అడిమైశెయ్ వార్ తిరుమాలుక్కే' (శేషుఁడే కైంకర్యము చేయువారు) అనియు, 'ఒశిన్దపొన్ మలరాళ్ కొళునక్' (సంశ్లేషముచే వాడియున్న అందమైన పుష్పవాసినియైన పిరాట్టికి నభుండై) అనియు, 'ఎన్నిరుమార్ వరుక్కు' (శ్రీదేవిని వక్షస్థలమున నుంచుకొనినవానికి) అనియు, 'కోల త్తిరుమామకళోడు నైన్ఱకూడాతే' (సౌందర్యముగల పిరాట్టితోఁగూడ నిన్ను పొందక) అనియు ఈతావుల కైంకర్యముకుగానగు ప్రార్థన ప్రతిపాదింపఁబడినది.

వీడవ పత్తునందు 'కన్నఱేయముతే' (కలకండవంటివాఁడా అమృతమువంటివాఁడా) అనియు, 'తిరుమాలిరుశోల ఇరప్పోర్ కాలమ్ పరికిల్మార్వినో' (శేషుఁడయియొక్క కల్యాణగుణములను భూతభవిష్యత్కాలములయందు అనుసంధించుకొని తృప్తిపొందెదను) అనియు, 'ఏళ్ఉలకైయిన్బమ్పయక్క' (సప్తలోకములకును సుఖము గలుగునట్లు) అనియు ఈతావుల కైంకర్యముఁ గొనునట్టి సర్వేశ్వరుని భోగ్యత తెలుపఁబడినది.

ఎనిమిదవ పత్తునందు 'అడియేఁ పెరియవమ్మాక్' (దాసుండు లభించునట్టిస్వామి) అనియు, 'విణ్ణవర్కోన్ నంగళ్ కోనే' (నిత్యసూరులకు స్వామియైనవాఁడే మనకున్న స్వామి) అనియు, 'అమర్న్దనాయకనై' (అమరియున్నట్టిస్వామిని) అనియు

'మూవ్వులకాళ్' (మూడులోకములను రక్షించుస్వామి) అనియు, 'నేర్పట్టనిపై మూవ్వులకుక్కమనాయకన్' (మూడులోకములకును ప్రధానకారణుడగును నాయకుడును) అనియు ఈ మొదలగు తావుల సర్వస్వామిత్వము ప్రతిపాదింపబడినది.

తొమ్మిదవ పద్యమందు 'పండైనాళాలే నిన్నిరువరుళుమ్ పయంగత్తాళ్ నిరువరుళుమ్ కొండుక్కోమిల్శెయ్తు' (చిరకాలముగా నీయనుగ్రహమునున్న పిరాట్టియొక్క యనుగ్రహమునున్ను కలవాడవై నీవువేంచేసియున్నట్టి దివ్యదేశమునందు కైంకర్యములఁజేయుము) అనియు, 'నినైతీర్త వడిమైకుత్తేవల్' (నీకు కైంకర్యమొనర్చినట్టి దానుండను) అనియు, 'తొడర్ందు కుత్తేవల్శెయ్తు' (అనుసరించి కైంకర్యములఁజేసి) అనియు, 'కొడువినైయేనుమ్పిడిక్క' (క్రూరములైన పాపములు నశించునట్లు) అనియు, 'ఉరువతెతు వెన్నకాట్పట్టు' (ఇది తగినది యనుకొని నీకు దానుండనై) అనియు, 'ఆట్కొళ్వానొత్తు' (నన్ను దానునిగా జేసుకొనునట్టి వానివలెనే) అనియు, 'నానుమ్మిళావడిమై పణిశెయ్యప్పుకుర్దే' (ఓస్వామీ నేనున్ను ఎడతెగకుండ దాస్యమును చేయుటలో అన్వయించితిని) అనియు ఈ మొదలగు తావుల నిత్యకైంకర్యము ప్రతిపాదింపఁబడినది.

పదియవ పద్యమందు 'తుయర్ కెడుమ్కడితు' (మనదుఃఖమును నశింపఁజేయును) అనియు, 'కెడుమిడరాయవెల్లామ్' (కేశవా! అన్నంతమాత్రమున మనదుఃఖములన్నియును నశించును) అనియు, 'ఎళ్ళుమైయుమేతంజారా' (ఎన్నటికిని దుఃఖము సమీపింపదు) అనియు, 'ఇప్పిఱప్పుమక్కుమ్' (ఈజన్మము

లను నశింపఁజేయును) అనియు, ‘ఉన్నిరుప్పుళ్ళ మిడఙ్కెడున్నో ఱుమ్ నాంగళ్వియక్కవిన్నుఱుతుమ్ ఎమ్పెరైశ్శయూఙ్గోమ్’ (నీయొక్క హృదయమందున్న న్యసనము నశించునప్పు డంత మేము మిక్కిలి సంతోషించెదము నీసంతోషమునకు విరోధియైన మాస్త్రీత్వమును సహింపలేము) అనియు, ‘పిణియొట్టుమ్ శారా’ (కష్టమొక్కటియును సమీపింపదు) అనియు, ‘పిఱవిత్తుయర్ కడిన్దోమ్’ (సంసారదుఃఖమును బోగొట్టుకొంటిమి) అనియు, ‘విండేయొళిన్ద విరైయామున వెళ్ళామ్’ (భగవంతుని సేవించిన వప్పుడే సకలదుఃఖములును విడిచిపోయినవి) అనియు, ‘అమరా విరైక్కళే’ (భగవంతుని నాశ్రయించువారిని ప్రతిబంధకములు స్పృశింపవు) అనియు, ‘కడునరికమ్బుకలొళిత్తే’ (క్రూరమైన సంసారమునందు ప్రవేశించుటను పోగొట్టినట్టివాఁడును) అనియు, ‘తడమాన్ఱవిరైక్కళ్ తవిర్త్తాన్’ (ప్రతిబంధకములను పాపములను పోఁగొట్టినవాఁడు) అనియు, ‘పిఱవికెడుత్తు’ (పునర్జన్మము రాకుండఁజేసి) అనియు, ‘ఆర్ఙ్గిత్తొళుమ, శొల్లుపెఱ్ఱేన్’ (సంధ్యాసమయమున దండము సమర్పించి స్తోత్రము చేయుటను లభించితిని) అనియు, ‘ఆవావన్ఱు వీడుపెఱ్ఱేన్’ (ఆశలన్నిటి మహదానందమగు పరమపదమును బొందితి) అనియు ఈమొదలగుతావుల సమస్తమును విశేషముగాఁ వ్యఞ్జించుట యనునది ప్రతిపాదింపఁబడినది.

ఇట్లు శేషత్వము మొదలుకొని కైంకర్యవిరోధులు నివర్తించువరకును ఉపాదేయంబులగు అర్థములను ప్రతిపాదించునట్టి వాక్యద్వయమును, తిరువాయ్మొళియును, భగవచ్చరణాశ్రయులై ప్రపత్త్యుపాయ పరులుగానుండునట్టి యధికారు

లకు కాలక్షేపముకుగాను సర్వేశ్వరుని సంతోషింపఁజేయుటకుగానును యావజ్జీవమున్ను అనుసంధింపవలసినవి.

శ్రీయాళేవందారులు పరమపదముకు వేంచేయునప్పుడు స్వాములకు సాయించినట్టి వాక్కులు.

శ్రీయాళేవందారుల శరీరములో సుస్థిగానుండఁగా, తిరువరంగపెరుమాళ్ళ పురుషకారముఁగొని తిరుకోట్టియూర్ నంబిగారును పెరియనంబిగారును, అళేవందారుల సన్నిధికి వెళ్ళి దండము సమర్పించి, దాసులకు ఉజ్జీవనోపయోగియగు ఒక యర్థమును నాయింపవలయునని ప్రార్థింపఁగా, శ్రీయాళేవందారులును వచ్చినస్వాముల నిద్దఱినిన్ని అనుగ్రహించి మీకు హితకరంబైనట్టి యర్థమునుఁ దెలిపెదనని యిట్లు సాయించిరి.

కోయిలలో వేంచేసియుండు పెరుమాళ్లే మీకుప్రాణభూతులు. వారే మీకు రక్షకులని తలంచుకొని ప్రపత్తింపవలసినది. శ్రీరంగనాథుని సన్నిధియందు వీణను చేతబట్టుకొని సేవించుచున్నట్టి తిరుప్పాణియాళ్వారుల దివ్యవిగ్రహమును పాదాదికేశాంతము బాగుగా సేవింపవలసినది. ఇట్లు వీరు సాయింపఁగా తిరువరంగపెరుమాళ్ మొదలగు స్వాములును అవ్విధమునసే గ్రహించియుండిరి.

అంతట శ్రీయాళేవందారులు తిరువరంగపెరుమాళ్ రాయరుగారినిన్ని సేవించుటకై వచ్చియున్నట్టి యిద్దఱిస్వాముల నున్ను అనుగ్రహించి ఇందులకు ప్రమాణముగాను శ్రీవైష్ణవేశ్వరుల యంతరంగమును గనిపెట్టి ప్రపత్తింపనట్టి కుటుంబుళ్ళనంబిగారినిన్ని. శ్రీవరదరాజుల యంతరంగము నెఱింగి ప్రప

ర్తించునట్టి తిరుక్కచ్చినంబి గారినిన్ని, శ్రీరంగనాథుని యంత రంగము నెఱింగి ప్రవర్తించునట్టి తిరుప్పాణియాళ్వారులమున్ను తిరుప్పాణియాళ్వారుల యంతరంగము నెఱింగి ప్రవర్తించునట్టి తిరువరంగప్పెరుమాళ్ళమున్ను చూపించి, ఆళ్వార్ తిరువరంగప్పెరుమాళరయరుగారితో మీరు శ్రీరంగనాథునియొక్క యంతరంగము నెఱింగి సేవించుచున్నట్టినిగ్రహమే దాసునికి ఉపాయోపేయంబని తలంచుచున్నానని నాయించిరి.

అంతట తిరువరంగప్పెరుమాళరయరుగారు శ్రీయాళవందారుల సన్నిధిని దండము సమర్పించి దేవరవారు పరమపదమునందు పరమపదనాథుని రెప్పవాల్చకుండ సేవించుచునే యుండవలయునని తలంచియున్నట్లు తెలియవచ్చుచున్నదని విన్నవింపగా, శ్రీయాళవందారులును మీరు పరుల సమ్మర్దింగని సంతోషించి యుండుడని యానతిచ్చిరి. అట్లే వీరున్ను తలంచికొనియుండగా, శ్రీయాళవందారులు తక్కిన యిద్దఱుస్వాములమున్ను జూచి భగవంతుని శరణుజొచ్చి ప్రపత్తిచేసినట్టివాడు భగవదధీనమైనట్టి యాత్మయాత్రతోగాని, కర్మాధీనంబైనట్టి దేహయాత్రతోగాని, తనకు సంబంధమున్నదని తలంచుకొనినట్లయిన, నింతకుముం దొనర్చినట్టి యాత్మసమర్పణము చెడిపోయి నాస్తికుండగును. కావున ఈరెండుయాత్రలతోను ఈతనికి సంబంధములేదు. నారాయణునికి నైరంతర్యమే స్వరూపము. తననుగురించి "నమః" అనంగా నాదేనిన్న లేదు. సర్వము నీయధీనమే యని యంతయును తనకు పదులుకొనని వారిని "పరమపదమునున్న మీరే సంపాదించుకొనండని" చెప్పట కగదు. నారములనఁబడునట్టి యీయాత్మ

లకు నైరంతర్యము స్వరూపము. సర్వేశ్వరుండే తమకుఁగావలసినదాని నీయఁగలఁడని యనుకొని యందులకై త్వరపడుటయును స్వరూపహాని. సర్వేశ్వరుఁడు తానొనర్చినట్టి తిరువారాధనాది రూపమగు కైంకర్యము మూలముగ తనచే రక్షింపఁబడుచున్నాఁడనుకొనుటయును స్వరూపహాని. అట్లు తలంచుకొనినట్లయిన, అనన్యార్హ శేషత్వముతోను, స్వస్వామి సంబంధముతోనును విరోధించునని సాయించిరి.

అంతట స్వాములు శ్రీయాళవందారులకు దండము సమర్పించి దాసులకు మోక్షోపాయంబెద్దియని విన్నవింపఁగా ఆళవందారులు ఇట్లు సాయించిరి. మీరు నన్ను మోక్షోపాయమునుగాఁ దలంచుకొనుట నాకుస్వరూపహాని. ఎమ్పెరుమానార్ తాళ్ తొళువా రెప్పొళుదుమ్ ఎన్మన మే యిరుక్కిన్ఱార్' (సర్వేశ్వరునికి దండము సమర్పించునట్టి భగవచ్ఛాస్త్రములు ఎల్ల కాలమును నామనస్సులోనే యుండియున్నారు) అని శ్రీతిరువంగై యాళ్వారులు సాయించినట్టి భాగవతవిషయమే మీకు మోక్షోపాయంబని తలంచి యుండవలసినదని సాయించిరి. అంతట స్వాములు మనస్సున సంకోచపడుచుండఁగా, ఏల సంకోచించెదరు మీరెంతమాత్రము సంకోచపడవద్దు. మీకు తిరుమంత్రార్థము భోగమండపము. చరమశ్లోకార్థము పుష్పమండపము. ద్వయార్థము త్యాగమండపము. ఇట్టి యనుష్ఠానము గలవారు తిరుక్కచ్చినంబి మొదలగువారు అనేకులు కలరని సాయించిరి.

అంతట తిరువరంగప్పెరుమాళ్లు దీనినంతయును వినిస పిమ్మట జీయరవారు పరమపదమునకు వేంచేసినప్పుడు, క్రిమికీటా

క్రూరములవంటివారగు దాసులు ప్రాణత్యాగముఁ జేసికొనినట్లు యిన్నయేమినప్పనుని విన్నవింపఁగా, ఈమాటను సన్నిధినుండు స్వాములు విని శ్రీయాళవందారులు పరమపదమునకు వేంచేసి నప్పుడు మేము అందరము ప్రాణములను విడనాడవలయునని నిశ్చయించుకొని యున్నామని పల్కిరి. పెరుమాళ్లసన్నిధియందు గోష్టిలో యీప్రస్తావనవఁగా శ్రీరంగనాథుండు తిరువరంగపెరుమాళరయరీగారిని తిరుక్కోట్టియూర్ నంబిగారిని పెరియనంబిగారిని తిరుమలనంబి మొదలగువారిని పిలువనంపించి, ఆళవందారులు పరమపదమునకువేంచేసినప్పుడు ఆత్మత్యాగంబొనర్చితిరేని, మాపిషయమున అపచారపడినవారగుదురని ఆజ్ఞాపించి, వారిని తిరువరంగపెరుమాళ్ల వశముచేయఁగా, వారున్ను వీరిని శ్రీయాళవందారుల సన్నిధికిఁ గొనిపోయి వారిసన్నిధిని యీసంగతిని విన్నవింపఁగా, శ్రీయాళవందారులు ఈసంగతిని విని, మేము పొందబోవునట్టి భగవత్ప్రాప్తి రూపమగు ఫలమునుజూచి సహింపఁజాలనివారు శ్రీరంగనాథుండు ఉభయకావేరుల మధ్యను (శ్రీరంగమునందు) వెంచేసియుండి భక్తులకు సేవసాయించుచువారివలన సర్వవిధకైంకర్యములఁగొని యానందమునుగాముంచుటను సహింపఁజాలనివారని యెఱుంగునది. నేను పరమపదమునకు పోయినప్పుడు మీరు అవివేకముగా ప్రవర్తించితిరేని, ఉయ్యక్కొండారులు, మణక్కాల్ నంబి మొదలగువారియొక్కయును, శ్రీరంగనాథుండు శ్రీనమ్మాళ్వారులు వీరిమనస్సులను నొప్పించినట్టి వారలగుదురు. శ్రీయాళవందారులు ఇవ్విధముగ నుజ్ఞాపించినవారై స్వాములు కొంచము స్థిమితపడినట్టి మనస్కులవారగుటఁగని యిట్లు సాయించిరి.

వార్తామాలు.

భగవద్భాగవత విషయములయందు తారతమ్యము లెంచక, భగవంతునియెడల భక్తికలవాడు గురుపరంపరానుసంధానపూర్వకముగ భగవంతుని యారాధించునట్లు భాగవతుల సన్నిధియందును తనవిషయమున దృష్టి లేనివాడై ఆచార్యుని దివ్యమంగళ విగ్రహమును అనుసంధించుకొనుచు వారొసంగిన తీర్థమును ఆదరముతో గ్రహించునది.

వారున్న తీర్థమును సాయించునప్పుడు అర్థకామ పరవశులుకానివాడై, తమ యాచార్యుని దివ్యమంగళ విగ్రహమును ధ్యానించుకొనుచు, గురుపరంపరాను సంధానపూర్వకముగ ద్వయమును అనుసంధించుకొనుచును సాయించువది.

ఇవ్విధమున ప్రవర్తించుట యనునది వీరి యుభయుల స్వరూపంబులకును అనుకూలముగా నుండగలదు.

జ్ఞానాధికులయినట్టివారు పరిచారకాది బృందముతో వేంచేసినప్పుడు శిష్యాచార్యు లుభయులును అర్థకామ పరవశులై ప్రాకృతశరీరమునందే లక్ష్యముకలవారై అట్లు పరిచారకాది యాడంబరముతో వేంచేసియున్నట్టి జ్ఞానాధికులను జూచి వీరికింతేలయని యసూయపడినట్లయిన, ఆచార్యుండైననువాని తీర్థమును వీరు పరిగ్రహింపకూడదని సాయించిరి.

స్వాములు ఈవిషయమును గ్రహించియుండగా జూచి శ్రీయఃపతివందారి లిట్లు సాయించిరి.

మీరు గ్రహింపవలసిన చరమార్థము శ్రీరంగనాథుని యొక్క శిరమునందు ఒక కురునపుష్పమును సమర్పించుటయును, ఆచార్యుని యాశ్రయించి వారిసన్నిధిని సద్విషయములను

గ్రహించి వారికి క్షేకర్య మొసర్చుటయును ఉత్తారకంబని సాయించిరి.

అటుపిమ్మట శ్రీయాళవందారులు తిరువరంగప్పెరుమాళరయరుగారికి దండము సమర్పించి తిరుక్కోట్టియూర్ నంబిగారినిన్ని పెరియనంబిగారినిన్ని తిరుమలనంబిగారినిన్ని వారికి వశపఱుచఁగా వారున్ను వీరినిజూచి మీరు శ్రీయాళవందారులు పదమపదించినప్పుడు సహగమనముఁ జేసితిరేని మీరు పరమపదముఁబోయి నిత్యసూరుల గోష్ఠిలోఁ జేరియుండుటను గొల్పోయి కష్టపడుదురని వారిని మందలింపఁగా, శ్రీయాళవందారులు ఈ సమాచారమునువిని సంతోషించినవారై మీకు తిరువరంగప్పెరుమాళరయరుగారి దివ్యమంగళ విగ్రహమే ప్రాప్య ప్రాపకములని తలంచియుండుడని సాయించిరి.

అటుపిమ్మట శ్రీయాళవందారులకు శరీరములో రుగ్మత యెక్కువకాఁగా, వారు స్వగృహమునందు తిరువరంగప్పెరుమాళ్ మొదలగు స్వాములతోఁబాటు జలకమాడి శ్రీరంగనాథుని సన్నిధికి బియ్యము చందనము మొదలుగాఁగల పదార్థములను పంపించి, సేనము తలియారు పుండరీకులు మొదలగువారి సన్నిధికినిచుట్టునుండు సన్నుధులకును బియ్యము చందనము మొదలగువాటిని పంపించి శ్రీరంగనాథునికి తిరుమంజనముచేసి, చందనము సమర్పించి, అచ్చటనుండు స్వాములు పరిజనులున్ను నేపింపఁగా, శ్రీరంగనాథునికి ఆరగింపుకాగానే గోష్టియయి తిరువరంగప్పెరుమాళ్లకు అనుభవప్పుడు కాఁగా నంతట వారు అప్పుడు గోష్టియందు నేపింపవలసిన తిరువాయిమొళిని వదలి [illegible]

ల" అను తిప్పవాయ్ మొక్కని సేవించుట కారంభించిరి. అప్పు డు గోష్టిలోనున్నవారందఱును ఇదియేమిటియని యాశ్చర్య పడఁగా, అప్పుడు శ్రీరంగనాథుని శిరమునందుండు మాలతనం తనేజారగా అర్చకస్వాములు మాలనుతీసి ఆళవందారులకు ప్ర సాదింపవలయునని యుండఁగా నింతలో తిరువరంగప్పెరుమా ళరయరుగారు వెంటనే ఆమాలనుతీసి శ్రీయాళవందారులకు సా యించిరి అంతట వారున్న సంతోషముతోనుండఁగా సమీప మునందున్నస్వాములు దేవరవారి యభీష్టము నెరవేరినదే యనుచుసంతసించిరి.

అంతట శ్రీయాళవందారులు శ్రీరంగనాథుని శెలవుపు చ్చుకొని స్వగృహమునకు వేంచేసి తిరువరంగప్పెరుమా ళరయరు తిరుక్కోటియూర్ నంబి మొదలగుస్వాముల తీర్థముఁగొని వా రికి సాపాటుపెట్టించి దండము సమర్పించి సర్వాపరాధములను క్షమింపవలయునని ప్రార్థించి సాపాటుకురాకుండ వేంచేసియుం డఁగా, అంతట తిరువరంగప్పెరుమాళరయరుగారును దేవరవారి కిన్ని అపచార మొక్కటికలదా? యని చెప్పుచు వారిని వేంచే పుచేసికొనిపోయి సాపాటుచేసిన పిమ్మట శ్రీయాళవందారు లును సన్నిధినుండు స్వాములకు హితోపదేశముల నొనర్చిరి,

భగవంతుని యిచ్చయేమైయున్నదో అని స్వాములొ క్కరితో నొక్కరుచెప్పుకొనుచు చింతించుచుండఁగా, శ్రీవరద రాజప్పెరుమాళ్లు బ్రహ్మోత్సవమునందు అవ బృథస్నాన దినమునందు శ్రీయాళవందారులున్ను స్నానముచేసి శ్రీరంగ నాథునికి దండము సమర్పించుటకై సన్నిధికి వేంచేసి, ఉత్సవ సంధి ఆరగింపయి ప్రసాదము తీసినతోడనే పెరుమాళ్లకు దండము

సమర్పించి అపాదకేశాంతము శ్రీరంగనాథుని బాగుగాసేవించి పెరుమాళ్ళ శ్రీపాదములపైన వేంచేసియున్నట్టి తిరుప్పాణియాళ్వారునున్ను సేవించిరి. అంతట శ్రీయాళవందారులు పెరుమాళ్ళసన్నిధిని తీర్థప్రసాదములఁగొని పెరుమాళ్ల శెలవుతీసికొని స్వస్థానమునకు వేంచేయునప్పుడు తనతోఁగూడవచ్చిన స్వాముల తీరముఁగొని వారికి సాపాటుపెట్టించి మంచిముహూర్తమును నిర్ణయించి వైయ్యాసిమాసం ఆరవతేది శ్రవణనక్షత్రమునాడు అభిజిన్ముహూర్తమునందు స్వాముల శేషమును అంగీకరించి, ఆచార్యుల శ్రీపాదములకు దండము సమర్పించి, ఆచార్యులను, అచ్చటనుండు స్వాములనున్ను పిలిపించి దండము సమర్పించి క్షమాపణము కోరుకొనఁగా, వారున్ను పెరుమాళ్లకు అపచారముంటే కదా మీకు అపచారముండగలదని విన్నవించిరి.

అంతట ఆళవందారులు ఆస్వాములనందఱిని తిరువరంగపెరుమాళరయరుగారి శేషముననుంచి అచ్చట నివాసముగానుండు స్వాములకు ఇట్లు ఉపదేశించిరి.

శ్రీరంగనాథుని తిరువారాధనము మంత్రపుష్పము మొదల వాటిని సకాలమున జరిపింపవలసినది.

ఆచార్యపురుషులను తక్కినస్వాములను దేశాంతరులను మొదలగు వారిని ప్రీతితో నాదరింపవలసినది.

అంతట శ్రీయాళవందారులు పద్మాసనమునంమకూర్చొని తమయాచార్యులగు శ్రీమణక్కాలనంబిగారిని ధ్యానించుచు వారి పాదుకములను కండ్లకును, హృదయమునను శిరస్సునను అద్దుకొనుచు, వాటిని తమకెదురుగా వేంచేపుచేసి,

స్వాములు బ్రహ్మవల్లి, భృగువల్లి, పురుషసూక్తము, అర్చిరాది, శూర్ప్రవిశుమ్బడి మొదలగువాటిని సేవించుచుండగా, శ్రీ చూర్ణములు మొదలగు వాద్యములను వాయించుచుండగా శ్రీయాళవందారులు బ్రహ్మరంద్రముగుండా పరమపదమునకు వేంచేసిరి, అప్పుడు స్వాములందఱును మిక్కిలి దుఃఖపడి శ్రీ వైష్ణసంప్రదాయ ప్రకారము యతులకొనర్చినట్టి విధమున వీరికి బ్రహ్మమేధప్రకారము అంతిమసంస్కారముల నొనర్చినట్టి సమయమున, శ్రీరామానుజులవారు వీరినిసేవించుటకై కాంచీపురమునుండి బయలుదేరివచ్చుచు ఆనాటికి శ్రీరంగమునకువచ్చిచేరి, శ్రీయాళవందారుల దివ్యచరమదేహమును మాత్రము కటాక్షింపగలిగిరి. ఇంతమాత్రమైనను శ్రీయాళవందారుల సేవ దాసునికి లభించినదే యనుకొని వారికోరికలను నెరవేర్చుటకై సంకల్పించుకొని ఆరోజుననే మరల కాంచీపురమునకు వేంచేసిరని పెద్దలు చెప్పుదురు.

చరమోపదేశము, చరమని యమనము, చరమ తదీయానువర్తనము, చరమకాలప్రబోధ, చరమకాలన్యావృత్త సుఖగమనంబులనెడి చరమదశా జ్ఞానానుష్ఠానము లున్నవి పరమాచార్యులగు వీరికొక్కరికే యని యెఱుంగునది.

శ్రీ తిరుక్కోట్టియూర్ నంబిగారు తిరుక్కోట్టియూరను దివ్యదేశమునందు వేంచేసియున్నట్టి మహానీయులు. శ్రీరామానుజులవారు ఆశ్రయించినట్టి మైదుగురు ఆచార్యులలో వీరొక్కరు. వీరు తిరుమంత్రార్థమును చక్కగా దెలిసికొనియున్నారనెడి ప్రసిద్ధినిబట్టి శ్రీరామానుజులవారు వీరిసన్నిధియందు

తిరుమంత్రార్థమును గ్రహించుటకై వీరిసన్నిధికి పదునెనిమిది పర్యాయములు వెళ్ళిరి. వీరిని పరీక్షించుటకుగాను నంబిగారు ప్రతితడవను తరువాత చెప్పెదననుచు కాలముగడిపి, తుదకు పదునెనిమిదవ పర్యాయము వెళ్ళినప్పుడు మీరు మంత్రార్థమును నావలన గ్రహించి మరియెవ్వరికిన్ని తెలుపనని వాగ్దాన మొసంగితిరేని తెలిపెదననగా, శ్రీరామానుజులవారు అట్లే వాగ్దానమునొసంగి తిరుమంత్రార్థమును గ్రహించినపిమ్మట, దీని నెఱుంగనందున లోకుల దుర్గతిగని మనస్సుకరిగి వెంటనే గోపురముపైనెక్కి కావలసినవారి కందఱికిని తిరుమంత్రార్థము విదజల్లిరి. ఈ విషయమును శ్రీ తిరుక్కోట్టియూరు నంబిగారువిని శ్రీరామానుజులవారిని పిలువనంపించి మీరు వాగ్దానముచేసి పిమ్మట ఆచార్యాజ్ఞను ఉల్లంఘించుటవలని ఫలమేమని యడుగగానరకమే ఫలమని శ్రీరామానుజులవారు చెప్పిరి. తెలిసి యుండియును మీరేల యిట్లాచరించితిరని యడుగగా, ఈయర్థము తెలిసికొని యింతమంది యుజ్జీవించుచుండగా నే నొక్కండను నరకమునకు పోయినందున నేమియని విన్నవించిరి. తిరుక్కోట్టియూర్ నంబిగారు ఈమాటను విన్నతోడనే శ్రీరామానుజులవారికి పరసమ్మతి విషయమునగల ప్రీతికి మిక్కిలి యానందించి వారిని కౌగలించుకొని యాదరించిరి.

ఇట్లు శ్రీరామానుజులవారు ఒక్కొక్కతడవ శ్రీతిరుక్కోట్టియూరు నంబిగారిసన్నిధికి వెళ్ళినప్పుడంతవారు ఒక్కొక్కరహస్యమును వీరికి ఉపదేశించుచు నచ్చిరి. అవి యేవియనగా,—

మొదటివార్త— ముముక్షువుకు సంసారబీజమునశిం పవలయును. ఆది నశించుట యెట్లనఁగా— పేడపురుగు పేడ లోనే సంచరించుచున్నను పేడ తనకంటనట్లు, ఈముముక్షువు ను సంసారములోనే మునిఁగి తేలుచున్నను, సంసారముతో సం బంధము లేకుండ ప్రవర్తించుటచే నది నశించును.

రెండవ వార్త— సంసారబీజము నశించిననేతప్ప అ హంకార మమకారములు నశింపవు. అవి నశించుట యెట్ల నఁగా— అహంకారమనఁగా గర్వము. మమకారమనఁగా మాత్సర్యము. గాలికొట్టుటచే దీపము ఆరిపోవునట్లు, అహం కారమమకారములు నివర్తింపవలయును.

మూఁడవ వార్త—అహంకార మమకారములు నశిం చిననే తప్ప, దేహాత్మాభిమానము పోఁజాలదు.

నాల్గవ వార్త— దేహాత్మాభి మానము పోయిననే తప్ప, ఆత్మజ్ఞానము కలుగనేరదు.

అయిదవ వార్త— ఆత్మజ్ఞానము కలిగిననేతప్ప, ఐశ్వ ర్యభోగాదుల విషయమున, వైరాగ్యము కలుగదు.

ఆఱవ వార్త— ఐశ్వర్యభోగాదుల విషయమున వై రాగ్యము కలిగిననే తప్ప భగవంతుని విషయమున ఈతనికి ప్రీతి గలుగదు.

ఏడవ వార్త— భగవంతుని విషయమున ఈతనికి ప్రీతిగలిగిననే తప్ప ఈతనికి విషయాంతరముల యెడల ఆసక్తి విడిచిపోదు.

ఎనిమిదవ వార్త—విషయాంతరముల యెడల ఆసక్తి విడిచిపోయిననే తప్ప, తాను భగవంతునికి పరతంత్రుండననెడి జ్ఞానము కలుగదు.

తొమ్మిదవ వార్త—తాను భగవంతునికి పరతంత్రుండ ననెడి జ్ఞానము కలిగిననే తప్ప, అర్థ, కామ, రాగ, ద్వేషాదులు పోవు.

పదియవ వార్త—రాగద్వేషాదులు పోయిననే తప్ప, శ్రీవైష్ణవత్వముచేఁ జిక్కదు.

పదునొకండవ వార్త—శ్రీవైష్ణవత్వముచేఁజిక్కిననే తప్ప, సాత్వికులయినట్టివారు యీతనిని తమగోష్ఠిలోనికిఁ జేర్చుకొనరు.

పన్నెండవ వార్త—సాత్వికులయినట్టివారు ఈతనిని తమగోష్ఠిలోనికిఁ జేర్చుకొనిననే తప్ప భాగవతులు ఈతనిని తమ గోష్ఠిలోనికిఁ జేర్చుకొనరు.

పదుమూఁడవ వార్త—భాగవతులు ఈతనిని అంగీకరించిననే తప్ప, భగవంతుండు ఈతనిని అంగీకరింపడు.

పదునాల్గవ వార్త—భగవంతునిచే అంగీకరింపఁబడిననే తప్ప, యీతండు అనన్యప్రయోజనుండు కాఁజాలడు.

పదిహేనవ వార్త—ఈతండు అనన్యప్రయోజనుండయిననే తప్ప, అనన్యార్హ శేషభూతుండు కాఁజాలడు.

పదునాఱవ వార్త—ఈతండు అనన్యార్హ శేషభూతుండయిననే తప్ప, అనన్యశరణుండు కాఁజాలడు.

పదునేడవ వార్త— ఈతండు అనన్యశరణుడయి నసే శేషప్ప అధికారి కాఁజాలడు.

పదునెనిమిదవ వార్త— ఇవ్విధమున అధికారియైనట్టి వానికే తిరుమంత్రార్థము లభించును.

కావున ముముక్షువగువానికి ఇవి యన్నియును అవశ్యముగ కావలసినవి యని తెలియుచున్నది.

వార్తామాల సంపూర్ణము.



గద్య॥ ఇది, శ్రీకృష్ణానద్యుత్తరవాహినీతీరస్థ బహ్వభిరామ శ్రేత్రాపరనామక వైకుంఠపురవాస్తవ్య, శ్రీమదలర్మేల్మంగాసమేత శ్రీవేఙ్కటేశ్వర సన్నిధ్యధ్యాపకైఙ్కర్య ధురంధర, శ్రీమద్వాధూలకేశిక శ్రీయిల్ కందాడై అప్పక్ ప్రణతార్తి హరాచార్య కృపాపాత్ర, శ్రీపేరయిశాళ రామానుజయతివర పరమానుగ్రహసమధిగత సకల విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయ గ్రంథ తత్త్వార్థ, వాధూల కులతిలక వేంకటాచార్య రంగమాంబాతనూజ కావ్యరత్న, వేదాన్తరత్న, వేదాన్తతీర్థ, వేదాన్తవాచస్పతీ త్యాదనేక బిరుదాలంకృత, గీర్వాణాంధ్ర ద్రవిడాంధ్ర శుద్ధమాగధ్యష్టాది ద్వాదశభాషావిశారద శ్రీమదాంధ్ర శ్రీభాష్యశ్రీవచనభూషణాచార్యహృదయాది గ్రంథకర్త కందాడై. శేషాచార్యులవారిచే నాంధ్రీకరింపఁబడిన,

వార్తామాల.



ఒక్కరిచేతనున్న కొనిపోవుట కశక్యమైనది మైనందుననున్న, దీనితో సంబంధించినట్టి వారికి సర్వభోగములున్న దీనిలో నుండుటంజేసియును, పోవుటయు, వచ్చుటయును లేకుండుటం జేసియును, సంసారమునుండి భయపడినట్టి వానికి శరణుజొచ్చు నట్టి తావగుటంజేసియు నని యెఱుంగునది.

"కడలేయు మొప్పార్" = సముద్రమును పోలియుండు వాఁడు అని సాయించుటకు హేతువేమనఁగా— అన్నింటిని పోషించుచుండుటంజేసియు, లోతున్న వైశాల్యమున్న అం తులేకుండ యుండుటంజేసియు, నిర్జీవపదార్థములను తనలోప లనుంచుకొనకుండుటంజేసియు, స్వశక్తివలన లోపలికిపోవుట కశక్యమగుటంజేసియు, తాను స్వాధీనపఱచుకొని యుపయోగ పఱచుకొనుటకు అశక్యమైనదిగా నుండుటంజేసియు, భక్తు లకు మాటమాత్రమున ఉపయోగపఱచుకొనుటకు శక్యమై యుండుటంజేసియు, నేత్రానందకరమై యుండుటంజేసియు నని యెఱుంగునది.

(కార్ముఖిల్ = నీలమేఘశ్యాముండని పేర్కొనుటకు హేతువేమనఁగా— కండ్లతోఁ జూచినమాత్రమున తాపముఁ బోగొట్టుటంజేసియు, అంతటను సమానముగా వర్షించునప్పు డు దానికిగాను తానొక ప్రయోజనము నపేక్షింపకుండుట వలనను, తనవలన నుపకారముఁగొనినట్టి వారినుండి ప్రత్యుప కారము నపేక్షింపకుండుటవలనను, ఎల్లకాలమునుపకరించు టకు అవకాశము చిక్కనంతన ఒళ్లు పాలిపోయి యుండుటం జేసియు నని యెఱుంగునది.

ఎణ్ణుమ్ పొన్నుమవాయ్= సువర్ణమయమగు శరీరము గలవాఁడని పాయించినది యెందువలనఁగా—నిత్యానుభవము జేసియు, ఆందఱిచేతను గౌరవింపఁబడునట్టిది యగుటంజేసియు, అతిశయముగలది యగుటంజేసియు, ఉన్నదంబె ప్రాణమును ధరించియుండుటంచేసియు, దానిఁగలవాఁడు తలఁచినట్లు చేయుటకు సమర్థుండగుటంజేసియు, అట్టివానికి కోరినవాటినన్నింటిని యిచ్చునట్టిది యగుటంజేసియు, అలంకారమగుటంజేసియు, ఆపత్కాలమున సహాయపడునది యగుటంజేసియు, దీనిఁగల వానిని లోకులు శ్రీమంతుండని పిలుచుటంజేసియును, దీనిఁగలవానిని అందఱును ఆశ్రయించుటంజేసియు ననియె నుంగునది.

అన్దిమూన్ఱు మనలోమ్బుమ్=మూఁడుసంధ్యలయందును హోమము చేయఁబడునట్టి యగ్నులెవ్వియనఁగా— కామాగ్ని, కోపాగ్ని, జాఠరాగ్ని.

విణ్ణుళారిలుమ్ శీరియర్ = నిత్యసూరుల కంటెనున్న గొప్పవారనఁగా—గొడ్డలికంటెనున్న చాకు పదునుగలదిగానుండుననుట.

ఎన్పిళైత్తాళ్ తిరువడియిణ్ తకవినుక్కు = నీయొక్కమనస్సు నొచ్చుకొనునట్లు పమితప్పుచేసితిననియడుగుమా! అనఁగా అణువగు ఈ యాత్మయందుండు పాపము విభువగు సర్వేశ్వరుని కృపయొక్క యెదుట నిల్వనగునా! అని భావము.

ఒక సమయమున నంబిళ్ళగారు బ్రహ్మదేశమునందు వేంచేసియుండఁగా, శ్రీరంగము వెళ్ళలారు వారిని సేవించుటకై